# మార్క్సిజం

# లెనినిజం

# మావోయిజం

స్టడీ నోట్స్

*IX. ఆరవ దశ : 1976 నుండి* 111

సామ్రాజ్యవాదంలో సంక్షోభం 111
విప్లవ శక్తులు పునః సంఘటితం కావటం 113
కొన్ని మార్క్సిస్టు వ్యతిరేక సైద్ధాంతిక ధోరణులు 113
మార్క్సిజం-లెనినిజం-మావోయిజం
మార్గదర్శకత్వాన అంతిమ విజయం దిశగా పురోగమనం 115

## రెండవ భాగం : మార్క్సిజం-లెనినిజం-మావోయిజంలోని మూడు భాగాలు

*X. తత్వశాస్త్రం* 118

తాత్విక భౌతికవాదం 119
గతితర్కం 120
చరిత్రపట్ల భౌతికవాద భావన 121
లెనిన్ చేసిన దోహదం 124
మావో చేసిన దోహదం 129

*XI. రాజకీయ అర్థశాస్త్రం* 134

మార్క్స్, ఎంగెల్స్‌ల దోహదం 134
లెనిన్ చేసిన దోహదం 137
మావో చేసిన దోహదం 138

*XII. సోషలిజం* 144

**1. శాస్త్రీయ సోషలిజం** 144

వర్గపోరాట సిద్ధాంతం 144
ఒక దేశంలో సోషలిజం 145

**2. సోషలిస్టు రాజ్యం** 146

కార్మికవర్గ నియంతృత్వం 146
ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వం 149

**3. సోషలిస్టు నిర్మాణం** 151

*రష్యా అనుభవం* 151
సోషలిస్టు పారిశ్రామికీకరణ ..... వ్యవసాయ సమిష్టీకరణ .....





# విషయ సూచిక

*వి ష య సూ చి క* *i*

*ఉ పో ద్ఘా త ం* *vii*

## మొదటి భాగం : మార్క్సిజం–లెనినిజం–మావోయిజం చారిత్రకాభివృద్ధి

*I. మార్క్సిజం పుట్టుకకు ఆర్థిక రాజకీయ నేపథ్యం* 3

పారిశ్రామిక విప్లవం 4
ఫ్రెంచి విప్లవం 6
బూర్జువా ప్రజాస్వామిక విప్లవాలు 8
కార్మికవర్గపు స్థితిగతులు 9
కార్మికవర్గ చైతన్యం, కార్మికవర్గ సంస్థలు 10

*II. మార్క్సిజానికి దారితీసిన ప్రధాన భావజాల ప్రవంతులు* 13

విజ్ఞాన వికాసం 13
బూర్జువా లిబరలిజం 15
సాంప్రదాయిక రాజకీయ అర్థశాస్త్రం 16
సోషలిస్టు సిద్ధాంతాలు 18
సాంప్రదాయిక జర్మన్ తత్వశాస్త్రం 22

*III. మార్క్సిజం పుట్టుక* 26

మార్క్స్, ఎంగెల్స్‌ల తొలి జీవితం 26
వామపక్ష హెగెలియన్లు 28
సోషలిస్టు, విప్లవ చింతనతో సంబంధాలు 29
రాజకీయ అర్థశాస్త్ర అధ్యయనం 30
చరిత్ర పట్ల భౌతికవాద భావన ఆవిష్కరణ 31
మార్క్సిజం మౌలిక సూత్రాల వివరణ 32
విప్లవ కార్యకలాపాలు 34
కమ్యూనిస్టు ప్రణాళిక 35

*IV. మొదటి దశ : 1848 - 1879* 37

ఆర్థిక వికాసం 37

| | |
|---|---|
| మార్క్స్ యొక్క పెట్టుబడిదారీ విధాన విశ్లేషణ | 38 |
| 1848 విప్లవం | 39 |
| 1848 విప్లవ కాలంలో మార్క్స్, ఎంగెల్స్‌లు | 40 |
| ఆ కాలంలోని యితర విప్లవాలు | 42 |
| మొదటి ఇంటర్నేషనల్ ఏర్పాటు, అందులోని తప్పుడు ధోరణులకు వ్యతిరేకంగా పోరాటం | 43 |
| పారిస్ కమ్యూన్ - మొదటి ఇంటర్నేషనల్ | 46 |
| ***V. రెండవ దశ : 1871 - 1905*** | 49 |
| రాజకీయ నేపథ్యం | 49 |
| ఆర్థిక నేపథ్యం | 50 |
| జర్మన్ పార్టీలోని అవకాశవాదానికి వ్యతిరేకంగా పోరాటం | 51 |
| రెండవ ఇంటర్నేషనల్‌లోని అవకాశవాదం | 53 |
| బెర్న్‌స్టీన్ రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాటం | 54 |
| లెనిన్ తొలి జీవితం | 56 |
| నరోడిజానికి వ్యతిరేకంగా పోరాటం | 57 |
| ఆర్థికవాదానికి వ్యతిరేకంగా పోరాటం | 57 |
| మెన్షివిజానికి వ్యతిరేకంగా పోరాటం | 58 |
| ***VI. మూడవ దశ : 1905 - 1917*** | 61 |
| రాజకీయ నేపథ్యం | 61 |
| రష్యాలో 1905 బూర్జువా విప్లవం | 62 |
| రెండు ఎత్తుగడలు - పార్టీ రాజకీయ సన్నాహం | 63 |
| ప్రాచ్య దేశాలలో విప్లవాలు | 64 |
| వలసవాదం పైనా, యుద్ధం పైనా రెండవ ఇంటర్నేషనల్ | 65 |
| రివిజనిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాటం | 66 |
| మొదటి ప్రపంచ యుద్ధం - సోషల్ ఛావనిజం | 67 |
| యుద్ధం పట్ల బోల్షివిక్కుల వైఖరి | 69 |
| సామ్రాజ్యవాదంపై లెనిన్ విశ్లేషణ | 70 |
| మార్క్సిజం - జాతుల సమస్య | 70 |
| రష్యాలో ఫిబ్రవరి బూర్జువా విప్లవం | 71 |
| సోషలిస్టు విప్లవం దిశగా పురోగమనం | 72 |
| రాజ్యం - విప్లవం | 73 |
| ***VII. నాలుగవ దశ : 1917 - 1949*** | 75 |
| చారిత్రాత్మకమైన పురోగతి సాగినకాలం | 75 |




,




| | |
|---|---|
| 'వామపక్ష' కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పోరాటం | 75 |
| యుద్ధకాల కమ్యూనిజం | 77 |
| ప్రపంచవ్యాప్త విప్లవ సంక్షోభం | 77 |
| మూడవ ఇంటర్నేషనల్ సైద్ధాంతిక, రాజకీయ పునాదులు | 79 |
| ఎన్.ఇ.పి. - ట్రాట్స్కీయిస్టు ప్రతిపక్షం | 80 |
| స్టాలిన్ తొలి జీవితం | 81 |
| లెనినిజం పునాదులు | 82 |
| సోషలిస్టు పారిశ్రామికీకరణ, వ్యవసాయ సమిష్టీకరణ | 82 |
| స్టాలిన్ పొరపాట్లు | 83 |
| పెట్టుబడిదారీ విధానంలో సంక్షోభం | 84 |
| ఫాసిజం ఎదుగుదల - ప్రపంచ యుద్ధ ప్రమాదం | 86 |
| యుద్ధం, ఫాసిజం:మూడవ ఇంటర్నేషనల్ దృక్కోణం | 86 |
| రెండవ ప్రపంచ యుద్ధం - అంతర్జాతీయ కార్మికవర్గపు ఎత్తుగడలు | 87 |
| మావో తొలి జీవితం | 90 |
| వలసలు, అర్ధవలసలలోని విప్లవ మార్గం | 91 |
| చైనాలో ఎర్ర స్థావర ప్రాంతాల ఏర్పాటు - వివిధ 'వామపక్ష' పంథాలకు వ్యతిరేకంగా పోరాటం | 92 |
| జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా పోరాట ఎత్తుగడలు | 93 |
| మార్క్సిజం-లెనినిజానికి మావో యీ కాలంలో యితరత్రా చేసిన దోహదం | 93 |
| చైనా ప్రజా విప్లవ విజయం | 94 |
| సోషలిస్టు శిబిరం ఏర్పాటు | 95 |
| ***VIII. ఐదవ దశ : 1949 - 1976*** | 96 |
| సాధారణ సంక్షోభపు రెండవ దశ | 96 |
| చైనా విప్లవ మార్గం | 97 |
| ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విస్తరణ | 98 |
| ఆధునిక రివిజనిజం, సోషలిస్టు విప్లవ శిబిరం కుప్పకూలి పోవడం | 99 |
| గ్రేట్ డిబేట్ | 100 |
| పెట్టుబడిదారీ మార్గీయులకు వ్యతిరేకంగా రెండు పంథాల పోరాటం | 101 |
| సోషలిస్టు రాజకీయ అర్థశాస్త్రం | 102 |
| మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం | 103 |
| మార్క్సిజం-లెనినిజంలోని నూతన దశగా మావోయిజం రూపొందుట | 104 |
| తిరిగి విప్లవోద్యమాలు పుంజుకొనుట | 105 |
| ఈ కాలంలోని కొన్ని 'వామపక్ష' సిద్ధాంత ధోరణులు | 106 |
| డెంగ్ రివిజనిజం, సోషలిస్టు స్థావరాలన్నింటినీ కోల్పోవుట | 109 |

మొదటి భాగం

# మార్క్సిజం-లెనినిజం-మావోయిజం చారిత్రకాభివృద్ధి



సోషలిజం విజయం, కమ్యూనిజంలోకి పరివర్తనకు
ప్రాథమిక షరతులు ..... రష్యా అనుభవంలోని పొరపాట్లు

*చైనా అనుభవం* 157

సాధారణ పంథా, మెట్టుమెట్టుగా సమిష్టీకరణ .....
సోషలిస్టు నిర్మాణానికి మావో రూపొందించిన
గతితార్కిక పద్ధతి ..... గొప్ప ముందడుగు,
ప్రజాకమ్యూన్ల పుట్టుక ..... పెట్టుబడిదారీ మార్గీయులకు
వ్యతిరేకంగా పోరాటం

**4. మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం** 163

సోవియట్ యూనియన్‌లో పెట్టుబడిదారీ
పునరుద్ధరణ యొక్క చారిత్రక గుణపాఠాలు 163

సాంస్కృతిక విప్లవ రూపం 164

విప్లవ లక్ష్యాలు 165

విప్లవంలో ప్రజాపంథా 165

సాంస్కృతిక విప్లవపు చారిత్రక సముచితత్వం 167

***XIII. కార్మికవర్గపు వర్గపోరాట ఎత్తుగడలు*** 169

**1. మౌలిక సూత్రాలు** 169

మార్క్స్ రూపొందించిన సైద్ధాంతిక పునాది 169

లెనినిస్టు ఎత్తుగడల సూత్రాలు 170

మూడు మంత్రదండాలు 171

**2. బూర్జువా ప్రజాస్వామిక విప్లవం-కార్మికవర్గ సోషలిస్టు విప్లవం** 172

**3. విప్లవంలోని పై మూడు దశలకు ఎత్తుగడలు** 174

కార్మిక-కర్షక మైత్రి 175

కార్మికవర్గ నాయకత్వం 177

జాతుల, వలసల సమస్యపై లెనిన్ థీసిసు 178

ఐక్యసంఘటనపైని లెనినిస్టు థీసిసును
మావో సుసంపన్నం చేసి అభివృద్ధి పరచడం 179

**4. పోరాట రూపాలు** 182

సాయుధ విప్లవ రూపాలు 184

దీర్ఘకాలిక ప్రజాయుద్ధం గురించిన మావో సిద్ధాంతం 187

**5. యుద్ధకాల ఎత్తుగడలు** 189

న్యాయమైన యుద్ధాలు-అన్యాయమైన యుద్ధాలు 189

సామ్రాజ్యవాద యుద్ధకాల ఎత్తుగడలు 192
ప్రపంచయుద్ధం - శాంతి గురించి మావో అభివృద్ధి చేసిన పంథా 194

***XIV. పార్టీ*** 197

కార్మికవర్గ పార్టీపై మార్క్స్, ఎంగెల్స్‌లు 197
కొత్త తరహా పార్టీ 199
కేంద్రీకృత ప్రజాస్వామ్యం 202
ప్రజా పంథా 205
రెండు పంథాల మధ్య పోరాటం 208

***XV. జాతుల సమస్య*** 212

తొలి జాతుల ఉద్యమాలపై మార్క్సిస్టు అవగాహన 212
జాతుల, వలసల సమస్యపై లెనినిస్టు అనుసంధానం 213
జాతుల విముక్తి పోరాటాలు 215

***ముగింపు*** 218

మార్క్సిజం-లెనినిజం-మావోయిజం
పిడివాదం కాదు, ఆచరణకు మార్గదర్శి 218

***రిఫరెన్స్‌లు*** 219




# ఉపోద్ఘాతం

## మార్క్సిజం-లెనినిజం-మావోయిజం అధ్యయనం చేద్దాం !

మన పార్టీ కార్యక్రమం, మార్క్సిజం-లెనినిజం-మావో మన ఆలోచనకు, ఆచరణకు మార్గదర్శిగా ఆమోదించింది. మన నిబంధనావళిననుసరించి మనం, మన పార్టీ కార్యక్రమాన్ని అమలు చేయడంతోపాటూ, మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని అధ్యయనం చేస్తామని అంగీకరించాం.

అయితే, శ్రేణులు మాత్రమే మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని అధ్యయనం చేయాలని అర్థం కాదు. అతి దిగువ స్థాయి నుండి అత్యున్నత స్థాయి వరకూ మనలోని ప్రతి ఒక్కరూ దానిని అధ్యయనం చేయడం అత్యంత అవసరం. ఏ రంగాలలో పనిచేసే వారైనా పార్టీ సభ్యులంతా మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని అధ్యయనం చేయాలి. కొత్తగా పార్టీలో చేరేవారికి మార్క్సిజం-లెనినిజం-మావోయిజంలో శిక్షణనివ్వడంపైన మొత్తంగా పార్టీ ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పార్టీ సైద్ధాంతిక స్థాయిని పెంపొందింప చేయడం కోసమూ, పార్టీ పునాదిని పటిష్టం చేయడం కోసమూ యీ అధ్యయనం అవసరం.

మన చుట్టూవున్న ప్రపంచాన్ని గురించిన మన స్వీయాత్మక అవగాహనను మార్చుకోవడం కోసమూ, భారత సమాజాన్నీ, మొత్తంగా ప్రపంచాన్నీ సక్రమంగా విశ్లేషించడం కోసమూ, భారత నూతన ప్రజాస్వామిక విప్లవపు మౌలిక మార్గాన్నీ, వ్యూహం, ఎత్తుగడలనూ అర్థం చేసుకోవడం కోసమూ మనం మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని అధ్యయనం చేయాలి. ప్రపంచ విప్లవపు పాజిటివ్, నెగెటివ్ అనుభవాల నుండి గుణపాఠాలు నేర్చుకుని అందులోని మంచిని గ్రహించడం కోసమూ, అన్ని రూపాలలోని రివిజనిజాన్ని, అవకాశవాదాన్ని క్షుణ్ణంగా విమర్శించడాన్ని నేర్చుకోవడం కోసమూ మనం దానిని అధ్యయనం చేయాలి. ఒక్క ముక్కలో చెప్పాలంటే, సిద్ధాంతం వెలుగులో మనం మన ఆచరణను తీర్చిదిద్దుకోవాలంటే మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని అధ్యయనం చేయడం తప్పనిసరి. అందువలన, మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని అధ్యయనం చేద్దాం, రండి.

బూర్జువావర్గాన్ని ప్రతిఘటించేటటువంటి, దానిని ఓడించేటటువంటి శక్తుల ఆవిర్భావానికి కూడా దారితీసాయి. విజయం సాధించిన ఆ నూతన వ్యవస్థే స్వయంగా పోరాటశీలమైన కార్మికవర్గానికి జన్మనిచ్చింది. సరిగ్గా యీ దశలోనే, కనీసం యూరప్‌లో, పెట్టుబడిదారీ విధానపు చావును దర్శించగలిగిన శక్తులూ, భావాలూ జన్మించసాగాయి. ఆనాడు బలహీనమైనదిగానే వుండిన ఆధునిక కార్మికవర్గమూ, దాని భావజాలమైన మార్క్సిజమూ కూడా బూర్జువావర్గపు మహత్తరమైన ఆ విప్లవకర పరివర్తనా కాలపు ఫలాలే. ఆ కాలపు ఈ రెండు విప్లవాలకు ప్రతి చర్యగా విప్లవకర సోషలిస్టు, కమ్యూనిస్టు భావజాలం ఆవిర్భవించింది. అది, 1848 నాటికల్లా కమ్యూనిస్టు ప్రణాళికలో అత్యుత్తమంగా సూత్రబద్ధమైంది.

## *పారిశ్రామిక విప్లవం*

ఇంచుమించుగా పద్దెనిమిదవ శతాబ్దం మధ్యభాగానికల్లా, మానవ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా, మానవ సమాజపు ఉత్పాదక సామర్థ్యానికి వుండిన సంకెళ్ళు తొలగిపోయాయి. అప్పటినుండి యిక మానవ సమాజ ఉత్పాదక సామర్థ్యం, మనుషులు, వస్తువులు, సేవలు నిరంతరాయంగానూ, వేగంగానూ, అవధులే లేనట్లు ద్విగుణీకృతంగానూ పెంపొందగలిగినదిగా మారిపోయింది. 'పారిశ్రామిక విప్లవం' అనే పదం వివరించేది ఆ క్రమాన్నే. పారిశ్రామిక పూర్వ సామాజిక నిర్మాణమూ, లోపభూయిష్టమైన శాస్త్ర, సాంకేతిక విజ్ఞానమూ, వాటి ఫలితంగా కాలానుగతంగా ఉత్పత్తి క్రమం విచ్ఛిన్నమౌతుండడం, కరువులు, చావులు ఉత్పత్తిపైన గరిష్ట పరిమితిని విధించాయి. మునుపటి సమాజాలేవీ ఆ గరిష్ట పరిమితిని బద్దలు కొట్టలేకపోయాయి. అయితే, ప్రధానంగా బ్రిటన్‌లో, యీ గుణాత్మకమైన, మౌలికమైన పరివర్తన హఠాత్తుగా సంభవించింది. అందువలన, యీ మౌలికమైన పరివర్తనను మొట్టమొదటిసారిగా బ్రిటీషువాళ్ళూ, 1820ల నాటి ఫ్రెంచి సోషలిస్టులూ ఒక విప్లవంగా, పారిశ్రామిక విప్లవంగా పేర్కొన్నారు. ఆ పారిశ్రామిక విప్లవం, వ్యవసాయం-వర్తకం పునాదిగా కలిగిన భూస్వామ్యం నుండి పారిశ్రామిక పునాదిని కలిగిన పెట్టుబడిదారీ విధానానికి జరిగిన సమాజ పరివర్తనను సూచిస్తుంది.

అది, నూలువస్త్రాలు, ఇనుము, బొగ్గు పరిశ్రమలు, రైల్వేలలో బ్రహ్మాండమైన విస్తరణను కలుగజేసింది. భారీఎత్తున పెరిగిన ఉత్పత్తితోపాటూ ప్రపంచ వర్తకం కూడా అసాధారణంగా వృద్ధి చెందింది. ప్రపంచంలోని అన్ని భాగాలనుండీ పత్తిని దిగుమతి చేసుకుంటూ, ఆ దిగుమతులకు ప్రతిగా బ్రిటన్ తన తయారైన (manufactured) వస్తువులను ఎగుమతి చేయసాగింది. ప్రపంచ మార్కెట్టు ఆవిర్భవించి, బ్రిటన్ 'ప్రపంచ కార్ఖానా'గా మారింది. పారిశ్రామిక విప్లవంలో నూలు వస్త్రాల పరిశ్రమ ప్రధానమైనది. మార్పు ఎంత వేగంగా జరిగిందో ఆ పరిశ్రమ గణాంకాలు సూచిస్తాయి. 1785లో బ్రిటన్ దిగుమతి చేసుకున్న ముడిపత్తి పరిమాణం 11 మిలియన్ పౌన్లు కాగా, అది 1850లో 588 మిలియన్ పౌన్లు. అదే కాలంలో బట్ట ఉత్పత్తి 40 మిలియన్ గజాలనుండి 2,025 మిలియన్ గజాలకు పెరిగింది. త్వరితగతిని సాగిన యీ వృద్ధి, భూస్వామ్య విధానం కింద శతాబ్దాల తరబడి వుండిన యించుమించు ఆర్థిక ప్రతిష్టంభన(stagnation)కు పూర్తిగా భిన్నమైనది.





## మొదటి భాగం

# మార్క్సిజం-లెనినిజం-మావోయిజం చారిత్రకాభివృద్ధి

"మార్క్సిజాన్ని స్టాలిన్ యిలా నిర్వచించాడు: 'మార్క్సిజం, ప్రకృతి, సమాజాల అభివృద్ధిని నియంత్రించే నియమాల శాస్త్రం, దోపిడీ పీడనలకు గురయ్యే ప్రజాబాహుళ్యపు విప్లవ శాస్త్రం, సకల దేశాలలో సోషలిజం విజయానికి సంబంధించిన శాస్త్రం, కమ్యూనిస్టు సమాజ నిర్మాణ శాస్త్రం.' "[1]

మార్క్స్, ఎంగెల్స్ సహాయంతో, మార్క్సిజం అనే విజ్ఞాన శాస్త్రాన్ని నూట యాభై ఏళ్ళ క్రితం మొట్టమొదటిసారిగా రూపొందించాడు. అటు పిమ్మట, ముందు లెనిన్, ఆ తరువాత మావో దానిని అత్యంత సుసంపన్నం చేసారు, అభివృద్ధి చేసారు. లెనినిజమంటే "సామ్రాజ్యవాదం, కార్మికవర్గ విప్లవాల యుగానికి సంబంధించిన మార్క్సిజం."[2] మావోయిజమంటే, సామ్రాజ్యవాదం పూర్తిగా కుప్పకూలిపోయే దిశగా పయనిస్తుండగా, సోషలిజం ప్రపంచ వ్యాప్త విజయం దిశగా పురోగమిస్తున్న "యీ యుగానికి వర్తించే విధంగా విస్తరింపజేయబడిన, అభివృద్ధిపరచబడిన మార్క్సిజం-లెనినిజం."[3]

మార్క్సిజంలోని భాగాలు: గతితార్కిక భౌతికవాదం, చరిత్రపట్ల భౌతికవాద భావన లేదా చారిత్రక భౌతికవాదాలతో కూడిన తత్వశాస్త్రం; అంతర్గత వైరుధ్యాలతో కూడిన పెట్టుబడిదారీ విధానపు చలన నియమాలను ఆవిష్కరించిన రాజకీయ అర్థశాస్త్రం; వర్గపోరాట సిద్ధాంతంపై ఆధారపడి కార్మికవర్గపు వర్గపోరాట ఎత్తుగడలను నియంత్రించే సూత్రాలను తెలియజేసే శాస్త్రీయ సోషలిజం.

లెనినిజం, సామ్రాజ్యవాదం, కార్మికవర్గ విప్లవాల యుగంలో మార్క్సిజాన్ని పరిరక్షించి అభివృద్ధిపరచింది. ఆ క్రమంలో అది దానికి పలు గణనీయమైన చేర్పులను చేసింది. లెనినిజం మార్క్సిజానికి చేసిన చేర్పులు ప్రత్యేకించి యివి: సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానపు చలన నియమాలనూ, ఆ నియమాలు ఎలా అనివార్యంగా సామ్రాజ్యవాద శక్తులను యుద్ధానికి నడుపుతాయనే విషయాన్నీ కనుగొనడం; కార్మికవర్గ నాయకత్వం అనే సమస్యనూ, యితర వర్గాలతో, ప్రత్యేకించి రైతాంగంతో, బూర్జువా ప్రజాస్వామిక విప్లవంలోనూ సోషలిస్టు విప్లవంలోనూ కట్టే కూటములనే సమస్యను పరిష్కరించడం ద్వారా కార్మికవర్గ విప్లవ సిద్ధాంత, ఆచరణలను గుణాత్మకంగా అభివృద్ధిపరచుట; కార్మికవర్గ నియంతృత్వం గురించిన, "సోషలిస్టు నిర్మాణపు తొలి సూత్రాల గురించిన విస్పష్టమైన అవగాహన"; జాతుల, వలసల సమస్యల మధ్య అనుసంధానం, జాతీయ విముక్తి ఉద్యమాలను ప్రపంచ సోషలిస్టు విప్లవంతో అనుసంధానించడం; కొత్త తరహా పార్టీయైన లెనినిస్టు పార్టీ నిర్మాణ సూత్రాలను అభివృద్ధి

పరచుట. స్టాలిన్ లెనినిజాన్ని పరిరక్షించి అభివృద్ధిపరచాడు. ప్రత్యేకించి, సోషలిస్టు నిర్మాణ దశను నియంత్రించే సూత్రాల విషయంలో స్టాలిన్ లెనినిజానికి చేర్పులు చేసాడు .

మావోయిజం మార్క్సిజంలోని మూడు భాగాలనూ గొప్పగా అభివృద్ధి చేసింది. మావోయిజం అభివృద్ధిపరచిన అంశాలలో యివి వున్నాయి: వైరుధ్యాల సిద్ధాంతం, సిద్ధాంత ఆచరణల మధ్య అనుసంధానాన్ని విశ్లేషించడం ద్వారా జ్ఞాన సిద్ధాంతాన్ని అభివృద్ధిపరచుట, 'ప్రజలనుండి ప్రజలకు' అనే ప్రజా పంథాను రూపొందించుట; నూతన ప్రజాస్వామిక సిద్ధాంతం, వలసలు అర్ధవలసలకు విప్లవ మార్గాన్ని రూపొందించుట, విప్లవంలో ఎవరు మిత్రులో ఎవరు శత్రువులో తెలియజేయుట, విప్లవంలోని మూడు మంత్రందండాల గురించిన – పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటన – సూత్రీకరణ; దీర్ఘకాలిక ప్రజాయుద్ధ సిద్ధాంతం, మిలిటరీ యుద్ధ తంత్రానికి సంబంధించిన సూత్రాలను అభివృద్ధిపరచుట; రెండు పంథాల మధ్య పోరాటం, దిద్దుబాటు ఉద్యమాలు, విమర్శ-ఆత్మవిమర్శల గురించిన అవగాహనతో కార్మికవర్గ పార్టీ నిర్మాణ సూత్రాలను అభివృద్ధిపరచుట; రష్యా, చైనాల అనుభవాల ప్రాతిపదికపై సోషలిస్టు రాజకీయ అర్థశాస్త్రాన్ని అభివృద్ధిపరచుట, సోషలిజానికి పరివర్తనచెందే క్రమంలోని వైరుధ్యాలను సక్రమంగా పరిష్కరించడంగా సోషలిస్టు నిర్మాణ క్రమంపట్ల గతితార్కిక అవగాహన; చివరిదీ ముఖ్యమైనదీ, సోషలిజాన్ని సంఘటితపరచుకోవడం కోసమూ, ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకోసమూ, పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణను నివారించడం కోసమూ కార్మికవర్గ నియంతృత్వం కింద విప్లవాన్ని కొనసాగించే సిద్ధాంత ఆచరణలు, వాటి నిర్దిష్ట వ్యక్తీకరణ అయిన మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం.

మార్క్సిజం, లెనినిజం, మావోయిజం వేరు వేరు భావజాలాలు కావు. ఒకే సమగ్ర భావజాలపు నిరంతరాయమైన వృద్ధికీ, పురోగమనానికీ అవి ప్రాతినిధ్యం వహిస్తాయంతే. మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సార్వత్రికంగా అన్వయింపబడగల కార్మికవర్గ శాస్త్రీయ భావజాలం. ఉత్పత్తి కోసం పోరాటం, వర్గపోరాటం, శాస్త్రీయ ప్రయోగాలుగా సాగే మానవ జాతి సామాజిక ఆచరణను సంశ్లేషించడం ద్వారా కార్మికవర్గపు మహోపాధ్యాయులు, గొప్ప నాయకులు యీ సరియైన భావాల సముచ్ఛయాన్ని అభివృద్ధి చేసారు.

అందువలన మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని కొంత లోతుగా అర్ధం చేసుకోవాలంటే చలనశీలమైన దాని వృద్ధి క్రమాన్ని అర్ధంచేసుకోవడం అవసరం; వివిధ అభివృద్ధి దశలలోని మానవ సమాజపు భౌతిక పరిస్థితులను అర్ధం చేసుకోవడం అవసరం; ప్రత్యేకించి, మార్క్సిజం-లెనినిజం-మావోయిజపు సిద్ధాంత ఆచరణలు ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక స్థాయిలలో సాగిన లెక్కలేనన్ని వర్గపోరాటాల ద్వారా ఎలా అభివృద్ధి చెందాయో చూడడం అవసరం.

ఆ క్రమాన్ని చూద్దాం పదండి.





## ఒకటవ అధ్యాయం

# మార్క్సిజం రూపొందిన ఆర్థిక రాజకీయ నేపథ్యం

పద్దెనిమిదవ శతాబ్దం మలిభాగం నుండి పందొమ్మిదవ శతాబ్దం మధ్యవరకూ వాయవ్య యూరప్, ఉత్తర అమెరికా ప్రాంతాలలో పెట్టుబడిదారీ విధానం నాటకీయంగానూ, విప్లవకరంగానూ వృద్ధి చెందింది. ఫలితంగా పెట్టుబడిదారీ విధానం, ఆనాడు ప్రబలమైనదిగా వుండిన భూస్వామ్య విధానంపైన తిరుగులేని విజయం సాధించింది. మార్క్సిజం రూపొందినది ఆ కాలంలోనే . ప్రపంచ చరిత్రలోని అతి గొప్ప పరిణామాలు సంభవించిన కాలమది. కొద్దిపాటి పశ్చిమ యూరప్ ప్రభుత్వాల, ప్రత్యేకించి బ్రిటీషువారి ప్రపంచాధిపత్యం ఏర్పడిన కాలమది. ఆ ఆధిపత్యం పెట్టుబడిదారీ దేశాలలో విప్లవకరమైన సామాజిక, ఆర్థిక పరివర్తనకు దారి తీసింది. అంతేకాదు, అది, ప్రపంచంలోని పూరాతన నాగరికతలు, సామ్రాజ్యాలు పెద్ద సంఖ్యలో లొంగిపోవడానికి లేదా కుప్పకూలి పోవడానికి కూడా దారి తీసింది. భారత దేశం బ్రిటీషు గవర్నర్ల పాలనకింద వుండే ఒక రాష్ట్రంగా మారిపోయింది. ఇస్లామిక్ దేశాలు సంక్షోభంలోకి తోసివేయబడ్డాయి. 1839-42 మధ్యకాలంలో, గొప్ప చైనా సామ్రాజ్యం సైతం పాశ్చాత్య దోపిడీకి తలుపులు తెరవవలసిన స్థితికి నెట్టివేయబడింది. పాశ్చాత్య పెట్టుబడిదారీ వ్యాపారపు పురోగమనానికి కాలంతప్ప మరే అడ్డంకీ లేకుండా పోయింది. సరిగ్గా అదే విధంగా, 1848 నాటికల్లా పాశ్చాత్య ప్రభుత్వాలకు లేదా వ్యాపారవేత్తలకు, ఆక్రమించడం లాభసాటి కావచ్చునని వారికి అనిపించిన ఏ భూభాగాంపైనైనా గానీ విజయం సాధించడానికి ఎలాంటి అడ్డంకీ లేకుండా పోయింది.

బ్రహ్మాండమైన యీ మార్పులకు, ప్రపంచాన్ని కుదిపివేసిన రెండు విప్లవాలు గుండెకాయగా నిలిచాయి. అవి, బ్రిటన్ కేంద్రంగా సాగిన పారిశ్రామిక విప్లవం, 1789 నాటి ఫ్రెంచి విప్లవం. ఆ విప్లవాలు, అనేక బూర్జువా ప్రజాస్వామిక విప్లవాలకు దారితీసాయి. విప్లవకర ఆధునిక బూర్జువావర్గపు విజయవంతమైన పురోగమనానికి అవి ప్రాతినిధ్యం వహించాయి. శైశవ ప్రాయంలోని బూర్జువావర్గం, అంతకు ముందటి శతాబ్దాలలో పెక్కు పోరాటాలు సాగించి ఆ విప్లవాలకు కొంతవరకూ ప్రాతిపదికను తయారు చేసింది. వాటిలో పదహారవ శతాబ్దంనాటి మత సంస్కరణోద్యమమూ (ఎంగెల్స్ దృష్టిలో అది 'యూరప్‌లోని బూర్జువా విప్లవపు ప్రథమాంకం'), పదిహేడవ శతాబ్దపు మధ్యభాగంనాటి ఇంగ్లీషు విప్లవమూ ముఖ్యమైనవి. అంటే, యీ కాలంలోని బూర్జువా పరివర్తనకు అవసరమైన సామాజిక, ఆర్థిక శక్తులూ, మేధోసాధనాలూ చాలా కాలంగా సన్నద్ధమవుతూ వచ్చాయి, పరిపక్వమౌతూ వచ్చాయి.

అయితే, అదే సమయంలో, యీ కాలంలోని విప్లవాలూ, పరివర్తనలూ భవిష్యత్తులో

నాయకత్వంలో ఫ్రెంచి సైన్యం, రష్యా, బ్రిటన్‌లు మినహా దాదాపుగా మొత్తం యూరప్‌ను జయించింది. అతడి పాలన 1813-15 కాలంలోని ఓటమివరకూ సాగింది.

దాదాపుగా యూరప్ అంతటా భూస్వామ్య విధానం రద్దుకావడమనేది, ఫ్రెంచి విప్లవం వలన ప్రత్యక్షంగాగానీ లేదా పరోక్షంగాగానీ కలిగిన ఒక అతి ముఖ్యమైన పరిణామం. లాటిన్ యూరప్ (స్పెయిన్, ఇటలీ), పల్లపు దేశాలు (బెల్జియం, హాలెండ్), స్విట్జర్లాండ్, పశ్చిమ జర్మనీలలోని చాలా భాగంలో విజేతలైన ఫ్రెంచి సేనలు లేదా వారితో సహకరించిన లేదా వారినుండి ఉత్తేజాన్ని పొందిన స్థానిక ఉదారవాదులు భూస్వామ్య విధానాన్ని రద్దుచేసారు. వాయవ్య జర్మనీలో, క్రోషియా, స్లొవేనియా వంటి ఇలీరియన్ రాష్ట్రాలలో ఫ్రెంచి సంస్కరణలు భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా చట్టపరమైన విప్లవాన్ని ప్రారంభించాయి లేదా కొనసాగించాయి. ప్రష్యా రైతాంగం విముక్తిలో కూడా ఫ్రెంచి విప్లవ ప్రభావం నిర్ణయాత్మకమైనది. ఈ విధంగా ప్రధానంగా 1789-1812 మధ్య కాలంలో భూ సంబంధమైన ఆస్తులపైన బూర్జువా పద్ధతులను నెలకొల్పడానికి వాస్తవంగా చట్టపరమైన చర్యలు చేపట్టబడ్డాయి. అయితే అవి ఫ్రాన్స్‌లోనూ, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ మాత్రమే అత్యంత సమర్ధవంతంగా అమలు జరిగాయి. ఇతర ప్రాంతాలలో నెపోలియన్ మరణానంతరం ప్రతీఘాతుకులు వాటి అమలును మందగింపజేసారు. బూర్జువావర్గానికి ప్రాతినిధ్యం వహించే ఉదారవాదం ఎక్కడ తగినంత బలంగా వుండిందో అక్కడా, భూములను స్వాధీనం చేసుకోవడానికి చురుకైన మధ్యతరగతి కొనుగోలుదార్లు ఎక్కడ వుండెనో అక్కడా అవి వాస్తవంగా అమలులోకి వచ్చాయి.

## *బూర్జువా ప్రజాస్వామిక విప్లవాలు*

పెట్టుబడిదారీ విధానం ప్రపంచవ్యాప్తంగా విజయం సాధించిన క్రమంలో, అది అధికారాన్ని హస్తగతం చేసుకోవడం కోసం జరిపిన పెక్కు విజయవంతమైనటువంటి, కానటువంటి ప్రయత్నాలు సహజంగానే కొట్టవచ్చినట్లుగా కనిపిస్తాయి. నెపోలియన్ సేనలు ఓటమిపాలైన తరువాతి కాలంలో, 1815 నుండి 1848 వరకూ పెక్కు బూర్జువా విప్లవాలు సాగడం కనబడుతుంది. ఆ విప్లవాలు ప్రధానంగా పాశ్చాత్య ప్రపంచంలో - యూరప్, అమెరికాలలో కేంద్రీకృతమయ్యాయి. మొదటి విప్లవాల వెల్లువ 1820-24 మధ్యకాలంలో సాగింది. యూరప్‌లోని స్పెయిన్(1820), నేపుల్స్(1820), గ్రీసు(1821)లలో విప్లవాలు జరిగాయి. వీటిలో మొదటి రెండు విప్లవాలు అణచివేయబడ్డాయి. ఇక, గ్రీకు విప్లవం ప్రజారాశుల సార్వత్రిక తిరుగుబాటుగా ప్రారంభమై, అటోమన్ సామ్రాజ్యం నుండి స్వాతంత్ర్యాన్ని కోరుతూ సాగిన పోరాటంగా ఒక దశాబ్ద కాలంపాటూ కొనసాగింది. అది, గ్రీకు జాతిని ఐక్యం చేసింది. ఆ పోరాటం, అంతర్జాతీయ ఉదారవాదానికి ప్రేరణ అయింది, 1820ల కాలంలో యూరప్‌లోని వామపక్షాన్ని సమీకరించే అంశమయింది. స్పానిష్ విప్లవం అణచివేయబడినప్పటికీ, లాటిన్ అమెరికాలోని విముక్తి పోరాటాలు పునరుజ్జీవితం కావడానికి దారితీసింది. 1822 నాటికల్లా అది, స్పానిష్ అమెరికా అంటే 'గ్రేట్ కొలంబియా' (నేటి కొలంబియా, వెనిజులా, ఈక్వెడార్‌లతో కూడినది), అర్జెంటీనా,





పారిశ్రామిక ఉత్పత్తి విస్తరణకోసమై పెద్ద ఎత్తున నూతన ఆవిష్కరణలను అన్వయించడం వలన పారిశ్రామిక విప్లవపు వేగం వృద్ధి చెందింది. అయితే యీ విప్లవం బ్రిటన్‌లో బద్దలు కావడానికి కారణం, దానికి శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఆధిక్యత వుండడం కాదు. వాస్తవానికి, శాస్త్ర విజ్ఞానం విషయంలో, యితర దేశాలు – ప్రత్యేకించి ఫ్రాన్స్ – బ్రిటన్‌కన్నా చాలా ముందుండేవి. బ్రిటన్‌లోని భౌతిక పరిస్థితులు (ఆర్థిక, రాజకీయ) పెట్టుబడిదారీ విధానాన్ని పూర్తిగానూ, బంధనాలు లేకుండానూ వృద్ధి చెందనిచ్చాయి. అలా ఆ పరిస్థితులు బ్రిటన్ పారిశ్రామిక విప్లవ దేశం కావాలని నిర్ణయించాయి. అది 1649లోనే బూర్జువా ప్రజాస్వామిక విప్లవం జరిగిన దేశం. మొట్టమొదటిసారిగా అక్కడ రాజును పద్ధతి ప్రకారం విచారించి, శిక్షించారు. వ్యక్తిగత లాభం, ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ విధానపు అత్యున్నత లక్ష్యాలుగా అక్కడ గుర్తింపును పొందాయి. వ్యవసాయక సమస్యకు అక్కడ అప్పటికే విప్లవకరమైన పరిష్కారం లభించింది. అప్పటికే అక్కడ వ్యవసాయం ప్రధానంగా మార్కెట్ కోసం సాగుతోంది. భూస్వామ్యేతరమైన వస్తుతయారీ (manufacture) గ్రామీణ ప్రాంతంలో చాలా కాలంగా వ్యాప్తిచెందుతూ వుంది. పారిశ్రామికీకరణ యుగంలో వ్యవసాయ రంగం మూడు మౌలిక విధులను నిర్వర్తించవలసి వుంటుంది. అవి: త్వరితగతిని పెరిగే వ్యవసాయేతర జనాభాను పోషించడానికి గానూ ఉత్పత్తినీ, ఉత్పాదకతనూ వేగంగా పెంపొందింపజేయుట; పట్టణాలు, పరిశ్రమలలో పనికి కుదరగల శ్రామిక మిగులును – పెద్ద సంఖ్యలో వుండి, నిరంతరం పెరిగేటటువంటి మిగులును – సృష్టించుట; ఆర్థిక వ్యవస్థలోని మరింత ఆధునికమైన రంగాలలో వుపయోగించబడడం కోసం పెట్టుబడి సంచయనాన్ని జరిపే యంత్రాంగాన్ని సమకూర్చడం. ఈ మూడు విధులనూ నెరవేర్చడానికి గానూ, బ్రిటన్ వ్యవసాయరంగం అప్పటికే సమాయత్తం చేయబడింది. ప్రపంచ మార్కెట్టును సమకూర్చిన వలసల విస్తరణతో కలసి యీ అంతర్గత అంశాలు బ్రిటన్‌ని పారిశ్రామిక విప్లవానికి మాతృదేశంగా చేసాయి.

బ్రిటన్‌లో ప్రారంభమైన పారిశ్రామిక విప్లవం చాలా ఏళ్ళపాటూ అక్కడికే పరిమితమైంది. అయినాగానీ పారిశ్రామిక విప్లవం వలన కలిగిన ఫలితాలు మాత్రం ప్రపంచవ్యాప్తమైనవి. పశ్చిమ యూరప్‌లోని చాలా దేశాలూ, అమెరికా బ్రిటీషు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల మార్గాన్నే అనుసరించి అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ సమాజాలుగా మారాయి. మరోవంక వలసలు, అర్ధవలసలు బ్రిటన్‌కు, కొంతవరకూ యితర పారిశ్రామిక దేశాలకు తోకలుగా (appendages) వుండే స్థితికి నెట్టివేయబడ్డాయి. భారత దేశంలో, చేతివృత్తుల పరిశ్రమ నాశనం చేయబడి, పారిశ్రామిక వినాశం (deindustrialisation) జరిగింది. శతాబ్దాలుగా పాశ్చాత్య దేశాలకు వస్త్రాలను ఎగుమతి చేసిన దేశం, బ్రిటన్ నుండి నూలు బట్టలను దిగుమతి చేసుకునే స్థితికి నెట్టబడింది. 1820లో అది 11 మిలియన్ గజాల బట్టను దిగుమతి చేసుకుంది, కాగా అది, 1840 నాటికి 145 మిలియన్ గజాలకు పెరిగింది. అదే విధంగా, లాటిన్ అమెరికా కూడా 1820 నాటికి 56 మిలియన్ గజాల బట్టనూ, 1840 నాటికి 279 మిలియన్ గజాల బట్టనూ దిగుమతి చేసుకోవలసిన స్థితికి నెట్టివేయబడింది.

పారిశ్రామిక, వర్తక రంగాలలోని బ్రహ్మాండమైన యీ విస్తరణ, మధ్యతరగతి వర్గంగా

వుండిన పెట్టుబడిదారీ వర్గాన్ని ('బూర్జువాజీ' అనే పదానికి మధ్యతరగతి వర్గమనే అసలు అర్థం), పారిశ్రామిక కోటీశ్వరుల వర్గంగా- ఆధునిక పారిశ్రామిక బూర్జువా వర్గంగా మార్చింది. అంతవరకూ భూస్వామ్య ప్రభువులతో పోల్చినట్లయితే కొద్దిపాటి సాధన సంపత్తిని మాత్రమే కలిగి వుండిన యీ వర్గం, పారిశ్రామిక విప్లవానికి పూర్వం వూహించనైనా వూహించలేనంతటి సంపదను ఆర్జించింది. చాలా దేశాలలో భూస్వాములు(ఫ్యూడల్స్) అత్యంత సంపన్నులైన వ్యక్తులుగా యింకా కొనసాగారు. కానీ, ఆర్థిక వ్యవస్థలోని బూర్జువావర్గపు స్థానం త్వరితగతిని బలపడుతూ వుండింది. ఇది, బూర్జువావర్గానికి సమాజంలోని ఏ విషయాన్నయినాగానీ శాసించగల శక్తిని యిచ్చింది. పదహారవ శతాబ్దం నుండి యీ వర్గం తాత్విక, ఆర్థిక, రాజకీయ, మిలిటరీ రంగాలలో పెక్కు ప్రధాన పోరాటాలను సాగించింది. అది, యిక అప్పటి నుండి, పెద్ద ఫ్యూడల్ భూ యజమానులైన రాజులు, పోపులు, బిషప్పులు, ప్రభువులపైన అంతిమ విజయాన్ని సాధించడం కోసం పూనుకుంది. చాలా దేశాలలో బూర్జువా రిపబ్లిక్కులు ఏర్పడ్డాయి. ఆ బూర్జువా రిపబ్లిక్కులు కూలదోయబడి రాచరికం పునరుద్ధరింపబడిన చోటకూడా ఆధునిక బూర్జువావర్గం రాజ్యంలోనూ, సమాజంలోనూ తన ఆధిపత్య స్థానాన్ని నిలబెట్టుకోవడంలో సఫలమైంది.

## *ఫ్రెంచి విప్లవం*

విప్లవం ద్వారా, తరచుగా హింసాయుతంగా బూర్జువావర్గం రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకునే దశ (పీరియడ్) పదహారవ శతాబ్దంలోనే ప్రారంభమైంది. ఆ శతాబ్దం చివర్లో హాలెండ్‌లో మొట్టమొదటి బూర్జువా విప్లవమూ, 1649లో ఇంగ్లీషు విప్లవమూ జరిగాయి. 1776లో జరిగిన అమెరికా విప్లవం మరొక ప్రముఖ విప్లవం. అయితే, 1789లో జరిగిన ఫ్రెంచి విప్లవం అత్యంత ప్రబలమైన ప్రభావాన్ని కలుగజేసిన విప్లవం. పందొమ్మిదవ శతాబ్దపు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ప్రధానంగా బ్రిటీషు పారిశ్రామిక విప్లవపు ప్రభావం కింద రూపొందినది. కాగా, దాని రాజకీయాలూ భావజాలమూ ప్రధానంగా ఫ్రెంచి విప్లవంచే రూపొందినవి. ఆనాటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ యొక్క రైల్వేలకూ ఫాక్టరీలకూ, ఆర్థిక సారానికీ బ్రిటన్ నమూనాను సమకూర్చింది. కాగా, దాని విప్లవాలను సాగించింది ఫ్రాన్స్. యూరప్ రాజకీయాలను, ప్రపంచ రాజకీయాలను సైతం చాలావరకూ శాసించిన భావాలను అందించింది ఫ్రాన్స్. ప్రపంచంలోని చాలా భాగానికి ఉదారవాద, విప్లవకర(రాడికల్) ప్రజాస్వామిక రాజకీయాల ఫలాలను అందజేసినది ఫ్రాన్స్. జాతీయవాదమనే భావననూ, ఆ జాతీయవాదానికి మొట్టమొదటి గొప్ప ఉదాహరణనూ అందించింది ఫ్రాన్స్. ఫ్రెంచి ప్రభావం ద్వారానే, ఆధునిక ప్రపంచపు భావజాలం మొట్టమొదటిసారిగా పురాతన నాగరికతలలోకి చొచ్చుకుపోయింది.

యూరప్‌లోని అత్యంత శక్తివంతమైన, అధిక జనాభా కలిగిన దేశంలో ఫ్రెంచి విప్లవం జరిగింది. అది, ఆనాటి యితర విప్లవాల కంటే చాలా ఎక్కువ విప్లవకరమైన సామాజిక ప్రజా విప్లవం. పైగా, ఆనాటి విప్లవాలన్నింటిలోనూ అది మాత్రమే తన భావాలను వ్యాపింపజేయడానికీ, విశ్వజనీనమైనవిగా చేయడానికీ ప్రయత్నించింది. దాని



సేనలు ప్రపంచాన్ని విప్లవీకరించడం కోసం తరలిపోయాయి. కాగా దాని భావాలు నిజంగానే ఆ పని చేసాయి. దాని భావాల ప్రభావం సుదూర ప్రాంతంలోని భారత దేశానికీ, ఇస్లామిక్ దేశాలకూ కూడా సోకింది. ఫ్రెంచి విప్లవపు పరోక్ష ప్రభావం విశ్వజనీనమైనది. ఎందువలనంటే తరువాతి కాలంలోని విప్లవాలన్నింటికీ అది నమూనాను సమకూర్చింది, ఆ విప్లవ గుణపాఠాలు ఆధునిక సోషలిజం, కమ్యూనిజాలలోకి సైతం చేర్చబడ్డాయి.

ఫ్రెంచి విప్లవం, రాజ్యాంగ సంస్కరణలను కోరుతూ బూర్జువావర్గం చేపట్టిన ఉద్యమంగా ప్రారంభమైంది. అదే సమయంలో సంభవించిన 1788-89 తీవ్ర ఆర్థిక, సామాజిక సంక్షోభం దానిని మొదట పట్టణ పేదల ప్రజావెల్లువగానూ, అటుపిమ్మట విప్లవకర రైతాంగ ప్రజావెల్లువగానూ మార్చివేసింది. జూలై 14, 1789న పారిస్ ప్రజానీకం ప్రభుత్వ బందిఖానా అయిన బాస్టిల్ దుర్గాన్ని ముట్టడించింది. అది ఫ్రెంచి విప్లవంలోని కీలకమైన ఘటన. అది, విప్లవం రాష్ట్రాలలోని పట్టణాలకూ, గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించడానికి సంకేతమయింది. మూడు వారాల కాలంలో దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో తిరుగుబాటు వెల్లువెత్తింది. ఆ తిరుగుబాటు వెల్లువలో ఫ్రెంచి గ్రామీణ భూస్వామ్యపు సామాజిక నిర్మాణమూ, దానితోపాటే ఫ్రాన్స్ రాచరిక రాజ్యయంత్రాంగంలోని పెద్ద భాగమూ తుడిచిపెట్టుక పోయాయి. త్వరలోనే భూస్వామ్య హక్కులు (ఫ్యూడల్ ప్రివిలేజెస్) అధికారికంగా రద్దు చేయబడ్డాయి. అయితే, విప్లవపు మరింత విప్లవకర దశలో, 1793లో భూస్వామ్యం అంతిమంగా రద్దయింది. ఆగస్టు 1789లో మానవ, పౌర హక్కుల ప్రకటన ఆమోదింపబడింది. ఆ ప్రకటన ప్రభువుల హక్కులన్నింటికీ వ్యతిరేకమైనదేగానీ, ప్రజాస్వామిక సమసమాజాన్ని కోరినది కాదు. అది, 'ఉమ్మడి ప్రయోజనం ప్రాతిపదిక' పై సామాజిక అంతరాలను అనుమతించింది, వ్యక్తిగత ఆస్తి సహజ హక్కును గుర్తించింది. తొలి దశలో, అంటే 1791 వరకూ విప్లవానికి బూర్జువావర్గంలోని మితవాద సెక్షన్లు నాయకత్వం వహించాయి. అవి, రాజ్యాంగబద్ధ రాచరికం కింద బూర్జువావర్గ ప్రయోజనాలకనుగుణంగా పెద్ద ఎత్తున సంస్కరణలను ప్రవేశపెట్టాయి. అయితే, విదేశీ జోక్యంతో రాజు అధికారాలను పునరుద్ధరించడానికి జరిగిన ప్రయత్నం యుద్ధానికి దారితీసింది. రాజ్యం, బూర్జువావర్గంలోని మరింత విప్లవకర సెక్షన్ చేతుల్లోకి పోయింది. ఆ విప్లవకర బూర్జువా సెక్షన్‌కు జాకోబిన్లు ప్రాతినిధ్యం వహించారు. జాకోబిన్లు రాచరికాన్ని రద్దుచేసి రిపబ్లిక్‌ను ఏర్పాటుచేసారు. ఆ రిపబ్లిక్ ప్రజలకు సార్వత్రిక ఓటు హక్కునూ, తిరుగుబాటు జరిపే హక్కునూ, పని హక్కు లేదా భృతినీ కల్పించింది. ఇంకా మిగిలివున్న భూస్వామ్య హక్కులన్నింటినీ పరిహారం లేకుండా రద్దుచేసింది, ఫ్రెంచి వలసలలోని బానిసత్వాన్ని రద్దుచేసింది. జాకోబిన్ రిపబ్లిక్ పట్టణ, గ్రామీణ పేదలకు అనుకూలంగా చాలా చర్యలు చేపట్టింది. అయితే అది, బూర్జువావర్గానికి అతి ఎక్కువ విప్లవకరమైనదిగా రుజువైంది. యుద్ధం వలన కలిగిన కష్టాలవలన రిపబ్లిక్ ప్రజలలోని ఒక సెక్షన్ మద్దతును కోల్పోగా, రోబిస్పియర్‌వంటి రిపబ్లిక్ నాయకులు కూలదోయబడ్డారు, 1794లో మరణశిక్షకు గురయ్యారు. యుద్ధాలలో లభించిన విజయాలతో సైన్యం, త్వరలోనే రాజ్యపు అత్యంత శక్తివంతమైన అంగంగా మారింది. ఇది, సైన్యంలోకెల్లా అత్యంత విజయవంతమైన సేనాధిపతి అయిన నెపోలియన్ పాలన ఏర్పడడానికీ, సంఘటితం కావడానికీ దారితీసింది. నెపోలియన్

మధ్యకాలంలో రాబర్ట్ ఓవెన్ అధ్యక్షతన గ్రాండ్ నేషనల్ కన్సాలిడేటెడ్ ట్రేడ్ యూనియన్ (బృహత్తర జాతీయ ఐక్య కార్మిక సంఘం) ఏర్పడింది. దాని సభ్యత్వం యించుమించుగా 5,00,000 వుండేది. కార్మికుల సహకార సంస్థలను నిర్మించడంకోసమూ, ట్రేడ్ యూనియన్లను కార్మిక సహకార సంస్థల జాతీయ యూనియన్లుగా మార్చడంకోసమూ కూడా ప్రయత్నాలు జరిగాయి. కానీ ఆ ప్రయత్నాలు సఫలంకాలేదు.

1837లో మహత్తర చార్టిస్టు ఉద్యమం ప్రారంభమైంది. లెనిన్ దృష్టిలో అది, 'మొట్టమొదటి విశాలమైన, నిజంగా ప్రజాస్వభావం కలిగిన, రాజకీయంగా సంఘటితమైన కార్మికవర్గ విప్లవోద్యమం.' ఆ ఉద్యమపు ఆరు అంశాల ఛార్టరు పురుషులకు సార్వత్రిక ఓటు హక్కును, సమాన నియోజక వర్గాలను, వార్షిక పార్లమెంటులను, పార్లమెంటు సభ్యులకు జీతభత్యాలను, రహస్య బాలెట్‌ను కోరింది; పార్లమెంటు సభ్యులకు ఆస్తి సంబంధమైన అర్హతలు వుండరాదని కోరింది. కార్మికవర్గానికి రాజకీయ హక్కులను సాధించుకోవడమనేదే ఆ ఉద్యమపు ప్రధాన లక్ష్యం. ఆ ఉద్యమం పెద్ద ఎత్తున పిటీషన్లను సమర్పించడం, పెద్ద సభలనూ ప్రదర్శనలనూ నిర్వహించడమనే పద్ధతులు చేపట్టింది. అది 50 లక్షలకు పైగా సంతకాలను సేకరించింది. అది నిర్వహించిన ప్రదర్శనలలో కొన్నింట్లో 3,50,000 వరకూ జనం పాల్గొన్నారు. అది నార్తర్న్ స్టార్ అనే వారపత్రికను క్రమం తప్పకుండా నడిపేది. పార్లమెంటు ఆ డిమాండ్లను తిరస్కరించడంతోనే కార్మికులు చాలాచోట్ల సమ్మెలకు దిగారు, తిరుగుబాటు చేసారు. అయితే ఉద్యమం తీవ్రమైన అణచివేతకు గురై 1850 నాటికి సద్దుమణిగి పోయింది.

పెట్టుబడిదారీ ప్రపంచంలోని యితర ప్రాంతాలలో కార్మికుల నిర్మాణం, ఉద్యమం అంత విస్తృతమైన రూపాన్ని సంతరించుకోలేదు. ఆ దేశాలలో కార్మికులను అదుపులో వుంచేందుకోసమై అమానుషమైన చట్టాలు అమలులో వుండడమనేది అందుకు కొంతవరకూ కారణమే. కానీ, ఆ దేశాలలోని పారిశ్రామికీకరణ, బ్రిటన్‌లోని పారిశ్రామికీకరణ స్థాయి దరిదాపులకు పురోగమించకపోవడమనేదే అందుకు ప్రధాన కారణం. 1820లలో అమెరికాలో ట్రేడ్ యూనియన్లు వృద్ధిచెంది నేషనల్ ట్రేడ్ యూనియన్ రూపంలో 1834-1837 మధ్య ఒక కేంద్రం ఏర్పడింది. ఫ్రాన్స్, బెల్జియం, స్విట్జర్లాండ్, స్పెయిన్, జర్మనీ తదితర యూరప్ దేశాలలో కార్మికులు ప్రధానంగా పరస్పర లాభదాయక సమాజాలలోనూ (మ్యూచువల్ బెనిఫిట్ సొసైటీస్), సహకార సంస్థలలోనూ సంఘటితమయ్యారు. వీటిలో కొన్ని అత్యంత సంఘటితమైనవి. లయన్స్ (ఫ్రాన్స్) సిల్క్ కార్మికుల సమాజాన్ని అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అది, ఆ కార్మికులు 1831లో జరిపిన తిరుగుబాటులో కీలకమైన పాత్ర నిర్వహించింది. ఫ్రాన్స్‌లోని కార్మికుల అజ్ఞాత విప్లవ రాజకీయ బృందాలు కూడా ముఖ్యమైన పాత్రను నిర్వహించాయి. బ్రిటీషు నూలుబట్టల పోటీ కారణంగా పేదరికానికీ, పస్తులకూ గురైన సైలీషియా చేతిమగ్గాల నేత పనివారు 1844లో చేసిన పోరాటం కూడా అలాంటిదే. యువకుడైన మార్క్స్‌పైన ఆ పోరాటం అపారమైన ప్రభావాన్ని కలుగజేసింది.





చిలీ, పెరూల స్వాతంత్ర్యానికి దారితీసింది. 1821 నాటికి మెక్సికో స్వాతంత్ర్యాన్ని సాధించింది. 1822లో బ్రెజిల్ పోర్చుగల్ నుండి విడిపోయింది.

రెండవ విప్లవాల వెల్లువ (1829-34) యూరప్‌ని మరింత గాఢంగా ప్రభావితం చేసింది. 1830లో ఫ్రెంచి బూర్బన్ వంశపు రాచరికం (1815లో నెపోలియన్ ఓటమి తరువాత నెలకొల్పబడింది) కూలదోయబడడమనేది యీ రెండవ వెల్లువలోని కీలకమైన అంశం. ఈ విప్లవం ఓటమికి గురైంది, రిపబ్లిక్ ఏర్పాటుకు దారితీయలేదు. బాంకర్ల, ద్రవ్య ప్రభువుల (ఫైనాన్షియల్ అరిస్టోక్రసీ) మద్దతుతో రాజ్యాంగబద్ధ రాచరికం ఏర్పడడానికి అది దారితీసింది. అయినప్పటికీ యీ ఫ్రెంచి తిరుగుబాటు యూరప్‌లోని పలు యితర ప్రాంతాలలో ప్రజలను జాగృతం చేసింది. 1830లో బెల్జియం డచ్ వారినుండి స్వాతంత్ర్యాన్ని సాధించింది. పోలాండ్ రెండు సంవత్సరాలపాటూ దృఢసంకల్పంతో పోరాడిన పిమ్మట సైన్యంచే అణచివేయబడింది. ఇటలీ, జర్మనీలలోని వివిధ భాగాలకు ఆందోళనలు వ్యాపించాయి. స్విట్జర్లాండ్‌లో ఉదారవాదం విజయం సాధించింది. స్పెయిన్, పోర్చుగల్‌లలో ఉదారవాదులకూ, మతవాదులకూ(clericals) మధ్య అంతర్యుద్ధం బద్దలయింది. బ్రిటన్‌లో సైతం 1829లో కాథలిక్కు ఐర్లాండు విముక్తి చెందింది. ఫ్రెంచి ప్రభావంతో ఎన్నికల సంస్కరణలను కోరుతూ 1832 సంస్కరణల చట్టం వరకూ ఆందోళన సాగింది.

పశ్చిమ యూరప్‌లో బూర్జువావర్గ అధికారం చేతిలో, ప్రభువర్గ అధికారం నిర్ణయాత్మకమైన ఓటమికి గురికావడమనేది, 1830ల నాటి యీ విప్లవాల వెల్లువ వలన నికరంగా కలిగిన ఫలితం. బాంకర్లతోనూ, బడా పారిశ్రామికవేత్తలతోనూ, కొన్ని సందర్భాలలో ఉన్నతస్థాయి పౌర అధికారులతోనూ కూడిన బడా బూర్జువావర్గం పాలకవర్గమయింది. ఈ పాలకవర్గం, బూర్జువా రాజకీయాలను పెంపొందింపజేయడాన్ని అంగీకరించే ప్రభువర్గపు ఆమోదాన్ని పొందింది. అయితే అది, బయటినుండి, అసంతృప్తులైన చిన్నపాటి వ్యాపారులు, పెటీబూర్జువావర్గాలు సాగించే ఆందోళనల నుండీ, తొలి కార్మికవర్గ ఉద్యమాల నుండీ చికాకులను ఎదుర్కొంది.

1830 కీలకమైన మలుపు. అది నూతన సమాజం అభివృద్ధిలో దశాబ్దాలపాటూ సాగిన సంక్షోభానికి నాంది పలికింది. ఆ సంక్షోభం ప్రపంచాన్ని కుదిపివేసిన 1848 'యూరప్ ఖండ విప్లవ' వెల్లువ ఘటనలకు దారితీసింది. మరొక దీర్ఘకాలిక అర్థంలో కూడా 1830కి కీలకమైన ప్రాముఖ్యత వున్నది. బ్రిటన్, ఫ్రాన్స్ రాజకీయాలలో కార్మికవర్గం, ఒక స్వతంత్రమైన, స్వీయచైతన్యం కలిగిన శక్తిగా ఆవిర్భవించడాన్ని అది సూచిస్తుంది.

## కార్మికవర్గపు స్థితిగతులు

పారిశ్రామిక విప్లవం బూర్జువావర్గానికి చెప్పనలవికానంతటి సంపదను తెచ్చిపెట్టింది. అయితే, కార్మికుల విషయంలో అది అత్యంత పాశవికమైన దోపిడీకి మాత్రమే దారితీసింది. యంత్రాలకు సంబంధించిన నూతన ఆవిష్కరణలు జరగడమంటే, కార్మికునికి ఏమైనా వెసులుబాటుగానీ లేదా మేలుగానీ కలిగిందని అర్థం కాదు. పని దినం సుదీర్ఘం కావడమనీ, పెద్ద ఎత్తున స్త్రీలనూ పిల్లలనూ ఫాక్టరీలలో, మిల్లులలో వుపయోగించుకోవడమనీ మాత్రమే

అర్థం. బ్రిటీషు స్పిన్నింగ్ మిల్లులలో ఆరేళ్ళు పైబడిన పిల్లలు రోజుకి 14 నుండి 16 గంటలపాటూ శ్రమించవలసి వచ్చేది. స్త్రీలను కూడా పెద్ద ఎత్తున పనిలో పెట్టుకున్నారు. వాస్తవానికి, 1634-47 మధ్య కాలంలో ఇంగ్లీషు స్పిన్నింగ్ మిల్లులలోని మొత్తం కార్మికులలో మూడవవంతు మాత్రమే పురుషులు, సగంకన్నా ఎక్కువ స్త్రీలు, బాలికలు, యిక మిగిలినవారు పద్దెనిమిది ఏళ్ళలోపు బాలురు. ఇలా స్త్రీలను, పిల్లలను భారీఎత్తున పనిలో పెట్టుకోవడం వలన, పెట్టుబడిదారునికి చౌకగా శ్రమశక్తి లభించడంతోపాటూ కార్మికులపైన ఉత్తమమైన నియంత్రణకూడా సాధ్యమైంది. అదే సమయంలో కార్మికులపైన అమానుషమైన క్రమశిక్షణను రుద్దడానికిగానూ చట్టాల బలాన్ని పూర్తిగా వుపయోగించారు. పారిశ్రామిక వృద్ధి తొలిదశలో అన్ని దేశాలలోనూ కఠోరమైన యూనియన్ (కార్మికసంఘ) వ్యతిరేక చట్టాలు వుండేవి. 1824లో ఇంగ్లాండ్‌లో జరిగినట్లుగా, ఆ యూనియన్ చట్టాలనుండి కొంత వెసులుబాటు లభించినప్పుడు, వాటిస్థానే 1823 బ్రిటీషు యజమానుల నౌకర్ల ప్రవర్తనా నిబంధనావళివంటి ఖచ్చితమైన క్రమశిక్షణా చట్టాలు ప్రవేశించాయి. ఆ చట్టం, ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకుగానూ కార్మికులను జైళ్ళకు పంపి శిక్షించింది. ఎప్పుడో విధించే కొద్దిపాటి జరిమానా మినహా అందులో యజమానులకు వ్యతిరేకంగా మాత్రం దాదాపుగా ఎలాంటి నిబంధనలూ లేవు.

పెట్టుబడిదారులు, కొద్దిపాటి ఆదాయం కోసమని కార్మికుడు వారం పొడవునా అదేపనిగా కఠోరశ్రమ చేయవలసి వచ్చేటంత తక్కువగా వేతనాన్ని నిర్ణయించేవారు. కార్మికులను అదుపులో వుంచేందుకోసమని వారు అనుసరించిన ప్రధానమైన పద్ధతి అదే. అందువల్లనే యజమానుల దృష్టిలో "పేదరికమే మంచి ప్రవర్తనకు హామీగా వుండేది." ప్రత్యక్షంగా వేతనాలను తగ్గించడం ద్వారా, యంత్రంతోపోటీ ద్వారా యీ పేదరికానికి హామీ వుండేట్టుగా చూసుకునేవారు. ఆవిధంగానే, 1795లో 33 షిల్లింగులుగా వుండిన బోల్టన్(బ్రిటన్‌లోని) చేనేత కార్మికుని వారం వేతనం, 1795లో 14 షిల్లింగులకూ, 1815లో 4 షిల్లింగులకూ, 1829-34 మధ్యకాలంలో 4 షిల్లింగుల11/2 పెన్నీల నికర ఆదాయానికీ తగ్గించబడింది. గ్లాస్గో నూలు మిల్లులోని 12,000 మంది కార్మికులలో 10,000 మంది1833లో వారానికి 11 షిల్లింగులకన్నా తక్కువ సంపాదించేవారు. మాంచెస్టర్‌లోని 152 మిల్లులలో 131 మిల్లులలో సగటు వారం వేతనం 12 షిల్లింగులకన్నా తక్కువ. ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలలోని కొత్త ఫాక్టరీలలోని వేతనాలు, పని పరిస్థితులు అంతకన్నా ఘోరం. ఇక బెల్జియం 'పెట్టుబడిదారుల పాలిటి స్వర్గసీమ'గా వుండేదని మార్క్స్ పేర్కొన్నాడు.

## కార్మికవర్గ చైతన్యం, కార్మికవర్గ సంస్థలు

పారిశ్రామిక కార్మికవర్గపు జీవన పరిస్థితులు, పని పరిస్థితులు ఎంత ఘోరంగా వుండేవంటే, వారు తిరగబడే అవకాశం వుండడం మాత్రమేకాదు, నిజానికి వారు తిరగబడక తప్పని పరిస్థితి వుండేది. పందొమ్మిదవ శతాబ్దం ప్రథమార్థ భాగంలో కార్మిక ఉద్యమాలు, సోషలిస్టు ఉద్యమాలు, పెద్ద ఎత్తున సామాజిక అశాంతి తలెత్తాయి. వాటికన్నా ఎక్కువ అనివార్యమైనది ఆ కాలంలో మరొకటి వుండేది కాదు. కార్మికోద్యమం పేదవాని ఆక్రందనకు సమాధానాన్నిచ్చింది. అయితే, యీ కార్మికోద్యమాన్ని దుర్భరమైన కష్టాలకు వ్యతిరేకంగా





హఠాత్తుగా బద్దలయ్యే సామూహిక ఆగ్రహంతో గంగరగోళపరచరాదు. వర్గచైతన్యం, వర్గ ఆకాంక్ష అనేవి పందొమ్మిదవ శతాబ్దం తొలి భాగంలోని యీ కార్మికోద్యమంలోని నూతన అంశం. ఇప్పుడిక 'పేదలు', 'ధనికుల'తో తలపడడం కాదు. ఒక ప్రత్యేక వర్గం, శ్రామికుల వర్గం, కార్మికులు లేదా కార్మికవర్గం, మరొక ప్రత్యేక వర్గంతో, యజమానులు లేదా పెట్టుబడిదారులతో తలపడడం. ఫ్రెంచి విప్లవం యీ నూతన వర్గానికి ఆత్మవిశ్వాసాన్ని యిచ్చింది. పారిశ్రామిక విప్లవం యీ వర్గంచేత శాశ్వతంగా సంఘటితం కావలసిన అవసరాన్ని గుర్తింపచేసింది. అడపాదడపా తెలిపే నిరసనతోనే కార్మికవర్గం సముచితమైన జీవనోపాధిని సాధించుకోజాలదు. అందుకు, నిత్య జాగురుకత, నిర్మాణం, 'ఉద్యమ కార్యకలాపాలు' - కార్మికసంఘం, పరస్పర సహాయ లేక సహకార సంస్థ, కార్మికవర్గ సంస్థ, వార్తాపత్రిక, ఆందోళన అవసరం. ఆ కాలాన్ని శాసిస్తుండిన నిరంతరాయమైన సామాజిక మార్పు క్రమం, కార్మికవర్గం తమ పీడకుల అనుభవాలకూ భావాలకూ విరుద్ధమైన తమ సొంత అనుభవాల, భావాల ప్రాతిపదికపైన సమూలంగా మార్పు చెందిన సమాజమనే దృష్టినుండి ఆలోచించేట్టుగా చేసింది. ఆ సమాజం పోటీ సమాజంగా కాదు, సహకార సమాజంగా వుంటుంది. అది వ్యక్తిగతమైనది కాదు, సమిష్టిగతమైనది. అది 'సోషలిస్టు' సమాజం. అది స్వేచ్ఛా సమాజమన్న వట్టి పగటికల కాదు, వర్తమాన వ్యవస్థకు శాశ్వతమైన, ఆచరణాత్మకమైన ప్రత్యామ్నాయం.

ఈ అర్థంలో కార్మికవర్గ చైతన్యమనేది, 1789లోగానీ లేదా ఫ్రెంచి విప్లవ కాలంలోగానీ అస్థిత్వంలో లేదు. 1848లో సైతం బ్రిటన్, ఫ్రాన్స్‌లకు బయట మరెక్కడా అది అస్థిత్వంలో లేదు. రెండు విప్లవాలు మూర్తీభవించిన యీ రెండు దేశాలలో 1815-1848 మధ్యకాలంలో, ప్రత్యేకించి 1830 ప్రాంతంలో, అది అస్థిత్వంలోకి వచ్చింది.

అంతకు ముందు కూడా కార్మికవర్గ పోరాటాలు జరుగుతూ వుండేవి. అయితే అవి ప్రధానంగా యాదృచ్ఛికమైన ప్రజ్వలనాల రూపంలో వుండేవి. వాటికి దీర్ఘకాలికమైన దృష్టిగానీ, చైతన్యంగానీ వుండేవి కావు. బ్రిటీషు వస్త్ర పరిశ్రమలో 1810-11 మధ్యకాలంలో లుడ్డైటు యంత్ర విధ్వంసకుల చర్యలు యిందుకు ఉదాహరణలు. అప్పట్లో కార్మిక సంస్థలు కూడా వుండేవి. నిజానికి 1752 నాటికే బ్రిటన్‌లో ట్రేడ్ యూనియన్‌లు ఏర్పడ్డాయి. అయితే, 1818 ప్రాంతంలో మాత్రమే బ్రిటన్‌లోని శ్రామికులందరిమధ్యనా అనుసంధానం ఏర్పరచడం కోసం మొదటిసారిగా ప్రయత్నాలు జరిగాయి. అంటే, విభాగాలు, ప్రాంతాల వారీగా కార్మికులు ప్రత్యేకమైన బృందాలుగా విడి విడిగా వుండడాన్ని అధిగమించి, కార్మికవర్గ జాతీయ సౌహార్ద్రతను, విశ్వజనీన సౌహార్ద్రతను సైతం ఏర్పరచడం కోసం తొలి ప్రయత్నాలు జరిగాయి. ఇది, మొట్టమొదటిసారిగా, కార్మికుల ప్రదర్శనలూ తిరుగుబాట్లూ రాజ్యపు సాయుధ బలాన్ని ఎదుర్కొన్న కాలం కూడా. 1816లో లండన్లో, 1819లో మాంఛెస్టర్లో అలాంటి సంఘటనలు జరిగాయి. వీటిలో మాంఛెస్టర్ మరింత పెద్దది, ఆ పోరాటంలో 10 మంది కార్మికులు చంపబడ్డారు. ఊహాజనిత సోషలిస్టయిన రాబర్ట్ ఓవెన్ నాయకత్వంలో 1829-1834 మధ్యకాలంలో, జాతీయస్థాయి యూనియన్ నిర్మాణం కోసం ఉద్యమం మంచి వూపందుకున్నది. 1830లో నేషనల్ అసోసియేషన్ ఫర్ ద ప్రొటెక్షన్ ఆఫ్ లేబర్ (జాతీయ శ్రామిక పరిరక్షణ సంస్థ) ఏర్పడింది. ఆ తదుపరి 1833-34

వ్యక్తి యొక్క అత్యున్నత లక్ష్యం; అత్యధిక సంఖ్యాకుల అత్యధిక సంతోషమే సమాజ లక్ష్యం.

సిద్ధాంతపరంగా ఉదారవాద రాజకీయ దృక్పథం యిదేగానీ, బూర్జువావర్గం నిజ ఆచరణలో యీ పద్ధతిని అనుసరించనేలేదు. ఎందువలనంటే, వ్యక్తిగత ఆస్థి, వ్యక్తిగత సంస్థ, వ్యక్తిగత స్వేచ్ఛల విషయంలోని బూర్జువా హక్కులలో ప్రభుత్వ జోక్యాన్ని కూడా, అత్యధిక సంఖ్యాకులకు అత్యధిక సంతోషం, హేతుబద్ధమైన స్వీయ ప్రయోజనం అనే వాటి పరిధిలోకి వచ్చే విధంగా వ్యాఖ్యానించవచ్చును. అందువలన ఆచరణలో యీ బూర్జువా హక్కులు, ప్రభుత్వ జోక్యానికి గురికాకుండా లేదా హేతుబద్ధత అవసరాలకు లోబడకుండా పరిరక్షించబడ్డాయి. అందువల్లనే ఇంగ్లండుకు చెందిన జాన్ లాకే వ్యక్తిగత ఆస్థిని అత్యంత మౌలికమైన 'సహజ హక్కు' గా పేర్కొన్నాడు. స్వేచ్ఛా వాణిజ్యాన్ని, స్వేచ్ఛకున్న సాధారణమైన సహజహక్కు రూపం కిందికి తేవడానికిగానూ. ఫ్రెంచి విప్లవపు మానవ, పౌర హక్కుల ప్రకటన  సవరించబడింది.

## *సాంప్రదాయక రాజకీయ అర్థశాస్త్రం*

సాంప్రదాయక రాజకీయ అర్థశాస్త్రవేత్తల రచనలలో బూర్జువా ఉదారవాద భావజాలపు అంతస్సారం అత్యంత సమగ్రమైన రీతిలో ముందుకు తీసుకుపోబడింది. ఈ నూతన అధ్యయన రంగం సహజంగానే పారిశ్రామిక విప్లవపు పుట్టినిల్లయిన బ్రిటన్‌లో ఉన్నతస్థాయికి చేరింది. 1776లో ఆడం స్మిత్ 'వెల్త్ ఆఫ్ నేషన్స్'(దేశాల సంపద) ప్రచురించబడడంతో యీ సాంప్రదాయక అర్థశాస్త్రం ప్రారంభమైంది. 1817లో ప్రచురితమైన డేవిడ్ రికార్డో "ప్రిన్సిపుల్స్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ" (రాజకీయ అర్థశాస్త్ర సూత్రాలు)తో అది తారస్థాయినందుకుంది. 1830 నుండి దాని క్షీణదశ లేదా పరివర్తన ప్రారంభమైంది. ఆడం స్మిత్ (1723-90), స్వీయ ప్రయోజనంపట్ల ఆసక్తికలిగిన స్వతంత్రులైన వ్యక్తుల పోటీ కార్యకలాపాలను ఏ మేరకు సాధ్యమైతే ఆ మేరకు నియంత్రణ లేకుండా సాగనిచ్చినప్పుడు, 'సహజ' సామాజిక ఆర్థిక వ్యవస్థ ఉత్పన్నం కావడం మాత్రమేకాదు, దేశాల సంపద – మనుషులందరి సౌఖ్యమూ, సంక్షేమమూ, వాటి పర్యవసానంగా సంతోషమూ – సాధ్యమైనంత ఎక్కువ వేగంగా వృద్ధి చెందిందని వాదించాడు. ఈ సహజ వ్యవస్థకు ప్రాతిపదిక శ్రమవిభజన. అందువలన అతడు, ఉత్పత్తి సాధనాలను కలిగిన ఒక పెట్టుబడిదారీ వర్గం అస్థిత్వంలో వుండడమనేది, అందరికీ – తమను తాము పెట్టుబడిదారులకు కూలికి అమ్ముకునే కార్మికుల వర్గంతోసహా – మేలు చేసిందని తార్కికంగా రుజువు చేయడానికి ప్రయత్నించాడు. అలాగే అతడు, బ్రిటన్, జమైకాలు ఒకటి తయారైన పస్తువులను, మరొకటి ముడిచక్కెరను ఉత్పత్తి చేయడం ఆ రెంటికీ కూడా లాభదాయకమని చూపాడు. అత్యంత పేదదేశం సైతం యీవిధమైన శ్రమవిభజన ద్వారా, మరేవిధంగా కంటే ఎక్కువ ఉత్తమమైన జీవితాన్ని పొందగలుగుతుందని భావించాడు. పైగా, అది సకల సంబంధాలలోకీ అత్యంత సమానత్వంతో కూడిన సంబంధమైన, మార్కెట్లో జరిగే సమాన విలువల మధ్య మారకంపై ఆధారపడినది. కావున, ఆడం స్మిత్ దృష్టిలో, పెట్టుబడిదారీ విధానమెంత





రెండవ అధ్యాయం

# మార్క్సిజం రూపొందడానికి భూమికను సిద్ధపరచిన ప్రధాన భావజాల స్రవంతులు

పద్దెనిమిదవ శతాబ్దం చివరి భాగంలోని, పందొమ్మిదవ శతాబ్దం చివరి భాగంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల విశ్లేషణ, కార్మికవర్గ  భావజాలం ఆవిర్భవించడం అనివార్యమని సూచిస్తుంది. నిర్దిష్టంగా మార్క్సిజం యొక్క రూప, సారాలను అర్థం చేసుకోవాలంటే, ఆనాటి అత్యంత అభివృద్ధి చెందిన దేశాలలో మానవుని ఆలోచనా, భావాలూ అభివృద్ధిచెందిన క్రమాన్ని అర్థం చేసుకోవడం అవసరం. మానవ సమాజ అభివృద్ధికి ఆనాడు పెట్టుబడిదారీ విధానమే నాయకత్వ శక్తిగా వుండేది. అందువలన, సహజంగానే మార్క్సిజం, యూరోపియన్ చింతనలోని అత్యుత్తమమైనదానినంతా వుపయోగించుకుంది, తనకు ఆధారంగా చేసుకుంది. కావున, ఆనాటి అభివృద్ధి చెందిన యూరోపియన్ ఆలోచనలోని ప్రధాన స్రవంతుల స్థితినీ, పురోగతినీ పరిశీలిద్దాం.

## *జ్ఞాన వికాసం*

పద్దెనిమిదవ శతాబ్దంలో, పెట్టుబడిదారీ విధానం ఆవిర్భవిస్తుండిన సమయంలో, ఆనాటి భావ ప్రపంచాన్ని ప్రగతిశీలమైనదీ, తరచుగా విప్లవకరమైనదీ అయిన ఒక ఉద్యమం శాసిస్తుండేది.   భూస్వామ్య పద్ధతులకూ, సంస్థలకూ వ్యతిరేకంగా శైశవప్రాయంలోని బూర్జువావర్గమూ, సామాన్య ప్రజానీకమూ సాగించిన పోరాటంతో ముడిపడిన ఉద్యమమది. ఆ ఉద్యమమే మార్క్సిజం పుట్టుకకు మేధోపరమైన, భావజాలపరమైన నేపథ్యాన్ని సమకూర్చింది. ఆ ఉద్యమాన్నే జ్ఞానవికాసం లేదా పునరుజ్జీవనం (Enlightenment) అని పిలుస్తారు.

మానవ ప్రగతిపైన దృఢవిశ్వాసాన్ని కలిగిన ఆ జ్ఞానవికాస భావజాలపు మౌలిక సారం హేతువాదం, మానవతావాదాలతో కూడినది. మానవ చరిత్ర అభ్యున్నతి దిశగా సాగేదిగా వుంటుందేతప్ప, పతనోన్ముఖంగా సాగేదిగాగానీ లేక ఒకే సమతలంగుండా [ఒకేస్థాయిలో] దానినుండి పైకీ కిందికీ చలిస్తూ సాగేదిగాగానీ వుండదని అది విశ్వసించింది. ఉత్పత్తి, వర్తకాల వృద్ధి నుండీ, ఆ రెంటితోపాటూ వుంటుందని విశ్వసింపబడే ఆర్థిక, వైజ్ఞానిక హేతుబద్ధత (rationality) నుండీ ప్రధానంగా జ్ఞానవికాసం తన బలాన్ని సమకూర్చుకున్నది. మానవుని శాస్త్రీయ జ్ఞానమూ, ప్రకృతిపైన అతడి సాంకేతికపరమైన నియంత్రణా రోజురోజుకూ పెరుగుతుండడాన్ని జ్ఞానవికాసోద్యమపు ప్రధాన భావజాలకర్తలు

గుర్తించారు. తదనుగుణంగానే వారు, వివేచన(reason)ను వుపయోగించి మానవ సమాజమూ, వ్యక్తిగా మానవుడూ కూడా సర్వోత్కృష్టతను సాధించగలుగుతారనీ, చరిత్ర అలాచేసి తీరుతుందనీ విశ్వసించారు. వివేచన, స్వేచ్ఛలు కలసి సాగించే పురోగతి పట్ల విశ్వాసమనేది జ్ఞాన వికాసపు ముఖ్యసారం. విప్లవకర బూర్జువా భావజాలానికి అంటే సాంప్రదాయక బూర్జువా ఉదారవాదానికి ప్రాతిపదిక, అదే.

ఆ చింతనాపరుల దృష్టిలో, వివేచన, సర్వకాలీన (Eternal) న్యాయం, సమానత్వం వంటి సూత్రాలు స్వయంగా ప్రకృతినుండి, మానవుని నిరపేక్షమైన “సహజ హక్కుల”నుండి ఆవిర్భవిస్తాయి. ఆ సూత్రాల ప్రాతిపదికపైన సామాజిక సంబంధాలను పుర్వ్యవస్థీకరించాలని వారు తపన పడ్డారు. ఆ తపనే జ్ఞానవికాసంలో కొట్టవచ్చినట్లుగా కనబడే లక్షణం. ప్రగతిశీల భావాలూ జ్ఞానమూ వ్యాప్తిచెందడమూ, నైతిక ప్రమాణాలు పెంపొందడమూ అనేది, సామాజిక జీవిత పరివర్తనకు మౌలిక సాధనమని జ్ఞాన వికాసపు ప్రముఖులు భావించారు. ఎంగెల్స్ చెప్పినట్లూ, జ్ఞాన వికాసపు ఆదర్శాలు, ఆచరణలో “బూర్జువావర్గపు ఆదర్శవంతమైన రాజ్యం” తప్ప వేరేమీ కావు. ఆర్థికంగా అత్యంత ప్రగతిశీలమైన వర్గాలూ, ఆ కాలంలోని ప్రగతిలో అత్యంత ప్రత్యక్షంగా పాల్గొన్న వారూ యీ జ్ఞాన వికాసపు అత్యంత గొప్ప సమర్ధకులుగానూ, ఉద్యమకారులుగానూ వుండేవారు: వర్తక బృందాలు, ఆర్థికంగా వికాసం పొందిన భూస్వాములు, ఫైనాన్షియర్లు, శాస్త్రీయంగా ఆలోచించే ఆర్థిక, సామాజిక పాలనాధికారులు, విద్యావంతులైన మధ్యతరగతి వర్గం, కార్ఖానాదారులు (manufacturers), ఎంటర్‌ప్రెన్యుర్లు. సహజంగానే, రెండు విప్లవాలకు కేంద్రాలైన ఫ్రాన్స్, ఇంగ్లండులే యీ జ్ఞాన వికాసానికి కూడా ప్రధాన కేంద్రాలుగా వుండేవి.

లౌకిక, హేతువాద, ప్రగతిశీల వ్యక్తివాదం ‘జ్ఞాన వికాసం పొందిన’ చింతనను శాసించింది. వ్యక్తిని బంధించివుంచే సంకెళ్ళనుండి అతడికి స్వేచ్ఛను కలిగించడమే దాని ప్రధాన లక్ష్యం. అంటే, ప్రపంచంపైన యింకా ప్రభావం కలిగివున్న అజ్ఞానపూరితమైన మధ్యయుగాల సాంప్రదాయకవాదం నుండీ, చర్చిల అంధవిశ్వాసం నుండీ, పుట్టుకను బట్టి మనుషులను ఉన్నత, నీచ వర్గాల (ranks) దొంతరగా విభజించే హేతువిరుద్ధత నుండీ వ్యక్తికి స్వేచ్ఛను కల్పించడమే దాని ప్రధాన లక్ష్యం. సకల మానవుల స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేవి దాని నినాదాలు. కాలక్రమేణా అవి ఫ్రెంచి విప్లవ నినాదాలుగా మారాయి.

ఇంగ్లండులో, జ్ఞాన వికాస ఉద్యమం అక్కడి బూర్జువా విప్లవాన్ని వెన్నంటి వచ్చింది. దాని భావాలూ, లక్ష్యాలూ సాపేక్షికంగా మితమైనవి(moderate). ఇంగ్లండులోని జ్ఞాన వికాసపు ప్రముఖుడైన జాన్ లాకే, యింకా యితర ప్రతినిధులూ మతంలోనూ రాజకీయాలలోనూ కూడా వర్గ సామరస్యాన్ని ప్రబోధించారు. ఫ్రాన్స్‌లో జ్ఞాన వికాసం విప్లవానికి ముందు వచ్చింది. అది, విప్లవానికి భావజాలపరమైన సన్నాహాన్ని చేయడంలో నిర్ణయాత్మకమైన పాత్ర నిర్వహించింది. వోల్టేర్, మాంటెస్క్యూలు ఫ్రెంచి జ్ఞాన వికాసపు పితామహులు.

భూస్వామ్య, నిరంకుశ వ్యవస్థ యొక్క ఆధ్యాత్మిక దుర్గంగా వుండిన రోమన్ కాథలిక్క మతంపట్లా చర్చిపట్లా అచంచలమైన వ్యతిరేకతకూ, సమరశీలమైన మతవాద వ్యతిరేక





ధోరణికీ (anti-clericalism) ఫ్రెంచి జ్ఞాన వికాసం ప్రసిద్ధి చెందింది. అమెరికాలోని జ్ఞాన వికాసానికి, అమెరికా స్వాతంత్ర్య యుద్ధం (1775-1783) లో పాల్గొన్న విప్లవకర ప్రజాస్వామిక విభాగం - బెంజిమిన్ ఫ్రాంక్లిన్, థామస్ పైన్, థామస్ జెఫర్‌సన్ తదితరులు - నాయకత్వం వహించింది. రష్యా జ్ఞాన వికాసంలోని ఒక ధోరణిలో, అక్కడి ఆధునిక విప్లవకర సార్వత్రిక తిరుగుబాటు ఉద్యమంలోని సభ్యులు అంటే డిసెంబరిస్టులు (1825) కొందరు వుండేవారు. ఈవిధంగా జ్ఞాన వికాస చింతన, తరచుగా, బూర్జువా విప్లవాలకు తాత్వికమైన, భావజాలపరమైన ప్రాతిపదికను సమకూర్చే విప్లవకర పాత్రను నిర్వహించింది.

## *బూర్జువా ఉదారవాదం*

ఫ్రెంచి విప్లవం నాటివరకూ జ్ఞాన వికాసపు పురోగమన భావజాలం రూపొందించినవాటిలోకెల్లా అత్యంత శక్తివంతమైనదీ, అభివృద్ధి చెందినదీ సాంప్రదాయక బూర్జువా ఉదారవాదమే. అది, ఖచ్చితమైన హేతువాదం, లౌకికతలతో కూడినది. అంటే, అది ఒకవంక, వివేచన ద్వారా సకల విషయాలనూ తెలుసుకోగలిగిన శక్తీ, సకల సమస్యలను పరిష్కరించగలిగిన శక్తీ మానవులకు వుందని సూత్రరీత్యా అంగీకరించింది. మరోవంక, హేతువిరుద్ధమైన ప్రవర్తననూ, మతం వంటి సంఘటిత హేతువిరుద్ధ సంస్థలనూ అది వ్యతిరేకించింది. తాత్వికంగా అది భౌతికవాదం వైపుగానీ లేదా అనుభవవాదం వైపుగానీ మొగ్గింది. ప్రపంచం పట్లా, మనిషి పట్లా దాని ప్రమేయాలు (assumptions) సాధారణంగా తీవ్రమైన వ్యక్తివాదాన్ని వ్యక్తం చేసేవి.

క్లుప్తంగా చెప్పాలంటే, సాంప్రదాయక ఉదారవాదం దృష్టిలో మానవ ప్రపంచం స్వయం సంపూర్ణమైన (self-contained) వ్యక్తులనే అణువులతో కూడినదిగా వుంటుంది; ప్రతి అణువుకీ కొన్ని సహజసిద్ధమైన ఉద్వేగాలూ, ఆచరణకు పురిగొల్పే ప్రేరణలూ (inbuilt passions and drives) వుంటాయి; ప్రతి ఒక్కరూ తమ సంతృప్తులను గరిష్టం చేసుకోవాలనీ, అసంతృప్తులను కనిష్టం చేసుకోవాలనీ వాంఛిస్తారు; ఈ విషయంలో అంతా సమానులే; సహజంగానే ప్రతి ఒక్కరూ తమ వాంఛలకు (urges) హద్దులను గానీ లేదా వాటిలో జోక్యం చేసుకునే హక్కును గానీ గుర్తించరు. మరో విధంగా చెప్పాలంటే, అమెరికా స్వాతంత్ర్య ప్రకటన పేర్కొన్నట్లూ, ప్రతి మనిషీ “సహజంగా” జీవితాన్నీ, స్వేచ్ఛనూ, సంతోష సాధనకై కృషి చేయడాన్నీ కలిగి వుంటాడు. తన స్వీయ ప్రయోజన సాధనకోసం యత్నించే క్రమంలో, సమానులైన పోటీదారుల అరాచకత్వంలోని ప్రతి వ్యక్తీ కొందరు యితర వ్యక్తులతో కొన్ని సంబంధాలనేర్పరచుకోవడం లాభదాయకమని లేదా అనివార్యమని గుర్తిస్తాడు. తరచూ సామాజిక ‘ఒప్పందం’గా పిలుస్తుండే యీ ఉపయుక్తమైన ఏర్పాట్లే సమాజం, సామాజిక లేదా రాజకీయ బృందాలవుతాయి. అయితే, యీ సామాజిక ఏర్పాట్లు లేదా సంఘాలు (associations), తన యిష్టానుసారం ప్రవర్తించడానికి మానవునికి వున్న అపరిమితమైన ‘సహజ’ స్వేచ్ఛను కొంత కుదించి వేస్తాయి. అలాంటి జోక్యాన్ని ఆచరణాత్మకమైన కనిష్టస్థాయికి తగ్గించడమనేది రాజకీయాల కర్తవ్యాలలో ఒకటి. అందువలన సామాజిక లక్ష్యాలంటే వ్యక్తిగత లక్ష్యాల సంఖ్యాపరమైన కూడికే. సంతోషమనేదే ప్రతి

సోషలిస్టు బావనను వ్యాప్తి చెందించడానికి సంబంధించి, మార్క్సిస్టు పూర్వ సోషలిస్టు సిద్ధాంతాలలోకెల్లా అత్యంత బలమైన ప్రభావాన్ని నెరపినది సెయింట్ సైమనిజమే.

రాబర్ట్ ఓవెన్ (1771-1858) ఆ కాలంలోని మరొక ప్రముఖ సోషలిస్టు చింతనాపరుడు. 'సమాజం పట్ల నూతన దృష్టి' అనేది అతడి ప్రధాన సిద్ధాంత గ్రంథం. ఆ గ్రంథం ద్వారా అతడు, పారిశ్రామిక ద్రవ్య వ్యవస్థనూ, వేతనాలనూ, విద్యావిధానాన్నీ సంస్కరించవలసిన అవసరాన్ని గురించి, కార్ఖానా యజమానులనూ ప్రభుత్వాన్నీ ఒప్పించడానికి ప్రయత్నించాడు. ఈ సంస్కరణ, కేవలం కార్మికుల ప్రయోజనాలరీత్యా మాత్రమేగాక, పెట్టుబడిదారుల ప్రయోజనాల రీత్యా, మొత్తంగా సమాజ ప్రయోజనాలరీత్యా కూడా అవసరమని అతడు వాదించాడు. ఆ తదుపరి కరపత్రాలు, పత్రికలు, వ్యాసాలు, విజ్ఞప్తులు, పార్లమెంటుకు విన్నపాల ద్వారా అతడు తన సంస్కరణవాద భావాలను ప్రచారం చేసాడు. వాటిద్వారా అతడు పారిశ్రామికీకరణ ఘోర ఫలితాలను వెల్లడిచేసాడు, సాంకేతిక పురోగతిని అడ్డగించకుండానే దాని దుష్ఫలితాలకు విరుగుడుచేసే సామాజిక, విద్యాపరమైన చర్యలను చేపట్టవలసిందిగా అతడు కోరాడు. బాలల పని గంటలను కుదిస్తూ చట్టం రావడానికి కారణమైన ప్రధాన శక్తులలో అతడొకడు. మతానికి, వ్యక్తిగత ఆస్థికి వ్యతిరేకంగా అవిశ్రాంతంగా సాగించిన ప్రచారం వలన, బ్రిటన్‌లో అతడు తీవ్రమైనదాడికి గురయ్యాడు. అందువలన అతడు అమెరికాకు తరలిపోయాడు. అక్కడ అతడు కమ్యూనిస్టు సమాజాలను (సెటిల్మెంట్‌లను) ఏర్పాటు చేయాలని విఫల ప్రయత్నం చేసాడు. అయితే బ్రిటన్‌కు తిరిగివచ్చినాక, అతడు ట్రేడ్ యూనియన్ ఉద్యమపు, కార్మిక సహకార ఉద్యమపు మొట్టమొదటి ప్రముఖ ఆర్గనైజరు అయ్యాడు. ఆ తరువాతి కాలంలో, సామరస్యపూర్వకమైన (harmonious) భవిష్యత్ సమాజానికి కేంద్రకాలుగా వుండేటటువంటి, వ్యవసాయ, పారిశ్రామిక కార్యకలాపాలను చేపట్టే కమ్యూనిస్టు సెటిల్మెంట్‌ల పట్ల విశ్వాసాన్ని ప్రకటించాడు. వీటిలోని, చక్కని వ్యవస్థీకరణ, సహకారం కారణంగా ప్రజలు మరింత ఎక్కువ యిష్టపూర్వకంగానూ, ఎక్కువ పరిమాణంలోనూ, మరెక్కడికన్నా చౌక రేటుకీ ఉత్పత్తి సాగిస్తారని అతడు విశ్వసించాడు. ఓవెన్ సిద్ధాంతం ఆచరణాత్మక అనుభవం నుండి పుట్టినదే. అయినప్పటికీ, ఫ్రెంచి సోషలిస్టులవలెనే అది కూడా సోషలిజమనేది ఒక విశిష్టమైన ఆవిష్కరణనీ, అది సరయినదనేది సుస్పష్టమే కాబట్టి దానిని ప్రకటించడంతోనే అన్ని వర్గాలూ దానిని ఆమోదిస్తాయనీ, అనే విశ్వాసాన్ని(conviction)కేంద్రంగా చేసుకున్నది. అస్థిత్వంలో వున్న రాజ్యపు అధికారం సహాయంతోనూ, సార్వజనీనమైన మానవ ప్రయోజనాల కోసం విజ్ఞప్తి చేయడంద్వారానూ సోషలిస్టు స్పిరిట్‌తో కూడిన విప్లవకరమైన ఆర్థిక సంస్కరణను అమలు చేయడం సాధ్యమని ఓవెన్ విశ్వసించాడు. ఓవెన్ సిద్ధాంతం, బ్రిటీషు కార్మికోద్యమంలో ఒక నూతన దశను ప్రారంభించింది. నిరాశా నిస్పృహలతో హఠాత్తుగా బద్దలయ్యేదిగా మాత్రమే వుండిన బ్రిటీషు కార్మికోద్యమం, యీ దశలో ఒక వ్యవస్థీకృత శక్తిగా మారింది. ఆర్థిక ప్రయోజనాలకు రాజకీయ పోరాటాన్ని సూటిగా లోబరిచే ఓవెన్ దృక్పథం, నేటికీ బ్రిటీషు ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో కనబడుతుంది. కార్మికుల రాజకీయ పార్టీలను ట్రేడ్ యూనియన్ల అంగాలుగా(organs)గా వ్యవహరించే సోషల్ డెమోక్రాటిక్ నిర్మాణాలు ఆ సిద్ధాంతపు కొనసాగింపే.





సహజమైనదో పురోగతి కూడా అంతే సహజమైనది. గతం దానికి నిర్మించిన అడ్డంకులను తొలగిస్తే పురోగతి అనివార్యంగా జరిగి తీరుతుంది. ఉత్పత్తి పురోగతితో పాటే కళలు, విజ్ఞానశాస్త్రాలు, సాధారణంగా నాగరికతా కూడా పురోగమించాయి.

సకలాన్నీ జయించే స్వభావం కలిగిన పెట్టుబడిదారీ విధానపు యీ సౌఖ్య దృష్టి (comforting view) ఆమోదాన్ని పొందింది. అయితే, అందుకు కారణం ఆనాడు తిరుగులేనిదిగా భావించబడిన దాని నిగమన పద్ధతి(deductive reasoning) యొక్క స్వభావం మాత్రమే కాదు. అంతకంటే ఎక్కువగా దానికి ప్రాతిపదిక, అత్యంత స్పష్టంగా ద్యోతకమయ్యే పద్దెనిమిదవ శతాబ్దపు పెట్టుబడిదారీ విదానంలో, యూరోపియన్ నాగరికతలో వుంది. అయితే,1810-1840 ల మధ్య పెట్టుబడిదారీ విస్తరణ గట్టి చిక్కుల్లో పడ్డంతోనే యీ మానసిక స్థితి మారిపోయింది. ఆశావాదం విమర్శగా మారింది. ఇక విమర్శనాత్మక పరిశీలనా దశ ప్రారంభమైంది. ప్రత్యేకించి, ఆడం స్మిత్ కాలంలో ఆర్థిక శాస్త్రవేత్తలు ప్రధానంగా కేంద్రీకరిస్తూ వుండిన పంపిణీ, ఉత్పత్తుల మధ్య సంబంధం పట్ల యీ విమర్శనాత్మక పరిశీలన సాగింది.

డేవిడ్ రికార్డో (1792-1823) కృషి, ఆ విమర్శనాత్మక పరిశీలనా దశకు చెందినది. అతడు, ఆనాటి పెట్టుబడిదారీవర్గం ఎదుర్కొంటుండిన ఆచరణాత్మక సమస్యలలో హృదయపూర్వకంగా పాల్గొన్న అర్థశాస్త్రవేత్త. స్వేచ్ఛాయుత వాణిజ్యమనే ఆశయంకోసమూ, భూస్వాములకు వ్యతిరేకంగానూ ఉద్యమించినవాడు. రికార్డో, ఆడం స్మిత్ విస్మరించిన పెట్టుబడిదారీ వ్యవస్థలోని వైరుధ్యాలను ఎత్తిచూపాడు. లాభంరేటు క్షీణించే ధోరణి, అలాంటి ముఖ్య అంశాలలో ఒకటి. అంతకన్నా ముఖ్యమైనది, అతడు రూపొందించిన ప్రాథమికమైన సాధారణ శ్రమజన్య విలువ సిద్ధాంతం. సకల విలువలకూ శ్రమే మూలమనీ, కార్మికుడు వేతనాల రూపేణా తాను ప్రతిఫలంగా పొందే దానికంటే ఎక్కువగా ఉత్పత్తిచేసే మిగులునే పెట్టుబడిదారులు లాభంగానూ, భూస్వాములు కౌలుగానూ భుక్తం చేసుకుంటారనీ మొట్టమొదటిసారిగా రికార్డో స్పష్టం చేసాడు. అయితే రికార్డో తన శ్రమజన్య విలువ సిద్ధాంతాన్ని, దానినుండి వచ్చే సామాజిక పరమైన నిర్ధారణలవరకూ తార్కికంగా కొనసాగించలేదు. పెట్టుబడిదారులు వాస్తవానికి కార్మికులను దోపిడీ చేస్తున్నారనీ, దోపిడీ అంతం కావాలంటే పెట్టుబడిదారులు అంతం కావలసిందేననీ అతడు స్పష్టం చేయలేదు. అయితే, అనతికాలంలోనే బ్రిటన్‌లో ఆవిర్భవించిన రికార్డియన్ 'శ్రమ ఆర్థిక శాస్త్రవేత్తలు' యీ విశ్లేషణను చేపట్టారు.

అంతకు ముందటి దశలో వలెనే నిరంతరాయమైన, వేగవంతమైన పెట్టుబడిదారీ విస్తరణ కొనసాగి వుండినట్లయితే, అలాంటి విశ్లేషణకూ, పెట్టుబడిదారీ విధానంపైన విమర్శకూ అంతగా విలువ లభించి వుండేది కాదు. కానీ పెట్టుబడిదారీ విధానం సంక్షోభాలను ఎదుర్కోవడం ప్రారంభమైంది. మొదట, 1793 నుండి ఆర్థిక వ్యవస్థలోని నిర్దిష్ట వస్తుతయారీ, ఫైనాన్షియల్ రంగాలలో స్థానిక సంక్షోభాలు సంభవించాయి. అటుపిమ్మట, 1825-26, 1836-37, 1839-42, 1846-48, వగైరా సర్వత్రా వ్యాపించిన కాలానుగత (పీరియాడిక్) సాధారణ సంక్షోభాలు సంభవించాయి. సిస్మాండి, వేడ్ వంటి అర్థశాస్త్రవేత్తలూ యింకా

యితరులూ కూడా, సంక్షోభాలకు కారణం పెట్టుబడిదారీ వ్యవస్థ స్వభావంలోనే వుందని గుర్తించడం ప్రారంభించారు. ఈ పరిస్థితులలో, ప్రత్యేకించి 1830 తరువాత పెట్టుబడిదారీ విధానంలోని వైరుధ్యాలు పదునెక్కుతుండడంతో బూర్జువావర్గం రికార్డియన్ సిద్ధాంతాలను సైతం అనుమానాస్పద దృష్టితో చూడసాగింది. నిజానికి కొందరు బూర్జువా రచయితలు, సమాజంలోని ఆందోళనకారులకూ, విచ్ఛిన్నకారులకూ రికార్డోను ప్రేరణగా చూసారు. అయితే, రికార్డో రచనల నుండి కలిగిన అలాంటి ప్రత్యక్షమైన, తక్షణమైన ప్రేరణ గణనీయమైనదేమీ కాకపోవచ్చును. కానీ, అతడి రచనలు, పెట్టుబడిదారీ విధానం పునాదిపైన మరింత తీవ్రమైన, దీర్ఘకాలికమైన దాడికి అవసరమైన ప్రాథమిక కృషిని (ground work) చేసాయనడం నిస్సందేహం. మార్క్స్, పెట్టుబడిదారీ విధానంపైన తన విమర్శను సాగించే క్రమంలో, రికార్డో శ్రమజన్య విలువ సిద్ధాంతాన్నీ, సాంప్రదాయిక అర్థశాస్త్రవేత్తల కృషినీ వినియోగించుకుని అభివృద్ధి చేసాడు.

## *సోషలిస్టు సిద్ధాంతాలు*

ఈలోగా, సాంప్రదాయక బూర్జువా ఉదారవాదం, ప్రగతి అనివార్యతపట్లా, వాంఛనీయతపట్లా జ్ఞాన వికాసపు విశ్వాసాన్ని కోల్పోవడం ప్రారంభమైంది. అదే సమయంలో ఒక నూతన భావజాలం, సోషలిజం, పద్దెనిమిదవ శతాబ్దపు సత్యాలను పునర్నిర్వచించడం ప్రారంభించింది. ఉమ్మడి యాజమాన్యంగల సర్వోత్కృష్ట (perfect) సమాజం గురించి కలలుగన్న స్వాప్నికులు కాలానుగతంగా ఆవిర్భవిస్తుండడం చరిత్ర పొడవునా కనిపిస్తుంది. అయితే, యీ కాలపు సోషలిస్టులు కేవలం అలా తిరిగి తలెత్తిన స్వాప్నికులు మాత్రమే కాదు. వారు సంతోషదాయకమైన, శాంతిదాయకమైన ఏదో పారిశ్రామిక పూర్వ సమాజం తిరిగి రావాలని తపించినవారు కారు. అందుకు భిన్నంగా, ఆధునిక సోషలిజాన్ని సంభవం చేసిన పారిశ్రామిక విప్లవాన్ని అంగీకరించడమనేది, వారిలో కొట్టవచ్చినట్లుగా కనిపించే లక్షణం. పారిశ్రామిక సమాజాన్ని వారు మరింత ముందుకు, హేతుబద్ధమైన, మరింత శాస్త్రీయమైన దశకు తీసుకు పోవాలని ప్రయత్నించారు.

ఫ్రెంచి విప్లవం తరువాత సోషలిజం యొక్క మొదటి చురుకైన వ్యక్తీకరణ గ్రాఖ్ బబేఫ్ కుట్రలో కనబడుతుంది. బబేఫ్, బబొవిస్టులు ప్రధానంగా రూసోనుండి లేదా ఉటోపియనిస్టుల నుండి లేదా జ్ఞాన వికాసం నుండి తమ తత్వశాస్త్రాన్ని స్వీకరించారు. సమానత్వ భావం వారి భావాలకు మౌలిక ప్రాతిపదిక (premise). అందువలన వారు, వ్యక్తిగత ఆస్థిని రద్దుపరచి, చేసిన పనితో సంబంధం లేకుండా సంపదను సమానంగా పంపిణీ చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. వారసత్వహక్కు వుండదు, పెద్ద నగరాలు వుండవు, అందరూ శారీరక శ్రమ చేయవలసిందిగా నిర్బంధించబడతారు, అందరూ ఒకేవిధంగా జీవిస్తారు. బబొవిస్టులు  కుట్ర ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని పథకం వేసారు. ప్రజలు విద్యావంతులై, ఎన్నుకున్న సంస్థల ద్వారా పాలన సాగించగలిగేటంతవరకూ ఈ కుట్రదారులు ప్రజారాశుల తరపున పాలన సాగిస్తారని భావించబడింది. 1796లో బబేఫ్ కుట్ర వెల్లడైపోయింది, ఆయనకు మరణశిక్ష విధించబడింది.





అతడి భావాలను లూయీ బ్లాంకీ కొంతవరకూ అమలు చేసాడు. బబొవిస్టు కార్యక్రమం నిర్దిష్టమైన వర్గ భావనల (categories) రూపంలో వ్యక్తం చేయబడలేదు. అది కేవలం ధనిక, పేద లేదా ప్రజలు, నిరంకుశులు అనే పదాలతోనే చెప్పబడింది. అయినప్పటికీ, వ్యక్తిగత ఆస్థి సమాజానికి పునాదిగా వుండడాన్ని ఆర్థికంగా విమర్శించడానికి జరిగిన తొలి ప్రయత్నాలలో అది ఒకటి.

క్లాడి హెన్రీ కామ్టె డి సెంట్ సైమన్(1760-1825)ని ఆధునిక సైద్ధాంతిక సోషలిజపు నిజ వ్యవస్థాపకునిగా గుర్తిస్తారు. సైమన్, సోషలిజం ఒక ఆదర్శం మాత్రమేకాదనీ, చారిత్రక క్రమం యొక్క ఫలితమనీ భావించాడు. పారిశ్రామిక కేంద్రీకరణకు దారితీస్తున్న భవిష్యత్ 'సజీవ' సామాజిక సమూహపు (organic social community) సూత్రాలను అతడు రూపొందించాడు. ఆ భవిష్యత్ సమాజం, ఉత్పత్తి ప్రణాళికాబద్ధంగా సాగేదిగానూ, సామాజిక అవసరాలు కొలబద్దగా వుండేదిగానూ వుంటుంది; వ్యక్తిగత ఆస్థి సాధారణ సంక్షేమానికి లోబడి వుంటుంది, వారసత్వం రద్దు చేయబడుతుంది. సమాజంలోని అంతస్తుల దొంతర (hierarchy) యిక వారసత్వంగా సంక్రమించేదిగా వుండదు; సమాజపు సాధారణ అభివృద్ధిని అజమాయిషీచేసే విజ్ఞులు ఉన్నత స్థానాలలో వుంటారు. నూతన పారిశ్రామిక వ్యవస్థ కార్మికవర్గపు దైన్యస్థితిని అంతం చేస్తుంది. అయితే సెంట్ సైమన్ యొక్క యీ ప్రణాళికలను అమలుపరిచే వర్గం పీడిత కార్మికులు కారు. ఆయన అభిప్రాయం ప్రకారం, కార్ఖానా యజమానులు, బాంకర్లు, స్కాలర్లు (పండితులు), కళాకారులు యీ నూతన సిద్ధాంతాన్ని ఒక్కసారి ఆమోదించినట్లయితే, వారే యీ పరివర్తనను అమలుచేస్తారు. ఈ మార్పును తీసుకురావడానికి, పారిశ్రామికవేత్తలు పార్లమెంటు అధికారాన్ని చేపట్టడంవంటి శాంతియుత సంస్కరణల కంటే ఎక్కువ మరేమీ అవసరంలేదు. సెంట్ సైమన్ తన ప్రణాళికకు మద్దతునివ్వవలసిందిగా అధికారంలోవున్న వర్గానికి విజ్ఞప్తి చేసాడు కూడా. అతడి సిద్ధాంతపు అత్యంత ముఖ్య లక్షణాలను యిలా చెప్పవచ్చు: చరిత్ర యొక్క క్రమబద్దత (regularity) పట్లా, అది సోషలిజం దిశగా నిరాఘాటంగా పయనించడం పట్లా దృఢమైన విశ్వాసం; అరాచక పోటీ యొక్క వినాశకర ఫలితాలు, ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికా రచన ఆవశ్యకత; సామాజిక పురోగతికి సాధనంగా విజ్ఞానశాస్త్రం; రాజకీయ-ఆర్థిక సమస్యల పట్ల అంతర్జాతీయ దృక్పథం. సెంట్ సైమన్ భావాలలోని కొన్ని ప్రతికూల (నెగెటివ్) అంశాలు: సోషలిస్టు పరివర్తన తీసుకురావడం కోసం రాజ్యాన్ని యధాతథంగానే వినియోగించుకోగలగడం; వర్గాలమధ్య సహకారం కోసం విజ్ఞప్తి చేయడం; తన పారిశ్రామిక వ్యవస్థకు మత స్వభావాన్ని యిచ్చుట. సెంట్ సైమన్ మరణానంతర కాలంలో, అతడి అనుచరులు తరచుగా అతడి బోధనలలోని మతపరమైన అంశాలకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వడంతో సెంట్ సైమనిజం ఒక మత శాఖగా తయారైంది. అయితే దాని ప్రభావం పలువురు ప్రముఖుల ద్వారా కొనసాగింది. సోషలిస్టు లూయీ బ్లాంక్ సెంట్ సైమన్ శిష్యుడు. జర్మన్ కార్మికవర్గపు తొలి రాజకీయ నిర్మాణకర్త (ఆర్గనైజర్) లాసాల్, లూయీ బ్లాంక్ ద్వారా సెంట్ సైమన్ శిష్యుడే. ఇక పారిశ్రామిక రంగంలో, సెంట్ సైమన్ శిష్యుడొకడు సూయజ్ కాలువను నిర్మించాడు. మరొక శిష్యుడు ఒక రైల్వేలైనుకు మేనేజరయ్యాడు. వాస్తవానికి, యూరప్‌లోని వివిధ ప్రాంతాలలో విద్యావంతులైన వర్గాలలో

trinsic) పలు వైరుధ్యాలను గుర్తించుట. కాంట్ చింతనలో, ప్రతీఘాతుకమైనవికాగలిగిన అంశాలు యివి: తెలుసుకోవడానికి సంబంధించిన మౌలికమైన అసాధ్యతను గురించిన అతని బోధనలు('అంతుబట్టని వస్తువులు'); మానవ జ్ఞానానికి అందుబాటులో వుండే దృగ్గోచరాంశాలకూ, మానవునికి అందరానిదిగా వుండే వాటి అంతస్సారానికీ మధ్య అడ్డంకిని అధిగమించడం అసాధ్యంగా భావించడం; భౌతికవాదానికీ భావవాదానికీ, విజ్ఞానశాస్త్ర జ్ఞానానికీ మతవిశ్వాసానికీ మధ్య సయోధ్య కుదర్చడానికి ప్రయత్నాలు చేయడం.

హెగెల్ ఒక తాత్విక వ్యవస్థను నిర్మించాడు. ఆ తాత్విక వ్యవస్థలో "మొత్తంగా ప్రపంచం - ప్రాకృతికం, చారిత్రకం, మేధోపరం – ఒక క్రమంగా, అంటే నిరంతరాయమైన చలనం, మార్పు, పరివర్తన, అభివృద్ధిలో వున్నదిగా వ్యక్తీకరించబడింది; మొత్తం చలనాన్ని, అభివృద్ధిని ఒకే అవిచ్ఛిన్నమైన మొత్తంగా చేసే అంతర్గతమైన అనుసంధానాన్ని (connection) కనుగొనడంకోసం చేసిన ప్రయత్నమిది."[4] హెగెల్ రూపొందించిన వ్యవస్థలో మూడు భాగాలున్నాయి: తర్కం, ప్రాకృతిక తత్వశాస్త్రం, ఆత్మిక తత్వశాస్త్రం. మొదటి భాగంలో హెగెల్, ప్రకృతి సృష్టించబడేంతవరకూ భగవంతుని మనస్సులో సాగిన ఆలోచన ప్రగతిని గురించి చర్చిస్తాడు. రెండవ భాగంలో అతడు, సృష్టించబడిన ప్రకృతిలోనే అంతర్గతంగా సాగిన ఆలోచన యొక్క అభివృద్ధిని పరిశీలిస్తాడు. ఇక మూడవ దశలో, ఆ ఆలోచన మానవుని ఆత్మలో తిరిగి తానుగా మారుతుంది. మానవ జ్ఞానం, సామాజిక చైతన్యాల పురోగతిని గురించి గతితార్కిక పద్ధతిలో వ్యక్తం చేసిన భావాలు, ఆ వ్యవస్థకు ముఖ్యసారాన్ని సమకూర్చాయి.

జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రం పూర్తిగా బూర్జువా దృగంశం. దాని ప్రధాన కర్తలంతా ఫ్రెంచి విప్లవాన్ని కీర్తించారు, చాలా కాలంపాటు దానికి విధేయంగా ఉన్నారు. జ్ఞాన వికాసం, కాంట్ చింతనకు ప్రాతిపదిక (frame-work) కాగా, హెగెల్‌కు ప్రారంభస్థానం. ఈ యిద్దరి తత్వశాస్త్రమూ ప్రగతి అనే భావంలో లోతుగా వేళ్ళూనుకున్నది; హెగెల్ తత్వశాస్త్రం మొత్తంగా పరిణామం, ఆవశ్యక ప్రగతులతో కూడినది. పైగా ఇద్దరూ బ్రిటీషు రాజకీయ అర్థశాస్త్రవేత్తల రచనలను అధ్యయనం చేసారు, బహూశా కొంతవరకూ ఆడం స్మిత్‌చే ప్రభావితులై వుంటారు. హెగెల్, మనుష్యతత్వంలో (humanity) శ్రమ ఒక ప్రాథమికమైన అంశమంటూ తాను చేసిన సూత్రీకరణలో, సాంప్రదాయక ఉదారవాద ఆర్థిక శాస్త్రవేత్తల పరికరాలను అనిర్దిష్టమైన రీతిలో వుపయోగించాడు కూడా.

ఏదేమైనాగానీ, జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రం ముఖ్యమైన విషయాలకు సంబంధించి, మొట్టమొదటినుండీ సాంప్రదాయక ఉదారవాదానికి భిన్నమైనది. ఇది, హెగెల్ విషయంలో మరింత కొట్టవచ్చినట్లుగా కనబడుతుంది. ప్రథమంగా, జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రం, సాంప్రదాయక ఉదారవాద ధోరణికి చెందిన భౌతికవాదం లేదా అనుభవవాదాలను తిరస్కరించి ఉద్దేశపూర్వకంగానే భావవాదాన్ని స్వీకరించింది. ఇక రెండవది, సాంప్రదాయక ఉదారవాదులకు భిన్నంగా, హెగెల్ వ్యక్తినిగాక సమిష్టిని తన ప్రారంభ స్థానంగా చేసుకున్నాడు. పైగా, జర్మన్ చింతనాపరులు బూర్జువా ఉదారవాద పురోగతిలో ముఖ్యపాత్రధారులు కాకపోవడం వలన, వారికి దాని పరిమితులను గురించీ, దానిలోని వైరుద్యాల గురించీ





ఛార్లెస్ ఫోరియర్ (1772-1837), భవిష్యత్ సోషలిస్టు సమాజాన్ని ఆ కాలంనాటి యితర సోషలిస్టులకంటే ఎక్కువ వివరంగా వర్ణించాడు. సంక్షోభం, స్పెక్యులేషన్, దోపిడీ, కార్మికుల దయనీయ స్థితి అనే దృగంశాలు ఫోరియర్ సిద్ధాంతానికి ప్రేరణ. శ్రమ, మారకాల తప్పుడు వ్యవస్థీకరణే వీటన్నింటికీ కారణమని అతడు భావించాడు. మానవ అవసరాలు, ఉద్వేగాలు (passions) నిర్మూలించగలిగినవి కావు. సమాజం చెడుగా వ్యవస్థీకరించబడి వుండడంవలననే అవి అసంతుష్టికి (unhappiness)మాత్రమే దారితీస్తున్నాయి; వైషమ్యాలకు బదులుగా అందరి మంచికి దారితీసే విధంగా పరిస్థితులను వ్యవస్థీకరించడమనేదే సమస్య. దీనిని సాధించడానికిగానూ ఫోరియర్ అత్యంత వివరంగా ఒక సామాజిక వ్యవస్థను తయారుచేసాడు. ఆ వ్యవస్థలో ఒక్కోదాన్లో 2000 మంది చొప్పున వుండే ప్రాథమిక యూనిట్లు వుంటాయి. ఆ ప్రాథమిక యూనిట్లను ఫాలాంక్స్‌లు (శ్రేణులు) అని పిలిచాడు. సెంట్ సైమన్, ఓవెన్‌లలాగా ఫోరియర్, పరిష్కారాన్ని మానవ స్వభావపు పరివర్తనలో చూడలేదు. ప్రయోజనాల ఘర్షణ సామరస్యానికి దారితీసే విధంగా వ్యవస్థీకరించిన నూతన సామాజిక వ్యవస్థలో పరిష్కారముందని అతడు భావించాడు. అతడి అనుయాయులు ఫోరియర్ సిద్ధాంతంలోని ఎక్కువ కాల్పనికమైన అంశాలను వదిలిపెట్టి, వాస్తవికత దిశగా అతడి సిద్ధాంతాలను కొంత సవరించడానికి ప్రయత్నించారు. వినియోగదారుల సహకార సంస్థలూ, అలాగే కార్మికులు వాటాదారులుగా వుండే ఉత్పత్తిదారుల సహకార సంస్థల ఏర్పాటుకు ప్రయత్నాలూ ఫోరియర్ రూపొందించిన వ్యవస్థ ఫలితాలే.

ఆ కాలంలో సోషలిస్టు సాహిత్యం అపారంగా వెలువడడానికి దోహదం చేసిన వారిలో, యీ ప్రముఖులతో పాటూ పలువురు యితర సోషలిస్టులు కూడా వున్నారు. వారిలో విల్‌హెల్మ్ వైట్లింగ్ (1808-71) అనే వలస వచ్చిన జర్మన్ కార్మికుడు, క్రైస్తవ ఆదర్శంగా కమ్యూనిజాన్ని ప్రతిపాదించాడు. అతడు వర్గ దృక్పథంతో పెట్టుబడిదారీ విధానంపైన తీవ్రమైన విమర్శను చేసాడు. చాలామంది ప్రముఖ సోషలిస్టులకు భిన్నంగా అతడు, ప్రభుత్వం లేదా పెట్టుబడిదారులు తన ఆదర్శాన్ని గుర్తిస్తారనిగానీ, దానిని వాళ్ళు తమంతట తాముగా అమలుచేస్తారనిగానీ భావించలేదు. కార్మికులు తమపైన మాత్రమే, తమ సొంత బలంపైన మాత్రమే ఆధారపడగలరని అతడు విశ్వసించాడు. ఎటయేన్ కాబే (1788-1856) అనే మరొక సోషలిస్టు, విప్లవకరమైనదికాని కమ్యూనిజాన్ని క్రీస్తు బోధనగా ప్రబోధిస్తూ విస్తృతంగా రచనలు సాగించాడు. తరువాతి కాలంలో అతడు కమ్యూనిస్టు సమాజాలను (సెటిల్మెంట్స్) ఏర్పాటు చేయడం కోసం అమెరికాకు వలస పోయాడు. ప్యేర్ జోసెఫ్ ప్రూడన్ (1809-65), విస్తృతంగా రచనలు సాగించిన రచయిత. అతడిని ఆధునిక అరాచకవాదానికి పితామహునిగా పరిగణిస్తారు. 'స్వేచ్ఛాయుతమైన పరస్పర సహాయ సంఘాల' ద్వారా పనిచేసే భవిష్యత్ సమాజాన్ని అతడు చిత్రించాడు. ఆ వ్యవస్థను అతడు అరాచకం అని పిలిచాడు. మెగూస్ట్ బ్లాంకీ (1805-81) పెద్ద సిద్ధాంతవేత్తేమీ కాడు గానీ, ఆనాటి ప్రధాన విప్లవకర ఘటనలలో అతడికి ఆచరణాత్మకంగా అపారమైన ప్రాముఖ్యత వున్నది. అతడు, కార్మికవర్గ ఉద్యమంలో బబొవిస్టు సాంప్రదాయపు విప్లవకర కుట్రను కొనసాగించాడు. సార్వత్రిక సాయుధ తిరుగుబాటుకు అతడు గట్టి ప్రవక్త, ఆచరణకర్త. అతడు కమ్యూనిజాన్నీ, కార్మికవర్గ నియంతృత్వాన్నీ అస్పష్టమైన,

విశాలార్థంలో అంగీకరించాడు కూడా. బ్లాంకీకి భిన్నంగా లూయీ బ్లాంక్ (1811-82) సెంట్ సైమన్ సాంప్రదాయానికి వారసుడు. అతడిని సంక్షేమ రాజ్యానికి ప్రాతిపదికను సిద్ధంచేసిన వారిలో ముఖ్యునిగా పరిగణిస్తారు. హింసగానీ, లేదా భారీఎత్తున ఆస్తిహరణంగానీ లేకుండానే, రాజకీయ, పారిశ్రామిక ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్గతంగా ఆర్థిక సంస్కరణలను శాంతియుతంగా అమలుచేయడం సాధ్యమని అతడు విశ్వసించాడు. ఆ శాంతియుత ఆర్థిక సంస్కరణలు పేదరికాన్నీ, హానికరమైన పోటీనీ, నిర్మూలించి క్రమక్రమంగా సామాజిక సమానత్వానికీ, ఉత్పత్తి సాధనాల సామాజికీకరణకూ దారితీస్తాయని అతడు భావించాడు.

ఈ సోషలిస్టు చింతనలోని చాలా భాగం ఆ కాలంలో రహస్య విప్లవ బృందాలకూ, కమ్యూనిస్టు సంస్థలకూ ప్రధాన కేంద్రంగా వుండిన ఫ్రాన్స్ నుండి జనించినవేనని గమనించవచ్చు. సోషలిస్టులు అనుసరించిన మార్గాలు భిన్నమైనవే అయినప్పటికీ, ఆ సోషలిస్టు చింతన యొక్క అంతస్సారం మాత్రం జ్ఞాన వికాసపు స్పిరిట్ యొక్క కొనసాగింపే, ప్రగతి, హేతువాద భావాల యొక్క కొనసాగింపే. అయితే, అదే సమయంలో సోషలిజం, బూర్జువా ఉదారవాదపు వ్యక్తివాదం, స్వీయ ప్రయోజనం, పోటీతత్వాల నుండి తెగతెంపులు చేసుకున్నది. ఈ సోషలిస్టు చింతన, శైశవ ప్రాయంలోని కార్మికవర్గపు తొలి ఆశలకూ, ఆకాంక్షలకూ ప్రాతినిధ్యం వహించిన భావజాలం.

## *జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రం*

ఆధునిక బూర్జువా వర్గానికి ప్రాతినిధ్యం వహించిన సాంప్రదాయక రాజకీయ అర్థశాస్త్రమూ, శైశవ ప్రాయంలోని కార్మికవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఫ్రెంచి సోషలిస్టు సిద్ధాంతమూ సుస్పష్టంగానే ప్రగతిశీలమైన సారాన్నీ, విప్లవకరమైన సారాన్నీ కూడా కలిగి వుండేవి. కానీ, పందొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో యూరోపియన్ చింతనను గొప్పగా ప్రభావితం చేసిన భావజాలమైన జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రం పరిస్థితి మాత్రం చాలా అస్పష్టంగా వుండేది. అది, భావజాలపరంగా ప్రగతిశీలతకు, ప్రగతి వ్యతిరేకతకు మధ్య స్థానంలో వుండేది. లేదా సామాజిక పరిభాషలో చెప్పాలంటే, పారిశ్రామిక బూర్జువావర్గం, కార్మికవర్గం ఒక పక్షంగానూ, ప్రభువుల, వర్తకుల, భూస్వాముల వర్గాలు మరొక పక్షంగానూ వుండగా, అది మధ్యస్థ పక్షం వహించింది. అది, జర్మన్ మధ్యతరగతి వర్గాలలోని వైరుధ్యాలనూ, సంక్లిష్టతనూ ప్రతిబింబించింది. జర్మన్ మధ్యతరగతి వర్గాలు, కొన్ని విధాలుగా ప్రగతిలో విశ్వాసాన్ని కలిగివుండేవిగానీ, అదే సమయంలో వారికి ఆ ప్రగతిని, దాని ఉదారవాద లేదా సోషలిస్టు తార్కిక నిర్ధారణల వరకూ అనుసరించే సంసిద్ధత లేకుండింది. కారణమేమంటే, ఆ వర్గాలు చాలా బలహీనమైనవిగా వుండేవి; తరచుగా తాము ఏ రాజుల వద్ద అధికారులుగా వుండేవారో, ఆ రాజుల అధికారాన్నే సవాలు చేయడమంటే (ఫ్రెంచి విప్లవపు విప్లవకర జాకోబిన్ దశ అనుభవం తరువాత) భయకంపితులై వుండేవారు. అందువలన యీ బృందపు అభిప్రాయాలు ఉదారవాదం, ఉదారవాద వ్యతిరేకతల సమ్మేళనంగానూ, ప్రగతిశీలత, ప్రగతి వ్యతిరేకతల సమ్మేళనంగానూ వుండేవి. జర్మన్ మధ్యతరగతి వర్గాల అంతస్సారానికి సంబంధించిన యీ సంక్లిష్టత, వైరుధ్యశీలతలు,





వారు ఉదారవాద ప్రగతిశీలురకన్నా లేదా ప్రగతి వ్యతిరేకులకన్నా కూడా మరింత లోతుగా సమాజ స్వభావాన్ని తరచి చూడగలగనిచ్చాయి. ఒకవిధంగా చెప్పాలంటే అవి వారిని గతితర్కంలోకి నెట్టాయి.

జర్మన్ మధ్యతరగతి వర్గం, వైకల్యపూరితంగా (disproportionately) పెద్ద సంఖ్యలో వుండిన పౌర అధికారులతోనూ, ప్రభుత్వం కింద పనిచేసే ప్రొఫెసర్లతోనూ కూడినదిగా వుండేది. సాంప్రదాయక ఉదారవాదులు అతి తక్కువ సంఖ్యలో వుండిన యీ వర్గపు అభిప్రాయాలను యీ అంశం ప్రభావితం చేసింది. ప్రగతి యొక్క అనివార్యత పట్ల, విజ్ఞానశాస్త్రపరమైన, ఆర్థికపరమైన పురోగతివలన కలిగే లాభాల పట్ల వీరికి విశ్వాసం వుండేది. కానీ ఆ విశ్వాసం, వివేచనాశీలమైన పైతృక(paternal) లేదా బ్యూరాక్రటిక్ పరిపాలనా వ్యవస్థ పట్ల, ఉన్నత సెక్షన్ల బాధ్యతాయుత భావం పట్ల విశ్వాసంతో సమ్మిళితమై వుండేది. వివేచనాయుత (enlightened) రాజ్యం అమలుపరచవలసి వుండిన మధ్యతరగతి డిమాండ్లు, జర్మన్ మితవాద (modrate) ఉదారవాదానికి అత్యుత్తమంగా ప్రాతినిధ్యం వహించాయి.

జర్మన్ చింతన యొక్క ప్రాథమిక పరిస్థితులు – తత్వశాస్త్రంలోనైనా గానీ విజ్ఞానశాస్త్రం లేదా కళలలోనైనా గానీ – పశ్చిమ యూరప్‌లోని పద్దెనిమిదవ శతాబ్దపు ప్రధాన ధోరణికంటే విస్పష్టంగా భిన్నమైనవి. ఆ చింతనాపరులకు వారి సమాజాలను కూలదోసే శక్తిగానీ, పారిశ్రామిక విప్లవం జరిపే వనరులుగానీ లేకపోవడంవల్లనో ఏమో, వారు అత్యంత జాగ్రత్తగా సాధారణమైన ఆలోచనా వ్యవస్థలను రూపొందించడంపైన కేంద్రీకరించారు. ఆర్థికంగానూ, మేధోపరంగానూ, కొంతవరకూ రాజకీయంగానూ జర్మనీ ఆధిపత్యం నెరపుతుండిన మునుపటి యుగపు మేధోపరమైన వాతావరణం యింకా కొనసాగుతుండడమనేది అందుకు చాలావరకు కారణం. మతసంస్కరణోద్యమానికీ, పద్దెనిమిదవ శతాబ్దం మలిభాగానికీ మధ్య కాలంలోని క్షీణత వలన, జర్మన్ మేధో సాంప్రదాయానికి చెందిన అరాచకత్వం చాలావరకూ నిలిచివుంది. పద్దెనిమిదవ శతాబ్దపు సాంప్రదాయక దృష్టి దాని అవధులను చేరుతున్న సమయంలో, అది జర్మన్ చింతనకుకొంత సానుకూలతను (advantage) కలిగించింది. పందొమ్మిదవ శతాబ్దంలో జర్మన్ చింతనకు పలుకుబడి పెరగడాన్ని వివరించడానికి అది సహాయపడుతుంది. జర్మన్ చింతన, ప్రాథమికంగా 1760-1830 మధ్యకాలంలో సృజించబడిన జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రంలో అత్యంత ఆకర్షణీయంగానూ ప్రభావశీలంగానూ వ్యక్తమైంది. ఆ జర్మన్ తత్వశాస్త్రపు యిరువురు గొప్ప ప్రముఖులు, ఇమ్మాన్యుయెల్ కాంట్ (1724-1804), గియోర్గ్ విల్‌హెల్మ్ ఫ్రీడ్రిఖ్ హేగెల్. కాంట్, తన భావాలను మొట్టమొదటిసారిగా 1781లో, తన 'శుద్ధ వివేచన యొక్క విమర్శ'లో వివరించాడు. ప్రాముఖ్యతగలిగిన అతడి పాజిటివ్ భావాలలో ముఖ్యమైనవి: మన చైతన్యానికి స్వతంత్రంగానూ, బాహిరంగానూ వస్తుగతమైన ప్రపంచం ('అంతుబట్టని వస్తువులు') ఒకటి అస్థిత్వంలో వున్నదని నొక్కిచెప్పడం; భూమినీ, సౌరమండల వ్యవస్థనూ వాటి ఆవిర్భావం, అభివృద్ధులనుండి పరిశీలించడానికి ప్రయత్నించడం; జ్ఞానానికి వనరులు, జ్ఞానరూపాలు గురించిన అతడి పరిశీలనలు; జ్ఞానం, సత్యాలలో సహజంగావుండే (in-

రూపొందించారనేదాన్ని కనుగొనడం కోసం మనం వారి ప్రారంభ స్థానం నుండి, అంటే వామపక్ష హెగెలియన్ గ్రూపునుండి మొదలుపెడదాం.

## *హెగెలియన్ వామపక్షం*

1831లో హెగెల్ మరణించాడు. ఇంచుమించుగా ఆ వెనువెంటనే విప్లవకరంగా ఆలోచించే కొందరు హెగెల్ అనుయాయులు, తమ తత్వశాస్త్ర వ్యవస్థాపకుని రాజకీయ అభివృద్ధి నిరోధకత్వం (conservativism) నుండి విముక్తం కావడమన్న లక్ష్యాన్ని చేపట్టారు. ఏదో ఒక విధమైన రాజ్యాన్ని లేదా మతాన్ని లేదా తత్వశాస్త్రాన్ని నిరపేక్షణీయమైనదిగానూ అంతిమమైనదిగానూ అంగీకరించడమనేది, విశ్వజనీనమైన అభావ సూత్రాన్ని ప్రవచించేటటువంటి, వరుసగా వచ్చే చారిత్రక దశలలో ప్రతి ఒక్కదానినీ దాని అంతానికి ప్రాతిపదికగా కూడా పరిగణించేటటువంటి తత్వశాస్త్రంతో పొసగేదికాదని వారికి అనిపించింది. అది, తరతమ స్థాయిలలో రాజకీయాలపట్ల విప్లవకర విమర్శనాత్మక వైఖరికి దారితీసింది. కొన్ని రూపాలలోని ఆ విమర్శ కమ్యూనిజానికి తాత్విక ప్రాతిపదికను సమకూర్చింది.

ఈ వామపక్ష హెగెలియన్ లేదా యువ హెగెలియన్ ఉద్యమం, ప్రష్యన్ రాజ్యపు భూస్వామ్య వ్యవస్థను (feudal order)విమర్శించిన రిపబ్లికన్, బూర్జువా ప్రజాస్వామిక ప్రతిపక్షాన్ని తాత్వికంగా వ్యక్తీకరించింది. ప్రష్యాలోని పశ్చిమ రాష్ట్రాలైన రైన్‌లాండ్, వెస్ట్‌ఫాలియాలు రెండు దశాబ్దాలలో చాలా కాలంపాటూ ఫ్రెంచి ఆక్రమణ కింద వుండేవి. నెపోలియన్ సంస్కరణల వలన ఆ రాష్ట్రాలకు మేలు జరిగింది- భూస్వామ్య ఎస్టేట్లూ ప్రత్యేక హక్కుల రద్దు, చట్టపరమైన సమానత్వం. కొలోన్ వంటి తొలి ఆధునిక పారిశ్రామిక కేంద్రాలు ఆ రాష్ట్రాలలో కేంద్రీకృతమై వుండేవి. 1815లో ఆ రాష్ట్రాలు ప్రష్యా స్వాధీనమైన తరువాత, అవి, రాచరిక వ్యవస్థతో పదే పదే జరిగే సంఘర్షణలకు సహజ కేంద్రమయ్యాయి. మార్క్స్, ఎంగెల్స్‌లు యిరువురూ యీ రైన్‌లాండ్ ప్రాంతీయులు కావడంవలన చిన్నతనంనుండే వారిలో భూస్వామ్య వ్యతిరేక విప్లవకర ప్రతిపక్ష భావం నాటుకుంది.

సాహితీరంగంలోని యీ ప్రతిపక్షానికి ముప్పైల చివరి నుండి బెర్లిన్ కేంద్రంగా చేసుకున్న హెగెలియన్ విప్లవకారుల బృందమొకటి నాయకత్వం వహిస్తుండేది. మార్క్స్, తన సొంత భావాలను రూపొందించుకోనారంభించిన సమయంలో యీ బృందంతో సంబంధాలలోకి వచ్చాడు. మార్క్స్‌తో కలసి పనిచేసిన ప్రముఖ వ్యక్తులలో బ్రూనో బౌవర్ (1809-82) ఒకడు. ఒకప్పుడు ప్రొటెస్టాంట్ మతాచార్యునిగా (theologion) వుండిన బౌవర్ వామపక్ష హెగెలియన్ నాస్తిక దృక్పథంతో క్రైస్తవ వ్యతిరేక రచనలను విస్తృతంగా చేసాడు. వామపక్ష హెగెలియన్ గ్రూపులో భాగంగా వుంటుండిన యీ తొలి రోజులలోనే మార్క్స్, ఆచరణాత్మక కార్యకలాపాల తత్వశాస్త్రాన్ని (philosophy of praxis) (ఆచరణాత్మకమైన ప్రపంచంతో అనుసంధానాన్ని) నొక్కి చెబుతూ భిన్నమైన దృక్పథాన్ని కలిగి వుండేవాడు. 1841 నాటి డాక్టరేటు సిద్ధాంత పత్రంలో యీ వక్కాణింపు కనబడుతుంది.





మరింత ఎక్కువగా తెలుసును. బూర్జువా సమాజపు విజయవంతమైన పురోగమనపు అనివార్యతను గుర్తిస్తూనే వారు, దానివంతుకు అది కూడా జయించబడవచ్చునేమో కదా, అనే సమస్యను లేవనెత్తారు. చారిత్రకంగా నిర్దేశితమయ్యే సమాజపు పరివర్తనాశీలత సిద్ధాంతం వీరి తత్వశాస్త్రం రూపంలో నిర్మితమైంది.

అయితే, ఆ తత్వవేత్తలు ఆచరణలో, తమ తాత్విక నిర్ధారణల విప్లవకర స్వభావానికి, వాస్తవికతతో యధాతథవాద (conservative) రీతిలో సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేసారు. ప్రష్యా రాజ్యాన్ని ఆదర్శీకరించి, దాని పరివర్తనాశీలతను అంగీకరించ నిరాకరించే క్రమం ద్వారానూ, అఖండ భావాన్ని తెలుసుకోవడంతో చరిత్రను ముగించే ప్రయత్నంలోనూ హెగెల్ చేసిందదే. కానీ, అసలు చారిత్రక క్రమాన్నే వైరుధ్యాల గతితర్కం ద్వారా అభివృద్ధి చెందేదిగా చూసే తత్వశాస్త్రపు ప్రధాన సారంతో అది సూటిగా వైరుధ్యంలో వుండింది. ఈ వైరుధ్యం, 1830 తదుపరి కల్లోల కాలాన్ని తట్టుకుని నిలవలేకపోయిందనేది స్పష్టమే. ఈ కాలంలో సాంప్రదాయక రాజకీయ అర్థశాస్త్రం క్షీణించిపోయే ధోరణిని చూసాం. అలాగే మనం, జర్మన్ సాంప్రదాయక జర్మన్ తత్వశాస్త్రం విచ్చిన్నమయ్యే కాలాన్ని కూడా గమనించవచ్చును. 'యువ హెగెలియన్లు', తమ గురువు ఆగిపోయినచోటనే ఆగి పోవడానికి అంగీకరించక, తమ తత్వశాస్త్రాన్ని దాని తార్కిక నిర్ధారణల వరకూ అనుసరించాలని పట్టుబట్టారు. అంతేకాదు, వారు, తమ పూర్వులు వదిలిపెట్టేసిన విప్లవ మార్గాన్ని చేపట్టడానికి సిద్ధమయ్యారు. కానీ విప్లవానికి సంబంధించిన సమస్యలు, 1830-48 కాలంలోవలే, బూర్జువా ఉదారవాదులు రాజ్యాధికారం చేజిక్కించుకోవడానికి సంబంధించినవిగా యికనెంత మాత్రమూ లేవు. ఒక నూతన వర్గం – కార్మికవర్గం – ఆవిర్భవించి, చరిత్ర యొక్క ఎజెండాను తిప్పిరాయడం మొదలుపెట్టింది. అందువలన, జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రం విచ్చిన్నమైపోయే క్రమంనుండి ఆవిర్భవించిన విప్లవ మేధావి ఒక బూర్జువా విప్లవకారుడు కాడు, కారల్ మార్క్స్.

నిజానికి, ప్రధాన పశ్చిమ యూరప్ దేశాలలో విప్లవోద్యమం తిరిగి పుంజుకోవడాన్ని సూచించే 1830వ సంవత్సరం, సాంప్రదాయక బూర్జువా భావజాలపు సంక్షోభం ప్రారంభంకావడాన్ని కూడా సూచిస్తుంది. అత్యంత అభివృద్ధి చెందిన రంగాలైన రాజకీయ అర్థశాస్త్రం, తత్వశాస్త్రాలలో క్షీణమై, విచ్చిన్నమయ్యే క్రమం మొదలైంది. సమకాలీన బూర్జువా చింతనాపరులు ఆడం స్మిత్, రికార్డోల లేదా కాంట్, హెగెల్‌ల సాంప్రదాయక ధోరణిని అవిచ్చిన్నంగా ముందుకు తీసుకుపోలేకపోయారు. ఎందువలనంటే, బూర్జువావర్గపు భౌతిక పరిస్థితులు మారిపోతుండడమూ, పెట్టుబడిదారీ విధానం విజయవంతంగా పురోగమించడానికి వున్న అడ్డంకులు స్పష్టంగానే కనబడుతుండడమూ వారిని ఆపని చేపట్టకుండా నిరోధించాయి. అయితే, జ్ఞాన వికాసం నుండి సాగుతూ వచ్చిన మేధోపరమైన అభివృద్ధి యొక్క గొప్ప సాంప్రదాయం (tradition) అంతరించిపోలేదు. మార్క్సిజం రూపంలో అది దాని విరుద్ధాంశంగా మారిపోయింది.

## మూడవ అధ్యాయం

# మార్క్సిజం పుట్టుక

### *మార్క్స్, ఎంగెల్స్‌ల జీవితంలోని తొలిభాగం*

కారల్ మార్క్స్ 1818 మే 5న, ట్రీయర్ పట్టణంలో (రీనిష్ ప్రష్యా) జన్మించాడు. యూదు జాతీయుడైన ఆయన తండ్రి ఒక న్యాయవాది. 1824లో ఆయన తండ్రి ప్రొటెస్టాంటు మతాన్ని స్వీకరించాడు. వారిది నాగరిక, సంపన్న కుటుంబమేగానీ విప్లవకరమైనదేమీ కాదు. మార్క్స్ 1835లో బాన్ విశ్వ విద్యాలయంలోనూ, 1836లో బెర్లిన్ విశ్వ విద్యాలయంలోనూ చేరాడు. అక్కడ ఆయన మొదట న్యాయశాస్త్రాన్ని అధ్యయనం చేసాడు. కానీ త్వరలోనే ఆయన చరిత్ర, తత్వశాస్త్రాల పైన ప్రధానంగా తన శ్రద్ధను కేంద్రీకరించాడు. 1841లో ఆయన డాక్టరేటు పట్టాను పొందాడు. బెర్లిన్‌లో వుండేటప్పుడు ఆయన, హెగెల్ తత్వశాస్త్రం నుండి నాస్తిక, విప్లవకర నిర్ధారణలను రాబట్టడానికి కృషిచేస్తుండిన "వామపక్ష హెగెలియన్ల" బృందంలో వుండేవాడు. విశ్వవిద్యాలయాన్ని వదిలిపెట్టడంతోనే మార్క్స్, ఆ కాలపు సంక్షుభిత రాజకీయ జీవితంలో ప్రత్యక్షంగా నిమగ్నుడయ్యాడు. ప్రష్యాలోని పత్రికల సెన్సార్‌షిప్పుకు వ్యతిరేకంగా ఆయన రాసిన మొట్టమొదటి వ్యాసమే, దానిని ప్రచురించిన 'జర్మన్ ఇయర్ బుక్' సంచికను అధికారులు స్వాధీనం చేసుకోవడానికి దారితీసింది. ఆయన, వామపక్ష హెగెలియన్ల పత్రికలకు రాయడాన్ని కొనసాగించాడు. 1842లో మార్క్స్, కొలోన్‌లోని రైనిషి సైటుంగ్ అనే రాడికల్ డెమోక్రటిక్ (విప్లవకర ప్రజాస్వామిక) పత్రికకు ప్రధాన సంపాదకునిగా నియమితుడయ్యాడు. కానీ ఆయన రచనలు సెన్సారు దృష్టిలో చాలా తీవ్రమైనవి కావడం వలన, త్వరలోనే ఆయన ఆ సంపాదకత్వాన్ని వదులుకోక తప్పలేదు. ఈ కాలంలో ఆయన, పత్రికా స్వాతంత్ర్యం గురించి మాత్రమేగాక, రాష్ట్ర శాసనసభలో జరిగే చర్చలపై విశ్లేషణలను కూడా రాసాడు. ఈ విశ్లేషణలలోనే మొట్టమొదటిసారిగా ఆయన ఆర్థిక సమస్యలపైనా, పేదవర్గాల జీవన ప్రమాణాలపైనా తన దృష్టిని కేంద్రీకరించాడు. విప్లవకర ప్రజాస్వామిక దృక్కోణం నుండి ఆయన ప్రష్యన్ ప్రభుత్వపు కుహనా ఉదారవాదాన్ని ఖండించాడు, పేద రైతాంగం పక్షం వహించాడు. 1843లో ఆయన పారిస్‌కు నివాసం మార్చాడు. అక్కడ ఆయన 'జర్మన్-ఫ్రెంచి ఇయర్ బుక్స్' అనే పత్రికకు సహ సంపాదకుడయ్యాడు. పారిస్‌లో వుండగా ఆయనకు వివిధ విప్లవ గ్రూపులతో సన్నిహిత సంబంధాలు వుండేవి. అక్కడే ఆయన మార్క్సిస్టు సిద్ధాంతపు పునాదులను అభివృద్ధి చేసాడు. ఆ సైద్ధాంతిక కృషిని కొంతవరకూ సాధారణీకరించి, ఆయన ఫిబ్రవరి 1844లో వెలువడిన తన పత్రిక ఏకైక సంచికలో ప్రచురించాడు.





ఫ్రెడరిక్ ఎంగెల్స్ 1820 సెప్టెంబర్ 28న రెనిష్ ప్రష్యాలోని బార్మెన్ నగరంలో జన్మించాడు. ఆయన తండ్రి ఒక కార్ఖానా యజమాని. కుటుంబ పరిస్థితుల కారణంగా ఎంగెల్స్, తన పాఠశాల చదువును ముగించకుండానే బార్మెన్‌లోని ఒక వర్తక సంస్థలో గుమాస్తాగా చేరవలసి వచ్చింది. అయితే, ఎంగెల్స్ తన శాస్త్ర, రాజకీయ విద్యాభ్యాసాన్ని కొనసాగించడానికి ఆ వర్తక కార్యకలాపాలు అడ్డంకి కాలేదు. పాఠశాలలో వుండినప్పటి నుండే ఆయన నిరంకుశాధికారాన్నీ, ప్రభుత్వాధికారుల క్రూర పాలననూ ఏవగించుకునేవాడు. వర్తకం, పరిశ్రమలతో ప్రత్యక్ష సంబంధం ఏర్పడిన ఫలితంగా, ఆయన త్వరలోనే సామాజిక సమస్యల పట్ల ఆసక్తుడయ్యాడు. తత్వశాస్త్ర అధ్యయనం ఆయనను మరింత ముందుకు తీసుకుపోయింది. వ్యక్తిగతంగా అధ్యయనాన్ని సాగించే క్రమంలో ఆయన ఉదారవాద ప్రజాస్వామిక భావాలను వంటబట్టించుకున్నాడు, వామపక్ష హెగెలియన్ విప్లవ వాదం పట్ల ఆకర్షితుడయ్యాడు. 1819 నాటి తన తొలి పత్రికా రచనలలో ఆయన జర్మన్ దురహంకారాన్నీ (bigotry), పెటీబూర్జువా కపట భక్తితత్వాన్నీ ఖండించాడు. పారిశ్రామిక పరిస్థితులను, కార్మికులు అనుభవిస్తుండిన పేదరికాన్ని, పీడనను కూడా ఆయన వర్ణించాడు. 1842లో ఆయన, ఆనాడు బ్రిటీషు పరిశ్రమకు కేంద్రంగా వుండిన మాంఛెస్టర్‌కు నివాసాన్ని మార్చి. అక్కడ, తన తండ్రి ఒక వాటాదారుగా వుండినొక వ్యాపారసంస్థలో పనిలో చేరాడు. అక్కడ ఆయన, బ్రిటీషు కార్మికవర్గపు స్థితిగతులను పరిశీలిస్తూ, రాజకీయ అర్థశాస్త్రం, సోషలిజాలను అధ్యయనం చేస్తూ ఎక్కువ సమయాన్ని గడిపాడు. అక్కడ ఆయనకు చార్టిస్టు, ఓవెనైటు ఉద్యమాలతో సంపర్కమేర్పడి విప్లవకారుడయ్యాడు. చార్టిస్టు పత్రిక 'నార్తర్న్ స్టార్'తో సహా పలు పత్రికలలో ఆయన రచనలు చేసాడు. ఆ కాలపు పలు విప్లవ గ్రూపుల కార్యకలాపాలలో విస్తృతంగా పాల్గొన్నాడు. చరిత్రపట్ల భౌతికవాద భావన గురించిన మార్క్స్ ప్రాథమిక ప్రతిపాదన ప్రచురితమైన "ద జర్మన్-ఫ్రెంచ్ ఇయర్ బుక్స్' సంచికలోనే "రాజకీయ అర్థశాస్త్ర విమర్శ స్థూలచిత్రణ" అనే ఎంగెల్స్ వ్యాసం కూడా ప్రచురితమైంది. 1844 వేసవిలో ఎంగెల్స్ మార్క్స్‌ను కలుసుకోవడం కోసం పారిస్‌కు వెళ్ళాడు. అంతకు ముందు కూడా వారి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు సాగినప్పటికీ, అప్పుడే వారిరువురూ సకల సైద్ధాంతిక రంగాలలోనూ తమ మధ్య పూర్తి ఏకీభావం వుందని గుర్తించారు. కార్మికవర్గం కోసం, కార్మికవర్గంతో కలసి పోరాడిన యీ యిద్దరు మహాయోధుల ఫలప్రదమైన భాగస్వామ్యానికి ఆ కలయిక నాంది అయింది.

మార్క్స్, ఎంగెల్స్‌లు తమ జీవిత ప్రారంభంలో గడించిన మేధోపరమైన, ఆచరణాత్మకమైన అనుభవాలు, వారికి ఆనాటి యూరోపియన్ సమాజంలోని అత్యుత్తమమైన దానినంతటినీ గ్రహించగలగడానికి అవసరమైన సాధన సంపత్తిని సమకూర్చాయని పైన చెప్పుకున్న విషయాలనుండి గ్రహించవచ్చు. జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రంలో వారు పునాదిని కలిగి వుండడంతోపాటూ, స్వల్పకాలంలోనే వారికి ఫ్రాన్స్, ఇంగ్లండ్ అనే రెండు ప్రధాన కేంద్రాలలోని విప్లవ సిద్ధాంత, ఆచరణల అభివృద్ధితో సంపర్కమేర్పడింది, స్వయంగా వారా అభివృద్ధిలో పాల్గొన్నారు. పైగా ఆ కాలం, యూరప్ అంతా బ్రహ్మాండమైన విప్లవ కల్లోలంతో వున్నకాలం- బూర్జువావర్గమూ, కార్మికవర్గమూ కూడా విప్లవం బద్దలవుతుందని అనుకుంటుండినకాలం. ఈ పరిస్థితులలో మార్క్స్, ఎంగెల్స్‌లు మార్క్సిజాన్ని ఎలా

## మార్క్సిజం మౌలిక సూత్రాల వివరణ

ఆ వెనువెంటనే వచ్చిన కాలంలో మార్క్స్, ఎంగెల్స్‌లు యీ కర్తవ్యం కోసమై తమ శక్తియుక్తులలో ఎక్కువ భాగాన్ని వినియోగించారు. తీవ్ర విప్లవ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూనే వారు, విప్లవకర కార్మికవర్గ సోషలిజం లేదా కమ్యూనిజం యొక్క సిద్ధాంతాన్ని, ఎత్తుగడలను రూపొందించారు. తీవ్ర అధ్యయనాన్నీ, సకల రంగాలలోనూ తప్పుడు ధోరణులకు వ్యతిరేకంగా పోరాటాన్నీ సాగించే క్రమంలోనే, వారు మార్క్సిజంలోని మూడు భాగాల - తత్వశాస్త్రం, రాజకీయ అర్ధశాస్త్రం, శాస్త్రీయ సోషలిజం- మౌలిక సూత్రాలనూ రూపొందించారు.

తత్వశాస్త్ర రంగంలో 1844లో వారిద్దరూ కలిసి – ప్రధానంగా మార్క్స్ 'ద హోలీ ఫామిలీ లేదా ఎ క్రిటిసిజమ్ ఆఫ్ క్రిటికల్ క్రిటిసిజం' అనే గ్రంథాన్ని రచించారు. అందులో వారు అంతకు ముందు తాము సభ్యులుగా వుండిన వామపక్ష హెగెలియన్ బృందానికి చెందిన బ్రూనో బౌవర్ సాలోచనాత్మక (contemplative) భావవాదంపైన తీవ్రమైన దాడిని ప్రారంభించారు. అది, వామపక్ష హెగెలియనిజంతో మార్క్స్ అంతిమంగా తెగతెంపులు చేసుకోవడాన్ని సూచించే ముఖ్యమైన డాక్యుమెంటు. ఎందువలనంటే, అందులో కమ్యూనిజం వామపక్ష హేగెలియనిజంపైన విమర్శకు అనుబంధంగా గాక, దానికి వ్యతిరేకమైనదానిగా వెల్లడి చేయబడింది.

1845-46లో మార్క్స్, ఎంగెల్స్‌లు "జర్మన్ తత్వశాస్త్రపు దృక్పథానికి వ్యతిరేకంగా [వారి] దృక్పథాన్ని కలసి రూపొందించాలనీ, నిజానికి, [వారి] ఒకప్పటి తాత్విక చైతన్యానికి (philosophical conscience) తగు సమాధానం చెప్పాలని నిర్ణయించుకున్నా"రు.[6] వారి యీ నిర్ణయం ఫలితమే, రెండు సంపుటాల రచన 'ద జర్మన్ ఐడియాలజీ.' అది, మొట్టమొదటిసారిగా, శాస్త్రీయ కమ్యూనిజం సిద్ధాంతానికి తాత్విక ప్రాతిపదికగా చరిత్ర పట్ల భౌతికవాద భావనను రూపుదిద్దింది. అది, ప్రధానంగా ఫ్యూయర్ బా పైనా, మేక్స్ స్టిర్నర్ (అహం (Ego) యొక్క పరమ సర్వోత్కృష్టతను సమర్ధించే ఒక వామపక్ష హెగెలియన్) పైనా, జర్మన్ 'నిజమైన సోషలిజం' పైనా ఎక్కుపెట్టబడిన దాడి. అయితే అది, అక్టోబరు విప్లవం తరువాతనే ప్రచురితమైంది. "ఆర్ధిక చరిత్ర గురించిన ఆనాటి [వారి] జ్ఞానం యింకా ఎంత అసమగ్రమైనదిగానే వుండిందో"[7] అది వెల్లడి చేసిందని ఎంగెల్స్ పేర్కొన్నాడు. అయినప్పటికీ ఆనాడు అది, యీ యిరువురు కార్మికవర్గ మహోపాధ్యాయులకు తమ సిద్ధాంతం గురించిన స్వీయ స్పష్టీకరణను కలిగించడమనే అత్యంత ముఖ్యమైన లక్ష్యాన్ని నెరవేర్చింది.

ఆ సమయంలోనే (1845) మార్క్స్ రచించిన మరొక చిన్న డాక్యుమెంటు కూడా ఆ లక్ష్యసాధనకు తోడ్పడింది. అది కూడా ఆయన మరణానంతరమే ప్రచురితమైంది. అదే, 'ఫ్యూయర్ బా పై సూత్రీకరణలు.' ఎంగెల్స్ దృష్టిలో అది,"నూతన ప్రాపంచిక దృక్పథాన్ని గురించిన అత్యంత ప్రతిభావంతమైన బీజం నిక్షిప్తమైవున్న మొట్టమొదటి డాక్యుమెంటుగా అమూల్యమైనది."[8] ఫ్యూయర్ బా భౌతికవాదంలోనూ, యితర



21

అదే సమయంలో, 1841లో వెలువడిన రెండు గ్రంథాలు, మార్క్స్ వామపక్ష హెగెలియన్ చింతన యొక్క హద్దుల నుండి తనను తాను విముక్తం చేసుకోవడానికి తోడ్పడ్డాయి. వాటిలో మొదటిది, ఫ్రెంచి సోషలిస్టు, వామపక్ష హేగెలియన్ భావాల సమ్మేళనం ప్రాతిపదికగా ఒక కమ్యూనిస్టు తత్వశాస్త్రాన్ని రూపొందించిన మోసెస్ హెస్ (1812-75) రచించిన 'ద యూరోపియన్ ట్రయార్కి(ముగ్గురిపాలన).' ఆ గ్రంథంలో హెస్, హేగెలియనిజంలోని ఊహాత్మక తిరోగమన ధోరణులను బట్టబయలుచేసి, దానినొక ఆచరణాత్మక తత్వశాస్త్రంగా పరివర్తన చెందించాలని ప్రయత్నించాడు. 1841 నుండి మార్క్స్ హెస్‌కు స్నేహితుడు, సహచరుడు అయ్యాడు. శాస్త్రీయ సోషలిజం భావన రూపకల్పనలో మార్క్స్‌కు హెస్ భావాలు తోడ్పడ్డాయి. 1841లో వెలువడిన మరొక ముఖ్య గ్రంథం, లుడ్విగ్ ఫ్యూయర్ బా (1804-72) రచించిన 'క్రైస్తవ మత అంతస్సారం'. ఈ గ్రంథం, హేగెలియన్ పరిభాషలో వ్యక్తమైన మతం పట్ల భౌతికవాద విమర్శను అందించింది. ఈ గ్రంథమూ, యింకా యితర ఫ్యూయర్ బా రచనలూ, మార్క్స్, ఎంగెల్స్‌లతోసహా చాలామంది వామపక్ష హేగెలియన్లను భౌతికవాదులుగా మార్చడంలో ముఖ్యపాత్ర నిర్వహించాయి.

ఈ విధంగా మార్క్స్‌లోని పరివర్తనా క్రమమూ, హేగెలియన్ వామపక్షం విప్లవీకరింపబడి, అటుపిమ్మట విచ్ఛిన్నమయ్యే క్రమమూ ఏకకాలంలోనే సాగాయి. వామపక్ష హేగెలియన్ తత్వశాస్త్రపు విప్లవికరణ, వారు ప్రత్యేక హక్కులు కలిగిన ఎస్టేట్ల రద్దు, ప్రభుత్వాధికారం నెరపడానికి అందరికీ అవకాశాలు, వాక్ స్వాతంత్ర్యం, ఆస్థి స్వాతంత్ర్యం వంటి భూస్వామ్య వ్యతిరేక డిమాండ్లను లేవనెత్తడానికి- ఒక్కముక్కలో చెప్పాలంటే బూర్జువా సమతా రాజ్యాన్ని కోరడానికి దారితీసింది. ఇది వారిపైకి, ప్రష్యా ప్రభుత్వ నిర్బంధాన్ని తెచ్చింది. అదేసమయంలో, సెన్సారు అధికారులు మార్క్స్ యొక్క కొలోన్ వార్తాపత్రికపైన దాడులు సాగిస్తుండగా, 1843లో అధికారులు ఆర్నాల్డ్ రూగె సంపాదకత్వంలోని 'ద జర్మన్ ఇయర్ బుక్స్' అనే ముఖ్య వామపక్ష హేగెలియన్ తాత్విక పత్రికను కూడా అణచివేసారు. ఈ పత్రికనే పారిస్ నుండి, మార్క్స్, రూగె, హెస్‌ల ఉమ్మడి సంపాదకత్వంలో 'ద జర్మన్-ఫ్రెంచ్ జర్నల్' పేరిట పునరుద్ధరించడానికి ప్రయత్నించారు. అయితే ఆ వామపక్ష హేగెలియన్ గ్రూపు విచ్ఛిన్నమైపోయే క్రమం అప్పటికే ప్రారంభమైంది. ఆ పత్రిక, మార్క్స్, రూగెల మధ్య విబేధాల కారణంగా మూత పడింది.

## సోషలిస్టు, విప్లవ చింతనతో పరిచయం

1841లో విశ్వవిద్యాలయాన్ని వదిలినప్పటినుండీ మార్క్స్ విప్లవకర కార్యాచరణలో లోతుగా నిమగ్నుడయ్యాడు. అది, ఆ కాలంలోని మార్క్స్ అభివృద్ధిలో కీలకమైన పాత్ర నిర్వహించింది. జర్మనీలో బూర్జువా విప్లవవాదులతో కలసి పనిచేసే క్రమంలోనే మార్క్స్‌కు ఫ్రెంచి సోషలిస్టు చింతనతో కొంత పరిచయం ఏర్పడింది. అయితే, పారిస్‌కు నివాసం మార్చిన తరువాతనే, మార్క్స్‌కు ఫ్రెంచి విప్లవ, సోషలిస్టు-కమ్యూనిస్టు గ్రూపులతోనూ, జర్మన్ ప్రవాస కమ్యూనిస్టు సంస్థలతోనూ బలమైన సంబంధాలేర్పరచుకుని పనిచేసే

అవకాశం కలిగింది. రకరకాల సోషలిస్టు సిద్ధాంతాలలో దేనినీ మార్క్స్ స్వీకరించలేదు. అయినప్పటికీ, వాటిని అధ్యయనం చేయడమూ, సోషలిస్టులతో కలసి పనిచేయడమూ మార్క్స్‌కు, శాస్త్రీయ సోషలిజం గురించిన, కార్మికవర్గపు విప్లవకర పాత్ర గురించిన తొలి భావాలను రూపొందించుకోవడంలో తోడ్పడ్డాయి.

అదేసమయంలో, ఎంగెల్స్ కార్మికవర్గపు ప్రధాన కేంద్రమైన ఇంగ్లండులో విప్లవకారునిగా మారే క్రమంలో వున్నాడు. విప్లవకర ఛార్టిస్టులతో సంస్కరణవాద ఓవెనైటులతో సంబంధాల ద్వారా, వారి కార్యకలాపాలలో పాల్గోవడం ద్వారా, బ్రిటీషు కార్మికవర్గపు స్థితిగతులను పరిశీలించడం ద్వారా, రాజకీయ అర్థశాస్త్రాన్ని, సోషలిజాన్ని అధ్యయనం చేయడం ద్వారా ఎంగెల్స్ అభివృద్ధి చెందాడు.

## *రాజకీయ అర్థశాస్త్ర అధ్యయనం*

రాజకీయ అర్థశాస్త్ర అధ్యయనానికి సంబంధించిన తొలి కృషిని ఎంగెల్స్ చేపట్టాడు. ఇంగ్లండులో వుండినందువలన ఆయనకు ముందుగా గొప్ప ఇంగ్లీషు సాంప్రదాయక అర్థశాస్త్రవేత్తల రచనలతో పరిచయమేర్పడింది. ఈ అధ్యయనం 1844 ఫిబ్రవరిలో ప్రచురితమైన ఆయన రాసిన రాజకీయ అర్థశాస్త్ర వ్యాసంలో ప్రతిబింబించింది. ఆయన యిలా వాదించాడు: పెట్టుబడిదారీ విధానంలోని వైరుధ్యాలు అదే ఆర్థిక వ్యవస్థ ప్రాతిపదికపైన పరిష్కారం కాగలిగేవికావు; కాలానుగతంగా సంభవించే అధికోత్పత్తి, సంక్షోభాలు స్వేచ్ఛాయుత పోటీ యొక్క అనివార్యమైన పర్యవసానాలు, వగైరా. వ్యక్తిగత ఆస్థి, వర్గాలమధ్య వైషమ్యానికీ, వ్యక్తిగత ప్రయోజనాలకూ ప్రజా (public) ప్రయోజనాలకూ మధ్య అంతులేని (incurable) ఘర్షణకూ ఆవశ్యకంగా దారితీసింది. వ్యక్తిగత ఆస్థి రద్దు మాత్రమే మానవాళిని సంక్షోభాలనుండి, పేదరికంనుండి, దోపిడీనుండి కాపాడడానికి వున్న ఏకైక మార్గం. ప్రణాళికాబద్ధమైన ఉత్పత్తి, సామాజిక అసమానతనూ, వస్తువులు ఎక్కువైపోవడం పేదరికానికి కారణం కావడం వంటి అసంబద్ధ పరిస్థితినీ నిర్మూలిస్తుంది.

ఎంగెల్స్ తరువాత మార్క్స్ రాజకీయ అర్థశాస్త్ర అధ్యయనాన్ని చేపట్టాడు. ఆయన పారిస్‌లో 1844లో చాలాకాలం ఆడం స్మిత్, రికార్డో, సే, జేమ్స్ మిల్, క్వాసినీ వంటి రాజకీయ అర్థశాస్త్ర పితామహుల రచనలనూ, వాటితోపాటూ జర్మన్ తత్వవేత్తల, సోషలిస్టు రచయితల రచనలనూ అధ్యయనం చేస్తూ గడిపాడు. రాజకీయ అర్థశాస్త్ర విమర్శను రచించడానికి ఆయన ఆ కాలంలో ప్రయత్నించాడు. అందులో ఆయన పెట్టుబడి, కౌలు, శ్రమ, ఆస్థి, డబ్బు, సరుకులు, అవసరాలు, వేతనాలు వంటి మౌలిక భావనల సాధారణ తాత్విక విశ్లేషణను అందించడానికి ప్రయత్నించాడు. ఆ అసంపూర్తి రచన మొట్టమొదటిసారిగా 1932లో 'ఎకనామిక్ అండ్ ఫిలసాఫికల్ మాన్యుస్క్రిప్ట్స్ ఆఫ్ 1844' పేరిట ప్రచురించబడింది. ఆ రచనలో ఆయన, సోషలిజాన్ని ఒక సామాజిక సంస్కరణ పథకంగా మాత్రమేగాక, ఒక సాధారణ ప్రాపంచిక దృక్పథంగా చూపడానికీ, ఆర్థిక భావనలను (కేటగిరీస్) ప్రకృతిలో మానవుని స్థానం గురించిన తాత్విక వ్యాఖ్యానంతో జోడించడానికి ప్రయత్నించాడు.



## *చరిత్ర పట్ల భౌతికవాద భావన ఆవిష్కరణ*

ఈ కాలంలోనే, మార్క్స్, ఎంగెల్స్‌ల చారిత్రాత్మకమైన కలయిక, 1844 ఆగస్టు-సెప్టెంబర్ మాసాలలో జరిగింది. అంతకు ముందు వారి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా భావాలను పంచుకోవడమనేది జరిగినప్పటికీ, వారి మధ్య ఏకాభిప్రాయాలు ఏర్పడడానికీ, విప్లవ కార్యకలాపాలలో నలభైయేళ్ళ సాహచర్యం ప్రారంభంకావడానికీ యీ కలయిక తోడ్పడింది.

మార్క్స్ ముఖ్య ఆవిష్కరణలలో మొదటిదీ, మొత్తంగా ప్రపంచ చరిత్ర గురించిన భావననే విప్లవీకరించినదీ అయిన చరిత్రపట్ల భౌతికవాద భావనను, ఆయన ఆవిష్కరించినది కూడా యీ కాలంలోనే. ఎంగెల్స్ ఆ క్రమాన్ని యిలా వివరించాడు:

"నేను మాంచెస్టర్‌లో వుండగా నాకు కొన్ని విషయాలు స్పష్టంగా అవగతమయ్యాయి: చరిత్ర రచనలో ఏ ఆర్థిక వాస్తవాలైతే యింతకాలమూ ఎటువంటి పాత్రా వహించలేదో, లేక కేవలం అత్యంత స్వల్ప పాత్రను మాత్రమే వహించాయో ఆ ఆర్థిక వాస్తవాలు కనీసం ఆధునిక ప్రపంచంలో నిర్ణయాత్మకమైన చారిత్రక శక్తులు; అవే యీనాటి వర్గవైరుధ్యాల ఆవిర్భావానికి మూలాధారం. భారీపరిశ్రమల కారణంగా యీ వర్గవైరుధ్యాలు ఏ ఏ దేశాలలో పూర్తిగా అభివృద్ధి చెందాయో ఆ దేశాలలో – ప్రత్యేకించి ఇంగ్లండులో – తమ వంతుకు అవి తిరిగి రాజకీయ పార్టీల ఏర్పాటుకూ, పార్టీ పోరాటాలకూ, ఆ విధంగా యావత్తు రాజకీయ చరిత్రకూ మూలాధారంగా వున్నాయి. మార్క్స్ కూడా యిలాగే అభిప్రాయపడ్డాడు. అంతేగాకుండా అప్పటికే ఆయన ఆ అభిప్రాయాన్ని 'జర్మన్ అండ్ ఫ్రెంచ్ ఇయర్ బుక్స్' (1844)లో యిలా అర్థం వచ్చేట్టుగా సాధారణీకరించాడు: సాధారణంగా చెప్పాలంటే, నాగరిక సమాజపు దశను నియమితంచేసేదీ, నియంత్రించేదీ రాజ్యంకాదు, తద్విరుద్ధంగా నాగరిక సమాజమే రాజ్యాన్ని నియమితం, నియంత్రితం, చేస్తుంది, ఆ కారణంగా రాజ్యవిధానమూ, దాని చరిత్రా ఆర్థిక సంబంధాల నుండీ, వాటి అభివృద్ధి నుండీ వివరింపబడాలేగాని, అందుకు తలకిందులుగా కాదు. . . . . 1945 వసంతంలో మేము తిరిగి బ్రస్సెల్స్‌లో కలుసుకునేటప్పటికే మార్క్స్, పైన పేర్కొనబడిన అంశాల పునాదిపై చరిత్ర గురించిన తన భౌతికవాద సిద్ధాంతం యొక్క ప్రధానాంశాలను పూర్తిగా అభివృద్ధి చేసాడు. మేము అప్పుడిక, కొత్తగా సాధించిన యీ చారిత్రక దృక్పథాన్ని అత్యంత వైవిధ్యపూరితమైన దిశలలో వివరించ పూనుకున్నాం."[5]

అందువలన, ఒకవిధంగా చెప్పాలంటే చరిత్ర పట్ల భౌతికవాద భావనకు పునాది వేయబడింది యీ కాలంలోనే. జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రం, ఇంగ్లీషు సాంప్రదాయక రాజకీయ అర్థశాస్త్రం, ఫ్రెంచి విప్లవ, సోషలిస్టు సిద్ధాంతాలు అనే మూలాధారాలనుండి స్వీకరించి మార్క్సిజానికి మౌలికమైన పునాది వేయబడింది. ఆ పునాదిపై నిలిచి ఆధునిక కార్మికవర్గపు ప్రాపంచిక దృక్పథంలోని భాగాలను విశదీకరించడం ఇక సాధ్యమైంది.

ప్రచురణలలో దానిని సవరించవలసిన అవసరమేమీ లేదని మార్క్స్, ఎంగెల్స్‌లే స్వయంగా భావించారు. 1872 జర్మన్ ప్రచురణకు రాసిన ముందుమాటలో వారు యిలా పేర్కొన్నారు: "గత ఇరవై ఐదు ఏళ్ళలో పరిస్థితులు చాలా వరకూ మారి వుండవచ్చును. అయినప్పటికీ, యీ ప్రణాళికలో పేర్కొన్న సాధారణ సూత్రాలు మొత్తంగా చూస్తే నేటికీ కూడా అంతే సరైనవిగా వున్నాయి."

ఈ వ్యాఖ్య నేటికీ కూడా నిజమే. ఈ సత్యాన్ని గ్రహించడానికిగానూ మనం, గత 150 ఏళ్ళ ప్రపంచ చరిత్రలోని వివిధ దశలలో మార్క్స్ సిద్ధాంతం యొక్క పరిణామాన్ని (destiny) చూద్దాం.

అందుకుగానూ ఆ చరిత్రను కింద పేర్కొన్న ఆరు ప్రధాన దశలుగా విభజించవచ్చును.

1. 1848 విప్లవం నుండి పారిస్ కమ్యూన్ (1871) వరకు;

2. పారిస్ కమ్యూన్ నుండి 1905 రష్యా బూర్జువా ప్రజాస్వామిక విప్లవం వరకు;

3. 1905 రష్యా బూర్జువా ప్రజాస్వామిక విప్లవం నుండి మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవం (1917) వరకు;

4. మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లం నుండి చైనా ప్రజా విప్లవం (1949) వరకు;

5. చైనా ప్రజా విప్లవం నుండి మావో మరణించి, చివరి సోషలిస్టు స్థావరాన్ని కోల్పోయే (1976) వరకు;

6. చివరి సోషలిస్టు స్థావరమైన చైనాను కోల్పోయినప్పటినుండి నేటివరకు.





భౌతికవాదంలోనూ వుండిన ప్రధానమైన లోపం, వాటి ఆలోచనాత్మక స్వభావమూ (contemplative nature), మానవ కార్యాచరణ విప్లవాత్మకమైనదని గుర్తించడంలో అవి విఫలం కావడమూ అని, అది సంక్షిప్తంగానూ సునిశితంగానూ వెల్లడి చేసింది. నిజానికి, తత్వవేత్త ఆలోచనలలో మునిగిపోవడంగాక ఉత్తమమైన సామాజిక వ్యవస్థ కోసం పోరాటం సాగించాలని మార్క్స్, ఎంగెల్స్‌లు డిమాండు చేయడం, ఆ కాలంలో వారు చేసిన తాత్విక రచనలన్నింటిలోనూ పూసలలో దారంలాగా కనిపిస్తుంది. తరచుగా ఉల్లేఖింపబడుతుండే, ఫ్యూయర్ బా పైన మార్క్స్ పదకొండవ సూత్రీకరణ దీనిని అత్యుత్తమంగా వ్యక్తం చేస్తుంది: "తత్వవేత్తలు యీ ప్రపంచాన్ని పలు విధాలుగా వ్యాఖ్యానించడం మాత్రమే చేసారు; అయితే, దానిని మార్చడమెలా అనేదే అసలు విషయం."[9]

రాజకీయ అర్ధశాస్త్ర రంగంలో ఎంగెల్స్ 1844లో 'ఔట్‌లైన్స్ ఆఫ్ ఎ క్రిటిక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ' అనే రచనను వెలువరించాడు. ఆ మరుసటి ఏడాది ఆయన 'ద కండిషన్స్ ఆఫ్ వర్కింగ్ క్లాస్ ఇన్ ఇంగ్లండ్' అనే రచనను ప్రచురించాడు. కార్మికవర్గం బాధలకు గురవుతున్న వర్గం మాత్రమేకాదు, పోరాడే వర్గమనీ, అది తనకు తానే సహాయాన్ని అందించుకుంటుందనీ; సోషలిజం కార్మికవర్గపు రాజకీయ పోరాట లక్ష్యంగా మారినప్పుడు మాత్రమే అది ఒక శక్తి కాగలుగుతుందనీ ఇంగ్లండులో మొట్టమొదటిసారిగా ప్రకటించినవాడు ఎంగెల్సే. ఎంగెల్స్‌తో పరిచయం ఏర్పడిన తరువాత మార్క్స్ కూడా రాజకీయ అర్ధశాస్త్రాన్ని అధ్యయనం చేయాలని నిశ్చయించుకున్నాడు. ఆ అధ్యయనం ఫలితమే, యింతకు ముందు మనం చెప్పుకున్న 'ద ఎకనామిక్ అండ్ ఫిలసాఫికల్ మాన్యుస్క్రిప్ట్స్ ఆఫ్ 1844' అనే అసంపూర్తి రచన. 1847లో ఆయన బ్రస్సెల్సులో కార్మికులనుద్దేశించి ఉపన్యాసాలు చేసాడు. అవి ఆ తరువాత 'వేతన శ్రమ, పెట్టుబడి' అనే చిన్న పుస్తకంగా ప్రచురితమయ్యాయి. అది, పెట్టుబడిదారీ సమాజంలోని వర్గపోరాటానికి ప్రాతిపదికగా వుండే ఆర్థిక సంబంధాలను సరళంగానూ, స్థూలంగానూ చిత్రించింది.

అయితే యీ కాలంలో మార్క్స్, ఎంగెల్స్‌లు సోషలిస్టు సిద్ధాంత, ఆచరణల రంగంలో అతి తీవ్రమైన కృషి సాగించారు. రహస్య విప్లవ గ్రూపుల కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ వారు, కార్మికవర్గ విప్లవ సోషలిజం పక్షానికి సాధ్యమైనంత ఎక్కువ శక్తులను సమీకరించడం కోసం సకల ప్రయత్నాలూ చేశారు. అందుకోసం వారు, యీ సంస్థలలోని నిజమైన విప్లవ శక్తులను గందరగోళపరుస్తుండిన, పెడదోవ పట్టిస్తుండిన పలు ప్రతీఘాతుక, పెటీబూర్జువా ధోరణులకు వ్యతిరేకంగా పోరాడవలసి వచ్చింది. అందువల్లనే యింతకు ముందు మనం చెప్పుకున్న వారి రచన 'ద జర్మన్ ఐడియాలజీ' ప్రతీఘాతుక, పెటీబూర్జువా, జర్మన్ 'నిజ' సోషలిజాలను బట్టబయలు చేసింది. అయితే, ప్రూడాన్ బూర్జువా సోషలిజానికి వ్యతిరేకంగా వారు సాగించిన పోరాటం మరింత ప్రధానమైనది. ప్రూడానిజం ఆనాటి ఫ్రెంచి సోషలిస్టులలోనూ విప్లవకారులలోనూ చాలా ప్రభావాన్ని కలిగి వుండేది. 1846లో ప్రూడాన్, తన అతి ముఖ్యరచన 'ఫిలాసఫీ ఆఫ్ పావర్టీ'ని వెలువరించాడు. మార్క్స్ దానికి యిచ్చిన జవాబులో సునిశితమైన రాజకీయ చర్చ సాగించి ప్రూడానిస్టు వ్యవస్థను చీల్చి చెండాడాడు. తన జవాబుకు ఆయన 'ద పావర్టీ

ఆఫ్ ఫిలాసఫీ' అనే పేరు పెట్టాడు. అర్ధశాస్త్రంలోని ప్రూడాన అజ్ఞానాన్నీ, హేగెలియన్ భావనలను అతడు దుర్వినియోగపరచడాన్నీ, సోషలిజం పట్ల అతడి నైతికవాద భావననూ, ప్రతీఘాతుక పెటీబూర్జువా ఊహాజనిత స్వర్గాన్నీ మార్క్స్ విమర్శించాడు. దీనితో ప్రూడాన్‌తోనూ, అంతర్జాతీయ కార్మికోద్యమంలో బలమైన స్థానాన్నే (presence) కలిగి వుండిన ప్రూడాన్ అనుయాయులతోనూ ఇరవై యేళ్ళ సుదీర్ఘ పోరాటం ప్రారంభమైంది.

## *విప్లవ కార్యకలాపాలు*

పైన చెప్పుకున్న సైద్ధాంతిక కృషినంతటినీ మార్క్స్, ఎంగెల్స్‌లు నిరంతర విప్లవ కార్యకలాపాల నడుమనుండే చేపట్టారు. పారిస్‌లో మార్క్స్ సోషలిస్టు సంస్థల కార్యకలాపాలలో, ప్రత్యేకించి లీగ్ ఆఫ్ జస్ట్ కార్యకలాపాలలో పాల్గొన్నాడు. కాగా, జర్మనీలో ఎంగెల్స్ తన ఉపన్యాసాలు, రచనల ద్వారా కమ్యూనిస్టు భావాలను వ్యాప్తి చేసాడు, చెల్లాచెదురుగా వుండిన సోషలిస్టు గ్రూపులను ఒకే సంస్థకింద సమీకరించడం కోసం ప్రయత్నించాడు. 1845 ఫిబ్రవరిలో ప్రష్యన్ ప్రభుత్వ ప్రోద్బలంతో పారిస్‌నుండి బహిష్కరింపబడిన మార్క్స్ బ్రస్సెల్స్‌కు నివాసాన్ని మార్చాడు. ఆ వసంత రుతువులో ఎంగెల్స్ బ్రస్సెల్స్‌కు చేరుకున్నాడు. వేసవిలో యిద్దరూ కలసి ఇంగ్లండుకు వెళ్ళారు. అక్కడ వారు చార్టిస్టులను కలిసారు, వివిధ దేశాలలోని విప్లవోద్యమాల మధ్య సహకారం కొరకు ఒక కేంద్రాన్ని ఏర్పాటుచేయడం కోసమై చర్యలు చేపట్టారు. బ్రస్సెల్స్‌కు తిరిగివచ్చాక కూడా విప్లవ సంఘాలను ఐక్యం చేయడం కోసం వారు తమ కృషిని కొనసాగించారు.

అది యూరప్ వ్యాప్తంగా విప్లవం తీవ్రంగా పెల్లుబుకుతుండిన కాలం. 1830ల నుండి తిరిగి పుంజుకుంటుండిన బూర్జువా విప్లవోద్యమం 1840ల నాటికల్లా యూరప్ అంతటా ప్రభావాన్ని చూపింది. యూరప్‌లోని గణనీయమైన భాగాలలో యింకా ఆధిపత్యం వహిస్తుండిన భూస్వామ్య ప్రభువర్గం (feudal aristocracy) పాత పద్ధతిలో యికనెంతమాత్రమూ పాలన సాగించజాలదనీ, మొత్తంగా లేదా పాక్షికంగా అధికారాన్ని పారిశ్రామిక వర్గాలకు అప్పగించవలసివుందనీ స్పష్టమైంది. అర్ధబానిసత్వం (serfdom) రద్దుకోసమూ, బూర్జువా హక్కులకోసమూ సర్వత్రా వత్తిడి పెరగసాగింది. సర్వత్రా వ్యాపిస్తుండిన పాత సమాజంలోని యీ సంక్షోభం, నూతనమైన పెట్టుబడిదారీ వ్యవస్థలోని సంక్షోభంతో - 1846-48 నాటి తీవ్రమైన కాలానుగత ఆర్థిక సంక్షోభంతో కలిసింది. పంటలు దెబ్బతినిపోయాయి, ఆహారధాన్యాల ధరలు పెరిగిపోయాయి, ఐర్లాండ్ వంటి చోట్ల మొత్తంగా జనాభా అంతా ఆకలితో అలమటించింది. పారిశ్రామిక మాంద్యం నిరుద్యోగాన్ని పెద్ద ఎత్తున పెంచింది. పట్టణ పేదప్రజల జీవన వ్యయం చుక్కలనంటుతున్న సమయంలో, వారి కొద్దిపాటి రాబడి కూడా లేకుండా పోయింది. దేశానికీ దేశానికీ మధ్య పరిస్థితిలో కొంత తేడా వున్నప్పటికీ పశ్చిమ, మధ్య యూరప్‌ను మొత్తంగా చూస్తే పరిస్థితి అత్యంత విషమంగా వుండింది.

కార్మికవర్గం, పట్టణ పేదలలోని అసంతృప్తితో పాటే మరోవంక యువ కమ్యూనిస్టు ఉద్యమం విప్లవీకరణం చెందే క్రమం కూడాసాగింది. 1847 లో ఏర్పడిన కమ్యూనిస్టు





లీగు, ప్రధానంగా ఫ్రెంచి, జర్మన్, స్విస్, ఇటాలియన్, రష్యన్ తదితర ప్రవాస కార్మికులతో మేధావులతో కూడిన లండన్, పారిస్, బ్రస్సెల్స్‌లలోని వివిధ విప్లవ గ్రూపులను ఐక్యం చేసింది. అనతి కాలంలోనే లీగు మార్క్స్, ఎంగెల్స్‌ల నాయకత్వం కిందికి వచ్చింది. ఆ నూతన సంస్థకు కార్యక్రమాన్ని రూపొందించవలసిందిగా లీగు, మార్క్స్, ఎంగెల్స్‌లను కోరింది. 1848 విప్లవానికి ముందువరకూ వుండిన బ్రహ్మాండమైన విప్లవ ఆసన్న పరిస్థితిలో రచించబడిన ఆ కార్యక్రమం ఆధునిక కార్మికవర్గపు మొట్టమొదటి విప్లవ కార్యక్రమం. ఆ కార్యక్రమమే 'కమ్యూనిస్టు ప్రణాళిక'. అది మార్క్సిజం మౌలిక సూత్రాలను ఒకే డాక్యుమెంటులో పొందుపరచింది. 150 సంవత్సరాల తరువాత నేటికీ కూడా ఆ సూత్రాలన్నీ, పెట్టుబడిదారీ శత్రు దాడులకు చెక్కుచెదరకుండా దృఢంగా నిలిచాయి.

## *కమ్యూనిస్టు ప్రణాళిక*

1848 ఫిబ్రవరి 24 ప్రాంతంలో వెలువడిన కమ్యూనిస్టు ప్రణాళిక ఎనలేని చారిత్రక ప్రాముఖ్యత వున్న డాక్యుమెంటు. ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మన్, ఇటాలియన్, ఫ్లెమిష్, డానిష్ భాషలలో తక్షణమే ప్రచురించాలని భావింపబడింది. అయితే ఆ ఏడాది చివరిలోగానే అది పోలిష్, స్వీడిష్ భాషలలో కూడా ప్రచురించబడింది. నాటినుండీ అది ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాకమైన భాషలలోకి అనువదించబడి, ప్రచురించబడుతోంది.

కమ్యూనిస్టు ప్రణాళిక, సమాజాన్ని విశ్లేషించి, కార్మికవర్గ కార్యక్రమానికి సంబంధించిన కర్తవ్యాలను తెలియజేసేటటువంటి వట్టి కార్యక్రమం డాక్యుమెంటు మాత్రమేకాదు. అది, శాస్త్రీయ సోషలిజపు ప్రాతిపదికనూ, యితర అన్నిరకాల సోషలిజాల పట్ల దాని వైఖరినీ స్పష్టంగా వెల్లడి చేసింది. ఆ కాలంలోని యితర ప్రతిపక్ష పార్టీల పట్ల వైఖరిని కూడా అది స్పష్టం చేసింది. కమ్యూనిస్టు ప్రణాళిక గురించి లెనిన్ యిలా పేర్కొన్నాడు: "ఒక నూతన ప్రాపంచిక దృక్పథాన్ని – సామాజిక జీవితానికి కూడా విస్తరించిన నిలకడైన భౌతికవాదాన్నీ; అభివృద్ధిని గురించిన అత్యంత సమగ్రమైన, ప్రగాఢమైన సిద్ధాంతంగా గతితర్కాన్నీ; వర్గపోరాటం గురించిన, నూతనమైన కమ్యూనిస్టు సమాజ సృష్టికర్తయిన కార్మికవర్గపు ప్రపంచవ్యాప్త చారిత్రక విప్లవ పాత్ర గురించిన సిద్ధాంతాన్నీ – యీ రచన అద్భుత ప్రతిభతో స్పష్టంగా వివరించింది."[10]

ఈ విధంగా మార్క్సిజం యొక్క మూడు భాగాలకు సంబంధించిన – తత్వశాస్త్రం, రాజకీయ అర్ధశాస్త్రం, శాస్త్రీయ సోషలిజం – మౌలికమైన నిర్ధారణలు కమ్యూనిస్టు ప్రణాళికలో వున్నాయి. కమ్యూనిస్టు ప్రణాళిక వెలువడడంతో సమాజాన్ని గురించిన మార్క్స్ సిద్ధాంతమూ, ఆచరణకు సంబంధించిన సూత్రాలూ సుస్పష్టమైన, శాశ్వతమైన రూపాన్ని సంతరించుకున్నాయని మనం చెప్పుకోవచ్చును. తరువాతి కాలంలో ఆయన చేసిన రచనలు, ప్రణాళికలో రాసిన వాటిని మార్చినవి కావు. నిర్దిష్టమైన విశ్లేషణలతో కూడిన ఆ రచనలు, ప్రణాళికలో కొన్ని సందర్భాలలో వ్యాఖ్యలుగా, నినాదాలుగా లేదా ప్రధాన వాదనలుగా వుండిన వాటిని పెద్ద సిద్ధాంత నిర్మాణాలుగా మార్చడం ద్వారా వాటిని సుసంపన్నం చేసాయి. ప్రణాళిక సిద్ధాంత పునాదులకు సంబంధించినంతవరకూ, తదుపరి

నిర్బంధించి, వారిలో చాలామందిని అల్జీరియాలోని లేబర్ కాంప్‌లకు పంపింది. కార్మికుల ఓటమి తరువాత, విప్లవంలో పాల్గొన్న బూర్జువా సెక్షన్లు ఒకదాని తరువాత ఒకటిగా అధికారం నుండి తొలగించబడ్డాయి. 1851 డిసెంబర్ 2న, మునుపటి నెపోలియన్‌కు బంధువైన లూయీ బోనపార్టీ నిరంకుశాధికారాలను చేజిక్కించుకున్నాడు. 1852లో అతగాడు, తనను తాను మూడవ నెపోలియన్ చక్రవర్తిగా ప్రకటించుకున్నాడు. 1870-71 ఫ్రాంకో-ప్రష్యన్ యుద్ధంలో ఓడిపోయేంతవరకూ అతడు అలా చక్రవర్తిగానే కొనసాగాడు.

ఫ్రెంచి కార్మికుల ఓటమితో, యూరప్ అంతటా బూర్జువావర్గం ప్రతీఘాతుకుల పక్షానికి చేరిపోయింది. ఆస్ట్రియా చక్రవర్తి సేనలు, మితవాద (moderate) బూర్జువావర్గం సహాయంతో 1848 జూన్‌లో ప్రేగ్‌ని ఆక్రమించాయి. అటుపిమ్మట అక్టోబర్‌లో 4,000 మందిని బలిగొన్న యుద్ధం తరువాత అవి వియన్నాను ఆక్రమించాయి. దీనిననుసరించి ప్రష్యా రాజు జర్మనీలోని బెర్లిన్ తదితర ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నాడు. ఇక మిగిలిన ఇటలీ, హంగెలీలలోని భాగాలను 1849 ఆగస్టులో స్వాధీనం చేసుకున్నారు. విప్లవాలు ప్రవేశపెట్టిన సంస్కరణలన్నింటిని తిరగదోడారు (reversed). విశాల ఆస్ట్రియన్ హాబ్స్‌బర్గ్ సామ్రాజ్యంలో అర్ధబానిసత్వం రద్దుమాత్రమే యిందుకు మినహాయింపు. అంటే, 1860లలో అర్ధబానిసత్వం రద్దయిన రష్యా, రుమేనియాలు మినహా యూరప్‌లోని అత్యధిక భాగంలో అర్ధబానిసత్వం రద్దయిందన్నమాట.

### *1848 విప్లవ కాలంలో మార్క్స్, ఎంగెల్స్‌లు*

పారిస్‌లో ఫిబ్రవరి విప్లవం జరిగిన తరువాత, బెల్జియం ప్రభుత్వం ప్రవాస విప్లవకారులపైన అచివేత చర్యలు చేపట్టింది. మార్క్స్ బ్రస్సెల్స్ నుండి బహిష్కరింపబడ్డాడు. ఆయన పారిస్‌కు పోయి, కమ్యూనిస్టు లీగ్ తరపున జర్మన్ విప్లవోద్యమం కోసం కోసం కృషి చేసాడు. మార్చిలో వియన్నా, బెర్లిన్‌లలో విప్లవం జరిగిన తరువాత ప్రవాస విప్లవకారులలో చాలామంది జర్మనీకి తరలిపోయారు. మార్క్స్, ఎంగెల్స్‌లు కమ్యూనిస్టు ప్రచారం అత్యంత చురుగ్గా సాగుతుండిన కొలొన్‌కు చేరి, జూన్ నుండి న్యూ రైనిషె జీటుంగ్ అనే వార్తాపత్రికను ప్రచురించసాగారు. 'జర్మన్ కమ్యూనిస్టు పార్టీ డిమాండ్లు' అనేది ఆ పత్రిక కార్యక్రమం. అవి కమ్యూనిస్టు లక్ష్యాలేమీకావు. విప్లవ ప్రజాస్వామిక రిపబ్లికన్ లక్ష్యాలు. పెద్ద ఎస్టేట్లను స్వాధీనం చేసుకోవడం, సార్వత్రిక ఉచిత విద్య, పురోగామి ఆదాయపన్ను విధానం, రైల్వేల జాతీయకరణలు అందులో వున్నాయి. మార్క్స్ ప్రధాన సంపాదకుడుగా వుండిన ఆ పత్రిక, జర్మన్ బూర్జువావర్గానికి దృఢసంకల్పంలేకపోవడాన్ని ఖండించింది, ప్రత్యక్ష సార్వత్రిక ఓటుహక్కుతో కూడిన రిపబ్లిక్ కింద ఐక్య జర్మనీని డిమాండు చేసింది. అది, పీడిత జాతీయ మైనారిటీల, ప్రత్యేకించి పోలిష్ జాతీయుల పక్షాన ఉద్యమించింది. యూరప్‌లోని ప్రతీఘాతుకత్వానికి ప్రధాన దుర్గంగావున్న రష్యాతో యుద్ధానికి పిలుపునిచ్చింది.

యూరప్‌లో ప్రతీఘాతుకత్వం విజయం సాధించడం, జర్మనీలో విప్లవం అణగారిపోవడం 1849 మేలో ఆ పత్రిక మూతపడిపోవడానికి దారితీసాయి. ప్రష్యా నుండి బహిష్కరింపబడిన





## నాలుగవ అధ్యాయం

# మొదటి దశ : 1848 - 1871

1848 నాటి సార్వత్రిక తిరుగుబాటు కల్లోలాల వెల్లువ దాదాపుగా యూరప్ ఖండాన్నంతటినీ ముంచెత్తింది. మార్క్స్ దీనిని 'ఖండవ్యాప్త విప్లవం'గా పేర్కొన్నాడు. ఈ దశ, ఆ 'ఖండవ్యాప్త విప్లవం'తో ప్రారంభమై, మొట్టమొదటి కార్మికవర్గ నియంతృత్వమైన పారిస్ కమ్యూన్ ఓటమితో ముగుస్తుంది. ఆ రెండు ఘటనల నడుమనున్న కాలం కూడా పెక్కు యుద్ధాలు, విప్లవ పోరాటాలు జరిగిన కాలం. అందువల్లనే ఆ దశను లెనిన్ ఒక సందర్భంలో 'కల్లోలాల, విప్లవాల దశ'గా ప్రస్తావించాడు. అయితే, అది పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం నిరంతరాయంగానూ, నిలకడగానూ వృద్ధిచెందిన కాలం కూడా. ఆ దశ ముగిసేసరికల్లా అది నిజమైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా మారింది.

### *ఆర్థిక వికాసం*

1846-48 నాటి మాంద్యం నుండి 1870ల మొదటివరకూ గల యీదశ, 1857 ప్రాంతంలోని స్వల్పకాలిక మాంద్యాన్ని మినహాయిస్తే, పెట్టుబడిదారీ విధానం నిరంతరాయంగా వికసించిన కాలం. 1850-1870 మధ్య ప్రపంచ బొగ్గు ఉత్పత్తి రెండున్నర రెట్లు, ప్రపంచ ఇనుము ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగింది. ఆర్థిక విస్తరణకు అత్యుత్తమమైన సూచికలలో ఒకటైన ఆవిరిశక్తి 4 మిలియన్ల హెచ్.పి. (అశ్వశక్తి) నుండి 18.5 మిలియన్ల హెచ్.పి.కి, అంటే నాలుగున్నర రెట్లు పెరిగింది. పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి సార్వత్రిక లక్షణం అసమానాభివృద్ధి. ఈ దశలోని యీ వృద్ధికూడా అత్యంత అసమానమైనదే. ఆ వృద్ధి యూరప్‌లోని తక్కువ పారిశ్రామిక ప్రాంతాలలో చాలా వాటిని భారీ పరిశ్రమలతో కూడిన అభివృద్ధి చెందిన పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థలుగా మార్చింది. జర్మనీ యిందుకు ఉత్తమమైన ఉదాహరణ. 1850లో దాని ఆవిరిశక్తి ఉత్పాదక సామర్థ్యం 40,000 హెచ్.పి., అంటే బ్రిటన్ కంటే 10% తక్కువ. కానీ 1870 నాటికి అది 9,00,000 హెచ్.పి., అంటే యించుమించుగా బ్రిటన్‌తో సమానం. తొలుత పారిశ్రామికవంతమైన దేశాలలో ఒకటయిన ఫ్రాన్స్ దానికంటే చాలా వెనుకబడిపోయింది. ప్రధాన పెట్టుబడిదారీ దేశాల సాపేక్షిక స్థానాలలో కూడా అలాంటి మార్పులే సంభవించాయి. అమెరికా ఒక ప్రధాన పారిశ్రామిక శక్తిగా అవతరించింది. జపాన్, 1868 నాటి మైజీ పునరుద్ధరణ తరువాత వేగవంతమైన పెట్టుబడిదారీ వృద్ధి మార్గాన్ని చేపట్టింది.

ఈ దశ, సుంకాల అడ్డంకులు (tariff barriers) తగ్గి, ప్రపంచ వాణిజ్యం బ్రహ్మాండంగా, 260% పెరిగిన కాలం కూడా. స్వేచ్ఛావ్యాపారానికి, స్వేచ్ఛావాణిజ్యానికి, ఉత్పత్తి కారకాల

స్వేచ్ఛ గమనానికి (free moment) వున్న సకల వ్యవస్థాగత అడ్డంకులూ తొలగించడం కోసమై ప్రపంచవ్యాప్త ఉద్యమంతో ఆర్థిక ఉదారవాదం వెల్లువెత్తుతున్న పరిస్థితులలో జరిగిన వృద్ధి యిది. అయితే, యీ దశ ఉదారవాద స్వేచ్ఛాయుత వ్యాపార పెట్టుబడిదారీ విధానం ముగిసి పోవడాన్ని కూడా సూచిస్తుంది. ఈ దశ అంతమయ్యేసరికల్లా, ప్రత్యేకించి 1873 నాటి తీవ్ర ఆర్థిక సంక్షోభంతో, స్వేచ్ఛాయుత పోటీ తారస్థాయికి చేరి, గుత్తసంస్థల, కార్టెళ్ల దశ ప్రారంభమైంది.

## మార్క్స్ పెట్టుబడిదారీ విధాన విశ్లేషణ

స్వేచ్ఛాయుత పెట్టుబడిదారీ విధానం పురోగమిస్తూ దాని అవధులకు చేరుతుండిన యీ కాలంలో మార్క్స్ గణనీయమైన సమయాన్ని పెట్టుబడిదారీ విధానాన్ని లోతుగా విశ్లేషించడం కోసం వెచ్చించి, 1844 నాటి రాత ప్రతులతో మొదలైన తన రాజకీయ అర్థశాస్త్ర విమర్శను విశదీకరించ పూనుకున్నాడు. తన రచనను లోపరహితంగావించడం కోసమని (refine) ఆయన సదా తాజా సమాచారం కోసం, ఆధారాల కోసం అన్వేషిస్తుండడంతో, ఆ విమర్శ అసంపూర్తిగానే మిగిలిపోయింది. అది 'ఔట్ లైన్ ఆఫ్ ఎ క్రిటిక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ' (గ్రండ్రిస్సె) పేరిట 1939-41లో ప్రచురితమైంది. సామాజిక శాస్త్రాలలోని పద్ధతికి సంబంధించిన సమస్యలపై మార్క్స్ జరిపిన అత్యంత ముఖ్యమైన అధ్యయనం కూడా ఆ గ్రంథంలో వుంది. 'పెట్టుబడి' రచన యొక్క స్థూలచిత్రణ, ప్రణాళిక అందులో వున్నాయి.

ఆ కాలంలో ప్రచురితమైన మార్క్స్ యొక్క మరొక ముఖ్యమైన ఆర్థిక రచన, 'కంట్రిబ్యూషన్ టు ద క్రిటిక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ' (1859). ఎంగెల్స్ అభిప్రాయం ప్రకారం అది, "డబ్బు గురించిన సిద్ధాంతంతో సహా మార్క్సిస్టు విలువ సిద్ధాంతపు మొట్టమొదటి పొందికైన వివరణ (coherent exposition)". ఆ గ్రంథపు ఉపోద్ఘాతంలో చరిత్ర పట్ల భౌతికవాద భావన యొక్క అత్యంత క్లుప్తమైన, సాధారణ సూత్రీకరణలు వున్నాయి. అది, మార్క్స్ రచనల నుండి అతి తరచుగా ఉల్లేఖించబడుతుండే వాటిలో ఒకటి.

అయితే, ఆయన కృషిలోకెల్లా తలమానికమైన రచన 'పెట్టుబడి.' "ఆధునిక సమాజపు ఆర్థిక చలన నియమాన్ని వెల్లడి చేయడం" ఆ రచన లక్ష్యమని ఆయనే స్వయంగా పేర్కొన్నాడు. 1867లో పెట్టుబడి మొదటి సంపుటి ప్రచురితమైంది. సరుకులు, మారకం, ఉపయోగపు విలువ, మారకపు విలువ, పెట్టుబడి, అదనపు విలువ, వేతనాలు, సంచయనం వంటి పెట్టుబడిదారీ విధానంలోని మౌలిక దృగంశాలను విశ్లేషించడం ద్వారా అది పెట్టుబడిదారీ దోపిడీ మూలాధారాలను వెల్లడి చేసింది. పెట్టుబడి రెండు, మూడు సంపుటాలను మార్క్స్ తక్కువ కాలంలోనే పూర్తిచెయ్యాలని ఆశించాడు. రెండవ సంపుటి, పెట్టుబడి చక్రీయ చలనాన్ని (circulation of capital), మార్కెట్టును; మూడవ సంపుటి, వివిధ దోపిడీదార్ల ముఠాలు లాభాన్ని పంచుకోవడం, సగటు లాభం రేటుకు మూలాన్ని లాభంరేటు పడిపోయే ధోరణిని, మిగులు లాభం భూమికౌలుగా పరివర్తన చెందడాన్ని





విశ్లేషించటానికి ఉద్దేశింపబడ్డాయి. మార్క్స్, 1878 వరకూ ఆ రచన కోసం కృషి చేస్తూనే వున్నాడుకానీ, ఆ పని ఆయన మరణించేనాటికి పూర్తికాలేదు. ఆ రాత ప్రతులను ఎంగెల్స్ క్రమపద్ధతిలోపెట్టి, కూర్పుచేయగా (edited) పెట్టుబడి రెండు, మూడు సంపుటాలు 1885లో 1894లో వెలువడ్డాయి. కాగా 'థియరీస్ ఆఫ్ సర్‌ప్లస్ వాల్యూ'ని కాట్స్కీ 'పెట్టుబడి' నాలుగవ సంపుటిగా 1905-10 మధ్యకాలంలో ప్రచురించాడు.

## 1848 విప్లవం

దాదాపుగా కమ్యూనిస్టు ప్రణాళిక ప్రచురింపబడిన సమయంలోనే, చారిత్రకంగా బ్రహ్మాండమైన ప్రభావాన్ని కలుగజేసిన 1848 విప్లవం ప్రారంభమైంది. ఫ్రాన్స్‌లో రాజు కూలదోయబడ్డాడు. కార్మికుల వత్తిడితో ఫిబ్రవరి 24న రిపబ్లిక్ ప్రకటించబడింది. మార్చి 2 కల్లా విప్లవం నైరుతి జర్మనీలో వ్యాపించిపోయింది. అది, మార్చి 4కు కొలోన్‌కు, మార్చి 6కు బవేరియాకు, మార్చి 11కు బెర్లిన్‌కు, మార్చి 13కు వియన్నాకు, ఆ వెనువెంటనే హంగెరీకి, మార్చి 18కి మిలన్‌కు అంటే ఇటలీకి వ్యాపించింది. నేడు పదికిపైగా దేశాలు వున్న యూరప్ ప్రాంతంలో ప్రభుత్వమన్నదే లేకుండా పోయింది.

ఈ విప్లవ పోరాటాలు శ్రామిక పేద ప్రజానీకం సాగించిన సామాజిక విప్లవాలు కావడం వీటన్నింటిలోనూ వున్న సాధారణాంశం. నగరాలలో జరిగిన ప్రదర్శనలలోనూ, బారికేడ్ల పోరాటాలలోనూ పాల్గొన్నవారిలో, మృతులైనవారిలో అత్యధికులు కార్మికులు. నైరుతి జర్మనీ, ఇటలీలలోవలే గ్రామీణ ప్రాంతాలు విప్లవంలో పాల్గొన్న ప్రతిచోటా పేద రైతాంగం సార్వత్రిక తిరుగుబాటు కోసం, పెద్ద పెద్ద ఎస్టేట్లను పంచుకోవడం కోసం ముందుకు వచ్చింది. అయితే, విప్లవంలో పేదలు యిలా అత్యధిక సంఖ్యలో పాల్గొవడమనేది, బూర్జువా వర్గంలోని మితవాద (moderate) ఉదారవాద సెక్షన్లు, విప్లవకర సెక్షన్లలోని కొందరు సైతం భయకంపితులయ్యేట్లుగా చేసింది. ఆ సామాజిక వెల్లువలో తుడిచిపెట్టుకపోయి, చివరకు తమ బూర్జువా హక్కులను సైతం కోల్పోవలసి వస్తుందని భయపడిపోయిన బూర్జువావర్గం, వెంటనే చాలా ప్రాంతాలలో విప్లవానికి ద్రోహంచేసి భూస్వామ్య ప్రతీఘాతుకత్వంతో రాజీ కుదుర్చుకుంది. అది యీ విప్లవాలన్నీ విఫలం కావడానికి దారితీసింది. ఒక్క ఫ్రాన్స్‌లో తప్ప అన్నిచోట్లా పాత పాలకుల అధికారం పునరుద్ధరింపబడింది, విప్లవకారులు ప్రవాసానికి పోయి చెల్లాచెదురైపోయారు.

1848 జూన్‌లో పారిస్ విప్లవ కార్మికులు సార్వత్రిక తిరుగుబాటు జరపక తప్పని స్థితికి నెట్టివేయబడడంతో విప్లవం మలుపు తిరిగింది. ఆ తిరుగుబాటు పాశవికంగా అణచివేయబడింది. మార్క్స్ చెప్పినట్లు జూన్ సార్వత్రిక తిరుగుబాటు, "ఆధునిక సమాజాన్ని రెండుగా చీల్చేసిన రెండు వర్గాల మధ్య జరిగిన మొట్టమొదటి గొప్ప యుద్ధం." నిరాయుధులైన కార్మికులు అయిదు రోజులపాటు సమైక్య బూర్జువావర్గపు ఉమ్మడి సాయుధ బలగాలతో పోరాడారు. ఆ వీధిపోరాటాలలో 1500 మంది మృతిచెందారు (ఫిబ్రవరి విప్లవంలో చనిపోయింది 370 మంది మాత్రమే). బూర్జువావర్గపు వర్గకసి ఎలాంటిదంటే, విప్లవాన్ని అణచివేసిన తరువాత సైతం అది 3,000 మందిని ఊచకోత కోసింది; 12,000 మందిని

ఇంటర్నేషనల్ మొదటి కార్యక్రమాన్నీ, నిబంధనావళినీ ఆయనే తయారుచేసాడు.

ఆ ప్రారంభోపన్యాసం, ఆర్థిక, రాజకీయ పరిస్థితిని సంక్షిప్తంగా విశ్లేషించి, రాజ్యాధికారాన్ని గెలుచుకోవడం కోసమై రాజకీయ కార్యాచరణకు దిగడమనేదే కార్మికవర్గపు బృహత్తర కర్తవ్యమని పేర్కొన్నది. ఆస్తిపర వర్గాలు ఏర్పాటుచేసిన పాత పార్టీలన్నింటికీ వ్యతిరేకమైన, విలక్షణమైన రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకోవడంద్వారా మాత్రమే కార్మికవర్గం ఒక వర్గంగా పనిచేయగలుగుతుందని నిబంధనలు పేర్కొన్నాయి. కార్మికవర్గ పార్టీ నిర్మాణ సూత్రాల తొలి అభివృద్ధి యీ డాక్యుమెంట్లలో కనబడుతుంది.

మొదటి ఇంటర్నేషనల్ ఏర్పాటును గురించి ఎంగెల్స్ యిలా రాసాడు: “యూరప్‌లోని కార్మికవర్గం పాలక వర్గాల అధికారంమీద కొత్తగా దాడి సాగించడానికి తగిన బలాన్ని పుంజుకున్న సమయంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ అవతరించింది. యూరప్, అమెరికాలలోని సమరశీల కార్మికవర్గాన్నంతటినీ ఒకే మహా సైన్యంగా ఐక్యం చేయడమే దాని లక్ష్యం. కాబట్టి ‘ప్రణాళిక’లోని సూత్రాలను ప్రాతిపదికగా తీసుకోవడం దానికి సాధ్యం కాలేదు. దాని కార్యక్రమం,ఇంగ్లీషు ట్రేడ్ యూనియన్లకూ, ఫ్రాన్సు, బెల్జియం, ఇటలీ, స్పెయిన్ దేశాలలోని ప్రూడన్ అనుయాయులకూ, జర్మనీలోని లాసాల్ అనుయాయులకూ ప్రవేశం నిరాకరించనిదిగా వుండక తప్పలేదు.”[11]

## *మొదటి ఇంటర్నేషనల్‌లోని తప్పుడు ధోరణులకు వ్యతిరేకంగా పోరాటం*

ఇంటర్నేషనల్, పైన పేర్కొన్న సూత్రాలపైనా, వృద్ధిచెందుతున్న కార్మికవర్గ పోరాటాలపైనా ఆధారపడి వివిధ దేశాలకు విస్తరించింది. మొదటి కొద్ది సంవత్సరాలలోనే బ్రిటన్‌తోపాటూ ఫ్రాన్స్, బెల్జియం, స్విట్జర్లాండ్‌లలోని వివిధ పట్టణాలలో దాని శాఖలు ఏర్పడ్డాయి. 1867 తరువాతి సమ్మెల వెల్లువలో స్పెయిన్, ఇటలీ, హాలెండ్, ఆస్ట్రియాలలో దాని శాఖలు కొత్తగా ఏర్పడ్డాయి. కాగా, అదే ఏడాది విల్‌హెల్మ్ లీబ్ క్నెఖ్ట్, ఆగస్ట్ బేబెక్‌లు జర్మనీలో సోషల్ డెమోక్రటిక్ పార్టీని ఏర్పాటుచేశారు. ఆ పార్టీ లాంఛనంగా ఇంటర్నేషనల్‌లో చేరకపోయినప్పటికీ, ప్రధాన సమస్యలపై మార్క్స్‌కు సన్నిహితంగా వుండేది. ఈవిధంగా 1860లలో ఇంటర్నేషనల్ బలం వేగంగా వృద్ధి చెందింది.

అయితే, దాని మౌలిక సూత్రాలకు భిన్నమైన వివిధ తప్పుడు ధోరణులకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేయవలసి వచ్చింది. మార్క్స్ స్వయంగా ఒక సందర్భంలో యిలా రాసాడు: “సోషలిస్టు లేదా అర్ధసోషలిస్టు శాఖల (sects) స్థానే కార్మికవర్గ నిజ పోరాట సంస్థను ప్రవేశపెట్టడం కోసమని ఇంటర్నేషనల్ స్థాపించబడింది. . . . . ఈ శాఖలు నిజమైన కార్మికవర్గ ఉద్యమానికి వ్యతిరేకంగా ఇంటర్నేషనల్‌లో బలపడాలని ప్రయత్నించాయి. ఇంటర్నేషనల్ చరిత్ర, యీ శాఖలకూ, అపరిణత ప్రయోగాలకూ వ్యతిరేకంగా జనరల్ కౌన్సిల్ నిరంతరం పోరాటం సాగించిన చరిత్రే.”[12]

అలాంటి ధోరణులకు ప్రధానమైన ఉదాహరణ, అనార్కిజం లేదా అరాచకవాదం. బకూనిన్, ఆ ధోరణి ప్రధాన నాయకులలో ఒకడు. బకూనిన్, తన కార్యక్రమాన్ని,





మార్క్స్, ఒక నూతన విప్లవ వెల్లువ రావడానికి యింకా అవకాశం వుందని భావించి పారిస్‌కు తిరిగి వచ్చాడు. అయితే ఫ్రెంచి ప్రభుత్వ అణచివేత కారణంగా ఆయన ఆగస్టులో లండన్‌కు పోకతప్పలేదు. ఇక అక్కడే ఆయన శేష జీవితమంతా ప్రవాసంలో గడిపాడు. ఎంగెల్స్ మాంచెస్టర్‌లో స్థిరపడ్డాడు. అక్కడ ఆయన ఇరవైయేళ్ళు గడిపాడు. మార్క్స్, ఎంగెల్స్‌లు ఇంగ్లండుకు చేరడంతోనే కమ్యూనిస్టు లీగును పునరుద్ధరించడానికి పూనుకున్నారు. కేంద్రకమిటీ విజ్ఞప్తి నొకదానిని వారు రూపొందించి, పంపిణీ చేశారు. ఆ విజ్ఞప్తి, పెటీబూర్జువా ప్రజాస్వామికవాదుల (రిపబ్లికన్ బూర్జువావర్గం) నుండి స్వతంత్రంగా వుండే ఒక స్వతంత్ర కార్మికవర్గ పార్టీ ఏర్పాటుకోసం పిలుపునిచ్చింది. చివరికి కార్మికవర్గాన్ని రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోనిచ్చేటటువంటి ‘శాశ్వత విప్లవం’కు అది పిలుపునిచ్చింది. కానీ కమ్యూనిస్టు లీగు ఎంతోకాలం కొనసాగలేదు. 1852లో అది రద్దు చేయబడింది.

ఈకాలంలో మార్క్స్ చేసిన కృషి, కార్మికవర్గ విప్లవ ఎత్తుగడల మౌలిక సూత్రాలను దృఢంగా పాదుకొల్పడానికి దోహదపడింది. ఈకాలంలో ఆయన రచించిన వ్యాసావళి ‘1848-1850ల మధ్య ఫ్రాన్స్‌లో వర్గపోరాటాలు’పేరిట ప్రచురితమయ్యాయి. మార్క్స్ 1851-52లో, ప్రతిభాన్వితమైన ‘లూయీ బోనపార్టీ పద్దెనిమిదవ బ్రూమెర్’ అనే రచనను చేసాడు. ఈ రెండు రచనలు, మార్క్స్, తన చరిత్ర పట్ల భౌతికవాద భావన సహాయంతో “సమకాలీన చరిత్రలోని ఒక భాగాన్ని వివరించడానికి చేసిన మొదటి ప్రయత్నం.” ప్రజాబాహుళ్యపు విప్లవ పోరాట ఆచరణాత్మక అనుభవం ప్రాతిపదికపైన మార్క్స్ కార్మికవర్గ విశ్లేషణనూ, ఎత్తుగడలనూ అభివృద్ధిపరచాడు. ఆ విప్లవ ఘటనలు సంభవించిన క్రమంలోని గందరగోళపరిచేటటువంటి మలుపులను ఆయన వర్గ దృక్పథంతో సుస్పష్టంగా వివరించాడు. బూర్జువావర్గాన్ని అధికారంలోకి తెచ్చిన ఆ విప్లవాలలో కార్మికవర్గమే ఎలా నిజమైన చోదకశక్తిగానూ, నిర్ణయాత్మక శక్తిగానూ వుండిందో ఆయన స్పష్టంగా వెల్లడి చేశాడు. ఇక ఆ తరువాత ఆయన, బూర్జువావర్గం కార్మికవర్గానికి వ్యతిరేకంగా మారడం ద్వారా ఎలా అది నిజానికి విప్లవానికి ద్రోహం చేసిందో చూపాడు. తమ పార్లమెంటరీ ప్రసంగాల భ్రమలలో చిక్కుకుపోయి వర్గపోరాట వాస్తవాలను విస్మరించిన పెటీబూర్జువా ప్రజాస్వామికవాదుల ‘పార్లమెంటరీ మందబుద్ధి జాడ్యాన్ని (cretinism)’ ఆయన బట్టబయలు చేసాడు. మార్క్స్ పెట్టుబడిదారీ పరిపాలనాంగంగా బూర్జువావర్గ రాజ్యపు నిజస్వభావాన్ని బట్టబయలు చేయడమూ, ‘కార్మికవర్గ నియంతృత్వం’ అనే పదాన్ని మొట్టమొదటిసారిగా వుపయోగించడమూ ప్రత్యేకించి ప్రాధాన్యతగలిగిన అంశం. ఇక చివరిగా, విప్లవంలో రైతాంగం నిర్వహించే పాత్ర గురించి మార్క్స్ చేసిన విశ్లేషణ కీలకమైనది. దుస్సాహసికుడైన లూయీ బోనపార్టీ, రైతాంగాన్ని తన ప్రధాన సామాజిక ఆధారంగా వుపయోగించుకుని, తన సొంత నియంతృత్వాన్ని నెలకొల్పాడో విశ్లేషిస్తూ ఆయన, విప్లవానికి మిత్రునిగా రైతాంగాన్ని నిలుపుకోవలసిన అవసరాన్ని ఎత్తిచూపాడు. చారిత్రాత్మకమైన 1525 జర్మన్ రైతాంగ తిరుగుబాటు గురించి ఎంగెల్స్ ‘జర్మనీలో రైతు యుద్ధం’ అనే గ్రంథాన్ని 1850లో రచించాడు. మార్క్స్, ఆ రచనను దృష్టిలో వుంచుకుని ఎంగెల్స్‌కు రాసిన ఉత్తరంలో, విప్లవంలో రైతాంగం పాత్ర గురించిన అతి ముఖ్యమైన యీ సూత్రీకరణను మరింత స్పష్టంగా అభివృద్ధిపరచాడు. జర్మనీలోని కార్మికవర్గ విప్లవపు భవితవ్యం, అది

రైతాంగం మద్దతును సంపాదించుకోగలుగుతుందా లేదా అనే దానిపైన ఆధారపడి వుంటుందని మార్క్స్ తెలియజేసాడు. ఆ విప్లవాన్ని ఆయన 'రైతుయుద్ధపు రెండో ఘట్టం' గా పేర్కొన్నాడు.

## *ఈ కాలంలోని యితర విప్లవాలు*

1848 విప్లవం ప్రపంచ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపింది. అదే ఏడాది బ్రెజిల్‌లోని పెర్నాంబుకోలో జరిగిన తిరుగుబాటుకూ, 1850ల మొదట్లో జరిగిన కొలంబియా విప్లవానికీ అది ప్రేరణనిచ్చింది. 1854-56 స్పానిష్ విప్లవాన్ని కూడా ఆ వెలుగులోనే చూడవచ్చు. అయితే, తొలుత తిరుగుబాటును ప్రారంభించిన బూర్జువావర్గమూ, సైనికాధికారులూ ఆ తరువాత విప్లవానికి ద్రోహంచేసి కార్మికులను ఏకాకులను చేసి ఓటమిపాలు చేయడంతో, ఆ విప్లవం కూడా అణచివేయబడింది.

ఈ దశలో వలసలు, అర్ధవలసలలో కూడా పెద్ద పోరాటాలు జరిగాయి. చైనాలోని తైపింగ్ విప్లవం (1851-64), ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం (1857-58), మహత్తర అల్జీరియన్ తిరుగుబాటు (1871) వాటిలో ప్రధానమైనవి. వాటిలో తైపింగ్ విప్లవం అతి పెద్దది. పదిహేడు రాష్ట్రాలకు వ్యాపించిన ఆ విప్లవం, ఊహాజనిత వ్యవసాయ సోషలిస్టు భావాల ప్రాతిపదికపైన నూతన సమాజాన్ని నెలకొల్పాలని ప్రయత్నించింది. చింగ్ రాచరిక సేనలు అమెరికా, బ్రిటీషు, ఫ్రెంచి వారితో కుమ్మక్కై ఆ తిరుగుబాటును చివరికి అణచివేసాయి. ఇతర పోరాటాలను కూడా వలసవాదులు స్థానికద్రోహుల సహాయంతో అణచివేసారు.

నెపోలియన్ యుద్ధాలు ముగిసిన తరువాతి నుండి (1815 నుండి) నెలకొన్న సాపేక్షిక శాంతి తరువాత ప్రధాన పెట్టుబడిదారీ శక్తులు తిరిగి పదే పదే యుద్ధాలు సాగించిన యుద్ధకాలమిది. యూరప్‌లో జరిగిన యుద్ధాలు: రష్యా ఒక పక్షంగానూ, బ్రిటన్, ఫ్రాన్స్, టర్కీలు మరొక పక్షంగానూ సాగిన క్రిమియా యుద్ధం -6,00,000 మందిని బలిగొన్నది; ఫ్రాన్స్, సవాయ్, ఇటాలియన్లు ఆస్ట్రియాకు వ్యతిరేకంగా సాగించిన యుద్ధం (1866); ప్రష్యా, జర్మన్ రాజ్యాలు ఫ్రాన్స్‌కు వ్యతిరేకంగా సాగించిన యుద్ధం (1870-71). అమెరికా ఖండాలలో జరిగిన ప్రధాన యుద్ధాలు: అమెరికాలోని పారిశ్రామికవంతమైన ఉత్తరాదికీ వ్యవసాయక ప్రాంతమైన దక్షిణాదికీ మధ్య జరిగిన అమెరికా అంతర్యుద్ధం (1861-66) - 6,30,000 మంది మరణానికి దారితీసినది; పెరుగ్వే ఒక పక్షంగానూ అర్జెంటీనా, ఉరుగ్వే, బ్రెజిల్‌లు మరొక పక్షంగానూ సాగిన యుద్ధం - 3,30,000 మందిని బలిగొన్నది. పెట్టుబడిదారీ విధానం విస్తరించే క్రమమూ, దానినుండి పుట్టుకొస్తుండిన ప్రత్యక్ష, పరోక్ష ఘర్షణలే యీ యుద్ధాలకు ప్రధానమైన కారణం. ఈ యుద్ధాలు పలు సందర్భాలలో, అసంపూర్తిగా మిగిలిన బూర్జువా విప్లవ కర్తవ్యాలను పరిపూర్తి చేసాయి. అమెరికా అంతర్యుద్ధం, బ్రిటన్ నుండి స్వాతంత్ర్యాన్ని సాధించడమన్న అసంపూర్తిగా మిగిలిన కర్తవ్యాన్ని పరిపూర్తి చేసింది. అది, దక్షిణాది రాష్ట్రాలను (బ్రిటీషు సామ్రాజ్యంతో యింకా సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తూ వుండిన) అమెరికా యొక్క నూతనమైన, ప్రధానమైన పారిశ్రామిక ఆర్థిక





వ్యవస్థలో విలీనం చేసింది. 1848 విప్లవంలో పరిపూర్తి కాకుండా మిగిలిన జాతీయ కర్తవ్యాలు యీ యూరోపియన్ యుద్ధాలతో పూర్తయ్యాయి. జర్మనీ, ఇటలీలు ఆధునిక పెట్టుబడిదారీ జాతి రాజ్యాలుగా ఆవిధంగానే ఏర్పడ్డాయి. 1850ల చివర్లో రుమేనియా అస్తిత్వంలోకి వచ్చింది. హంగేరియన్ జాతి 1867లో ఆస్ట్రియా సామ్రాజ్యంలో భాగంగా వుంటూనే స్వయం ప్రతిపత్తిని సాధించుకుంది. పోలాండ్‌లో 1863లోనూ, ఐర్లాండ్‌లో 1867లోనూ జాతీయోద్యమాలు, సార్వత్రిక తిరుగుబాట్లు జరిగినప్పటికీ, అవి జాతిరాజ్యాలుగా ఆవిర్భవించలేదు.

ఈ ఘటనలన్నింటిపైనా మార్క్స్, ఎంగెల్స్‌లు విస్తృతంగా రచనలు చేసారు. ప్రత్యేకించి మార్క్స్ 1852 నుండి 1862 వరకు 'న్యూయార్క్ ట్రిబ్యూన్'కు క్రమం తప్పకుండా రాసాడు. ఆ రచనలలో ఆయన యూరప్, ఆసియాలలోని వివిధ ఘటనలను విశ్లేషించాడు. వీటిలో కొన్ని వ్యాసాలు పుస్తకరూపంలో వెలువడ్డాయి. ఆ యుద్ధాలు, విప్లవ ఘటనలలోని వర్గశక్తులను ఆయన ఆ వ్యాసాలలో స్పష్టంగా వెల్లడి చేసాడు, కార్మికవర్గ దృక్పథం నుండి తగు డిమాండ్లను రూపొందించాడు. ఆ విధంగా ఆయన కార్మికవర్గ ఎత్తుగడలకు సంబంధించిన సిద్ధాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసాడు.

## *మొదటి ఇంటర్నేషనల్ ఏర్పాటు*

కార్మికవర్గ ఉద్యమంలోని - ప్రత్యేకించి బ్రిటన్, ఫ్రాన్స్‌లలో-బలమైన అంతర్జాతీయతా ధోరణులు వుండేవి. ఆ అంతర్జాతీయతా ధోరణులు అంతర్జాతీయ కార్మికసంస్థ (International Workingmen's Association), లేదా మొదటి ఇంటర్నేషనల్ ఏర్పాటుకు దోహదం చేసాయి. అసలు అది ఏర్పడడమే, 1848 విప్లవ వైఫల్యాన్ని వెన్నంటి వచ్చిన సుదీర్ఘ ప్రతీఘాతుక కాలం గడిచిన పిమ్మట, కార్మికవర్గ, బూర్జువా జాతీయ విప్లవాల వెల్లువ పెంపొందుతున్న నేపథ్యంలో ఏర్పడింది. ప్రత్యేకించి, 1857 నాటి మాంద్యం కారణంగా ఇంగ్లండు తదితర దేశాలలో 1860-62 మధ్య సమ్మెల వెల్లువ ఏర్పడింది. అది ట్రేడ్ యూనియన్లు తదితర కార్మిక సంస్థలకు వూపునిచ్చింది.

పోలిష్ సార్వత్రిక తిరుగుబాటును రష్యా అణచివేయడానికి నిరసనగా, పోలాండ్ స్వాతంత్ర్యాన్ని కోరుతూ 1863లో ఇంగ్లీషు, ఫ్రెంచి కార్మికులు సంస్థాపరమైన సంబంధాలు ఏర్పరచుకొని ఉమ్మడి ప్రదర్శనలు జరిపారు. ఇంటర్నేషనల్ ఏర్పాటు గురించి అప్పుడు జరిగిన చర్చలు, ఇంగ్లీషు కార్మికవర్గ ప్రతినిధులు ఫ్రెంచి కార్మికులకు యీ విషయమై లాంఛనంగా 'విజ్ఞప్తి'ని పంపడానికి దారితీసింది. ఆ విజ్ఞప్తికి ఫ్రెంచి కార్మికుల ప్రతిస్పందన 1864 సెప్టెంబర్ 28 సమావేశంలో వెలువడింది. ఈ సమావేశం అంతర్జాతీయ కార్మికసంస్థ ఏర్పాటుకు దారితీసింది. ఈ సమావేశానికి జర్మన్, ఇటాలియన్, పోలిష్ ప్రవాసులతోపాటూ బ్రిటీషు, ఫ్రెంచి ప్రతినిధులు హాజరయ్యారు. ఇంటర్నేషనల్ ప్రధాన కార్యాలయం లండన్‌లో వుండాలనీ, ఇంగ్లీషు కార్మికపత్రిక బీ-హైవ్ (తేనెపట్టు) దాని అధికారిక పత్రికగా వుండాలనీ నిర్ణయింపబడింది. ఆ సమావేశానికి హాజరైన మార్క్స్ దాని కౌన్సిల్‌కు ఎన్నికయ్యాడు. జర్మనీకి ఆయన కరస్పాండింగ్ కార్యదర్శి అయ్యాడు. ప్రారంభోపన్యాసాన్నీ, మొదటి

నియంత్రణ, అధికారులందరి జీతాలకు గరిష్ట పరిమితిని నిర్ణయించుట, పాలకులు ఎన్నుకున్న ప్రజలకు ఖచ్చితంగా జవాబుదారీ వహించేట్టుగా చేయుట, మొదలైనవి. అది చేపట్టిన సామాజిక ఆర్థిక చర్యలలో యివి వున్నాయి: ఉచిత సార్వత్రిక విద్య, బేకరీలలో రాత్రి పనిని నిషేధించడం, వర్క్ షాపులలో యజమానులు విధించే జరిమానాల రద్దు, తాకట్టు దుకాణాల మూసివేత, మూతపడ్డ వర్క్ షాపులను స్వాధీనం చేసుకుని కార్మిక సహకార సంస్థల ద్వారా నడుపుట, నిరుద్యోగ భృతి, రేషన్ ప్రకారం నివాసగృహాలు, అప్పులపాలైన వారికి సహాయం. కమ్యూన్ కొన్ని తప్పులను కూడా చేసింది. అవి, భవిష్యత్ తరాల కార్మికవర్గానికి గుణపాఠాలుగా రుజువయ్యాయి.

కమ్యూన్ అనుభవం నొక్కిచెప్పిన అతి ముఖ్యమైన గుణపాఠాలు: అనార్కిస్టుల వాదనలకు భిన్నంగా బలమైన, స్పష్టత కలిగిన, క్రమశిక్షణాయుతమైన కార్మికవర్గ పార్టీ విప్లవ విజయానికి అత్యావశ్యకం; నూతన కార్మిక రాజ్యాన్ని నిర్మించడానికి గానూ బూర్జువా బ్యూరాక్రటిక్ మిలిటరీ రాజ్య యంత్రాంగాన్ని ధ్వంసం చేయడం. కమ్యూన్ నూతన సమాజానికి మొట్టమొదటి మౌలిక రూపాన్నీ, కార్మికవర్గ నియంతృత్వపు తొలి అనుభవాన్నీ అందించింది. లెనిన్ చెప్పినట్లూ అది, "పందొమ్మిదవ శతాబ్దపు అతి గొప్ప కార్మికవర్గ ఉద్యమానికి అతి గొప్ప ఉదాహరణ."

మార్క్స్ విశ్లేషణ, కమ్యూన్ పతనమైనాక వెనువెంటనే వచ్చిన ప్రతీఘాతుకత్వం విప్లవ శక్తులలో కలిగించిన గందరగోళాన్ని తొలగించడానికి దోహదపడింది. అంతర్జాతీయ కార్మికవర్గం సరైన గుణపాఠాలు తీసుకుని, భవిష్యత్ పోరాటాలకు ప్రేరణనూ, మార్గనిర్దేశకత్వాన్నీ అందించడానికీ తోడ్పడింది. మార్క్స్ విశ్లేషణ మాత్రమే సరైన కార్మికవర్గ భావజాలమని- యీ కాలమంతటా (1848-71) జరిగినట్లుగానే - మరోసారి రుజువయింది. ఈ దశ మొదట్లో మార్క్సిజం ప్రధానమైన ధోరణిగా లేకుండింది, పెద్ద సంఖ్యలో వుండిన సోషలిస్టు మఠాలు లేదా ధోరణులలో అదిఒకటిగా వుండేది. అన్ని రూపాలలోని వర్గాతీత సోషలిజం, వర్గాతీత రాజకీయాలు వట్టి అర్థరహితమైనవని, ఈ కాలంలోని కల్లోల ఘటనలూ, వాటి గురించి మార్క్సిజం అందించిన స్పష్టమైన విశ్లేషణా రుజువు చేసాయి. అందువలన అవి వెనుకకునెట్టివేయబడ్డాయి, యిక మార్క్సిజం నాయకత్వాన్ని అందించింది. మార్క్సిజం నాయకత్వం కింద కార్మికవర్గ సంస్థలు, పోరాటాలు కూడా ఈ కాలంలో వృద్ధి చెందాయి. తొలుత విప్లవ గ్రూపులలో పలుకుబడిని కలిగివుండిన మార్క్సిజం, కార్మికవర్గ ప్రజారాశులతో పెనవేసుకపోయే విధంగా పురోగమించింది. స్వతంత్ర కార్మికవర్గ పార్టీలు - మొదటి ఇంటర్నేషనల్, జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ- మొట్టమొదటిసారిగా మార్క్సిస్టు నాయకత్వం కింద ఏర్పడ్డాయి. ఇక మార్క్సిజం, బూర్జువావర్గాన్ని సవాలు చేయడం ప్రారంభించిన ఒక పెద్ద కార్మికవర్గ ఉద్యమానికి నాయకత్వం వహించింది.





ప్రూడాన్ అరాచక వ్యవస్థను విస్తరింపజేయడంగానూ, అభివృద్ధి పరచడంగానూ భావించాడు. అతడి ప్రధాన సూత్రాలు: (ఎ) నాస్తికత్వ ప్రచారం; (బి) రాజ్యాన్ని ధ్వంసం చేయడం; (సి) రాజ్యాన్ని ధ్వంసం చేయగలిగేది సార్వత్రిక తిరుగుబాటు ద్వారానే కాబట్టి రాజకీయ కార్యాచరణనంతటినీ తిరస్కరించడం. ఈ విధంగా బకూనినిస్టులు మూడు ప్రధాన సమస్యలపైన మార్క్సిస్టులతో ఘర్షణ పడ్డారు. (ఎ) కార్మికవర్గ రాజకీయ పోరాటం- దానిని వాళ్ళు సార్వత్రిక తిరుగుబాటుకి పోటీగా నిలిపారు కాబట్టి; (బి) కార్మికవర్గ నియంతృత్వం- పెట్టుబడిదారీ విధానం పతనం కావడమనేది ఆటోమేటిక్‌గానే రాజ్యాన్ని ధ్వంసంచేసేస్తుందనీ, దానిస్థానే "వ్యక్తులు, కమ్యూన్లు, జిల్లాలు, జాతుల స్వేచ్ఛాయుత సమాఖ్య" ప్రవేశిస్తుందనీ వారి అంచనా కాబట్టి; (సి) కార్మికవర్గ పార్టీ- రాజకీయ సంస్థ విషయంలో సైతం వారు ఎలాంటి అధికారానికయినాగానీ (authority) వ్యతిరేకులు కాబట్టి. బకూనినిస్టు ధోరణి ఇంటర్నేషనల్‌లో ఒక బలమైన ధోరణిగా వుండేది. పలు ఇంటర్నేషనల్ కాంగ్రెస్‌లలో వారికీ మార్క్సిస్టులకు మధ్య తీవ్రమైన వాగ్వివాదాలు సాగాయి. ఇది చివరికి 1872 హేగ్ కాంగ్రెస్‌లో, ఇంటర్నేషనల్‌లో చీలికకు దారితీసింది. బకూనినిస్టులు, యింకా అలాంటి యితర అరాచకవాద ధోరణులకు, అవి తక్షణ కార్మికవర్గ విప్లవం గురించి కల్పించిన భ్రమల కారణంగా, పలు యుద్ధాలు, విప్లవాలు సాగిన యీకాలంలో కొంత చెల్లుబాటు వుండేది. అయితే 1870ల నుండి అది నిర్మాణపరంగానూ, ప్రజారాశులపై వారికుండిన ప్రభావం విషయంలోనూ క్షీణించిపోయింది. ఆచరణలో విఫలం కావడం వలన అవి అసంబద్ధమైన (irrelevant) వివిధ శాఖలుగా విచ్ఛిన్నమైపోయాయి.

మార్క్సిజం యీ కాలంలో బ్లాంకీస్టు ధోరణికి వ్యతిరేకంగా కూడా పోరాడింది. ముఖ్య ఫ్రెంచి కార్మిక నాయకుడైన బ్లాంకీ 1848 విప్లవంలోనూ, పారిస్ కమ్యూన్లోనూ కూడా ప్రముఖంగా పాల్గొన్నాడు. ఈ ధోరణి మార్క్సిస్టు సూత్రాలు చాలావాటిని ఆమోదిస్తూనే ప్రధానంగా కుట్ర పద్ధతులపై ఆధారపడింది. బ్లాంకీస్టు ధోరణిలోని తప్పుడు అవగాహనకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడడం ద్వారా, బ్లాంకీజానికి చెందిన అత్యుత్తమ యోధులలో చాలామందిని మార్క్సిజం తన పక్షానికి తెచ్చుకుంది. పారిస్ కమ్యూన్ తరువాత బ్లాంకీజం కూడా ఒక చురుకైన రాజకీయ శక్తిగా అంతరించిపోయింది.

ఒక అవకాశవాద ధోరణియైన లాసాలియనిజానికి వ్యతిరేకంగా మార్క్స్ జరిపిన పోరాటం, భవిష్యత్తు దృష్టినుండి చాలా ముఖ్యమైనది. అది, క్రమక్రమంగాపెట్టుబడిదారీ విధానం స్థానంలోకి క్రమక్రమంగా ప్రవేశించేటటువంటి ప్రభుత్వ సబ్సిడీలతో నడిచే సహకార సంస్థల వ్యవస్థను ప్రతిపాదించింది. లాసాలియన్లు సార్వత్రిక ఓటుహక్కును కోరారు. లాసాల్ అభిప్రాయం ప్రకారం, సార్వత్రిక ఓటు హక్కు పార్లమెంటులో కార్మికులకు 90% స్థానాలు లభించడానికి హామీనిస్తుంది. ఆ మెజారిటీ, అతడి సహకార సంస్థలకు ప్రభుత్వ సబ్సిడీలు లభించడానికి హామీనిస్తుంది. ఆ సబ్సిడీల ఆశతో అతడు చివరికి, ఆనాటి జర్మన్ ఛాన్సలర్ బిస్మార్క్‌తో అవకాశవాద సంబంధాలు పెట్టుకోనారంభించాడు కూడా. ఆ కారణంగా మార్క్స్, లాసాల్‌ని ద్రోహిగా పేర్కొన్నాడు. ట్రేడ్ యూనియన్ పోరాటాలను, సమ్మెలను పూర్తిగా వ్యతిరేకించడమనేది లాసాలియన్ అవకాశవాదంలోని

అత్యంత ప్రమాదకరమైన అంశం. దానిని అతడు, తన 'వేతనాల ఉక్కు నియమం' ప్రాతిపదికపై సిద్ధాంతీకరించాడు. ఆ నియమం ప్రకారం, కార్మికుల వేతనాలు కనీస జీవితావసరాల స్థాయిలో వుండడమనేది అనుల్లంఘనీయమైనది, ట్రేడ్ యూనియన్‌లు వేతనాలలో ఏదైనా పెరుగుదలను సాధించినప్పటికీ, అది ధరలు, జీవనవ్యయాల పెరుగుదలల ద్వారా ఆటోమేటిక్‌గానే రద్దయిపోతుంది. మార్క్స్ యీ పెటీబూర్జువా సిద్ధాంతాన్ని, వేతనాలు, ధర, లాభాలను సైద్ధాంతికంగా విశ్లేషించి వివరించడం ద్వారా శక్తివంతంగా ఎదుర్కొన్నాడు. ఆయన 1865 సెప్టెంబర్లో మొదటి ఇంటర్నేషనల్ జనరల్ కౌన్సిల్‌కు సమర్పించిన నివేదిక పాఠమే 'వేతనాలు, ధర, లాభం'. జనరల్ కౌన్సిల్ సభ్యుడైన జాన్ వెస్టన్ యొక్క లాసాలియన్ తప్పుడు వాదనలను క్షుణ్ణంగా బహిర్గతపరుస్తూ మార్క్స్ "'న్యాయమైన రోజు పనికి న్యాయమైన రోజు కూలి' అనే మితవాద లక్ష్యానికి బదులుగా [కార్మికవర్గం] తన పతాకంపైన 'వేతన వ్యవస్థ రద్దు' అనే విప్లవకర నినాదాన్ని తమ పతాకంపైన హత్తాలి."[13]

## *పారిస్ కమ్యూన్  మొదటి ఇంటర్నేషనల్*

ఫ్రాంకో-జర్మన్ యుద్ధం, పారిస్ కమ్యూన్‌ల కాలంలో మొదటి ఇంటర్నేషనల్ యొక్క ప్రజా ప్రాచుర్యం ఉచ్ఛస్థాయినందుకుంది. సమ్మె పోరాటాల వెల్లువను ఆధారంగా చేసుకుని అది, తన సభ్యుల, మద్దతుదార్ల నాయకత్వాన ఒక విశాల పారిశ్రామిక, ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని పెంపొందింపజేసింది. రాజకీయ సమస్యలపై అది క్రమం తప్పకుండా రాజకీయ నిర్దేశకత్వాన్ని అందించింది. 1870 జూలైలో ఫ్రాంకో-జర్మన్ యుద్ధం బద్దలవడంతోనే జనరల్ కౌన్సిల్ ఒక డాక్యుమెంటును వెలువరించింది. మార్క్స్ తయారుచేసిన ఆ డాక్యుమెంటు మార్క్సిస్టు యుద్ధ ఎత్తుగడలకు తొలి ఉదాహరణ. ఫ్రాన్స్, జర్మనీల పాలకులను తప్పుపడుతూ ఆయన కార్మికుల అంతర్జాతీయ సౌహార్ద్రతకు పిలుపునిచ్చాడు. ప్రతీఘాతుక నియంత మూడవ నెపోలియన్ దాడికి గురైనందువలన జర్మనీది ఆత్మరక్షణ యుద్ధమేననీ, అయినప్పటికీ, అది దురాక్రమణ యుద్ధంగా మారవచ్చుననీ, జర్మన్ ప్రభుత్వం ప్రతీఘాతుక రష్యన్ జార్‌తో జతకూడవచ్చుననీ ఆయన హెచ్చరించాడు. జర్మన్, ఫ్రెంచి కార్మికుల మధ్య అంతర్జాతీయతాభావం నెలకొంది. లీబ్‌క్నెఖ్, బేబెల్ పార్లమెంటులో యుద్ధరుణాలకు వ్యతిరేకంగా ఓటుచేసి, అందుకుగానూ కారాగారవాసానికి గురయ్యారు.

ఆరువారాలలోగానే, మార్క్స్, వూహించి చెప్పినట్లే మూడవ నెపోలియన్ పతనమయ్యాడు, రిపబ్లిక్ ప్రకటించబడింది. మార్క్స్, వెంటనే మరొక ఇంటర్నేషనల్ ప్రకటనను తయారుచేసాడు. అందులో ఆయన జర్మన్ దురాక్రమణ యుద్ధాన్ని దృఢసంకల్పంతో వ్యతిరేకించవలసిందిగా పిలుపిచ్చాడు. ఫ్రాన్స్‌తో గౌరవప్రదమైన శాంతినీ, రిపబ్లిక్‌కు గుర్తింపునూ కోరుతూ వత్తిడి తేవలసిందిగా మార్క్స్ జర్మన్ కార్మికవర్గానికీ, సకల దేశాలలోని  కార్మికులకూ పిలుపునిచ్చాడు. ఫ్రెంచి రిపబ్లిక్, బడా బూర్జువా రాచరికవాదులతోనూ రిపబ్లికన్ పెటీబూర్జువా వర్గంతోనూ కూడినదనీ, ఫైనాన్సు ప్రభువర్గానికీ





బడా బూర్జువావర్గానికీ ప్రాతినిధ్యంవహించే సెక్షను ఆధిపత్యస్థానంలో వుందనీ ఆయన విశ్లేషించాడు. అయితే, ఆనాడు శత్రువు పారిస్ ముంగిలిలోనే వున్నందున కార్మికవర్గం, నూతన ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నించడాన్ని వ్యతిరేకించాడు. అలాంటి ప్రయత్నాన్ని ఆయన 'దుస్సాహసికతతో కూడిన అవివేకం'గా పేర్కొన్నాడు.

అయితే, మార్క్స్ ప్రతిపాదనకు భిన్నంగా, బకూనినిస్టులు వివిధ ఫ్రెంచి నగరాలలో సార్వత్రిక తిరుగుబాటు జరపడంకోసం విఫల ప్రయత్నాలు చేసారు. బ్లాంకీ కూడా సార్వత్రిక తిరుగుబాటు కోసం సన్నాహాలు చేసాడు. జర్మన్ల పారిస్ ముట్టడి కొనసాగడంతో, ఆధిపత్యం ప్రధానంగా కార్మికులతో కూడిన నేషనల్ గార్డ్స్ చేతుల్లోకి వచ్చింది. థేయర్స్ రిపబ్లికన్ ప్రభుత్వం, పారిస్‌ను జర్మన్లకు అప్పగించడానికి ఒప్పందం కుదుర్చుకుని, నేషనల్ గార్డ్స్‌ను నిరాయుధంచేసి ఆ ఒప్పందాన్ని అమలుచేయడానికి ప్రయత్నించింది. దీనితో పారిస్ ప్రజాబాహుళ్యం 1871 మార్చి 18న తిరుగుబాటు చేసింది. తిరుగుబాటుకు ముందు రాత్రే బ్లాంక్వే అరెస్టు చేయబడ్డాడు. అయినాగానీ కమ్యూన్ నాయకత్వం బ్లాంకీస్టుల చేతుల్లోనే వుండింది. ఆ వెంటనే జరిగిన ప్రజా ఎన్నికలలో 92 మంది సభ్యులతో కూడిన కౌన్సిల్ ఏర్పడింది. కౌన్సిల్‌లో బ్లాంకీస్టులు మెజారిటీ, బకూనినిస్టులు పెద్ద సంఖ్యలోనే వున్నారు. కాగా, పద్దెనిమిది మంది మార్క్సిస్టులు. మార్క్స్, అంతవరకూ సార్వత్రిక తిరుగుబాటును వ్యతిరేకిస్తుండినప్పటికీ అది మొదలుకావడంతోనే, దానికి సమరశీలమైన మద్దతును అందించాడు. అయితే, కమ్యూన్, తనకు వ్యతిరేకంగా నిలిచిన రకరకాల శక్తులను తట్టుకుని నిలబడలేకపోయింది. ప్రభుత్వాలన్నీ కమ్యూన్‌ను కాలరాచివేయడం కోసం ఒక్కటయ్యాయి.  పారిస్‌ను స్వాధీనం చేసుకునే యుద్ధ ప్రయత్నాలను ముమ్మరం చేయడంకోసమని జర్మన్ ప్రభుత్వం ఫ్రెంచి యుద్ధ ఖైదీలను వెంటనే విడుదల చేసేసింది. ఐదు రోజుల తీవ్ర పోరాటం తర్వాత చివరికి కమ్యూన్ ఓడించబడింది. ఆ అయిదు రోజులలో వెయ్యిమంది సైనికులు, లెక్కలేనంతమంది కమ్యూనార్డులు చనిపోయారు. పారిస్ నగరాన్ని స్వాధీనం చేసుకున్న తరువాత  క్రూర నరమేథం మరింత పెద్ద ఎత్తున సాగింది. 30,000 మందికి పైగా కమ్యూనార్డులను కాల్చిచంపారు. కాగా 45,000 మందిని నిర్బంధించారు, వీరిలో చాలామందికి మరణశిక్ష విధించారు, కారాగారవాసం లేదా ప్రవాస శిక్షలు విధించారు. ఈవిధంగా యీ నరమేథం 1848 జూన్ తిరుగుబాటు నాటి మారణకాండ కంటే చాలా ఎక్కువగా మించిపోయింది. కార్మికవర్గం రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవడానికే గనుక ప్రయత్నించ సాహసించినట్లయితే బూర్జువావర్గం ఎంతటి మారణకాండకు పాల్పడగలదో యిది రుజువు చేసింది.

పారిస్ కమ్యూన్ చాలా తక్కువకాలమే మనగలిగినప్పటికీ, దానికి అపారమైన చారిత్రక ప్రాముఖ్యత వున్నది. కమ్యూన్ జీవితకాలంలోనే మార్క్స్ రచించిన 'ఫ్రాన్స్‌లో అంతర్యుద్ధం', అది పతనమయిన తరువాత రెండు రోజులకు ప్రచురితమైంది. పారిస్ కమ్యూన్ తీసుకున్న ప్రధాన రాజకీయ నిర్ణయాలలో యివి వున్నాయి: చర్చినీ ప్రభుత్వాన్నీ వేరుచేయుట, చర్చికిచ్చే సబ్సిడీలను రద్దుచేయుట, ప్రజా మిలీషియాను ఏర్పరచి స్టాండింగ్ ఆర్మీని రద్దుచేయుట, ఎన్నికలు, న్యాయమూర్తులపైనా న్యాయాధిపతులపైనా (మెజిస్ట్రేట్స్)

దానిని ఆయన వారికి కాంగ్రెస్‌కంటే ముందే పంపాడు. అందులో ఆయన గోథా కార్యక్రమంలోని యీ అంశాలను ఖండించాడు: అందులోని తప్పుడు అర్థశాస్త్రం, రాజ్యాన్ని గురించిన దాని తప్పుడు వైఖరి, 'వేతనాల ఉక్కు నియమం' అనే లాసాలియన్ భావనను అది ఆమోదించడం, సహకార సంస్థలకు ప్రభుత్వ సహాయమనే పనికిరాని సర్వరోగనివారిణిని అది ఆమోదించడం, ఎనిమిదిగంటల పనివిధానాన్ని ఖచ్చితంగా డిమాండు చేయడంలో అది విఫలం కావడం, అంతర్జాతీయతావాదాన్ని అది చిన్నచూపు చూడడం. అయితే, జర్మన్ పార్టీలోని అవకాశవాద ధోరణులు అప్పటికే ఎంత బలంగా వున్నాయంటే, తీవ్రమైన యీ విమర్శ కాంగ్రెస్ కంటే ముదుగానే లీబ్క్నెఖ్ట్ నాయకత్వలంలోని మార్క్సిస్టులకు అందినప్పటికీ గోథా కార్యక్రమంలో స్వల్పమైన మార్పులు మాత్రమే జరిగాయి. ఆ డాక్యుమెంటను కొద్దిమంది కామ్రేడ్స్‌కు మాత్రమే చూపించారు. పదహారేళ్ళపాటూ దాన్ని తొక్కిపట్టి వుంచారు. చివరికి ఎంగెల్స్ దానిని 1891లో, నూతన పార్టీ కార్యక్రమాన్ని రూపొందించే సందర్భంగా ప్రచురించాడు. ఆ ప్రచురణ యిప్పుడు 'గోథా కార్యక్రమ విమర్శ'గా సుప్రసిద్ధం.

గోథాకార్యక్రమ విమర్శ తరువాత కొద్దినెలలకు ఎంగెల్స్ మరొక విమర్శను (యాంటీ డూరింగ్) ను వెలువరించాడు. ఇందులో, తత్వశాస్త్రం, ప్రకృతి విజ్ఞానం, సామాజిక శాస్త్రాలకు సంబంధించిన చర్చ వుంది. డూరింగ్ అనే ఒకాయన సోషల్ డెమోక్రటిక్ పార్టీలో చేరి, మొత్తంగా పార్టీ కార్యక్రమాన్ని బూర్జువా దృష్టితో తిప్పిరాయడానికి ప్రయత్నించాడు. డూరింగ్ యొక్క భావాలను- ప్రధానంగా అవి బూర్జువా భావాలు - బట్టబయలు చేసిన రచన అది. ఈ విమర్శ, 1877లో పార్టీ పత్రికలో ప్రచురితమైంది. అయితే అది పార్టీలోని నాయకత్వ బృందాల నుండి విమర్శల వెల్లువను ఎదుర్కొంది. ఆ తరువాతి కాలంలో, 1880లో, ఎంగెల్స్ ఆ గ్రంథం నుండి మూడు అధ్యాయాలను తీసి, 'సోషలిజం: ఉహాజనితం, శాస్త్రీయం' అనే చిన్న పుస్తకం రూపంలో ప్రచురించాడు. శాస్త్రీయ సోషలిజపు మౌలిక భావాలను అది అత్యంత స్పష్టమైన, సరళమైన శైలిలో వివరిస్తుంది.

మార్క్స్, ఎంగెల్స్‌ల సైద్ధాంతిక కృషి ముమ్మరంగా సాగిన కాలమిది. 1875-76 లో ఎంగెల్స్ 'డైలెక్టిక్స్ ఆఫ్ నేచర్' - అనే గ్రంథ రచనకోసం కృషిచేసాడు. అది, మానవ సమాజంలో పనిచేసే అవే గతితార్కిక నియమాలే ప్రకృతిలో కూడా పనిచేస్తాయని ఆనాటి తాజా- ప్రకృతిశాస్త్ర ఆవిష్కరణలు ఎలా రూఢిచేస్తున్నాయో ఆ గ్రంథం రుజువు చేసింది. అయితే, ఆ రచన అసంపూర్తిగానే మిగిలిపోయి, 1927లోగానీ ప్రచురితం కాలేదు. అందులోని తొమ్మిదవ అధ్యాయం, ' వానరుడు నరునిగా మారిన పరిణామ క్రమంలో శ్రమపాత్ర', మానవ స్వభావం, అభివృద్ధుల గురించిన మార్క్సిస్టు దృక్పథాన్ని ఉత్తమంగా వివరించింది. 1884లో ఎంగెల్స్ రచించిన 'కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాల పుట్టుక' అనే రచన ప్రచురితమైంది. జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీలో బూర్జువా భావాలు పెచ్చుపెరిగిపోతున్న సమయంలో అది రచించబడింది. కార్మికులను సంస్కరణవాద భ్రమల నుండి దూరంచేసి, వారికి గత, వర్తమాన చరిత్రపట్ల శాస్త్రీయమైన విప్లవకర భావనను కలిగింపజేయాలన్నది యీ రచన లక్ష్యం. 1888లో ఎంగెల్స్ ఫ్యూయర్ బా పైన





## అయిదవ అధ్యాయం

# రెండవ దశ : 1871 – 1905

### *రాజకీయ నేపథ్యం*

"రెండవ దశ (1871-1905), దాని 'శాంతియుత' స్వభావం వలనా, విప్లవాలు లేకుండడం వలనా మొదటి దశకన్నా విభిన్నమైనదయింది. పశ్చిమ దేశాలు బూర్జువా విప్లవాలను పరిపూర్తి చేసాయి. తూర్పు దేశాలు యింకా ఆ విప్లవాలకు పరిపక్వం కాలేదు."[14] "సాధారణంగా, యీ దశ విదేశీసంబంధాలలో సాపేక్షికంగా స్థిరత్వంగలిగిన దశ. ప్రపంచ పెట్టుబడిదారీ విధానం ఎన్నడూ ఎరిగివుండనంతటి సుదీర్ఘమైన, అత్యంత సంపూర్ణమైన స్థిరత్వమది. ప్రధాన పెట్టుబడిదారీ శక్తులు, అంతకు ముందటి దశాబ్దాలలో పెట్టుబడిదారీ విధానాన్ని కుదిపివేసిన జాతీయ యుద్ధాల సుదీర్ఘ పరంపరను 1870-71 ఫ్రాంకో-జర్మన్ యుద్ధంతో ముగించాయి. అయితే, భవిష్యత్తులో రానున్న పెద్ద సామ్రాజ్యవాద యుద్ధాలకు అవి యింకా దిగలేదు. బలప్రయోగంతోనూ, హింసతోనూ అవి, వాటి జాతీయ హద్దులను, సరిహద్దులను ఏర్పాటు చేసుకున్నాయి. అవి 35 ఏళ్ళపాటూ లేదా రష్యా-జపాన్ యుద్ధం బద్దలయ్యేవరకూ యూరప్‌లో పెద్ద మార్పులేమీ లేకుండా అలాగే వున్నాయి, . . . . తదనుగుణంగానే, యూరోపియన్, అమెరికన్ పెట్టుబడిదారీ విధానం వ్యవస్థాపితమౌతుండిన 1789-1871 మధ్యకాలపు విలక్షణత అయిన గొప్ప విప్లవ తిరుగుబాటు ఉద్యమాలు 1905కు ముందటి యీ కాలంలో అసలుకే లేకుండడంతో, ఆయా పెట్టుబడిదారీ శక్తులు సాపేక్షిక అంతర్గత స్థిరత్వాన్ని అనుభవించాయి."[15]

లెనిన్ యీ దశను యిలా వర్ణించాడు: "పశ్చిమదేశాలు, రానున్న పరివర్తనా యుగం కోసమై 'శాంతియుతంగా' సంసిద్ధమయ్యే దశ (ఫేజ్) లోకి ప్రవేశించాయి. మౌలికంగా కార్మికవర్గ పార్టీలైన సోషల్ డెమోక్రటిక్ పార్టీలు ప్రతిచోటా ఏర్పడ్డాయి. అవి, బూర్జువా పార్లమెంటరిజాన్ని వుపయోగించుకోవడాన్నీ, తమ సొంత దిన పత్రికలనూ విద్యాసంస్థలనూ ట్రేడ్ యూనియన్లనూ సహకార సంఘాలనూ ఏర్పాటుచేసుకోవడాన్నీ నేర్చుకున్నాయి. మార్క్సు సిద్ధాంతం సంపూర్ణ విజయాన్ని సాధించి వ్యాప్తిచెందనారంభించింది. కార్మికవర్గ శక్తులను ఎంపిక చేసుకోవడమూ సమీకరించడమూ, రానున్న యుద్ధాలకు వాటిని సంసిద్ధం చేసుకోవడమూ నెమ్మదిగానే అయినాగానీ నిలకడగా పురోగమించాయి.

"చరిత్ర గతితర్కం ఎటువంటిదంటే, మార్క్సిజం సైద్ధాంతిక రంగంలో సాధించిన విజయంతో, దాని శత్రువులు మార్క్సిస్టులమనే ముసుగు ధరించక తప్పలేదు. లోపలినుండి కుళ్ళిపోయిన ఉదారవాదం, సోషలిస్టు అవకాశవాదం రూపంలో తిరిగి పుంజుకోవాలని

ప్రయత్నించింది. గొప్ప యుద్ధాలకోసమని బలగాలను సిద్ధం చేసుకునే దశ(పీరియడ్)ను వారు ఆ యుద్ధాలనే త్యజించడంగా వ్యాఖ్యానించారు. వేతన బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడే బానిసల స్థితిగతులు మెరుగుపడడమంటే, నాలుగుపైసల కోసమని బానిసలు తమ స్వేచ్ఛా హక్కును అమ్మేసుకోవడమనే అర్ధమని వారు భావించారు. పిరికితనంతో వారు, "సామాజిక శాంతి" (అంటే బానిస యజమానులతో శాంతి), వర్గపోరాటాన్ని త్యజించడం, మొదలైనవాటిని ప్రబోధించారు. సోషలిస్టు పార్లమెంటు సభ్యులలోనూ, పలువురు కార్మికవర్గ ఉద్యమ నాయకులలోనూ (officials), 'సానుభూతిపర' మేధావులలోనూ వీరికి చాలామంది అనుయాయులుండేవారు."[16]

## ఆర్ధిక నేపథ్యం

ఈ అవకాశవాదపు వేళ్ళు, వలసలలోని పారిశ్రామికరంగం ఆర్జించిన విపరీత(సూపర్) లాభాలతో కార్మికవర్గంలోని పై శ్రేణినీ, కార్మిక నాయకులనూ కొనేయడం సాధ్యమై కార్మిక ప్రభువులు (labour aristocracy) అవతరించిన ఆర్ధిక పరిస్థితులలో వున్నాయి. పెట్టుబడిదారీ విధానం స్వేచ్ఛాయుత పోటీ దశ నుండి యిప్పుడిక గుత్తాధిపత్య దశలోకి ప్రవేశించి సామ్రాజ్యవాదంగా మారిపోసాగింది.

తరువాతి కాలంలో లెనిన్ చాలా వివరంగా వర్ణించినట్లూ, 1873మాంద్యం నుండి పందొమ్మిదవ శతాబ్దపు చివరి పాదం(క్వార్టర్) వరకూ వున్న కాలంలో, అన్ని ప్రధాన పెట్టుబడిదారీ దేశాలలోనూ గొప్ప పారిశ్రామిక, ద్రవ్య కార్టెళ్ళు, సిండికేట్లు, ట్రస్టులు ఏర్పడ్డాయి. జపాన్, రష్యావంటి నూతన పెట్టుబడిదారీ దేశాలు వేగంగా పారిశ్రామికవంతం అవుతుండగా, పాత పెట్టుబడిదారీ దేశాలలో పెట్టుబడి కేంద్రీకరణ, ఏకీకరణ జరిగే క్రమమూ, ద్రవ్యపెట్టుబడి వృద్ధి చెందడమూ వినూత్న వేగంతో ముందుకు సాగాయి. ఈ క్రమంలో అమెరికా (1900 నాటికే పారిశ్రామికాభివృద్ధిలో ఇంగ్లండును అధిగమించిపోయింది), జర్మనీలది అగ్రస్థానం. లాభదాయకత పడిపోవడమనే మాంద్యం సృష్టించిన సమస్యను కేంద్రీకరణ పరిష్కరించలేకపోవడంతో, గుత్త సంస్థలు సూపర్ లాభాలు వచ్చే ప్రాంతాలకు పెట్టుబడిని ఎగుమతి చేయనారంభించాయి. ఇందులో బ్రిటన్‌ది అగ్రస్థానం. ప్రపంచంలోని మొత్తం విదేశాలలో వుండిన పెట్టుబడులలో బ్రిటన్ వాటా దాదాపు సగంగా వుండేది. పెట్టుబడిని సులువుగా పెట్టగలిగినటువంటి వలసలు అత్యధిక సంఖ్యలో బ్రిటన్ ఆధీనంలో వుండడమనేది కూడా అందుకు కారణం. ఇతర పెట్టుబడిదారీ దేశాలు కూడా స్వయంగా తాము వృద్ధిచెందడానికి వలసలు తప్పనిసరిగా అవసరమని గుర్తించాయి. దీనితో ప్రపంచంలో యింకా వలసలుగా మార్చబడకుండా వున్న వెనుకబడిన ప్రాంతాలను చేజిక్కించుకోవడం కోసం పాశవికమైన కుమ్ములాట ప్రారంభమైంది. ఆవిధంగా, పందొమ్మిదవ శతాబ్దం చివరి పాదంలో అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల బందిపోటు ప్రభుత్వాలు ఆఫ్రికా, పాలినేషియాలను దాదాపు పూర్తిగా ఆక్రమించాయి. 1884-1900 మధ్యకాలంలో ఇంగ్లండు 5 కోట్ల 70 లక్షల జనాభాను కలిగిన 37 లక్షల చదరపు మైళ్ళ భూభాగాన్నీ ఆక్రమించింది; ఫ్రాన్స్ 3 కోట్ల 65 లక్షల జనాభా కలిగిన 36 లక్షల చదరపు మైళ్ళ భూభాగాన్నీ, బెల్జియం





3 కోట్ల జనాభా కలిగిన 9 లక్షల చదరపు మైళ్ళ భూభాగాన్నీ, పోర్చుగల్ 90 లక్షల జనాభా కలిగిన 8 లక్షల చదరపు మైళ్ళ భూభాగాన్ని ఆక్రమించాయి. అయితే పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాద దశలోకి ప్రవేశించిన యీ క్రమం అత్యంత అసమానాభివృద్ధితో కూడినది. బలాబలాల సంబంధంలోని యీ మార్పు వివిధ సామ్రాజ్యవాద శక్తుల మధ్య ఘర్షణలకు దారితీయడం తథ్యం. ఈ దశలో, 1898లో స్పానిష్ అమెరికన్ యుద్ధం జరిగింది. అమెరికా ఆ యుద్ధంలో క్యూబా, పోర్టారికో, ఫిలిప్పీన్స్‌లను స్వాధీనం చేసుకుంది. ఇక 1899 ఆంగ్లో-బోయర్ యుద్ధంలో బ్రిటన్, దక్షిణాఫ్రికాలోని డచ్ సంతతి వారిని అణచివేసింది. ఈ ఘర్షణలు, యూరప్‌లోని 35 ఏళ్ళ శాంతి విరామాన్ని భగ్నంచేసిన 1904 రష్యా-జపాన్ యుద్ధానికి దారితీసాయి. ఈ రష్యా-జపాన్ యుద్ధం, మొట్టమొదటి పెద్ద సామ్రాజ్యవాద సంఘర్షణ.

పెట్టుబడిదారీ దేశాలలో నిపుణ, అనిపుణ కార్మికుల వేతనాల మధ్య వ్యత్యాసం పెరిగి కార్మిక ప్రభువుల వర్గం సంఘటితపడడమనేది, సామ్రాజ్యవాద ఆవిర్భావానికి సంభవించిన మరొక ప్రముఖ అంశం. ఇతర దేశాలకు కార్మికులు వలస పోవడం క్షీణించి, వేతనాలు తక్కువగా వుండే రంగాలలో పనిచేయడానికి పేదదేశాల కార్మికులు వలస రావడమనేది కూడా అందుకు దోహదపడింది. పందొమ్మిదవ శతాబ్దం చివరి పాదంలో పారిశ్రామిక విస్తరణ, శ్రమ దోపిడీ ముమ్మరంగా సాగాయి. అది, ప్రధాన పెట్టుబడిదారీ దేశాలలో నిజ వేతనాలు మెల్లగా పెరిగిన కాలం. పెట్టుబడిదారులు సాధారణంగా, ఇంగ్లీషు యజమానుల తరహాలో, వలసల నుండి పిండిన సూపర్ లాభాలలో నుండి ఒక భాగాన్ని స్వదేశంలోని నిపుణ కార్మికులకు అనుకూలంగా వుపయోగించారు. తద్వారా కార్మికవర్గంలోని సౌహార్ద్రతను మొత్తంగా బలహీనపరచడమనేదే దాని లక్ష్యం. జర్మనీలో కార్మికవర్గ నిజవేతనాలు (సాధారణంగా పేదరికం స్థాయిలో వుండేవి) 1887లో 100 పాయింట్లు కాగా, అవి 1909 నాటికి 105 పాయింట్లకు పెరిగాయి. అదేకాలంలో కార్మిక ప్రభువు వర్గపు వేతనాలు 113 పాయింట్లకు పెరిగాయి. ఇతర పెట్టుబడిదారీ దేశాలలో కూడా అలాంటి పరిస్థితులే వుండేవి. అవి, శ్రామిక విధానంపైన ప్రగాఢమైన ప్రభావాన్ని చూపాయి. మితవాద అవకాశవాద సోషల్ డెమోక్రాట్లు తమ రివిజనిస్టు సిద్ధాంతాలకు, వర్గ సంకర విధానాలకు సాపేక్షికంగా సంపన్నులైన కార్మిక ప్రభు వర్గాన్ని పునాదిగా చేసుకుని విశాల కార్మికోద్యమానికి నష్టం వాటిల్లచేసారు.

## జర్మన్ పార్టీలోని అవకాశవాదానికి వ్యతిరేకంగా పోరాటం

గోథా కార్యక్రమ రూపకల్పన, అలాంటి అవకాశవాదపు తొలి వ్యక్తీకరణలలో ఒకటి. మార్క్సిస్టు, లాసాలియన్ పార్టీల ఐక్యతా కాంగ్రెస్ 1875 మే 25న జరిగింది. గోథా అనేచోట జరిగిన ఆ కాంగ్రెస్‌లో చర్చించి ఆమోదించడం కోసమని రూపొందించిన డాక్యుమెంటు అది. "దాదాపుగా అందులోని ప్రతి పదాన్నీ . . . . . విమర్శించవచ్చు"[17]నని ఎంగెల్స్ పేర్కొన్నాడు. ఆ ముసాయిదాను తీవ్రంగా విమర్శిస్తూ మార్క్స్, జర్మన్ పార్టీలోని తన మార్క్సిస్టు సహచరులను ఉద్దేశించి ఒక వ్యాఖ్యను (note) రాసాడు.

సంస్కరణలతో సంతృప్తిచెందే పార్టీగా మార్చడంగానే వుంటుంది."[19]

ఈ తీర్మానం 25-5 ఓట్లతో ఆమోదించబడింది. 12 మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు. వర్గ పదజాలాన్ని వుపయోగిస్తూ నిర్దిష్టంగా రివిజనిజాన్ని ఖండించడంలో విఫలమైనటువంటి అతి తెలివిగా రూపొందించిన మరొక తీర్మానం ఆమోదించబడడం తృటిలో తప్పిపోయింది. 21-21 ఓట్లతో ఆ తీర్మానం 'టై' అయింది. ఆ తీర్మానం కొద్దిలో తప్పిపోవడమూ, ప్రధాన తీర్మానంపైన పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనకపోవడమూ ఇంటర్నేషనల్‌లో అత్యున్నత స్థాయిలో వుండిన అవకాశవాదపు లోతులను సూచించే దుశ్శకునాలు. బెర్న్‌స్టీనిజం తాత్కాలికంగా ఓడించబడినప్పటికీ, రివిజనిజంపైన అంతిమ విజయాన్ని సాధించే శక్తి రెండవ ఇంటర్నేషనల్‌కు లేదని 1904 నాటికే స్పష్టమైంది.

## *లెనిన్ జీవితంలోని తొలి భాగం*

అయితే, ఆ పోరాటాన్ని సాగించే సైద్ధాంతికపరమైన, నిర్మాణపరమైన కేంద్రం మరొకచోట- రష్యాలో రూపొందసాగింది. అప్పటికి లెనిన్, ఇంటర్నేషనల్‌లో అత్యంత ప్రముఖుడేమీ కాడు. కానీ, రష్యాలో వేగంగా వృద్ధి చెందుతుండిన కార్మికవర్గ సోషలిస్టు ఉద్యమంలో అప్పటికే ఆయన కీలకమైన వ్యక్తిగా మారసాగాడు. రష్యా విప్లవోద్యమంలోని తప్పుడు ధోరణులకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల పరంపర ద్వారా లెనినిస్టు పార్టీకి పునాదులు వేయబడుతున్నాయి. ఈ పోరాటాలు ఆనాడు ప్రధానంగా రష్యా విప్లవ సమస్యల చుట్టూతానే కేంద్రీకృతమై వుండినాయి. అయినప్పటికీ, అంతర్జాతీయ కమ్యూనిస్టు పోరాటంలోనూ, రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాటంలోనూ వాటికి అపారమైన ప్రాముఖ్యత వుండింది. అది సామ్రాజ్యవాద, సోషలిస్టు విప్లవ శకం ఆవిర్భవిస్తున్నకాలం. లెనిన్ చేతులలోమార్క్సిజం అప్పుడు నూతన యుగపు మారిన పరిస్థితులకు అనుగుణంగా తన సైద్ధాంతిక, ఆచరణాత్మక ఆయుధాలను అభివృద్ధి చేసుకుంటూ వున్నది- లెనినిజం రూపుదిద్దుకోసాగింది.

వ్లదిమిర్ ఇల్యిచ్ ఉల్యనోవ్ (లెనిన్), రష్యాలోని సింబ్రిస్క్ నగరంలో 1870 ఏప్రిల్ 22న జన్మించాడు. అతని తండ్రి రైతు కుటుంబంలో పుట్టి పాఠశాల ఉపాధ్యాయుడయ్యాడు. అతని తల్లికూడా ఓ మోస్తరు కుటుంబంనుండి వచ్చినామె. లెనిన్ అన్న అలెగ్జాండర్, నరోద్నయా వోల్యా (ప్రజాభీష్టం) అనే ఒక టెర్రరిస్టు సంస్థలో అతి చురుకైన ఆర్గనైజరు. జారు ప్రభుత్వం అలెగ్జాండరును 1887లో ఉరితీసింది. అదే ఏడాది లెనిన్ కజాన్ విశ్వవిద్యాలయంలో చేరాడు. ఎందువలనంటే, అతడి అన్న మరణశిక్షకు గురైన విప్లవకారుడైనందువలన సెయింట్ పీటర్స్‌బర్గ్, మాస్కో విశ్వవిద్యాలయాలు లెనిన్‌కు ప్రవేశాన్ని నిరాకరించాయి. కజాన్‌లో ఆయన ఒక మార్క్సిస్టు బృందంలో చేరి విప్లవకర విద్యార్థి ఉద్యమంలో పనిచేసాడు. ఫలితంగా త్వరలోనే అతడు అరెస్టుకుగురై విశ్వవిద్యాలయం నుండి బహిష్కరింపబడ్డాడు. ఆ తరువాత ఆయన సమారాకు చేరుకున్నాడు. అక్కడ లెనిన్ కేంద్రంగా ఒక మార్క్సిస్టు బృందం ఏర్పడింది. స్వీయ అధ్యయనంతో ఆయన చివరికి సెయింట్ పీటర్స్‌బర్గ్ విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో పట్టభద్రుడయ్యాడు.





తన రచనను (లుడ్విగ్ ఫ్యూయర్ బా: సాంప్రదాయ జర్మన్ తత్వశాస్త్రం ముగింపు) వెలువరించాడు. అది, హెగెలియన్ భావవాద గతితర్కం నుండి భౌతికవాద గతితర్కానికీ, యాంత్రిక భౌతికవాదం నుండి గతితార్కిక భౌతికవాదానికీ జరిగిన పురోగమనాన్ని వివరిస్తుంది.

## *మార్క్సిజం వ్యాప్తి చెందుట*

ఈ కాలంలో మార్క్స్ పెట్టుబడి మిగతా సంపుటాలను పూర్తి చేయడంలో మునిగిపోయాడు. అయితే, ఆ రచన అసంపూర్తిగానే మిగిలిపోయింది. మార్క్స్ 1883 మార్చి 14న మరణించాడు. ఆనాడు "అత్యంత గొప్ప ఆలోచనాపరుడు ఆలోచించడం ఆగిపోయింది,"[18] అని ఎంగెల్స్ పేర్కొన్నాడు. అయితే మార్క్స్ మరణంతో మార్క్సిజం పురోగమనం ఆగిపోలేదు. ఆయన మరణించేనాటికే లక్షలాదిమంది విప్లవకర సహకార్మికులకు ఆయన అత్యంత ప్రేమాస్పదుడూ, గౌరవనీయుడూ అయ్యాడు. మరోవంక ఆయన, ఆనాటి ప్రభుత్వాలచేతా, బూర్జువావర్గంచేతా అత్యంత ఎక్కువగా ద్వేషించపబడిన, ధూషింపబడిన వ్యక్తి కూడా. ఎంతటి ధూషణలైనాగానీ చారిత్రక సమయం ఆసన్నమయిన ఆయన సిద్ధాంతపు పురోగమనాన్ని ఆపలేకపోయాయి.

1883 నాటికి, జర్మనీ (1869), హాలెండ్ (1870), డెన్మార్క్ (1875), బొహీమియా (1872), అమెరికా (1876), ఫ్రాన్స్ (1879) సోషలిస్టు పార్టీలూ ఇంగ్లండు (1880), రష్యా సోషలిస్టు గ్రూపులూ (1883) ఏర్పడ్డాయి. మార్క్స్ మరణానంతరం కూడా యీ క్రమం కొనసాగింది. నార్వే(1887), ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, స్వీడన్‌లలో (1889) పార్టీలు ఏర్పడ్డాయి. ఇది సోషలిస్టు చింతన మరింతగా వ్యాప్తి చెందడానికి దోహదంచేసి, ఆస్ట్రేలియా, ఫిన్లండ్ (1890), పోలాండ్, ఇటలీ (1892), బల్గేరియా, హంగెరీ, చిలీ (1894), అర్జెంటీనా (1896), జపాన్ (1901), సెర్బియా(1903), కెనడా (1904) లలో పార్టీలు ఏర్పడ్డాయి. ఈ విధంగా యీ దశ మొదట్లో సిద్ధాంతపరంగా విజయం సాధించిన మార్క్సిజం యీ దశ చివరికల్లా (1904) పెట్టుబడిదారీ ప్రపంచమంతటా తన సంస్థలను విస్తరింపజేసుకుంది.

## *రెండవ ఇంటర్నేషనల్‌లో అవకాశవాదం*

మార్క్సిజం నిర్మాణపరంగా విస్తరిస్తుండగా, దాని ప్రధాన శత్రువు బయటి నుండి అమలయ్యే అణచివేత నుండిగాక, సోషలిస్టు పార్టీల లోపలి నుండే తలెత్తింది. ఇంతకుముందే చెప్పుకున్నట్లుగా, అవకాశవాదం, రివిజనిజం యీ దశలో కార్మికవర్గ ఉద్యమానికి ప్రధానమైన ముప్పుగా మారాయి. ఈ ప్రమాదం పెరిగి, రెండవ ఇంటర్నేషనలే స్వయంగా వాటికి ప్రధాన కేంద్రమయింది.

రెండవ ఇంటర్నేషనల్ ఏర్పడేటప్పుడు దానికి మౌలిక ప్రాతిపదిక (basic orientation) మార్క్సిజమే. అయినప్పటికీ, ఇంటర్నేషనల్ నిర్మాణానికి లాంఛనంగా ఒక కేంద్రమనేది ఏర్పడకుండా చేయడంలో మితవాద ధోరణి సఫలమైంది. ఈ పరిస్థితి పన్నెండేళ్ళపాటూ కొనసాగింది. ఈవిధంగా సభ్య పార్టీలలోని మితవాద ధోరణులు నిరాటంకంగా కొనసాగాయి. ఎంగెల్స్, క్రమం తప్పకుండా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి, ప్రపంచం నలుమూలలో

వున్న వివిధ పార్టీలకు మార్గదర్శకత్వాన్ని అందించడం ద్వారా యీ లోటును పూరించడం కోసం కృషిచేసాడు. ఆయన, 1895 ఆగస్టు 5న మరణించేంతవరకూ యీ కృషిని కొనసాగించాడు. వృద్ధాప్యం పైబడినప్పటికీ ఆయన చివరి క్షణంవరకూ వివిధ అవకాశవాద ధోరణులకు వ్యతిరేకంగా వామపక్ష శక్తులకు నేతృత్వం వహించాడు. అదే సమయంలో ఆయన, అసంపూర్తిగా మిగిలిన మార్క్స్ పెట్టుబడి రెండు, మూడు సంపుటులకు సంపాదకత్వం వహించడమనే బృహత్తర కర్తవ్యాన్ని కూడా పరిపూర్తి చేయగలిగాడు.

ఆనాడు వివిధ జాతీయ పార్టీలలో పాతుకు పోతుండిన అవకాశవాద ధోరణులకు పునాది, వృద్ధి చెందుతుండిన కార్మిక ప్రభువర్గంలోనూ, కార్మికుల రాజకీయ సంస్థలకు నాయకత్వం వహించడాన్ని బతుకుతెరువుగా (career) చేసుకోవాలని యత్నించే పెటీబూర్జువా మేధావులలోనూ వుండింది. ప్రత్యేకించి, కార్మికవర్గంలోని పై శ్రేణులకు లంచాలుమేపి కార్మిక ప్రభువర్గాన్ని సృష్టించగల సామర్థ్యం, అగ్ర సామ్రాజ్యవాద శక్తిగా మారిన గ్రేట్ బ్రిటన్ వంటి దేశాలకు అత్యధికంగా వుండేది. అందువలన, యీ అవకాశవాద ధోరణులు ఆ దేశాలలో అత్యంత బలంగా వుండేవి. ఫేబియనిజం అనేది అలాంటి ఒక అవకాశవాద సంస్కరణవాద భావజాలం. అది, 1884లో ఏర్పడిన ఫేబియన్ లీగ్ ద్వారా ట్రేడ్ యూనియన్ బ్యూరాక్రాట్లలో (నాయకులలో) తన ప్రభావాన్ని విస్తరింపచేసుకోగలిగింది. అది, ఒక అస్పష్ట రూపంలోని పరిణామవాద సోషలిజాన్ని (Evolutionary Socialism) ప్రబోధించింది, విప్లవకర మార్క్సిజంలోని ప్రతి ఒక్క సూత్రంపైనా అదిదాడి చేసింది. అంతగా అభివృద్ధిచెందినవి కాకపోయినప్పటికీ, అలాంటి అవకాశవాద ధోరణులే అమెరికా, ఫ్రాన్స్‌లలో కూడా వుండేవి. అయితే జర్మనీలో పెట్టుబడిదారీ వ్యవస్థ సాపేక్షికంగా బలహీనంగా వుండడంవలనా, 1890 వరకూ పార్టీ రహస్య పద్ధతులలో వుండడంవలనా చాలా కాలంవరకూ అవకాశవాదం వృద్ధి చెందడం నిరోధించబడింది. అందువలన జర్మన్ పార్టీ, ఎంగెల్స్ ఆధారపడిన నాయకులైన బేబెల్, కాట్స్కీలతో వామపక్ష నాయకత్వాన్ని అందించింది. ఆ నాయకత్వమే రెండవ ఇంటర్నేషనల్ యొక్క ప్రధాన నాయకత్వం.

అయితే, యీ వామపక్ష శక్తులు (ఆనాడు వారిని సాంప్రదాయక (orthodox) మార్క్సిస్టులని పిలిచేవారు) నిజానికి మధ్యేవాదులు (centrists). తరువాతి కాలంలో వర్గపోరాటం సునిశితమైనప్పుడు వీరు కూడా విప్లవకర మార్క్సిజం నుండి వైదొలగిపోయారు. అందువలన, యీ సమయంలో కూడా, వారు మౌలికంగా మార్క్సిస్టు వైఖరులను సమర్థించినప్పటికీ ఎంగెల్స్ మరణానంతరం సంఘటితపడిన నూతన రూపాలలోని అవకాశవాదానికి వ్యతిరేకంగా సమర్థవంతమైన పోరాటాన్ని చేపట్టడంలో విఫలమయ్యారు. మార్క్సిజాన్ని 'సవరించడం' కోసం బెర్న్‌స్టీన్ చేసిన ప్రయత్నం, ఇంటర్నేషనల్‌లో తలెత్తిన అలాంటి అవకాశవాదపు ప్రధాన రూపం.

## బెర్న్‌స్టీన్ రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాటం

బెర్న్‌స్టీన్, తన రివిజనిస్టు అభిప్రాయాలను మొట్టమొదటిసారిగా 1898 అక్టోబర్‌లో జరిగిన జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ సదస్సుకు రాసిన లేఖలో వెల్లడి చేసాడు. ఆ





తరువాత 1899లో 'ఇవల్యూషనరీ (పరిణామ) సోషలిజం' అనే పుస్తకాన్ని వెలువరించాడు. బెర్న్‌స్టీన్ అవకాశవాద వ్యవస్థ, సాధారణంగా సామ్రాజ్యవాదం, ప్రత్యేకించి జర్మన్ సామ్రాజ్యవాదం తలెత్తడం నుండి నేరుగా పుట్టుకొచ్చింది. సామ్రాజ్యవాదపు స్వాభావిక లక్షణాలపై ఆధారపడి బెర్న్‌స్టీన్ మార్క్సిజమంతా తప్పనే నిర్ధారణకు వచ్చాడు. అతడు తన గ్రంథంలో, మార్క్సిస్టు అదనపు విలువ సిద్ధాంతాన్ని సవాలు చేశాడు, వర్గపోరాట సిద్ధాంతాన్నీ చరిత్ర పట్ల భౌతికవాద భావననూ తిరస్కరించాడు, కార్మికవర్గం సాపేక్షికంగానూ, పరమంగానూ పేదరికంపాలు కావడమనే సిద్ధాంతంపైన ప్రత్యేకించి దాడిని ఎక్కుపెట్టాడు. బూర్జువా దేశభక్తిని అతడు సమర్థించాడు. విప్లవం అనవసరమూ, అసాధ్యమూ అని ప్రకటించి 'కార్మికవర్గ నియంతృత్వం' అనే పదాన్ని హేళన చేసాడు. ప్రత్యేకించి యిందుకోసం అతగాడు ఎంగెల్స్ 1895లో 'మార్క్స్ రాసిన ఫ్రాన్స్‌లో అంతర్యుద్ధానికి ముందుమాట'ను వక్రీకరించి వాడుకున్నాడు. ఎంగెల్స్ తరువాతి కాలంలో విప్లవకర పోరాట పద్ధతులకు అనుకూలుడుకాడని అనిపించేట్లుగా, దానిని అతడు వక్రీకరించాడు. ఈవిధంగా, బెర్న్‌స్టీన్ తన వర్గసిద్ధాంతానికి ఎంగెల్స్ సాధికారతను వాడుకోవడానికి కూడా ప్రయత్నించాడు. అతడు 'సోషలిజం'ను 'క్రమక్రమంగా సాధించే' వైఖరిని ప్రవచించాడు. హింసా ప్రయోగంతో ధ్వంసం గావించవలసిన మార్చరాని (rigid) భూస్వామ్య సంస్థలకు భిన్నంగా, పెట్టుబడిదారీ విధానపు మార్చగలిగిన (flexible) సంస్థలను 'మరింతగా అభివృద్ధి చెందించడం' అవసరమని అతడు పేర్కొన్నాడు.

ఈ సిద్ధాంతం, అత్యంత అభివృద్ధిపరచిన రూపంలో జర్మన్ పార్టీ (ఆనాడు అది ఇంటర్నేషనల్ యొక్క ప్రధానమైన పార్టీ)లో ముందుకొచ్చింది. అయినప్పటికీ వివిధ ముఖ్యమైన పార్టీలలో, సారాంశంలో యిదే రివిజనిజాన్ని, మొత్తంగా లేదా భాగాలుగా ప్రబోధించిన, ఆచరించిన నాయకులు కూడా వుండేవారు. అలాంటివారు: జర్మనీలోనే వోమర్, ఫ్రాన్స్‌లో జాయర్స్, రష్యాలో మార్తోవ్, ఇంగ్లండ్‌లో మాక్ డొనాల్డ్, అమెరికాలో గోమ్‌పర్స్. ఆనాడు విప్లవ పంథాను చేపట్టిన కామ్రేడ్స్ - జర్మనీలో బేబెల్, కాట్స్కీ, రోజా లగ్జెంబర్గ్‌లు, ఫ్రాన్స్‌లో గుసెడి, రష్యాలో ప్లెహనోవ్, లెనిన్‌లు, ఇంగ్లండ్‌లో హిండ్‌మేన్, అమెరికాలో డి లియోన్- వారికి వ్యతిరేకంగా పోరాడారు. తరతమ స్థాయిలలో వివిధ జాతీయ పార్టీలలో విడివిడిగానే జరిగిన యీ పోరాటం ఇంటర్నేషనల్ ఆమ్‌స్టర్‌డామ్ కాంగ్రెస్‌లో కేంద్రీకృతమైంది. తీవ్ర పోరాటం తరువాత జర్మన్ పార్టీ మార్క్సిస్టు పంథాను సమర్థించడానికి ముందుకొచ్చింది. "వర్గయుద్ధం ప్రాతిపదికపైన నిలిచిన మన నిగ్గుతేలిన, విజయవంతమైన విధానాన్ని సవరించాలన్న లక్ష్యంతోనూ, బూర్జువావర్గంపైన ఎడతెరిపిలేకుండా సాగించే దాడి ద్వారా రాజ్యాధికారాన్ని గెలుచుకోవడం స్థానంలో నెలకొనివున్న సామాజిక వ్యవస్థకు రాయితీలను యిచ్చే విధానాన్ని ప్రవేశపెట్టాలన్న లక్ష్యంతోనూ రివిజనిస్టులు చేసిన ప్రయత్నాలను పూర్తిగా"[19] తిరస్కరిస్తూ కాంగ్రెస్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

"అటువంటి రివిజనిస్టు ఎత్తుగడల పర్యవసానం, బూర్జువా సమాజాన్ని సాధ్యమైనంత అతివేగంగా సోషలిస్టు సమాజంగా పరివర్తన చెందించడం కోసం కృషిచేసే పార్టీని- విప్లవకర అనే పదాన్నికున్న అత్యుత్తమమైన అర్థంలో విప్లవకర పార్టీని- బూర్జువా సమాజపు

పాదుకుని వున్న తన మూలాల వలనా సకల అన్యవర్గ పోటీ సోషలిస్టు భావజాలాలనూ నిశ్చయాత్మకంగా ఓడించింది. అందువలన దాని శత్రువులు యిక మార్క్సిజాన్ని సవరించడమన్న ముసుగు ధరించారు. బెర్న్‌స్టయినియన్ రివిజనిజం, ఆర్థికవాదం, మెన్షివిజాలు సామ్రాజ్యవాదంచే పొదగబడిన (spawned) అలాంటి శత్రువులకు ప్రముఖ ఉదాహరణలు. అయితే, అదే సమయంలో లెనిన్ చేతులలో మార్క్సిజం, యీ శత్రువులతో తలపడడానికి అవసరమైన ఆయుధాలను తయారు చేసుకున్నది. దృఢసంకల్పంతో అవకాశవాదంపై పోరాటం సాగించే క్రమంలో లెనిన్ కార్మికవర్గ పార్టీని సంఘటితపరచడానికీ, రివిజనిస్టు వ్యతిరేక పోరాటానికీ అవసరమైన సైద్ధాంతిక ప్రాతిపదికనూ, నిర్మాణ సూత్రాలనూ రూపొందించాడు. రానున్న యుద్ధాలు, విప్లవాల కల్లోల కాలంలో అవి, కార్మికవర్గ పార్టీలోనా, బయటా వున్న బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా పోరాడడానికీ, మార్క్సిస్టు భావజాలపు పురోగమనం కొనసాగడానికీ పునాది అవుతాయి.



కానీ ఆయన ఎన్నడూ ఆ వృత్తిని చేయలేదు. లెనిన్ తన కార్యకలాపాలను సెయింట్ పీటర్స్ బర్గ్‌లో కేంద్రీకరించాడు. అక్కడ ఆయన 1895 నాటికల్లా మార్క్సిస్టు కార్మిక బృందాలన్నింటినీ శ్రామిక విమోచనా పోరాట సమితి అనే ఒకే సంస్థలో ఐక్యం చేసాడు. సోషలిజాన్ని కార్మికవర్గ ఉద్యమాన్ని ఐక్యం చేయడానికి ప్రయత్నించిన మొట్టమొదటి సంస్థ యిది. ఈవిధంగా లెనిన్ విప్లవకర, మార్క్సిస్టు కార్మిక పార్టీని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసాడు.

## *నరోద్నిజానికి వ్యతిరేకంగా పోరాటం*

లెనిన్ మొట్టమొదటినుండీ, కార్మికవర్గ ఉద్యమాన్ని పెడదోవ పట్టించాలని ప్రయత్నించే అన్యవర్గ ధోరణులన్నింటికీ వ్యతిరేకంగా పోరాటం సాగించాడు. ''ప్రజామిత్రులు' ఎవరు, వారు సోషల్ డెమోక్రాట్లకు వ్యతిరేకంగా ఎలా పోరాడుతున్నారు' అనే లెనిన్ ప్రధానమైన రచన 1894లో వెలువడింది. అది 1890ల నాటి నరోదిజంపైన విమర్శ. అంతకుమునుపే ప్లెహనోవ్ నరోదిజాన్ని చావుదెబ్బ తీసాడు. అయినప్పటికీ లెనిన్ రచన, నరోదిజం పట్ల సానుభూతికలిగిన యువ విప్లవకారుల సెక్షన్ల ముందు దానిని పూర్తిగా బహిర్గతం చేయడానికి దోహదపడింది. ఆ గ్రంథంలో లెనిన్ మొట్టమొదటిసారిగా, జారు రాచరికాన్నీ, భూస్వాములనూ, బూర్జువావర్గాన్నీ కూలదోయడానికి ప్రధాన సాధనంగా కార్మిక-కర్షక విప్లవకర మైత్రి అన్న భావనను ముందుకు తెచ్చాడు. నరోడిజానికి వ్యతిరేకమైన పోరాటంతోపాటూ ఆయన, మౌలికంగా మార్క్సిస్టు ముసుగు ధరించిన బూర్జువా మేధావులే అయిన 'చట్టబద్ధ మార్క్సిస్టుల'కు వ్యతిరేకంగా పోరాటాన్ని నడిపాడు. లెనిన్ యీ కాలంలో ముమ్మరంగా సాగించిన విప్లవ కార్యకలాపాల మూలంగా ఆయన అరెస్టయి చాలాకాలం సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో నిర్బంధించబడి, 1897 నుండి మూడేళ్ళపాటూ సైబీరియాలో ప్రవాసశిక్ష అనుభవించాడు.

లెనిన్ సైబీరియాలో వుండగా 'ద డెవలప్‌మెంట్ ఆఫ్ కాపిటలిజమ్ యిన్ రష్యా' అనే ముఖ్యమైన శాస్త్రీయ గ్రంథాన్ని రచించాడు. అందులో ఆయన నరోదిజంపైన తన దాడిని కొనసాగించాడు. పెట్టుబడిదారీ విధానం ఒక యాదృచ్ఛిక ఘటన మాత్రమేననీ అది రష్యాలో అభివృద్ధి చెందదనీ నరోద్నిక్కులు పదే పదే నొక్కి చెప్పేవారు. ఆ రచన రష్యాలో పెట్టుబడిదారీ విధానపు పురోగమనాన్ని వివరంగా వెల్లడిచేసి, నరోద్నిజాన్ని సైద్ధాంతికంగా ధ్వంసంచేసే పనిని పరిపూర్తి చేసింది. 'రష్యన్ సోషల్ డెమోక్రాట్ల కర్తవ్యాలు' అనే సుప్రసిద్ధమైన చిన్న పుస్తకాన్ని కూడా ఆయన ప్రవాసంలోనే రచించాడు. ఆ పుస్తకం సెయింట్ పీటర్స్‌బర్గ్ పోరాట సమితి అనుభవాన్ని క్రోడీకరించి, రష్యన్ సోషల్ డెమోక్రాట్ల రాజకీయ కార్యక్రమాన్ని, ఎత్తుగడలను వెల్లడి చేసింది.

## *ఆర్థికవాదానికి వ్యతిరేకంగా పోరాటం*

'ఆర్థికవాదుల'కు వ్యతిరేకంగా లెనిన్ చేసిన పోరాటం, యీ కాలంలో ఆయన చేసిన పోరాటాల్లోకెల్లా అత్యంత ప్రముఖమైనది. 'ఆర్థికవాదులు', బెర్న్‌స్టయినిజంతో

సన్నిహితంగా ముడిపడిన ఒక రకం అవకాశవాదం. రష్యాలో అది మొట్టమొదటిసారిగా 1899లో ఒక ప్రణాళిక రూపంలో ముందుకొచ్చింది. అది, విప్లవకర మార్క్సిజాన్ని వ్యతిరేకించింది. కార్మికవర్గపు స్వతంత్ర రాజకీయ పార్టీ అనే భావననూ, కార్మికవర్గపు స్వతంత్ర రాజకీయ డిమాండ్లనూ అది త్యజించింది. ఈ ప్రణాళిక దేశవ్యాప్తంగా వున్న మార్క్సిస్టు సంస్థలలో పంపిణీ అయింది. ప్రవాసంలోని యితర మార్క్సిస్టు విప్లవకారులతో పాటూ లెనిన్ యీ ప్రణాళిక పట్ల అభ్యంతరాన్ని తెలియజేసాడు. లెనిన్ ప్రవాసం నుండి తిరిగి రావడంతోనే యీ ఆర్థికవాదానికి వ్యతిరేకంగా శక్తివంతమైన పోరాటాన్ని కొనసాగించాడు. ఆయన దానిని, కార్మికవర్గ విప్లవోద్యమ మార్గంలోనూ, విప్లవ పార్టీ నిర్మాణంలోనూ వున్న ప్రధాన అడ్డంకిగా పరిగణించాడు. ఈ పోరాటంలో, మార్క్సిస్టుల మొట్టమొదటి అఖిల రష్యా స్థాయి వార్తాపత్రిక ఇస్క్రా ఒక ముఖ్యమైన ఆయుధమైంది. 1900 డిసెంబర్ నుండి ఆ పత్రికను లెనిన్ విదేశాల నుండి వెలువరించాడు. దానిని ఆయన విడివిడిగా వున్న మార్క్సిఇస్టు సంస్థల మధ్య అనుసంధానాలు ఏర్పరచి, వాటిని సమైక్యం చేసే సాధనంగా వుపయోగించాడు. 1901 మేలో ఆయన ఇస్క్రాలో 'ఎక్కడినుండి ప్రారంభించాలి,' అనే ఒక వ్యాసాన్ని రాసాడు. అందులో ఆయన పార్టీని నిర్మించడానికి సంబంధించిన పథకాన్ని అత్యంత వివరంగా విశదీకరించాడు. అయితే, పార్టీలోని ఆర్థికవాదులు రబోచయా మిస్ల్ (కార్మిక చింతన) చుట్టూ సమీకృతులై పార్టీలో ఏకరూపత (cohesion) లేకపోవడాన్నీ, భావజాలపరమైన గందరగోళాన్నీ సైద్ధాంతిక ప్రాతిపదికపైన సమర్థించ ప్రయత్నించాడు. ఐక్య రాజకీయపార్టీని నిర్మించడానికి ముందే ఆర్థికవాదులు ఓడించబడగలగాలి. అందువలన లెనిన్, ఇస్క్రా పత్రిక ద్వారానూ ప్రత్యేకించి 1902లో వెలువడిన 'ఏమి చేయాలి?' అనే గొప్ప రచన ద్వారానూ ఆర్థికవాదుల అవకాశవాద తత్వశాస్త్రంపైన తీవ్రమైన దాడిని ప్రారంభించాడు. కార్మికవర్గాన్ని ఆర్థిక పోరాటాలకు పరిమితం చేయాలన్న ఆర్థికవాదుల ప్రయత్నాలనూ, యాదృచ్ఛికత, టెయిలిజాలను వారు ఆరాధిస్తుండడాన్నీ, అవకాశవాదంతో వారు సిద్ధాంతాన్ని చిన్న చూపు చూడడాన్నీ ఆయన బట్టబయలు చేసాడు. ఆర్థికవాదులు రష్యాలో యాదృచ్ఛికంగా తలెత్తిన దృగంశమేమీకాదనీ, వారు రివిజనిస్టు బెర్న్‌స్టన్ అనుయాయులనీ, పశ్చిమ యూరప్ సోషల్ డెమోక్రాటిక్ పార్టీలలోని యితర అవకాశవాదుల సహచరులనీ ఆయన రుజువు చేసాడు. ఈ గొప్ప రచనలోని సునిశితమైన రాజకీయ చర్చ ఆర్థికవాదాన్ని సైద్ధాంతికంగా తుత్తునియలు చేసింది. 1903 జూలైలో రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీ రెండవ కాంగ్రెస్ జరిగేనాటికి పార్టీ సభ్యులలో అత్యధికులు 'ఆర్థికవాది' అనిపించుకోవడాన్ని అవమానకరంగా పరిగణించేవారు. ఈ రచన మార్క్సిస్టు సిద్ధాంతం సాధించిన గణనీయమైన పురోగతికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ సైద్ధాంతిక పురోగతే తరువాతి కాలంలో బోల్షివిక్ పార్టీకి సైద్ధాంతిక పునాదయిందని రుజువయింది.

## *మెన్షివిజానికి వ్యతిరేకంగా పోరాటం*

అయితే, యించుమించుగా ఆర్థికవాదులు (పాత అవకాశవాదులు) ఓటమికి గురైన వెంటనే వారి స్థానాన్ని మెన్షివిక్కులు (కొత్త అవకాశవాదులు) చేపట్టారు. మార్తోవ్ నాయకత్వంలో ఇస్క్రా సంపాదకవర్గంలోనే తలెత్తిన యీ అవకాశవాద ధోరణి పార్టీ రెండవ





కాంగ్రెస్‌లో సంఘటితపడింది. ఆ కాంగ్రెస్‌లో ఆగ్జెల్‌రాడ్, ట్రాట్స్కీ తదితరులతో కూడిన యీ ధోరణి పార్టీ నిబంధనలకు సంబంధించిన మార్తోవ్ సూత్రీకరణ చుట్టూ సమీకృతులయ్యారు. పార్టీ పనేదైనా చేస్తారా లేదా అనేదానితో సంబంధం లేకుండా పార్టీ కార్యక్రమాన్ని ఆమోదించి, పార్టీకి ఆర్థికంగా సహాయపడే వారెవరికైనాగానీ పార్టీ సభ్యత్వాన్ని యివ్వవచ్చని ఆ నిబంధనలు పేర్కొన్నాయి. అందువలన వీరి భావనలో పార్టీ, అత్యంత వదులైన, అసంఘటితమైన (amorphous) పార్టీనే. మరోవిధంగా చెప్పాలంటే వర్గపోరాటానికి నాయకత్వం వహించగల శక్తిలేని పార్టీ. కేంద్రకమిటీకీ, కేంద్రకమిటీ పత్రిక సంపాదకవర్గానికీ ఎన్నికలు జరిగేటప్పటికి వీరు మైనారిటీగా వున్నారు. అందువలన వీరి ధోరణికి 'మెన్షిన్‌స్త్వో' (అంటే మైనారిటీ) అనే పదం నుండి మెన్షివిక్కులు అన్నపేరు వచ్చింది. కాగా, లెనిన్ నాయకత్వంలోని బోల్షివిక్కులది (మెజారిటీ అనే అర్థాన్నిచ్చే 'బోల్షిన్‌స్త్వో' అనే పదం నుండి) మెజారిటీ. అయితే కాంగ్రెస్ జరిగిన తరువాత కొద్ది కాలంలోనే, తమ మైనారిటీ స్థానంతో సంతృప్తిచెందని మెన్షివిక్కులు చీలిక కార్యకలాపాలు చేపట్టారు. మార్తోవ్ మాటల్లో చెప్పాలంటే, "లెనినిజానికి వ్యతిరేకంగా తిరగబడ్డారు." ప్లెహనోవ్‌నీ మరో యిద్దరు కేంద్రకమిటీ సభ్యులనూ తమ పక్షానికి తిప్పుకొని వారు ఇస్క్రా సంపాదకవర్గంపైనా, కేంద్రకమిటీపైనా అదుపు సంపాదించారు. అప్పుడిక, పార్టీని రెండవ కాంగ్రెస్ నిర్ణయాలనుండి వెనుకకు, పాత నిర్మాణపరమైన అనైక్యత, గందరగోళాలలోకి యీడ్చడం కోసమని వారు ఇస్క్రా తదితర సాధనాల ద్వారా దాడిని ప్రారంభించారు.

ఈ దాడిని తిప్పికొట్టడానికిగానూ లెనిన్ 1904 మేలో, 'ఒక అడుకు ముందుకి, రెండడుగులు వెనక్కి' అనే తన సుప్రసిద్ధ గ్రంథాన్ని వెలువరించాడు. ఈ గ్రంథంలో ఆయన, కాంగ్రెస్‌కు ముందూ, తరువాతా జరిగిన పార్టీ అంతర్గత పోరాటాన్ని వివరంగా విశ్లేషించాడు. ఆ విశ్లేషణ ప్రాతిపదికపై ప్రధానమైన నిర్మాణ సూత్రాలను ఆయన విశదీకరించాడు. ఆ సూత్రాలే అటుపిమ్మట బోల్షివిక్ పార్టీకి నిర్మాణపరమైన పునాదులయ్యాయి. ఆ గ్రంథం, కార్మికవర్గ విప్లవ పార్టీని నిర్మించడానికి సంబంధించి మార్క్సిస్టు సిద్ధాంతం సాధించిన ప్రధాన పురోగతికి ప్రాతినిధ్యం వహిస్తుంది.

ఈ పుస్తకాన్ని పంపిణీ చేయడం వలన పార్టీ స్థానిక సంస్థలలో అత్యధికభాగం లెనిన్, బోల్షివిక్కుల పక్షాన సమీకృతమయ్యాయి. కానీ, మెన్షివిక్కులు పార్టీని చీల్చాలన్న తమ పథకాలను కొనసాగిస్తూపోయారు. పార్టీ పత్రిక ఇస్క్రా, కేంద్రకమిటీ రెండూ కూడా రెండవ కాంగ్రెస్ నిర్ణయాలను కాలరాచివేయడానికి పూనుకున్న వారిచేతుల్లోకి పోవడం వలన, కాంగ్రెస్ నిర్దేశకత్వాన్ని ఎత్తిపట్టేటటువంటి సంస్థలను ఏర్పాటు చేయడం బోల్షివిక్కులకు తప్పనిసరి అవసరమయింది. అందువలన లెనిన్ 1904 ఆగస్టులో బోల్షివిక్కుల కాన్ఫరెన్స్‌కు పిలుపిచ్చాడు. త్వరలోనే, మూడవ పార్టీ కాంగ్రెస్‌కు సన్నాహాలు చేయడం కోసమై బోల్షివిక్కు కమిటీల బ్యూరో ఏర్పాటయింది. 1905 జనవరి 4న, బోల్షివిక్కుల పత్రిక 'ముందడుగు' మొదటి సంచిక వెలువడింది. పార్టీలో చీలిక పూర్తయింది.

1905 రష్యన్ విప్లవం నాటికి, మార్క్సిజానికి ప్రధాన శత్రువులు కార్మికవర్గ పార్టీల లోపలినుండే తలెత్తారు. మార్క్సిజం తన శాస్త్రీయ సిద్ధాంతం వలనా, ఆచరణలో

ప్రాతినిధ్యం వహిస్తుంది. అది, రెండవ ఇంటర్నేషనల్‌లో ఆనాడు ప్రాచుర్యంలో వుండిన సాధారణ సిద్ధాంతాలకూ విధానాలకూ – మెన్షివిక్కుల కార్యక్రమం వాటికి ఉత్తమంగా ప్రాతినిధ్యం వహిస్తుంది – అది మౌలికంగా విరుద్ధమైనది. అందువలన, మెన్షివిక్కులకు వ్యతిరేకంగా లెనిన్ చేసిన పోరాటం, అదే సమయంలో రెండవ ఇంటర్నేషనల్‌లో ఆనాడు బలంగా పాతుకుపోయి వుండిన అంతర్జాతీయ అవకాశవాదం, రివిజనిజాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటం కూడా.

ఆ విప్లవం అంతర్జాతీయ ఉద్యమానికి పలు తక్షణ గుణపాఠాలను అందించింది. అది పలు కీలక సమస్యలను పరిష్కరించింది: ఆధునిక పరిస్థితులకు సార్వత్రిక సాయుధ తిరుగుబాటును అన్వయించడం, ప్రజా రాజకీయ సమ్మె పద్ధతులు, ఫలితాలు, బూర్జువా, సోషలిస్టు విప్లవాల మధ్య సంబంధం, భవిష్యత్ సమాజానికి ప్రాతిపదికగా సోవియట్ల పాత్ర, దృఢమైన క్రమశిక్షణాయుతమైన కార్మికవర్గ పార్టీ, మెన్షివిక్కులు అరాచకవాదులు, సోషలిస్టు రివల్యూషనరీల విద్రోహకరపాత్ర.

ఈ విప్లవ గుణపాఠాలను సకల దేశాలలోని కార్మికులు అమలు చేయడం అవసరమే అయినప్పటికీ, లెనిన్, రోసా లుక్సెంబర్గ్ (రోజా లగ్జెంబర్గ్) వంటి కొద్దిమంది వామపక్ష నాయకులు మాత్రమే, వాటిని ప్రచారం చేయడానికి ప్రయత్నించారు. రెండవ ఇంటర్నేషనల్‌లో మెజారిటీగా వుండిన మితవాద అవకాశవాద నాయకత్వం ఆ భావాల వ్యాప్తిని అడ్డుకోవడానికి చేయగలిగినంతా చేసింది. కార్మికులు ఆయుధాలు చేపట్టడమనేదానికి సంబంధించి "వాళ్ళు ఆయుధాలు పట్టి వుండవలసింది కాదు" అంటూ ప్లెహనోవ్ చేసిన వ్యాఖ్యను సమర్థిస్తూ గానీ లేదా రష్యా వెనుకబడిన అప్రజాస్వామిక పరిస్థితుల యొక్క ప్రత్యేకత అని కొట్టిపారేస్తూ గానీ వారు దాని ప్రాముఖ్యతను చిన్నచూపు చూడడానికి ప్రయత్నించారు. ఇక ప్రజా రాజకీయ సమ్మె పోరాటమనే ఆయుధానికి సంబంధించి వాళ్ళు మరింతగా భయపడిపోయారు. ఎందువలనంటే, రష్యాలో జరిగిన ప్రజా రాజకీయ సమ్మెలు ఆ వెనువెంటనే వియన్నాలోనూ, ఆస్ట్రియా సామ్రాజ్యమంతటా పెద్ద పెద్ద సమ్మెలకు ప్రేరణనిచ్చాయి. ప్రత్యేకించి జర్మన్ పార్టీలో తీవ్రమైన అభిప్రాయబేధాలు తలెత్తాయి. వెంటనే అక్కడి ట్రేడ్ యూనియన్ల సదస్సు ప్రజా సమ్మెను అరాచకత్వంగా ఖండిస్తూ తీర్మానం చేసింది. రోజా లగ్జెంబర్గ్ వంటి వామపక్ష నాయకుల వత్తిడితో చివరికి జర్మన్ పార్టీ, ప్రజా రాజకీయ సమ్మెకు అనుకూలంగా ఒక బలహీనమైన రాజీ తీర్మానాన్ని ఆమోదించింది.

## *తూర్పు దేశాలలో విప్లవాలు*

బోల్షివిక్కుల నాయకత్వంలో సాగిన విప్లవకర పోరాటాలు మధ్య, దూర ప్రాచ్యంలోని పీడిత ప్రజలపైన ప్రగాఢమైన ప్రభావాన్ని కలుగజేసాయి, వారికి ఉత్తేజాన్నిచ్చాయి. చైనా, పర్షియా, టర్కీలలో ఆ వెంటనే బద్దలైన జాతీయ విముక్తి విప్లవాలు ఆ విషయాన్ని స్పష్టం చేసాయి.

జపాను విజయమూ రష్యాలో రాజ్యాంగబద్ద రాచరికం ఏర్పడడమూ, రష్యన్ విప్లవకారులు పురోగమించడమూ మొదట పర్షియన్ విప్లవకారులను ప్రభావితం చేసాయి. 1906లోని





## ఆరవ అధ్యాయం

# మూడవ దశ : 1905 – 1917

### *రాజకీయ నేపథ్యం*

ఈ మూడవ దశ తిరిగి మరొక 'తుఫానుల విప్లవాల' కాలం. ఈ దశ "ప్రపంచవ్యాప్తమైన పెను తుఫానులకు నూతన కేంద్రంగా ఆసియా ఆవిర్భవించడంతో" ప్రారంభమౌతుంది. "రష్యా బూర్జువా విప్లవాన్ని [1905] వెన్నంటి టర్కీ, పర్షియా, చైనా బూర్జువా విప్లవాలు జరిగాయి."[20] మునుపు యూరప్‌లో జరిగినవిప్లవాలలో రూపొందిన మార్క్సిస్టు వర్గ పోరాట సూత్రాల రుజువాత్వాన్ని (correctness) మరోసారి రూఢి చేయడానికి కూడా యీ ఆసియా విప్లవాలు వుపయోగపడ్డాయి. 1913లో లెనిన్ చెప్పినట్లు, "యూరప్, ఆసియాల రెండింటి అనుభవం తరువాత, యిక యిప్పుడు వర్గాతీత రాజకీయాల గురించి, వర్గాతీత సోషలిజం గురించి మాట్లాడేవారెవరైనాగానీ, వారిని చక్కగా ఒక బోనులో పెట్టి, ఏ ఆస్ట్రేలియా దేశపు కంగారూ పక్కనోపెట్టి ప్రదర్శించాల్సిందే."[21]

ఇది, సామ్రాజ్యవాదం ఆవిర్భవించిన దశకూడా. దీనితో, సామ్రాజ్యవాద శక్తులు మార్కెట్లను చేజిక్కించుకోవడం కోసం, విస్తరింపజేసుకోవడం కోసం ప్రాంతీయ యుద్ధాల పరంపరను ప్రారంభించాయి. ఉత్తర చైనా (మంచూరియా)ను పంచుకోవడం కోసం 1904-05లలో జరిగిన రష్యా-జపాన్ యుద్ధం అలాంటి యుద్ధాలలో మొదటిది. ఈ యుద్ధాన్ని వెన్నంటి 1909లో స్పానిష్ మొరాకన్ యుద్ధం, ట్రిపోలీ కోసం 1911లో ఇటలీ-టర్కీ యుద్ధం, టర్కీ, గ్రీసు, సెర్బియా, బల్గేరియా, మాంటెనీగ్రోలు పాల్గొన్న 1912-1913 బాల్కన్ యుద్ధాలు జరిగాయి. బాల్కన్ యుద్ధాలలో పాల్గొన్న దేశాలు నిజానికి యూరప్‌లోని గొప్ప సామ్రాజ్యవాద శక్తులకు ఉపగ్రహాలే. అప్పుడు, సామ్రాజ్యవాద శక్తులు వినాశకరమైన మొదటి ప్రపంచ యుద్ధానికి(1914-1918) సన్నద్ధమౌతూ వుండినాయి. ఆ కల్లోల కాలంలో మార్క్సిజం, సకల రూపాలలోని అవకాశవాదానికీ వ్యతిరేకంగా పోరాడి, తన పురోగమనాన్ని కొనసాగించింది. మార్క్స్, ఎంగెల్స్‌లు వేసిన బలమైన శాస్త్రీయ పునాదుల వలన అది, ఆనాటి వర్గపోరాట సంక్లిష్టత నుండి తలెత్తిన సవాలక్ష ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగే విధంగా సంసిద్ధమైవుండింది. వర్గయుద్ధాలను సాగిస్తూ, సామ్రాజ్యవాద నూతన శకంలో తలెత్తిన సమస్యలను పరిష్కరిస్తూ మార్క్సిజం, లెనినిజం అనే నూతన దశకు పురోగమించింది. ఈ దశలో కార్మికవర్గం,మార్క్సిజం-లెనినిజం మార్గదర్శకత్వాన 1917లో మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవాన్ని జరిపి రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకుంది, ప్రపంచంలో ఆరవ వంతుగా వుండిన దేశంలో అది తన నియంతృత్వాన్ని నెలకొల్పింది.

1904 ఫిబ్రవరి 8న ప్రారంభమైన రష్యా-జపాన్ యుద్ధం, జారు ఓటమితో, 1905 ఆగస్టు 23 అవమానకరమైన ఒప్పందంతో ముగిసింది. పర భూభాగాన్ని కబళించడం కోసం జరుగుతుండిన ఆ యుద్ధంలో జారు ప్రభుత్వం ఓడిపోవడం వుపయోగకరమని బోల్షివిక్కులు భావించారు.  యుద్ధంలో ఓటమి వలన జారు రాచరికం బలహీనపడి, విప్లవం బలపడుతుందన్నది బోల్షివిక్కులు చేపట్టిన వైఖరి. 1900-03 ఆర్థిక సంక్షోభం అప్పటికే పీడిత ప్రజానీకపు కడగండ్లను తీవ్రం చేసిది; యుద్ధం వాటిని మరింత తీవ్రం చేసింది. జారు రాచరికం పట్ల ప్రజాబాహుళ్యంలో వున్న ఆగ్రహాగ్నిని, యుద్ధంలోని ఓటములు మరింతగా ప్రజ్వలింపజేసాయి. ప్రజాబాహుళ్యం 1905 నాటి మహత్తర విప్లవంతో బదులు చెప్పారు.

## *1905 రష్యా బూర్జువా విప్లవం*

ఆ చారిత్రాత్మకమైన ఉద్యమం, 1904 డిసెంబరులో బాకూ నూనె కార్మికులు బోల్షివిక్కుల నాయకత్వాన పెద్ద సమ్మె జరపడంతో ప్రారంభమైంది. ఈ సమ్మె పోరాటం, సమ్మెల వెల్లువ, విప్లవ చర్యలు రష్యా అంతటా వ్యాప్తి చెందడానికి 'సంకేతం' అయింది. ప్రత్యేకించి, 1905 జనవరి 22తో, నిరాయుధులైన కార్మికుల ప్రదర్శనపైన మారణకాండ జరిగిన 'బ్లడీ సండే'తో విప్లవ తుఫాను బద్దలైంది. నెత్తుటి ఏరులు పారించి కార్మికులను అణచి వేయాలని జారు చేసిన ప్రయత్నం బెడిసికొట్టి పీడిత ప్రజా బాహుళ్యం నుండి మరింత తీవ్రమైన ప్రతిఘటనను ప్రేరేపించింది. 1905 ఏడాదంతా కార్మికుల మిలిటెంటు రాజకీయ సమ్మెలు వెల్లువెత్తిన కాలం. రైతాంగం భూములనూ, భూస్వాముల నుండి ఆహార ధాన్యాలనూ స్వాధీనం చేసుకున్నది. 'పొటెమ్కిన్' అనే యుద్ధ నౌకలోని నావికులు సైతం తిరుగుబాటు చేసారు. పోరాటాన్ని పెడదోవ పట్టించాలని జారు రెండుసార్లు, మొదట 'సలహా సంప్రదింపులు జరిపే' డ్యూమాను, తరువాత 'శాసనాలు చేసే' డ్యూమాను యివ్వజూపాడు. బోల్షివిక్కులు ఆ రెండు డ్యూమాలనూ తిరస్కరించారు. కాగా మెన్షివిక్కులు వాటిని, పాల్గొనదగినవిగా పరిగణించారు. 1905 అక్టోబర్, డిసెంబర్ మాసాలలో విప్లవ వెల్లువ ఉచ్ఛస్థాయికి చేరుకుంది. ఆ కాలంలో, కార్మికవర్గం ప్రపంచ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా కార్మిక ప్రతినిధుల సోవియట్లను ఏర్పాటు చేసింది. అవి అన్ని మిల్లుల, ఫ్యాక్టరీల ప్రతినిధుల సమావేశాలు. ఈ సోవియట్లను బోల్షివిక్కులు రాజకీయాధికారపు పిండ రూపంగా పరిగణించారు. 1917 సోవియట్ అధికారానికి యివి నమూనా అయ్యాయి. అక్టోబర్‌లో జరిగిన అఖిల రష్యా సార్వత్రిక రాజకీయ సమ్మెతో ప్రారంభమైన విప్లవ పోరాటాలు, డిసెంబర్లో బోల్షివిక్కులు మాస్కోలోనూ, యింకా యితర నగరాలలోనూ సాయుధ తిరుగుబాట్లు జరిపేంతవరకూ, దేశవ్యాప్తంగా జాతుల తిరుగుబాట్లు జరిగేంతవరకూ పెంపొందుతూ సాగాయి. ఇవన్నీ పాశవిక నిర్బంధంతో అణచివేయబడిన పిమ్మట విప్లవ వెల్లువ వెనుకపట్టు పట్టడం మొదలైంది. అయితే విప్లవం అప్పటికే అణచివేయబడలేదు, కార్మికులు, విప్లవకర రైతాంగం పోరాడుతూ మెల్లమెల్లగా రిట్రీట్ అయ్యారు. 1906 సమ్మెలలో పది లక్షల మందికి పైగా కార్మికులు పాల్గొన్నారు. కాగా 1907 సమ్మెలలో 7,40,000 మంది కార్మికులు పాల్గొన్నారు. 1906 ప్రథమార్థ భాగానికి జారిస్టు రష్యాలోని





దాదాపు సగం జిల్లాలకు రైతాంగ ఉద్యమాలు వ్యాపించాయి. కాగా ఆ ఏడాది ద్వితీయార్థ భాగంకల్లా అయిదవ వంతు జిల్లాలలో యింకా రైతాంగ పోరాటాలు సాగాయి. అయితే విప్లవపు ఉచ్ఛదశ(crest) గడిచిపోయింది. 1907 జనవరి 3న జారు కుట్రకు పాల్పడి, తాను ఏర్పాటుచేసిన డ్యూమానే రద్దు చేసేసాడు. విప్లవకాలంలో యివ్వక తప్పని కొద్దిపాటి హక్కులను సైతం ఉపసంహరించాడు.  జార్ ప్రధాని స్టోలిపిన్ నేతృత్వంలో, స్టోలిపిన్ ప్రతీఘాతుకత్వంగా పేరుబడిన క్రూర నిర్బంధం ప్రారంభమైంది. ఈ ప్రతీఘాతుక కాలం 1912లో  సమ్మెలు, రాజకీయ పోరాటాల తదుపరి వెల్లువ ప్రారంభమయ్యేవరకూ కొనసాగింది.

## *రెండు ఎత్తుగడలు - పార్టీని రాజకీయంగా సన్నద్ధం చేయుట*

జారు వ్యతిరేక విప్లవ పోరాటాలూ మెన్షివిక్కుల అవకాశవాదానికి వ్యతిరేకమైన పోరాటాలూ, విప్లవ వ్యూహం, ఎత్తుగడలకు సంబంధించిన మార్క్సిస్టు అవగాహన గొప్పగా అభివృద్ధి చెందడానికి దారితీసాయి. 1905 ఏప్రిల్‌లో, విప్లవం నడుమ, బోల్షివిక్కుల మెన్షివిక్కుల రెండు కాంగ్రెస్‌లు విడివిడిగా జరిగాయి. లాంఛనప్రాయంగా యింకా ఒకటే పార్టీగా వున్నప్పటికీ నిజానికి అవి రెండూ రెండు పార్టీలే. పురోగమిస్తుండిన విప్లవానికి సంబంధించి ఆ రెండు కాంగ్రెస్‌లూ రెండూ పరస్పర విరుద్ధమైన వ్యూహం, ఎత్తుగడలను రూపొందించాయి.

మెన్షివిక్కులు, ఆనాటి పోరాటాలను పాత తరహా బూర్జువా విప్లవం మాత్రమేనని అర్థం చేసుకున్నారు. అందువల్లనే వారు యిలా అభిప్రాయపడ్డారు: నాయకత్వం బూర్జువావర్గం చేతుల్లో వుండాలి, జారు నిరంకుశాధికారాన్ని కూలదోయడం కోసం కార్మికవర్గం బూర్జువావర్గానికి మద్దతునివ్వాలేగానీ, దానిని భయపెట్టి భూస్వామ్య పరమ ప్రతీఘాతుకత్వం కౌగిలిలోకి నెట్టే విధంగా విప్లవకర కార్యకలాపాలకు దిగకూడదు, రైతాంగం విప్లవకరమైన వర్గం కాదు దానితో మైత్రి చేయజాలం, దేశంలోని 'విప్లవ శక్తుల'కు కేంద్రం ప్రభుత్వ డ్యూమా.

"బోల్షివిక్కులు, విప్లవాన్ని విస్తరింపజేయడం, సాయుధ తిరుగుబాటు ద్వారా జారు పాలనను కూలదోయడం, కార్మికవర్గ నాయకత్వం, రాజ్యాంగబద్ధ-ప్రజాస్వామిక [ఉదారవాద] బూర్జువావర్గాన్ని ఏకాకిని చేయడం, రైతాంగంతో మైత్రి, కార్మికుల రైతుల ప్రతినిధులతో కూడిన తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, విప్లవాన్ని విజయవంతంగా పరిపూర్తి చేయడం అనే మార్గాన్ని చేపట్టారు."[22]

కాంగ్రెస్ తరువాత రెండు నెలలకు లెనిన్, చారిత్రాత్మకమైన 'ప్రజాస్వామిక విప్లవంలో సోషల్ డెమోక్రసీ యొక్క రెండు ఎత్తుగడలు' అనే గ్రంథాన్ని వెలువరించాడు. అందులో ఆయన మెన్షివిక్కుల ఎత్తుగడలను విమర్శిస్తూ బోల్షివిక్కు ఎత్తుగడలు సరయినవని ప్రతిభావంతంగా రుజువు చేసాడు. రష్యా విప్లవపు మౌలిక పంథాను రూపొందించిన యీ గ్రంథం, బోల్షివిక్కు పార్టీ రాజకీయ సన్నాహానికి కావలసిన ప్రాతిపదికను సమకూర్చింది. చాలాకాలం క్రితమే మార్క్స్ రూపొందించిన సూత్రాలపైన ప్రాథమికంగా ఆధారపడి లెనిన్ రూపొందించిన ఆ విప్లవ పంథా, ఆధునిక సామ్రాజ్యవాద పరిస్థితులలోని కార్యక్రమానికి

శత్రు కూటములు ఏర్పడ్డాయి. ఫ్రాన్స్, రష్యాలకు వ్యతిరేకంగా జర్మనీ, ఆస్ట్రో-హంగేరియన్ సామ్రాజ్యం, ఇటలీలతో 1882లోనే త్రై రాజ్య కూటమి (The Triple Alliance) ఏర్పడింది. జర్మనీ, బ్రిటన్‌ల మధ్య వైరుధ్యం పదునెక్కడంతో బ్రిటన్ 1907లో ఫ్రాన్స్, రష్యాలతో కలవగా త్రై రాజ్య మిత్రమండలి (Triple Entente) ఏర్పడింది. మొదటి ప్రపంచ యుద్ధంలో మౌలికంగా యివే ప్రధాన యుద్ధ శక్తులు. అయితే సరిగ్గా యుద్ధానికి ముందూ, యుద్ధం సాగుతుండగానూ ఆ కూటములలో కొన్ని మార్పులు జరిగాయి- ఇటలీ ఒక పక్షం నుండి మరొక పక్షానికి ఫిరాయించింది, బల్గేరియా, టర్కీలు త్రై రాజ్య కూటమి పక్షాన చేరాయి, కాగా అమెరికా, జపాన్‌లు త్రై రాజ్య మిత్రమండలిలో చేరాయి. ప్రధాన సామ్రాజ్యవాద శక్తులలో ప్రతి ఒక్కటీ కొన్ని వలసల మీదా, మార్కెట్లు లేదా ముడిపదార్థాల వనరులమీదా కన్నేసి, దెబ్బతీసే అవకాశం కోసం వేచివున్నాయి. యుద్ధాన్ని ప్రారంభించడానికి గానూ అవి వెతుకులాడుతున్న సాకు దొరికింది. 1914 జూన్ 28న ఒక సెర్బ్ జాతీయవాది హాబ్స్‌బర్గ్ సింహాసనానికి వారసుడైన ఆస్ట్రియన్ ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్‌ని హత్య చేసాడు. వెంటనే ఆస్ట్రో-జర్మన్ కూటమి, దీనిని సాకుగా చేసుకుని, తాము కన్నేసివున్న భూభాగాలపైన యుద్ధాన్ని ప్రకటించింది. బదులుగా రష్యా తన సేనలను సమీకరించింది. జర్మనీ ఆ వెంటనే ఆగస్టు 1న రష్యాపై యుద్ధం ప్రకటించింది. ఆగస్టు 3న ఫ్రాన్స్, ఆగస్టు 4న బ్రిటన్ యుద్ధంలోకి దిగాయి.

రెండవ ఇంటర్నేషనల్ పార్టీలు అంతకాలంగా తాము చేస్తూవున్న తీర్మానాలను అమలు పరచి, యుద్ధాన్ని సోషలిజం కోసం పోరాటంగా మార్చడానికి యీ ప్రపంచయుద్ధం అవకాశాన్ని కలుగజేసింది. కానీ, అవకాశవాదుల చేతుల్లోవున్న రెండవ ఇంటర్నేషనల్ యొక్క పలుచటి అంతర్జాతీయతావాద మేలిముసుగు యీ సంక్షోభ సమయంలో బూర్జువా జాతీయవాద రొంపిలో పడి అంతర్ధానమై పోయింది. రెండవ ఇంటర్నేషనల్ ప్రధాన పార్టీయైన జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ అందుకు దారి చూపింది. యుద్ధ రుణాలపై ఓటింగ్‌కు ముందు జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో, ట్రేడ్ యూనియన్ బ్యూరాక్రాట్ల నాయకత్వంలో అత్యధిక మెజారిటీ యుద్ధాన్ని సమర్థించారు. నిజానికి వారు అప్పటికే, ఆగస్టు 2న యజమానులతో సమ్మెలువద్దనే ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. కార్ల్ లీబ్‌క్నెఖ్ట్, రోసా లుక్సెంబుర్గ్‌ల నాయకత్వంలో కొద్దిమంది మాత్రమే ఆ సమావేశంలో యుద్ధాన్ని వ్యతిరేకించారు. అవకాశవాది కాట్స్కీ ఓటింగ్‌లో పాల్గొలేదు. 1914 ఆగస్టు 4 నుండి, విప్లవకర కార్మికవర్గానికి సంబంధించినంతవరకూ రెండవ ఇంటర్నేషనల్ అస్తిత్వంలో లేకుండా పోయింది. ఆరోజున, జర్మన్ సోషల్ డెమోక్రాట్లు యుద్ధవ్యతిరేక పవిత్ర తీర్మానాలన్నింటికీ ద్రోహం చేసి పార్లమెంటులో ఒక్కుమ్మడిగా యుద్ధ రుణాలకు అనుకూలంగా ఓటు చేసారు; సామ్రాజ్యవాద యుద్ధానికి అనుకూలంగా వారు ఓటు చేసారు. ఫ్రాన్స్, బ్రిటన్, బెల్జియం తదితర దేశాల సోషలిస్టులలో అధికులు వారిననుసరించారు. రెండవ ఇంటర్నేషనల్, ఒకదానికి వ్యతిరేకంగా మరొకటి యుద్ధం సాగించే విడి విడి సోషల్ ఛావనిస్టు (దురహంకార)పార్టీలుగా విచ్ఛిన్నమైపోయింది.





వారి పోరాటం ఎన్నుకోబడిన శాసన సభనూ రాజ్యాంగాన్నీ గెలుచుకోవడానికీ, వారి పీడకులలో ఒకడైన జారు తాత్కాలికంగా బలహీనపడడానికీ కూడా దోహదపడింది. అయితే రెండు సామ్రాజ్యవాద శక్తుల – బ్రిటన్, రష్యా - ఉమ్మడి అణచివేతను ఎదుర్కోవలసి రావడంతో ఆ విప్లవ పోరాటం 1911 వరకూ మాత్రమే సాగింది.

1908 టర్కీ విప్లవం కూడా రష్యా విప్లవం నుండి ఉత్తేజాన్ని పొందింది. ఆధునిక బూర్జువా ఉదారవాద రాజ్యాంగబద్ధ రాచరిక పద్ధతిలో టర్కిష్ జాతిని ఐక్యం చేయాలని పథకం వేసిన యంగ్ టర్క్స్ అనే సంస్థ అక్కడ రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకుంది. ఈ విప్లవం కూడా తన లక్ష్యాల సాధనలో విఫలమైంది. టర్కీ ప్రభుత్వం, ప్రపంచ యుద్ధంలో జర్మనీ పక్షాన చేరిన తరువాత తీవ్ర నష్టాలకు గురైంది. ఇది, యుద్ధం తరువాత ఆసామ్రాజ్యం రద్దు కావడానికీ, 1918లో కెమాల్ అటాటర్క్ నాయకత్వంలో టర్కీ విప్లవం పూర్తికావడం ద్వారా 1908 నాటి యంగ్ టర్క్‌ల రాజ్యాంగపు లక్ష్యాలు వాస్తవంగా పరిపూర్తి కావడానికీ దోహదపడింది.

చైనాలో 1911లో, సన్‌యెట్-సేన్ మూడు సూత్రాల ప్రాతిపదికపై విప్లవం జరిగింది. ఆ మూడు సూత్రాలలో ఒకటి సోషలిజం. ఆ విప్లవం పైన కూడా రష్యా విప్లవ ప్రభావం సుస్పష్టంగానే కనిపిస్తుంది.

## వలసవాదంపైనా యుద్ధంపైనా రెండవ ఇంటర్నేషనల్

సామ్రాజ్యవాదం సంఘటితపడి యుద్ధ ప్రమాదం పెరుగుతుండడంతో, వలసవాదం పట్లా, యుద్ధం పట్లా సరైన వైఖరిని చేపట్టడమనేది అంతర్జాతీయ కార్మికవర్గ విప్లవోద్యమంలో కేంద్ర ప్రాముఖ్యతగలిగిన అంశమయింది. ఈ సమస్యలపైన రెండవ ఇంటర్నేషనల్ కాంగ్రెస్‌లో, కాంగ్రెస్ కమీషన్ నిజానికి వలసవాదాన్ని అంగీకరించేటటువంటి వలస విధానాన్ని సైతం ఆమోదించింది. ఆ తీర్మానం యిలా పేర్కొంది: "సాధారణంగా వలసల ఉపయోగశీలత, ఆవశ్యకత అనబడేది- ప్రత్యేకించి కార్మికవర్గానికి సంబంధించినంతవరకూ- చాలా అతిశయోక్తితో కూడినదని కాంగ్రెస్ ప్రకటిస్తున్నది. అయితే అలా అని అది, వలసవాదాన్ని సూత్ర రీత్యానూ, సర్వకాలికంగానూ తిరస్కరించదు. ఎందువలనంటే సోషలిస్టు పాలనకింద అది నాగరికత ప్రయోజనాలకు వుపయోగపడవచ్చు." ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ స్వల్పమైన తేడాతో మాత్రమే, 127-108 ఓడించింది.

ఇంటర్నేషనల్ 'వామపక్ష' నాయకుడు బెబెల్, యుద్ధ సమస్యపై ఒక అస్పష్ట, సందిగ్ధ తీర్మానాన్ని ప్రతిపాదించాడు. ఆ తీర్మానం నిర్దిష్టమైన మార్గదర్శకత్వాన్నిగానీ లేదా కార్యాచరణ మార్గాన్నిగానీ యివ్వలేదు. లెనిన్, రోజా లుగ్జెంబుర్గ్‌లు సామ్రాజ్యవాద యుద్ధాన్ని, 'పెట్టుబడిదారీ పాలనను రద్దుచేయడాన్ని త్వరితం చేయడానికి' వుపయోగించుకోవాలని పిలుపునిస్తూ ఆ తీర్మానానికొక సవరణను ప్రవేశపెట్టారు. ఆ సవరణ అస్పష్టమైన ఆ తీర్మానానికి స్పష్టమైన విప్లవకర స్వభావాన్ని కలుగజేసింది. వారు ప్రతిపాదించిన సవరణ యిది: "యుద్ధం బద్దలయ్యే ప్రమాదమే గనుక ఏర్పడినట్లయితే, ఆ యుద్ధాన్ని నివారించడం కోసం శాయశక్తులా కృషి చేయడమనేది, సంబంధిత దేశంలోని

కార్మికవర్గపు, దాని పార్లమెంటరీ ప్రతినిధుల విధి. అందుకోసం వారు తమకు ఏ పద్ధతులు (means) అత్యంత సమర్ధవంతమైనవిగా అనిపిస్తే వాటిని అనుసరించాలి. సహజంగానే అవి, వర్గపోరాట తీవ్రతనుబట్టి, సాధారణ రాజకీయ పరిస్థితులనుబట్టి విభిన్నమైనవిగా వుంటాయి. ఈ కృషిని వారు, ఇంటర్నేషనల్ [సోషలిస్టు] బ్యూరో యొక్క సంఘటిత కార్యాచరణ ఆసరాతో సాగించాలి.

"అయినాగానీ యుద్ధం బద్దలైనట్లయితే, అది త్వరగా ముగియడానికి దోహదపడే విధంగా వారు ఆ యుద్ధంలో జోక్యం చేసుకోవాలి; యుద్ధం వలన కలిగే ఆర్ధిక, రాజకీయ సంక్షోభాన్ని ప్రజలను జాగృతం చేయడానికీ, తద్వారా పెట్టుబడిదారీ వర్గపాలన అంతాన్ని త్వరితం చేయడానికీ వుపయోగించుకోవడం కోసం వారు తమ శాయశక్తులా కృషి చేయాలి."[23]

యుద్ధ సమస్యపైన చర్చలలో రివిజనిస్టు నాయకమ్మన్యులు విప్లవకారుల వాదనలను వ్యతిరేకించలేకపోయారు. ఆ విధంగా వారు, లెనిన్-లుక్సెంబుర్గ్‌ల సవరణ పేరాలను అంగీకరించక తప్పలేదు. అవి, రెండవ ఇంటర్నేషనల్ 1910 కాంగ్రెస్, 1912 కాన్ఫరెన్స్‌లలో సైతం యుద్ధ వ్యతిరేక తీర్మానాలకు ప్రాతిపదిక అయ్యాయి. అయితే, తరువాతి ఘటనలు రుజువు చేసినట్లూ, యీ రివిజనిస్టులకుగానీ, మధ్యేవాదులు (centrists) గా పిలవబడే కాట్స్కీ, బేబెల్‌ల వంటి వారికి గానీ, వలసలపైన విధానానికి సంబంధించిన లేదా సామ్రాజ్యవాద యుద్ధ సమస్యకు సంబంధించిన విప్లవకర అవగాహనను అమలుపరిచే వుద్దేశం ఎంతమాత్రమూ లేదు.

## *రివిజనిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాటం*

యుద్ధానికి ముందటి కొద్దికాలంలో, మార్క్సిజం మరొక దాడికి గురైంది. రష్యన్ పార్టీలోని మేధావులలో ఒక సెక్షన్ యీ దాడికి పాల్పడింది. స్టోలిపిన్ ప్రతీఘాతుక కాలంలో విప్లవం వెనుకంజవేయడాన్ని చూసి గుండెజారిన యీ మేధావులు మార్క్సిజాన్ని 'మెరుగు పరచడానికి' పూనుకున్నారు. గతితార్కిక భౌతికవాదంపై దాడి చేస్తూ నాలుగు పుస్తకాలు వెలువడ్డాయి. ఆ రచయితలందరూ మార్క్సిస్టులమని చెప్పుకుంటుండిన వారే. లెనిన్, తన సుప్రసిద్ధ గ్రంథం 'మెటీరియలిజం అండ్ ఎంప్రియో క్రిటిసిజం'తో వారికి బదులు చెప్పాడు. లెనిన్ 1908లో రాసిన ఆ గ్రంథం 1909లో ప్రచురితమైంది. అది ప్రధానంగా ఆ ఆధునిక భావవాదుల ప్రతీఘాతుక తత్వశాస్త్రాన్ని బట్టబయలు చేసింది. అంతేగాక, అది "మార్క్సిస్టు తత్వశాస్త్రమైన గతితార్కిక భౌతికవాదంతోనూ, యిటీవలి విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణల నుండి వచ్చే తాత్వికపరమైన నిర్ధారణలతోనూ పరిచయాన్ని"[24] కలిగించడంలో కూడా వుపయోగపరమైనదని రుజువయింది. అది బోల్షివిక్ పార్టీ సైద్ధాంతిక పునాదులను పటిష్టం చేసింది. నూతన విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణల వెలుగులో అది మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని ఒక ఉన్నతస్థాయికి తీసుకుపోయింది.

కార్మికవర్గం పరమ పేదరికంపాలు కావడం గురించిన మార్క్స్ సిద్ధాంతంపైన 1909-10 కాలంలో సాగిన చర్చ, రెండవ ఇంటర్నేషనల్‌లో రివిజనిజానికున్న పట్టు ఎంత బలమైనదో సూచిస్తుంది. జర్మన్ ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి నాయకుడూ(head),





ఇంటర్నేషనల్ సెక్రటేరియట్ ఆఫ్ నేషనల్ ట్రేడ్ యూనియన్ సెంటర్స్‌కు కార్యదర్శీ అయిన లెగీన్ రాసిన ఒక పుస్తకం మార్క్స్ యొక్క యీ సిద్ధాంతాన్ని సవాలు చేసింది. సామ్రాజ్యవాదంచేత బాగా భ్రష్టుపట్టించబడిన ట్రేడ్ యూనియన్ బ్యూరాక్రట్ల, కార్మిక ప్రభువుల అభిప్రాయానికి అది ప్రాతినిధ్యం వహించింది. ఎంగెల్స్ మరణానంతర కాలంలో, ఇంటర్నేషనల్ యొక్క ప్రధాన సిద్ధాంత కర్తగా గుర్తింపబడిన 'సనాతన' (orthodox) మార్క్సిస్టు కార్ల్ కాట్స్కీ, యీ అభిప్రాయాన్ని ఎదుర్కొన్నాడు. కాట్స్కీ తన 'రోడ్ టు పవర్' అనే తన పుస్తకంలో లెగీన్‌కు జవాబు చెప్పాడు. ఆ పుస్తకం, లెనిన్ చెప్పినట్లూ విప్లవ పదజాలమే సర్వస్వంగా, విప్లవాచరణ ఏమీపట్టని మధ్యేవాదులందరూ అనుసరించే పద్ధతికి అద్దం పడుతుంది. అందువలన, మార్క్సిస్టు సూత్రాలను సరిగ్గా వివరిస్తూనే అతడు ఆచరణలో చేపట్టే చర్యలలో పూర్తి మితవాద పక్షం చేపట్టాడు. మితవాద రివిజనిజం ప్రమాదం ఎక్కువగా వున్న సమయంలో అతడు దానిని విస్మరించి, వామపక్షీయులు పార్టీని జర్మన్ ప్రతీఘాతుక శక్తులతో అపరిణత, విపత్కర సంఘర్షణలోకి నెట్టేసే ప్రమాదం గురించి పదే పదే హెచ్చరికలు చేసాడు. ఆ విధంగా కాట్స్కీ, లెగీన్‌లు యిరువురూ మౌలికంగా మితవాద పక్షానే వుండినందున పైకి కనిపించే ఘర్షణ చాలా వరకూ బూటకం. ప్రపంచ యుద్ధం, అక్టోబర్ విప్లవాలు కాట్స్కీ యొక్క యీ మధ్యేవాద ముసుగును పూర్తిగా తొలగించి, అతడిని నిజమైన రివిజనిస్టు ప్రతీఘాతుకునిగా నిలబెట్టడానికి ఎంతోకాలం పట్టలేదు.

## *మొదటి ప్రపంచ యుద్ధం - సోషల్ ఛావనిజం*

సామ్రాజ్యవాదం ఆవిర్భవించిన నాటినుండీ పదునెక్కుతుండిన వైరుధ్యాల వలన యుద్ధ సన్నాహాలు ముమ్మరమయ్యాయి. అసమానాభివృద్ధి కారణంగా బ్రిటన్‌ను యితర సామ్రాజ్యవాద దేశాలు, ప్రత్యేకించి అమెరికా, జర్మనీలు తీవ్రంగా సవాలు చేసాయి. అమెరికా అగ్రశ్రేణి పారిశ్రామిక శక్తిగా ఆవిర్భవించింది. అది, అమెరికా ఖండంలోనే కేంద్రీకృతమై వుండడం వలన బ్రిటన్‌కు తక్షణ ప్రమాదకారి కాలేదు. కానీ, జర్మనీ వస్తువులు బ్రిటీషు వస్తువులను వివిధ ప్రపంచ మార్కెట్లనుండి నిరంతరమూ వెళ్ళగొట్టసాగాయి. పైగా అదియూరప్‌లోని శక్తి కావడంవలన బ్రిటన్‌కు అది ప్రత్యక్ష ప్రమాదకారిగాపరిణమించింది. అందువలన 20వ శతాబ్దం ప్రారంభంలో ఆయుధపోటీ పుంజుకునేటప్పటికి బ్రిటన్, జర్మనీలే ప్రధాన పోటీదారులుగా వుండేవి. మొత్తంగా సైనిక వ్యయం ఉరుకులు పరుగులతో పెరిగిపోయింది. నావికాదళం, ఆనాటి సాయుధ బలగాలలోకెల్లా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగిన (హైటెక్) విభాగంగానూ, వర్తక మార్గాలపైన అదుపుకు అత్యావశ్యకమైనదిగానూ వుండేది. ప్రత్యేకించి, ఆ నావికాదళపు వ్యయం విపరీతంగా పెరిగిపోయింది. 1860-1885 మధ్యకాలంలో బ్రిటన్ నావికాదళపు వార్షిక వ్యయం 11 మిలియన్ పౌండ్లుగానే వుండేది. కాగా అది 1913-14 కల్లా నాలుగురెట్లు పెరిగిపోయింది. 1890ల మధ్యలో 90 మిలియన్ మార్కులుగా వుండిన జర్మన్ నావికాదళ వ్యయం యుద్ధానికి ముందటికల్లా 400 మిలియన్ మార్కులకు చేరింది.

జారు రాచరికం కూలదోయబడిన వెనువెంటనే బోల్షివిక్కుల చొరవతో కార్మికుల, సైనికుల ప్రతినిధుల సోవియట్లు ఏర్పడ్డాయి. అయితే, బోల్షివిక్కులు ప్రజా బాహుళ్యపు పోరాటానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహిస్తుండగా, రాజీవాద పార్టీలు, మెన్షివిక్కులు, సోషలిస్టు రివల్యూషనరీలు సోవియట్లలో సీట్లను చేజిక్కించుకుని సోవియట్లలో మెజారిటీ సాధించసాగారు. ఆ విధంగా వారు పెట్రోగ్రాడ్, మాస్కో, యింకా పలు యితర నగరాలలో సోవియట్ల నాయకత్వ స్థానాల్లోకి వచ్చారు.

ఈలోగా డ్యూమాలోని ఉదారవాద బూర్జువా సభ్యులు దొడ్డిదోవన మెన్షివిక్కులతో, సోషలిస్టు రివల్యూషనరీలతో ఒప్పందానికి వచ్చి తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరిచారు. ఫలితంగా రెండు నియంతృత్వాలు పెనవేసుకపోయాయి: తాత్కాలిక ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించే బూర్జువావర్గ నియంతృత్వం, కార్మికులకు, రైతులకు, సైనికులకు సోవియట్లు ప్రాతినిధ్యం వహించే కార్మిక-కర్షక నియంతృత్వం. ఫలితం ద్వంద్వాధికారం.

## సోషలిస్టు విప్లవం దిశగా పురోగమనం

బూర్జువా విప్లవం జరిగిన వెనువెంటనే లెనిన్ స్విట్జర్లాండ్ నుండే, సుప్రసిద్ధమైన తన 'సుదూరం నుండి లేఖల'ను రాసాడు. వాటిలో ఆయన ద్వంద్వాధికారాన్ని విశ్లేషించాడు. సోవియట్లను ఆయన కార్మిక ప్రభుత్వానికి పిండరూపంగా పేర్కొన్నాడు. అవి యింకా ముందుకు సాగి విప్లవపు రెండవ దశలో – సోషలిస్టు విప్లవంలో విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చాడు. విశాల అర్ధశ్రామిక చిన్నరైతు ప్రజా బాహుళ్యం, సకల దేశాల కార్మికవర్గం వారి మిత్రులు.

సుదీర్ఘ ప్రవాసం తరువాత లెనిన్ 1917 ఏప్రిల్ 6న పెట్రోగ్రాడ్‌కు వచ్చాడు. ఆ మరునాడే ఆయన బోల్షివిక్కుల సమావేశంలో సుప్రసిద్ధమైన తన ఏప్రిల్ థీసిస్‌ను ప్రతిపాదించాడు. తాత్కాలిక ప్రభుత్వాన్ని వ్యతిరేకించవలసిందిగానూ, సోవియట్లలో బోల్షివిక్‌ల మెజారిటీ కోసం కృషిచేయాలనీ, రాజ్యాధికారాన్ని సోవియట్లకు బదలాయించాలనీ ఆయన పిలుపునిచ్చాడు. శాంతి, భూమి, రొట్టెలకు హామీ లభించేటటువంటి కార్యక్రమాన్ని ఆయన ప్రతిపాదించాడు. చివరగా, ఆయన ఒక కొత్తపేరుతో – కమ్యూనిస్టు పార్టీ పేరుతో కొత్త కాంగ్రెస్‌కూ కొత్త ఇంటర్నేషనల్ – మూడవ ఇంటర్నేషనల్ ఏర్పాటుకూ పిలుపునిచ్చాడు.

మెన్షివిక్కులు వెంటనే లెనిన్ థీసిస్‌పైన దాడి చేపట్టి, 'విప్లవం ప్రమాదంలో వుంద'ని హెచ్చరికను చేసారు. అయితే మూడు వారాలలోగానే, మొట్టమొదటిసారిగా బహిరంగంగా జరిగిన బోల్షివిక్ పార్టీ అఖిల రష్యా కాన్ఫరెన్స్ (ఏడవ కాన్ఫరెన్స్) అదే థీసిస్‌పైన ఆధారపడిన లెనిన్ నివేదికను ఆమోదించింది. అది 'సర్వాధికారాలూ సోవియట్లకే!' అనే నినాదాన్ని యిచ్చింది. విడిపోయే హక్కుతోసహా జాతులకు స్వయం నిర్ణయాధికార హక్కును ప్రకటిస్తూ, స్టాలిన్ ప్రతిపాదించిన చాలా ముఖ్యమైన తీర్మానాన్ని కూడా ఆ కాన్ఫరెన్స్ ఆమోదించింది.





## యుద్ధం పట్ల బోల్షివిక్కుల వైఖరి

ఈ విధంగా, ప్రపంచ యుద్ధానికి సంబంధించిన మార్క్సిస్టు వైఖరిని పరిరక్షించి, అభివృద్ధి చేయవలసిన కర్తవ్యాన్ని లెనినూ, బోల్షివిక్కులే చేపట్టవలసి వచ్చింది. యుద్ధం ప్రారంభమైనాక నెల రోజులలోగానే 1914 సెప్టెంబర్ 6న లెనిన్ యుద్ధంపైన తన థీసిస్ 'యూరోపియన్ యుద్ధంలో విప్లవకర సోషల్ డెమోక్రసీ కర్తవ్యాలు'ను వెలువరించాడు. ఆ రచనలో ఆయన "యూరోపియన్ మరియు ప్రపంచ యుద్ధానికి కొట్టవచ్చినట్లుగా స్పష్టంగా కనిపించేటటువంటి బూర్జువావర్గ, సామ్రాజ్యవాద, సామ్రాజ్య వారసత్వ పారంపర్య (dynastic) స్వభావం వుంది. మార్కెట్లకోసం విదేశాలను కొల్లగొట్టే స్వేచ్ఛ కోసం పోరాటం, ఏ దేశానికాదేశంలో విప్లవకర కార్మికోద్యమాన్నీ ప్రజాస్వామ్యాన్నీ అణచివేయాలన్న ప్రయత్నం, బూర్జువావర్గం బాగుకోసమై ఒక దేశపు వేతన బానిసలను మరొక దేశపు వేతన బానిసలపైకి ఉసిగొల్పడం ద్వారా సకల దేశాల కార్మికులనూ వంచించి, అనైక్యపరచి, వూచకోత కోయాలన్న వాంఛ – యీ యుద్ధపు నిజమైన సారమూ, ప్రాముఖ్యతా యిది మాత్రమే...."[25] అని పేర్కొన్నాడు. అదే సమయంలో ఆయన, యుద్ధంలో తమ తమ సామ్రాజ్యవాద బూర్జువావర్గం పక్షాన నిలిచిన వివిధ ఇంటర్నేషనల్ సభ్యపార్టీల సోషల్ ఛావనిజాన్ని కూడా ఖండించాడు.

1914 నవంబర్ 1న ఆర్.ఎస్.డి.ఎల్.పి. కేంద్రకమిటీ లెనిన్ నాయకత్వాన, 'సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాల'న్న పిలుపునిస్తూ యుద్ధంపైన ఒక కార్యక్రమాన్ని విడుదల చేసింది; అవమానకరమైన దివాళాకోరుతనానికి గురైన రెండవ ఇంటర్నేషనల్ స్థానే మూడవ ఇంటర్నేషనల్ ఏర్పాటుకు పిలుపునిచ్చింది. అదేసమయంలో లెనిన్, 1915 నుండి జిమ్మర్‌వాల్డ్ సమావేశాల చుట్టూతా సమీకృతం కావడం ప్రారంభించిన అంతర్జాతీయ సోషల్ డెమోక్రసీలోని యుద్ధవ్యతిరేక శక్తులకు మార్గదర్శకత్వాన్ని అందించడానికి శాయశక్తులా కృషిచేసాడు. అందుకుగానూ ఆయన, రెండవ ఇంటర్నేషనల్ నాయకులు ఆ సమస్యపైన సృష్టించిన గందరగోళపు గుట్టను తొలగించడం కోసం అపారమైన సైద్ధాంతిక కృషిని చేయవలసి వచ్చింది.

ఈ కృషికి సంబంధించి ఆయన మొదటి రచన 'సోషలిజం-యుద్ధం' (యుద్ధం పట్ల ఆర్.ఎస్.డి.ఎల్.పి. వైఖరి). 1915 సెప్టెంబర్‌లో జరిగిన మొదటి జిమ్మర్‌వాల్డ్ సమావేశం ప్రతినిధులకు పంచడంకోసమని ఆయన ఆ చిన్న పుస్తకాన్ని జినోవ్‌యెవ్‌తో కలసి రచించాడు. ఆ పుస్తకం యుద్ధానికి సంబంధించిన సోషలిస్టు సూత్రాలను వివరిస్తూ, విప్లవకర సోషల్ డెమోక్రాట్లు రష్యాలోనూ అంతర్జాతీయ స్థాయిలోనూ నెరవేర్చవలసిన కర్తవ్యాలను కూడా స్పష్టంగా పేర్కొన్నది. అందులో ఆయన 'కాట్స్కీయిజం'కు వ్యతిరేకంగానూ, వారు యుద్ధాన్ని గురించిన మార్క్స్, ఎంగెల్స్‌ల బోధనలకు వక్ర వ్యాఖ్యానాలు చేయడానికి వ్యతిరేకంగానూ సునిశితమైన దాడిని ప్రారంభించాడు.

## సామ్రాజ్యవాద విశ్లేషణ

1916లో లెనిన్ రాసిన గొప్ప గ్రంథం, 'సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానపు

అత్యున్నత దశ' వెలువడింది. మార్క్సిస్టు సిద్ధాంతానికి అది ప్రముఖమైన చేర్పు. అది, ప్రపంచ ప్రజానీకం సామ్రాజ్యవాదపు ఆర్థిక రాజకీయ అంతస్సారాన్ని అర్థం చేసుకోగలగడానికి దోహదపడింది. ఆ గ్రంథం, ప్రత్యేకించి ఆ సమయంలో పరమ అవసరం. ఎందువలనంటే, లెనిన్ చెప్పినట్లు, "ఈ దృగంశపు ఆర్థిక మూలాలను అర్థం చేసుకోనట్లయితే, దాని రాజకీయ, సామాజిక ప్రాముఖ్యతను మదింపు వేయకపోయినట్లయితే కమ్యూనిస్టు ఉద్యమం యొక్క ఏ ఒక్క సమస్యనైనాగానీ, రానున్న సామాజిక విప్లవం యొక్క ఏ ఒక్కసమస్యనైనా గానీ పరిష్కరించే దిశగా ఒక్క అడుగైనా వేయజాలం."[26] ఈ గ్రంథం కాట్స్కీయిజాన్నీ, 1915లో వెలువడిన కాట్స్కీ పుస్తకం 'నేషనల్ స్టేట్, ఇంపీరియలిస్ట్ స్టేట్ అండ్ యూనియన్ ఆఫ్ స్టేట్స్'లో చెప్పిన మార్క్సిస్టు వ్యతిరేక సిద్ధాంతాలనూ బట్టబయలు చేసింది. కాట్స్కీ ఆ పుస్తకంలో, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 'అధి సామ్రాజ్యవాదం' (ultra-imperialism) అనే దశలోకి ప్రవేశిస్తున్నదనే విషయాన్ని ముందుచూపుతో దర్శించడం సాధ్యమేనని వాదించాడు. అతడు చెప్పిన 'అధి సామ్రాజ్యవాద' దశలో గొప్ప సామ్రాజ్యవాద శక్తులూ, గొప్ప అంతర్జాతీయ కార్టెళ్ళూ ప్రపంచ విభజనను స్థిరపరుస్తాయి (stabilise), తద్వారా అవి యుద్ధప్రమాదాన్ని నిర్మూలిస్తాయి. ఈ వాదన, నేటి గ్లోబలైజేషన్ గురించిన అలాంటి కొన్ని వాదనలవలెనే ఘోరమైన తప్పని ఇరవైయ్యవ శతాబ్దంలోని ఘటనలు రుజువు చేసాయి. అత్యంత సుప్రసిద్ధుడైన మార్క్సిస్టు సిద్ధాంతవేత్తగా ఆనాడు కాట్స్కీకి వుండిన పలుకుబడిని దృష్టిలో వుంచుకుంటే, అతడి భావాలను ఖండించడం కోసం లెనిన్ గ్రంథం ఆనాడు పరమ అవసరం.

## *మార్క్సిజం - జాతుల సమస్య*

ఈలోగా రష్యాలో 1912-1914 మధ్యకాలంలో ఒక నూతన విప్లవ పరిస్థితి వృద్ధిచెందసాగింది. చట్టబద్దమైన పనిని, చట్ట విరుద్ధమైన (రహస్య) పనితో సమర్థవంతంగా మేళవింపజేయడం ద్వారా పార్టీ, సకల రూపాలలోని చట్టబద్ద ఉద్యమంపైనా నాయకత్వాన్ని సంపాదించగలిగింది, చట్టబద్దంగా అస్థిత్వంలో వున్న సంస్థలను విప్లవ కృషికి స్థావరాలుగా మార్చింది.

ఈ కాలంలో, రష్యాలోని సరిహద్దు ప్రాంతాలలోని విప్లవోద్యమంజాతుల సమస్యపైన స్పష్టమైన కార్యక్రమాన్ని డిమాండు చేసింది. ఆర్.ఎస్.డి.ఎల్.పి. తన1903 కాంగ్రెస్‌లోనే, లెనిన్ పట్టుబట్టడంతో, జాతుల స్వయం నిర్ణయాధికారాన్ని గుర్తించే ఒక నిబంధనను (clause) తన కార్యక్రమంలో చేర్చింది. ఈ విస్పష్టమైన వైఖరికి వెనుకనున్న సైద్ధాంతిక అవగాహననూ, రష్యాలో దానిని ఆచరణాత్మకంగా అమలు చేయడాన్నీ ఆ కాలంలో ఆ సమస్యపై వచ్చిన మూడు వ్యాసాలు తెలియజేసాయి: 1) 1913 జనవరిలో స్టాలిన్ రచించిన 'మార్క్సిజం-జాతుల సమస్య; 2) 1913 అక్టోబర్-డిసెంబర్ లో లెనిన్ రచించిన 'జాతుల సమస్యపై విమర్శనాత్మక వ్యాఖ్యలు'; 3) 1914 ఫిబ్రవరి-మే లో వెలువడిన లెనిన్ వ్యాసం 'జాతుల స్వయం నిర్ణయాధికార హక్కు'.

మార్క్స్, ఎంగెల్స్‌ల కాలం నుండి యీ సమస్యపైన జరిగిన సైద్ధాంతిక పురోగతికి





యీ రచనలు ప్రాతినిధ్యం వహించాయి. 1916లో వెలువడిన 'సోషలిస్టు విప్లవం-జాతుల స్వయం నిర్ణయాధికార హక్కు (థీసిస్)'లో లెనిన్ వాటిని మరింతగా అభివృద్ధి పరచాడు. అందులో ఆయన సామ్రాజ్యవాదం పట్ల గల సుస్పష్టమైన అవగాహన వెలుగులో ఆ సమస్యపైన వివరమైన సైద్ధాంతిక చర్చ చేసాడు.

## *రష్యాలో ఫిబ్రవరి బూర్జువా విప్లవం*

యుద్ధం బద్దలు కావడంతో విప్లవ పరిస్థితి మరింతగా పరిపక్వమయ్యింది. బోల్షివిక్కులు యుద్ధానికి వ్యతిరేకంగానూ, జారు రాచరికాన్ని కూలదోయాలని కోరుతూనూ కార్మికులలో విస్తృతంగా ప్రచారం సాగించారు. సైన్యంలోనూ నౌకాదళంలోనూ, యుద్ధరంగంలోనూ వెనుక తట్టులోనూ విప్లవ కేంద్రకాలు (nuclei) ఏర్పాటు చేయబడ్డాయి, యుద్ధానికి వ్యతిరేకంగా కరపత్రాలు పంచబడ్డాయి. యుద్ధం సాగిస్తున్న సేనలలోని సైనికుల మధ్య సౌహార్ద్రత గురించి పార్టీ విస్తృతంగా ప్రచారం సాగించిన పిమ్మట, యుద్ధ రంగంలో 1915, 1916 లలో సైనిక యూనిట్లు దాడికి నిరాకరించే సంఘటనలు పెరగసాగాయి. బూర్జువావర్గమూ, భూస్వాములూ యుద్ధం నుండి లాభాల పంట పండించుకోసాగారు. కాగా కార్మికులు, రైతులు పెరుగుతుండిన కడగండ్లతో బాధలకు గురయ్యారు. లక్షలాది మంది ప్రత్యక్షంగా గాయపడి లేదా యుద్ధ పరిస్థితులలో ప్రబలిన అంటువ్యాధుల మూలంగా మరణించారు. ప్రత్యేకించి1917 జనవరి, ఫిబ్రవరి మాసాలలో పరిస్థితి తీవ్రమైంది, జారు ప్రభుత్వ వ్యతిరేక ద్వేషమూ, ఆగ్రహమూ సర్వత్రా వ్యాపించిపోయాయి.

చివరికి, రష్యన్ సామ్రాజ్యవాద బూర్జువావర్గం సైతమూ జారుతో విసిగిపోయింది. రస్పూతిన్ వంటి దాని సలహాదారులు జర్మనీతో విడిగా ఒక శాంతి ఒప్పందం కోసం ప్రయత్నించసాగారు. బ్రిటీషు, ఫ్రెంచి ప్రభుత్వాల సహకారంతో వారు కూడా రాజగృహ కుట్ర ద్వారా జారును తొలగించాలని పథకాలు వేయసాగారు. అయితే ప్రజలే ముందుగా రంగంలోకి దిగారు. 1917 జనవరి నుండి మాస్కో, పెట్రోగ్రాడ్, బాకూ తదితర పారిశ్రామిక కేంద్రాలలో బలమైన విప్లవకర సమ్మె ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. బోల్షివిక్కులు సార్వత్రిక సమ్మెకు అనుకూలంగా పెద్ద పెద్ద బహిరంగ ప్రదర్శనలు నిర్వహించారు. సమ్మె ఉద్యమం ఊపందుకుంటుండగా, మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినం నాడు ఆకలి, యుద్ధం, జారు రాచరికాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరపవలసిందిగా బోల్షివిక్కులు మహిళలకు పిలుపునిచ్చారు. కార్మికులు సమ్మెలతో కార్మిక శ్రామిక మహిళలకు మద్దతుగా నిలిచారు. మార్చి 11 నాటికి సమ్మెలు, ప్రదర్శనలు సాయుధ తిరుగుబాటు స్వభావాన్ని సంతరించుకున్నాయి. కేంద్రకమిటీ బ్యూరో మార్చి 11న జారును కూలదోసి, తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని ఏర్పరచడంకోసమై సాయుధ తిరుగుబాటును కొనసాగించవలసిందిగా పిలుపునిచ్చింది. మార్చి 12న 60,000 మంది సైనికులు విప్లవం పక్షానచేరి, పోలీసులతో పోరాడారు, జారును కూలదోయడానికి కార్మికులకు సహాయం చేసారు. ఈ వార్త వ్యాప్తిచెందడంతోనే ఎక్కడికక్కడ కార్మికులు, సైనికులు జారు అధికారులను కూలదోయడం ప్రారంభించారు. ఫిబ్రవరి బూర్జువా ప్రజాస్వామిక విప్లవం విజయవంతమైంది.

## వామపక్ష కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పోరాటం

ఈ దశ మొదట్లో, రష్యాలో చారిత్రాత్మకమైన విజయాన్ని సాధించినప్పటికీ, కార్మికవర్గ నియంతృత్వాన్ని స్థిరపరచి, సంఘటితపరచవలసిన కీలక కర్తవ్యం మిగిలే వుండింది. రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవడం పూర్తయ్యేసరికి, మొదటి ప్రపంచ యుద్ధం యింకా పూర్తిస్థాయిలో సాగుతూనే వుండింది, రష్యా ఆ యుద్ధంలో భాగస్వామిగానే వుండింది. రష్యా ఆర్థిక వ్యవస్థ మొత్తంగా కుప్పకూలి పోయింది, పరిశ్రమలు మూతపడ్డాయి, నిరుద్యోగం విపరీతంగా ప్రబలిపోయింది, తిండి, బట్ట తదితర నిత్యజీవితావసర వస్తువులకు విపరీతమైన కొరత ఏర్పడింది.

కొత్తగా ఏర్పడిన సోవియట్ రిపబ్లిక్ తన శక్తులను సంఘటిత పరచుకోవడానికిగానూ కొంత ఊపిరి పీల్చుకునే అవకాశం కలగాలంటే ముందుగా శాంతి అవసరం. బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాలు సోవియట్ శాంతి డిక్రీ ప్రతిపాదించిన తాత్కాలిక యుద్ధ విరమణ ఒప్పందాన్ని అంగీకరించ నిరాకరించాయి. అందువలన, జర్మనీతో విడిగా శాంతి చర్చలు ప్రారంభమయ్యాయి. 1917 డిసెంబర్ 5న తాత్కాలిక యుద్ధ విరమణ ఒప్పందంపై సంతకాలు జరిగాయి, శాంతి ఒప్పందం కోసమై చర్చలు కొనసాగాయి. మెన్షివిక్కులు, సోషలిస్టు రివల్యూషనరీలతో సహా విప్లవాన్ని వ్యతిరేకించే వారంతా జర్మనీతో యుద్ధంలో సోవియట్ అధికారం కూలిపోతుందని ఆశిస్తుండినందున, యీ శాంతి చర్చలను తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్రకమిటీలో సైతం, ట్రాట్స్కీ నాయకత్వాన వుండిన ఒక ధోరణి, జర్మనీలో విప్లవానికి సహాయం చేయడమనే సాకుతో యుద్ధాన్ని కొనసాగించాలని కోరుకున్నది. ట్రాట్స్కీ, లెనిన్ నాయకత్వానికి వ్యతిరేకంగా బుఖారిన్ తదితరులతో కలసి 'వామపక్ష కమ్యూనిస్టుల' కూటమిని ఏర్పాటు చేసాడు. నిజానికి, ట్రాట్స్కీ తన చర్చలు జరిపే ప్రతినిధి హోదాతో శాంతి చర్చలను విఫలం చేయగా, తిరిగి యుద్ధం ప్రారంభమైంది. అయితే కొద్దిరోజులలోనే లెనిన్, స్టాలిన్‌ల నాయకత్వంలోని కేంద్రకమిటీ, శాంతికి జర్మనీ విధించు షరతులను అంగీకరించాలన్న నిర్ణయాన్ని తీసుకోవడంతో, 1918 ఫిబ్రవరి 23న బ్రెస్ట్-లితోవ్‌స్క్ సంధిపై సంతకాలు జరిగాయి. ఈ సమస్యపైన విబేధాలు ఎంత తీవ్రమైనవంటే, లెనిన్, రెండు వారాలలోనే 1918 మార్చిలో ఏడవ కాంగ్రెస్‌కు - ఆరవ కాంగ్రెస్ జరిగి ఏడునెలలు గడవక ముందే - పిలుపునివ్వవలసి వచ్చింది. ఆ కాంగ్రెస్ బ్రెస్ట్-లితోవ్‌స్క్ సంధిని ఆమోదించింది. దానికి అనుకూలంగా 30 ఓట్లు, వ్యతిరేకంగా 12 ఓట్లు రాగా, నలుగురు ఓటింగ్‌లో పాల్గొలేదు. ఈ శాంతి, శత్రువు స్పష్టంగా ఆధిక్యతను కలిగి వున్నప్పుడు సరియైన క్రమపద్ధతిలో రిట్రీట్ కావడమనే లెనినిస్ట్ ఎత్తుగడలకు మంచి ఉదాహరణ.

ఈ తొలి కొద్ది నెలల కాలంలో సోవియట్ ప్రభుత్వం, జర్మనీతో శాంతిని సాధించడమేగాక, బూర్జువా రాజ్య యంత్రాంగాన్ని ధ్వంసం చేశింది, కీలకమైన పరిశ్రమలన్నింటినీ స్వాధీనం చేసుకుంది, 40 కోట్ల ఎకరాల భూమిని రైతాంగానికి పంచింది. 'దోచుకునేవాళ్ళను దోచుకోవడం' పూర్తిచేసాక బోల్షివిక్కులు యిక సోషలిస్టు నిర్మాణమనే నూతన దశకు వెళ్ళారు. ఈ దశకు సంబంధించిన కర్తవ్యాలను లెనిన్





కాన్ఫరెన్స్ పంథాననుసరించి బోల్షివిక్కులు ఆ తదుపరి నెలలలో చురుగ్గా పనిచేసారు. తమ పంథా సరయినదని కార్మిక ప్రజారాశులనూ, సైనికులనూ, రైతాంగాన్నీ అంగీకరింపజేయడం కోసం కృషి చేసారు. పదేళ్ళ అంతరాయం తరువాత పార్టీ ఆరవ కాంగ్రెస్ కూడా 1917 ఆగస్టులోనే జరిగింది. తాత్కాలిక ప్రభుత్వపు దాడి ప్రమాదం వున్నందున కాంగ్రెస్‌ను పెట్రోగ్రాడ్‌లో రహస్యంగా, లెనిన్ హాజరు కాకుండానే, జరపవలసి వచ్చింది. స్టాలిన్ ప్రధాన రాజకీయ నివేదికలను సమర్పించాడు. ఆ నివేదికలు సాయుధ తిరుగుబాటుకు సన్నాహాలు జరపాలని పిలుపునిచ్చాయి. కాంగ్రెస్, పార్టీ సంస్థలన్నింటినీ కేంద్రీకృత ప్రజాస్వామికం ప్రాతిపదికపైన నిర్మించాలని పేర్కొన్న నూతన నిబంధనావళిని కూడా ఆమోదించింది. కాంగ్రెస్, ట్రాట్స్కీ నాయకత్వంలోని గ్రూపును పార్టీలోకి చేర్చుకుంది.

కాంగ్రెస్ జరిగిన వెంటనే రష్యా సైన్యాధ్యక్షుడైన జనరల్ కొర్నిలోవ్ బోల్షివిక్కులను, సోవియట్లను అణచివేయడంకోసమై సైనిక తిరుగుబాటుకు పాల్పడ్డాడు. అయితే, చాలా డివిజన్లలోని సైనికులు బోల్షివిక్కుల వైఖరిని అంగీకరించి అతడి ఆజ్ఞలను మన్నించక తిరగబడ్డారు. ఆ తిరుగుబాటు విఫలమైంది. ఈ సైనిక తిరుగుబాటు వైఫల్యంతో, ప్రజారాశులు తమ తక్షణ డిమాండ్లైన శాంతి, భూమి, రొట్టెలను సాధించుకోవడానికి బోల్షివిక్కులు, సోవియట్లు మాత్రమే హామీ అని గుర్తించారు. సోవియట్ల బోల్షివీకరణ వేగంగా సాగింది. విప్లవ వెల్లువ పోటెత్తసాగింది. పార్టీ సాయుధ తిరుగుబాటుకు సన్నాహాలను ప్రారంభించింది.

## రాజ్యం - విప్లవం

ఈ కాలంలో, భద్రతాపరమైన కారణాల రీత్యా లెనిన్ ప్రధాన యుద్ధ రంగానికి దూరంగా ఫిన్లాండ్‌లో వుండవలసి వచ్చింది. ఈ కాలంలో ఆయన తన 'రాజ్యం-విప్లవం' గ్రంథ రచన పూర్తిచేసాడు. అది రాజ్యం అనే సమస్యపైన మార్క్స్, ఎంగెల్స్‌ల బోధనలను పరిరక్షించింది, అభివృద్ధిపరచింది. ప్రత్యేకించి, కాట్స్కీవంటి అవకాశవాదులు ఆ సమస్యపై చేసిన వక్ర భాష్యాలను బట్టబయలు చేసినందువలన ఆ లెనిన్ రచనకు ఆనాడు అంతర్జాతీయ స్థాయిలో అపారమైన సైద్ధాంతిక, ఆచరణాత్మక ప్రాముఖ్యత వుండింది. ఎందువలనంటే, లెనిన్ ఆనాడే స్పష్టంగా దర్శించగలిగినట్లూ, రష్యా బూర్జువా విప్లవాన్ని "సామ్రాజ్యవాద యుద్ధం కారణంగా సంభవిస్తున్న కార్మికవర్గ సోషలిస్టు విప్లవాల గొలుసులోని ఒక లింకుగా మాత్రమే అర్థం చేసుకోగలం. అందువలన, సోషలిస్టు కార్మికవర్గ విప్లవానికి రాజ్యంతో వున్న సంబంధం ఆచరణాత్మకమైన రాజకీయ ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నది. అంతేకాదు, నేటి అత్యంత తక్షణ సమస్యయైన, పెట్టుబడిదారీ క్రూరపాలన నుండి విముక్తం కావడానికి తక్షణమే ప్రజారాశులు ఏమి చేయవలసి వున్నది అనే విషయాన్ని వారికి వివరించడమనే సమస్య కూడా ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నది."[27]

విప్లవ వెల్లువ పోటెత్తుతుండడం వెనిన్ 1917 అక్టోబర్ 20న తిరిగి పెట్రోగ్రాడ్‌కు వచ్చాడు. ఆయన వచ్చినాక మూడు రోజులలోనే జరిగిన చారిత్రాత్మక కేంద్రకమిటీ సమావేశం, కొద్దిరోజులలోనే సాయుధ తిరుగుబాటును ప్రారంభించాలని నిర్ణయించింది.

వెంటనే దేశంలోని అన్ని ప్రాంతాలకూ, ప్రత్యేకించి సైనిక యూనిట్లకు ప్రతినిధులు పంపబడ్డారు. ఈ తిరుగుబాటు పథకం గురించి తెలుసుకున్న కెరెన్‌స్కీ ప్రభుత్వం 1917 నవంబర్ 6న రెండవ అఖిల రష్యా సోవియట్ల కాంగ్రెస్ జరగనుండగా, బోల్షివిక్కులపైన దాడిని ప్రారంభించింది. రెడ్ గార్డులు, సైన్యంలోని విప్లవకర యూనిట్లు ఆ దాడిని తిప్పికొట్టాయి. 1917 నవంబర్ 7న రాజ్యాధికారం సోవియట్ల చేతుల్లోకి వచ్చింది.

వెంటనే ఆ మరునాడే సోవియట్ల కాంగ్రెస్ శాంతి, భూమి సమస్యలపై డిక్రీలను (శాసనాలను) జారీ చేసింది. అది మొట్టమొదటి సోవియట్ ప్రభుత్వాన్ని- ప్రజా కమిస్సార్ల కౌన్సిల్‌ను- ఏర్పాటు చేసింది. ఆ కౌన్సిల్ లెనిన్‌ని తమ ప్రథమాధ్యక్షునిగా ఎన్నుకుంది. మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవం కార్మికవర్గ నియంతృత్వాన్ని నెలకొల్పింది.

ఈ కొద్దికాలంలో (1905-1917) మార్క్సిస్టు సిద్ధాంతం యీ విధంగా సకల రంగాలలోనూ బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించింది; అది మార్క్సిజం-లెనినిజం అనే దశకు పురోగమించింది. ఆ మార్క్సిజం-లెనినిజం మార్గదర్శకత్వంలో మొట్టమొదటి విప్లవకర కార్మికవర్గ రాజ్యం ఆవిర్భవించింది.





ఏడవ అధ్యాయం

# నాలుగవ దశ : 1917 – 1949

## *చారిత్రాత్మకమైన పురోగతి సాగిన కాలం*

ఈ దశలో మార్క్సిజం వివిధ రకాల సవాళ్ళను ఎదుర్కొంది. నిజానికి అది దాదాపుగా యీ దశ పొడవునా నిజానికి బూర్జువా సేనలకు వ్యతిరేకంగా యుద్ధం సాగించవలసి వచ్చింది. సామ్రాజ్యవాదం, మొట్టమొదటి సోషలిస్టు దేశాన్ని కాలరాచివేయాలని పదే పదే ప్రయత్నించింది. అది, కమ్యూనిస్టు ఉద్యమంలో వుండిన తన రకరకాల తైనాతీల సహాయంతో ఆ ఉద్యమాన్ని పెడదోవ పట్టించి నాశనం చేయాలని కూడా ప్రయత్నించింది. అయితే, శక్తివంతుడైన యీ శత్రువు సకల విధాలా ప్రయత్నించినప్పటికీ కూడా, మార్క్సిజం-లెనినిజం యీ దశలో ముందంగలు వేసి చారిత్రాత్మకమైన పురోగతిని సాధించింది. అది, సాపేక్షికంగా వెనుకబడిన ఒక దేశంలో సోషలిజాన్ని నిర్మించే క్రమాన్ని ప్రారంభించింది; సామ్రాజ్యవాద యుద్ధంలో అది సరైన ఎత్తుగడలను అనుసరించి యుద్ధాన్ని కార్మికవర్గానికి అనుకూలంగా వుపయోగించుకుంది; వలసలు, అర్ధవలసలలోని జాతీయ విముక్తి పోరాటాల వెల్లువకు మార్గదర్శకత్వాన్ని అందించి, ఆ దేశాలకు అనువైన సరైన వ్యూహం, ఎత్తుగడలను రూపొందించింది; పలు దేశాలలో అది విజయాన్ని సాధించి, తద్వారా మానవాళిలో మూడవ వంతుతో సోషలిస్టు శిబిరాన్ని ఏర్పాటు చేసింది. మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతం ప్రతిష్టంభనకు (stagnation) గురికాకుండడంవల్లనే యీ విజయాలు సాధ్యమయ్యాయి. లెనిన్ త్వరగానే మరణించినప్పటికీ, కార్మికవర్గ మహోపాధ్యాయులు స్టాలిన్, మావోల చేతుల్లో మార్క్సిజం-లెనినిజం, నూతన సమస్యలన్నింటినీ పరిష్కరించే క్రమంలో అభివృద్ధి చెందడం కొనసాగింది. పైగా, మార్క్సిజం-లెనినిజం భవిష్యత్తులో మరొక నూతన దశకు అభివృద్ధి చెందడానికి పునాదులు యీ దశలోనే పడ్డాయి.

ఈ దశ, ప్రపంచ పెట్టుబడిదారీ విధానం నిరంతరాయమైన తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్న కాలం కూడా. ఈ దశ ప్రారంభమయ్యేటప్పటికి, అది వినాశకర సామ్రాజ్యవాద యుద్ధంలో యింకా చిక్కుకుపోయే వుండింది; యీ దశ ముగియడానికి ముందు మరింత వినాశకరమైన ప్రపంచ యుద్ధం దాని పునాదులనే కుదిపివేసింది; ఆ యుద్ధాల నడుమ అది అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో పడి మానవాళికి ఫాసిజం అనే మృత్యుపాశాన్ని (scourge) ప్రసాదించింది. పెట్టుబడిదారీ విధానానికి సంబంధించినంతవరకూ యీ దశ, ఒక రచయిత పేర్కొన్నట్లూ 'మహా విపత్కర యుగం'.

పేర్కొంది. అది "సకల దేశాల కార్మికులూ కార్మికవర్గ నియంతృత్వం కోసం, ప్రపంచ వ్యాప్తంగా సోవియట్ల విజయం కోసం పోరాడాలని పిలుపునిస్తూ, సకల దేశాల కార్మికుల కోసం ఒక ప్రణాళికను ఆమోదించింది."[28] కాంగ్రెస్ వెంటనే కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ కార్యనిర్వాహక కమిటీని (ఇ.సి.సి.ఐ.) కూడా ఏర్పాటు చేసింది.

కాంగ్రెస్ కోసం జరిపిన గొప్ప సన్నాహక కృషి కారణంగానూ, అక్టోబరు విప్లవ విజయం ప్రపంచ వ్యాప్తంగా కలుగజేసిన ఉత్తేజం కారణంగానూ 1920 జూలైలో జరిగిన మూడవ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ రెండవ కాంగ్రెస్ 21 దేశాల ప్రతినిధులతో గొప్పగా విజయవంతమైంది. ప్రత్యేకించి, యీ కాంగ్రెస్‌కు సంబంధించి లెనిన్ మార్క్సిస్టు సిద్ధాంతం విషయంలో గొప్ప చేర్పులను చేసాడు. కమ్యూనిస్టు పార్టీ లెనిన్, వ్యూహం, ఎత్తుగడలకు సంబంధించిన ఒక గైడు (handbook) లాగా రూపొందించాలని భావించి లెనిన్ రచించిన '"వామపక్ష" కమ్యూనిజం-ఒక బాల్యారిష్టం' అనే పుస్తకాన్ని కాంగ్రెస్ ప్రతినిధులకు పంచారు. ఆ పుస్తకంలో ఆయన ఇంటర్నేషనల్‌లో చేరిన చాలా పార్టీలలో ఆనాడు వ్యాపించి వున్న 'వామపక్ష' పొరపాట్లను సరిదిద్దడంపైన కేంద్రీకరించాడు. కాంగ్రెస్ ఆమోదించిన 'జాతుల వలసల సమస్యపై థీసిస్'ను కూడా లెనిన్ రాసాడు. అది, ఆనాడు అన్ని వలసలలోనూ, అర్ధవలసలలోనూ వూపునందుకుంటుండిన జాతీయ విముక్తి పోరాటాలను అర్ధం చేసుకుని, నాయకత్వం వహించడానికి సంబంధించిన మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతానికి పునాదులను వేసిన చారిత్రాత్మకమైన డాక్యుమెంటు. వీటికి తోడు లెనిన్, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మౌలిక కర్తవ్యాలను రూపొందించాడు, కాంగ్రెస్ ఆమోదించిన వ్యవసాయక సమస్య-థీసిస్‌ను తయారుచేసాడు. కాంగ్రెస్, కార్మికవర్గ విప్లవంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర గురించీ, ట్రేడ్ యూనియన్ ఉద్యమం గురించీ, కమ్యూనిస్టు పార్టీలు - పార్లమెంటు అనే సమస్య గురించీ థీసిస్‌లనూ, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నిబంధనావళినీ, ప్రవేశానికి షరతులనూ కూడా ఆమోదించింది. సిద్ధాంతపరమైన యీ సూత్రీకరణలేగాక, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ తన కార్యనిర్వాహక కమిటీ ద్వారా వివిధ సభ్యదేశాలలోని పార్టీలకు, ఉద్యమాలకు మార్గదర్శకత్వాన్ని అందించడంలో ప్రముఖమైన పాత్రను నిర్వహించనారంభించింది. ప్రత్యేకించి అది, 1923 వరకూ కొనసాగిన పెట్టుబడిదారీ దేశాలలోని యుద్ధానంతర విప్లవ పరిస్థితిని సద్వినియోగం చేసుకోవడం కోసం శాయశక్తులా కృషి చేసింది. అయితే, ప్రధానంగా రెండవ ఇంటర్నేషనల్ సోషల్ డెమోక్రాట్ల విద్రోహం వలనా, ఆ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలలోని సిద్ధాంతపరమైన, నిర్మాణపరమైన బలహీనతల వలనా విప్లవం మరే యితర పెట్టుబడిదారీ దేశంలోనూ విజయవంతంగా పరిపూర్తి కాజాలకపోయింది.

## *ఎన్.ఇ.పి., ట్రాట్స్కీటు ప్రతిపక్షం*

1921 నుండి రష్యాలో పరిస్థితి మరొక మలుపు తిరిగింది. విదేశీ, స్వదేశీ ప్రతీఘాతుకులకు వ్యతిరేకంగా యుద్ధంలో పూర్తి విజయాన్ని సాధించిన తరువాత, యిక ఆర్థిక పునరుద్ధరణ కోసం శాంతియుత కృషిని సాధించడమన్న కర్తవ్యాన్ని చేపట్టవలసి వుండింది. అందుకుగానూ యుద్ధకాల కమ్యూనిజం నుండి నూతన ఆర్థిక విధానానికి





1918 ఏప్రిల్‌లో తన 'సోవియట్ ప్రభుత్వపు తక్షణ కర్తవ్యాలు' అన్న రచనలో పేర్కొన్నాడు. ఆయన ఖచ్చితమైన, సార్వత్రికమైన గణనకూ (accounting), మొత్తం ఉత్పత్తి, పంపిణీలపై నియంత్రణకూ, శ్రమ ఉత్పాదకతను పెంపొందింపజేయడానికీ, సోషలిస్టు పోటీకీ (emulation) పిలుపునిచ్చాడు. 1918 మేలో ఆయన '"వామపక్ష" బాల్య చాపల్యం, పెటీబూర్జువా మనస్తత్వం' అనే వ్యాసం రాసాడు. అందులో ఆయన, శాంతి, సోషలిస్టు నిర్మాణ కర్తవ్యాలకు సంబంధించిన 'వామపక్ష కమ్యూనిస్టుల' వామపక్ష పదాడంబరాన్ని బట్టబయలు చేసాడు. 'సోషలిస్టు మాతృభూమి' రక్షణ ఏ విధంగా కార్మికవర్గ అంతర్జాతీయతా ప్రయోజనాలకు పూర్తిగా అనుగుణమైనదో వివరించాడు.

## *యుద్ధకాల కమ్యూనిజం*

బ్రెస్ట్-లితోవ్‌స్క్ శాంతితో లభించిన వెసులుబాటు ఎంతోకాలం నిలవలేదు. 1918 ద్వితీయార్ధభాగంలో బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, అమెరికాలు ప్రత్యక్ష మిలిటరీ జోక్యానికీ, దేశంలోని ప్రతీఘాతుకులకు సహాయం అందించడం ద్వారా పరోక్ష జోక్యానికీ పాల్పడ్డాయి. వివిధ ప్రతీఘాతుక తెల్ల సేనలకు వారు ఆర్థిక సహాయం అందించారు. బ్రిటీషు, ఫ్రెంచి, అమెరికన్, జపనీస్, పోలిష్, గ్రీకు, రుమేనియన్ సేనలను రష్యా భూభాగంలోకి దించారు కూడా.

నలువైపుల నుండీ జరుగుతుండిన యీ దాడిని ఎదుర్కోవడానికిగానూ సోవియట్ ప్రభుత్వం, మొత్తంగా దేశాన్నంతటినీ శత్రువుతో పోరాడడం కోసం సమీకరించవలసి వచ్చింది. సోవియట్ ప్రభుత్వం 'యుద్ధకాల కమ్యూనిజం' అనే విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రభుత్వం, భారీ పరిశ్రమలతోపాటూ చిన్న, మధ్యతరహా పరిశ్రమలను కూడా స్వాధీనం చేసుకుంది; ఆహార ధాన్యాల వ్యాపారంపైన ప్రభుత్వ గుత్తాధిపత్యాన్ని ప్రకటించి, ఆహారధాన్యాల ప్రైవేటు వ్యాపారాన్ని నిషేధించింది; అది, మిగులును స్వాధీనం చేసుకునే పద్ధతిని ప్రవేశపెట్టింది, ఆ పద్ధతిననుసరించి రైతాంగం ఉత్పత్తిచేసే మిగులునంతటినీ ప్రభుత్వానికి నిర్ణీత ధరలకు అప్పగించాలి; చివరిగా, బూర్జువావర్గానికి శారీరక శ్రమను తప్పనిసరి చేస్తూ అన్ని వర్గాలూ శ్రమలో పాల్గొవాలన్న విధానాన్ని ప్రవేశపెట్టింది, తద్వారా యుద్ధరంగంలోని మరింత ముఖ్య కర్తవ్యాలను నెరవేర్చడం కోసం కార్మికులను విడుదల చేయడం సాధ్యమైంది. ఈ 'యుద్ధకాల కమ్యూనిజం' విధానం, యుద్ధావసరాలను తీర్చే తాత్కాలిక స్వభావం కలిగినది మాత్రమే. అది యుద్ధం కోసం మొత్తం ప్రజలందరినీ సమీకరించడానికి తోడ్పడింది. తద్వారా అది 1920 చివరికల్లా విదేశీ జోక్యందారులందరినీ, స్వదేశీ ప్రతీఘాతుకులందరినీ ఓడించడానికీ, నూతన సోవియట్ రిపబ్లిక్ స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను పరిరక్షించుకోవడానికీ దారితీసింది. ఆనాడు యూరప్‌ను చుట్టేసిన విప్లవ వెల్లువ, సోవియట్ రిపబ్లిక్ పరిరక్షణకు దోహదపడిన మరొక అంశం. దాని ప్రభావం ఎలాంటిదంటే, సామ్రాజ్యవాదులు తమ సొంత సైనికులను, నావికులను ఎర్ర సైన్యానికి వ్యతిరేకంగా యుద్ధానికి నెట్టినట్లయితే బహుశా అది చాలా వరకూ తిరుగుబాటుకు దారితీయవచ్చునని గుర్తించారు.

## ప్రపంచవ్యాప్త విప్లవ సంక్షోభం

మొదటి ప్రపంచ యుద్ధపు చివరి నాటి కాలం ప్రపంచ వ్యాప్తంగా అతి తీవ్రమైన విప్లవ కల్లోలం సాగిన కాలం. అక్టోబరు విప్లవ విజయం పలు దేశాలపైన – మార్క్సిజం ప్రభావం చాలా తక్కువగా వుండిన లేదా అసలుకేలేని దేశాలపైన సైతం – ప్రభావాన్ని చూపింది. రష్యా అనేది ఎక్కడుందనేది కూడా చాలా కొద్దిమందికే తెలిసిన క్యూబాలో పొగాకు కార్మికులు 'సోవియట్ల'ను ఏర్పాటు చేసుకున్నారు. అయినప్పటికీ 1917-19 కాలం 'బోల్షివిక్కు రెండేళ్ళ కాలం'గా ప్రసిద్ధి చెందింది. 1919లో పెకింగ్‌లో విప్లవకర విద్యార్థి ఉద్యమం బద్దలైంది. కొర్డొబా (అర్జెంటీనా)లో విప్లవకర విద్యార్థి ఉద్యమం 1918లోనే బద్దలైంది. అది త్వరలోనే లాటిన్ అమెరికా అంతటా వ్యాపించిపోయి, స్థానిక మార్క్సిస్టు నాయకులూ, పార్టీలూ ఆవిర్భవించడానికి దారితీసింది. 1917లో మెక్సికోలో విప్లవం అత్యంత విప్లవకరమైన దశలోకి ప్రవేశించి, వెంటనే రష్యాలోని విప్లవకారులతో సంబంధాలు పెట్టుకుంది. అక్టోబరు విప్లవం, ఇండోనేషియన్ జాతీయ విముక్తి ఉద్యమపు ప్రధాన ప్రజా సంస్థ అయిన సరేకత్ ఇస్లాంపైన కూడా వెంటనే ప్రభావాన్ని చూపింది.

ప్రధాన యుద్ధరంగస్థలమైన యూరప్ లోతైన విప్లవ సంక్షోభంలో కూరుకుపోయింది. యుద్ధం ఫలితంగా నలుగురు భూస్వామ్య నిరంకుశులు కూలదోయబడ్డారు, నాలుగు గొప్ప సామ్రాజ్యాలు – రష్యన్, జర్మన్, ఆస్ట్రో-హంగేరియన్ (హాబ్స్‌బర్గ్), టర్కిష్ (ఆట్టోమన్) – విచ్ఛిన్నమయ్యాయి. రాజ్య నిర్మాణాలు చిన్నాభిన్నమైపోయి ప్రజారాశులు తిరుగుబాటు చేసే స్థితిలో వున్నారు. యుద్ధం యింకా ముగియకముందే ప్రజా ఆందోళనలు ప్రారంభమయ్యాయి. 1918 జనవరిలో మధ్య యూరప్‌నూ సార్వత్రిక రాజకీయ సమ్మెల వెల్లువ ముంచెత్తింది. 1918 జనవరిలో పెద్ద ఎత్తున రాజకీయ సమ్మెల, యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు వెల్లువ మధ్యయూరప్‌ను ముంచెత్తింది. అది వియన్నాలో ప్రారంభమై, బుడాపెస్ట్, చెక్ ప్రాంతాలాగుండా జర్మనీకి చేరి, ఆడ్రియాటిక్ సముద్రంలో ఆస్ట్రో-హంగేరియన్ నౌకాదళనావికుల తిరుగుబాటుగా పరిణమించింది (culminating). సెప్టెంబర్‌లో బల్గేరియన్ సైనికులు తిరుగుబాటు చేసి రిపబ్లిక్‌ను ప్రకటించి తమ రాజధాని నగరం సోఫియాపైకి పోయారు. అయితే వారు జర్మనీ సహాయంతో నిరాయుధం చేయబడ్డారు. ఇటలీ వ్యతిరేకంగా సాగించిన యుద్ధాలలో నష్టాలకు గురైన పిమ్మట అక్టోబర్‌లో హాబ్స్‌బర్గ్ రాచరికం కుప్పకూలి పోయింది. ఇది పెద్ద ఎత్తున జాతీయ వెల్లువను ప్రారంభించింది, చివరికి పాత సామ్రాజ్యాల శిథిలాలపైన పలు కొత్త రాజ్యాలు – ఫిన్లాండ్, పోలాండ్, చెకొస్లవేకియా, యుగోస్లావియా, ఇస్తోనియా, లిథువేనియా – ఏర్పడడానికి దారితీసింది.

అయితే, జర్మనీ, హంగెరీలలో యీ సంక్షోభం విప్లవానికి దారితీసింది. 1918 నవంబర్‌లో జర్మన్ నావికులు తిరుగుబాటు చేసారు. దీనితో ఆ వెనువెంటనే జర్మనీ అంతటా తిరుగుబాట్ల వెల్లువ వ్యాపించిపోయింది. బెర్లిన్ తదితర నగరాలలో వెంటనే సోవియట్లు ఏర్పడ్డాయి. అయితే అవి, కైజరు తరువాత అధికారం చేపట్టిన సోషల్ డెమోక్రాట్ ప్రభుత్వంచే పునర్వ్యవస్థీకరింపబడిన ప్రతీఘాతుక సేనలతో రెండు వారాలపాటూ వీధి పోరాటాలు సాగించిన పిమ్మట అణచివేయబడ్డాయి. ఈ కాలంలోనే జనవరి 15న





రోజా లక్సెంబర్గ్, కార్ల్ లీబెక్నెఖ్ట్‌లను జర్మన్ వైట్‌గార్డులు హత్యగావించారు. ఆ తరువాత 1919లో బవేరియాలో సోవియట్ రిపబ్లిక్ ఏర్పడింది. అయితే అది కూడా అణచివేయబడింది.

హంగెరీలో కమ్యూనిస్టులు సోషల్ డెమోక్రాట్లతో కలసి 1919 మార్చిలో ప్రభుత్వాన్ని తమ వశం చేసుకున్నారు. అయితే మిత్రకూటమి ప్రభుత్వాలు సైనికంగా తెచ్చిన వత్తిడితో కమ్యూనిస్టులను ప్రభుత్వం నుండి తొలగించారు. కార్మికుల పోరాటాలు కనీసం యింకా మరొక నాలుగేళ్ళపాటూ సాగాయి, కానీ యీ రెండు విప్లవాలు చివరికి విఫలమయ్యాయి.

రెండు సందర్భాలలోనూ, అనుభవరాహిత్యం వలన విప్లవకారుల నుండి పొరపాట్లు జరిగాయి. అయితే యీ వైఫల్యానికి ప్రధాన కారణం సోషల్ డెమోక్రాట్ల విద్రోహమే. ప్రత్యేకించి జర్మనీలో మితవాద సోషల్ డెమోక్రాట్లు ప్రభుత్వ మంత్రులుగా విప్లవంపైన దాడికి నాయకత్వం వహించారు, కాగా, కాట్స్కీ వంటి మధ్యేవాదులు సన్నిహిత సహకారాన్ని అందించారు. మరోవంక కమ్యూనిస్టులకు ఆకాలపు గడ్డు పరిస్థితుల నడుమనుండి కార్మికవర్గాన్ని సమీకరించి, నాయకత్వం వహించగలిగేటంతటి బలం లేకుండింది. హంగెరీలో కమ్యూనిస్టులు సోషల్ డెమోక్రాట్ రివిజనిస్టులతో ఒకే పార్టీగా విలీనం కావడమనే పొరపాటు చేసారు. అది వారి నాయకత్వం వహించే సామర్థ్యాన్ని దెబ్బతీసింది. పైగా వారు అధికారంలో వుండినప్పటికీ భూమి పంపిణీ ద్వారా రైతాంగం మద్దతును సంపాదించుకోలేదు. అలాగే, వారు సోవియట్ ఉదాహరణను అనుసరించి, ఏదిఏమైనా మిత్రరాజ్య మండలితో మైత్రిని ఏర్పరచుకోలేదు.

## మూడవ ఇంటర్నేషనల్ యొక్క సైద్ధాంతిక, రాజకీయ పునాదులు

సోషల్ డెమోక్రాట్ విద్రోహుల సిద్ధాంతవేత్త కాట్స్కీ 1918లో 'కార్మికవర్గ నియంతృత్వం' అనే పుస్తకాన్ని రచించాడు. ఆ పుస్తకంలో అతడు ఒక పద్ధతి ప్రకారం సోవియట్ ప్రభుత్వం మీద దాడిని ప్రారంభించాడు. బోల్షివిక్కులు ప్రతీఘాతుక విప్లవాన్ని అణచివేయడాన్ని, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా నియంతృత్వం అనే రీతిలో వివరించాడు. అప్పటినుండీ అది సోషలిజంపైన సామ్రాజ్యవాద బూర్జువా ప్రచారదాడిలో విస్తృతంగా వాడుకలోకి వచ్చింది. వెంటనే లెనిన్, 1918 అక్టోబర్‌లో కాట్స్కీకి 'కార్మికవర్గ విప్లవం-ద్రోహి కాట్స్కీ' అనే తన గొప్ప రచనలో తగిన విధంగా జవాబిచ్చాడు. అందులో ఆయన, కార్మికవర్గ నియంతృత్వం పరమ అవసరాన్ని సమర్థిస్తూ, బూర్జువా ప్రజాస్వామ్యంకన్నా కార్మికవర్గ నియంతృత్వం యొక్క అపారమైన ఆధిక్యతను పూర్తిగా రుజువు పరిచాడు. ఆ క్రమంలో ఆయన తాను అంతకు ముందు రచించిన 'రాజ్యం-విప్లవం'లో వివరించిన రాజ్యం గురించిన మార్క్సిస్టు అవగాహనను మరింతగా అభివృద్ధిపరచాడు.

రెండవ ఇంటర్నేషనల్ రివిజనిస్టు విద్రోహకర నాయకత్వాన్ని అలా ఎండగట్టడం ద్వారా పాత పార్టీలలోని విప్లవ శక్తులు సమీకరించబడి, పలు పెట్టుబడిదారీ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడ్డాయి. ఈ శక్తులన్నీ 1919 మార్చిలో మూడవ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ కోసం సమావేశమయ్యాయి. కొద్ది వారాలక్రితమే తిరిగి సమావేశమైన రెండవ ఇంటర్నేషనల్‌ను యీకాంగ్రెస్ 'బూర్జువావర్గం చేతులలోని పనిముట్టు'గా

## స్టాలిన్ పొరపాట్లు

సోషలిస్టు నిర్మాణం పట్ల మౌలికంగా సరయిన మార్క్సిస్టు-లెనినిస్టు వైఖరిని చేపట్టడంవల్లనే యీ విజయాలు లభించాయి. అయితే, యీ దశ చివరికి వచ్చేసరికి సి.పి.ఎస్.యు.(బి), స్టాలిన్‌ల అవగాహనలో కొన్ని తప్పుడు ధోరణులు తలెత్తాయి. ప్రత్యేకించి, సోషలిజంలో వర్గాల ఉనికీ, అవి నిర్వహించే పాత్రా, వర్గపోరాటం అనే అంశాలకు సంబంధించి యీ తప్పుడు ధోరణులు వ్యక్తమయ్యాయి. అందువల్లనే, 1936 నవంబర్‌లో ఆమోదించబడిన యు.ఎస్.ఎస్.ఆర్. రాజ్యాంగం "సమాజంలో యిక వైషమ్యపూరితమైన వర్గాలు లేవు అనే వాస్తవం నుండి"[32] అని పేర్కొంటూ సాగింది. 1939 మార్చిలో జరిగిన పార్టీ పద్దెనిమిదవ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో స్టాలిన్, "సోవియట్ సమాజంలో వైషమ్యపూరితమైన వర్గాలు, శత్రువర్గాలు యికలేవనేదే; దోపిడీచేసే వర్గాలు నిర్మూలించబడ్డాయనేదే దానిని ఏ పెట్టుబడిదారీ దేశం కన్నా కూడా విలక్షణమైనదిగాచేసే లక్షణం . . . . దోపిడీ భారం నుండి విముక్తమైన సోవియట్ సమాజం అలాంటి వైషమ్యాలను ఎరగదు, వర్గసంఘర్షణలు లేని, కార్మికులు, రైతులు, మేధావుల మధ్య మైత్రీపూర్వక సహకారం అక్కడ కనబడుతుంది."[33] ఇది, సోషలిస్టు దశ పొడవునా వర్గపోరాటం కొనసాగుతుంటుందన్న మార్క్సిస్టు-లెనినిస్టు అవగాహనకు వ్యతిరేకమైన తప్పుడు వైఖరి.

నిజానికి యీ దశ పొడవునా పార్టీ, బూర్జువా, కులక్కుల దృక్పథానికి ప్రాతినిధ్యం వహించే వివిధ ఫాక్షన్లకు, గ్రూపులకు వ్యతిరేకంగా వర్గపోరాటాన్ని సాగిస్తూనే వుండింది. ఈ విధంగా ట్రాట్స్కైట్లు ప్రతిపక్షానికి వ్యతిరేకంగా జరిపిన సుదీర్ఘ పోరాటం తరువాత, 1927లో ట్రాట్స్కీ, జినోవియేవ్‌లు పార్టీ నుండి బహిష్కరింపబడ్డారు. బుఖారిన్-రైకోవ్ ముఠాకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, వారు విదేశీ గూఢచారి సంస్థలకు ఏజంట్ల పాత్రను నిర్వహించారని కనుగొనబడేంతవరకూ సాగింది. వారిని విచారించి 1937లో మరణశిక్ష విధించారు.

## పెట్టుబడిదారీ విధానంలోని సంక్షోభం

ప్రపంచ యుద్ధాల నడుమ నుండిన కాలంలో, ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ చాలాకాలం పాటూ కుప్పకూలిన స్థితిలో వుండినట్లుగా కనిపించింది. 1913 నుండి 1938 వరకూ గల 25 ఏళ్ళ కాలంలో ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తి 8 శాతం మాత్రమే పెరిగింది. కాగా, అంతకు ముందటి 25 ఏళ్ళ కాలంలో అది అంతకు రెట్టింపు వేగంతో పెరిగింది. ప్రపంచ వాణిజ్యం పరిస్థితి అత్యంత దారుణంగా వుండింది. 1890 మొదటినుండి 1913 వరకుగల కాలంలో ప్రపంచ వాణిజ్యం రెట్టింపయింది. కాగా, 1948లో అది యించుమించుగా 1913 నాటి స్థాయిలోనే వుండింది. అతి పెద్ద పెట్టుబడిదారీ దేశాలలో ఒకటైన జర్మనీలో ద్రవ్య వ్యవస్థ కుప్పకూలిపోవడంతో యీ దశ ప్రారంభమైంది. 1923లో జర్మనీ కరెన్సీ విలువ1913తో పోల్చితే పదివేల కోటవ వంతుకు పడిపోయింది. అయితే ప్రపంచపెట్టుబడిదారీ విధానం 1924-29 మధ్యకాలంలో వికాసంగా చెప్పుకునే దశకు



47

(ఎన్.ఇ.పి.) విధానపరమైన మార్పు జరిగింది. ఈ విధానాన్ని అనుసరించి, రైతాంగం నుండి నిర్బంధంగా మిగులును స్వాధీనం చేసుకోవడం అనేది యిక కొనసాగించబడడం లేదు, ప్రైవేటు వ్యాపారం తిరిగి ప్రారంభమైంది, ప్రైవేటు తయారీదారులు చిన్నతరహా వ్యాపారాన్ని చేసుకోవడం అనుమతించబడింది. యుద్ధకాల కమ్యూనిజంలో చేపట్టిన చర్యలు చాలా ముందుకు పోయినవి. వాటి పట్ల పార్టీ ప్రజా పునాదిలోని కొన్ని సెక్షన్లు- ప్రత్యేకించి రైతాంగం అసంతృప్తి చెందుతుండింది. అందువలన యీ నూతన విధానం అవసరమైంది. అయితే ట్రాట్స్కైట్లు యీ ఎన్.ఇ.పి.ని గట్టిగా వ్యతిరేకించారు, యిది వెనుకంజ వేయడంతప్ప వేరేమీ కాదన్నారు. 1921 మార్చిలో జరిగిన పార్టీ పదవ కాంగ్రెస్‌లో లెనిన్, ట్రాట్స్కైటులను ఎదుర్కొని, విధానంలోని మార్పును గురించి కాంగ్రెస్‌ను ఒప్పించాడు, అది కాంగ్రెస్ ఆమోదాన్ని పొందింది. 1921 జూలైలో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మూడవ కాంగ్రెస్‌కు సమర్పించిన 'రష్యన్ కమ్యూనిస్టు పార్టీ ఎత్తుగడల గురించిన నివేదిక'లో లెనిన్, ఎన్.ఇ.పి. సరయినదని మరింత సైద్ధాంతికంగా రుజువు చేశాడు. 1925లో పార్టీ పద్నాలుగవ కాంగ్రెస్, సోషలిస్టు నిర్మాణంలోని తరువాతి దశకు - సోషలిస్టు పారిశ్రామికీకరణకు - పురోగమించాలన్న నిర్ణయం తీసుకునేంతవరకూ యీ ఎన్.ఇ.పి. అమలులో వుండింది.

ఈ కాలంలో, 1922 చివరికల్లా లెనిన్ అస్వస్థుడయ్యాడు. 1924 జనవరి 21న మరణించేంతవరకూ ఆయన సాపేక్షంగా చురుకుగా పనిచేయలేకుండానే వుండిపోయాడు. అస్వస్థుడైన లెనిన్ గైర్హాజరీని, అవకాశంగా ఎంచి పార్టీలోని ట్రాట్స్కైట్లూ, యింకా యితర ప్రతిపక్ష గ్రూపులూ ఒక్కటై, నలభై ఆరు మంది ప్రతిపక్షుల ప్రకటనను విడుదల చేసారు. కమ్యూనిస్టు పార్టీలోపల ఫాక్షన్లనూ, గ్రూపులనూ ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛకావాలనేది వారి డిమాండు. వారు, వారి ప్రకటననూ, ట్రాట్స్కీ లేఖనూ పార్టీ అంతటా పంపిణీ చేసారు. పార్టీ అంతటా చర్చ జరిగింది. కానీ, యూనివర్సిటీలు, కార్యాలయాలలోని కొన్ని సెల్స్‌ను మినహా సర్వత్రా ప్రతిపక్షపు అభిప్రాయాలు తిరస్కరించబడ్డాయి. 1924 జనవరిలో జరిగిన పదమూడవ పార్టీ కాన్ఫరెన్స్ యీ చర్చను క్రోడీకరించి, ఆ ప్రతిపక్షాన్ని మార్క్సిజం నుండి వైదొలగిన పెటీబూర్జువా ధోరణిగా ఖండించింది. అప్పటికి పార్టీ బాధ్యతలనూ,ప్రధాన నాయకత్వాన్నీ చేపట్టిన స్టాలిన్ యీ చర్చకంతటికీ నాయకత్వం వహించాడు, మార్గదర్శకత్వం నెరపాడు.

## స్టాలిన్ జీవితంలోని తొలి భాగం

జోసెఫ్ విస్సారియనోవిచ్ జుగష్విలి (స్టాలిన్), 1879 డిసెంబర్ 21న జార్జియాలోని గోరిలో జన్మించాడు. ఆయన తండ్రి చెప్పులు తయారుచేసేవాడు. ఆయన తల్లిదండ్రులిద్దరూ పేదలు, నిరక్షరాస్యులు, పీడిత ప్రజారాశుల నుండి వచ్చినవారు. వారిరువురూ రైతు అర్ధబానిస కుటుంబాలనుండి వచ్చినవారే. స్టాలిన్ గోరిలోని మత పాఠశాలలో అయిదేళ్ళు విద్యాభ్యాసం చేసాడు. అక్కడి నుండి ఆయన 'ఉత్తమ విద్యార్థి'గా టిఫ్లిస్ మతసంబంధమైన పాఠశాల (seminary)లో ప్రవేశం కోసం సిఫారసు చేయబడ్డాడు. అది జార్జియాలోని అతి ముఖ్యమైన ఉన్నత విద్యాసంస్థ. అంతేకాదు, అది జారిజం పట్ల వ్యతిరేకతకు కూడా

కేంద్రం. పదిహేనేళ్ళ వయస్సులో ఆయన మొట్టమొదటిసారిగా రహస్య మార్క్సిస్టు బృందాలతో సంబంధాలలోకి వచ్చాడు. 1899లో ఆయన సెమినరీ నుండి బహిష్కరింపబడ్డాడు. అప్పటినుండీ ఆయన ఒక వృత్తి విప్లవకారుడయ్యాడు. త్వరలోనే ఆయన పెద్ద కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించాడు, వారిలో బలమైన రాజకీయ నిర్మాణాన్ని నిర్మించాడు. 1902లో ఆయన అరెస్టయ్యాడు, 1903లో 3 ఏళ్ళ పాటూ సైబీరియాకు ప్రవాసం పంపబడ్డాడు. అయితే ఆయన కొద్ది నెలలోనే అక్కడనుండి తప్పించుకుని తిరిగి ఆర్.ఎస్.డి.ఎల్.పి. కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొన్నాడు. ఆయన, జార్జియా పార్టీలో మెన్షివిక్కుల పట్ల స్పష్టమైన వ్యతిరేక వైఖరిని చేపట్టాడు. 1905 డిసెంబరులో జరిగిన బోల్షివిక్ కాంగ్రెస్‌కు ఆయన హాజరయ్యాడు. అక్కడే ఆయన మొట్టమొదటిసారిగా లెనిన్‌ని కలుసుకున్నాడు. ఆ సమయంలోనే ఆయన 'అనార్కిజమా లేక సోషలిజమా' అనే చిన్న పుస్తకాన్ని రచించాడు. ఆయన తిరిగి 1908, 1910, 1912 లలో అరెస్టయ్యాడు, సైబీరియాకు పంపబడ్డాడు. కానీ ప్రతిసారీ తప్పించుకొనివచ్చి తిరిగి విప్లవ కార్యకలాపాలు చేపట్టాడు. ప్రవాసానికి గురికాకుండా వున్న కాలంలో ఎక్కువ భాగం ఆయన 'ప్రావ్దా' పత్రికకు సంపాదకుడుగా వున్నాడు. చివరగా 1913లో ఆయన అరెస్టయినప్పుడు సైబీరియాలోని అత్యంత మారుమూల ప్రాంతానికి పంపబడ్డాడు. అక్కడినుండి ఆయన 1917 ఫిబ్రవరి విప్లవం తరువాతగానీ తిరిగి రాలేకపోయాడు.

### *లెనినిజం పునాదులు*

లెనిన్ మరణించిన వెంటనే స్టాలిన్, మార్క్సిజానికి లెనిన్ చేసిన ప్రధానమైన చేర్పులను క్రోడీకరించడమనే అత్యంత ముఖ్యమైన కర్తవ్యాన్ని చేపట్టాడు. ఇది, ఆనాడుతలెత్తుతుండిన వివిధ మార్క్సిస్టేతర ధోరణులతో పోరాడడానికి పరమ అవసరం. "లెనినిజాన్ని విజయవంతంగా అధ్యయనం చేయడానికి అవసరమయ్యే, దాని విలక్షణ మౌలికాంశాలను"[29] నిర్దిష్టంగా వివరించడం కూడా అవసరం. ఆయన ఆ పనిని 'లెనినిజం పునాదులు' అనే వుపన్యాసాల ద్వారా చేసాడు. పుస్తకరూపంలో అది 1924లో ప్రచురితమైంది. అందులోనే ఆయన లెనినిజానికి తన సుప్రసిద్ధమైన నిర్వచనాన్ని యిచ్చాడు. లెనినిజపు చారిత్రక మూలాలను శోధించి, పద్ధతి, సిద్ధాంతం, కార్మికవర్గ నియంతృత్వం, రైతుసమస్య, జాతులసమస్య, వ్యూహం-ఎత్తుగడలు, పార్టీ, పని శైలులకు సంబంధించిన దాని ప్రధాన లక్షణాలను వివరించాడు. ఈ ఉపన్యాసాలు, ప్రధానంగా, లెనిన్ మరణానంతరం చేపట్టిన లెనిన్ సభ్యత్వ కాంపెయిన్‌లో పార్టీలో చేరిన 2,80,000 మంది కొత్త పార్టీ సభ్యుల కోసం వుద్దేశించినవి. అప్పటినుండీ అది ప్రపంచ వ్యాప్తంగా మార్క్సిజం-లెనినిజాన్ని అధ్యయనంచేసే కమ్యూనిస్టులందరికీ విలువైన పాఠ్యగ్రంథంగా వున్నది.

### *సోషలిస్టు పారిశ్రామికీకరణ, వ్యవసాయరంగ సమిష్టీకరణ*

ఎన్.ఇ.పి. దశ (పీరియడ్) చివర్లో, ఆ తదుపరి దశ(ఫేజ్)కు పోవడం గురించి నిర్ణయం తీసుకునేటప్పుడు, 1925 డిసెంబరులో జరిగిన పార్టీ పద్నాలుగవ కాంగ్రెస్‌లో





తిరిగి పెద్ద చర్చ జరిగింది. జినోవ్యేవ్, కామెనెవ్‌లు 'నూతన ప్రతిపక్షం' ఏర్పాటు చేసారు. భారీ పరిశ్రమకు ప్రాధాన్యతనిచ్చి కేంద్రకమిటీ రూపొందించిన సోషలిస్టు పారిశ్రామికీకరణకు వ్యతిరేకంగా, యీ ప్రతిపక్షం, రష్యాకు వ్యవసాయాధార ఆర్థిక ప్రణాళికను ప్రతిపాదించింది. అది, రష్యాను సామ్రాజ్యవాద దేశాలపైన ఆధారపడి వుండేదిగానూ, తద్వారా వాటికి తోకగా వుండేదిగానూ చేసి వుండేది. అందువలన కాంగ్రెస్, కేంద్రకమిటీ ప్రణాళిక వెనుక దృఢంగా నిలిచింది. ఆ నిర్దేశకత్వాన్ని అనుసరించి పారిశ్రామికరంగం అత్యంత వేగంగా పురోగమించింది, ఉత్పత్తి వడివడిగా యుద్ధానికి ముందటి స్థాయిలను మించిపోయింది.

ఆ తరువాత, 1927 డిసెంబరులో జరిగిన పార్టీ పదిహేనవ కాంగ్రెస్ పంచవర్ష ప్రణాళికలను ప్రారంభించాలని తీసుకున్న నిర్ణయం, సోషలిస్టు నిర్మాణానికి మరింత వూపునిచ్చింది. అయితే, వ్యవసాయరంగంలో సమిష్టీకరణను పూర్తిగా అభివృద్ధి చేయడం దిశగా పురోగమించాలని యీ కాంగ్రెస్ చేసిన తీర్మానం రాజకీయ పరంగా ప్రధానమైన నిర్ణయం. "పేద రైతాంగంపైన దృఢంగా ఆధారపడి, మధ్యతరగతి రైతాంగంతో మైత్రితో కులక్కులకు వ్యతిరేకంగా దృఢసంకల్పంతో పోరాడండి,"[30] అన్న నినాదం యివ్వబడింది. పెద్ద పెద్ద సమిష్టి వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు వేగంగా పురోగమించడానికి యీ నినాదం ప్రేరణనిచ్చింది. ఈ వ్యవసాయరంగ సమిష్టీకరణ విజయవంతం కావడమనేది, 1930 జూన్‌లో జరిగిన పదహారవ కాంగ్రెస్ నిర్ణయాలకు భూమికను సిద్ధం చేసింది. స్టాలిన్ చెప్పినట్లూ అది, "ఒక వర్గంగా కులక్కులను తుడిచిపెట్టేసి సుస్థిరమైన (solid) సమిష్టీకరణను సాధించడంకోసమై, మొత్తం యుద్ధరంగం పొడవునా, సోషలిజం బ్రహ్మాండమైన దాడిని చేపట్టిన కాంగ్రెస్."[31] ఈ నిర్ణయాలు సంపూర్ణంగానూ, క్షుణ్ణంగానూ అమలుచేయబడ్డాయి. 1934లో పదిహేడవ కాంగ్రెస్ - విజేతల కాంగ్రెస్ - జరిగేనాటికి వ్యవసాయరంగ సమిష్టీకరణ, సోషలిస్టు పారిశ్రామికీకరణల కర్తవ్యాలు మౌలికంగా సాధించబడ్డాయి. సరిగ్గా రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు, 1939లో జరిగిన పద్దెనిమిదవ కాంగ్రెస్‌కు స్టాలిన్ యిచ్చిన సమాచారం ప్రకారం, రైతు కుటుంబాలలో 93.5%, సాగులో వున్న భూమిలో 99.97% సమిష్టి వ్యవసాయ క్షేత్రాలకిందికి వచ్చాయి; అలాగే సోషలిస్టు పారిశ్రామికరంగం మొత్తం పారిశరామిక ఉత్పత్తిలో 99.97% శాతంగా వుండింది. సోషలిజం కింద సోవియట్ యూనియన్, పెట్టుబడిదారీ విధానంలో వూహించనైనా వూహించలేనంతటి స్థాయిలో మారిపోయింది.

ఇదేకాలంలో పెట్టుబడిదారీ ప్రపంచం, మహామాంద్యంగా పిలవబడే వినాశకర సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఈ విధంగా, రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు సోవియట్ పారిశ్రామికరంగం, సరిగ్గా మొదటి ప్రపంచ యుద్ధానికి ముందటికంటే 9 రెట్లకంటే ఎక్కువగా ఉత్పత్తి చేయసాగింది. మరోవంకా, ప్రధాన పెట్టుబడిదారీ దేశాలు- అమెరికా, బ్రిటన్, జర్మనీ - వాటి యుద్ధపూర్వ ఉత్పత్తులను 13% నుండి 32% వరకు మాత్రమే అధిగమించగలిగాయి. కాగా ఫ్రాన్స్, 25 ఏళ్ళ క్రితపు తన స్థాయిని యింకా అందుకోవలసే వుండింది.

## రెండవ ప్రపంచ యుద్ధం - అంతర్జాతీయ కార్మికవర్గపు ఎత్తుగడలు

స్థూలమైన (broad) యీ ఎత్తుగడలననుసరించి స్టాలిన్ నాయకత్వంలోని సోవియట్ యూనియన్ ప్రభుత్వం రెండవ ప్రపంచ యుద్ధపు నిర్దిష్ట పరిస్థితికి అనుగుణంగా సరైన ఎత్తుగడలను రూపొందించుకుంది. ఫాసిస్టేతర సామ్రాజ్యవాద శక్తులు జర్మనీని సోవియట్ యూనియన్‌పైన దాడికి రెచ్చగొడుతుండినప్పుడు, స్టాలిన్ జర్మనీతో 1939 ఆగస్టులో నిర్యుద్ధ సంధిని కుదుర్చుకున్నాడు. తద్వారా ప్రపంచ యుద్ధపు మొదటి భాగం సామ్రాజ్యవాదుల మధ్య యుద్ధంగా జరగక తప్పలేదు. అయితే 1941 జూన్‌లో జర్మనీ సోషలిస్టు స్థావర ప్రాంతమైన సోవియట్ యూనియన్ పైన దాడి చేయడంతో యుద్ధ స్వభావం ఫాసిస్టు వ్యతిరేక యుద్ధంగా మారిపోయింది. మూడవ ఇంటర్నేషనల్ అంతకు ముందు రూపొందించిన ఎత్తుగడలు అన్వయించగలవిగా మారాయి. ఆ ఎత్తుగడలను వుపయోగించుకుని అంతర్జాతీయ కార్మికవర్గం సోషలిస్టు స్థావర ప్రాంతాన్ని పరిరక్షించుకోవడంలో సఫలం కావడం మాత్రమేకాదు, సామ్రాజ్యవాద గొలుసును పలుచోట్ల బద్దలు కొట్టింది, పలు దేశాలు సామ్రాజ్యవాద ప్రపంచ వ్యవస్థ నుండి బయటపడ్డాయి, ఆ విధంగా అది మానవాళిలో మూడవవంతుతో కూడిన సోషలిస్టు శిబిరాన్ని నిర్మించింది. అందువలన "రెండవ ప్రపంచ యుద్ధకాలంలోనూ, సాధారణ సంక్షోభపు రెండవ దశలోనూ మూడవ ఇంటర్నేషనల్ రూపొందించిన వ్యూహం, ఎత్తుగడలు మౌలికంగా సరయినవని చరిత్ర రుజువు చేసింది."[37]

అయితే యీ ఎత్తుగడలను అమలుపరచే సరైన వైఖరిని గురించిన అపరిపూర్ణమైన ఎడ్యుకేషన్ మూలంగానూ, చాలా యూరోపియన్ పార్టీలలో, వాటిచే ఏర్పాటుచేయబడిన భారత కమ్యూనిస్టు పార్టీ వంటి పార్టీలలో రెండవ ఇంటర్నేషనల్ యొక్క సంస్కరణవాద వైఖరికి సంబంధించిన అవశేషాలు బలంగా వుండడం మూలంగానూ తీవ్ర వైఫల్యాలు కూడా కలిగాయి. సి.పి.జి.బి. ప్రజాయుద్ధ కాలంలో ఎక్కువ భాగాన్ని ఉత్పత్తిని పెంచడం కోసం ప్రయత్నిస్తూనే గడిపింది; అమెరికా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బ్రౌడర్, సమ్మె విచ్ఛిన్నకుడని అనిపించుకోవడం 'అతి గొప్ప గౌరవం' అని చెప్పేంతవరకూ పోయాడు; ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిస్టులకు, ఐక్యసంఘటనలో వున్న ప్రతీఘాతకులకూ మధ్య ఎలాంటి తేడానూ చూడ నిరాకరించి "మా దృష్టిలో హిట్లరుకూ, అతడి ఏజంట్లకూ వ్యతిరేకంగా పోరాడే ఫ్రెంచివాళ్ళు మాత్రమే వున్నారు"[38] అని ప్రకటించింది. ఇలాంటి వైఖరి, యీ పార్టీలు తాము పాల్గొంటున్న ఐక్యసంఘటనలోని పాలకవర్గాలకు తోకలుగా మారడానికి దారితీసింది. ఇది, తరువాతి కాలంలో దాదాపుగా యీ పార్టీలన్నీ రివిజనిస్టు మార్గాన్ని చేపట్టడానికి దారితీసిన మితవాద ధోరణులు అభివృద్ధి చెందడానికి కూడా దారితీసింది.

మూడవ ఇంటర్నేషనల్ యీ రివిజనిస్టు ధోరణులతో పోరాడలేకపోవడమే కాదు, వివిధ సభ్యదేశాలు ఎదుర్కొన్న అత్యంత వైవిధ్యపూరితమైన పరిస్థితులలో వాటికి మార్గదర్శకత్వాన్ని అందించడంలో కూడా సమర్థతను కోల్పోయింది. కొమింటర్న్ కార్యకలాపాలు, క్రమం తప్పకుండా తన పత్రికలను ప్రచురించడాన్ని మినహాయిస్తే, 1940 నుండి చాలావరకూ తగ్గిపోయాయి. సాంప్రదాయకంగా మే డే, అక్టోబరు విప్లవ ప్రణాళికలను విడుదల





చేరింది (యిది సాపేక్షికమైన స్థిరత్వం మాత్రమేనని స్టాలిన్ సరిగ్గా విశ్లేషించాడు). ఆ కాలంలో నిరుద్యోగం బ్రిటన్, జర్మనీ, స్వీడన్‌లలో 10 నుండి 12 శాతం వరకూ, డెన్మార్క్, నార్వేలలో 17 నుండి 18 శాతం వరకూ వుండింది. 1914కు ముందటి కాలంతో పోల్చినట్లయితే యీ నిరుద్యోగం అసాధారణమైనది.

అయితే, అతి ఘోరమైన దశ 1929-33 నాటి మహా మాంద్యం. నిజానికి పెట్టుబడిదారీ విధానం రెండవ ప్రపంచ యుద్ధం వరకూ దానినుండి కోలుకోనేలేదు. అత్యంత పారిశ్రామికవంతమైన ప్రాంతాల నుండి అత్యంత వెనుకబడిన ప్రాంతాల వరకూ మొత్తంగా భూగోళమంతటికీ సోకిన సంక్షోభమది. ఆ సంక్షోభ కాలంలోని మొదటి రెండు సంవత్సరాలలో – 1929-31 – అత్యంత అగ్రశ్రేణి వస్తుతయారీదారులైన అమెరికా, జర్మనీలలో పారిశ్రామిక ఉత్పత్తి మూడవ వంతుమేరకు పడిపోయింది. అతి గడ్డు సంవత్సరమైన 1932-33లో చాలా అభివృద్ధి చెందిన దేశాలలో నిరుద్యోగం బ్రిటన్‌లోని 22-23% నుండి జర్మనీలోని 44% శాతానికి మధ్యన వుండింది. తేయాకు, గోధుమల ధరలు మూడింట రెండు వంతులమేర పడిపోయాయి, బియ్యం ధర కూడా పతనమైంది. ఈ ధరల పతనం వలన తీవ్రంగా దెబ్బతినిపోయిన దేశాలలో కొన్ని: అర్జెంటీనా, కెనడా, మెక్సికో, నెదర్లాండ్స్, ఇండీస్ (నేటి ఇండోనేషియా), న్యూజిలాండ్, పెరుగ్వే, పెరు, ఉరుగ్వే, వెనిజులా. ఒక్కముక్కలో చెప్పాలంటే, మొత్తంగా భూగోళమే సంక్షోభపు గుప్పిట చిక్కుకుంది.

ఆర్థికపరమైన కడగండ్లు పెరగడంతో, చాలా దేశాలలో వైరుధ్యాలు పదునెక్కాయి, సామాజిక రాజకీయ అశాంతి వెల్లువలు తిరిగి పుంజుకున్నాయి. 1931లో చిలీ తన సైనిక నియంతను కూలదోసింది. 1930లో బ్రెజిల్, 'స్వల్ప సంఖ్యాకుల స్వామ్య'మైన (oligarchic) తన 'పాత రిపబ్లిక్'ను అంతం చేసింది. 1930-32 మధ్య క్యూబా అవినీతిపరుడైన తన అధ్యక్షుణ్ణి కూలదోసింది, కొలంబియా మితవాద (conservative) పాలన నుండి సంస్కరణవాద ఉదారవాద పాలనకు మారింది. ఈజిప్టు, ఇండియాలలో స్వాతంత్ర్యోద్యమాలు విస్తరించాయి. పశ్చిమ ఆఫ్రికా, కారిబియన్‌లలో కూడా మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున సామాజిక అశాంతి తలెత్తింది. ఈ విధంగా, వలసలు, అర్ధవలసలన్నింటిలోనూ యీ మాంద్యకాలంలో పోరాటాలు పెల్లుబికాయి, అవి వామపక్షం దిశగా మొగ్గాయి.

సామ్రాజ్యవాద దేశాలలో పాలకవర్గాలు యీ సంక్షోభపు సామాజిక పర్యవసానాలను అదుపు చేయడం కోసం తెగించి ప్రయత్నించాయి. యుద్ధపూర్వకాలం నాటి స్వేచ్ఛాయుత మార్కెట్టు అర్థశాస్త్రం ఎలాంటి పరిష్కారాన్నీ అందించలేదనేది స్పష్టమైంది. సోషల్ డెమోక్రాటిక్ సంస్కరణలు చేపట్టిన స్వీడన్, రూజువెల్ట్ న్యూడీల్ విధానం చేపట్టిన అమెరికా వంటి కొన్ని దేశాలు సంక్షేమ ఆర్థికశాస్త్రాన్ని (welfare economics) మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టాయి. అయితే అవి మినహాయింపులు మాత్రమే. మరింత ప్రతీఘాతుకత్వం లేదా ఫాసిజం దిశకు మొగ్గడమనేదే పాలకవర్గాలకు అత్యంత ఆకర్షణీయమైన పరిష్కారమైంది. ఇటలీలో అప్పటికే ఫాసిజం వచ్చింది. 1930-31 మధ్యలో జపాన్ ఉదారవాద పాలననుండి జాతీయ – సైనిక పాలనకు మారింది. 1933లో జర్మనీ

నాజీలను పాలనకు తెచ్చింది. చాలా యితర సామ్రాజ్యవాద దేశాలలో కూడా పాలకవర్గాలు ప్రతీఘాతుకత్వం దిశకు మొగ్గడమూ, సోషల్ డెమోక్రాటిక్ వామపక్షం వెనుకంజ వేయడమూ కనబడుతుంది. ఫాసిస్టు జర్మనీ పారిశ్రామిక, యుద్ధ యంత్రాంగాన్ని వేగంగా నిర్మించుకునే క్రమంలో నిరుద్యోగం బాగా తగ్గిపోయింది. దీనితో సామ్రాజ్యవాద పాలకవర్గాలలోని కొన్ని సెక్షన్లకు ఫాసిజం నానాటికీమరింత ఎక్కువ ఆకర్షణీయమైనది కాసాగింది.

## ఫాసిజం తలెత్తుట - ప్రపంచ యుద్ధ ప్రమాదం

ఫాసిజం తలెత్తడమనేది మౌలికంగా అక్టోబరు విప్లవం - సోషలిజం విజయం పట్లా, పెట్టుబడిదారీ విధానం చరిత్రలోనే అత్యంత లోతైన ఆర్థిక సంక్షోభం పట్లా, యీ రెండింటి కారణంగా ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజా బాహుళ్యం విప్లవీకరింపబడుతుండడం పట్లా పాలకవర్గాలు చూపిన ప్రతిస్పందనే. అందువల్లనే మూడవ ఇంటర్నేషనల్ 1935లో చేసిన తీర్మానం యిలా పేర్కొంది, : "పాలక బూర్జువావర్గం [యీ విపత్కర పరిస్థితికి ] పరిష్కారంగా, నానాటికీ ఎక్కువగా ఫాసిజాన్ని - ఫైనాన్స్ పెట్టుబడి యొక్క అత్యంత ప్రతీఘాతుకమైన, అత్యంత దురహంకారపూరితమైన, అత్యంత సామ్రాజ్యవాద తత్వాన్నిగలిగిన శక్తుల నగ్న భీభత్స (టెర్రరిస్టు)నియంతృత్వాన్ని నెలకొల్పడాన్ని - కోరుకుంటున్నది. తద్వారా, పీడిత ప్రజానీకాన్ని కొల్లగొట్టడం కోసం, పరరాజ్య భక్షక (predatory) సామ్రాజ్యవాద యుద్ధానికి సన్నాహాలు చేయడం కోసం, యు.ఎస్.ఎస్.ఆర్. పైన దాడి చేయడం కోసం, చైనాను లొంగదీసుకుని పంచుకోవడం కోసం, అసాధారణ చర్యలను చేపట్టడమనేదే, వాటన్నిటి పైనా ఆధారపడి విప్లవాన్ని నిరోధించాలన్నదే దాని లక్ష్యం."[34]

ఫాసిజం బడా బూర్జువావర్గానికి కొన్ని మరింత ప్రత్యక్ష తక్షణ ప్రయోజనాలను కూడా కలుగజేసింది: కార్మికుల యూనియన్ల రద్దు, పని ప్రదేశంలో ఫాసిస్టు క్రమశిక్షణను ప్రవేశపెట్టడం, సంపద పోగుబడడం పెరగడం – 1929 నుండి 1941 మధ్య కాలంలో అమెరికాలోని అత్యున్నత స్థాయిలోని 5% నుండి ఆదాయాలు 20% పడిపోగా, ఫాసిస్టు జర్మనీలో అదేకాలంలో ఆస్థాయి వారి ఆదాయాలు 15% పెరిగాయి.

ప్రధాన పారిశ్రామిక దేశాలు ఫాసిస్టు ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుని ప్రపంచ పునర్విభజనకోసమై ఒక నూతన ప్రపంచ యుద్ధానికి సన్నద్ధం కావడం కోసమై దురాక్రమణ పూరితమైన స్థానిక యుద్ధాలను ప్రారంభించాయి. ప్రపంచ యుద్ధం దిశగా సాగిన క్రమంలోని మైలురాళ్ళు యివి: 1931లో మంచూరియాపై జపాన్ దురాక్రమణ; 1935లో ఇథియోపియాపై ఇటలీ దురాక్రమణ; 1936-39 స్పానిష్ అంతర్యుద్ధంలో జర్మనీ, ఇటలీల జోక్యం; 1938 మొదట్లో ఆస్ట్రియాపై జర్మనీ దురాక్రమణ; అదే ఏడాది చెకోస్లావేకియాను నిర్వీర్యపరచుట; మిగిలిన చెకొస్లావేకియాను జర్మనీ 1939 మార్చిలో ఆక్రమించుట; ఇటలీ అల్బేనియాను ఆక్రమించుట; అసలు యుద్ధం బద్దలు కావడానికి దారితీసిన పోలాండ్‌పై జర్మనీ డిమాండ్లు.

ఈ కాలమంతటా బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా వంటి యితర సామ్రాజ్యవాద దేశాలు ఫాసిస్టు దురాక్రమణదారులను సంతృప్తి పరచటం, సోవియట్ యూనియన్‌ను నాశనం



చేయడానికిగానూ వారిని వుపయోగించుకోవడం అనే విధానాన్ని అనుసరించాయి.

## యుద్ధం, ఫాసిజం : మూడవ ఇంటర్నేషనల్ వైఖరి

ఇరవైలలో మూడవ ఇంటర్నేషనల్ మరిన్ని ఎక్కువ విప్లవ శక్తులను, ప్రత్యేకించి వలసలు, అర్ధవలసలలోని విప్లవ శక్తులను ఐక్యంచేసే కృషిని కొనసాగించింది. అక్కడి ఉద్యమాలకు, ప్రత్యేకించి చైనాలోని ఉద్యమానికి (దానిని గురించి ముందు చర్చిద్దాం) సహాయాన్ని అందించడానికి కూడా ప్రయత్నించింది. 1928లో దాని ఆరవ కాంగ్రెస్ జరిగింది. ఆ కాంగ్రెస్ ఇంటర్నేషనల్ కార్యక్రమాన్నీ, నిబంధనావళినీ, అంతర్జాతీయ పరిస్థితిపైనా, వలసలు అర్ధవలస దేశాలలోని విప్లవోద్యమాలపైనా థీసిసులనూ ఆమోదించింది. అప్పుడే అది మరొక ప్రపంచ యుద్ధ ప్రమాదం గురించి చర్చించి, అనుసరించవలసిన ఎత్తుగడలను కూడా రూపొందించింది. ఈ ఎత్తుగడలు మౌలికంగా, యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చడమన్న అవగాహనకు అనుగుణంగా రూపొందినవే.

యుద్ధ సన్నాహాలు ముమ్మరంగా సాగుతుండగా 1935లో ఇంటర్నేషనల్ ఏడవ కాంగ్రెస్ జరిగింది. ప్రత్యేకించి, ఫాసిజం బలమూ, దూకుడు స్వభావమూ (aggressive-ness) వృద్ధి చెందాయి. దీనితో అది జర్మనీలో అధికారంలోకి వచ్చింది. సోవియట్ యూనియన్‌పైన దాడి ప్రమాదం ముంచుకొచ్చింది. "ఫాసిస్టు జర్మనీని రష్యాపై యుద్ధానికి పురికొల్పి, ఆ యుద్ధంలో సోవియట్ రష్యాను ఓడించి వలసగా మార్చుకోవడం ద్వారా వలస దేశాలు కావాలనే తృష్ణను చల్లార్చుకోడానికి ఫాసిస్టు జర్మనీకి వీలు కల్పించడం; సోవియట్ యూనియన్‌ను ఓడించడం ద్వారా ప్రపంచ సామ్రాజ్యవాదం మనుగడను నిష్కంటకం చేసికోడం- యిదీ ఆనాటి సామ్రాజ్యవాదుల వ్యూహం."[35]

ఈ సందర్భంగా స్టాలిన్, డిమిట్రోవ్‌ల నాయకత్వంలోని ఇంటర్నేషనల్, ఆరవ కాంగ్రెస్ రూపొందించిన ఎత్తుగడల పథకం యీ నూతన పరిస్థితిని ఎదుర్కోవడానికి సరిపోదని గుర్తించింది. అందువలన, సాధ్యమైనంత విశాలంగా శక్తులను ఐక్యంచేసే దిశగా కేంద్రీకరించిన నూతన ఎత్తుగడల పథకం రూపొందించబడింది. ఆ కాంగ్రెస్ ముగింపు ఉపన్యాసంలో డిమిట్రోవ్ చెప్పినట్లూ, "మన కాంగ్రెస్ ని కొమింటర్న్‌కు ఎత్తుగడలపరంగా కొత్త ఓరియంటేషన్ యిచ్చిన కాంగ్రెస్."[36] ఆ ఎత్తుగడలు సోవియట్ యూనియన్ రక్షణ దిశగానూ, ఫాసిజం యుద్ధోన్మాదుల ఓటమి దిశగానూ, జాతీయ విముక్తి పోరాటాల విజయం దిశగానూ, సాధ్యమైనన్ని దేశాలలో సోవియట్ అధికారాన్ని స్థాపించడం దిశగానూ ఎక్కుపెట్టబడినవి. ఈ లక్ష్యాలను సాధించడానికిగానూ, యీ యుద్ధంలో సాధ్యమైనన్ని ఎక్కువ శక్తులను ఐక్యం చేయడానికిగానూ పెట్టుబడిదారీ దేశాలలో సోషల్ డెమోక్రాట్లతో కలసి ఫాసిస్టు వ్యతిరేక కార్మిక ఐక్యసంఘటననూ, ఫాసిస్టు వ్యతిరేక ప్రజా ఐక్యసంఘటననూ నిర్మించాల్సి వుంటుంది. జాతీయ బూర్జువావర్గంతోసహా సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనను నిర్మించడం, వలసలు, అర్ధవలసలలోని కర్తవ్యం. ఈ ఐక్యసంఘటనలన్నింటిలోనూ పాల్గొవడంలో కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యం, తమ సొంత దేశంలోని విప్లవ విజయమూ, పెట్టుబడిదారీ విధానపు ప్రపంచవ్యాప్త ఓటమి.

లేస్తుండిన విప్లవాల తుఫానుకు సంబంధించి వాటికి అపారమైన ప్రాముఖ్యత వుండింది.

ఆ దేశాలలోని విప్లవాలు, ప్రత్యేకించి చైనా విప్లవం ఎదుర్కొంటుండిన సమస్యల పట్ల మూడవ ఇంటర్నేషనల్ ఆనాడు గణనీయంగానే శ్రద్ధవహించింది. జినోవ్‌యేవ్, ట్రాట్స్కీ తదితరులు అందించిన తప్పుడు సూచనలను సరిచేస్తూ స్టాలిన్ కూడా చైనా విప్లవానికి మొత్తంగా చూస్తే సరియైన నిర్దేశకత్వాన్నే అందించాడు. అయితే ఆయన కూడా, వలసలు అర్ధవలసలలోని విప్లవాలను అర్థం చేసుకోవడానికీ, వాటికి నాయకత్వం వహించడానికీ అవసరమైన మార్క్సిస్టు పరికరాలను (tools) – నూతన ప్రజాస్వామిక విప్లవం, దీర్ఘకాలిక ప్రజాయుద్ధం – నిర్దిష్టంగానూ, తగినంతగానూ అభివృద్ధి చేయలేకపోయాడు. అందువలన ఇంటర్నేషనల్, 1935లో మావో నాయకత్వం నెలకొనేవరకూ చైనా పార్టీలో ఆధిపత్యం వహిస్తుండిన మితవాద, 'అతివాద' పంథాలను సకాలంలో సరిదిద్దలేకపోయింది.

## *ఎర్ర స్థావర ప్రాంతాల ఏర్పాటు - వివిధ అతివాద పంథాలకు వ్యతిరేకంగా పోరాటం*

చెన్ టు-షి మితవాద పంథా మొదటి విప్లవ అంతర్యుద్ధ కాలమంతటా ఆధిపత్యం వహించింది. ఆ కాలంలో విప్లవ వైఫల్యానికి ఆ మితవాద పంథా ఒక ముఖ్యమైన కారణం. 1927 ఆగస్టులో, ఆ తదుపరి దశ (పీరియడ్) అంటే రెండవ విప్లవ అంతర్యుద్ధకాలం ప్రారంభంలో, చెన్ టు-షి మితవాద లొంగుబాటువాదం గట్టి విమర్శకు గురైంది, చెన్ టు-షి ప్రధాన కార్యదర్శి పదవినుండి తొలగించబడ్డాడు. అయితే మితవాద పంథాపట్ల సరియైన ఆ విమర్శ తదుపరి, దాదాపుగా వెనువెంటనే కేంద్రకమిటీలో అతివాద పంథా ఆధిపత్యంలోకి వచ్చింది. ఆ అతివాద పంథా, చైనా విప్లవం 'నిరంతరాయమైన వెల్లువ' స్థితిలో వున్నదంటూ పొరపాటు అంచనా వేసి, చాలా నగరాలలో సాయుధ తిరుగుబాట్లకు పిలుపునిచ్చింది. ఇది భారీఎత్తున నష్టాలకూ, 1928 ఏప్రిల్ నాటికి ఆ పంథాను వదిలిపెట్టడానికీ దారితీసింది. 1928 జూన్‌లో జరిగిన సి.పి.సి. ఆరవ కాంగ్రెస్, యీ మొదటి 'అతివాద' పంథాను సరిదిద్దింది, మితవాద, 'అతివాద' పంథాలను రెంటినీ తిరస్కరిస్తూ మౌలికంగా సరియైన అవగాహనకు వచ్చింది. ఆ అవగాహనను అమలుపరచే క్రమంలోనే, ఉత్తర దండయాత్రా, నగరాలలోని తిరుగుబాట్లూ విఫలమైన తరువాత ఎర్ర సైన్యాన్ని నిర్మించే క్రమంలోనే మావో మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతం అభివృద్ధికి మరిన్ని చేర్పులను చేసాడు. ఆయన, 1928 అక్టోబర్‌లో 'చైనాలో ఎర్ర రాజ్యాధికారం ఎలా మనగలుగుతున్నది?' 1928 నవంబర్‌లో 'చింకాంగ్ పర్వతాల్లో పోరాటం' అనే రచనలు చేసాడు. చారిత్రాత్మకమైన యీ రచనలు, ఆనాడు ఏర్పడుతుండిన ఎర్రసైన్యపు నిర్మాణానికీ, అభివృద్ధికీ సైద్ధాంతిక ప్రాతిపదికను సమకూర్చాయి. ఆ రచనలు, వలసలు అర్ధవలసలలోని విప్లవాల మార్గమైన దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాకు సంబంధించిన మార్క్సిస్టు-లెనినిస్టు అవగాహన అభివృద్ధికి తొలి పునాదులను వేసాయి కూడా. ఈ అవగాహనను అమలుపరచే క్రమంలోనే మావో, క్రమ పద్ధతిలో విశాల ప్రాంతాలలో విప్లవ స్థావర ప్రాంతాలను నిర్మించడానికి నాయకత్వం వహించాడు. సోవియట్లు నిర్మించబడి చైనా సోవియట్





చేయడం కూడా, 1940 మే నుండి 1942 మే మధ్యకాలంలో ఆగిపోయింది. చివరికి కొమింటర్న్‌ను రద్దు చేయాలని నిర్ణయించబడింది. యుద్ధ పరిస్థితులలో కాంగ్రెస్‌ను జరపలేనందువలన, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ కార్యనిర్వాహక కమిటీ ప్రిసీడియం, ఇంటర్నేషనల్‌ను రద్దు చేయాలని సూచిస్తూ తీర్మానాన్ని అన్ని సభ్య శాఖలకూ పంపింది. అన్ని ముఖ్యమైన శాఖలతోసహా చాలా సెక్షన్ల ఆమోదాన్ని పొందిన తరువాత ఆ తీర్మానం 1943 మే 15న బహిరంగంగా విడుదల చేయబడింది. 1943 జూన్ 10న కొమింటర్న్ రద్దయిపోయింది.

ఆ తీర్మానం యితర విషయాలతో పాటూ యిలా పేర్కొంది. "వివిధ దేశాల చారిత్రకాభివృద్ధి మార్గాలలో వున్న లోతైన తేడాలూ, వాటి స్వభావంలోనూ వాటి సామాజిక వ్యవస్థలోని వైరుధ్యాలలోనూ సైతం వున్న తేడాలూ, వాటి ఆర్థిక, రాజకీయ అభివృద్ధి స్థాయిలోనూ ఉధృతిలోనూ వున్న తేడాలూ, చివరిగా, కార్మికుల చైతన్యస్థాయి నిర్మాణ స్థాయిలలోనూ వున్న తేడాలూ వివిధ దేశాల కార్మికవర్గం ఎదుర్కొంటున్న భిన్న సమస్యలను నిర్ణయించాయి.

"కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ కార్మికులను ఐక్యం చేయడం కోసం ఎంచుకున్న నిర్మాణరూపం కార్మికవర్గ ఉద్యమపు తొలి దశలలోని పరిస్థితులకు తగినదిగా వుండిందనీ, ఆ ఉద్యమవృద్ధి వలనా వేరు వేరు దేశాలలోని ఆ ఉద్యమపు సంక్లిష్టతల వలనా ఆ నిర్మాణరూపం యిప్పుడు సరిపడకుండా పోయిందనీ, జాతీయ కార్మికవర్గ పార్టీలు మరింతగా బలపడడానికి అది గుదిబండగా సైతం అయిందనీ గత పాతికేళ్ళలోని ఘటనల మొత్తం అభివృద్ధీ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఆర్జించిన (accumulated) అనుభవమూ నిశ్చయంగా నిరూపిస్తున్నాయి."[39] ఒక నిర్మాణ రూపాన్ని, అది ఏ అవసరాలను తీర్చవలసి వున్నదో వాటికి అది యిక ఎంతమాత్రమూ అనుగుణమైనదిగా లేకుండా పోయినప్పుడు, దానిని రద్దుచేయడమనే దానికి ఉదాహరణగా, మార్క్స్ మొదటి ఇంటర్నేషనల్‌ను రద్దు చేయడం ప్రస్తావించబడింది.

అన్ని ప్రముఖ కమ్యూనిస్టు పార్టీలూ యీ తీర్మానాన్ని ఆమోదించాయి. "చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ తన పూర్తి అంగీకారాన్ని వ్యక్తం చేసింది; కొమింటర్న్, మార్క్సిజాన్ని వక్రీకరణల నుండి పరిరక్షించడం, ప్రగతిశీల శక్తుల ఐక్యతకు సహాయపడడం, సోవియట్ యూనియన్‌కు మద్దతునివ్వడం, రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడడం అనే తన చారిత్రక కర్తవ్యాన్ని పరిపూర్తి చేసింది, కొమింటాంగ్, సి.సి.పి.ల మధ్య సహకారాన్ని ఏర్పరచడం కోసం అది తన శాయశక్తులా కృషిచేసింది; దాని నిర్మాణరూపం యిప్పుడు కాలంచెల్లినదిగా అయింది. విప్లవ పోరాటంలో సి.సి.పి. కొమింటర్న్ నుండి చాలా సహాయాన్ని పొందింది, చైనా కమ్యూనిస్టులు యిప్పుడు, చాలా కాలంగానే తమ విధానాలను స్వతంత్రంగానే నిర్ణయించుకుని, అమలులో పెడుతున్నారు."[40]

కొమింటర్న్ రద్దు కావడంతోనే 'కమ్యూనిస్టు ఇంటర్నేషనల్' పత్రిక ఆగిపోయింది. తరువాత కొద్దికాలానికే 'ద వార్ అండ్ ద వర్కింగ్ క్లాస్' అనే పత్రిక రష్యన్, తదితర భాషలలో వెలువడడం ప్రారంభమైంది. (యుద్ధం తరువాత దాని పేరు 'న్యూ టైమ్స్'గా

మార్చబడింది). యుద్ధం ముగిసాక కొద్ది కాలానికే, ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫ్ కమ్యూనిస్ట్స్ అండ్ వర్కర్స్ పార్టీస్ (కొమింన్‌ఫామ్), 1947 సెప్టెంబర్‌లో జరిగిన దాని వ్యవస్థాపక మహాసభలో ఏర్పడింది. ఇది కూడా త్వరలోనే 1956లో రద్దయిపోయింది.

### *మావో జీవితంలోని తొలి భాగం*

ఈ దశలో, పురోగమిస్తుండిన చైనా విప్లవ వర్గపోరాటం, మార్క్సిజం అభివృద్ధికి ఒక ప్రధాన కేంద్రమయింది. చైనా కమ్యూనిస్టు పార్టీ 28 ఏళ్ళపాటూ జయాపజయాలనెదుర్కొంటూ, దీర్ఘకాలిక ప్రజాయుద్ధం సాగిస్తూ, చివరికి 1949 అక్టోబర్‌లో ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ జనాభా కలిగిన దేశంలో రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవడంలో విజయవంతమైంది. ఆ పార్టీ చైర్మన్ మావో సే-టుంగ్, పలు పెడధోరణులకు వ్యతిరేకంగా సాగించిన పోరాటం ద్వారా, వివిధ రంగాలలో మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అభివృద్ధిపరచాడు. ఆయన వలసలు, అర్ధవలసలలో విప్లవాలను పురోగమింపచేసే మార్గాన్ని రూపొందించాడు. అప్పటి వరకూ ఆయన, అంతర్జాతీయ స్థాయిలో అంత ప్రముఖపాత్ర నిర్వహించకపోయినప్పటికీ, మార్క్సిజం-లెనినిజానికి ఆయన చేసిన చేర్పులు రానున్న కాలంలో అంతర్జాతీయ కార్మికవర్గం చేతుల్లో అమూల్యమైన ఆయుధాలు కానున్నాయి.

మావో సే-టుంగ్ 1893 డిసెంబర్ 26న హూనాన్ రాష్ట్రంలోని షావోషాన్ గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించాడు. ఒక ప్రైవేటుబడిలో ఆయన ప్రాథమిక విద్యను అభ్యసించాడు. అటుపిమ్మట ఆయన, క్సియాంగ్ క్సియాంగ్ కౌంటీలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలలోనూ, రాష్ట్ర రాజధాని చాంగ్షాలోని మాథ్యమిక పాఠశాలలోనూ చదువుకున్నాడు. 1911 బూర్జువా విప్లవం తరువాత ఆయన తిరుగుబాటుదార్ల నూతన సైన్యం(న్యూ ఆర్మీ)లో అర్ధ సంవత్సరంపాటూ పనిచేసాడు. 1913లో ఆయన హూనాన్ ఫోర్త్ ప్రొవిన్షియల్ నార్మల్ స్కూల్‌లో చేరి, 1918 కల్లా తన చదువును పూర్తిచేసాడు. ఆయన ఆలోచన వైవిధ్యపూరితమైన భావాలతో- కన్‌ఫ్యూషియస్ సాంప్రదాయక తాత్విక రచనల నుండి నియో హెగెలియనిజం వరకూ – ప్రభావితమైంది. చిన్ననాటినుండీ మావోలో దేశంపట్ల ప్రగాఢమైన ప్రేమ, విప్లవం పట్ల అపారమైన అనురక్తి వుండేవి.

1918 ఏప్రిల్‌లో ఆయన, చైనాను పరివర్తన చెందించడానికి నూతన మార్గాలను అన్వేషించడమన్న లక్ష్యంతో, చాంగ్షాలో నూతన ప్రజా సమాజాన్ని (న్యూ పీపుల్స్ సొసైటీ) స్థాపించాడు. 1919 మే 4 ఉద్యమం నాటికే మావోకి మార్క్సిజంతో సంబంధమేర్పడింది, దానినాయన ఆకళింపు చేసుకున్నాడు. 1919 జూలైలో ఆయన విప్లవ భావాలవ్యాప్తికోసమై క్సియాంగ్ క్సియాంగ్ రివ్యూ అనే పత్రికను ప్రారంభించాడు. ఆ మరుసటి సంవత్సరం ఆయన విప్లవ భావజాలపు అధ్యయనం, ప్రచారాల కోసమై సాంస్కృతిక అధ్యయన సమాజాన్ని (కల్చరల్ రీడింగ్ సొసైటీ) స్థాపించాడు. 1920లో చాంగ్షాలో కమ్యూనిస్టు గ్రూపులను ప్రారంభించాడు. చైనా కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకులలో ఒకనిగా మావో, 1921 జూలైలో సి.పి.సి. మొదటి జాతీయ కాంగ్రెస్‌కు – పన్నెండుమంది ప్రతినిధులలో ఒకనిగా హాజరయ్యాడు. హూనాన్ ప్రాంతీయ పార్టీ కమిటీ కార్యదర్శిగా





ఆయన చాంగ్షా, అయువాన్ కార్మికోద్యమానికి నాయకత్వం వహించాడు. 1923 జూన్‌లో జరిగిన సి.పి.సి. మూడవ జాతీయ కాంగ్రెస్‌కు మావో హాజరయ్యాడు. ఆ కాంగ్రెస్, సన్‌యెట్-సేన్ నాయకత్వంలోని కొమింగ్‌టాంగ్ పార్టీ సహకారంతో సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక జాతీయ ఐక్యసంఘటనను పెంపొందింపజేయాలనీ, వ్యక్తులుగా పార్టీ సభ్యులు కొమింగ్‌టాంగ్ పార్టీలో చేరాలనీ నిర్దేశించింది. 1924, 1926లలో జరిగిన మొదటి, రెండవ కొమింగ్‌టాంగ్ జాతీయ కాంగ్రెస్‌లు మావోను దాని కేంద్ర కార్యనిర్వాహక కమిటీకి ప్రత్యామ్నాయ సభ్యునిగా ఎన్నుకున్నాయి. ఆయన, కొమింగ్‌టాంగ్ కేంద్ర ప్రచారశాఖ అధిపతిగా పనిచేసాడు, రాజకీయ వారపత్రికకు సంపాదకత్వం వహించాడు, రైతు ఉద్యమ శిక్షణ సంస్థలో ఆరవ తరగతికి నిర్దేశకత్వం వహించాడు.

### *వలసలు, అర్ధవలసలలోని విప్లవ మార్గం*

1924 నుండి 1926 ప్రారంభంవరకూ కార్మికవర్గమూ, రైతాంగమూ సాగించిన గొప్ప పోరాటాలతో చైనా విప్లవం వేగంగా పురోగమించింది. 1925 మే 30 సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో అన్ని సెక్షన్ల ప్రజలూ పాల్గొన్నారు. దేశం, విప్లవం ప్రతీఘాతుక విప్లవాల మధ్య నిర్ణయాత్మక యుద్ధ ప్రాంగణంలో వుండింది. అయితే ఆనాడు సి.పి.సి.ని రెండు పెడధోరణులు పట్టి పీడించాయి. అప్పటి ప్రధాన కార్యదర్శి చెన్ టు-షి నాయకత్వంలోని మితవాద అవకాశవాద ముఠా, "బూర్జువా ప్రజాస్వామిక విప్లవానికి బూర్జువావర్గమే నాయకత్వం వహించి తీరాలనీ, దాని లక్ష్యం బూర్జువా రిపబ్లిక్ స్థాపనేననీ, కార్మికవర్గం ఐక్యం కావలసిన ఏకైక ప్రజాస్వామిక శక్తి బూర్జువావర్గమేననీ భావించింది. . . . . . మరోవంక చాంగ్ కువో-టావో ప్రాతినిధ్యం వహించిన 'అతివాద' అవకాశవాదులు కార్మికవర్గ ఉద్యమాన్ని మాత్రమే చూసారు; రైతాంగాన్ని సైతం వారు విస్మరించారు."[41]

ఈ రెండు పెడధోరణులతోనూ పోరాడుతూ మావో, మార్క్సిస్టు సిద్ధాంతం అభివృద్ధికి ప్రధానమైన తొలి దోహదాన్ని చేసాడు. 1926 మార్చిలో ఆయన సుప్రసిద్ధమైన "చైనా సమాజంలోని వర్గాల విశ్లేషణ" అనే రచన చేసాడు. 1927 మార్చిలో ఆయన "హూనాన్ రైతు ఉద్యమంపై నివేదిక"ను సమర్పించాడు. ఈ రచనలలో మావో, సరియైన మార్క్సిస్టు-లెనినిస్టు దృక్పథంపైనా, పద్ధతిపైనా, వలసలలోని జాతీయ విప్లవం గురించిన లెనిన్ థీసిస్‌పైనా ఆధారపడి నూతన ప్రజాస్వామిక విప్లవానికి సంబంధించిన మౌలిక భావాలను అభివృద్ధిపరచాడు. చైనా విప్లవంలో ఎవరు శత్రువులు-ఎవరు మిత్రులు, ఎవరు నాయకత్వశక్తి, ఎవరు నమ్మదగిన మిత్రులు ఎవరు ఊగిసలాడే మిత్రులు అనే ప్రశ్నలకు ఆయన జవాబు చెప్పాడు. ఏమార్గం ద్వారా ప్రజాబాహుళ్యాన్ని సమీకరించాలో, విప్లవ ప్రభుత్వాన్ని ఏర్పరచాలో, రైతాంగ సాయుధ బలగాలను నిర్మించాలో కూడా ఆయన తెలియజేసాడు. చైనాలోని మొదటి విప్లవ యుద్ధంలోని కీలక ఘట్టమైన ఉత్తర దండయాత్రా కాలంలో విప్లవ శక్తులకు అందించవలసిన నిర్దేశకత్వానికి మావో అందించిన స్పష్టమైన దృక్పథమిది(పర్‌స్పెక్టివ్). అయితే, యీ భావాలు చైనా విప్లవ పురోగమనం కొలిమిలో పోతపోయబడినవే అయినప్పటికీ, సామ్రాజ్యవాదంచే పీడింపబడుతుండిన దేశాలలో ఆనాడు

పరాక్రమంవలనా, కమ్యూనిస్టు ప్రతిఘటన వలనా దాదాపుగా తూర్పు యూరప్ అంతటా కమ్యూనిస్టు పార్టీల నాయకత్వాన జనతా ప్రజాస్వామికాలు ఏర్పడ్డాయి. వీటికి తోడు ఆసియాలో ఉత్తర వియత్నాం, ఉత్తర కొరియా, చైనాలలో కమ్యూనిస్టు పార్టీలు విప్లవం ద్వారా రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకున్నాయి. ఆ వెనువెంటనే 1948లో యుగోస్లావియా బయటకు పోయినప్పటికీ, సోవియట్ యూనియన్ నాయకత్వంలో మానవాళిలో మూడవ వంతుతో కూడిన శక్తివంతమైన సోషలిస్టు శిబిరం ఏర్పడింది.



53

రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది.

అయితే, 'అతివాద' భావాలు తిరిగి పార్టీలో ప్రాబల్యం సంపాదించడం ప్రారంభమై, 1930 కల్లా పార్టీ నాయకత్వాన్ని చేజిక్కించుకున్నాయి. రెండు అతివాద పంథాలు - 1930 నాటి లిలి-సాన్ పంథా, 1931-34 మధ్యకాలంనాటి వాంగ్‌మింగ్ పంథా పార్టీలో ఆధిపత్యం వహించాయి, ఎనలేని హాని కలుగజేసాయి. చాంగ్ కై-షేక్ చక్రదిగ్బంధనాన్ని బద్దలుకొట్టి నూతన విజయాలు సాధించడంకోసమై 1934 అక్టోబర్ నుండి వ్యూహాత్మకమైన మార్పు (strategic shift) ను చేపట్టాలని నిర్ణయింపబడింది. ప్రపంచాన్ని కుదిపివేసిన ఆ వ్యూహాత్మక మార్పే సుప్రసిద్ధమైన లాంగ్ మార్చ్. ఈ లాంగ్ మార్చ్ సాగే క్రమంలోనే 1935 జనవరిలో సి.పి.సి. సున్‌యి ప్లీనం జరిగి, పార్టీ నాయకత్వం మావో చేతుల్లోకి వచ్చింది, ఆయన విధానాలు అమలులోకి వచ్చాయి. జపాన్ 1931 లో ఈశాన్య చైనాపై దాడిచేసి ఆక్రమించినప్పటినుండీ దేశవ్యాప్తంగా జపాన్ వ్యతిరేక ఉద్యమం రోజురోజుకీ వృద్ధి చెందుతూ వుండింది. జపాన్ వ్యతిరేక ఉద్యమాన్ని ఉత్తమంగా సమన్వయపరచగలగడం కోసమై ఉత్తర దిశగా లాంగ్ మార్చ్‌ను కొనసాగించాలని అప్పుడే నిర్ణయించబడింది.

## *జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా ఎత్తుగడలు*

లాంగ్ మార్చ్ పూర్తయిన వెనువెంటనే మావో, అంతర్యుద్ధాన్ని అంతంచేసి జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా యుద్ధంలోకి సాధ్యమైనన్ని ఎక్కువ శక్తులను ఐక్యం చేసేందుకుగానూ, ఒక నూతన ఎత్తుగడల ప్రాతిపదికను (ఓరియంటేషన్) చేపట్టి, అమలుపరచడంపైన కేంద్రీకరించాడు. ఆయన రచించిన 'జపాన్ సామ్రాజ్యవాద వ్యతిరేక ఎత్తుగడల గురించి' మార్క్సిస్టు-లెనినిస్టు ఐక్యసంఘటనా ఎత్తుగడలకు సంబంధించి ఒక ముఖ్యమైన అభివృద్ధి. ఆ తరువాతి కాలంలో, 1973లో ఆయన రచించిన 'జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా కాలంలో చైనా కమ్యూనిస్టు పార్టీ కర్తవ్యాలు' పై నివేదికలో మరింతగా అభివృద్ధి పరచాడు. చైనా అంతర్గత, బహిర్గత వైరుధ్యాల అభివృద్ధి దశను అద్భుత ప్రతిభతో వివరిస్తూ మావో, జపాన్ దురాక్రమణ వలన ప్రధాన వైరుధ్యం మారడాన్నీ, తత్పర్యవసానంగా ఆ నూతన పరిస్థితిని ఎదుర్కోవడానికిగానూ ఐక్యసంఘటనా ఎత్తుగడలలో వచ్చిన మార్పులనూ వివరించాడు. విప్లవ సమస్యలను పరిష్కరించడం కోసమై మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని వుపయోగించడానికీ, ఆ క్రమంలో దాన్ని అభివృద్ధి చేయడానికీ ఆ రచన చక్కటి ఉదాహరణ.

## *ఈ కాలంలో మావో మార్క్సిజం-లెనినిజానికి యితరత్రా చేసిన దోహదం*

దాదాపుగా యిదే సమయంలో ఆయన 'ఆచరణ', 'వైరుధ్యాలు' అనే రెండు తాత్విక వ్యాసాలు రచించాడు. అవి మార్క్సిస్టు జ్ఞానసిద్ధాంతానికీ, గతితర్కానికీ సంబంధించి మావో చేసిన అత్యంత అద్భుతమైన గొప్ప రచనలు. చైనా పార్టీలో ఆనాడు విస్తారంగా వ్యాపించివున్న స్వీయాత్మకవాదం, పిడివాదాలపైన దాడిగా ఆయన వాటిని రచించాడు. అవి, సార్వత్రికమైన మార్క్సిస్టు తాత్విక భావనలను అభివృద్ధిపరచడానికీ, అంతర్జాతీయ

కార్మికవర్గానికీ వాటిని సరళమైన రీతిలో వివరించడానికీ కూడా వుపయోగపడ్డాయి.

'చైనా విప్లవ యుద్ధంలోని వ్యూహాత్మక సమస్యలు' అన్న రచనను కూడా మావో యీ కాలంలోనే రాసాడు. అందులో ఆయన మార్క్సిస్టు-లెనినిస్టు మిలిటరీ విజ్ఞానశాస్త్రాన్నీ, దానిని చైనా విప్లవ యుద్ధానికి అన్వయించడాన్నీ ఒక క్రమపద్ధతిలో వివరించాడు. ఆ రచన, ఆయన తరువాతి కాలంలో (1938 మేలో) రాసిన 'జపాన్ వ్యతిరెక గెరిల్లా యుద్ధంలోని వ్యూహాత్మక సమస్యలు,' 'దీర్ఘకాలిక ప్రజాయుద్ధం గురించి' అనే వాటితో కలిసి, మార్క్సిస్టు-లెనినిస్టు మిలిటరీ విజ్ఞానశాస్త్రాన్ని ఒక నూతనమైన స్థాయికి (new plane) తీసుకుపోయాయి. అవి విజయవంతమైన చైనా ఎర్ర సైన్యానికి మార్గదర్శకత్వం వహించడం మాత్రమే కాదు, ప్రపంచ వ్యాప్తంగా జాతీయ విముక్తి యుద్ధాలకు పునాదులను వేసాయి.

నూతన ప్రజాస్వామిక విప్లవ సిద్ధాంతం గురించిన మావో యిచ్చిన సమగ్రమైన వివరణ, యీ కాలంలోని మార్క్సిస్టు విజ్ఞానశాస్త్రంలోని మరొక ముఖ్యమైన అభివృద్ధి. ప్రత్యేకించి అది, 1939-40 మధ్య కాలంలో ఆయన రచించిన 'నూతన ప్రజాస్వామికం,' 'చైనా విప్లవం, చైనా కమ్యూనిస్టు పార్టీ,' 'కమ్యూనిస్టు పత్రికకు పరిచయం' రచనలలో కనబడుతుంది. ఆ రచనలలో ఆయన, నూతన ప్రజాస్వామికానికి సుస్థిరమైన సైద్ధాంతిక ప్రాతిపదికను పాదుకొలిపి, విప్లవ చోదక శక్తులనూ, కర్తవ్యాలనూ పేర్కొన్నాడు. అంతేకాదు, విప్లవాన్ని విజయవంతంగా పరిపూర్తి చేయడానికిగానూ ఐక్యసంఘటన, ప్రజాసైన్యం, కమ్యూనిస్టు పార్టీ అనే మూడు మంత్రదండాలను అభివృద్ధిపరచవలసిన ఆవశ్యకతను ఆయన ముందుకు తెచ్చాడు.

## *చైనా ప్రజావిప్లవ విజయం*

ఈ సైద్ధాంతిక ఆయుధాలతో సాయుధులైన చైనా ప్రజలు మొదట జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా యుద్ధంలోనూ, అటుపిమ్మట చాంగ్ కై-షేక్ నాయకత్వంలోని ప్రతీఘాతుకులుకు వ్యతిరేకంగానూ విజయం సాదించారు. లాంగ్ మార్చ్ ముగిసేనాటికి కేవలం 20,000 లకు పైబడి వునన బలంగా వుండిన ఎర్ర సైన్యం, 1945లో జపాన్ వ్యతిరేక యుద్ధం ముగిసేసరికి 10,00,000 ల బలం కలిగినదిగా మారింది. ఆ సమయంలో, 1945 ఏప్రిల్ జరిగిన సి.పి.సి. ఏడవ కాంగ్రెస్‌కు మావో 'మిశ్రమ ప్రభుత్వం గురించి' అనే నివేదికను సమర్పించాడు. అందులో ఆయన సవివరంగా జపాన్ వ్యతిరేక యుద్ధాన్ని క్రోడీకరించాడు, ఆనాటి అంతర్జాతీయ జాతీయ పరిస్థితిని విశ్లేషించాడు, జపాన్ బలగాల ఓటమి తరువాత సైతం కొమింగ్‌టాంగ్‌తో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు నిర్దిష్టమైన కార్యక్రమాన్ని యిచ్చాడు. అయితే జపాన్‌పైన విజయం సాధించిన తరువాత, చాంగ్ కై-షేక్ అమెరికా సామ్రాజ్యవాదం అండనూ, తన మిలిటరీ బలగాల ఆధిక్యతనూ చూసుకుని మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు కోసం చేసిన ఎలాంటి సమంజసమైన ప్రతిపాదనలైనాగానీ అంగీకరించ నిరాకరించాడు. ఆ సమయంలో సి.పి.సి.కి "అంతర్యుద్ధం వద్దు, చాంగ్ కై-షేక్‌తో అది సహకరించాలి, లేకుంటే చైనా జాతి నశించి పోతుందంటూ స్టాలిన్ చైనా విప్లవం చేయకుండా వారించాలని ఆశించాడు."[42] ఏదేమైనాగానీ మావో నాయకత్వంలోని సి.పి.సి. ముందుకుసాగి, మూడవ విప్లవ అంతర్యుద్ధంగా ప్రసిద్ధి చెందిన పోరాటాన్ని సాగించింది. మావో రూపొందించిన మార్క్సిస్టు సైద్ధాంతిక పరికరాలను వుపయోగించి సి.పి.సి., అమెరికా దన్నుతో నిలిచిన కొమింగ్‌టాంగ్‌పైన నాలుగేళ్ళలోగానే దేశవ్యాప్త విజయాన్ని సాధించింది.

చైనా విజయం సాధించి, మానవాళిలో మూడవ వంతుతో కూడినటువంటి, అజేయమైనదిగా అనిపించినటువంటి సోషలిస్టు శిబిరం ఏర్పడడంతో ప్రపంచ వ్యాప్తంగా వుండిన మార్క్సిస్టు-లెనినిస్టుల, కార్మికవర్గపు హృదయాలు ఆనందంతో వుప్పొంగిపోయాయి. అయితే మావో ముందున్న సవాళ్ళను గురించీ, రానున్నకాలంలోని ప్రమాదాలను గురించీ ఒక సూచన (idea) యిచ్చాడు. సి.పి.సి. 28వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 1949లో మావో 'ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వం గురించి' అనే ప్రసంగం చేశాడు. అందులో ఆయన యిలా అన్నాడు, "మన పార్టీ జీవితంలో 28 ఏళ్ళంటే సుదీర్ఘమైన కాలమే. ఈ కాలంలో మనం ఒకే ఒక్క పనిని విజయవంతంగా పూర్తి చేసాం - మనం విప్లవ యుద్ధంలో మౌలికమైన విజయాన్ని సాధించాం. అందుకుగాను వేడుక జరుపుకోవాల్సిందే, ఎందువలనంటే యిది ప్రజా విజయం, ఎందువలనంటే యిది చైనా వంటి పెద్ద దేశంలో సాధించిన విజయం. అయితే, మనం చేయాల్సిన పని యింకా చాలా వుంది; ఒక ప్రయాణంతో పోల్చి చెప్పాలంటే, మనం గతంలో చేసిన పనిని పదివేల లీ ల సుదీర్ఘ ప్రయాణంలోని మొదటి అడుగు మాత్రమే."[43]

## *సోషలిస్టు శిబిరం ఏర్పాటు*

రెండవ ప్రపంచ యుద్ధం ముగిసేసరికి సామ్రాజ్యవాద ప్రపంచాన్ని మరొక తీవ్ర విప్లవ సంక్షోభం ముంచెత్తింది. 5 కోట్ల 40 లక్షల మంది ప్రాణాలను బలిగొన్న ఆయుద్ధం, అమెరికా మినహా మిగతా ప్రధాన సామ్రాజ్యవాద దేశాలన్నింటి ఆర్థిక వ్యవస్థలనూ నాశనం చేసింది. పాత వలసవాద శక్తులు తమ వలసలను నిలబెట్టుకోగల స్థితిలో లేకుండినాయి. అందువలన జాతీయ విముక్తి పోరాటాల వెల్లువలో సామ్రాజ్యవాద ప్రపంచంలోని అన్ని సామ్రాజ్యాలు కుప్పకూలిపోయాయి. సామ్రాజ్యవాదుల ప్రత్యక్ష పాలన సాధ్యంకాదనేది స్పష్టంకావడంతోనే ఇంగ్లండ్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వలసవాద వ్యవస్థలు వెంటనే అందుకు తలొగ్గాయి. జపాన్ సామ్రాజ్యం యుద్ధంలో ఓటమితోనే, 1945లోనే కుప్పకూలిపోయింది. వెంటనే డీకాలనైజేషన్‌కు గురైనటువంటి, లాంఛనంగా స్వాతంత్ర్యం యివ్వబడినటువంటి దేశాలు: 1945 లో సిరియా, లెబనాన్; 1947లో ఇండియా, పాకిస్థాన్; 1948లో బర్మా, సిలోన్ (శ్రీలంక), డచ్ తూర్పు ఇండియా దీవులు(ఇండోనేషియా). ఈలోగా వలసలన్నింటిలోనూ జాతీయ విముక్తి కోసమై ప్రజా ఉద్యమాలూ, సాయుధ పోరాటాలూ కొనసాగాయి.

ఇదిలావుండగా, పెద్ద సంఖ్యలో కొన్ని దేశాలు నేరుగా సోషలిస్టు శిబిరంలో చేరిపోయాయి. యుద్ధకాలంలో అనుసరించిన సరైన ఎత్తుగడల వలనా, సోవియట్ ఎర్ర సైన్యపు

ధనిక, పేద దేశాల మధ్య అసమానతను తీవ్రంగా పెంచే స్వభావం కలిగినది. అయితే, 1970ల మొదటికల్లా యీ అంశాలన్నీ సాచ్యురేషన్ పాయింట్‌కు చేరాయి[ఆర్థిక విస్తరణపై అవి సానుకూలంగా చూపగల ప్రభావమంతా పూర్తయిపోయింది-అను]. నిజానికి అమెరికా 1960ల చివరినుండి, లాభంరేటు అధికస్థాయిలో పడిపోయి ఆర్థిక తిరోగమనం (recession) లోకి పోవడం ప్రారంభమైంది. బంగారు డాలరు ప్రాతిపదికగా నిలిచిన బ్రెట్టన్ వుడ్స్ అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థ 1971లో కుప్పకూలిపోయింది. 1972-73లో ధరలు బాగా పెరిగిపోయాయి. చివరికి 1973లో చమురు ధరలు విపరీతంగా పెరిగి ప్రపంచ సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో పడింది. దాని ప్రభావం ఎంతటి దిగ్భ్రాంతికరమైనదంటే, 'అభివృద్ధి చెందిన మార్కెట్ ఆర్థిక వ్యవస్థలు'గా పిలవబడే దేశాల పారిశ్రామిక ఉత్పత్తి కేవలం ఒక్క ఏడాదిలో 10% శాతం పడిపోయింది; కాగా, వాటి అంతర్జాతీయ వాణిజ్యం 13% పడిపోయింది. అవి ఒక దీర్ఘకాలికమైన ఆర్థిక ప్రతిష్టంభనా (stagnation) స్థితిలోకి నెట్టివేయబడ్డాయి. అవి దానినుండి యింకా కోలుకున్న సూచనలే కనబడడంలేదు. యీ తొలి దశలో, యుద్ధానంతర కాలంలోని దీర్ఘకాలికమైన యీ విస్తరణకు మించి సోషలిస్టు దేశాలు ధీటుగా అభివృద్ధి చెందాయి. నిజానికి, సోవియట్ యూనియన్ యాభైలలో 5.7% రేటున వృద్ధి చెందింది. ఇది పశ్చిమదేశాల వృద్ధికంటే చాలా ఎక్కువ. ఇతర సోషలిస్టు దేశాలు సైతం త్వరితగతిని వృద్ధిచెందాయి. అయితే పెట్టుబడిదారీ పునరుద్ధరణ తరువాత, యీ వృద్ధిరేటు పడిపోవడం ప్రారంభమైంది. రష్యా వృద్ధిరేటు 1960లలో 5.2% కు, 1970ల ప్రథమార్థ భాగంలో 3.7% నికి పడిపోయింది.

### *ఆధునిక రివిజనిజం, సోషలిస్టు శిబిరం కుప్పకూలి పోవడం*

1953లో స్టాలిన్ మరణానంతరం, కృశ్చేవ్ నాయకత్వంలోని ముఠా కుట్రకు పాల్పడి, ఆనాడు అంతర్జాతీయ కార్మికవర్గపు ప్రధాన పార్టీగా వుండిన సి.పి.ఎస్.యు. పైన ఆధిపత్యాన్ని సంపాదించింది. ఆ ముఠా, పార్టీలోని విప్లవకారులను వెళ్ళగొట్టింది లేదా చంపివేసింది. మొట్టమొదటి సోషలిస్టు దేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించే క్రమాన్ని ప్రారంభించారు. సామ్రాజ్యవాద శిబిరంతో ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదంతో సంబంధాలు పెంపొందించుకోసాగింది. 1956 కల్లా ఆ ముఠా పార్టీపైన గట్టి పట్టును సంపాదించి, సి.పి.ఎస్.యు. 20వ కాంగ్రెస్‌లో యితర కమ్యూనిస్టు పార్టీలలోకి తమ రివిజనిస్టు విషాన్ని వ్యాపింపచేయడం మొదలుపెట్టింది. అదే సమయంలో ఆ ముఠా స్టాలిన్ వ్యక్తిపూజ అనే దానిపైన దాడి ప్రారంభించి, తమ రివిజనిస్టు మూడు శాంతియుతాల సిద్ధాంతాన్ని - శాంతియుత పరివర్తన, శాంతియుత సహజీవనం, శాంతియుత పోటీలను ప్రవేశపెట్టింది.

ప్రపంచంలోని అత్యధిక కమ్యూనిస్టు పార్టీల నాయకత్వాలు రివిజనిస్టు కృశ్చేవ్ ప్రతిపాదించిన రివిజనిస్టు పంథాను ఆమోదించాయి. అప్పటికే, చాలామంది ప్రముఖ నాయకులూ, చాలా ప్రముఖ పార్టీలూ తమ తమ దేశాలలో ఆ రివిజనిస్టు పంథాను





## ఎనిమిదవ అధ్యాయం

# అయిదవ దశ : 1949-1976

### *సాధారణ సంక్షోభంలోని రెండవ దశ*

పెట్టుబడిదారీ విధానంలోని సాధారణ సంక్షోభపు రెండవ దశ రెండవ ప్రపంచ యుద్ధంతో ప్రారంభమైంది. ప్రధాన సామ్రాజ్యవాద దేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్లు యుద్ధంలో పెద్ద ఎత్తున వినాశనానికి గురికావడం వలన యీ దశ, యుద్ధం తరువాత దాదాపుగా ఒక దశాబ్దంపాటూ కొనసాగింది. స్టాలిన్ పేర్కొన్నట్లు, ఏక మొత్తంగా వుండిన ప్రపంచ పెట్టుబడిదారీ మార్కెట్టు విచ్ఛిన్నం కావడమనేది, రెండవ ప్రపంచ యుద్ధం వలన కలిగిన అత్యంత ముఖ్యమైన ఆర్థిక పర్యవసానం. ప్రధాన పెట్టుబడిదారీ దేశాలు దోచుకునే ప్రపంచ వనరుల పరిధి నిజానికి కుచించుకు పోయింది. డీకాలనైజేషన్ వలనా, మూడవ ప్రపంచ దేశాలను తమ యిష్టానుసారం కొల్లగొట్టగలిగిన శక్తి సామ్రాజ్యవాదులకు లేకపోవడం వలనా సాధారణ సంక్షోభం మరింత లోతైనదిగా విస్తరించడం కొనసాగింది. ఆ దేశాలు యింకా యుద్ధ వినాశనం నుండి కోలుకోనూలేదు, తీవ్ర విప్లవ సంక్షోభం నుండి బయట పడనూలేదు.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలోని సామ్రాజ్యవాద వ్యతిరేక, వలసవాద వ్యతిరేక పోరాటాల వెల్లువ కొనసాగింది. పర్షియా (ఇరాన్) ప్రజా ఉద్యమం 1951లో డాక్టర్ మొహమ్మద్ ముసాదిక్‌ను అధికారంలోకి తెచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే అతడు పశ్చిమ దేశాల చమురు కంపెనీలను జాతీయం చేసాడు. అందుకుగానూ, ఇంగ్లండు, అమెరికా గూఢచారి సంస్థలు 1953లో కుట్ర నిర్వహించి అతడిని కూలదోసాయి. నయా వలసవాద దశలో (పీరియడ్) సామ్రాజ్యవాదం ప్రభుత్వాలను నియంత్రించడం కోసం వుపయోగించే అతి ముఖ్య సాధనంగా మారిన యిలాంటి కుట్రలలో యిది మొదటిది. 1952లో 'ఫ్రీ ఆఫీసర్స్' కుట్ర ద్వారా నాజర్ అధికారంలోకి వచ్చాడు. బ్రిటన్, ఫ్రాన్స్‌లు 1956 సూయజ్ యుద్ధంలో అతడిని ఇజ్రేల్ సహాయంతో కూలదోయాలని విఫల యత్నం చేసాయి. 1958లో ఇరాక్ తన సొంత ప్రభుత్వాన్ని ఏర్పరచుకుంది.

1950లలో చాలా జాతీయ విముక్తి ఉద్యమాలు తమ లక్ష్య సాధనకై గెరిల్లా యుద్ధాన్ని చేపట్టాయి. వియత్నాం, లావోస్, కంబోడియా ప్రజలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఫ్రెంచి వారికి వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని సాగించింది యీ కాలంలోనే. అలాగే, అల్జీరియా ప్రజలు, 1954 నుండి 1962 వరకూ, చివరికి ఫ్రెంచివారు ఆ దేశాన్ని వీడిపోయేంతదాకా తీవ్ర సాయుధ పోరాటాన్ని సాగించవలసి వచ్చింది.

బ్రిటీషు వారికి వ్యతిరేకంగా మలయా, కెన్యా, సైప్రస్‌లలో కూడా సాయుధ గెరిల్లా పోరాటం జరిగింది. అయితే, 1959 జనవరి 1న జరిగిన క్యూబా విప్లవం, అమెరికా కీలుబొమ్మ, నియంతా, అవినీతిపరుడూ అయిన బాటిస్టాను కూలదోసి, ప్రపంచ అగ్రరాజ్యమైన అమెరికాను సూటిగా సవాలు చేసింది. మిలిటరీపరంగా క్యూబా సాయుధ విప్లవం అంత పెద్దదిగానీ లేక దీర్ఘకాలికమైనదిగానీ కాదు. కానీ క్యూబా అమెరికాకు అత్యంత చేరువలో వుండడం వలన అమెరికా పాలకవర్గాలు ఆ విప్లవాన్ని తమ ఆధిపత్యానికి ప్రత్యక్షమైన సవాలుగా పరిగణించాయి. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన ఫెడల్ కాస్ట్రో, చే గువేరాలు కమ్యూనిస్టులు కారు. క్యూబా కమ్యూనిస్టు పార్టీ కొంతకాలం వారి పట్ల వ్యతిరేకంగా వుండింది కూడా. అయితే, విప్లవం విజయం సాధించాక ఏడాది పైబడినాక, అమెరికా పట్ల వారికున్న వ్యతిరేకత వారికి కమ్యూనిజం పట్ల విశ్వాసాన్ని కుదిర్చింది, వారు తమను తాము కమ్యూనిస్టులుగా ప్రకటించుకున్నారు. మొత్తంగా అమెరికా ఖండంపైన పెత్తనం చెలాయించే సామ్రాజ్యవాద శక్తిని, ప్రపంచంలో మొట్టమొదటి అగ్రరాజ్యంగా అవతరించిన సామ్రాజ్యవాద శక్తిని సవాలుచేసి గెలవడం సాధ్యమేనని క్యూబా విప్లవం రుజువు చేసింది. అందువలన ఆ విప్లవ విజయం ప్రపంచ వ్యాప్తంగా, ప్రత్యేకించి లాటిన్ అమెరికాపైన ప్రభావాన్ని చూపింది.

ఈ కాలంలోనే జరిగిన మరొక పోరాటం- కొరియా యుద్ధం. అది, అమెరికా సామ్రాజ్యవాదంలోని సంక్షోభానికీ, నిరాశనుండి పుట్టిన దాని దుస్సాహసానికీ అద్దం పడుతుంది. అమెరికా సామ్రాజ్యవాదులు కొరియాలోని కమ్యూనిస్టు విప్లవాన్ని కాలరాచివేసి డెమోక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియాను స్వాధీనం చేసుకోవడం కోసం, ఈశాన్య చైనాలోకి చొరబడడం కోసం తమ సాయుధ బలగాల పూర్తి బలాన్ని రంగంలోకి దించారు. నాలుగేళ్ళ యుద్ధం (1950-53) తరువాత కూడా ఉత్తర కొరియాలోని కమ్యూనిస్టు విప్లవం అజేయంగా నిలిచింది. అయితే, దక్షిణ కొరియా అమెరికా నిలబెట్టిన ప్రభుత్వం చేతుల్లోనే వుండిపోయింది. ఆ యుద్ధంలో, నలభైలక్షల మంది చనిపోయారని అంచనా. అందులో యాభై వేలమంది అమెరికా సైనికులు. ఈ యుద్ధం, బ్రహ్మాండమైన ఆర్థిక, మిలిటరీ బలాన్ని కలిగివుండినప్పటికీ నూతన అగ్రరాజ్యం ప్రజా పోరాటాలముందు కాగితపు పులి మాత్రమేనని రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలంలో రుజువు చేసిన మొదటి యుద్ధం కావడం వలన, అత్యంత కీలకమైనది.

## *చైనా విప్లవ మార్గం*

చైనా ప్రజా రిపబ్లిక్ ఏర్పడిన వెంటనే మావో సోవియట్ రష్యాను సందర్శించాడు. ఆయన అక్కడ గడిపిన రెండు నెలల కాలంలో, స్టాలిన్‌తో వివరంగా జరిపిన చర్చల తదుపరి చారిత్రక ప్రాముఖ్యతగలిగిన వివిధ ఒప్పందాలపైన సంతకాలు జరిగాయి. వలస, అర్ధవలస దేశాలకు సంబంధించి చైనా విప్లవ మార్గపు ప్రాముఖ్యతను అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం గుర్తించినది కూడా యీ కాలంలోనే. 1950 జనవరి 27న కొమిన్‌ఫాం పత్రిక 'ఫర్ ఎ లాస్టింగ్ పీస్ ఫర్ ఎ పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం యిలా పేర్కొంది,





"చైనా ప్రజలు చేపట్టిన మార్గం. . . . చాలా వలస, పరాధీన దేశాల ప్రజలు తమ జాతీయ స్వాతంత్ర్యం కోసం, జనతా ప్రజాస్వామికం కోసం చేసే పోరాటంలో చేపట్టవలసిన మార్గం.

" కార్మికవర్గం, సామ్రాజ్యవాదులకూ వారి తొత్తులకూ వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధపడే అన్ని వర్గాలతోనూ, పార్టీలతోనూ, గ్రూపులతోనూ, సంస్థలతోనూ తప్పక ఐక్యం కావాలనీ, కార్మికవర్గ నాయకత్వాన, దాని అగ్రగామి దళమైన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన విశాలమైన దేశవ్యాప్త ఐక్యసంఘటనను నిర్మించాలనీ, చైనా ప్రజల విజయవంతమైన జాతీయ విముక్తి పోరాట అనుభవం బోధిస్తున్నది. . . . . .

"జాతీయ విముక్తి పోరాటం విజయవంతంగా పరిపూర్తి కావడానికిగానూ, ఆవశ్యకమైన అంతర్గత పరిస్థితులు అనుమతించినప్పుడు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ప్రజా విముక్తి సైన్యాలను ఏర్పాటు చేయడమనేది ఒక నిర్ణయాత్మకమైన షరతు."[44]

ఈ విధంగా మావోచే అభివృద్ధి చేయబడిన మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతం-మావోయిజంగా – సార్వత్రికంగా అన్వయింపబడగలిగేదిగా గుర్తింపును పొంది, ప్రపంచ వ్యాప్తంగా వుండిన, ప్రత్యేకించి వలస అర్ధవలస దేశాలలోని నిజమైన విప్లవకారులకు మార్గదర్శకత్వం కావడం ప్రారంభమైంది. అదే సమయంలో చైనా, వెనుకబడిన అర్ధవలస అర్ధభూస్వామ్య సమాజాన్ని సోషలిస్టు మార్గం పైకెక్కించడమనే చారిత్రక కర్తవ్యాన్ని ప్రారంభించింది. మావో మార్గదర్శకత్వాన అది 'మూడేళ్ళ సన్నాహం, పదేళ్ళ ప్రణాళికాబద్ధమైన ఆర్థిక నిర్మాణం' అనే విదానాన్ని చేపట్టి, తొలి కాలంలో గణనీయమైన విజయాలను సాధించింది.

## *ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విస్తరణ*

1950ల మధ్యకల్లా ప్రధాన సామ్రాజ్యవాద శక్తులన్నీ కొరతల సమస్యను అధిగమించాయి. అమెరికా సామ్రాజ్యవాదం సహాయంతో అవి స్థిరత్వాన్ని సాధించాయి. 1950ల మధ్యకల్లా యీ దేశాల ఆర్థిక వ్యవస్థలు యుద్ధపూర్వపు ఉత్పత్తి స్థాయిని అధిగమించి వేగంగా విస్తరించనారంభించాయి. ఆ తరువాత దశాబ్దిన్నరకాలంపాటూ అవి యిలా వేగంగా విస్తరించి, చివరకు 1970ల మొదటినుండి దీర్ఘకాలికమైన ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. 1950ల మొదటి భాగం నుండి 1970ల మొదటి భాగంవరకూ గల కాలంలో వస్తుతయారీ పరిశ్రమల ఉత్పత్తి నాలుగురెట్లు పెరిగింది, వస్తుతయారీ రంగపు ప్రపంచ వాణిజ్యం పదిరెట్లు వృద్ధి చెందింది. మొత్తం శక్తి (energy) వినియోగం కూడా బాగా పెరిగింది. అమెరికా విషయంలో అది నిజానికి 1950-1973 మధ్యకాలంలో మూడురెట్లు అయింది. యుద్ధానంతర కాలంలోని యీ దీర్ఘకాలికమైన విస్తరణకు కొన్ని ప్రధాన కారణాలు యివి: యుద్ధ విధ్వంసానికి గురైన పశ్చిమ యూరప్, జపాన్‌ల పునర్నిర్మాణం; కొరియా, ఇండో చైనాలలో పెద్ద యుద్ధాలతోపాటూ శాంతి కాలంలో శాశ్వతమైన యుద్ధ ఆర్థిక వ్యవస్థలు ఆవిర్భవించుట; మూడవ ప్రపంచంలోని కొత్త మార్కెట్లు; కొత్త పరిశ్రమలు; ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం పెద్ద ఎత్తున జోక్యం చేసుకొనుట. అయితే యీ విస్తరణ,

మార్గీయులకూ వ్యతిరేక పోరాటంలో కూడా అది కీలకమైనదైనందువలనా మావో ఆ స్టాలిన్ రచనను, సోవియట్ రాజకీయ అర్ధశాస్త్ర పాఠ్యగ్రంథంతోపాటూ అధ్యయనం చేయవలసిందిగా సూచించాడు.

ఈ ప్రధానమైన అధ్యయన, చర్చాక్రమమూ, మావో స్వయంగా అందులో చురుగ్గా పాల్గోవడమూ సోషలిస్టు రాజకీయ అర్ధశాస్త్రానికి సంబంధించిన అవగాహన మరింతగా అభివృద్ధి చెందడానికి దోహదపడ్డాయి. సోవియట్ రష్యా, చైనాల సోషలిస్టు నిర్మాణ అనుభవాలనూ, సోవియట్ గ్రంథాలలోని భావనలనూ జోడిస్తూ మావో చేసిన రచనలలో ఆ అభివృద్ధి కేంద్రీకృత రూపంలో వ్యక్తమైంది. ఆ రచనలు తరువాతి కాలంలో 'సోవియట్ అర్ధశాస్త్రంపై విమర్శ' అనే పుస్తకంగా వెలువడ్డాయి. సోషలిజం యొక్క వస్తుగత నియమాల గురించిన మార్క్సిస్టు సిద్ధాంతంలోని పెద్ద ఖాళీని యీ పుస్తకం పూరించింది. ఉపరితలం, రాజకీయాలు, ప్రజారాశులు నిర్వహించే పాత్ర అనే అంశం గురించీ, సమిష్టి యాజమాన్యం నుండి ప్రజా (public) యాజమాన్యానికి పరివర్తన జరపడానికి తగు మార్గాన్ని కనుగొనవలసిన అవసరం గురించీ, రైతాంగం పట్ల ఆయనకుండిన అపనమ్మకం గురించీ స్టాలిన్ యొక్క పొరపాటు భావాలను ఆ రచన సరిదిద్దింది. అది, మొత్తంగా సోషలిజం అభివృద్ధిని ఒక గతితార్కిక క్రమంగా, వైరుధ్యాల అభివృద్ధి క్రమంగా, వర్గాలూ వర్గపోరాటాల క్రమంగా వివరించింది. సోషలిస్టు నిర్మాణాన్ని అర్ధం చేసుకోవడానికి సంబంధించిన యీ భావనా పరమైన గంతు (conceptual leap), చైనాలో సోషలిస్టు ప్రణాళికలనూ విధానాలనూ రూపొందించడంపైనా అమలుపరచడంపైనా గొప్ప ప్రభావాన్ని కలుగజేసింది. అది, సాంస్కృతిక విప్లవ కాలంలో 'పొలిటికల్ ఎకానమీ ఆఫ్ సోషలిజం' అనే పాఠ్యగ్రంథం రూపొందడానికి కూడా దారితీసింది. ఆ 'పొలిటికల్ ఎకానమీ ఆఫ్ సోషలిజం', మార్క్సిస్టు రాజకీయ అర్ధశాస్త్ర విజ్ఞానశాస్త్రంలో మావో తెచ్చిన అభివృద్ధిని ఒక క్రమ పద్ధతిలో సూత్రబద్ధంగా క్రోడీకరించింది.

## *మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం*

గ్రేట్ డిబేట్ కాలంలో, సి.పి.సి., తన 'కృశ్చేవ్ కుహనా కమ్యూనిజం, ప్రపంచానికి అది అందించే చారిత్రక గుణపాఠాలు' అనే వ్యాఖ్యలో, పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరణను నివారించడానికి సంబంధించిన మావో సిద్ధాంతాలనూ విధానాలనూ పేర్కొంది. అయితే, ఆ సిద్ధాంతాలనూ మావో ప్రతిపాదించిన నిర్దిష్ట కార్యక్రమాన్నీ అమలుపరచడం పట్ల సి.పి.సి.లోనే లీ షావ్-చీ నాయకత్వంలో గట్టి ప్రతిఘటన ఎదురైంది. అందువలన, 1962లో జరిగిన ఎనిమిదవ కేంద్రకమిటీ పదవ ప్లీనరీ సమావేశం సోషలిస్టు సాంస్కృతిక విప్లవాన్ని అధికారికంగా ఆమోదించినప్పటికీ, దాని అమలు అర్ధమనస్కంగానూ మావో రూపొందించిన పంథాకు వ్యతిరేక దిశలోనూ జరిగింది. చివరికి మావో నిర్దేశకత్వాన కేంద్రకమిటీ 1966 మేలో, సాంస్కృతిక విప్లవానికి నాయకత్వం వహిస్తూ వెన్నుపోటు పొడుస్తుండిన 'అయిదుగురి గ్రూపు' ని రద్దుచేసింది; ఒక కొత్త 'సాంస్కృతిక విప్లవ గ్రూపు'ను పొలిట్ బ్యూరో స్టాండింగ్ కమిటీ ప్రత్యక్ష పర్యవేక్షణ కింద ఏర్పాటుచేసింది.





చేపట్టడం మొదలెట్టేసారు. అమెరికాలో బౌడర్ సోషలిజం, పెట్టుబడిదారీ విధానాల మధ్య సహకారాన్ని ప్రబోధించే సిద్ధాంతాలను ముందుకుతెచ్చి, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం నుండి బయటకు వెళ్ళిపోయాడు. ఒకప్పుడు మూడవ ఇంటర్నేషనల్‌లో ఫ్రాన్స్ నాయకునిగా వుండిన థోరెజ్, ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనా కాలంలోని బూర్జువావర్గ అనుచరగణపు మోహంలో పడి, యుద్ధానంతర కాలంలో ఫ్రెంచి వలసలలోని ప్రజల పట్ల జాతీయ దురహంకార వైఖరులను చేపట్టాడు, ఫ్రెంచి సామ్రాజ్యవాద బూర్జువావర్గపు తొత్తుగా మారాడు. మరొక మూడవ ఇంటర్నేషనల్ నాయకుడైన, ఇటలీకి చెందిన టోగ్లియాటీ పెట్టుబడిదారీ విదానాన్ని బూర్జువా పార్లమెంటు ద్వారా 'వ్యవస్థాగతమైన సంస్కరణలు చేపట్టడం ద్వారా సోషలిజంగా సంస్కరించాలని', 'పునర్నిర్మించాలని' వాంఛించాడు. ఇక, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం అప్పటికే శాంతియుత మార్గాన్ని గుర్తించడానికిగానూ తన ఎత్తుగడల పంథాను మార్చింది. ఈ విధంగా, అంతకు ముందటి కాలంలో తగినంతగా విమర్శింపబడనటువంటి రివిజనిస్టు శక్తులు మహా సంతోషంగా కృశ్చేవ్ అనుచరగణంలో చేరారు. అయితే, యీ 'శాంతియుత పరివర్తన'ను ఎన్నికల వ్యవస్థ ద్వారా చిత్తశుద్ధితో అమలు చేయాలని ప్రయత్నించిన పార్టీలు, అలాంటి ప్రయత్నాలు సామాజిక వ్యవస్థకు తగినంత ముప్పుగా పరిణమించినచోట్ల బ్రెజిల్ (1964), ఇండోనేషియా (1965), చిలీ (1973) లలో సైనిక తిరుగుబాట్ల ద్వారా, పాశవిక దమనకాండ ద్వారా ఆ పార్టీలు నిర్మూలించబడ్డాయి. ఇక కొత్తగా ఏర్పడిన జనతా ప్రజాస్వామికాలలో, టిటో నాయకత్వంలోని లీగ్ ఆఫ్ కమ్యూనిస్ట్స్ ఆఫ్ యుగోస్లావియా అప్పటికే 1948 నుండే రివిజనిస్టు మార్గాన్ని చేపట్టి, సోషలిస్టు శిబిరంతో తెగతెంపులు చేసుకుంది. మిగతా నాయకత్వాలు చాలావరకూ కృశ్చేవ్ నాయకత్వంతో కుమ్మక్కు అయ్యాయి. సోషలిస్టు శిబిరంలో సి.పి.సి., అల్బేనియన్ పార్టీ ఆఫ్ లేబర్ లు మాత్రమే కృశ్చేవ్ రివిజనిజాన్ని ఏర్పాటుచేసి, గుర్తించి మార్క్సిజం-లెనినిజం పరిరక్షణ కోసమై దృఢసంకల్పంతో వీరోచితంగా పోరాడాయి.

## *గ్రేట్ డిబేట్*

మావో మార్గదర్శకత్వంలో సి.పి.సి. యీ పోరాటంలో అగ్రభాగాన నిలిచింది. సి.పి.ఎస్.యు. 20వ కాంగ్రెస్ జరిగిన తరువాత రెండు నెలలోగానే సి.పి.సి. 'కార్మికవర్గ నియంతృత్వపు చారిత్రక అనుభవం గురించి' అనే వ్యాసాన్ని ప్రచురించింది. అది, స్టాలిన్‌ను అత్యంత గొప్ప మార్క్సిస్టు-లెనినిస్టుగా గుర్తించింది. దీని తరువాత 1956 డిసెంబర్‌లో అది, 'కార్మికవర్గ నియంతృత్వపు చారిత్రక అనుభవం గురించి మరికొంత' అనే మరొక వ్యాసాన్ని ప్రచురించింది. సోషలిస్టు శిబిరం తన మిత్రులెవరు, శత్రువులెవరు అని సుస్పష్టంగావించుకోవాలని ఆ వ్యాసం నొక్కి చెప్పింది. వీటికితోడు సి.పి.సి. కృశ్చేవ్ రివిజనిజంతో పార్టీ వేదికలలోనే అంతర్గతంగా పోరాడి, దానిని ఓడించేందుకోసం ఏడేళ్ళు సుదీర్ఘకాలంపాటూ ప్రయత్నించింది. ప్రత్యేకించి, 1957లో జరిగిన 60 సోదర పార్టీల సమావేశాలలోనూ, 1960లో జరిగిన 80 సోదర పార్టీల సమావేశంలోనూ, సి.పి.ఎస్.యు. నాయకత్వంతో తాను జరిపిన సమావేసాలలోనూ అది యీ కృషిని సాగించింది. ఈ పోరాటం 1963లో బహిరంగ రూపాన్ని తీసుకుని 1964 అంతా కొనసాగింది. ఆ

బహిరంగ పోరాటమే గ్రేట్ డిబేట్‌గా (బృహత్తర చర్చ) సుప్రసిద్ధమైంది. గ్రేట్ డిబేట్, ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా సాగిన సూత్రబద్ధమైన, సమగ్రమైన పోరాటం. అంతేకాదు, అది ప్రపంచ వ్యాప్తంగా వుండిన కార్మికవర్గ విప్లవకారులందరినీ సమీకరించే కేంద్రబిందువయింది కూడా. గ్రేట్ డిబేట్ మార్క్సిజం-లెనినిజం యొక్క శాస్త్రీయమైన అభివృద్ధి కూడా. అది, ఆ కాలానికి (పీరియడ్) సంబంధించిన అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమపు సాధారణ విప్లవ పంథాను అందించింది. ఈ గ్రేట్ డిబేట్ ద్వారానే మావో, అంతర్జాతీయ కార్మికవర్గం ముందుండిన అత్యంత ముఖ్యమైన సమస్యలకు - ప్రపంచంలోని మౌలిక వైరుధ్యాలు, ఎవరు మిత్రులు ఎవరు శత్రువులు, ఉద్యమ లక్ష్యాలు, ప్రపంచ సోషలిస్టు విప్లవ విజయాన్ని సాధించే మార్గం- సమాధానాలను యిచ్చే క్రమంలో మార్క్సిజం-లెనినిజం అనే విజ్ఞాన శాస్త్రాన్ని అభివృద్ధి పరచాడు. ఈ సూత్రీకరణలు ప్రధానంగా, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమపు సాధారణ పంథాకు సంబంధించిన సాధారణ పంథాను సూచిస్తూ సి.పి.సి. సి.పి.ఎస్.యు.కు రాసిన సుప్రసిద్ధమైన జూన్ 14 లేఖలో వున్నాయి. ఆ 1963 జూన్ 14 లేఖ తదుపరి సి.పి.సి., నయా వలసవాదం, యుద్ధం-శాంతి, శాంతియుత సహజీవనం, యుగోస్లావియా, కృశ్చేవ్ రివిజనిజం, దానినుండి నేర్చుకోవలసిన గుణపాఠాలు వంటి వివిధ సమస్యలను వివరిస్తూ తొమ్మిది వ్యాఖ్యానాలను ప్రచురించింది. ఈ గ్రేట్ డిబేట్ ద్వారా, మావోయిజం అంతర్జాతీయ కార్మికవర్గంలోని విప్లవకర సెక్షన్ల మార్గదర్శక సిద్ధాంతంగా మరింతగా ఆమోదాన్ని పొందింది.

## *పెట్టుబడిదారీ మార్గీయులకు వ్యతిరేకంగా రెండు పంథాల పోరాటం*

సి.పి.ఎస్.యు.లో రివిజనిజం తలెత్తిన కాలంలోనే, సి.పి.సి.లో సైతం అత్యున్నతస్థాయిలలో కొన్ని రివిజనిస్టు ధోరణులు ప్రాబల్యాన్ని సంపాదించుకోవడం ప్రారంభమైంది. 1956 సెప్టెంబర్‌లో జరిగిన ఎనిమిదవ కాంగ్రెస్‌లో యిది తారస్థాయికి చేరింది. ఆ కాంగ్రెస్‌లో, ప్రధాన కార్యదర్శి లీ షావ్-చీ రివిజనిస్టు అవగాహన ఆధిపత్యం వహించింది. అందువల్లనే, లీ షావ్-చీ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదిక, సి.పి.ఎస్.యు. రివిజనిస్టు 20వ కాంగ్రెస్ "సోషలిస్టు ఉద్యమం యొక్క మరింత అభివృద్ధి కోసమై పలు ముఖ్యమైన విధానాలపైనా, సూత్రాలపైనా నిర్ణయాలు తీసుకున్నది. పార్టీలో అంతర్గతంగా తీవ్ర దుష్ఫలితాలకు దారితీసిన వ్యక్తిపూజను అది ఖండించింది,"[45] అంటూ దానిని కీర్తించింది. పైగా, రాజకీయ నివేదికపైన కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానం "మన దేశంలో కార్మికవర్గానికీ బూర్జువావర్గానికీ మధ్యవున్న వైరుధ్యం మౌలికంగా పరిష్కారమైంది," "మన దేశంలోని ప్రధాన వైరుద్యం . . . . . సారాంశంలో, అభివృద్ధి చెందిన సోషలిస్టు సామాజిక వ్యవస్థకూ సమాజంలో వెనుకబడివున్న ఉత్పత్తి శక్తులకూ మధ్యవున్న వైరుధ్యమే,"[46] అని పేర్కొంది. ఇది, 'ఉత్పత్తి శక్తుల సిద్ధాంతం.' సామాజిక పరివర్తనాక్రమంలో వర్గపోరాటం వెనుకకుపోయి, రాజ్య యంత్రాంగం ద్వారా ఉత్పత్తి శక్తులు వేగంగా వృద్ధిచెందడమనేది ప్రధానమైనదిగా మారుతుంది అని అది చెబుతుంది. మావో యీ పంథాను నిలకడగా వ్యతిరేకించాడు, సోషలిస్టు సమాజపు అభివృద్ధికి వర్గపోరాటంకు కీలకమైన లింకని స్పష్టం చేసాడు. ఈ విధంగా, ఒకవంక సి.పి.సి.లోని పెట్టుబడిదారీ మార్గీయులకు వ్యతిరేక





పోరాటం, ప్రత్యేకించి లీ షావ్-చీ నాయకత్వంలోని బూర్జువా ప్రధాన కార్యాలయానికి (హెడ్ క్వార్టర్స్) వ్యతిరేక పోరాటం, మరోవంక అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని కృశ్చేవ్ రివిజనిజానికి వ్యతిరేక పోరాటం ఒకేసారిగా సాగాయి, మొత్తంగా ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకమైన పోరాటంలో భాగంగా రూపొందాయి.

ఎనిమిదవ కాంగ్రెస్‌లో రివిజనిస్టులు ఆధిపత్యంలోకి వచ్చిన పిమ్మట, మావో నూరు పూలను వికసించనివ్వండి అనే దిద్దుబాటు, సోషలిస్టు ఎడ్యుకేషన్ కాంపెయిన్ ద్వారా ప్రజాబాహుళ్యాన్ని మితవాదులకు వ్యతిరేకంగా సమీకరించాడు. ఆయన 1957లో 'ప్రజల మధ్య వైరుధ్యాలతో సక్రమంగా వ్యవహరించే తీరు' అనే రచన చేసాడు. అందులో ఆయన "వర్గపోరాటం ఏవిధంగానూ యింకా ముగియలేదు. కార్మికవర్గానికీ పెట్టుబడిదారీ వర్గానికీ మధ్య వర్గపోరాటాలు, వివిధ రాజకీయ శక్తుల మధ్య వర్గపోరాటాలు, కార్మికవర్గ సిద్ధాంతానికీ పెట్టుబడిదారీవర్గ సిద్ధాంతానికీ మధ్య వర్గపోరాటాలు యింకా దీర్ఘకాలం అనేక మలుపులతోను మెలికలతోను అపుడపుడు అతి నిశితంగాను కూడా కొనసాగుతాయి. తన ప్రాపంచిక దృక్పథానికి అనుగుణంగా ప్రపంచాన్ని పరివర్తన చెందించుకునేందుకు కార్మికవర్గం కృషిచేస్తుంది. బూర్జువావర్గం కూడా అదే చేస్తుంది. ఈ విషయంలో సోషలిజమా, పెట్టుబడిదారీ విదానమా ఏది గెలుస్తుంది అన్న ప్రశ్న యిప్పటికింకా నిజంగా పరిష్కృతమవలేదు"[47] అని గట్టిగా నొక్కి చెప్పాడు. ఆచరణలో మావో సమాజంలోనే అంతర్గతంగా వుండే వైరుధ్యాల గురించిన అవగాహనకు సంబంధించీ, భిన్నరకాల వైరుధ్యాలూ వాటితో వ్యవహరించే విభిన్న పద్ధతులకు సంబంధించీ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని గణనీయంగా అభివృద్ధిపరచాడు. ఆ రచన ప్రత్యేకించి సోషలిస్టు నిర్మాణానికి సంబంధించిన, మార్క్సిస్టు అవగాహనకు సంబంధించి ఒక ప్రముఖమైన చేర్పు. అది సోషలిస్టు నిర్మాణాన్ని పరిపూర్తి చేయవలసిన ఆర్థిక లక్ష్యాల సముదాయంగా మాత్రమేగాక, వైరుద్యాల పరిష్కారం ద్వారా సాగే గతితార్కిక అభివృద్ధిగా పరిగణించింది.

## *సోషలిస్టు రాజకీయ అర్థశాస్త్రం*

ఆ సమయంలో మావో, సోషలిస్టు ఆర్థిక నిర్మాణానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసమై ఆర్థిక సిద్ధాంతాన్ని లోతుగా అధ్యయనం చేయడం ప్రారంభించాడు. ఒక అర్థంలో చెప్పాలంటే, ఆయన స్టాలిన్ అసంపూర్తిగా వదిలిన కృషిని కొనసాగించాడు. స్టాలిన్, రాజకీయ అర్థశాస్త్ర పాఠ్యపుస్తకాన్ని, ప్రత్యేకించి సోషలిజంలో ఆర్థిక నియమాల స్వభావాన్నీ, అవి పనిచేయడాన్నీ వివరించాలన్న లక్ష్యంతో, రచించడానికి పూనుకున్నాడు. 'సోవియట్ రష్యాలో సోషలిస్టు ఆర్థిక సమస్యలు' అన్న ముఖ్యమైన రచనలో ఆయన దానికి స్థూలమైన సైద్ధాంతిక చట్రాన్ని (frame work) అందించాడు. దానిని ఆయన 1953 కల్లా పూర్తిచేయాలని అనుకున్నాడు. అయితే అది అసంపూర్తిగానే మిగిలిపోయి, ఆయన మరణానంతరం యాభైల మధ్యలో కృశ్చేవ్ కాలంలో ప్రచురితమైంది. ఆనాడు చైనాలో సాగుతున్న సోషలిస్టు నిర్మాణక్రమాన్ని గురించిన అవగాహనకు సంబంధించి యీ గ్రంథానికి కీలకమైన ప్రాధాన్యత వుండినందువలనా, ఆధునిక రివిజనిజానికీ పెట్టుబడిదారీ

న్యూ రివ్యూ అండ్ ద యూనివర్సిటీలోనూ, లెఫ్ట్ రివ్యూలోనూ వచ్చేది. ఆ తరువాతి కాలంలో అవి న్యూ లెఫ్ట్ రివ్యూగా విలీనమయ్యాయి. స్పష్టమైన, ఒకే ఓరియంటేషన్ లేకపోవడమనేది యీ న్యూ లెఫ్ట్ ధోరణి లక్షణం. గ్రేట్ డిబేట్‌లో రష్యా లేదా చైనాలలో ఏ పక్షంతోనూ స్పష్టంగా గుర్తింపబడకుండా స్టాలిన్‌ను విమర్శించే ధోరణి యిది. స్థూలంగా వర్గీకరింపబడిన యీ భావాలు లాటిన్ అమెరికా ఉద్యమాలు క్యూబా విప్లవ నమూనాను అనుసరించ యత్నించడం పెరిగాక ప్రాచుర్యాన్ని పొందాయి. 1960ల చివరిలోని ప్రపంచవ్యాప్త విద్యార్థి ఉద్యమ వెల్లువతో అవి మరింతగా ప్రాచుర్యాన్ని పొందాయి.

క్యూబా విప్లవపు ప్రత్యేకతలు, దానిని లాటిన్ అమెరికా పరిస్థితులకు సరిపడే నమూనాగా పేర్కొనే సిద్ధాంతాలు తలెత్తడానికి దారితీసాయి. క్యూబా విప్లవ అనుభవం ప్రాతిపదికపై కొన్ని మార్క్సిస్టు-లెనినిస్టు మౌలిక సూత్రీకరణలను మార్చే ప్రయత్నాలు కూడా జరిగాయి. ఆ విప్లవ నాయకులైన ఫెడెల్ కాస్ట్రో, చే గువేరాలు, అలా చేసారు. లాటిన్ అమెరికాకు విప్లవ సిద్ధాంతాన్ని రూపొందించడానికి ప్రయత్నించిన ఫ్రెంచివాడైన డెబ్రే కూడా చెప్పుకోదగినంతగా అలాంటి ప్రయత్నం చేసాడు.

విప్లవాన్ని విజయవంతంగా పరిపూర్తి చేయడానికి కార్మికవర్గపు అగ్రగామిదళమైన పార్టీ అవసరం అనే అంశం వీరు తిరస్కరించే మార్క్సిజంలోని కేంద్ర అంశాలలో ఒకటి. ముందే చెప్పుకున్నట్లుగా క్యూబా విప్లవ నాయకులు క్యూబా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కారు. రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకున్న తరువాత రెండున్నర ఏళ్ళ తరువాత మాత్రమే కాస్ట్రో, పాత కమ్యూనిస్టు పార్టీతో సహా పార్టిడో డి లా దివొల్యూసియన్ సోషలిస్టా (పి.ఆర్.ఎస్.) అనే పార్టీని ఏర్పాటు చేసాడు. అందువలన డెబ్రే, కాస్ట్రోల దృష్టిలో "అగ్రగామిదళం లేనిదే విప్లవం లేదు; ఆ అగ్రగామిదళమనేది మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీయే కావడం ఆవశ్యకమేమీ కాదు; విప్లవం చేయాలని కోరుకునేవారు యీ పార్టీలకు స్వతంత్రంగా తామే ఒక అగ్రగామిదళంగా ఏర్పడడమనేది వారి హక్కు, బాధ్యత."[50]

ఈ భావనను, డెబ్రే ప్రజా సైన్యం, పార్టీల మధ్య సంబంధం అనే రంగానికి కూడా విస్తరించి సిద్ధాంతీకరించాడు. సైన్యం రాజకీయ పార్టీకి విధేయంగా వుండడమనేది, రష్యా, చైనాలలో వలే కమ్యూనిస్టు పార్టీలు వేళ్ళూనుకోనటువంటి లాటిన్ అమెరికాకు తగినదికాదని అతడు భావించాడు. గెరిల్లా బలగాన్ని పార్టీకి కేంద్రకంగా (న్యూక్లియస్) ప్రవేశపెట్టడమనేది క్యూబా విప్లవం యొక్క 'విస్మయకరమైన వినూత్నత'గా అతడు సిద్ధాంతీకరించాడు. ప్రజా సైన్యం పార్టీకి కేంద్రకంగా వుండాలేతప్ప పార్టీ ప్రజా సైన్యానికి కేంద్రకంగా కాదని అతడు విశ్వసించాడు. గెరిల్లా బలగం రాజకీయ అగ్రగామిదళపు తొలి రూపంగా వుంటుంది, అది అభివృద్ధిచెందే క్రమంలో నిజమైన పార్టీ ఆవిర్భవించగలుగుతుంది. ఈ క్రమానికి కేంద్రస్థానంలో వుండేది 'ఫోకో' (కేంద్రకం) అనే భావన. దీని ప్రకారం, గెరిల్లా దళం అన్ని రూపాలలోని నిర్మాణాలకూ కేంద్రస్థానంలో వుండే కేంద్రకం (ఫోకో)గా వుంటుంది, అది మిగతా అన్నిటికన్నా ఉన్నతమైనదిగా చేయబడింది. డెబ్రే వియత్నాం అనుభవంతో పోల్చి తన భావనను వివరించాడు.

వియత్నాంలో మిలిటరీ పిరమిడ్ పునాది నుండి పైకి నిర్మితమైంది. కాగా, లాటిన్ అమెరికాలో అది అందుకు భిన్నంగా, శిఖరాగ్రం నుండి కిందికి నిర్మితంకావాల్సి వుంటుంది. చే గువేరా ప్రచారం చేయగా, డెబ్రే సిద్ధాంతీకరించిన చాలా భావనలు విప్లవం పట్ల మౌలికమైన మార్క్సిస్టు అవగాహనకు విరుద్ధమైనవిగా వుంటాయి. అవి, విప్లవానికి అంకితమైనటువంటి, సుసంఘటితమైనటువంటి,





దీనితో మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం నిజంగా ప్రారంభమైంది. 1963 ఆగస్టులో జరిగిన కేంద్రకమిటీ పదకొండవ సమావేశం ఆ సాంస్కృతిక విప్లవాన్ని "మన దేశంలోని సోషలిస్టు విప్లవం అభివృద్ధిలోని ఒక నూతన దశ, లోతైన మరింత విస్తృతమైన దశ"[48] గా పేర్కొంది, మావో చెప్పినట్లూ, "మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం సారాంశంలో, కార్మికవర్గం సోషలిస్టు పరిస్థితులలో బూర్జువావర్గానికి వ్యతిరేకంగానూ యింకా యితర దోపిడీ వర్గాలన్నింటికీ వ్యతిరేకంగానూ సాగించే ఒక గొప్ప రాజకీయ విప్లవం. ఇది, సి.పి.సి., దాని నాయకత్వాన విశాల విప్లవ ప్రజానీకమూ కొమింటాంగ్ ప్రతీఘాతుకులకు వ్యతిరేకంగా సాగించిన సుదీర్ఘ పోరాటం యొక్క కొనసాగింపు. ఇది కార్మికవర్గం బూర్జువావర్గాల మధ్య పోరాటం యొక్క కొనసాగింపు."[49] మావో యొక్క సాంస్కృతిక విప్లవ భావన, చైనాలోని కోట్లాదిమంది విప్లవ శ్రామిక ప్రజానీకాన్ని ఉత్తేజితం చేసింది, విప్లవ పరిరక్షణ కోసమై వారిని వర్గపోరాటంలోకి సమీకరించింది. ఈ పోరాటం పార్టీలోని, రాజ్య యంత్రాంగంలోని బూర్జువా ప్రధాన కార్యాలయానికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడింది. అది, లీ షావ్-చీ వంటి వారిని చాలామందిని అధికారంనుండి తొలగించడంలో విజయవంతమైంది. అయితే, ప్రపంచ కార్మికవర్గానికి సోషలిజాన్ని నిర్మించే మార్గాన్నీ, పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరణను నివారించే మార్గాన్నీ చూపించడమనేదే సాంస్కృతిక విప్లవం సాధించిన విజయం.

## *మార్క్సిజం-లెనినిజం యొక్క నూతన దశగా మావోయిజం రూపొందుట*

సాంస్కృతిక విప్లవం మార్క్సిస్టు సిద్ధాంత ఆచరణలలో ఒక గొప్ప గంతు. అది, ప్రపంచ వ్యాప్తంగా విప్లవకారులకు ఉత్తేజాన్నిచ్చే ప్రధాన వనరు అయింది. గ్రేట్ డిబేట్ కాలంలో, పలు విప్లవ శక్తులు, మావో నాయకత్వంలోని సి.పి.సి. యొక్క విప్లవ పంథాచుట్టూ సమీకృతమయ్యారు. అయితే, ఆ విప్లవ శక్తులు, ప్రపంచ సోషలిస్టు విప్లవం ఎదుర్కొంటుండిన సమస్యలకు పరిష్కారం మావోయిజమని సాంస్కృతిక విప్లవ కాలంలోనే ఆమోదించాయి. అది 1969 సి.పి.సి. తొమ్మిదవ కాంగ్రెస్ తీర్మానంలో నిక్షిప్తమై వుంది. ఆ తీర్మానం యిలా నొక్కి చెప్పింది, "మావోయిజం, సామ్రాజ్యవాదం పూర్తి పతనం దిశగా పయనిస్తూ, సోషలిజం ప్రపంచవ్యాప్త విజయం దిశగా పురోగమించే యుగానికి సంబంధించిన మార్క్సిజం-లెనినిజం." ఈ కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని దేశాలలోనూ మార్క్సిస్టు-లెనినిస్టు-మావోయిస్టు భావజాలం ప్రాతిపదికపై కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడ్డాయి.

అంతర్జాతీయ పరిస్థితి గురించిన మావో విశ్లేషణ కూడా ఆచరణలో రుజువు కావడం మొదలైంది. ఒకవంక, పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరించబడిన తరువాత సోవియట్ యూనియన్ ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో దోపిడీ పీడనలతో కూడిన సామ్రాజ్యవాద సంబంధాలను నెలకొల్పుకోవడానికి పూనుకుంది. అది, అమెరికాలో ప్రపంచాధిపత్యం కోసం పోటీపడే అగ్రరాజ్యంగా మారింది. అదే సమయంలో, 1973 నుండి, సామ్రాజ్యవాదం సాధారణ సంక్షోభపు అతి తీవ్రమైన దశలోకి ప్రవేశించింది.

మరోవంక, మావో, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు అంతకంతకూ ఎక్కువగా ప్రపంచ విప్లవ పెను తుఫాను కేంద్రాలుగా మారాయని నిర్ద్వంద్వంగా పేర్కొన్నాడు. ఈ దేశాలలో పలు జాతీయ విముక్తి ఉద్యమాలు మావోయిజం ప్రభావంతో సాయుధ పోరాటమార్గాన్ని చేపట్టాయి. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని రివిజనిస్టు ధోరణుల వలన దీర్ఘకాలంగా నిర్వీర్యులై వుండిన కమ్యూనిస్టు విప్లవకారులు కూడా దీర్ఘకాలిక ప్రజాయుద్ధ మార్గాన్ని చేపట్టారు. ఈ పరిణామాలన్నీ, "దేశాలు స్వాతంత్ర్యాన్ని కోరుతున్నాయి, జాతులు స్వేచ్ఛను(విముక్తిని) కోరుతున్నాయి, ప్రజలు విప్లవాన్ని కోరుతున్నారు" అన్న మావో అవగాహనకు అనుగుణమైనవే.

ఈ విధంగా, మార్క్సిజం-లెనినిజం, మావోయిజం ఒక నూతన దశకు అభివృద్ధి చెందడమనేది ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం. అది, ఆధునిక రివిజనిస్టుల రూపంలో బూర్జువావర్గం సాగించిన అత్యంత తీవ్రమైన దాడిలో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం నిర్మూలింపబడకుండా నివారించింది. అది ప్రపంచ కార్మికవర్గానికీ, పీడిత జాతులకూ విప్లవ మార్గాన్ని చూపింది. అది, అంతర్జాతీయ కార్మికవర్గానికి, పెట్టుబడిదారీ పునరుద్ధరణ వ్యతిరేక పోరాటానికి అవసరమైన సైద్ధాంతికపరమైన, ఆచరణపరమైన ఆయుధాలను కూడా అందించి, ప్రపంచంలోని సోషలిస్టు స్థావర ప్రాంతాలన్నీ అంతరించిపోయిన పరిస్థితిని సైతం ఎదుర్కొనటానికి సమాయత్త పరచింది.

## *తిరిగి పుంజుకున్న విప్లవోద్యమాలు*

1960ల చివరికాలం అంటే, సాంస్కృతిక విప్లవకాలం, మావోయిజం మార్క్సిజం-లెనినిజం యొక్క నూతన దశగా స్థిరపడిన కాలం. ప్రపంచంలో చాలాచోట్ల విప్లవ కల్లోల కాలంగా వుండింది. ఇండో-చైనాలోని విప్లవ కల్లోలం, బ్రహ్మాండమైన అమెరికన్ సామ్రాజ్యవాద మిలిటరీ బలంపైన తీవ్రమైన దెబ్బలు తీసింది. అదే సమయంలో, ఆధునిక రివిజనిస్టుల పట్టునుండి బయటపడిన విప్లవకారులు యీ కాలంలో మావోయిజం మార్గదర్శకత్వాన మూడవ ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో సాయుధ పోరాటాలు ప్రారంభించారు. నేడు ఫిలిప్పీన్స్, భారత దేశాలలో జరుగుతున్న సాయుధ పోరాటాలు ఆనాటినుండీ కొనసాగుతున్నవే. వివిధ ప్రాంతాలలో జాతీయ విముక్తి ఉద్యమాలు కూడా గెరిల్లా యుద్ధాన్ని సాగించాయి. లాటిన్ అమెరికాలోని కొన్ని భాగాలలో గువేరాయిస్టు సిద్ధాంత నాయకత్వాన సాయుధ పోరాటాలు జరిగాయి.

1960ల చివరికల్లా పెట్టుబడిదారీ ప్రపంచమంతటా విద్యార్థి ఉద్యమాలు, యుద్ధ వ్యతిరేక ఉద్యమాలు పెల్లుబికాయి. ఇండో-చైనా యుద్ధం, పైన పేర్కొన్న మూడవ ప్రపంచ దేశాలలోని పోరాటం, మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవ ప్రభావం యీ పోరాటాల వెల్లువకు ఒక ముఖ్య కారణం. 1960 మే లో పారిస్ విద్యార్థులు జరిపిన తిరుగుబాటు అత్యంత ప్రముఖమైనది. అయితే అది, అమెరికా, మెక్సికోల నుండి ఇటలీ వరకూ, చివరకికి పోలాండ్, చెకోస్లవేకియా, యుగోస్లావియాల వరకూ వ్యాపించిన విద్యార్థి తిరుగుబాట్ల వెల్లువలో ఒకటి మాత్రమే. అది, మూడవ ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలోని





విద్యార్థి ఉద్యమాలను కూడా ప్రభావితం చేసింది.

ఆ సమయంలో అమెరికాలోనూ, ప్రపంచంలోని యితర ప్రాంతాలలోనూ వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా ఆందోళనలు పుంజుకోవడం మొదలైంది. యూరప్‌లోని ప్రధాన నగరాలన్నింటిలోనూ యుద్ధ వ్యతిరేక, అణ్వస్త్ర వ్యతిరేక శాంతి ఉద్యమాలు సాగాయి. ఈ ఉద్యమాలు ఆచరణలో అమెరికాను ఏకాకిని చేసేసాయి. దాని మిత్ర దేశాలలో ఏ ఒక్కటీ వియత్నాంతో యుద్ధం చేయడం కోసం సైన్యాన్ని పంపడానికి అంగీకరించలేదు. 1973 యోమ్ కిప్పర్ యుద్ధంలో అమెరికా ఇజ్రాయెల్‌కు ఆయుదాలు సరఫరా చేయడం కోసమై తన విమానాలను పంపింది. ఆనాడు యీ ఉద్యమాల ప్రభావం ఎంత బలంగా వుండిందంటే, పశ్చిమ యూరప్ దేశాలలో ఏ ఒక్కటీ అమెరికా విమానాలు దిగడానికీ, ఇంధనం నింపుకోవడానికీ సౌకర్యాలు కల్పించడానికి సిద్ధపడలేదు. ఒక్క పోర్చుగల్ – తన చివరి ఏడాది పాలన సాగిస్తుండిన యుద్ధపూర్వ ఫాసిస్టు పాలకుడు సాలాజర్ – మాత్రమే అందుకు సిద్ధపడింది.

ఈ విద్యార్థి ఉద్యమాలను వెన్నంటి పశ్చిమ యూరప్ దేశాలలో, ప్రత్యేకించి ఇటలీ, ఫ్రాన్స్‌లలో పారిశ్రామిక కార్మికవర్గ ఉద్యమాలు కూడా ప్రధానంగా ఆర్థిక డిమాండ్లపైనే అయినప్పటికీ పెద్ద ఎత్తున వృద్ధిచెందాయి. దీర్ఘకాలంపాటు సాగిన ఆర్థిక విస్తరణ శ్రామిక ఉత్పాదకతను వృద్ధి చేసింది కానీ, మొత్తం ఆదాయంలో కార్మికవర్గం వాటా మాత్రం తగ్గిపోయింది. పెద్ద ఎత్తున వేతనపరమైన కోరికలతో సాగిన బ్రహ్మాండమైన సమ్మెల వెల్లువలు తరచుగా మొత్తం సామ్రాజ్యవాద దేశాల ఆర్థిక వ్యవస్థలను స్థంభింపజేసాయి.

1970ల మధ్యలో సుదీర్ఘకాలంగా నిలిచిపోయి వుండిన పలు వలస ప్రభుత్వాలు సుదీర్ఘ గెరిల్లా యుద్ధం తరువాత కూలదోయబడ్డాయి. ఈ విధంగా, 1975లో అమెరికా, దాని తొత్తులూ వియత్నాం, కంబోడియా, లావోస్‌ల నుండి గెంటివేయబడ్డారు. ఆఫ్రికాలో యీ కాలంలో, ప్రత్యేకించి 1974 ఏప్రిల్‌లో సాలాజర్ కుట్ర ద్వారా కూలదోయబడిన తరువాత పోర్చుగల్ వలస సామ్రాజ్యం విచ్ఛిన్నమైన పిమ్మట మొజాంబిక్, అంగోలా, ఇథియోపియా, కాంగో, బెనిన్ రిపబ్లిక్‌లు ఏర్పడ్డాయి. అయితే వీటిలో చాలా దేశాలు కొత్త సామ్రాజ్యవాదమైన సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదపు కీలుబొమ్మల లేదా ఉపగ్రహాల చేతుల్లోకి పోయాయి. దీనికి కంబోడియా (కంపూచియా) ముఖ్యమైన మినహాయింపు. అది, 1978లో సోవియట్ సామ్రాజ్యవాద ఆజ్ఞానుసారం వియత్నాం దానిపై దురాక్రమణకు పాల్పడేంత వరకూ స్వతంత్రంగానే నిలిచింది.

## *ఈ దశలో తలెత్తిన కొన్ని వామపక్ష సిద్ధాంత ధోరణులు*

1956లో జరిగిన సి.పి.ఎస్.యు. 20వ కాంగ్రెస్‌లో కృశ్చేవ్ స్టాలిన్‌పైన దాడి సాగించిన తదుపరి కాలంలో, పశ్చిమ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలలో కొంత గందరగోళం ఏర్పడింది. ఆ గందరగోళం నుండి మార్క్సిజానికి తిరిగి భాష్యం చెప్పాలని ప్రయత్నించిన కొత్త సిద్ధాంతాలు తలెత్తాయి. 'న్యూ లెఫ్ట్' (నూతన వామపక్షం) పేరిట, మొదట '50లలో ఫ్రాన్స్‌లోనూ, అటుపిమ్మట బ్రిటన్ తదితర దేశాలలోనూ యీ గ్రూపులు ఏర్పడ్డాయి. బ్రిటన్‌లో వారి సాహిత్యం ప్రధానంగా

అయితే అది సామ్రాజ్యవాద సంక్షోభాన్ని ఉపశమింపజేయడానికి ఎంతమాత్రమూ సరిపోయేదికాదు. ఈ దశ అంతటా మూడవ ప్రపంచం రుణ సంక్షోభం లోలోతులకు కూరుకుపోతూ ప్రపంచ ద్రవ్యవ్యవస్థ యొక్క అత్యంత బలహీనమైన స్థిరత్వానికి నిరంతరమూ ముప్పుగానే వుండింది. 1973లో 130 బిలియన్ డాలర్లుగా వుండిన పీడిత దేశాల మొత్తం రుణం 1995కు 1.9 ట్రిలియన్ డాలర్లకు పెరిగిపోయింది. వేల కోట్ల రుణాలున్న లాటిన్ అమెరికన్ దేశాలూ, వార్షిక జి.ఎన్.పి.కన్నా ఎక్కువగా రుణాలను కలిగిన సబ్-సహరన్ ఆఫ్రికా దేశాలూ యీ దశ అంతటా నిరంతర సంక్షోభంలో వుండి, పలుమార్లు అతి పెద్ద సామ్రాజ్యవాద బాంకులను దివాళాలోకి నెట్టేంతటి ముప్పును కలిగించాయి. దక్షిణ ఆసియాను పేదరికం పట్టి పీడిస్తుండడం కొనసాగి, అది కూడా రుణాల ఊబిలోకి దిగింది. ఆసియా పులులుగా పిలవబడే తూర్పు ఆసియా దేశాలు కూడా వాటి ఫైనాన్షియల్ వ్యవస్థల వైఫల్యంతో 1990ల చివర్లో తీవ్ర సంక్షోభంలో పడ్డాయి. వాటిలో చాలా దేశాల ఆర్థిక వ్యవస్థలు కుచించుకు పోతున్నాయి.

మౌలిక వైరుధ్యాలన్నీ పదునెక్కుతుండడంతో, సామ్రాజ్యవాదం మరింతగా బలహీన పడుతుండడంతో విప్లవ పరిస్థితి అద్భుతంగా వున్నది. ప్రత్యేకించి వలసలు, అర్థవలసలు ప్రపంచ విప్లవపు తుఫాను కేంద్రాలుగా కొనసాగాయి. ఈ దశ మొదట్లో జింబాబ్వే, నికరాగ్వా, ఎరిత్రియా, తదితర దేశాలలో గెరిల్లా పోరాటాలు కొనసాగాయి. పెరూలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన 1980లో ప్రజాయుద్ధం ప్రారంభమైంది. ఇరాన్ షా కూలదోయబడి, అమెరికా వ్యతిరేక ఇస్లామిక్ రిపబ్లిక్ ఏర్పడింది. 1978లో రష్యా, ఆఫ్ఘనిస్థాన్‌లో తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పరచింది. 1979లో సోవియట్ సోషల్ సామ్రాజ్యవాద సైన్యం ఆఫ్ఘనిస్థాన్‌ను దురాక్రమించింది. దీనితో అక్కడ జాతీయ విముక్తి యుద్ధం బద్దలైంది. ఆఫ్ఘన్ ప్రజల వీరోచిత పోరాటం సోవియట్ ప్రభుత్వాన్ని చావుదెబ్బ తీసింది. ఆ పోరాటం, చివరికి రష్యా పతనానికి ఒక ముఖ్య కారణమైంది. గొప్ప ప్రాధాన్యతగలిగిన యీ వలసలు అర్థవలసలలోని పోరాటాలు, సామ్రాజ్యవాదానికీ పీడిత దేశాలకూ మధ్య సంబంధాలను శాశ్వతంగా మార్చేసాయి. ఒక అగ్ర రాజ్యం ఒక చిన్న, బలహీనమైన దేశాన్ని సైతం ఆక్రమించజాలదని వియత్నాం, ఆఫ్ఘన్ యుద్ధాలు రుజువు చేసాయి. 90లలో ఐక్య రాజ్య సమితి శాంతి రక్షక దళాలు జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించిన చాలాచోట్ల, యీ సత్యం మరింత కొట్టవచ్చినట్లుగా స్పష్టమైంది. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు హాబ్స్ బర్గ్ సామ్రాజ్యం, బోస్నియా-హెర్జిగోవినాను పెద్ద సమస్యలేమీ లేకుండానే ఆక్రమించింది, దానిపై ఆధిపత్యం చెలాయించింది. కానీ 90 లలో దానిని నియంత్రించడానికి గానూ ఒక పూర్తిస్థాయి యుద్ధం స్థాయిలో బహుదేశాల సేనలను సమీకరించవలసి వచ్చింది. బ్రిటీషు, ఇటాలియన్ వలసవాదులు సోమాలిలాండ్‌పైన పెద్ద సమస్యలేమీ లేకుండానే చాలాకాలంపాటూ ఆధిపత్యం నెరపాయి. 90 లలో సోమాలియాగా మారిన ఆ దేశంలో అమెరికా తదితర దేశాల వేలకొలది సేనలు, ప్రజలు సాగించిన దాడులకు అవమానకరంగా వెనకకు తగ్గవలసి వచ్చింది. ఈ కాలంలో ఏ దేశంగానీ, జాతిగానీ, ప్రజలుగానీ ఒక దురాక్రమణ సేనను అంగీకరించడానికి సిద్ధంగాలేదని సామ్రాజ్యవాదం గుర్తించడం వల్లనే ఇరాక్, యుగోస్లావియాలపైకి భూ సేనలను పంపకుండా నిరంతరాయంగా





మిలిటరీకరించబడినటువంటి వీరులు చరిత్రను నిర్మించగలరన్న అవగాహనపై ఆధారపడినవి. అవి విప్లవంలో ప్రజల పాత్రను చిన్నచూపు చూసాయి. గెరిల్లాలకు ప్రజలతో వుండాల్సిన సంబంధం నీళ్ళతో చేపకుండే సంబంధం వంటిదిగా వుండాలనిచెప్పే మావో సూత్రానికి విరుద్ధంగా, డెబ్రే 'నిరంతర అప్రమత్తత, నిరంతర అపనమ్మకం, నిరంతరమైన కదలిక' అనే మూడు బంగారు నియమాలను రూపొందించాడు. పైగా ఆ విశ్లేషణ, మిలిటరీపరమైన అంశంపైన మాత్రమే కేంద్రీకరించి, క్యూబా విప్లవ సమయంలోని లేదా ఆ తరువాతి లాటిన్ అమెరికాలోని వర్గశక్తుల రాజకీయ పరిస్థితిని అర్థంచేసుకునే ప్రయత్నమే చేయలేదు. అందువలన అది, విప్లవంలో కేంద్ర సమస్య అయిన విప్లవానికి మిత్రులు, శత్రువులు అనే అంశానికి సంబంధించి, ఐక్యసంఘటన సమస్యకు సంబంధించి, విప్లవ నాయకత్వానికి సంబంధించి సరియైన నిర్ధారణలకు రాలేకపోయింది. క్యూబా విప్లవం తరువాత యితర లాటిన్ అమెరికన్ దేశాలలో గువేరాయిస్టు పద్ధతులలో పలు గెరిల్లా పోరాటాలు సాగాయి. కానీ అవి చాలావరకూ విఫలమయ్యాయి. బొలీవియాలో గువేరాయే స్వయంగా అలాంటి ఒక గెరిల్లాయుద్ధం సాగిస్తూ చనిపోయాడు. అక్కడ ఫోర్సెస్ ఆఫ్ కొలంబియన్ రివల్యూషన్ (ఎఫ్.ఎ.ఆర్.సి.) నాయకత్వాన నేటికీ కొనసాగుతున్న సాయుధ పోరాటం, యిలాంటి ప్రముఖ ఉద్యమాలలో ఒకటి. కార్మికవర్గం నాయకత్వ పాత్రను విస్మరించిన గువేరా, డెబ్రే – సిద్ధాంతాలు, 1960ల చివరిలోని విద్యార్థి ఉద్యమాల వెల్లువతో ప్రాచుర్యాన్ని పొందాయి. అవి వర్గాతీత భావనలనూ, ప్రాముఖ్యతనూ, కార్మికవర్గం రైతాంగాల కంటే విద్యార్థి యువకుల విప్లవకర శక్తి సామర్థ్యాల ప్రాముఖ్యతనూ రుజువు చేసేవిగా అనిపించడమే యీ ప్రాచుర్యానికి కారణం.

'పరాధీనత' సిద్ధాంతవేత్తలు (dependency theorists), యీ కాలంలో మార్క్సిస్టు మౌలిక సిద్ధాంతాన్ని మార్చాలని ప్రయత్నించి కొంత ప్రాచుర్యాన్ని సంపాదించిన మరొక సిద్ధాంతవేత్తల బృందం. రాజకీయ అర్థశాస్త్ర రంగానికి సంబంధించిన యీ సిద్ధాంతవేత్తలలో ఆండ్రి గుంథర్ ఫ్రాంక్, ఇమాన్యుయెల్ అలిగెరి, సమీర్ అమిన్‌లు ముఖ్యులు. వారు దోపిడీకి మూలాన్ని ఉత్పత్తిలోగాక పంపిణీలో, తాము 'అసమాన మారకం'గా నిర్వచించిన దానిలో చూసారు. వారు సామ్రాజ్యవాదం, వలసలు, అర్థవలసలు అనే భావనలను వదిలిపెట్టి, వాటికి బదులుగా ప్రపంచ పెట్టుబడిదారీ విధానపు [కేంద్రం' (centre), 'పరిధి' (periphery) అనే పరిభాషలో మాట్లాడుతున్నారు. సామ్రాజ్యవాదం వలస దేశాలలో పెట్టుబడిదారీ పూర్వ సంబంధాలను కాపాడుతుందని వారు అంగీకరించరు. అందుకు బదులుగా పరిధిలోని 'పరాధీన' పెట్టుబడిదారీ విధానాలలో పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధి చెందాయని వారు విశ్లేషించారు.

## డెంగ్ రివిజనిజం, సోషలిస్టు విప్లవ స్థావర ప్రాంతాలన్నిటినీ కోల్పోవుట

1976లో మావో మరణించిన పిమ్మట, పార్టీలో మిగిలివున్న పెట్టుబడిదారీ మార్గీయులు పచ్చి రివిజనిస్టు డెంగ్ సియావో-పింగ్ నాయకత్వాన కుట్రకు పాల్పడ్డారు. మధ్యేవాదిగా చెప్పబడే హువా కువా-ఫెంగ్ నామమాత్ర నాయకునిగా వారు పార్టీపైన ఆధిపత్యాన్ని చేజిక్కించుకున్నారు. మావో తరచుగా బోధించినట్లూ, రాజకీయాధికారం రివిజనిస్టుల చేతుల్లోకి పోవడంతో, సోషలిస్టు ఆర్థిక పునాది కార్మికవర్గం చేజారిపోయింది. అదే సమయంలో అల్బేనియన్ పార్టీ ఆఫ్ లేబర్ నాయకత్వం అవకాశవాద పంథాకు ఫిరాయించి

మావోయిజంపైన దాడిచేస్తూ, మావోను పెటీబూర్జువా విప్లవకారునిగా చిత్రించసాగింది. ఇక ఖ్మేర్ రూజ్ కంపూచియాలో అధికారంలో కొనసాగింది. కానీ, అది విప్లవపు అంతర్గత బహిర్గత శత్రువులతో పోరాడుతూ వుండింది. యుద్ధంవలన కలిగిన ఆర్థిక వినాశనం నుండి, అది యింకా బయటపడనూలేదు, తమ పాలనను సంఘటితపరచుకోనూలేదు. ఈలోగానే సోవియట్ అండతో దిగిన వియత్నాం సేనలచే అది ఓటమికి గురైంది. ఈవిధంగా, కార్మికవర్గం రాజ్యాధికారాన్ని సంఘటితపరచుకుని అంతర్జాతీయ కార్మికవర్గానికి సోషలిస్టు స్థావర ప్రాంతంగా పనిచేయగలిగిన దేశం ప్రపంచంలో ఒక్కటి కూడా లేకుండా పోయింది.

చైనాలో సాంస్కృతిక విప్లవం గొప్ప విజయాలను సాధించినప్పటికీ, చేయవలసినదెంతో మిగిలిపోయింది. నిజానికి రివిజనిస్టుల విజయం, 1967 ఆగస్టులో మావో చెప్పిన యీ విషయాన్ని రుజువు చేసింది: "నేటి మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం మొదటిది మాత్రమే; భవిష్యత్తులో యిలాంటివి మరిన్ని జరగడం అనివార్యం. విప్లవంలో గెలుపెవరిదనేది సుదీర్ఘ చారిత్రక కాలంలో మాత్రమే తేలగలదు. పరిస్థితులతో సరిగ్గా వ్యవహరించకపోయినట్లయితే, భవిష్యత్తులో ఎప్పుడైనాగానీ పెట్టుబడిదారీ విధనం పునరుద్ధరణ సాధ్యమే."[51]

ఈ విధంగా యీ అయిదవ దశ (1949-76) ప్రపంచ సోషలిస్టు విప్లవపు స్వీయాత్మక శక్తులు ఎన్నడూ ఎరుగనంతటి నష్టాలకు గురైన కాలం. ఈ దశ మొదట్లో బలమైన సోషలిస్టు శిబిరాన్ని ఏర్పరచిన అంతర్జాతీయ కార్మికవర్గం, యీ దశ చివరికల్లా, చిట్టచివరి స్థావర ప్రాంతమైన చైనాను సైతం కోల్పోవలసి వచ్చింది. 1974 నుండి సామ్రాజ్యవాద వ్యవస్థ ఒక కొత్త, అత్యంత తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, అంతర్జాతీయ కార్మికవర్గ స్వీయాత్మక శక్తులు బాగా బలహీనపడడం వలన ఆ సామ్రాజ్యవాద సంక్షోభాన్ని వుపయోగించుకోలేక పోయాయి.

అయితే, యీ దశలో సైద్ధాంతిక రంగంలో ఒక గొప్ప విజయం లభించింది. ఆధునిక రివిజనిస్టు, పెట్టుబడిదారీ పునరుద్ధరణ శక్తులు మార్క్సిజంపైన చరిత్రలోనే అత్యంత ప్రమాదకరమైన దాడిని సాగించాయి. మార్క్సిజం ఆ దాడిని ఎదుర్కొని పోరాడే క్రమంలో మరింతగా అభివృద్ధిచెంది తన జీవశక్తిని రుజువు చేసుకుంది. అందువలన, సోషలిస్టు స్థావర ప్రాంతాలను కోల్పోయినప్పటికీ మార్క్సిజం తనను నాశనం చేయడం కోసం జరిగిన ప్రయత్నాలను సైద్ధాంతికంగా తిప్పికొట్టగలిగింది. చూడడానికి నిరాశాజనకమైనదిగా అనిపించే పరిస్థితిలో సైతం, సైద్ధాంతికంగా సమాధానాలను అందించగల శక్తి తనకుందని అది రుజువు చేసుకుంది. గ్రేట్ డిబేట్‌లోనూ, మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవంలోనూ యిలా సమాధానాలను యిచ్చే క్రమంలో మార్క్సిజం, మార్క్సిజం-లెనినిజం-మావోయిజమనే నూతన దశకు చేరింది. మార్క్సిజం-లెనినిజం-మావోయిజంగా అది అంతర్జాతీయ కార్మికవర్గానికి మార్గదర్శకత్వం వహించే విజ్ఞాన శాస్త్రంగానూ, దాని భావజాలంగానూ కొనసాగుతుంది.





తొమ్మిదవ అధ్యాయం

# ఆరవ దశ : 1976 నుండి

## *సామ్రాజ్యవాద సంక్షోభం*

పెట్టుబడిదారీ విధానంలోని సాధారణ సంక్షోభం బాగా తీవ్రతరమైన దశ యిది. 1973 నుండీ వున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభం ప్రపంచ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైనది. అది ఉత్పత్తి, వర్తక రంగాలకు మాత్రమే పరిమితమైనది కాదు. అది ఫైనాన్స్ వ్యవస్థకూ, సర్వీసు రంగానికీ, రుణ పరిష్కారాలకూ, విదేశీ మారకానికీ, యింకా యితర రంగాలకూ కూడా వ్యాపించింది. అది సామాజిక, రాజకీయ రంగాలలోని వైరుధ్యాలను కూడా తీవ్రతరం చేసింది. సోషలిస్టు స్థావర ప్రాంతాలు దెబ్బతినిపోవడమనేది కూడా పెట్టుబడిదారీ విధానంలోని సంక్షోభాన్ని ఉపశమింపజేయలేదు.

1960-73 నుండి 1973-89 మధ్యకాలంలో వృద్ధిరేటు అమెరికాలో 4% నుండి 2.6% కీ, పశ్చిమ యూరప్‌లో 4.7% నుండి 2.2% కీ, జపాన్‌లో 9.6% నుండి 3.9% కీ పడిపోయింది. పశ్చిమ యూరప్‌లో నిరుద్యోగం సగటున 1960లలో సగటున 1.5% పెరగగా, అది 1970 లలో సగటున 4.2% పెరిగింది. 1980ల చివరిలో తాత్కాలిక వికాసం ఉచ్ఛస్థితిలో వుండినప్పుడు కూడా యూరోపియన్ కమ్యూనిటీలో నిరుద్యోగం సగటున 9.2% గా వుండింది. అది 1993కు 11% కి చేరింది. ఈ విధంగా అన్ని ముఖ్య సామ్రాజ్యవాద శక్తులూ ఒక దీర్ఘకాలికమైన ఆర్థిక తిరోగమనం బారినపడ్డాయి.

ఇక సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదం నిరంతరాయంగా పతమైంది. 1950లలో సామ్రాజ్యవాదులకన్నా ఎక్కువగా వుండిన దాని జి.ఎన్.పి. వృద్ధిరేటు, 1960ల నుండి పడిపోవడం ప్రారంభమై, 1970ల ప్రథమార్ధంలో 3.7%కీ ద్వితీయార్ధ భాగంలో 2.6%కీ, 1980ల ప్రథమార్ధం భాగంలో కేవలం 2% కీ పడిపోయింది. తూర్పు యూరప్‌లో కూడా అలాంటి ధోరణే సాగింది. రివిజనిస్టు ప్రభుత్వాలు కుప్పకూలిన తరువాత పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది. ఉత్పత్తి వాస్తవానికి కుచించుకు పోవడం మొదలైంది. 1988-92 మధ్యకాలంలో పోలాండ్ తమ జి.ఎన్.పి.లో 21% పైగా కోల్పోయింది. కాగా చెకోస్లొవేకియా దాదాపు 20%, రుమేనియా, బల్గేరియాలు 30% లేదా అంతకంటే ఎక్కువగా జి.ఎన్.పి.ని కోల్పోయాయి. రష్యా జి.ఎన్.పి. 1990-91లో 17%, 1991-92లో 19%, 1992-93లో 11% పడిపోయింది. ఈ విధంగా సోవియట్ బ్లాక్ ప్రపంచ సామ్రాజ్యవాద మార్కెట్లో విలీనం కావడం ఆ వ్యవస్థ సమస్యలను మరింతగా తీవ్రతరం చేయడానికి మాత్రమే దారితీసింది. ఒకప్పటి సోషలిస్టు వ్యవస్థలలో ఒక్క చైనా మాత్రమే, ప్రత్యేకించి మదుపులు పెట్టే ప్రాంతాలకోసమని వెర్రిగా ప్రాకులాడుతున్న ఫైనాన్స్ పెట్టుబడికి కొత్త మార్కెట్టును కల్పించగలిగింది. ఆ విధంగా 1998 నాటికికి చైనాకు 242 బిలియన్ డాలర్లు చేరాయి.

వ్యాసంలోని ఈ మాటలను జ్ఞప్తికి తెచ్చుకోవడం మంచిదని ఒక దోపిడివర్గం స్థానంలోకి మరొక దోపిడీవర్గాన్ని తెచ్చిన బూర్జువా విప్లవం సైతం, పదే పదే ఓటములకు గురైంది. విప్లవం పునరుద్ధరణ, అప్పుడిక ఆ పునపుద్ధరణను కూలదోయడంగా సాగిన పలు పోరాటాలను చూచింది. పలు యూరప్ దేశాలలో బూర్జువా విప్లవ పరిపూర్తికి భావజాలపరమైన సన్నాహాలు ప్రారంభం కావడం నుండి అంతిమంగా రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవడం వరకూ వందల సంవత్సరాలు పట్టింది. కార్మికవర్గ విప్లవం సకల దోపిడీ వ్యవస్థలను సంపూర్ణంగా అంతం చేసే విప్లవం. అందువలన, దోపిడీవర్గాలు తమకున్న సకల ప్రత్యేక హక్కులనూ కార్మికవర్గం రద్దు చేసేయడాన్ని – తమ పాలనను పునరుద్ధరించుకునే ప్రయత్నమే చేయకుండా – తేలికగా అనుమతిస్తారని ఊహించడం మరింత తగని పని.

అందువలన ప్రపంచ సోషలిస్టు విప్లవపు కష్టభూయిష్టమైన సుదీర్ఘ మార్గంలో తాత్కాలికమైన ఓటములు సంభవమే. మార్క్సిజం-లెనినిజం-మావోయిజం అభివృద్ధి యొక్క 150 ఏళ్ళ చరిత్ర, అంతర్జాతీయ కార్మికవర్గాన్ని అంతిమ విజయం దిశగా నడపడమనేది దాని చారిత్రక కర్తవ్యమని తిరుగులేని విధంగా రుజువు చేసింది.





భారీఎత్తున బాంబుదాడులు జరుపుతున్నాయి.

తూర్పు యూరప్‌లోనూ, ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని వివిధ రిపబ్లిక్‌లలోనూ బ్యూరాక్రాటిక్ ప్రభుత్వాలు పతనం కావడంతోనే, అక్కడ కూడా ఎడతెరిపిలేని విప్లవ సంక్షోభం కొనసాగుతోంది. పాశ్చాత్య సామ్రాజ్యవాద దేశాలలో సైతం విషమిస్తున్న సంక్షోభం, శ్రమకూ పెట్టుబడికీ మధ్య వైరుధ్యం తీవ్రం కావడానికీ, పదే పదే పారిశ్రామిక కార్మికవర్గపు సమ్మె పోరాటాల వెల్లువలకూ దారితీసింది. అయితే, నిర్మాణపరంగా విప్లవ శక్తులు, అద్భుతమైన యీ ప్రపంచవ్యాప్త విప్లవ పరిస్థితిని ప్రపంచ సోషలిస్టు విప్లవ పురోగమనం కోసం వినియోగించుకోగలిగేటంత బలంగా లేవు.

## *విప్లవ శక్తులు పునఃసంఘటితం కావడం*

మావో చనిపోయిన వెనువెంటనే వచ్చిన కాలంలో, డెంగ్ రివిజనిస్టులు హువా కువా-ఫెంగ్ ద్వారా తాము మావోయిజాన్ని సమర్థించేవారమని ప్రచారం చేసుకున్నారు. అందువలన అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఆ కాలంలో కొంత గందరగోళం నెలకొంది. ప్రత్యేకించి డెంగ్ రివిజనిస్టులు రివిజనిస్టు మూడు ప్రపంచాల సిద్ధాంతాన్ని మావో అంతర్జాతీయ కార్మికవర్గం కోసం రూపొందించి సాధారణ పంథాగా చెలామణీ చేసారు. చాలా విప్లవ సెక్షన్లు యీ వైఖరులను ఆమోదించాయి. 1981 చరిత్ర గురించిన తీర్మానంలోనూ, 1982 పన్నెండవ కాంగ్రెస్‌తోనూ సి.పి.సి. రివిజనిజం నగ్నంగా వెల్లడైంది. దీనితో ప్రపంచ వ్యాప్తంగా విప్లవ శక్తులలో అధిక భాగం డెంగ్ రివిజనిజాన్ని వ్యతిరేకిస్తూ బహిరంగంగా ముందుకు వచ్చాయి. అయితే కొన్ని సెక్షన్లు డెంగ్ రివిజనిస్టు పంథాను అనుసరిస్తూ, మావో విప్లవ బోధనలకు తిలోదకాలిచ్చాయి. మరికొన్ని సెక్షన్లు, అల్బేనియన్ పార్టీ ఆఫ్ లేబర్ మావోయిజంపైన సాగించిన అవకాశవాద దాడితో జత కలిసాయి. అయితే యీ పార్టీలు తరువాతి కాలంలో విచ్ఛిన్నమైపోయాయి లేదా నగ్నంగానే వాటి రివిజనిస్టు స్వభావాన్ని బయటపెట్టుకున్నాయి.

దృఢసంకల్పంతో డెంగ్ రివిజనిజాన్ని వ్యతిరేకించి, మావోయిజాన్ని ఆచరణలో ఎత్తిపట్టిన వారు గణనీయమైన పురోగతిని సాదించగలిగారు. ఈ శక్తులే నేడు విప్లవకర అంతర్జాతీయ కార్మికవర్గపు గుండెకాయగా (core) వున్నాయి. ఆ శక్తులు పెరు, ఫిలిప్పీన్స్, టర్కీ, ఇండియా, నేపాల్, బంగ్లాదేశ్‌లలో సాయుధ పోరాటాలు నడుపుతున్నాయి. అవి నిర్మాణపరంగా చాలా బలహీనంగానే వున్నప్పటికీ, తమ బలాన్ని పెంపొందింపజేసుకుంటూ వున్నాయి.

## *మార్క్సిస్టు వ్యతిరేక సిద్ధాంతధోరణులు*

సోషలిస్టు స్థావర ప్రాంతాలన్నింటినీ కోల్పోవడమనేది మార్క్సిజంపైన సైద్ధాంతికంగా కేంద్రీకృతమైన దాడి జరగడానికి దారితీసింది. అయితే, వీటిలో అతి ప్రమాదకరమైన ధోరణులు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోపలే, ప్రజా ఉద్యమాలలోపలే తలెత్తాయి. సోషలిజం ఎదుర్కొన్న ఎదురుదెబ్బలకు సమాధానాలను చెప్పే ముసుగులో తలెత్తిన

యీ ధోరణులు సోషలిస్టు రాజ్యం స్వభావం గురించిన మార్క్సిస్టు మౌలిక సూత్రీకరణలనూ, లెనినిస్టు పార్టీ నిర్మాణ సూత్రాలనూ మార్చడం కోసం ప్రయత్నించాయి. అవి కార్మికవర్గ నియంతృత్వం స్థానంలో కార్మికవర్గ ప్రజాస్వామ్యమనే బూర్జువా భావనను ప్రవేశపెట్టాలని ప్రయత్నించాయి. బ్యూరాక్రసీకీ, పెట్టుబడిదారీ పునరుద్ధరణకూ కారణమంటూ వారు కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలను తిరస్కరించారు. అలాంటి మార్క్సిస్టు వ్యతిరేక ధోరణులకు అతి తీవ్రమైన ఉదాహరణగా, లిక్విడేషనిస్టు వేణు విప్లవోద్యమంలో (ఆర్.ఐ.ఎం.) లేవనెత్తిన చర్చను చెప్పుకోవచ్చు. ట్రాట్స్కీయిటు, అనార్కిస్టు అవగాహనలను కార్మికవర్గ పార్టీలోకి దొడ్డిదారిని ప్రవేశపెట్టాలని ప్రయత్నించిన పలు యితర ఉదాహరణలు కూడా వున్నాయి.

'పోస్ట్ మాడర్నిజం' (ఆధునికానంతర వాదం) అనే ఒక మార్క్సిస్టు వ్యతిరేక భావజాలం 90 లలో ప్రాచుర్యాన్ని పొందింది. అది, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోపలి నుండి తలెత్తినదేమీ కాదు. అయినప్పటికీ అది, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ప్రజా ఉద్యమంలో జోక్యం చేసుకోవడం ద్వారా గణనీయంగానే గందరగోళాన్ని సృష్టించింది. 'ఆధునిక' యుగమూ, దానితోపాటే వివేచన, స్వేచ్ఛల ద్వారా మానవాళి నిరంతరాయంగా పురోగమించిందనే జ్ఞానవికాసపు విశ్వాసాలూ (రెండవ అధ్యాయం చూడండి) కూడా అంతమై పోయాయని ప్రకటించడమే, యీ పోస్ట్ మాడర్నిజంలోని కేంద్ర థీసిసు. అదే సమయంలో యిది జ్ఞానవికాసంలో వేళ్ళూనుకుని వుండిన బూర్జువా ఉదారవాదం, సోషలిజం భావజాలాలను కూడా తిరస్కరిస్తుంది. హేతుత్వ సమానత్వం (rationality) లేదా సాధారణ మానవ విముక్తి వంటి సార్వత్రిక విలువలను అది, 'మొత్తంగాచూసే' (totalising) భావనలంటూ తిరస్కరిస్తుంది. జెండర్, రేస్, ఎత్నిసిటీ, సెక్సువాలిటీలను నొక్కి చెప్పడంతోనూ, వివిధ ప్రత్యేకమైన, విడి విడి అణచివేతలను, పోరాటాలను నొక్కి చెప్పడంతోనూ అది ఆ భావనలను సరిపోల్చి చూస్తుంది. వ్యక్తుల వ్యక్తిత్వాలు (identities) ఎంతో భిన్నమైనవి, మారేటటువంటివి కాబట్టి, వర్గచైతన్యం వంటి ఉమ్మడి (common) సామాజిక చైతన్యాన్ని నిర్మించడం సాధ్యమని అంగీకరించ నిరాకరించేంతవరకూ అది తేడాలపైన తన వక్కాణింపును కొనసాగిస్తుంది. అది, తాను 'గొప్ప కథనాలు'గా పిలిచే వాటిని - మార్క్సిస్టు చరిత్ర పట్ల గతితార్కిక భావనతో సహా- తిరస్కరిస్తుంది. ఆర్థిక అంశాలకు, ఉత్పత్తి విధానానికి, వర్గానికి అనవసరమైన ప్రాధాన్యతను యిచ్చి మానవ అనుభవపు సంక్లిష్టతను అది (గొప్ప కథనం) సరళమైనదిగా, ఏకరూపమైనదిగా, ప్రాపంచిక దృక్పథంగా కుదించి వేస్తుంది, అన్న ప్రాతిపదికపైన అది అలా తిరస్కరిస్తుంది. అందుకు భిన్నంగా, ప్రపంచం గురించి మనం తెలుసుకోగలిగినదంతా భాషే, మనకు మరేయితర వాస్తవికతా అందుబాటులో వుండదన్న వాదనతో అది, భాష, సంస్కృతి, 'ప్రసంగం' (discource)ల పైన కేంద్రీకరిస్తుంది. అందువలన, పోస్ట్ మోడర్నిస్ట్‌ల చర్చనాయ విషయాలు (themes) అన్నిటిలోనూ, ప్రపంచం యొక్క, మానవజ్ఞానం యొక్క విఘటిత (segmented) స్వభావాన్ని నొక్కి చెప్పడమూ, మొత్తంగా సమాజ విముక్తికి ప్రయత్నించే ఎలాంటి రాజకీయాలనైనాగానీ - ఉదాహరణకు సోషలిజం, కమ్యూనిజం – గట్టిగా వ్యతిరేకించడమనేది పూసలలో దారంలాగా కనిపిస్తుంది.





పోస్ట్ మోడర్నిస్ట్ చింతనకు భౌతిక మూలాలు, విఘటితమైన, వినియోగవాద, నిరంతరమూ మారేదిగా, బదిలీ అయ్యేదిగా అనిపించే వర్తమాన ప్రపంచ పెట్టుబడిదారీ విధానపు స్వభావంలో వున్నాయి. అదే మయంలో పోస్ట్ మోడర్నిజం, యీ కాలంలో తలెత్తిన వివిధ సెక్షనల్ ఉద్యమాలతో అనుసంధానమేర్పరచుకోవడానికి ప్రయత్నిస్తుంది. అయితే అది ప్రధానంగా, సోషలిస్టు స్థావర ప్రాంతాలన్నీ కూలిపోవడంతో వివిధ ఓటమివాద (defeatist) తత్వశాస్త్రాలు ప్రాచుర్యాన్ని సంపాదించుకునేందు కోసం ప్రయత్నించడానికి ఉదాహరణ. దీనిని తాత్వికంగా, సైద్ధాంతికంగా ఎదుర్కోవాలి. అంతేకాదు, అదే సమయంలో అది ఓటమివాద గందరగోళాన్ని సృష్టించ ప్రయత్నిస్తున్న పర్యావరణ, మహిళా, కుల, జాతి, తదితర ఉద్యమాలలోని పోరాట సెక్షన్లలో మార్క్సిస్టు దృక్పథాన్ని స్పష్టంగానూ, శక్తివంతంగానూ ప్రచారం చేయాలి.

## *మార్క్సిజం-లెనినిజంమావోయిజం మార్గదర్శకత్వాన అంతిమ విజయం దిశగా పురోగమించాలి*

అంతర్జాతీయ కార్మికవర్గంలోని విప్లవకర శక్తులు నేడు బలహీనంగానే వుండినప్పటికీ, రోజురోజుకీ వాటి బలం వృద్ధి చెందుతున్నదని మనం పైన చూసాం. వాటి బలం పెంపొందుతుండడానికి కారణం, వాటి భావజాలమైన మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సరయినది కావడమే. గత ఇరవైయేళ్ళకు పైబడిన కాలంలో జరిగిన ప్రధాన చారిత్రక ఘటనలు మావోయిజం అంచనాలలో చాలావరకూ సరయినవని రుజువు చేసాయి. ప్రత్యేకించి, సోవియట్ యూనియన్ పతనం కావడమూ, ప్రజాపోరాటాల ధాటికి అది అగ్రరాజ్యస్థాయిని కోల్పోవడమూ, ప్రపంచ పీడిత ప్రజానీకపు పోరాటాల ధాటికి అమెరికా సామ్రాజ్యవాదం బలహీనపడడమూ, యీ సామ్రాజ్యవాదులంతా కాగితపు పులులేననీ వారికి ప్రజలు బుద్ధి చెబుతారనీ మావో చెప్పిన అంచనాకు అనుగుణమైనవే.

అదే విధంగా, అంతర్జాతీయ కార్మికవర్గమూ, పీడిత ప్రజానీకమూ తమ తమ దేశాలలో విప్లవ కార్యక్రమాన్ని రూపొందించుకుని అమలుపరచడానికి సంబంధించి, మావోయిజం వారి చేతులలోని అత్యుత్తమమైన సాధనంగా నిలిచింది. ప్రపంచంలో నాలుగుమూలలా సాగుతున్న జాతీయ విముక్తి సాయుధ పోరాటాలపైన కూడా అది బలమైన ప్రభావాన్నే కలిగివుంది. అయితే, యీ దశలో మార్క్సిస్టు విజ్ఞానశాస్త్రంలో, సిద్ధాంతంలో ఎలాంటి పెద్ద లేదా గణనీయమైన అభివృద్ధి జరగలేదు. అయినప్పటికీ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం ప్రపంచంలోని మారుతున్న పరిస్థితులకు అన్వయించబడగలిగినదిగానే వున్నది. ఇప్పటికీ అది మాత్రమే అంతర్జాతీయ కార్మికవర్గానికి శాస్త్రీయమైన, సరియైన సిద్ధాంతాన్ని అందిస్తున్నది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం, ప్రపంచ సోషలిస్టు విప్లవపు అంతిమ విజయం మార్గాన గెలుపు-ఓటమి-గెలుపు అనే క్రమంగుండా పయనిస్తున్నది. ఈ క్రమంలోని ఎగుడుదిగుడులను చూసి గుండె చెదిరినవారు, మావో సాంస్కృతిక విప్లవ కాలంలో 1967 జనవరిలో రాసిన 'రక్కసులను, దెయ్యాలనందరినీ తుడిచి పెట్టేయ్యండి' అన్న

రాయితీగా పరిగణించాడు."[2] భావవాదాన్ని తిరస్కరించే క్రమంలో మార్క్స్, ఎంగెల్స్‌లు ఫ్యూయర్ బా తదితరుల 'పాత' భౌతికవాదాన్ని కూడా తిరస్కరించారు. ఎందువలనంటే, 1) అది 'ప్రధానంగా యాంత్రికమైనది'; 2) అది చారిత్రకమైనది కాదు, గతితార్కికమైనది కాదు. అభివృద్ధి దృక్కోణాన్ని అది నిలకడగానూ సమగ్రంగానూ అన్వయించలేదు; 3) అది 'మానవ అంతస్సారాన్ని' సకల 'సామాజిక సంబంధాల' సమాహారంగా గాక అనిర్దిష్టమైనదిగా పరిగణించింది, అందువల్లనే అది 'విప్లవకరమైన, ఆచరణాత్మక కార్యకలాపాల' ప్రాముఖ్యతను అర్థం చేసుకోలేదు. ఈ 'నూతన' భౌతికవాదం- మార్క్సిస్టు భౌతికవాదం - యీ లోపాలనన్నింటినీ వదుల్చుకున్న భౌతికవాదం; అది గతితార్కిక చారిత్రక భౌతికవాదం.

పదార్థం అంటే వస్తుగతంగా అస్థిత్వంలో వుండే భౌతిక వాస్తవికతనీ, అది మానవుని చైతన్యంలో ప్రతిఫలిస్తుందనీ వారు నిర్వచించారు. పదార్థాన్ని మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం నిర్వచించిన తీరు, తత్వశాస్త్ర మౌలిక ప్రశ్నను అత్యంత నిలకడైన భౌతికవాద దృక్పథంతో పరిష్కరించింది. పదార్థమనేది సకల పదార్థ రూపాల, భాగాల సార్వత్రిక సారాన్ని వ్యక్తంచేసే అత్యంత అనిర్దిష్ట భావన మాత్రమేనని మార్క్స్, ఎంగెల్స్‌లు స్పష్టం చేసారు. అందువలన పదార్థాన్ని గురించిన విజ్ఞానం విస్తరించడం వలన పదార్థం అనే భావన మరింత విశాలమైనదిగా మారుతుందే తప్ప కాలదోషానికి గురికాదు.

మార్క్స్, ఎంగెల్స్‌లు తత్వశాస్త్ర మౌలికప్రశ్నలోని రెండో అంశమైన మానవ చైతన్యం భౌతిక వాస్తవికతను సక్రమంగా ప్రతిఫలించగలుగుతుందా? అనే సమస్యను అత్యంత శాస్త్రీయంగా పరిష్కరించగలిగారు. మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతం అజ్ఞేయవాదాన్ని, సంశయవాదాన్ని పూర్తిగా తిరస్కరిస్తుంది. ఈ ప్రపంచం కాంట్ చెప్పినట్లు "అంతుబట్టని వస్తువు"గా వుండిపోదనీ, "అంతుబట్టని వస్తువు" అంతుబట్టిన వస్తువు"గా మారుతుందని ఎంగెల్స్ వివరించాడు. కాకుంటే యీనాడు అంతుబట్టనివిగా వుండే విషయాలను ముందు ముందు మనిషి తెలుసుకోగలుగుతాడు తప్ప ఎప్పటికీ "అంతుబట్టని వస్తువు"గా వుండిపోయే విషయాలేవీ లేవని ఎంగెల్స్ స్పష్టం చేసాడు. మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతం మానవుడు యీ ప్రపంచంలో దేన్నయినా తెలుసుకోగలడనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తుంది.

జ్ఞానానికి మూలం సామాజిక ఆచరణేనని మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతం భావిస్తుంది. సత్యానికి గీటురాయి కూడా సామాజిక ఆచరణేనని అది భావిస్తుంది. మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతం హేతువాద, అనుభవవాద ధోరణులను పూర్తిగా తిరస్కరిస్తుంది.

### *గతితర్కం*

హెగెలియన్ భావవాద గతితర్కం, మార్క్సిస్టు తత్వశాస్త్రంలో అత్యంత నిలకడైన, శాస్త్రీయమైన భౌతికవాద గతితర్కంగా పునర్నిర్మితమైంది. ప్రపంచంలో దేని శాశ్వతత్వాన్నీ అంగీకరించని భౌతికవాద గతితర్కం పెట్టుబడిదారీ వ్యవస్థ అభావం చెందక తప్పదనీ, మానవ సమాజం కమ్యూనిస్టు సమాజం దిశగా పయనించడం అనివార్యమనీ చాటి చెప్పింది. అందువల్లనే మార్క్సిస్టు గతితర్కం నాటినుండి నేటివరకూ బూర్జువావర్గ తత్వవేత్తలకు కంటకప్రాయంగా వుంటున్నది.





## రెండవ భాగం

# మార్క్సిజం-లెనినిజం-మావోయిజంలోని భాగాలు

రెండవ భాగంలో మనం మార్క్సిజం-లెనినిజం-మావోయిజంలోని వివిధ భాగాలను విడివిడిగా చర్చిద్దాం. ఇది ఎం.ఎల్.ఎం.లోని వివిధ అంగాలను మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తుంది. ఇది, ఎం.ఎల్.ఎం. ఆలోచనా విధానాన్ని దానిలోని వివిధ భాగాల కొనసాగింపు నుండి, అభివృద్ధి క్రమం నుండి అర్థం చేసుకోవడానికి కూడా మనకు తోడ్పడుతుంది.

## పదవ అధ్యాయం

# తత్వశాస్త్రం

19వ శతాబ్దం మధ్యకల్లా ఆధునిక పారిశ్రామిక కార్మికవర్గం, ఒక వర్గంగా తన ప్రయోజనాలను గుర్తించి పోరాడే సంఘటిత శక్తిగానూ, నూతన చరిత్ర చోదక శక్తిగానూ ఆవిర్భవించిందని చెప్పుకున్నాం. అంతవరకూ సామాజికాభివృద్ధికి చోదకశక్తిగా వుంటుండిన బూర్జువావర్గం క్రమక్రమంగా కాలంచెల్లిన, చరిత్ర నుండి నిష్ర్కమించవలసిన శక్తిగా మారిపోసాగింది. ఆ క్రమంలోనే, ఆధునిక కార్మికవర్గం అత్యంత అభివృద్ధికర సామాజిక వర్గమనీ, సామాజికాభివృద్ధి క్రమానికి యిక చోదకశక్తిగా వుండేది అదేననీ మార్క్స్, ఎంగెల్స్‌లు గుర్తించారు. అంతేకాదు, కార్మికవర్గం వేతన బానిసత్వం నుండి విముక్తిని సాధించుకునే క్రమంలో మొత్తంగా సమాజాన్ని దోపిడీ పీడనల నుండి విముక్తి చేస్తుందని, సమాజాన్ని వర్గరహిత సామాజిక దశకు తీసుకుపోతుందని కూడా వారు గుర్తించగలిగారు.

సమాజం రెండు బ్రహ్మాండమైన వర్గాలుగా చీలిపోవడమూ, కార్మికవర్గపు జీవన పరిస్థితులు నానాటికీ దిగజారి పోతుండడమూ, పేదరికం సార్వత్రికంగా విస్తరించడమూ, పెట్టుబడిదారీ ఉత్పత్తి సంక్షోభాలనెదుర్కోవడమూ కలసి, పెట్టుబడిదారీ విధానమూ దాని ఉదారవాద బూర్జువా భావజాలమూ అత్యుత్తమమైనవన్న భ్రమను పటాపంచలు చేసాయి. పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోసి వర్గరహిత సమాజం దిశగా సమాజాన్ని నడపడమనే బృహత్తర కర్తవ్యాన్ని చరిత్ర ఆధునిక కార్మికవర్గం భుజస్కంధాలపై వుంచింది. కార్మికవర్గం తన యీ చారిత్రక కర్తవ్యాన్ని గుర్తించి, పరిపూర్తి చేయడానికి పూనుకోవాలంటే, దానికి తన స్వంత ప్రాపంచిక దృక్పథం అత్యావశ్యకమని మార్క్స్, ఎంగెల్స్‌లు గుర్తించారు.

కార్మికవర్గం సొంత ఆస్థిలేని వర్గం, సొంత ఆస్థి రద్దు ద్వారానే వేతన బానిసత్వపు సంకెళ్ళను వదుల్చుకోగలిగే వర్గం. కానీ ఆనాటి కార్మికవర్గంపైనా, కార్మికవర్గ వుద్యమంపైనా ఆస్థిపర వర్గాల భావజాలమే పట్టును కలిగి వుండింది. సమాజంలో ఏ వర్గం ఉత్పత్తి సాధనాలపైన యాజమాన్యాన్ని కలిగి వుంటుందో ఆ వర్గమే బౌద్ధిక జీవితాన్ని కూడా శాసించ గలుగుతుంది. సొంత ఆస్థి పునాదిగా, సొంత ఆస్థి ప్రయోజనాల కోసమే నిలిచే పాలకవర్గ భావజాలం కార్మికవర్గాన్ని బౌద్ధిక బానిసత్వానికి గురిచేస్తుందేతప్ప విముక్తికి దోహదపడదు. కార్మికవర్గం, సొంత ఆస్థిని రద్దు చేయడమనే తన ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే తనదైన నూతన భావజాలాన్ని రూపొందించుకోవడం ద్వారా మాత్రమే పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోయగలుగుతుందని మార్క్స్, ఎంగెల్స్‌లు గుర్తించారు. కార్మికవర్గ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే నూతన, శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథాన్ని రూపొందించడమనేది ఆనాటి కార్మికవర్గ ఉద్యమపు తక్షణ చారిత్రక ఆవశ్యకతగా ముందుకు





వచ్చింది. మార్క్స్, ఎంగెల్స్‌లు ఆ చారిత్రక కర్తవ్యాన్ని అత్యంత సమర్ధవంతంగా నిర్వహించగలిగారు. అలా రూపొందించినదే మార్క్సిస్టు తత్వశాస్త్రం. మార్క్సిస్టు తత్వశాస్త్రం కార్మికవర్గపు ప్రాపంచిక దృక్పథం, కార్మికవర్గ అగ్రగామిదళమైన కమ్యూనిస్టు పార్టీ ప్రాపంచిక దృక్పథం. ఏ రంగంలోనైనాగానీ కార్మికవర్గ పార్టీ సిద్ధాంతానికి ప్రాతిపదిక మార్క్సిస్టు తత్వశాస్త్రమే. మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని గతితార్కిక చారిత్రక భౌతికవాదం అంటాం.

మార్క్సిజం కార్మికవర్గపు విప్లవ సిద్ధాంతం. దానికి ప్రాతిపదిక గతితార్కిక చారిత్రక భౌతికవాదమే. అందువలన, మార్క్సిస్టు తత్వశాస్త్రపు లక్ష్యం యీ ప్రపంచాన్ని విప్లవకరంగా మార్చడం. "తత్వవేత్తలు యీ ప్రపంచాన్ని పలు విధాలుగా వ్యాఖ్యానించడం మాత్రమే చేసారు; అయితే దానిని మార్చడమెలా అనేదే అసలు విషయం."[1] – మార్క్స్.

ఆనాటి నిర్దిష్ట చారిత్రక పరిస్థితులలో సాంప్రదాయక జర్మన్ తత్వశాస్త్రం ఉచ్ఛదశనందుకుందని చెప్పుకున్నాం. సాంప్రదాయక జర్మన్ తత్వశాస్త్రంలో, ప్రత్యేకించి హేగెలియన్ తత్వశాస్త్రంలో గతితర్కం అత్యంత విప్లవకరమైన రీతిలో వ్యక్తమైంది. మొత్తంగా ప్రకృతి, సమాజం, ఆలోచనా క్రమాలలోని అవిచ్ఛిన్నమైన, గతితార్కిక ఐక్యత, గతితార్కిక చలనం, అభివృద్ధులు హెగెలియన్ గతితర్కంలో ప్రతిఫలించాయి. అయితే వస్తుగత భావవాది అయిన హేగెల్ యీ గతితార్కిక ఐక్యతనూ, అభివృద్ధినీ అఖండ భావంలోని గతితార్కిక ఐక్యత, అభివృద్ధుల ప్రతిఫలనంగా భావించాడు. అంటే, భౌతిక ప్రపంచంలోని వస్తుగత గతితర్కపు ప్రతిబింబంగా మానవ చైతన్యంలో ప్రతిఫలించే గతితార్కిక నియమాలను హెగెల్ "తల్లకిందులు" చేసాడు. మార్క్స్, ఎంగెల్స్‌లు వాటిని "కాళ్ళపై నిలబెట్టారు."

జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రంలో తల్లకిందులుగా నిలిచిన గతితర్కాన్ని కాళ్ళపై నిలబెట్టడానికి పూనుకున్న మార్క్స్, ఎంగెల్స్‌లు భౌతికవాద దృక్పథంతో గతితర్కాన్ని మొత్తంగా పునర్నిర్మించారు. హేగెలియన్ భావవాదం నుండి బయటపడడానికి వారికి ఆనాడు ఫ్యూయర్ బా భౌతికవాదం తోడ్పడింది. అయితే ఫ్యూయర్ బా, హేగెలియన్ భావవాదంతో పాటూ అతడి గతితర్కాన్ని కూడా తిరస్కరించాడు. మార్క్స్, ఎంగెల్స్‌లు భౌతికవాద దృక్పథంతో గతితర్కాన్ని పునర్నిర్మించడమే కాదు, భౌతికవాదాన్ని శాస్త్ర విజ్ఞానం పునాదులపై నిలిపి దానిని శాస్త్రీయమైనదిగా చేసారు. అందువలన మార్క్సిస్టు తాత్విక భౌతికవాదమూ, భౌతికవాద గతితర్కమూ మునుపటి తత్వశాస్త్రాలన్నింటికంటే భిన్నమైనది. మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం, భౌతికవాదాన్ని తత్వవేత్తల ఊహాగానాల నుండి శాశ్వతంగా విముక్తి చేసింది, దృఢమైన విజ్ఞాన శాస్త్రాలపై నిలిచిన అత్యంత నిలకడైన, శాస్త్రీయమైన భౌతికవాద దృక్పథంగా అభివృద్ధి చేసింది.

### *తాత్విక భౌతికవాదం*

"మార్క్స్ ఏదో ఒక రీతిలో మతంతో ముడిపడి వుండే భావవాదాన్ని నిష్కర్షగా తిరస్కరించాడు. అంతేకాదు, వివిధ రూపాలలోని అజ్ఞేయవాదం, విమర్శనాత్మకవాదం, రూఢివాదాలకు . . . . సంబంధించిన . . . . అభిప్రాయాలను కూడా ఆయన తిరస్కరించాడు. ఆయన, అలాంటి తత్వశాస్త్రాన్ని భావవాదానికి యిచ్చే 'ప్రతీఘాతుక'

మార్క్సిస్టు తత్వశాస్త్రం, ఒక గొప్ప తాత్విక వ్యవస్థను నిర్మించాలన్న తాత్విక తాపత్రయం నుండి రూపొందినది కాదు. కార్మికవర్గపు తక్షణ రాజకీయ పోరాటానికి అవరోధంగా నిలుస్తున్న పాలకవర్గ భావజాలాన్ని ఖండించే క్రమంలో అది రూపొందింది. అందువల్లనే మార్క్స్, ఎంగెల్స్‌లు గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని ఒకే పాఠ్యగ్రంథంలాగా రూపొందించలేదు. కార్మికవర్గ ఉద్యమం భిన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, చారిత్రక సన్నివేశాలలో ఎదుర్కొన్న సవాళ్ళను, సమస్యలను కార్మికవర్గ ప్రాపంచిక దృక్పథంతో ఎదుర్కొనే క్రమంలోనూ పరిష్కరించే క్రమంలోనూ అది రూపొందింది, అభివృద్ధి చెందింది. అంటే మార్క్సిస్టు తత్వశాస్త్రం పుట్టిందీ పెరిగిందీ కూడా విప్లవ అన్వయ శాస్త్రంగానే. మార్క్స్, ఎంగెల్స్‌లు తాము రూపొందించిన గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని, విభిన్న పరిస్థితులలో కార్మికవర్గం చేపట్టవలసిన విభిన్నమైన ఎత్తుగడలను రూపొందించే విషయంలో అన్వయించడం పట్ల అత్యంత ఆసక్తిని చూపారు. లీగ్ నుండి రెండవ ఇంటర్నేషనల్ వరకూ అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమంలోని పెడధోరణులకు వ్యతిరేకంగా, ప్రత్యేకించి అనార్కిజానికి వ్యతిరేకంగా వారు మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని సిద్ధాంత ఆయుధంగా వాడారు. శాస్త్రీయమైన యీ ప్రాపంచిక దృక్పథంతో వారు అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమం కోసం ఎప్పటికప్పుడు రూపొందిస్తూ వచ్చిన ఎత్తుగడలు పూర్తిగా సరయినవని వారి కళ్ళముందే చరిత్ర రుజువు చేసింది. ప్రత్యేకించి పార్టీ, రాజ్యం, కార్మికవర్గ నియంతృత్వం వంటి అంశాలపైన మార్క్సిస్టు అవగాహన పూర్తిగా సరయినదని పారిస్ కమ్యూన్ తిరుగులేని విధంగా రుజువు చేసింది. ఇలా సామాజిక ఆచరణ గీటురాయిగా మార్క్సిజం కాల పరీక్షకు నిలిచింది. అందువల్లనే మార్క్సిస్టు తత్వశాస్త్రం కార్మికవర్గపు శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథంగా ప్రపంచ వ్యాప్తంగా ఆమోదాన్ని పొందింది.

## మార్క్సిస్టు తత్వశాస్త్రం అభివృద్ధికి లెనిన్ దోహదం

మార్క్స్, ఎంగెల్స్‌లు పెట్టుబడిదారీ విధానం యింకా అభివృద్ధికరమైన వర్గంగానే కొనసాగుతుండిన కాలంలో అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమానికి నాయకత్వం వహించారు. కాగా లెనిన్ పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాద దశలో వున్న కాలంలో అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమానికి నేతృత్వం వహించాడు. సృజనాత్మక విప్లవకర అన్వయశాస్త్రంగా రూపొందిన మార్క్సిస్టు తత్వశాస్త్రం సహాయంతో ఆయన సామ్రాజ్యవాద దశలోని ప్రపంచపు ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిస్థితులలోని విలక్షణతను విశ్లేషించాడు. కాట్స్కీ తదితర రెండవ ఇంటర్నేషనల్ అవకాశవాద నాయకత్వం మార్క్సిజాన్ని పిడివాదంగా మార్చడానికి పూనుకుంది. మార్క్స్, ఎంగెల్స్‌లు తమ కాలంలోని నిర్దిష్ట పరిస్థితులపై ఆధారపడి రూపొందించిన అంచనాలనూ, ఎత్తుగడలనూ సామ్రాజ్యవాద దశకు కూడా గుడ్డిగా అనువర్తింపజేయడమనే పిడివాద పద్ధతిని వారు చేపట్టారు. లెనిన్, విభిన్న చారిత్రక, రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను గతితార్కిక చారిత్రక భౌతికవాద దృక్పథంతో సృజనాత్మకంగా విశ్లేషించడమనే పద్ధతిని చేపట్టాడు. మార్క్స్, ఎంగెల్స్‌లు తమ జీవిత కాలమంతటా ఆ పద్ధతినే అనుసరించారనీ, ఆ పద్ధతి నుండి వైదొలగి మార్క్స్,





"మార్క్స్ దృష్టిలో, గతితర్కమంటే 'బాహ్యప్రపంచానికీ, మానవ ఆలోచనకూ రెంటికీ సంబంధించిన సాధారణ చలన నియమాల శాస్త్రం.' "[3]

"(జడతర్కానికి విరుద్ధంగా, గతితర్కపు సాధారణ స్వభావం . . . . అంతస్సంబంధాల శాస్త్రం - [గా వుంటుంది].)"

"అందువలన, గతితార్కిక నియమాలు ప్రకృతి, మానవ సమాజాల చరిత్ర నుండి అనిర్దిష్టీకరించబడినవి. ఏమంటే, అవి, చారిత్రకాభివృద్ధికి సంబంధించిన యీ రెండు అంశాలకూ, వాటితోపాటూ ఆలోచనకూ సంబంధించిన అత్యంత సాధారణ నియమాలు తప్ప మరేమీ కావు. వీటిని ప్రధానంగా మూడు నియమాలుగా కుదించి చెప్పవచ్చు.

పరిమాణం గుణంగా, గుణం పరిమాణంగా పరివర్తన చెందడమనే నియమం;

విరుద్ధాంశాలు పరస్పరం చొరబడి వుండడమనే నియమం;

అభావం అభావం చెందడమనే నియమం."[4] – ఎంగెల్స్

మార్క్స్ యీ విధంగా హేగెల్ గతితర్కంలోని హేతుబద్ధమైన గుజ్జును (kernal) కనుగొనడమన్న యీ చర్య యధాతధవాద తత్వశాస్త్రాన్ని విప్లవకర తత్వశాస్త్రంగా మార్చింది. మార్క్స్ మాటల్లోనే చెప్పాలంటే, "హేతుబద్ధ రూపంలోని గతితర్కం వున్న విషయాలను యధాతథంగా గ్రహిస్తుంది, రూఢిగా గుర్తిస్తుంది. ఆ క్రమంలో అది అప్పుడున్నఆ స్థితి అభావం చెందడాన్నీ, అది అనివార్యంగా విచ్ఛిన్నం కావడాన్నీ కూడా గుర్తిస్తుంది. ఎందువల్లనంటే, చారిత్రకంగా అభివృద్ధి చెందిన ప్రతి సామాజిక రూపాన్నీ అది ప్రవాహశీలమైన దాని చలనం (fluid movement) లో నుండి పరిగణనలోనికి తీసుకుంటుంది; అది తనపైన దేనినీ రుద్దనీయదు, అంతస్సారంలో అది విమర్శనాత్మకమైనది విప్లవాత్మకమైనది. అందువలన హేతుబద్ధ రూపంలోని గతితర్కం, బూర్జువావర్గ పాలనకూ పిడివాదులైన దాని ప్రొఫెసర్లకూ ధూషణగానూ, హేయమైనదిగానూ వుంటుంది."[5]

### *చరిత్ర పట్ల భౌతికవాద భావన*

మార్క్స్, ఎంగెల్స్‌లు తత్వశాస్త్రానికి ప్రపంచాన్ని మార్చడమన్న విప్లవకర కర్తవ్యాన్ని నిర్దేశించారు. కార్మికవర్గపు తక్షణ కార్యక్షేత్రం సమాజమే. కాబట్టి సహజంగానే మార్క్సిస్టు తత్వశాస్త్రంలో సమాజాన్ని విప్లవకరంగా మార్చడమన్న అంశానికి అత్యంత ప్రాధాన్యత వున్నది. మార్క్స్, ఎంగెల్స్‌లకు ముందటి భౌతికవాదులు – ప్యూయర్ బాతో సహా సామాజిక దృగంశాల పట్ల నిలకడగల భౌతికవాద వైఖరిని చేపట్టడంలో విఫలమయ్యారు. కాగా మార్క్స్ గతితార్కిక భౌతికవాదాన్ని సమాజ చరిత్రకు అన్వయించి చారిత్రక భౌతికవాదాన్ని రూపొందించాడు.

సామాజిక అస్థిత్వమే సామాజిక చైతన్యాన్ని నిర్ణయిస్తుందనేది మార్క్స్ యొక్క చరిత్రపట్ల భౌతికవాద భావనకు ప్రాతిపదిక. ఈ ప్రాతిపదికపైన సమాజం విషయంలో అత్యంత నిలకడైన భౌతికవాద వైఖరి చేపట్టిన మార్క్స్ సామాజికాభివృద్ధి యొక్క

గతితార్కిక చలన నియమాలను ఆవిష్కరించడానికి పూనుకున్నాడు.

జీవితావసర వస్తువుల ఉత్పత్తి విధానమే మానవ సమాజానికి పునాది అనీ, ఆ పునాది పైనే ఉపరితలాంశాలన్నీ నిర్మితమౌతాయనీ చారిత్రక భౌతికవాదం చెబుతుంది. మార్క్స్ దృష్టిలో యీ పునాది, ఉపరితలాంశాల మధ్య సంబంధం ఏకపక్షమైనది కానేకాదు. ఉత్పత్తి విధానం నిర్ణయాత్మకమైనదే కానీ ఉపరితలాంశాలు పునాదిపైన వేయగల ప్రభావం, పునాది ఉపరితలాల సంసర్గాలను మార్క్సిజం పూర్తిగా గుర్తిస్తుంది.

చరిత్ర పట్ల భౌతికవాద భావనను మార్క్సే స్వయంగా యిలా క్రోడీకరించాడు:

"మానవులు తన జీవితానికి సంబంధించిన సామాజిక ఉత్పత్తిలో తమ యిష్టాయిష్టాలకు అతీతమైన, ఆవశ్యకమైన నిర్దిష్ట ఉత్పత్తి సంబంధాలను ఏర్పరచుకుంటారు; యీ ఉత్పత్తి సంబంధాలు వారి భౌతిక ఉత్పత్తి శక్తుల అభివృద్ధి యొక్క నిర్దిష్ట దశకు అనుగుణంగా వుంటాయి. ఈ ఉత్పత్తి సంబంధాల మొత్తమే సమాజపు ఆర్థిక నిర్మాణంగా వుంటుంది. అదే దాని నిజమైన పునాది. దానిపైనే చట్టపరమైన, రాజకీయపరమైన ఉపరితల నిర్మాణం తలెత్తుతుంది. సామాజిక చైతన్యపు నిర్దిష్ట రూపాలు దాని కనుగుణంగానే వుంటాయి. భౌతిక జీవితంలోని ఉత్పత్తి విధానమే సామాజిక, రాజకీయ బౌద్ధిక జీవన క్రమాల యొక్క సాధారణ స్వభావాన్ని నిర్ణయిస్తుంది. మానవుల అస్థిత్వాన్ని నిర్ణయించేది వారి చైతన్యం కాదు, తద్విరుద్ధంగా, వారి సామాజిక అస్థిత్వమే వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది. సమాజపు భౌతిక ఉత్పత్తి శక్తులు వాటి అభివృద్ధిలోని ఒక నిర్దిష్ట దశలో అస్థిత్వంలో వున్న ఉత్పత్తి సంబంధాలతో లేదా ఉత్పత్తి సంబంధాలకు చట్ట పరమైన వ్యక్తీకరణతప్ప వేరేమీకాని ఆస్థి సంబంధాలతో – ఏ ఆస్థి సంబంధాలలో అయితే అవి అంతకు ముందువరకూ పనిచేస్తూ వచ్చాయో ఆ ఆస్థి సంబంధాలతో ఘర్షణలోకి వస్తాయి. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి యొక్క రూపాలుగా వుండిన యీ సంబంధాలు కాస్తా వాటికి యిక సంకెళ్ళుగా పరిణమిస్తాయి. అప్పుడిక సామాజిక విప్లవదశ ప్రారంభమౌతుంది. ఆర్థిక పునాది మారడంతో బ్రహ్మాండమైన ఉపరితల నిర్మాణం మొత్తం కొద్దో గొప్పో వేగంగా పరివర్తన చెందుతుంది. ఇటువంటి పరివర్తనలను పరిశీలించేటప్పుడు, ప్రకృతి శాస్త్రాలంత ఖచ్చితత్వంతో నిర్ణయించగలిగిన ఉత్పత్తికి సంబంధించిన ఆర్థిక పరిస్థితుల భౌతిక పరివర్తనకూ, న్యాయపరమైన రాజకీయపరమైన రసజ్ఞానపరమైన తాత్వికపరమైన రూపాల పరివర్తనకూ ఒక్కముక్కలో చెప్పాలంటే, ఏ భావజాల రూపాలలో అయితే ప్రజలు ఈ ఘర్షణను గుర్తించి పోరాడుతారో ఆ భావజాల రూపాల పరివర్తనకూ మధ్యగల తేడాను సదా గుర్తించాలి. ఒక వ్యక్తి గురించిన మన అభిప్రాయం ఏ విధంగా అయితే ఆ వ్యక్తి తన గురించి తానేమనుకుంటాడు అనే దానిపై ఆధారపడి వుండదో, అలాగే అలాంటి పరివర్తనా దశను గూడా ఆ దశకు సంబంధించిన స్వీయ చైతన్యంతో అంచనా వేయజాలం, తద్విరుద్ధంగా భౌతిక జీవితంలోని వైరుధ్యాలనుండీ, సామాజిక ఉత్పత్తి శక్తులు ఉత్పత్తి సంబంధాల మధ్యనున్న ఘర్షణనుండీ ఆ చైతన్యాన్ని వివరించాలి. ఏ సామాజిక వ్యవస్థయినాగానీ, ఆ వ్యవస్థలో వుండే ఉత్పత్తి శక్తులన్నీ అభివృద్ధి చెందక ముందే ఎన్నటికీ అంతరించిపోదు; నూతనమైన ఉన్నతమైన ఉత్పత్తి సంబంధాలు, వాటి అస్థిత్వానికి





అవసరమైన భౌతిక పరిస్థితులు పాత సమాజ గర్భంలోనే పరిపక్వం కాకముందే ఎంత మాత్రమూ ఆవిర్భవించవు. అందువలన, మానవాళి ఎల్లప్పుడూ తాను సాధించగలిగిన లక్ష్యాలను మాత్రమే తన ముందు వుంచుకుంటుంది; ఏమంటే సూక్ష్మంగా పరిశీలించినట్లయితే, ఆ లక్ష్యం సైతం, దాని సాధనకు భౌతిక పరిస్థితులు వుండినప్పుడు మాత్రమే లేదా కనీసం అవి రూపొందే క్రమంలో వున్నప్పుడు మాత్రమే ఆవిర్భవిస్తుంది."[6]

అయితే, తరువాతి కాలంలో, ఆర్థికాంశాన్ని అధికంగా నొక్కి చెప్పే ధోరణి మార్క్సిజం అనుయాయులలో తలెత్తింది. ఇది ఆచరణలో మార్క్సిజాన్ని వక్రంగా అర్థం చేసుకునేదానికి దారి తీసింది. అందువలన ఎంగెల్స్ యీ విషయమై వివరణను యిచ్చాడు, "చరిత్ర పట్ల భౌతికవాద భావన ప్రకారం, వాస్తవ జీవితపు ఉత్పత్తి, పునరుత్పత్తులే అంతిమంగా చరిత్రలో నిర్ణయాత్మక అంశం. మార్క్సుగానీ, నేనుగానీ యింతకు మించి ఎన్నడూ చెప్పివుండలేదు. అందువలన, ఎవరైనాగానీ దీనిని, ఆర్థికాంశం ఒక్కటే నిర్ణయాత్మక అంశం అన్న వ్యాఖ్యగా వక్రీకరించేటట్లయితే, అతడు దీనిని అర్థరహితమైన, అనిర్దిష్టమైన, వివేకరహితమైన మాట(phrase)గా మారుస్తున్నట్లు లెక్క. ఆర్థిక పరిస్థితే పునాది, కానీ వివిధ ఉపరితలాంశాలు . . . . . కూడా చారిత్రాత్మక పోరాటాల గమనాన్ని ప్రభావితం చేస్తాయి, చాలా సందర్భాలలో ఆ పోరాటాల రూపం నిర్ణయించడంలో ప్రబలమైన ప్రభావాన్ని నెరపుతాయి. ఈ అంశాలన్నింటియొక్క పరస్పర ప్రభావం వుంటుంది. . . ."

"చారిత్రాత్మక పాత్రను నిర్వహించే వివిధ భావజాల రంగాల స్వతంత్ర చారిత్రక అభివృద్ధిని మేము నిరాకరిస్తున్నందువలన, అవి చరిత్రపైన నెరపే ఎటువంటి ప్రభావాన్నయినాగానీ కూడా మేము నిరాకరిస్తున్నామన్నది సిద్ధాంతవేత్తల తప్పుడు అభిప్రాయం. . . . . ఒక చారిత్రకాంశం, ఒకసారిగనుక యితర అంశాలచేత, అంతిమంగా ఆర్థికాంశాలచేత ఈ ప్రపంచంలోకి తీసుకురాబడిందీ అంటే, యిక తనవంతుకది కూడా ప్రతిచర్య జరుపుతుంది, అది తన పరిసరాలపైన ప్రతిచర్య జరపవచ్చు, తన స్వంత కారణాలపైన సైతమూ ప్రతిచర్య జరపవచ్చు. ఈ విషయాన్ని యీ పెద్దమనుషులు తరచూ దాదాపు వుద్దేశపూర్వకంగానే మరచిపోతుంటారు."[7]

చరిత్రపట్ల యీ భౌతికవాద భావన నుండే మార్క్స్ వర్గపోరాట సిద్ధాంతం రూపొందింది. వర్గసమాజం ఏర్పడిన నాటినుండీ వర్గపోరాటమే సమాజానికి చోదక శక్తిగా వుందని ఆయన గుర్తించాడు. ఉత్పత్తి శక్తులకు ఉత్పత్తి సంబంధాలకు మధ్య వుండే వైరుధ్యం వర్గసమాజంలో వర్గ వైరుధ్యంగా ప్రతిఫలిస్తుంది. కాలంచెల్లిన పాత ఉత్పత్తి సంబంధాలను నిలిపి వుంచాలని ప్రయత్నించే అభివృద్ధి నిరోధక పాలకవర్గాలకూ పాత ఉత్పత్తి సంబంధాలను రద్దుచేసి నూతనమైన అభివృద్ధికరమైన ఉత్పత్తి సంబంధాలను అమలులోకి తేవాలని ప్రయత్నించే ప్రగతిశీల వర్గాలకూ మధ్య జరిగే వర్గ సంఘర్షణ ద్వారానే వర్గసమాజం ఒక దశనుండి మరో దశకు అభివృద్ధి చెందుతూ వచ్చిందని ఆయన రుజువు చేసాడు.

మార్క్సిస్టు తత్వశాస్త్రంలో చారిత్రక భౌతికవాదం విడదీయరాని సజీవమైన అంగంగా వుండడం వలన, అది అత్యంత సమగ్రమైన, నిలకడైన, శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథంగా రూపొందింది.

"మతవిశ్వాసవాదులు, భౌతికవాదానికి వ్యతిరేకంగా సాధారణంగానూ, చారిత్రక భౌతికవాదానికి వ్యతిరేకంగా ప్రత్యేకంగానూ సాగించే పోరాటంలో వారికి విశ్వసనీయంగా ఊడిగం చేయడమనేదే, విమర్శనాత్మక అనుభవవాదపు వస్తుగత వర్గపాత్ర."[20]

ఆధునిక విజ్ఞానశాస్త్రంతో మతం రాజీపడడాన్ని లెనిన్ స్పష్టంగా బట్టబయలు చేసాడు, దానిని ఆయన "సాంస్కృతిక మతవిశ్వాసవాదం"గా పేర్కొన్నాడు.

"నేటి మతవిశ్వాసవాదం విజ్ఞానశాస్త్రాన్ని ఎంతమాత్రమూ తిరస్కరించదు; అది తిరస్కరించేదల్లా, విజ్ఞానశాస్త్రం 'అతిశయోక్తులను చెప్పుకోవడాన్ని,' అంటే అది వస్తుగత సత్యాన్ని తెలుసుకోగలనని చెప్పుకోవడాన్ని మాత్రమే."[21]

"ఆధునిక సాంస్కృతిక మతవిశ్వాసవాదం . . . . ప్రకృతి విజ్ఞానశాస్త్ర భావనలు 'ఆచరణాత్మకమైన ప్రమేయాలు' (working hypotheses) అన్న ప్రటనను తప్ప మరేమీ కోరదు. అయ్యలారా, విజ్ఞానశాస్త్రవేత్తలైన మీరు జ్ఞానసిద్ధాంతాన్నీ, తత్వశాస్త్రాన్నీ మాకు అప్పగించేసే పక్షంలో, మేం మీకు విజ్ఞానశాస్త్రాన్ని అప్పగించేస్తాం - 'అభివృద్ధి చెందిన' పెట్టుబడిదారీ దేశాలలో మతవాదులు, ప్రొఫెసర్ల సహజీవనానికి షరతు యిదే."[22]

పదార్థానికి మార్క్సిస్టులు యిచ్చిన నిర్వచనం పదార్థం గురించిన విజ్ఞానం విస్తరించేకొద్దీ మరింత లోతుగా విస్తరిస్తుందేతప్ప, కాలదోషం పట్టదని లెనిన్ స్పష్టం చేసాడు. పదార్థానికి ఆయన యిచ్చిన నిర్వచనం అత్యంత శాస్త్రీయమైన రీతిలో భౌతికవాద దృక్పథంతో తత్వశాస్త్ర మౌలికప్రశ్నను పరిష్కరించింది.

లెనిన్ మార్క్సిస్టు ప్రతిఫలన సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి చేసాడు. ఆధునిక విజ్ఞానశాస్త్ర విజయాల ఆధారంగా మొత్తంగా పదార్థానికి ప్రతిఫలించే గుణం వుంటుందనీ, అత్యంత ఉన్నత రూపంలో మెదడులో జరిగే పదార్థ ప్రతిఫలనమే చైతన్యమనీ ఆయన వివరించాడు. లెనిన్ అభివృద్ధి చేసిన పదార్థ ప్రతిఫలన సిద్ధాంతమూ, ఆయన పదార్థానికి యిచ్చిన నిర్వచనమూ మార్క్సిస్టు తాత్విక భౌతికవాదపు పునాదులను మరింత పరిపుష్టం చేసాయి. ఏ భావవాద దాడులకు చెక్కుచెదరనివిగా చేసాయి.

లెనిన్ ప్రత్యేకించి వైరుధ్యాలను అధ్యయనం చేసాడు. ఆయన విప్లవకర గతితర్కాన్ని మరింత ముందుకు తీసుకుపోయాడు. ఆయన వైరుధ్యాలను 'గతితర్కపు సారం'గా చెప్పాడు, "ఒకటి విభజితం కావడమూ, దానిలోని విరుద్ధ భాగాల గురించిన జ్ఞానమూ గతితర్కపు అంతస్సారమని పేర్కొన్నాడు."[23] ఆయన యింకా యిలా చెప్పాడు, "సంక్షిప్తంగా చెప్పాలంటే, గతితర్కాన్ని విరుద్ధాంశాల ఐక్యతా సిద్ధాంతంగా నిర్వచించవచ్చు. గతితర్కపు అంతస్సారం యిదే. అయితే దీనికి వివరణలు యివ్వడమూ, దీనిని అభివృద్ధి పరచడమూ అవసరం."[24] దాదాపు ఇరవైయేళ్ళ తరువాత మావో యీ 'వివరణలు'యివ్వడానికీ, 'అభివృద్ధి' చేయడానికీ పూనుకున్నాడు.

లెనిన్ చారిత్రక భౌతికవాదపు అంతస్సారాన్ని విశదీకరించాడు, వివరించాడు. నిర్దిష్ట చారిత్రక దృగంశాలను అద్భుతంగా విశ్లేషించడం ద్వారా దానిని పరిపుష్టం చేసాడు.



ఎంగెల్సులు నిర్దిష్ట పరిస్థితులకు రూపొందించిన అంచనాలను, ఎత్తుగడలను స్థల కాలాల కతీతమైనవిగా మార్చడమంటే సృజనాత్మక అన్వయశాస్త్రంగా మార్క్సిస్టు తత్వశాస్త్రపు అంతస్సారాన్ని తోసిపుచ్చడమేననీ ఆయన స్పష్టం చేసాడు.

లెనిన్ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని, రష్యాలోని మితవాద, అతివాద అవకాశవాదాలకు వ్యతిరేకంగా సాగించిన రాజకీయ, సైద్ధాంతిక పోరాటంలో మార్క్సిస్టు తత్వశాస్త్రం అత్యంత పదునైన సైద్ధాంతిక ఆయుధంగా నిలిచింది. అంతేకాదు ఆ క్రమంలోనే అది మరింత సునిశితమైన, శక్తివంతమైన ఆయుధంగా అభివృద్ధి చెందింది. సృజనాత్మకమైన అన్వయశాస్త్రంగా మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని వుపయోగించి ఆయన కార్మికవర్గ ఉద్యమం ఎదుర్కొన్న సవాళ్ళను, సమస్యలను పరిష్కరించాడు. ఆక్రమంలో మొత్తంగా మార్క్సిస్టు సిద్ధాంతాన్నే సుసంపన్నం చేసాడు. పార్టీ, రాజ్యం, కార్మికవర్గ నియంతృత్వం మొదలైన అంశాలపైన మార్క్సిస్టు సైద్ధాంతిక అవగాహనను లోతుగా విస్తరింపజేయగలిగాడు(యీ అంశాలను మనం తరువాతి అధ్యాయాలలో వివరంగా చర్చిద్దాం).

మార్క్సిస్టు తత్వశాస్త్రంలోని సకల అంశాలనూ ఆయన విశదీకరించాడు. జ్ఞాన సిద్ధాంతం, చారిత్రక భౌతికవాదాలపై లెనిన్ చేసిన విశదీకరణలు వాటిని మరింత పరిపుష్టం చేసాయి.

ప్రత్యేకించి తాత్విక రంగంలోని రివిజనిజంగా ముందుకు వచ్చిన విమర్శనాత్మక అనుభవవాదంపై ఆయన చేసిన విమర్శ అత్యంత మౌలికమైనది. నాటినుండి నేటివరకూ తలెత్తుతున్న రకరకాల బూర్జువా తాత్విక ధోరణులపైన మార్క్సిస్టు విమర్శగా అది నేటికీ నిలుస్తుంది. ఆధునిక విజ్ఞానశాస్త్ర విజయాలపై ఆధారపడిన "నూతన" తాత్విక సిద్ధాంతాల పేరిట మార్క్సిజంపైన జరిగిన దాడిని ఆయన వర్గపోరాటపు తాత్విక పార్శ్వంగా గుర్తించాడు. ఈ "నూతన" తాత్విక సిద్ధాంతాలన్నీ బర్క్లీ, హ్యూంల పాత స్వీయాత్మక భావవాదమేతప్ప వేరేమీకాదని రుజువు చేసాడు. మార్క్సిజంపైన తాత్విక రంగంలో జరిగిన యీ దాడిని లెనిన్ అత్యంత సమర్థవంతంగా తిప్పికొట్టగలిగాడు. అంతేకాదు ఆక్రమంలో ఆయన మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి చేసాడు.

ప్రత్యేకించి మార్క్సిస్టు తాత్విక భౌతికవాదాన్ని ఆయన సృజనాత్మకంగా అభివృద్ధి చేసాడు. ఆధునిక విజ్ఞానశాస్త్ర విజయాల వలన పదార్థమనే భావనకు కాలదోషం పట్టిందనీ, పదార్థం అనే భావన అంతరించిపోయిందనీ అనుభవవాదులు వాదించారు. మార్క్సిస్టు తాత్విక భౌతికవాదానికి ప్రాతిపదిక అయిన 'పదార్థం' అనే భావనపైన జరుగుతున్న దాడి నూతన విజ్ఞానశాస్త్రాల వెలుగులో మార్క్సిజాన్ని సవరించడం కాదని, మొత్తంగా మార్క్సిస్టు తత్వశాస్త్రం పునాదులపైన జరుగుతున్న దాడని ఆయన గ్రహించాడు. అనుభవవాదుల వాదనలకు భిన్నంగా ఒక సాధారణ తాత్విక భావనగా పదార్థానికి మార్క్సిస్టులు యిచ్చిన నిర్వచనానికి కాలదోషం పట్టలేదు సరికదా, ఆధునిక విజ్ఞానశాస్త్ర విజయాలు ఆ నిర్వచనం పూర్తిగా సరయినదని రుజువు చేస్తున్నాయని ఆయన తిరుగులేని విధంగా రుజువు చేసాడు. ఒక ప్రత్యేక పదార్థ రూపంతో ముడిపెట్టి పదార్థమనే భావనను

నిర్వచించిన భౌతికశాస్త్రం సంక్షోభంలో పడిందేగానీ మార్క్సిజంకాదని ఆయన రుజువు చేసాడు.

"మాకిస్టులు చేస్తున్నట్లుగా, పదార్థ నిర్మాణానికి సంబంధించిన ఏదోఒక ప్రత్యేక సిద్ధాంతంతో జ్ఞాన సిద్ధాంతపరమైన [పదార్థ ] భావనను గందరగోళపరచడమూ, పదార్థపు నూతన అంశాల నూతన ధర్మాలను (ఉదాహరణకు ఎలక్ట్రాన్లు) పాత జ్ఞానసిద్ధాంత సమస్యతో, మన జ్ఞానానికి ఆధారాలనే సమస్యతో, వస్తుగత సత్యం అస్థిత్వంతో, గందరగోళపరచడమూ ఎంతమాత్రమూ క్షమించదగినది కాదు."[8]

"నూతన భౌతికశాస్త్రం," "నూతన రకాల పదార్థాన్నీ, పదార్థ చలనపు నూతన రూపాలనూ కనుగొనడంతో పాత భౌతికశాస్త్ర భావనలు కుప్పకూలి పోవడం వలన పాత తాత్విక సమస్యను లేవనెత్తింది."[9]

"పాత భౌతికశాస్త్రం తన సిద్ధాంతాలను 'భౌతిక ప్రపంచానికి సంబంధించిన నిజమైన జ్ఞానం'గా, అంటే వస్తుగత వాస్తవికత యొక్క ప్రతిఫలనంగా పరిగణించింది. 'ఆధునిక భౌతికశాస్త్రంలోని సంక్షోభం' యొక్క తాత్విక పరమైన అంశాలకు సంబంధించి దాని అంతస్సారం యిదే. భౌతికశాస్త్రంలోని నూతన ధోరణి సిద్ధాంతాలను ఆచరణకోసమై వుండే సంజ్ఞలుగా, సంకేతాలుగా, గుర్తులుగా మాత్రమే పరిగణిస్తుంది. అంటే, అది, మన మనస్సుకు స్వతంత్రంగా వుంటూ, మనస్సులో ప్రతిఫలించే వస్తుగత వాస్తవికత అస్థిత్వాన్ని నిరాకరిస్తుంది. . . . . మునుపటి భౌతికశాస్త్రం సహజసిద్ధంగానే (instinctively) ఆమోదించిన భౌతికవాద జ్ఞాన సిద్ధాంతం స్థానంలో భావవాద, అజ్ఞేయవాద జ్ఞాన సిద్ధాంతం ప్రవేశపెట్టబడింది. ఆ భావవాదుల, అజ్ఞేయవాదుల ఆకాంక్షలకు విరుద్ధంగానే మతవిశ్వాసవాదం దానిని వాడుకుంది . . . . . భౌతికశాస్త్రం తన సిద్ధాంతాలకున్న వస్తుగతమైన విలువను సూటిగా, దృఢంగా, తిరుగులేని విధంగా గుర్తించడం నుండి వైదొలగిపోవడమనేదే ఆధునిక భౌతికశాస్త్ర సంక్షోభం."[10]

" 'పదార్థం అదృశ్యం కావడం' అంటే, పదార్థం మనకు యింతవరకూ ఏ పరిమితి వరకూ తెలుసునో ఆ పరిమితి అదృశ్యం కావడమనీ, మన జ్ఞానం మరింత లోలోతులకు చొచ్చుకు పోతున్నదనీ అర్థం; అలాగే మునుపు పరమమైనవిగానూ, మారనివిగానూ, ప్రాథమికమైనవిగానూ అనిపించిన పదార్థ లక్షణాలు (అభేద్యత, జడత్వం, ద్రవ్యరాశి, వగైరా) కూడా అదృశ్యమౌతున్నాయి. అవి సాపేక్షికమైనవనీ, పదార్థపు కొన్ని స్థితుల విలక్షణత అనీ యిప్పుడు వెల్లడయింది."[11]

"పదార్థ నిర్మాణం గురించి, ఆహారపు రసాయనిక సంఘటనం గురించి, పరమాణువు గురించి, ఎలక్ట్రాన్ గురించి విజ్ఞానశాస్త్రం బోధించే విషయాలు కాలం చెల్లినవిగా మారవచ్చును, నిరంతరమూ కాలం చెల్లినవిగా మారిపోతుంటాయి."[12]

"పరమాణువు ఎంత అక్షయమైనదో (inexhaustble) ఎలక్ట్రాన్ కూడా అంతే అక్షయమైనది. ప్రకృతి అనంతమైనది."[13] లెనిన్ యొక్క యీ అభిప్రాయం ఆచరణలో నేటి భౌతికశాస్త్రపు, ప్రత్యేకించి ప్రాథమిక కణాల భౌతికశాస్త్రపు, ప్రాథమిక అభిప్రాయంగా





మారింది.

"పదార్థం అనే భావన . . . . . జ్ఞానసిద్ధాంతపరంగా తెలియజేసేది, మానవుని మనస్సుకు స్వతంత్రంగా అస్థిత్వంలో వుంటూ, అందులో ప్రతిఫలించే వస్తుగత వాస్తవికతను తప్ప మరేమీ కాదు."[14]

"మన జ్ఞానేంద్రియాలపై పనిచేసి అనుభూతులను కలుగజేసేదే పదార్థం; అనుభూతుల ద్వారా మనకు లభించే భౌతిక వాస్తవికతే పదార్థం."[15] ఈ అవగాహనతో లెనిన్ పదార్థాన్ని యిలా నిర్వచించాడు:

"పదార్థం ఒక మౌలిక తాత్విక భావన. అది, మానవునికి తన అనుభూతుల ద్వారా లభించే వస్తుగత వాస్తవికతను సూచిస్తుంది. ఈ వస్తుగత వాస్తవికత, మన అనుభూతులకు స్వతంత్రమైన అస్థిత్వాన్ని కలిగి వుంటూనే వాటి ద్వారా కాపీచేయబడి, ఫోటో తీయబడి, ప్రతిఫలించబడుతుంది."[16]

పై నిర్వచనం, పదార్థమనే అత్యంత సాధారణ భావనను అత్యంత శాస్త్రీయమైన రీతిలో నిర్వచించింది. అంతేకాదు, భౌతికవాద దృక్పథంతో తత్వశాస్త్ర మౌలిక ప్రశ్నను తిరుగులేని విధంగా పరిష్కరించింది.

లెనిన్, తత్వశాస్త్రంలోని "నూతన", "మూడవ పక్షం" నిజ అంతస్సారాన్ని బట్టబయలు చేసి, దాని మతవిశ్వాసవాద పార్శ్వాన్ని వెల్లడి చేసాడు.

"తత్వశాస్త్రానికి సంబంధించి, మార్క్స్, ఎంగెల్స్‌లు మొదటినుండి చివరివరకూ పక్షపాత వైఖరి కలిగినవారుగానే వుండేవారు. 'ఇటీవలి' ధోరణులు ప్రతి ఒక్కదాన్లోనూ వున్న భౌతికవాదం నుండి వైదొలగిపోయే తప్పుడు ధోరణులనూ, దానికీ భావవాద మత విశ్వాసవాదానికీ అవి యిచ్చిన రాయితీలనూ వారు కనుగొనగలిగారు."[17]

"మార్క్స్, ఎంగెల్స్‌లు చాలా సుదీర్ఘకాలంపాటూ, దాదాపు అర్ధశతాబ్ద కాలంపాటూ, భౌతికవాదాన్ని అభివృద్ధి చేసారు, తత్వశాస్త్రంలోని ఒక ప్రాథమిక ధోరణిని వారు పురోగమింపచేసారు. . . . అర్థరహితమైనవాటినీ, వంచనతోకూడిన కలగాపులగాన్నీ, తత్వశాస్త్రంలో 'నూతన' పంథాను 'కనుగొనడం', ఒక 'నూతన' ధోరణిని కనిపెట్టడం, వగైరాలకోసం చేసే సవాలక్ష ప్రయత్నాలనూ పనికిరాని చెత్తగా నిర్థాక్షిణ్యంగా పక్కకుతోసేసి, . . . . అదే [వారు అభివృద్ధి పరచిన –అను.] భౌతికవాదాన్ని సామాజిక శాస్త్రాలకు . . . . అన్వయించడం ఎలాగో చూపారు. మార్క్స్, ఎంగెల్స్‌ల ప్రతిభ సరిగ్గా యీ యదార్థంలోనే వుంది."[18]

" 'రూఢివాదులు', మాకిస్టులు వగైరాలతో సహా యీ 'వాస్తవికవాదులు', వగైరాలంతా ఎందుకూ కొరగాని చెత్తే; వాళ్ళు, ప్రతి సమస్యపైనా భౌతికవాద, భావవాదాలను గందరగోళపరిచేటటువంటి హేయమైన తత్వశాస్త్ర మధ్యేవాద పక్షం. తత్వశాస్త్రంలోని యీ రెండు మౌలిక ధోరణుల నుండి [భౌతికవాద, భావవాదాల నుండి – అను.]తప్పించుకోవాలనే ప్రయత్నం 'రాజీవాద వంచన' తప్ప వేరేమీకాదు."[19]

జ్ఞానంగా అభివృద్ధి చేయి. ఇక అపుడు హేతుబద్ధ జ్ఞానం నుండి బయలుదేరు, స్వీయాత్మకతను, భౌతిక ప్రపంచాన్ని మార్చే విప్లవాచరణకు క్రియాశీలంగా దారి చూపు. ఆచరణ, జ్ఞానం, మళ్ళీ ఆచరణ, మళ్ళీ జ్ఞానం. ఈ ఆవృత్తి క్రమం అంతులేకుండా, తిరిగి తిరిగి పునరావృతమవుతూ వుంటుంది. ప్రతి ఆవృతంలోను, ఆచరణ జ్ఞానాల సారాంశం ఇంకా వున్నత స్థాయికి చేరుకుంటుంది. మొత్తంగా గతితార్కిక భౌతికవాద జ్ఞాన సిద్ధాంతం అదే. తెలుసుకోవడానికి, చేయడానికి మధ్య ఐక్యతకు సంబంధించిన గతితార్కిక భౌతికవాద సిద్ధాంతం ఇదే."[31]

మార్క్సిజం ఆర్థిక నిర్ణాయక వాదమంటూ, బూర్జువా మేధావులు మార్క్సిజాన్ని వక్రీకరిస్తుంటారు. పునాది ఉపరితలాల మధ్య గతితార్కిక సంబంధాన్ని మార్క్స్, ఎంగెల్స్‌లు చాలా స్పష్టంగానే వివరించారు. పునాది ఉపరితలాల మధ్య గతితార్కిక సంబంధాన్ని, ఉపరితాంశాలు కొన్ని సందర్భాలలో నెరపగల నిర్ణయాత్మక ప్రభావాన్ని మావో తన వైరుధ్యాల విశ్లేషణలో సుస్పష్టంగా వెల్లడి చేసాడు.

"వైరుధ్యంలో ప్రధాన పాత్ర వహించేదే ప్రధానాంశం. వైరుధ్యంలో ప్రధానాంశంగా వుండి, ప్రబలస్థానాన్ని చేజిక్కించుకున్న అంశమే, ఆ వస్తువు స్వభావాన్ని నిర్ణయిస్తుంది.

"కానీ యీ పరిస్థితి స్థిరమైనది కాదు. ఒక వైరుధ్యంలోని ప్రధాన, అప్రధాన అంశాలు, ఒకటి ఇంకొక దానిలోకి రూపాంతరం చెందుతాయి. వస్తువు స్వభావం తదనుగుణంగానే మారుతుంది."

"ఇది కొన్ని వైరుధ్యాలకు వర్తించదని కొందరనుకుంటారు. ఉదాహరణకు, ఉత్పత్తి శక్తులకు, ఉత్పత్తి సంబంధాలకు మధ్య వుండే వైరుధ్యంలో ఉత్పత్తి శక్తులే ప్రధానాంశం. ఆర్థిక పునాదికి, ఉపరితల నిర్మాణానికి మధ్య వుండే వైరుధ్యంలో ఆర్థిక పునాదే ప్రధానాంశం. సిద్ధాంతం, ఆచరణల మధ్యవుండే వైరుధ్యంలో ఆచరణే ప్రధానాంశం. వాటి వాటి స్థానాల్లో మార్పు వుండదు అనేది గతితార్కిక భౌతికవాద దృక్పథం కాదు, యాంత్రిక భౌతికవాద దృక్పథం. ఉత్పత్తి శక్తులూ, ఆచరణా, ఆర్థిక పునాదీ, సాధారణంగా ప్రధానమైన , నిర్ణయాత్మకమైన పాత్రను వహిస్తాయన్నది నిజమే. దీన్ని నిరాకరించేవాడు భౌతికవాది కానేకాడు. అయితే కొన్ని పరిస్థితులలో, ఉత్పత్తి సంబంధాలు, సిద్ధాంతం, ఉపరితల నిర్మాణం వంటి అంశాలు, ప్రధానమైన నిర్ణయాత్మకమైన పాత్రలో వ్యక్తమవుతాయని కూడా ఒప్పుకోక తప్పదు. ఉత్పత్తి సంబంధాలలో మార్పు జరగనిదే, ఉత్పత్తి శక్తుల అభివృద్ధి అసంభవమైనపుడు, ఉత్పత్తి సంబంధాలలో మార్పు ప్రధాన నిర్ణాయక పాత్రను వహిస్తుంది."[32]

సోషలిస్టు నిర్మాణ కాలమంతటా, ప్రత్యేకించి సాంస్కృతిక విప్లవ కాలంలో, మావో, ఆర్థిక పునాది ఉపరితలాల మధ్యా, ఆర్థిక రాజకీయాల మధ్యా సరైన గతితార్కిక సంతులనాన్ని నెలకొల్పే వైఖరిని చేపట్టడం కోసం సదా ప్రయత్నించాడు. ఆయన, ప్రణాళికా రచనను రాజకీయాలను ఆధిపత్యంలో వుంచడంతో జోడించడానికి ప్రాముఖ్యతనిచ్చాడు. ఉత్పత్తి సంబంధాలను మాత్రమేగాక ఉపరితలాన్నీ, రాజకీయాలనూ, ప్రజల పాత్రనూ కూడా



71

"మార్క్స్ తాత్విక భౌతికవాదాన్ని పరిపూర్ణంగా ప్రగాఢం చేసాడు, అభివృద్ధి చేసాడు. సామాజిక ప్రజ్ఞానం (cognition అర్థం చేసుకునే క్రమం) కూడా ప్రకృతి ప్రజ్ఞానంలో భాగంగావుండే విధంగా ఆయన ప్రకృతి ప్రజ్ఞానాన్ని విస్తరింపజేశాడు. ఆయన రూపొందించిన చారిత్రక భౌతికవాదం శాస్త్రీయ చింతనలో ఒక గొప్ప విజయం. చారిత్రక, రాజకీయ భావాలలో అంతకు ముందు వరకూ రాజ్యమేలుతుండిన గందరగోళం, యిష్టానుసారాల స్థానే ఆయన కొట్టవచ్చినట్లుగా కానవచ్చే సమగ్రతనూ, సుసంగతత్వాన్నీ (పొందికనూ)కలిగిన శాస్త్రీయ సిద్ధాంతాన్ని ప్రతిస్థాపించాడు. ఈ సిద్ధాంతం, ఉత్పత్తి శక్తుల వృద్ధి కారణంగా ఒక సామాజిక జీవిత వ్యవస్థనుండి మరొక ఉన్నతమైన వ్యవస్థ-ఉదాహరణకు భూస్వామ్యం నుండి పెట్టుబడిదారీ విధానం – ఎలా వృద్ధి చెందుతుందనే విషయాన్ని వెల్లడి చేసి చూపుతుంది."

"మానవుని జ్ఞానం ఏవిధంగా అయితే మానవునికి అతీతంగా అస్థిత్వంలో వుండే ప్రకృతిని (అంటే అభివృద్ధి చెందుతున్న పదార్థాన్ని)ప్రతిఫలిస్తుందో, అదేవిధంగా మానవుని సామాజిక జ్ఞానం (అంటే అతడి తాత్విక పరమైన, మత పరమైన, రాజకీయ పరమైన వివిధ అభిప్రాయాలు, సిద్ధాంతాలు)సమాజపు ఆర్థిక వ్యవస్థను ప్రతిఫలిస్తుంది. రాజకీయ సంస్థలనేవి ఆర్థిక పునాదిపై నిలిచే ఉపరితలం."[25]

గతితార్కిక భౌతికవాదం, చారిత్రక భౌతికవాదాల మధ్యగల సజీవ సంబంధాన్ని ఆయన యిలా వివరించాడు, "వస్తుగతమైన నిజ అస్థిత్వం (పదార్థం) మానవాళి చైతన్యం, అనుభూతులు, అనుభవాలు వగైరాలకు స్వతంత్రమైనదని భౌతికవాదం సాధారణంగా గుర్తిస్తుంది. సామాజిక అస్థిత్వం మానవాళి సామాజిక చైతన్యానికి స్వతంత్రమైనదని చారిత్రక భౌతికవాదం గుర్తిస్తుంది. రెండు సందర్భాలలోనూ చైతన్యం అస్థిత్వపు ప్రతిఫలనం మాత్రమే, మహాఅయితే అది, అస్థిత్వపు యించుమించు నిజమైన ప్రతిఫలనం అవుతుంది. వస్తుగత సత్యం నుండి వైదొలగిపోకుండా, బూర్జువా ప్రతీఘాతుక వంచనకు గురికాకుండా నీవు, ఒకే ఉక్కు ముక్కతో పోతపోసిన యీ మార్క్సిస్టు తత్వశాస్త్రం నుండి ఒక్క మౌలిక ప్రాతిపదిక భావననుగానీ, ముఖ్యభాగాన్నిగానీ తొలగించజాలవు."[26]

## మార్క్సిస్టు తత్వశాస్త్రం అభివృద్ధికి మావో దోహదం

లెనిన్ వలెనే మావో కూడా నిర్దిష్ట చారిత్రక, రాజకీయ, సామాజిక పరిస్థితుల విశ్లేషణకు మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని సృజనాత్మకంగా అన్వయించే పద్ధతిని చేపట్టాడు. ఆక్రమంలో మార్క్సిస్టు తత్వశాస్త్రంలోని సకల అంశాలనూ ఆయన విశదీకరించాడు. వెనుకబడిన భూస్వామ్య దేశంలో, రైతాంగం ప్రధానంగా వున్న దేశంలో శాస్త్రీయ, కార్మికవర్గ ప్రాపంచిక దృక్పథాన్ని పీడిత ప్రజానీకంలో వ్యాప్తి చేయడానికిగానూ మావో చేసిన కృషి నేటికీ మనకు ఆదర్శంగా నిలుస్తుంది. మావో, లెనినిస్టు వారసత్వాన్ని స్వీకరించి, చైనా నిర్దిష్ట పరిస్థితులను శాస్త్రీయమైన కార్మికవర్గ ప్రాపంచిక దృక్పథంతో విశ్లేషించాడు. ఆ క్రమంలో ఆయన చైనాకేగాక మొత్తంగా వలస అర్ధవలస దేశాలలోని విప్లవాలకు సాధారణ పంథానీ, నూతన ప్రజాస్వామిక విప్లవ సిద్ధాంతాన్నీ రూపొందించాడు.

లెనిన్ వలెనే మావో కూడా మార్క్సిస్టు తత్వశాస్త్ర అభివృద్ధికి మౌలికమైన దోహదం చేసాడు. ప్రత్యేకించి ఆయన 'వైరుధ్యాలు', 'ఆచరణ', 'సరయిన భావాలు ఎక్కడనుండి వస్తాయి?', 'ప్రజల మధ్య వైరుధ్యాలు' అనే రచనలు మార్క్సిస్టు తత్వశాస్త్ర అభివృద్ధికి గణనీయంగా దోహదం చేసాయి.

మావో చేసిన వైరుధ్యాల విశ్లేషణ మార్క్సిస్టు తత్వశాస్త్రానికి మౌలికమైన చేర్పు. సకల వైరుధ్యాలనూ, వైరుధ్యాల సకల సంబంధాలనూ, సకల పార్శ్వాలనూ అధ్యయనం చేయడానికి ఆయన రూపొందించిన పద్ధతి అత్యంత శాస్త్రీయమైనది. లెనిన్ ఆశించినట్లూ, గతితర్కాన్ని ఆయన విరుద్ధాంశాల అధ్యయన శాస్త్రంగా అభివృద్ధి చేసాడు. మొత్తంగా గతితార్కిక చలనం, అభివృద్ధి మావో వైరుధ్యాల విశ్లేషణలో ప్రతిఫలించింది.

వైరుధ్యాలను అర్థం చేసుకోవడంలో మావో గొప్ప పురోగతిని సాధించాడు. ఆయన తను కనుగొన్న విషయాలను యిలా క్రోడీకరించాడు:

"వస్తువులలోని వైరుధ్య నియమం, అంటే విరుద్ధాంశాల ఐక్యతా నియమం ప్రకృతికి, సమాజానికి సంబంధించిన ప్రాథమిక నియమం. అందువలన అది ఆలోచనకు సంబంధించిన ప్రాథమిక నియమం కూడా. . . . .

"గతితార్కిక భౌతికవాదం ప్రకారం, వస్తుగతంగా అస్థిత్వంలో వున్న వస్తువులకు, స్వీయాత్మకమైన ఆలోచనకు సంబంధించిన అన్ని ప్రక్రియలలోనూ వైరుధ్యం వుంటుంది. ఈ ప్రక్రియలన్నింటిలోనూ అది, మొదటి నుండి చివరిదాకా ఆవరించి వుంటుంది. ఇదే వైరుధ్యం యొక్క విశ్వజనీనతా, నిత్యత్వమూనూ. ప్రతి వైరుధ్యానికీ, వైరుధ్యంలోని ఉభయ అంశాల్లోని ప్రతిదానికీ వాటివాటి సొంత లక్షణాలుంటాయి. ఇది వైరుధ్యం యొక్క ప్రత్యేకతా, సాపేక్షత్వమూనూ. కొన్ని పరిస్థితులలో విరుద్ధాంశాలకు సారూప్యత (identity) వుంటుంది. ఆ కారణంగా అవి ఒకే ఒక 'ఎంటిటి'లో సహజీవనం చేయగలవు. పరస్పరం ఒకటి యింకోదానిగా రూపాంతరం చెందగలవు. ఇది కూడా వైరుధ్యం యొక్క ప్రత్యేకతా, సాపేక్షతే. అయితే విరుద్ధాంశాల మధ్య ఘర్షణ ఎడతెగనిది. విరుద్ధాంశాలు సహనివాసం చేస్తున్నపుడూ, ఒకటి మరొక దానిగా రూపాంతరం చెందుతున్నప్పుడూ కూడా అది కొనసాగుతూనే వుంటుంది. ఒకటి మరొక దానిగా రూపాంతరం చెందుతున్నప్పుడు అది, ప్రత్యేకించి కొట్టవచ్చినట్లు స్పష్టంగా కనబడుతుంది. ఇది మళ్ళీ వైరుధ్యం యొక్క విశ్వజనీనతా, నిత్యత్వమూనూ. వైరుధ్యం తాలూకు ప్రత్యేకతనూ సాపేక్షతనూ అధ్యయనం చేసేటపుడు, మనం తప్పనిసరిగా, ప్రధాన వైరుధ్యం, అప్రధాన వైరుధ్యాల మధ్యగల తేడా గురించీ, వైరుధ్యం యొక్క ప్రధాన అప్రధాన అంశాల మధ్యగల తేడా గురించి శ్రద్ధ వహించాలి. వైరుధ్యం యొక్క విశ్వజనీనతను, వైరుధ్యంలోని విరుద్ధాంశాల ఘర్షణను అధ్యయనం చేసేటపుడు మనం తప్పనిసరిగా విభిన్న పోరాట రూపాల మధ్య వుండే తేడా గురించి శ్రద్ధ వహించాలి."[27] "పోరాట రూపాలు వైరుధ్యాల స్వభావంలోని తేడాలను బట్టి మారుతాయి. కొన్ని వైరుధ్యాలు స్పష్టంగానే వైషమ్య స్వభావాన్ని కలిగి వుంటాయి. మరికొన్ని అలా వుండవు. వస్తువుల నిర్దిష్ట పరిణామక్రమాన్ని బట్టి, నిజానికి వైషమ్యరహితమైన వైరుధ్యాలు కొన్ని వైషమ్యపూరితమైన వైరుధ్యాలుగా పరిమమిస్తాయి. కాగా నిజానికి





వైషమ్యపూరితమైనవిగా వుండిన వైరుధ్యాలు మరికొన్ని వైషమ్యరహితమైనవిగా పరిణమిస్తాయి."[28]

మావో వైరుధ్య సిద్ధాంతాన్ని ఆచరణలో అభివృద్ధి చేసేందుకోసం సదా ప్రయత్నించాడు. ప్రత్యేకించి సోషలిస్టు నిర్మాణ కాలంలో, మావో సామాజిక వైరుధ్యాల స్వభావం, వాటితో వ్యవహరించడం అనే విషయంపైన, ప్రత్యేకించి ప్రజల మధ్య వైరుధ్యాల విషయంలో మరింత స్పష్టతను కలుగజేసాడు. విప్లవం విజయవంతమైనప్పటికీ, చైనా సమాజంలో యిక వైరుధ్యాలు వుండవని భావించడం తప్పని ఆయన నొక్కి చెప్పాడు. ఆయన యిలా అన్నాడు, "మన ఎదుట రెండు రకాలైన సామాజిక వైరుధ్యాలున్నాయి – మనకూ శత్రువుకూ మధ్యవున్న వైరుధ్యాలు, ప్రజల మధ్యనే వున్న వైరుధ్యాలు. ఈ రెండు వైరుధ్యాలు పూర్తిగా భిన్న స్వభావం కలిగినవి."

"మనకూ శత్రువులకూ మధ్యవుండే వైరుధ్యాలు శత్రు వైరుధ్యాలు. ఇక ప్రజాశ్రేణులలోనే, శ్రామిక ప్రజల మధ్య వుండే వైరుధ్యాలు శత్రుత్వంలేని వైరుధ్యాలు. కాగా దోపిడీ వర్గాలకు, దోపిడీ చేయబడే వర్గాలకు మధ్య వుండే వైరుధ్యాలలో శత్రుత్వమూ, శత్రుత్వరహితమూ అన్న రెండు అంశాలుంటాయి."[29] సోషలిస్టు సమాజంలో ప్రజల మధ్య వైరుధ్యాలతో వ్యవహరించవలసిన పద్ధతులను గురించి మావో మరింత వివరంగా చర్చించాడు.

ప్రజల మధ్య వైరుధ్యాలతో సక్రమంగా వ్యవహరించడమనేది మాత్రమే సోషలిజం విజయానికి హామీ అని ఆయన భావించాడు. అందువల్లనే ఆయన సాంస్కృతిక విప్లవ కాలంలో ఆ విషయాన్ని నిరంతరమూ నొక్కి చెప్పాడు. 1969లో జరిగిన సి.పి.సి. కాంగ్రెస్‌లో ఆయన యిలా హెచ్చరించాడు, "వర్గ వైరుధ్యాలనూ, వర్గ పోరాటాన్నీ మనం తప్పనిసరిగా సక్రమంగా అర్థం చేసుకోవాలి, వాటితో సక్రమంగా వ్యవహరించాలి, మనకూ శత్రువుకూ మధ్యవున్న వైరుధ్యాలనూ ప్రజల మధ్యవున్న వైరుధ్యాలనూ మనం వేరుచేసి చూడాలి, వాటితో సక్రమంగా వ్యవహరించాలి. లేనిపక్షంలో మనదేశం వంటి సోషలిస్టు దేశం దాని వ్యతిరేకాంశంగా మారిపోతుంది, దిగజారిపోతుంది, పెట్టుబడిదారీ పునరుద్ధరణ జరుగుతుంది."[30]

ఆయన జ్ఞాన సిద్ధాంతాన్ని వివరించే క్రమంలో మార్క్సిస్టు జ్ఞానసిద్ధాంతాన్ని పరిపుష్టం చేసాడు. అనుభూతి, తర్కబద్ద జ్ఞాన దశల మధ్య గతితార్కిక సంబంధాన్ని, ఆయన స్పష్టం చేసాడు. ఆచరణ పునాదిగా జ్ఞానం రెండు దశల గుండా అభివృద్ధి చెందే క్రమాన్ని ఆయన విశదీకరించాడు.

మావో, ప్రత్యేకించి జ్ఞానానికీ ఆచరణకూ, తెలుసుకోవడానికీ చేయడానికీ మధ్యగల సంబంధానికి సంబంధించి మార్క్సిస్టు జ్ఞానసిద్ధాంతాన్ని విశదీకరించాడు, సుసంపన్నం చేసాడు. జ్ఞానసముపార్జనాక్రమం దిగువ స్థాయినుండి ఉన్నత స్థాయిలకు పురోగమించే క్రమాన్నీ, అది ఆచరణ ద్వారా వాస్తవికతను మార్చే క్రమాన్నీ ఆయన వివరించాడు.

"ఆచరణ ద్వారా సత్యాన్ని కనుగొను, తిరిగి ఆచరణ ద్వారా సత్యాన్ని సరిచూసుకొని, అభివృద్ధి చేయి. అనుభూతి జ్ఞానం నుండి బయలుదేరు, దాన్ని క్రియాశీలంగా హేతుబద్ద

వైరుధ్యాన్ని పరిష్కరించడం ద్వారా మాత్రమే పరిష్కారమౌతాయి. (solved). ఈ వైరుధ్యాన్ని పరిష్కరించగలిగిన శక్తియైన కార్మికవర్గాన్ని పెట్టుబడిదారీ విధానమే స్వయంగా సృష్టించింది. 'పెట్టుబడి' నుండి తరచుగా ఉల్లేఖించబడుతుండే యీ భాగం, కార్మికవర్గం యీ వైరుధ్యాన్ని పరిష్కరించే క్రమాన్ని వివరిస్తుంది:

"ఈ పరివర్తనా క్రమం పాత సమాజాన్ని పైనుండి కిందిదాకా తగినంతగా శిథిలం చేసిన వెంటనే, శ్రామికులు కార్మికులుగానూ వారి శ్రమ సాధనాలు పెట్టుబడిగానూ మార్చబడిన వెంటనే, పెట్టుబడిదారీ విధానం తన కాళ్ళపైన తాను నిలిచిన వెంటనే, అప్పుడిక శ్రమ మరింత ఎక్కువగా సామాజీకరణం చెందడమూ, భూమి, తదితర ఉత్పత్తి సాధనాలు మరింత ఎక్కువగా సామాజికంగా వినియోగించుకోబడేవిగా పరివర్తన చెందడమూ, తద్వారా అవి మరింత ఎక్కువగా సమిష్టి (common) ఉత్పత్తి సాధనాలుగా పరివర్తన చెందడమూ నూతన రూపాన్ని ధరిస్తాయి. ఇప్పుడిక దోచుకోబడవలసింది, (expropriated) తనకోసమని తాను పనిచేసే శ్రామికుడు కాడు, అనేకమంది శ్రామికులను దోచుకునే పెట్టుబడిదారుడు. పెట్టుబడిదారీ ఉత్పత్తిలోనే అంతర్గతంగా వుండే నియమాలు పనిచేయడం ద్వారా, పెట్టుబడి ఏకీకరణ ద్వారా యీ దోచుకోవడం (apropriation) జరుగుతుంది. ఒక పెట్టుబడిదారుడు ఎల్లప్పుడూ పలువురు పెట్టుబడిదారులను అంతమొందిస్తాడు.

"ఈ పెట్టుబడి ఏకీకరణతోపాటుగానే లేదా చాలా మంది పెట్టుబడిదారులను కొద్దిమంది పెట్టుబడిదారులు దోచుకోవడంతోపాటుగానే శ్రమ క్రమపు సహకార రూపమూ, చైతన్యయుతంగా విజ్ఞానశాస్త్రాన్ని సాంకేతిక రంగానికి అన్వయించడమూ, భూమిని క్రమ పద్ధతిలో సాగుచేయడమూ, శ్రమ పరికరాలు ఉమ్మడిగా మాత్రమే వుపయోగించగల శ్రమ పరికరాలుగా పరివర్తన చెందడమూ, ఉత్పత్తి సాధనాలను సంయుక్త, సామాజిక శ్రమకు చెందినవిగా వుపయోగించడం వలనన సకల ఉత్పత్తి సాధనాలనూ ఆదా చేయడమూ, ప్రపంచ మార్కెట్ అనే వలలో సకల దేశాల ప్రజలు బంధితులు కావడమూ, దానితోపాటే పెట్టుబడి ఆధిపత్యం యొక్క అంతర్జాతీయ స్వభావమూ కూడా నిరంతరం విస్తరిస్తూ పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుంటాయి. ఈ పరివర్తనా క్రమపు ఫలితాలన్నింటినీ చేజిక్కించుకుని వాటిపై గుత్తాధిపత్యం వహించే పెట్టుబడి యజమానుల సంఖ్య నానాటికీ క్షీణిస్తుండడంతో పాటుగానే పెద్ద ఎత్తున దారిద్ర్యమూ, పీడనా, బానిసత్వమూ, దిగజారుడుతనమూ, దోపిడీలు వృద్ధి చెందుతాయి. అయితే, సంఖ్యారీత్యా నిరంతరమూ వృద్ధి చెందే వర్గమూ, స్వయంగా పెట్టుబడిదారీ ఉత్పత్తి క్రమం యొక్క యంత్రాంగంలోనే క్రమశిక్షణ పొంది, సమైక్యమై, సంఘటితమైన వర్గమూ అయిన కార్మికవర్గపు తిరుగుబాటు కూడా దీనితోపాటుగానే వృద్ధి చెందుతుంది. పెట్టుబడిపైన గుత్తాధిపత్యం, అది ఏ ఉత్పత్తి విధానంలో పుట్టిందో, ఏ ఉత్పత్తి విధానంతోపాటే వృద్ధి చెందిందో ఆ ఉత్పత్తి విధానానికే సంకెలగా పరిణమిస్తుంది. చివరికి ఉత్పత్తి సాధనాల ఏకీకరణా, శ్రమ సామాజికీకరణా పెట్టుబడిదారీ కవచంలో యిక యిమడజాలనటువంటి స్థాయికి చేరుకుంటాయి. అందువలన ఆ కవచం బద్దలై తునాతునకలు అవుతుంది. పెట్టుబడిదారీ ప్రైవేట్ యాజమాన్యపు చావుమేలం మోగుతుంది. దోచుకునేవారు దోచుకోబడతారు."[38]





గమనంలోకి తీసుకోవడానికీ ప్రాముఖ్యతనిచ్చాడు. తద్వారా ఆయన, ఉపరితలాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి సాంకేతిక పరిజ్ఞానం పైన మాత్రమే కేంద్రీకరించడమన్న స్టాలిన్ తప్పుడు వైఖరిని సరిదిద్దే ప్రయత్నం చేసాడు. "విప్లవాన్ని అర్ధం చేసుకోవాలి, ఉత్పత్తిని పెంపొందింపజెయ్యాలి." అనే నినాదపు సారం యిదే.

అందువల్లనే 1969 సి.పి.సి. తొమ్మిదవ కాంగ్రెస్ యిలా పేర్కొంది, " 'విప్లవాన్ని అర్ధం చేసుకోవాలి, ఉత్పత్తిని పెంపొందింపజేయాలి' – ఈ సూత్రం పూర్తిగా సరైనది. అది, విప్లవానికీ ఉత్పత్తికీ మధ్యా, చైతన్యానికీ పదార్ధానికీ మధ్యా, ఉపరితల నిర్మాణానికీ పునాదికీ మధ్యా, ఉత్పత్తి సంబంధాలకూ ఉత్పత్తి శక్తులకూ మధ్యా వుండే సంబంధాన్ని సరిగ్గా వివరిస్తుంది. . . . . ఆర్ధికం యొక్క కేంద్రీకృత వ్యక్తీకరణే రాజకీయాలు. మనం, ఉపరితలంలో విప్లవం చేయడంలో విఫలమైనట్లయితే, విశాల కార్మిక, రైతాంగ ప్రజారాశులను మేల్కొల్పడంలో విఫలమైనట్లయితే, రివిజనిస్టు పంథాను విమర్శించటంలో విఫలమైనట్లయితే, కొద్దిమంది ప్రతీఘాతుకులనూ శత్రు ఏజంట్లనూ అధికారంలోవున్న పెట్టుబడిదారీ మార్గీయులనూ బట్టబయలు చేయడంలో గనుక విఫలమైనట్లయితే, కార్మికవర్గ నియంతృత్వాన్ని సుసంఘటితం చేసుకోవడంలో గనుక విఫలమైనట్లయితే, సోషలిస్టు ఆర్ధిక పునాదిని ఎలా మరింతగా సంఘటితపరచు కోగలుగుతాం? సోషలిస్టు ఉత్పత్తి శక్తులను ఎలా మరింతగా అభివృద్ధి చేసుకోగలుగుతాం? ఇది, ఉత్పత్తి స్థానంలో విప్లవాన్ని ప్రవేశపెట్టడం కాదు, ఉత్పత్తిని శాసించడానికీ, పెంపొందింపజేయడానికీ, పురోగమింపజేయడానికీ నాయకత్వం వహించడం కోసం విప్లవాన్ని వుపయోగించడం."[33]

అందువలన, యిది, మావో నాయకత్వంలో చరిత్రపట్ల భౌతికవాద భావనను సరియైన గతితార్కిక పద్దతిలో అన్వయించడం.

## పదకొండవ అధ్యాయం

# రాజకీయ అర్ధశాస్త్రం

జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రం, ఇంగ్లీషు సాంప్రదాయక అర్ధశాస్త్రం, ఫ్రెంచి విప్లవ, సోషలిస్టు సిద్ధాంతాలలోని హేతుబద్ధమైన అంశాలనన్నింటినీ స్వీకరించి మార్క్స్, చరిత్ర పట్ల భౌతికవాద భావనను కనుగొన్నాడు. చరిత్ర పట్ల యీ విప్లవకర భావన ప్రకారం, నాగరిక సమాజపు అభివృద్ధిని ఆర్ధిక సంబంధాల ప్రాతిపదికపై నుండి, వాటి అభివృద్ధి ప్రాతిపదికపై నుండి వివరించాలి. ఆ విధంగా అభివృద్ధి చెందిన రాజకీయ అర్ధశాస్త్రం, బూర్జువా అర్ధశాస్త్రవేత్తలు వివరించేట్లుగా వస్తువుల మధ్య సంబంధాలకు (అంటే ఒక సరుకుకు బదులుగా మరొకటి మారకం కావడం) బదులుగా, మానవుల మధ్య సంబంధాలను వెల్లడిచేసే సాధనంగా మారింది. ఎంగెల్స్ స్పష్టంగా యిలా చెప్పాడు: "అర్ధశాస్త్రం చర్చించేది వ్యక్తుల మధ్య సంబంధాలను, అంతిమంగా వర్గాలమధ్య సంబంధాలనేగానీ వస్తువుల మధ్య సంబంధాలను కాదు."[34]

### *రాజకీయ అర్ధశాస్త్ర అభివృద్ధికి మార్క్స్, ఎంగెల్స్‌లు చేసిన దోహదం*

మార్క్స్, బూర్జువా అర్ధశాస్త్రాన్ని తిరస్కరించి అభివృద్ధి చేసిన రాజకీయ అర్ధశాస్త్రాన్ని గురించి లెనిన్ చక్కగా వివరించాడు. " 'ఆధునిక సమాజపు (అంటే పెట్టుబడిదారీ, బూర్జువా సమాజం) ఆర్ధిక చలన నియమాన్ని వెల్లడి చేయడమే యీ రచన అంతిమ లక్ష్యం,' అని మార్క్స్, పెట్టుబడి గ్రంథ పీఠికలో అంటాడు. చారిత్రకంగా నిర్వచింపబడిన నిర్దిష్ట సమాజంలోని ఉత్పత్తి సంబంధాలను వాటి పుట్టుక, అభివృద్ధి, క్షయాల నుండి పరిశీలించడం – అదే మార్క్స్ ఆర్ధిక సిద్ధాంత సారం. పెట్టుబడిదారీ సమాజంలో సరుకుల ఉత్పత్తి ప్రబలమైనదిగా వుంటుంది. కావున మార్క్స్, తన విశ్లేషణను సరుకు విశ్లేషణతో ప్రారంభించాడు."[35]

"బూర్జువా అర్ధశాస్త్రవేత్తలు వస్తువుల మధ్య సంబంధాలను (ఒక సరుకుకు బదులుగా మరో సరుకు మారకం) చూసినచోట మార్క్స్ మానవుల మధ్య సంబంధాన్ని వెల్లడి చేసాడు. సరుకుల మారకం, మార్కెట్టు ద్వారా వ్యక్తిగత ఉత్పత్తిదారుల మధ్య వుండే బంధాన్ని వ్యక్తం చేస్తుంది. ఈ బంధం యింకా యింకా సన్నిహితమైనదిగా మారి, వ్యక్తిగత ఉత్పత్తిదారుల ఆర్ధిక జీవితాన్నంతటినీ ఒకే మొత్తంగా విడదీయరాని విధంగా ముడిపెడుతున్నదని డబ్బు తెలియజేస్తుంది. పెట్టుబడి, యీ బంధం మరింతగా అభివృద్ధి చెందడాన్ని, మానవ శ్రమశక్తి సరుకుగా మారడాన్ని – తెలియజేస్తుంది. వేతన కార్మికుడు తన శ్రమశక్తిని, భూమి, ఫాక్టరీలు, శ్రమ పరికరాల యజమానికి అమ్ముకుంటాడు. కార్మికుడు





స్వయంగా తనకూ తన కుటుంబానికీ పోషణకు అయ్యే వ్యయాన్ని (వేతనాలు) సంపాదించుకునేందుకు రోజులో ఒక భాగాన్ని వెచ్చిస్తాడు. రోజులో మిగతా భాగంలో కార్మికుడు పెట్టుబడిదారునికి, లాభానికీ  పెట్టుబడిదారీ వర్గపు సంపదకూ వనరైన అదనపు విలువను సృష్టించడం కోసం ప్రతిఫలం లేకుండా పనిచేస్తాడు.

"ఈ అదనపు విలువ సిద్ధాంతం మార్క్స్ ఆర్ధిక సిద్ధాంతానికి మూలస్తంభం."[36]

ఎంగెల్స్ దృష్టిలో మార్క్స్ కనుగొన్న రెండవ అతి ముఖ్యమైన విషయం, అదనపు విలువ. మార్క్స్ అదనపు విలువ సిద్ధాంతం, కార్మికవర్గంపైన జరిగే దోపిడీ స్వభావాన్ని వెల్లడిచేసి, కార్మికవర్గం, బూర్జువావర్గాల మధ్య వైషమ్యానికి మూలాన్ని బట్టబయలు చేసింది. పెట్టుబడిదారీ విధానంలోని మౌలిక వైరుధ్యం – ఉత్పత్తి సామాజిక స్వభావానికీ, యాజమాన్యపు వ్యక్తిగత స్వభావానికీ మధ్యగల వైరుధ్యం – యొక్క ప్రధానమైన వ్యక్తీకరణే యీ వైషమ్యమని అది వివరిస్తుంది.

పెట్టుబడిదారీ సంక్షోభాలు, పెట్టుబడిదారీ విధానంలోని మౌలిక వైరుధ్యం యొక్క మరొక వ్యక్తీకరణ అని మార్క్స్ చెప్పాడు. లాభాల వేటలో పడి పెట్టుబడిదారులు యింకా యింకా ఎక్కువగా వస్తువులను మార్కెట్లో గుమ్మరిస్తారు. మరోవంక వారు, వేతనాలలో కోత విధించడం ద్వారా లేదా తక్కువమంది కార్మికులను పనిలో పెట్టుకోవడం ద్వారా ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకుని లాభాల రేటును నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తారు. కానీ, అలా చేయడం ద్వారా వారు జనాభాలో అధిక భాగంగా వుండే కార్మిక కుటుంబాల కొనుగోలు శక్తిని తగ్గిస్తారు. ఆ విధంగా వారు తమ వస్తువులకు మార్కెట్టును పరిమితం చేసుకుంటారు. ఇలా మార్కెట్టు పరిమితం కావడమనేది ఉత్పత్తి విస్తరణతో ఘర్షణలోకి వస్తుంది. అది సంక్షోభం ద్వారా పరిష్కారమౌతుంది. "వాణిజ్యం స్తంభించిపోతుంది, మార్కెట్లో సరుకులు ఎక్కువైపోతాయి, వస్తువులు అమ్ముడుపోజాలనంతటి పరిమాణంలో పేరుకుపోతాయి, నగదు డబ్బు కానరాకుండా పోతుంది, పరపతి మటుమాయమవుతుంది, ఫాక్టరీలు మూతపడతాయి, కార్మికులు జీవితావసర వస్తువులను అతి ఎక్కువగా ఉత్పత్తి చేసినందువలన, వారికి కనీస జీవితావసర వస్తువులు కరువౌతాయి; దివాళాల మీద దివాళాలూ, వేలాల మీద వేలాలూ సాగుతాయి. . . . .

"ఈ సంక్షోభాలలో సామాజిక ఉత్పత్తికీ పెట్టుబడిదారీ సొంతం చేసుకోవడానికీ (apropriation) మధ్య వైరుధ్యం తీవ్ర విస్ఫోటనాలుగా అంతమౌతుంది. సరుకుల చలామణీ (అమ్మకాలు, కొనుగోళ్ళు-అను) కొంత కాలంపాటూ ఆగిపోతుంది. చలామణీ సాధనమైన డబ్బే సరుకుల చలామణీకి అడ్డంకిగా మారుతుంది. ఉత్పత్తికీ, సరుకుల చలామణీకీ సంబంధించిన నియమాలన్నీ తలకిందులవుతాయి. ఆర్ధిక రంగంలోని ఘర్షణ తారస్థాయికి చేరుతుంది. ఉత్పత్తి విధానం, మారకపు విధానానికి వ్యతిరేకంగా తిరగబడుతుంది, ఉత్పత్తి శక్తులు తాము ఏ ఉత్పత్తి విదానాన్ని మించిపోయి వృద్ధిచెందాయో ఆ ఉత్పత్తి విధానంపైన తిరగబడతాయి."[37]

అందువలన, పదే పదే వచ్చే యీ సంక్షోభాలు, పెట్టుబడిదారీ విధానంలోని మౌలిక

పాలకవర్గాలనూ విశ్లేషించింది. అది దానిని సోషల్ సామ్రాజ్యవాదంగా, అంటే మాటలలో సోషలిజం, అంతస్సారంలో సామ్రాజ్యవాదంగా గుర్తించింది. ప్రభుత్వ గుత్త పెట్టుబడిదారీ విధానం సోషల్ సామ్రాజ్యవాదపు ఆర్థిక పునాదనీ, దాని 'నూతన అంతర్జాతీయ సంబంధాలు' నయా వలసవాదానికి మరోపేరు తప్ప మరేమీకాదనీ అది నిరూపించింది.

## సోషలిజం ఆర్థిక నియమాలు

మార్క్స్, ఎంగెల్స్‌లు సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ పనిచేయడానికి (functioning) సంబంధించిన స్వభావాన్ని గురించి కొన్ని అభిప్రాయాలను, ప్రత్యేకించి 'గోథా కార్యక్రమ విమర్శ', 'యాంటీ-డూరింగ్' అనే తమ రచనలలో వెలిబుచ్చారు. కానీ వారు సోషలిజం యొక్క ఆర్థిక నియమాలను విశ్లేషించడానికి ప్రయత్నించలేదు. మావో చెప్పినట్లూ, "నియమాలను తెలుసుకోవడం కోసం ఒక క్రమంగుండా సాగడం అవసరం. అగ్రగామిదళం అందుకు మినహాయింపేమీ కాదు."[47]

అక్టోబరు విప్లవ విజయం తరువాతి కాలంలో లెనిన్, సోషలిస్టు నిర్మాణానికి సంబంధించి విధానపరమైన సూచనలను రూపొందించాడు. అయితే ఆయన కూడా 'ఒక క్రమంగుండా సాగడం'కూ, సోషలిజం యొక్క వస్తుగత చలన నియమాలు అన్న సమస్యపైన దృష్టిని కేంద్రీకరించడానికీ తగినంతకాలంపాటు జీవించలేదు.

ఈ విధంగా, సోషలిజం ఆర్థిక నియమాలను కనుగొనే ప్రయత్నంచేసే కర్తవ్యం స్టాలిన్‌పైన పడింది. ఆయన తన 'సోవియట్ రష్యాలో సోషలిస్టు ఆర్థిక సమస్యలు'లో సోషలిజం యొక్క మౌలిక ఆర్థిక నియమాన్ని కింది విధంగా సూత్రీకరించాడు:

"సోషలిజానికి సంబంధించిన మౌలిక ఆర్థిక నియమం యొక్క ఆవశ్యక లక్షణాలు, అవసరాలను యించుమించుగా యీ విధంగా సూత్రీకరించవచ్చు: ఉన్నతమైన టెక్నిక్కుల ప్రాతిపదికపైన సోషలిస్టు ఉత్పత్తిని నిరంతరాయంగా విస్తరింపజేయడం, లోపరహితం (perfection) గావించడం ద్వారా, నిరంతరమూ పెరుగుతూ వుండే మొత్తం సమాజపు పాదార్థిక, సాంస్కృతిక అవసరాలను గరిష్టస్థాయిలో తీర్చడానికి హామీని యివ్వడం."48

స్టాలిన్ అవగాహన ఉపరితలాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మావో ఎత్తిచూపాడు. మావోచే రూపొందించబడిన మౌలిక ఆర్థిక నియమం సూత్రీకరణ యీ పొరపాటును సరిదిద్దింది. సాంస్కృతిక విప్లవ కాలంలో తయారుచేసిన షాంఘై టెక్స్ట్ బుక్ మావో రూపొందించిన ఆ మౌలిక ఆర్థిక నియమాన్ని యిలా వివరించింది:

"సామాజిక ఉత్పత్తి యొక్క వస్తుగత లక్ష్యమూ, దానిని సాధించే సాధనాలూ సామాజిక ఉత్పత్తి అభివృద్ధి యొక్క మౌలిక దశను వ్యక్తం చేస్తాయి, సమాజపు ఆర్థిక నియమాల అవసరాలను వ్యక్తం చేస్తాయి. భిన్న సామాజిక ఆర్థిక వ్యవస్థలకు భిన్నమైన ఉత్పత్తి లక్ష్యాలూ వాటిని సాధించే సాధనాలూ వుంటాయి. పర్యవసానంగా భిన్నమైన మౌలిక ఆర్థిక నియమాలు కూడా వుంటాయి. నిరంతరమూ వృద్ధి చెందే రాజ్యపు అవసరాలను, ప్రజల అవసరాలను తీర్చడమనేది సోషలిస్టు ఉత్పత్తి లక్ష్యం. విప్లవం





ఈ విధంగా మార్క్స్ పెట్టుబడి సంచయనపు చారిత్రక ధోరణిని – పెట్టుబడిదారీ విధానం యొక్క చలన నియమపు అంతస్సారాన్ని - వివరించాడు.

## లెనిన్ చేసిన అభివృద్ధి

మార్క్స్, ఎంగెల్స్‌లు మరణించిన తదుపరి లెనిన్ రాజకీయ అర్థశాస్త్రాన్ని అభివృద్ధిపరచాడు. మార్క్స్, ఎంగెల్స్‌లు స్వేచ్ఛాయుత పోటీ దశలో వుండినప్పటి పెట్టుబడిదారీ విధానానికి సంబంధించిన వివిధ అంశాలను వెల్లడి చేసారు. పెట్టుబడిదారీ విధానంలోని మౌలిక వైరుధ్యాన్నీ, దానిలోని ధోరణులనూ, దాని భవిష్యత్ గతినీ వారు తేటతెల్లం చేసారు. అయితే, ఆనాటికి యింకా ఆవిర్భవించనటువంటి, పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ అయినటువంటి సామ్రాజ్యవాదాన్ని విశ్లేషించడం వారికి సాధ్యం కాలేదు. లెనిన్ మార్క్సిస్టు రాజకీయ అర్థశాస్త్రాన్ని మరింతగా అభివృద్ధిపరచి సామ్రాజ్యవాదపు ఆర్థిక రాజకీయ అంతస్సారాన్ని విశ్లేషించాడు.

"పెట్టుబడిదారీ విధానపు పాత దశ పందొమ్మిదవ శతాబ్దం చివర్లో, ఇరవయ్యవ శతాబ్దం మొదట్లో ముగిసిపోయింది. అప్పటికి మార్క్స్, ఎంగెల్స్‌లు మరణించారు. పాత దశను వెన్నంటి వచ్చిన పెట్టుబడిదారీ విధానంలోని నూతనదశ ఫలితంగానూ, సామ్రాజ్యవాద, గుత్తపెట్టుబడిదారీ అభివృద్ధి ఫలితంగానూ ఉద్భవించిన ఏ నూతన పరిస్థితులలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి సాగుతుందో వాటిని మార్క్స్, ఎంగెల్స్‌లు ఊహించగలిగివుండేవారని అర్థం చేసుకోవచ్చును. సాఫీగా సాగిన పెట్టుబడిదారీ విధానపు పరిణామాన్ని వెన్నంటి, అడపాదడపా, హఠాత్తుగా సంభవించే పెట్టుబడిదారీ అభివృద్ధి వచ్చినప్పుడూ, పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిలోని అసమానత్వమూ, వైరుధ్యాలూ, ప్రత్యేకించి సుస్పష్టంగా కనిపించేవిగా మారినపుడూ, అత్యంత అసమానాభివృద్ధి పరిస్థితులలో మార్కెట్ల కోసమూ పెట్టుబడి ఎగుమతి రంగాలకోసమూ జరిగే ఘర్షణ, ప్రపంచాన్నీ ప్రాబల్య ప్రాంతాలనూ కాలానుగతంగా పునర్విభజించుకోవడం కోసమై సామ్రాజ్యవాద యుద్ధాలు కాలానుగతంగా జరగడాన్ని అనివార్యం చేసినప్పుడూ, ఆ సామ్రాజ్యవాద, గుత్తాధిపత్య అభివృద్ధి దశ ఏర్పడింది.

"లెనిన్ . . . . . పెట్టుబడిలోని మౌలిక సూత్రాల ప్రాతిపదికపై . . . . . పెట్టుబడిదారీ విధానపు ఆఖరి దశగా సామ్రాజ్యవాదాన్ని రుజువులతో కూడిన మార్క్సిస్టు విశ్లేషణ జరిపాడు, దానికుల్లనూ, అనివార్యమైన దాని పతనం యొక్క పరిస్థితులనూ వెల్లడి చేసాడు."[39]

లెనిన్, 'సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ' అన్న తన రచనలో చేసిన సామ్రాజ్యవాద విశ్లేషణను యిలా క్రోడీకరించవచ్చు: "గుత్తసంస్థల యొక్క, ఫైనాన్స్ పెట్టుబడి యొక్క ప్రాబల్యం స్థిరపడడమూ, పెట్టుబడి ఎగుమతి విశేష ప్రాముఖ్యం వహించడమూ, అంతర్జాతీయ ట్రస్టుల మధ్య ప్రపంచ విభజన ప్రారంభం కావడమూ, అన్నిటికంటే పెద్ద పెట్టుబడిదారీ రాజ్యాల మధ్య భూమండలంలోని సకల ప్రాంతాల విభజనా పూర్తి కావడమూ అనే లక్షణాలు గల అభివృద్ధి దశలోని పెట్టుబడిదారీ విధానమే సామ్రాజ్యవాదం."[40]

"పెట్టుబడిదారీ విధానానికి సాధారణంగా వుండే మౌలిక లక్షణాల పర్యవసానంగానూ, వాటి ప్రత్యక్ష కొనసాగింపుగానూ సామ్రాజ్యవాదం ఆవిర్భవించింది. కానీ పెట్టుబడిదారీ విధానం పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదంగా ఎప్పుడు మారిందంటే, పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధిలోని ఒక నిర్దిష్టమైన, చాలా ఉన్నతమైన దశలో మాత్రమే, దాని మౌలిక లక్షాలలో కొన్ని తద్విరుద్ధమైన లక్షణాలుగా మారడం ప్రారంభించినప్పుడు మాత్రమే, పెట్టుబడిదారీ విధానం నుండి మరింత ఉన్నతమైన సామాజిక, ఆర్థిక విధానానికి మార్పు చెందే ఆ సంధి యుగపు లక్షణాలు రూపుదాల్చి, సర్వత్రా వెల్లడి అయినప్పుడు మాత్రమే. ఆర్థికంగా, యీ క్రమంలో ముఖ్య లక్షణం ఏమిటంటే, పెట్టుబడిదారీ స్వేచ్ఛాయుత పోటీని తొలగించి దాని స్థానంలో పెట్టుబడిదారీ గుత్తాధిపత్యం రావడం. పెట్టుబడిదారీ విదానానికీ, సాధారణంగా విక్రయ వస్తు ఉత్పత్తికీ మౌలిక లక్షణం స్వేచ్ఛాయుత పోటీ. దీనికి పూర్తి విరుద్ధమైంది గుత్తాధిపత్యం. . . . . . అదే సమయంలో స్వేచ్ఛాయుత పోటీ నుండి ఉత్పన్నమైన గుత్తసంస్థలు పోటీని తొలగించవు, దానిపైనా, దాని పక్కనే వుంటాయి. తద్వారా పలు మహా నిశితమైన, తీవ్రమైన శత్రుత్వాలనూ, రాపిళ్ళనూ ఘర్షణలనూ ఉత్పన్నం చేస్తాయి. గుత్తాధిపత్యం ఏర్పడడం అంటే పెట్టుబడిదారీ విధానం మరింత ఉన్నత వ్యవస్థకు పరివర్తన చెందడమే."[41]

". . . . .దానిని [సామ్రాజ్యవాదాన్ని] మనం పరివర్తన చెందుతున్న పెట్టుబడిదారీ విధానమని నిర్వచించాలి, లేదా మరింత ఖచ్చితంగా చెప్పాలంటే మరణావస్థలోనున్న పెట్టుబడిదారీ విధానమని నిర్వచించాలి."[42]

"గుత్తసంస్థలూ, కొందరి స్వామ్యమూ (oligarchies) స్వేచ్ఛకోసం గాక ఆధిపత్యం కోసం పాకులాడడమూ, గుప్పెడు ధనిక లేదా అత్యంత శక్తివంతమైన జాతులు చిన్న లేదా బలహీనమైన జాతులను అంతకంతకూ మరింత ఎక్కువ సంఖ్యలో దోపిడీ చేయడమూ - యివన్నీ విశిష్ట సామ్రాజ్యవాద లక్షణాలను ఉత్పన్నం చేసాయి. ఆ లక్షణాలు ఎలాంటివంటే, సామ్రాజ్యవాదాన్ని మనం యిక పరాన్నభుక్కు పెట్టుబడిదారీ విధానంగా లేదా శిథిలమౌతున్న పెట్టుబడిదారీ విధానంగా నిర్వచించక తప్పదు."[43]

". . . . . అసమానాభివృద్ధి - క్రోడీకరిస్తే ప్రపంచవ్యాప్త స్థాయి ఆధునిక గుత్తాధిపత్యం లాగా వుంది. అది . . . . అలాంటి ఆర్థిక వ్యవస్థ కింద సామ్రాజ్యవాద యుద్ధాలు పరమ అనివార్యమని రుజువు చేస్తుంది."[44]

"సామ్రాజ్యవాదం, కార్మికవర్గ సామాజిక విప్లవపు తొలి సంధ్య."[45]

మొదటి ప్రపంచ యుద్ధం, అక్టోబర్ విప్లవ కాలంలో లెనిన్ చేసిన యీ సామ్రాజ్యవాద విశ్లేషణ నేటికీ పూర్తిగా సరయినదే.

### *మావో చేసిన అభివృద్ధి*

చైనావంటి దేశంలో వర్గపోరాటం పురోగమించే క్రమంలో మావో మార్క్సిస్టు రాజకీయ అర్థశాస్త్రాన్ని మరింతగా అభివృద్ధిపరచాడు. చైనా అర్ధవలస అర్ధభూస్వామ్య ఆర్థిక వ్యవస్థ





యొక్క ఆర్థిక చలన నియమాన్ని ఆయన విశ్లేషించాడు. చైనాలోని గుత్తపెట్టుబడిదారీ విధానపు స్వాభావిక లక్షణాన్ని – దళారీ స్వభావాన్ని వివరించాడు. ఈ రకపు పెట్టుబడిదారీ విధానాన్ని మావో దళారీ బ్యూరాక్రటిక్ పెట్టుబడిదారీ విధానంగా నిర్వచించాడు. ఇది రాజకీయ అర్థశాస్త్రానికి నూతనమైన చేర్పు. ఈ దళారీ బ్యూరాక్రటిక్ పెట్టుబడిదారీ విధానం భూస్వామ్యంతోనూ సామ్రాజ్యవాదంతోనూ ముడిపడి వుంటుంది. 'నూతన ప్రజాస్వామికం' అన్న తన సుప్రసిద్ధ వ్యాసంలో మావో యీ అర్ధవలస అర్ధభూస్వామ్య ఉత్పత్తి సంబంధాన్ని వివరించాడు, జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేయడంకోసమై దానిని ధ్వంసం చేయవలసిందిగా పిలుపునిచ్చాడు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాతి కాలంలో సామ్రాజ్యవాదం, తన దోపిడీ ఆధిపత్య పద్ధతులను కొన్నింటిని మార్చుకుంది, అధికారాన్ని దళారీ స్వభావం కలిగిన గుత్తపెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాలకు బదలాయించింది. ఇది, ఆ దేశాలలో దళారీ బ్యూరాక్రటిక్ పెట్టుబడిదారీ విధానం ఆవిర్భావానికి దారితీసింది. ఈ అంశాన్ని మావో నాయకత్వంలో సి.పి.సి. విశ్లేషించింది:

"రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సామ్రాజ్యవాదులు వలసవాదాన్ని విడనాడలేదనేది ఖాయం. వారు నయావలసవాదమనే ఒక కొత్త రూపాన్ని చేపట్టారంతే. సామ్రాజ్యవాదులు, కొన్ని ప్రాంతాలలో [నేడు దాదాపు అన్ని ప్రాంతాలలో] ప్రత్యక్ష వలసపాలన అనే తమ పాత పద్ధతిని విడనాడి, తాము ఎంపిక చేసుకుని శిక్షణనిచ్చిన తమ తైనాతీల పైన ఆధారపడి వలసపాలనను దోపిడీనీ కొనసాగించడమనే కొత్త పద్ధతిని చేపట్టక తప్పనిస్థితికి నెట్టబడ్డారు. ఇది నయావలస విధానపు ఒక ముఖ్య లక్షణం. అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాదులు, సైనిక కూటములను నిర్మించడం ద్వారా, సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా, 'సమాఖ్యలు' లేదా 'సమాజాలు' ఏర్పాటు చేయడం ద్వారా వలస దేశాలను లేదా యిప్పటికే స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న దేశాలను దాస్యానికి గురి చేయగలరు లేదా వాటిని నియంత్రించగలరు. ఆర్థిక 'సహాయం' లేదా యితర పద్ధతుల ద్వారా వారు యీ దేశాలను తమ వస్తువులకు మార్కెట్లుగా, ముడి పదార్థాల వనరులుగా, పెట్టుబడి ఎగుమతికి మార్గాలుగా చేసుకుని ఆ దేశాల ప్రజల సంపదను కొల్లగొడతారు, రక్తాన్ని పీల్చేస్తారు. పైగా వారు, అలాంటి దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడానికీ, సైనికంగా వారిని లొంగదీయడానికీ, ఆర్థికంగా సాంస్కృతికంగా ఆ దేశాలపై దురాక్రమణ సాగించడానికీ ఐక్యరాజ్యసమితిని ఒక ముఖ్య సాధనంగా వాడుకుంటారు. సామ్రాజ్యవాదులు 'శాంతియుత' పద్ధతుల ద్వారా ఆ దేశాలపైన తమ పాలనను కొనసాగించలేకపోయినట్లయితే సైనిక కుట్రలు నిర్వహిస్తారు, విద్రోహచర్యలు సాగిస్తారు లేదా ప్రత్యక్ష సాయుధ జోక్యానికీ దురాక్రమణకూ సైతం పాల్పడతారు.

"ఈ నయావలసవాదం మరింత హానికరమైనది, మరింత దుర్మార్గమైన రూపంలోని వలసవాదం."[46]

రివిజనిస్టులు సి.పి.ఎస్.యు.ని చేజిక్కించుకుని సోవియట్ యూనియన్‌లో పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించినప్పుడు, మావో మార్గదర్శకత్వంలో సి.పి.సి. లెనిన్ రూపొందించిన ప్రాథమిక సూత్రాలపై ఆధారపడి, సోవియట్ ఆర్థిక వ్యవస్థనూ, సమాజాన్నీ, అక్కడి

# పన్నెండవ అధ్యాయం

# సో ష లి జ ం

## 1. శాస్త్రీయ సోషలిజం

### *వర్గపోరాట సిద్ధాంతం*

"భూస్వామ్య విధానం కూలదోయబడి, భగవంతుని భూమండలంపైన 'స్వేచ్ఛాయుతమైన' పెట్టుబడిదారీ విధానం ఆవిర్భవించడంతోనే, యీ స్వేచ్ఛకు అర్థం శ్రామిక ప్రజలను దోపిడీ పీడనలకు గురిచేసే ఒక నూతన వ్యవస్థ అని స్పష్టమైంది. ఈ పీడన యొక్క ప్రతిఫలనంగా, దానిపట్ల నిరసనగా పలు సోషలిస్టు సిద్ధాంతాలు వెంటనే ఆవిర్భవించనారంభించాయి."[54] ఈ సోషలిజం, "దాని అంతస్సారానికి సంబంధించినంతవరకూ, ఒకనంక, నేటి సమాజంలో యజమానులకూ యజమానులు కానివారికీ మధ్యనా, పెట్టుబడిదారులకూ కార్మికులకూ మధ్యనా వర్గవైషమ్యాలున్నాయనీ; మరోవంక ఉత్పత్తిలో అరాచకత్వమున్నదనీ గుర్తించడం నుండి ప్రత్యక్షంగా కలిగిన ఫలితం."[55] అయితే అది "ఊహాజనిత సోషలిజం. అది, పెట్టుబడిదారీ విధానాన్ని విమర్శించింది, ఖండించింది, దూషించింది, దాని వినాశనాన్ని గురించి కలలుకన్నది, ఉత్తమమైన సమాజం గురించిన ఊహలలో తేలియాడింది, దోపిడీ యొక్క నీతిబాహ్యతను గురించి ధనికులకు నచ్చచెప్పడం కోసం కృషి చేసింది."[56] "సోషలిజాన్ని విజ్ఞానశాస్త్రంగా చేయాలంటే ముందుగా దానిని వాస్తవ ప్రాతిపదికపైన నిలబెట్టాలి."[57]

మార్క్స్ వర్గపోరాట సిద్ధాంతం, ఆ వాస్తవ ప్రాతిపదికను సమకూర్చింది. వర్గాల గురించీ, వర్గపోరాటం గురించీ బూర్జువా అర్థశాస్త్రవేత్తలూ చరిత్రకారులూ చేసిన వర్ణనల ఆధారంగా మార్క్స్, " 1) ఆ వర్గాలు అస్తిత్వంలో వుండడమనేది, ఉత్పత్తి అభివృద్ధిలోని ప్రత్యేక చారిత్రక దశలలో మాత్రమే ముడిపడివున్నది, 2) వర్గపోరాటం ఆవశ్యకంగా కార్మికవర్గ నియంతృత్వానికి దారితీస్తుంది, 3) యీ నియంతృత్వం సైతం వర్గాలన్నింటి రద్దుకూ వర్గరహిత సమాజానికీ జరిగే పరివర్తనగా మాత్రమే వుంటుంది."[58]

"ఇక అప్పటినుండీ సోషలిజం యికనెంతమాత్రమూ ఎవరో ఒక గొప్ప మేధావి యాదృచ్ఛికంగా కనుగొన్నదిగా గాక, చారిత్రకంగా అభివృద్ధి చెందిన రెండు వర్గాలమధ్య – కార్మికవర్గం, బూర్జువావర్గాల మధ్య పోరాటం నుండి ఆవశ్యకంగా ఉత్పన్నమైనదిగా వుంది. సాధ్యమైనంత సర్వోత్కృష్టమైన (perfect) సమాజిక వ్యవస్థను తయారుచేయడం యిక దాని కర్తవ్యం ఎంతమాత్రమూ కాదు. ఈ వర్గాలూ, వాటి వైషమ్యాలూ ఏ చారిత్రక-





ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తుల అభివృద్ధిని వేగవంతం చేయడం అనేది యీ లక్ష్య సాధనామార్గం. అందువలన సోషలిజంలోని మౌలిక ఆర్థిక నియమం యొక్క ప్రధాన లక్షణాలను, దాని అవసరాల సారాంశాన్ని క్లుప్తంగా యిలా చెప్పవచ్చు: ఉత్పత్తి సంబంధాలు, ఉపరితల నిర్మాణాలను అవసరమయినపుడల్లా సర్దుబాటు చేయడం పరివర్తన చెందించడం; సాంకేతిక పరిజ్ఞాన స్థాయిని నిలకడగా పెంపొందింప జేయడం; బ్రహ్మాండమైన, వేగవంతమైన, ఉత్తమమైన, మరింత పొదుపైన ఫలితాలతో సోషలిస్టు ఉత్పత్తిని అభివృద్ధి చేయడం; నిరంతరమూ వృద్ధి చెందే రాజ్యం అవసరాలను, ప్రజల అవసరాలను తీర్చడం, అంతిమంగా వర్గాలు అంతరించి పోయేందుకు అవసరమైన భౌతిక పరిస్థితులను సృష్టించి కమ్యూనిజాన్ని సాధించడం."[49]

సోషలిజానికి సంబంధించిన మరొక వస్తుగత ఆర్థిక నియమం, జాతీయ ఆర్థిక వ్యవస్థ సమతూకపు (నైష్పత్తిక) అభివృద్ధి నియమం లేదా ప్రణాళికాబద్ద అభివృద్ధి నియమం. పరస్పరం ఆధారపడి వుండే ఉత్పత్తిలోని వివిధ శాఖలు, సంస్థలు వాటి మధ్య తగు నిష్పత్తులను కొనసాగించాలనీ (maintain), అన్నింటి అవసరాలు తీరే విధంగా అవి వాటి ఉత్పత్తులను సరఫరా చేయాలనీ ఆ నియమం డిమాండు చేస్తుంది. లేని పక్షంలో సామాజిక ఉత్పత్తికి ఆటంకం ఏర్పడుతుంది లేదా చిన్నాభిన్నం సైతం కావచ్చు.

స్టాలిన్ దాని మౌలిక అన్వయాన్ని దిగువ విధంగా వివరించాడు:

"జాతీయ ఆర్థిక వ్యవస్థ సమతూకపు అభివృద్ధి నియమం, పెట్టుబడిదారీ విధానంలోని ఉత్పత్తిలోని పోటీ అరాచకత్వాల నియమానికి విరుద్ధమైనదిగా ఉత్పన్నమైంది. అది, ఉత్పత్తి సాధనాల సామాజికీకరణల నుండి, ఉత్పత్తిలోని పోటీ అరాచకాల నియమం చెల్లుబాటును (validity) కోల్పోయిన తరువాత ఉత్పన్నమైంది. ఒక సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ జాతీయ ఆర్థిక వ్యవస్త సమతూకపు ఆర్థికాభివృద్ధి నియమపు ప్రాతిపదికపైన మాత్రమే నిర్వహించబడగలుగుతుంది కాబట్టి ఆ నియమం అమలులోకి వచ్చింది. అంటే, జాతీయ ఆర్థిక వ్యవస్థ సమతూకపు అభివృద్ధి నియమం, మన ప్రణాళికా సంస్థలు సామాజిక ఉత్పత్తికి సక్రమంగా ప్రణాళికలను రూపొందించడాన్ని సంభవం చేస్తుందని అర్థం. అయితే సంభావ్యతను (possibility) వాస్తవంతో (actuality) గందరగోళపరచకూడదు. అవి రెండూ భిన్నమైనవి. సంభావ్యతను వాస్తవంగా మార్చాలంటే, యీ ఆర్థిక నియమాన్ని అధ్యయనం చేయడమూ దానిపైన పట్టు సంపాదించడమూ, పూర్తి అవగాహనతో దానిని అన్వయించడమూ, యీ నియమపు అవసరాలను పూర్తిగా ప్రతిబింబించే విధంగా అలాంటి ప్రణాళికలను కూర్చడమూ అవసరం."[50] పెట్టుబడిదారీ విధానంలో పనిచేసే విలువ నియమం సోషలిజంలో కూడా ఒకమేరకు పనిచేస్తుంది. ఎందువలనంటే, సోషలిస్టు ఉత్పత్తి కూడా, కొంతమేరకు, ప్రత్యక్ష సామాజిక ఉత్పత్తిగానూ, సరుకుల ఉత్పత్తిగానూ కూడా వుంటుంది. "సరుకులు, సరుకుల ఉత్పత్తి వున్నచోటల్లా విలువ నియమం కూడా వుండి తీరుతుంది."[51]

"విలువ నియమపు సారం యిది:

(1) సరుకుల విలువను వాటి ఉత్పత్తి కోసం వెచ్చించబడిన సామాజికంగా అవసరమయిన శ్రమకాలం నిర్ణయిస్తుంది;

(2) సరుకు మారకం సమాన విలువల సూత్రం ప్రాతిపదికపైనే జరుగుతుంది.

విలువ నియమంలో బూర్జువా హక్కు నిక్షిప్తమై (embodies) వుంటుంది. సోషలిస్టు సమాజంలోని విలువ నియమపు మౌలిక సారం, పాత సమాజంలోని దానికన్నా ఎక్కువ భిన్నమైనదిగా ఏమీ వుండదు. కానీ భిన్న సామాజిక ఆర్థిక వ్యవస్థలలో విలువ నియమం భిన్న రూపాలను ధరిస్తుంది, ఉత్పత్తిపై భిన్న ప్రభావాలను కలుగజేస్తుంది.....

మొత్తంగా సోషలిస్టు ఉత్పత్తికి సంబంధించినంతవరకు మాత్రం, ప్రణాళికా రచనే ప్రాథమికమైనది, ధర సహాయకమైనది. అంటే వివిధ రంగాల మధ్య సామాజిక శ్రమ కేటాయింపు, ఏది ఎంత ఉత్పత్తి చేయాలి అనే వాటిని, సోషలిజం యొక్క మౌలిక ఆర్థిక నియమాన్నీ జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రణాళికాబద్ధ అభివృద్ధి నియమాన్నీ ప్రతిఫలించే, ప్రభుత్వ ప్రణాళిక నియంత్రిస్తుంది. ప్రభుత్వ ప్రణాళిక ప్రాథమికమైన నిర్ణయాత్మకమైన పాత్ర నిర్వహిస్తుంది. విలువ నియమం యింకా వుపయోగపడుతుంది. కానీ అది అప్రధానమైన, సహాయక పాత్రను నిర్వహిస్తుంది."52 (shanghai ......p.....120, 122)

ఇవీ సోషలిజం యొక్క వస్తుగత ఆర్థిక నియమాలు, సామాజిక క్రమాలలోనూ, సోషలిస్టు సమాజంలో పని చేయడంలోనూ (operation) వాటి మధ్య వుండే సంబంధం, వాటి కుండే సాపేక్షిక ప్రాముఖ్యత.

చివరిగా, సోషలిస్టు సమాజ అభివృద్ధి యొక్క వస్తుగత చారిత్రక ధోరణి ఏది ?

"మార్క్సిజం-లెనినిజం-మావోయిజం బోధించే సోషలిస్టు రాజకీయ అర్థశాస్త్ర సిద్ధాంతం, సోషలిస్టు ఉత్పత్తి సంబంధాలు రూపొందడానికి, అభివృద్ధి చెందడానికి సంబంధించిన చలన నియమాలను శాస్త్రీయంగా విశ్లేషిస్తుంది. సోషలిస్టు సమాజం కమ్యూనిస్టు సమాజంగా అభివృద్ధి చెందవలసిన చారిత్రక ఆవశ్యకతను కూడా అది వెల్లడి చేస్తుంది**.....**

**.....** సోషలిస్టు సమాజంలో, ఉత్పత్తి సాధనాలపైన ప్రజా యాజమాన్యం నెలకొల్పబడి వుంటుంది, శ్రామిక ప్రజలు సమాజానికీ, సంస్థలకూ యజమానులుగా మారుతారు, మార్క్సిజం సమాజానికి మార్గదర్శకత్వం వహించే ఆలోచనగా మారుతుంది. ఈ విషయంలో సోషలిజం, కమ్యూనిజానికి సంబంధించిన అంశాలను కలిగి వుంటుంది. అయితే, సోషలిస్టు సమాజం, కమ్యూనిస్టు సమాజపు తొలిదశ మాత్రమే**.....**

అన్నిరంగాలలోనూ, విప్లవం యొక్క అన్నిదశలలోనూ బూర్జువా వర్గంపైన నెరపే సార్వత్రిక నియంతృత్వాన్ని పరిరక్షించుకుంటూ బూర్జువా వర్గాన్ని పరిపూర్ణంగా ఓడించడమూ, వర్గాలన్నింటినీ వర్గ విబేధాలన్నింటినీ రద్దు చేయడమూ, వాటికి పునాదిగావుండే సకల ఉత్పత్తి సంబంధాలనూ రద్దు చేయడమూ, ఆ ఉత్పత్తి సంబంధాలకు సంబంధించిన సకల సామాజిక సంబంధాలనూ రద్దుచేయడమూ, ఆ సామాజిక సంబంధాల నుండి ఉత్పన్నమయ్యే సకల భావాలనూ విప్లవీకరించడమూ, సోషలిస్టు సమాజాన్ని ఉన్నతమైన,





మరింత పరిణతమైన కమ్యూనిస్టు సమాజం దిశగా తీసుకు పోవడమూ అనేది, సోషలిస్టు దశలోని కార్మిక వర్గపు చారిత్రక కర్తవ్యం. అందువలన, సోషలిస్టు సమాజం, కమ్యూనిస్టు సమాజానికి అవసరమైన సన్నాహాలతో కూడినదిగా వుంటుంది; ఇకపోతే కమ్యూనిస్టు సమాజం, సోషలిస్టు సమాజ అభివృద్ధి యొక్క వస్తుగత ధోరణిగా వుంటుంది."[53]

నిమిత్తమే పాలించే వుద్దేశంతోనే, బలప్రయోగంతో యితరుల అభీష్టాన్ని లొంగదీసుకునే సాధనాలైన సాయుధ సైనిక బలగాలూ జైళ్ళూ వంటి సాధనాలు . . . . ప్రాతినిధ్యం వహించేటటువంటి ఒక ప్రత్యేక బలప్రయోగ యంత్రాంగాన్నీ హింసాప్రయోగ యంత్రాంగాన్నీ క్రమపద్ధతిలోనూ శాశ్వతంగానూ తమ చేతులలో వుంచుకున్న వాళ్ళు."[69]

అందువలన ఏ రూపంలోని వర్గసమాజమైనాగానీ పాలకవర్గ నియంతృత్వమే. పెట్టుబడిదారులు ప్రజాస్వామ్యంగా చెప్పుకునేది నిజానికి "పార్లమెంటరీ రూపం ముసుగును ధరించిన బూర్జువావర్గ నియంతృత్వమే."[70] అందువలన, బూర్జువా హక్కుల పరిరక్షణ కోసం పనిచేసే బూర్జువా రాజ్య యంత్రాంగాన్ని, ఆ బూర్జువా హక్కులను రద్దు చేయడం కోసం వుపయోగించుకోవడానికి చేసే ప్రయత్నాలు విఫలంకాకతప్పదు.

ఈ అవగాహనపై ఆధారపడి లెనిన్ కార్మికవర్గ నియంతృత్వాన్ని గురించిన అవగాహనను మరింత అభివృద్ధి పరచాడు. కార్మికవర్గ నియంతృత్వం అన్నిటికన్న ఎక్కువగా కార్మికవర్గ విప్లవ సాధనమనేది ఆ అవగాహనకు ప్రారంభ స్థానం. "కార్మికవర్గ నియంతృత్వం లేకుండా సైతం విప్లవం బూర్జువావర్గాన్ని ఓడించగలుగుతుంది, దాని అధికారాన్ని కూలదోయగలుగుతుంది. కానీ విప్లవం, దాని అభివృద్ధిలోని ఒక ప్రత్యేక దశలో, తన మూలస్తంభంగా కార్మికవర్గ నియంతృత్వం రూపంలో ఒక ప్రత్యేక సాధనాన్నిఏర్పరచుకోకపోయినట్లయితే, అది బూర్జువావర్గ ప్రతిఘటనను అణచివేయజాలదు, తన విజయాన్ని నిలుపుకోజాలదు, అంతిమ విజయం దిశగా ముందుకు సాగజాలదు."[71] అందువలన, విప్లవం, విజయవంతమైన వెంటనే ఎదుర్కొనే మూడు ప్రధాన కర్తవ్యాలను పరిపూర్తి చేయాలంటే కార్మికవర్గ నియంతృత్వం ఆవశ్యకం. ఆ కర్తవ్యాలు: పాత పాలకవర్గాల ప్రతిఘటనను బద్దలుకొట్టడం, సోషలిస్టు నిర్మాణాన్ని ప్రారంభించడం, బహిర్గత, సామ్రాజ్యవాద శత్రువుకు వ్యతిరేకంగా విప్లవాన్ని సాయుధం చేయడం.

కార్మికవర్గ నియంతృత్వం గురించిన లెనినిస్టు అవగాహనలోని రెండవ ప్రాథమిక అంశం, బూర్జువావర్గంపైన కార్మికవర్గ పాలనగా నియంతృత్వం. దీని నుండి రెండు నిర్ధారణలు వస్తాయి:

ఒకటి, కార్మికవర్గ నియంతృత్వం కింద, ప్రజాస్వామ్యం కార్మికవర్గ ప్రజాస్వామ్యం, దోపిడీకి గురైన అధిక సంఖ్యాకుల ప్రజాస్వామ్యం. దోపిడీచేసే కొద్దిమంది హక్కులను ఆంక్షలకు గురిచేయడమూ, వారికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడడమూ దానికి ప్రాతిపదికగా వుంటుంది.

"రెండవ నిర్ధారణ: బూర్జువా సమాజమూ బూర్జువా ప్రజాస్వామ్యమూ శాంతియుతంగా అభివృద్ధి చెందడం ఫలితంగా కార్మికవర్గ నియంతృత్వం ఆవిర్భవించజాలదు; బూర్జువా రాజ్య యంత్రాంగాన్నీ, బూర్జువా సైన్యాన్నీ, బూర్జువా అధికార యంత్రాంగాన్నీ, బూర్జువా పోలీసునూ ధ్వంసం గావించడం ఫలితంగా మాత్రమే అది ఆవిర్భవించగలుగుతుంది."[72] "కార్మికవర్గం అప్పటికే సిద్ధంగా రాజ్య యంత్రాంగాన్ని వట్టిగా తన చేజిక్కించుకుని, తన ప్రయోజనాల కోసం దానిని వుపయోగించజాలదు,"[73] దానినది ధ్వంసం చేయాలి. అయితే,





సామాజిక ఘటనల పరంపర నుండి ఆవశ్యకంగా పుట్టుకొచ్చాయో వాటిని పరిశీలించి, ఆ ఘర్షణను అంతంచేసే సాధనాలను ఆర్థిక పరిస్థితులను కనుగొనడమే దాని కర్తవ్యమయ్యింది."59 సోషలిజం ఒక విజ్ఞానశాస్త్రంగా మారింది.

## *ఒక దేశంలో సోషలిజం*

ఎంగెల్స్, తన 'కమ్యూనిజం మూలసూత్రాలు'లో, ఒక దేశంలో సోషలిజం సాధ్యమేనా అనే ప్రశ్నకు యిలా సమాధానం చెప్పాడు:

"కాదు. ప్రపంచ మార్కెట్టును సృష్టించడం ద్వారా భారీ పరిశ్రమ ప్రపంచ ప్రజలందరిని ఎంతగా అనుసంధానించిందంటే, ప్రతి దేశంలోని ప్రజలు, ప్రత్యేకించి నాగరిక దేశాలలోని ప్రజలు మరో దేశంలోని ప్రజలకు ఏం జరుగుతున్నదనే దానిపైన ఆధారపడి వున్నారు. పైగా, నాగరిక దేశాలన్నింటిలోనూ బూర్జువావర్గం, కార్మికవర్గం సమాజంలోని రెండు నిర్ణయాత్మక వర్గాలుగా మారి, వాటి మధ్య పోరాటమే నేడు ప్రధానమైన పోరాటంగా మారేవిధంగా, భారీపరిశ్రమ ఆ దేశాలలోని సామాజికాభివృద్ధిని సమం చేసింది. అందువలన కమ్యూనిస్టు విప్లవం జాతీయమైనదిగా మాత్రమే వుండదు; అది నాగరిక దేశాలన్నింటిలోనూ – కనీసం ఇంగ్లండు, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీలలో ఒకేసారిగా జరిగే విప్లవంగా వుంటుంది. ఈ దేశాలలో ప్రతి ఒక్కదానిలోనూ, ఆ దేశంలో మరింత ఎక్కువగా అభివృద్ధి చెందిన పరిశ్రమా, మరింత ఎక్కువ సంపదా, మరింత ఎక్కువ గణనీయమైన ఉత్పత్తి శక్తుల సముదాయమూ వున్నాయా లేదా అనే దానినిబట్టి, అక్కడ విప్లవం మరింత వేగంగా లేదా మరింత మెల్లగా అభివృద్ధి చెందుతుంది."[60]

మార్క్స్, ఎంగెల్స్‌ల యీ అవగాహన తరువాతి కాలంలో కొంత మారింది. అప్పుడు వారు, ఒకటి లేదా కొన్ని దేశాలలో విప్లవం ముందుగా విజయం సాధించే అవకాశాన్ని గురించీ, 'విజయం సాధించిన కార్మికవర్గం' యితర దేశాలలోని బూర్జువావర్గానికి వ్యతిరేకంగా 'ఆత్మరక్షణా యుద్ధాలు'[61] సాగించవలసిన ఆవశ్యకత గురించి సైతమూ ప్రస్తావించారు. అయితే, ఒక దేశంలో విప్లవం సాధ్యం కాదనేదే వారి సాధారణ అభిప్రాయం. సామ్రాజ్యవాద దశలోని నూతన పరిస్థితులలో, లెనిన్ మొట్టమొదటిసారిగా ఆ అవగాహనను స్పష్టంగా తిరిగి మదింపు చేసాడు. "భిన్న దేశాలలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి అత్యంత అసమానంగా సాగుతుంది. సరుకుల ఉత్పత్తి పరిస్థితులలో అది మరొక విధంగా వుండజాలదు. దీనినిబట్టి సోషలిజం ఒకేసారిగా అన్ని దేశాలలోనూ విజయం సాధించజాలదని తిరుగులేని విధంగా నిర్ధారించవచ్చు. అది ముందుగా ఒకటి లేదా కొన్ని దేశాలలో విజయాన్ని సాధిస్తుంది, కాగా, మిగతావి యింకా కొంతకాలంపాటు బూర్జువా లేదా బూర్జువా పూర్వదేశాలుగా వుంటాయి."[62]

ఈ లెనినిస్టు అవగాహన సారాంశాన్ని స్టాలిన్ యిలా చెప్పాడు: "బూర్జువావర్గంపైన విజయం సాధించడానికి అభివృద్ధి చెందిన దేశాలు అన్నింటిలోని లేదా చాలా దేశాలలోని కార్మికవర్గం కలసికట్టుగా రంగంలోకి దిగడం అవసరమన్న ప్రమేయంపైన ఆధారపడి మునుపు ఒక దేశంలో విప్లవ విజయం అసాధ్యమని భావించబడేది. కానీ యీ వైఖరి యిక

యిప్పుడు ఎంతమాత్రమూ వాస్తవాలకు అనుగుణమైనది కాదు. ఇప్పుడు మనం ఒక దేశంలో విప్లవ విజయం సంభవమని తప్పక గుర్తించి సాగాలి. ఎందువలనంటే, సామ్రాజ్యవాద పరిస్తితులలో వివిధ పెట్టుబడిదారీ దేశాల అభివృద్ధి స్వభావం అసమానమైనదిగానూ, అడపాదడపా సంభవించే స్వభావం కలిగినదిగానూ వుంది, సామ్రాజ్యవాదంలోని అంతర్గత వైరుద్యాలు విపత్కరంగా అభివృద్ధి చెంది అనివార్యమైన యుద్ధాలకు, ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ విప్లవోద్యం వృద్ధికీ దారితీస్తున్నాయి – యివన్నీ విడి విడి దేశాలలో కార్మికవర్గ విజయాన్ని సంభవం చేయడం మాత్రమే కాదు, అనివార్యం కూడా చేస్తున్నాయి. . . . .

"విజయం సాదించిన దేశంలోని కార్మికవర్గం, తన అధికారాన్ని సంఘటితపరచుకుని, రైతాంగాన్ని తన అడుగుజాడల్లో నడిపించిన తరువాత సోషలిస్టు సమాజాన్ని నిర్మించగలుగుతుంది, నిర్మించి తీరాలి."[63]

ఈ విధంగా కార్మికవర్గం, ఒక దేశంలో విప్లవం చేయడమూ, సంఘటితపరచుకోవడమూ, సోషలిజాన్ని నిర్మించడమూ సంభవమని నొక్కి చెప్పబడింది. అయితే, "అలా అని ఆ విధంగా సోషలిజం పూర్తి అంతిమ విజయాన్ని సాధిస్తుందని అర్ధమా, అంటే ఒకే ఒక్క దేశపు బలగాలతోనే అది అంతిమంగా సోషలిజాన్ని సంఘటితం చేసుకోగలుగుతుందనీ, విదేశీ జోక్యానికి వ్యతిరేకంగా పూర్తి హామీనివ్వగలుగుతుందనీ, తత్పర్యవసానంగా పునరుద్ధరణకు [పెట్టుబడిదారీ-అను] వ్యతిరేకంగా కూడా పూర్తి హామీని యివ్వగలుగుతుందనీ అర్ధమా ? లేదు. అలా అని అర్ధం కాదు. అందుకు కనీసం పలు దేశాలలో విప్లవం విజయంవంతం కావడం అవసరం."[63]

పైగా, సామ్రాజ్యవాద యుగంలో విప్లవం మొదటగా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలలో బద్దలుకానవసరం లేదని అంచనా వేయబడింది:

"సామ్రాజ్యవాద సంఘటన అనే గొలుసులో ఎక్కడ లింకులు బలహీనంగా వుంటాయో అక్కడే అది బద్దలైపోతుంది; అన్ని సందర్భాలలోనూ, పెట్టుబడిదారీ విధానం మరింత ఎక్కువగా అభివృద్ధి చెందిన చోటనే, యింత యింత శాతాల్లో కార్మికులూ, యింత యింత శాతాల్లో రైతులూ, వగైరా వున్నచోటనే అది బద్దలు కానవసరంలేదు."[64] వాస్తవంగా జరిగిన చారిత్రక క్రమం యిదే. ప్రపంచంలో సాపేక్షికంగా ఎక్కువగా వెనుకబడిన దేశాలు కొన్నింట్లో కార్మికవర్గం విజయాన్ని సాధించింది. సోషలిస్టు నిర్మాణ సూత్రాలు ఆచరణ నుండి రూపొందించబడినది కూడా ఆ దేశాలలోనే.

## 2. సోషలిస్టు రాజ్యం

### *కార్మికవర్గ నియంతృత్వం*

తన సొంత రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని పాలకవర్గంగా సంఘటితపడిన కార్మికవర్గం గురించిన భావన 'కమ్యూనిస్టు ప్రణాళిక' కాలం నాటికే యివ్వబడింది. మార్క్స్,





ఎంగెల్స్‌లు అప్పట్లో యిలా చెప్పారు:

". . . . . కార్మికవర్గాన్ని పాలకవర్గం స్థితికి తీసుకురావడమూ, ప్రజాస్వామ్య యుద్ధాన్ని గెలవడమూ అనేదే కార్మికవర్గ విప్లవంలోని మొదటి అడుగు.

"కార్మికవర్గం, బూర్జువావర్గం నుండి దఫదఫాలుగా (by degrees) పెట్టుబడినంతటినీ స్వాధీనం చేసుకోవడం కోసమూ, ఉత్పత్తి సాధనాలన్నింటినీ రాజ్యం చేతుల్లో, అంటే పాలకవర్గంగా సంఘటితమైన కార్మికవర్గం చేతుల్లో కేంద్రీకరింపజేయడం కోసమూ, సాధ్యమైనంత త్వరితగతిని మొత్తం ఉత్పత్తి శక్తులను పెంపొందింపజేయడం కోసమూ తన రాజకీయ ఆధిక్యతను వుపయోగిస్తుంది."[65]

1848-50 నాటి ఫ్రాన్స్‌లోని వర్గపోరాటాలను విశ్లేషిస్తూ మార్క్స్, కార్మికవర్గ రాజ్యపు అంతస్సారం కార్మికవర్గ నియంతృత్వమేనని స్పష్టం చేసాడు. 'గోథా కార్యక్రమ విమర్శ'లో ఆయన యిలా నొక్కి చెప్పాడు: "పెట్టుబడిదారీ విధానానికీ, కమ్యూనిస్టు సమాజానికీ మధ్య ఒకటి మరొకటిగా మారే విప్లవకర పరివర్తనాదశ (పీరియడ్) వుంటుంది. తదనుగుణంగానే ఒక రాజకీయ పరివర్తనాదశ కూడా వుంటుంది; ఆ దశలోని రాజ్యం కార్మికవర్గ విప్లవకర నియంతృత్వంగా తప్ప మరొకటిగా వుండజాలదు."[66] మార్క్స్, తన వర్గపోరాట సిద్ధాంతంలోని ఒక ముఖ్యమైన అంశమూ, దానిని వర్గాలూ వర్గపోరాటం గురించిన బూర్జువా పండితుల అవగాహన నుండి వేరుచేసి చూసేదీ కార్మికవర్గ నియంతృత్వమేనని పేర్కొన్నాడు(శాస్త్రీయ సోషలిజం గురించి ముందువున్న సెక్షన్లో మార్క్స్ కొటేషన్ వుంది).

మార్క్స్ యిచ్చిన యీ అవగాహన ప్రాతిపదికగా లెనిన్ మార్క్సిస్టు అంటే ఎవరో నిర్వచించాడు. సుప్రసిద్ధమైన ఆనిర్వచనం యిది: "వర్గపోరాటాన్ని మాత్రమే గుర్తించేవాళ్ళు యింకా మార్క్సిస్టులు కారు; వాళ్ళు యింకా బూర్జువా ఆలోచన, బూర్జువా రాజకీయాల హద్దుల లోపలే ఉన్నారనవచ్చు. మార్క్సిజాన్ని వర్గపోరాట సిద్ధాంతానికి పరిమితం చేయడమంటే, మార్క్సిజాన్ని కుచింపజేయడమూ, వక్రీకరించడమూ, బూర్జువావర్గానికి అంగీకారయోగ్యమైనదిగా కుదించడమూ అవుతుంది. వర్గపోరాటపు గుర్తింపును కార్మికవర్గ నియంతృత్వపు గుర్తింపుదాకా విస్తృతపరచేవాడే మార్క్సిస్టు. ఇదే మార్క్సిస్టుకూ, మామూలు పెటీ (అలాగే బడా) బూర్జువాకూ మధ్య గల అత్యంత ప్రగాఢమైన భేదం. నిజమైన మార్క్సిస్టు అవగాహననూ, మార్క్సిజాన్ని నిజంగానే గుర్తించడాన్నీ పరీక్షించవలసింది యీ గీటురాయిమీదనే."[67]

మార్క్సిస్టు అంటే ఎవరో చెప్పే యీ నిర్వచనం మౌలికంగా రాజ్యం గురించిన మార్క్సిస్టు అవగాహన నుండి మొదలౌతుంది:

"మార్క్స్ దృష్టిలో, రాజ్యం వర్గపాలనా సాధనం, ఒక వర్గం మరొక వర్గంపైన అణచివేత సాగించే సాధనం."[68]

అది ఒక "క్రమపద్ధతిలో బలాన్ని ప్రయోగించడానికీ బలప్రయోగంతో ప్రజలను లొంగదీసుకోవడానికీ వుపయోగపడే ఒక ప్రత్యేక యంత్రాంగం. . . . . ఇతరులను పాలించడం కోసమై వేర్పాటుపడిన ప్రత్యేక వర్గపు (category) మనుషులు- పాలించే

(డి) పరిశ్రమలను సాధ్యమైనంత ఎక్కువగా అభివృద్ధి చేయాలి. సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను స్వాధీనపరచుకోరాదు పైపెచ్చు వాటికి మొదటిరకపు ట్రాక్టర్లు తదితర యంత్రాలను విరివిగా సరఫరా చేయాలి; వాటిని భారీ ఉత్పత్తికి సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానపు పునాదిపైన నిలపాలి;

(ఇ) పట్టణాలకు గ్రామసీమలకు మధ్య, పరిశ్రమలకు వ్యవసాయానికి మధ్య ఆర్థికపరమైన అనుబంధానికి హామిని కల్పించేందుకుగానూ సరుకుల ఉత్పత్తిని (కొనుగోలు అమ్మకాల ద్వారా జరిగే మారకాన్ని) కొంతకాలం అట్టిపెట్టాలి. ఎందువల్లనంటే, పట్టణాలతో ఆర్థిక సంబంధానికి సంబంధించి, రైతులకు ఆమోదయోగ్యమైన రూపం యిది ఒక్కటే. సోవియట్ వ్యాపారం - ప్రభుత్వ, సహకార సంఘాల, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు పూర్తిగాఅభివృద్ధి చేయబడాలి. అన్ని రకాల పెట్టుబడిదారులను వ్యాపార కార్యకలాపాల నుండి తొలగించాలి.

లెనిన్ రూపొందించిన యీ అభివృద్ధి మార్గం పూర్తిగా సరియైనదని మన దేశపు సోషలిస్టు నిర్మాణ చరిత్ర రుజువు చేసింది."[79]

రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవడం, 'దోచుకునే వారిని దోచుకోవడం' అనే రెండు చర్యలూ మొదటి కొద్ది నెలలలోనే పూర్తయ్యాయి. అయినప్పటికీ, మొట్టమొదటి కార్మికవర్గ రాజ్యం అన్నివైపుల నుండీ శత్రు దాడికి గురైన అత్యంత క్లిష్ట పరిస్థితులవలన వెంటనే సోషలిస్టు నిర్మాణ క్రమాన్ని చేపట్టడం కుదర్లేదు. అంతర్యుద్ధ కాలంలో, 1920 వరకూ అది 'యుద్ధకాల కమ్యూనిజం' అనే అత్యవసర చర్యలతో కూడిన క్రమంగుండా సాగవలసి వచ్చింది. అంతర్యుద్ధంలో విజయం సాధించిన తరువాత ఆర్థిక పునరుద్ధరణ దశ (పీరియడ్) వచ్చింది. ఈ దశలో నూతన ఆర్థిక విధానం (ఎన్.ఇ.పి.) కింద కొన్ని సెక్షన్లకు రాయితీలను (consession) యివ్వలసి వచ్చింది. అందువలన విప్లవం నుండి 1925 వరకూ గల యీ దశ ప్రధానంగా సంఘటితపరచుకునే కృషినీ, సన్నాహాలు జరిగే కృషినీ చేపట్టిన దశ.

"1917 అక్టోబర్లో కార్మికవర్గం పెట్టుబడిదారీ వర్గాన్ని రాజకీయంగా ఓడించింది. అప్పటినుండీ సోవియట్ అధికారం, పెట్టుబడిదారీ విధానపు ఆర్థిక శక్తిని ధ్వంసం చేయడం కోసమూ, సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి పరిస్థితులను సృష్టించడం కోసమూ సకల చర్యలనూ చేపడుతున్నది. ఆ చర్యలు యివి: పెట్టుబడిదారులను భూస్వాములను దోచుకోవడం; భూములను, ఫాక్టరీలను, మిల్లులను, రైల్వేలను, బాంకులను ప్రజా (పబ్లిక్) ఆస్తులుగా మార్చడం; నూతన ఆర్థిక విధానాన్ని చేపట్టడం; ప్రభుత్వ యాజమాన్యంలో సోషలిస్టు పారిశ్రామిక రంగాన్ని నిర్మించడం; లెనిన్ సహకార ప్రణాళికను అమలుపరచడం. ఇప్పుడిక, దేశ వ్యాప్తంగా ఒక నూతనమైన సోషలిస్టు ఆర్థిక వ్యవస్థను నిర్మించడం, తద్వారా పెట్టుబడిదారీ విధానాన్ని ఆర్థికంగా కూడా నాశనం చేయడం అనేదే ప్రధాన కర్తవ్యం."[80]

**సోషలిస్టు పారిశ్రామికీకరణ :** ఆ సమయంలో సోవియట్ యూనియన్ సాపేక్షికంగా వెనుకబడిన వ్యవసాయక దేశంగా వుండేది. మొత్తం ఉత్పత్తిలో మూడింట రెండు వంతులు





"బలప్రయోగంతో బూర్జువా రాజ్యయంత్రాంగాన్ని ధ్వంసం చేసి, దాని స్థానంలో ఒక కొత్త రాజ్య యంత్రాంగాన్ని ప్రవేశపెట్టకుండా కార్మికవర్గ విప్లవం విజయవంతం కావడం అసాధ్యం"[74] అని పదే పదే హెచ్చరించాడు లెనిన్.

కార్మికవర్గ నియంతృత్వ రాజ్యపు రూపంగా సోవియట్ అధికారం అనేది, కార్మికవర్గ నియంతృత్వానికి సంబంధించిన లెనినిస్టు అవగాహనలోని మూడవ ప్రాథమిక అంశం. కార్మికవర్గ రాజ్యపు రూపం అనే సమస్యను మార్క్స్ కూడా చర్చించాడు. ఆయన పారిస్ కమ్యూన్ లక్షణాలను యిలా విశ్లేషించాడు: అది ప్రత్యేకమైన జీతాలుగానీ లేదా విశేషమైన హక్కులుగానీ లేనటువంటి ప్రజాస్వామికంగా ఎన్నుకోబడిన అంగం, ఒక పార్లమెంటరీ సంస్థగా పనిచేసేదిగా గాక, ఒకేసమయంలో పాలనాసంస్థగానూ, శాసన సంస్థగానూ కూడా పనిచేసేది. అయితే లెనిన్, 1905 రష్యన్ విప్లవంలో మొట్టమొదటిసారిగా ముందుకొచ్చిన సోవియట్ రూపాన్ని స్వీకరించడం ద్వారా యీ సమస్యకు సమాధానం చెప్పాడు. సోవియట్లు - కార్మికుల, రైతుల, సైనికుల ప్రజాసంఘాలన్నింటినీ ఆవరించినవి మాత్రమేకాదు, ప్రజారాశుల అత్యంత శక్తివంతమైన విప్లవ పోరాట సాధనాలు. అవన్నీ కలసి ఒక రాజ్య సంస్థగా ఏర్పడడం ద్వారా సోవియట్ అధికారం ఏర్పడుతుంది. కార్మికవర్గం పీడిత ప్రజాబాహుళ్యంలోని యితర సెక్షన్లకు నాయకత్వం వహించడం, సాయుధ బలగాలను బూర్జువార్గ నియంత్రణ నుండి విముక్తం చేయడం, బూర్జువా రాజ్య యంత్రాంగాన్ని ధ్వంసం చేయగలిగిన రాజ్య నిర్మాణాన్ని ఏర్పాటుచేయడం అనే కార్మికవర్గ కర్తవ్యాన్ని యీ సోవియట్ అధికారపు నిర్మాణం సానుకూలంగావించింది. దీనికితోడు, సోవియట్ రూపంలోని కార్మికవర్గ రాజ్యాధికారానికి పారిస్ కమ్యూన్‌కు సంబంధించిన పాజిటివ్ అంశాలన్నీ వున్నాయి కూడా. అందువలన "పారిస్ కమ్యూన్ యీ రూపానికి పిండం; సోవియట్ అధికారం దాని అభివృద్ధి, దాని ఉన్నత దశ(culmination)."[75]

## ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వం

రాజ్యం, కార్మికవర్గ నియంతృత్వాల గురించిన మార్క్సిస్టు-లెనినిస్టు అవగాహనపై ఆధారపడి మావో, వలస దేశాల విప్లవాలలోని రాజ్యం రూపానికి సంబంధించిన సిద్ధాంతాన్ని విశదీకరించాడు. నూతన ప్రజాస్వామికం సిద్ధాంతం ప్రాతిపదికపైన ఆయన నూతన ప్రజాస్వామిక రిపబ్లిక్ అన్న అవగాహనను రూపొందించాడు.

"ఈ నూతన ప్రజాస్వామిక రిపబ్లిక్ యూరప్ అమెరికాలలో బూర్జువాజీ నియంతృత్వం కింద వుండే పాత పెట్టుబడిదారీ రిపబ్లిక్ కంటే భిన్నమైనది. ఆ యూరోపియన్, అమెరికన్ ప్రజాస్వామికం పాతది. ఇప్పటికే కాలం చెల్లిపోయినది. ఇంకొకవంక అది, ప్రస్తుతం సోవియట్ రష్యాలో కార్మికవర్గ నియంతృత్వం కింద యిప్పటికే విజయవంతంగా అమలవుతూ, ముందు ముందు పెట్టుబడిదారీ దేశాలన్నిటా నెలకొల్పబడేదీ, పారిశ్రామికంగా ముందంజవేసిన అన్ని దేశాలలోనూ రాజ్యము, ప్రభుత్వ యంత్రాంగాలలో నిస్సందేహంగా ప్రధాన రూపంగా తయారుకాబోయేదీ అయిన సోవియట్ తరహా సోషలిస్టు రిపబ్లిక్ నుండి కూడా భిన్నమైనది. అయితే ఒక చారిత్రక దశకంతటికీ వలస, అర్థవలస దేశాలలోని విప్లవానికి యీ సోవియట్

రూపం తగినది కాదు. కనుక యీ కాలంలో వలస, అర్ధవలస దేశాల విప్లవాలలో పై రెండూకాక యింకొక మూడవ తరహా రాజ్య రూపాన్ని అంటే నూతన ప్రజాస్వామిక రిపబ్లిక్‌ను చేపట్టడం తప్పనిసరి. ఈ రూపం ఒక చారిత్రక కాలానికి మాత్రమే అనుగుణంగా వుంటుంది. కనుక తాత్కాలికమైనదే; అయినప్పటికీ యిది తప్పనిసరిగా అవలంభించవలసినదీ తప్పించుకోజాలనిదీనూ.

"ఆ విధంగా, ప్రపంచంలోని అసంఖ్యాకమైన రాజ్య యంత్రాంగాలను వాటి రాజకీయ అధికారం యొక్క వర్గస్వభావాన్నిబట్టి మౌలికమైన మూడు రకాలుగా వర్గీకరించవచ్చు: (1) బూర్జువా నియంతృత్వం కింద రిపబ్లిక్‌లు, (2) కార్మికవర్గ నియంతృత్వం కింద రిపబ్లిక్‌లు, (3) వివిధ విప్లవకర వర్గాల సంయుక్త నియంతృత్వం కింద రిపబ్లిక్‌లు."[76]

మూడవ తరహా రాజ్యం చివరికి ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వం రూపంలో ఏర్పడింది. చైనా విప్లవం విజయం సాధించిన సందర్భంలో మావో ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వపు అంతస్సారాన్ని కింది విధంగా వివరించాడు: "ప్రజలంటే ఎవరు? చైనాలోని ప్రస్తుత దశలో, ప్రజలంటే, కార్మికవర్గం, రైతాంగం, పట్టణ పెటీ బూర్జువాజీ, జాతీయ బూర్జువాజీలు. కార్మికవర్గం, కమ్యూనిస్టు పార్టీల నాయకత్వం కింద నడిచే యీ వర్గాలు, తమ సొంత రాజ్యాన్ని ఏర్పరచుకోవడానికీ, తమ సొంత ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికీ సమైక్యమవుతాయి సామ్రాజ్యవాదుల కావలికుక్కలైన భూస్వామ్యవర్గం, నిరంకుశాధికార పెట్టుబడిదారీలపైనా, ఆ వర్గాల ప్రతినిధులైన కొమింటాంగ్ అభివృద్ధి నిరోధకులు, వారి తాబేదారులపైనా కూడా ఆ ప్రజలు తమ నియంతృత్వాన్ని గట్టిగా అమలు చేస్తారు, వారిని అణచివేస్తారు, మాటల్లోగానీ, చేతల్లోగానీ చిత్తం వచ్చిన రీతిలో ప్రవర్తించకుండా కేవలం సజావుగా నడచుకోడానికి మాత్రమే వారికి అనుమతి వుంటుంది. వారు చిత్తం వచ్చినట్లు మాట్లాడినా, పనిచేసినా, వారిని వెంటనే నిలవేసి, శిక్షించటం జరుగుతుంది. ప్రజా శ్రేణుల్లో ప్రజాస్వామికం అమలు చేయబడుతుంది. వాక్, సభా, సమావేశ స్వేచ్ఛలు, మొదలైన హక్కులన్నీ ప్రజలకు వుంటాయి. కేవలం ప్రజలకు మాత్రమే ఓటు హక్కు వుంటుంది. అభివృద్ధి నిరోధకులకు ఆ హక్కు వుండదు. అంటే, ప్రజలకు ప్రజాస్వామికం, అభివృద్ధి నిరోధకులపై నియంతృత్వం, యీ రెండు అంశాల సమ్మేళనమే ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వం అంటే."[77]

ప్రజలలోని వివిధ వర్గాల మధ్య సంబంధాలను గురించి మావో కింది విధంగా విశదీకరించాడు: "కార్మిక-కర్షక మైత్రి ప్రాతిపదికగా కార్మికవర్గ నాయకత్వంలో వున్న ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వానికి, యావత్ కార్మికవర్గాన్ని యావత్ రైతాంగాన్ని, విప్లవ మేధావులలో విస్తృత జనాభాను మన పార్టీ చైతన్య పూరితంగా ఐక్యం చేయడమన్నది అవసరమవుతుంది. ఈ నియంతృత్వానికి నాయకత్వ శక్తులూ మౌలిక శక్తులూ యివే. ఈ ఐక్యత లేకుండా నియంతృత్వం సుసంఘటితం చేయబడజాలదు. మనతో సహకరించగల పట్టణ పెటీ బూర్జువాజీ, మరియూ జాతీయ బూర్జువాజీలకు చెందిన ప్రతినిధులలోనూ, వారికి చెందిన మేధావులలోనూ ఎంతమందితో సాధ్యమైతే అంతమందితోనూ, రాజకీయ బృందాలతోనూ మన పార్టీ ఐక్యం కావడం కూడా అవసరం. తద్వారా విప్లవ కాలంలో,





మనం విప్లవ ప్రతీఘాతుక శక్తులను ఏకాకులను చేసి చైనాలోని విప్లవ ప్రతీఘాతుక, సామ్రాజ్యవాద శక్తులను రెంటినీ పూర్తిగా కూలదోయగలుగుతాం; విప్లవ విజయం తర్వాత మనం త్వరితంగా ఉత్పత్తిని పునరుద్ధరించి అభివృద్ధి చేయగలుగుతాం, విదేశీ సామ్రాజ్యవాదంతో తలపడగలుగుతాం, చైనాను వ్యావసాయక స్థితినుండి, ఒక పారిశ్రామిక దేశంగా నిలకడగా రూపాంతరం చెందించి ఒక మహత్తర సోషలిస్టు దేశంగా నిర్మించగలుగుతాం."[78]

## 3. సోషలిస్టు నిర్మాణం

### *రష్యా అనుభవం*

అక్టోబర్ విప్లవ కాలంలో సోషలిస్టు నిర్మాణానికి సంబంధించి రెండు రకాలైన కుహనా మార్క్సిస్టు అభిప్రాయాలుండేవి:

వాటిలో ఒకటి, మెన్షివిక్కులు తదితరులకు ప్రాతినిధ్యం వహించినది. ఆ అభిప్రాయం ప్రకారం, పెట్టుబడిదారీ విధానం తగినంతగా అభివృద్ధి చెందనందువలనా, ఉత్పత్తి, సాధనాలు ప్రత్యేకించి వ్యవసాయరంగంలో కేంద్రీకృతం కానందువలనా కార్మికవర్గం రాజ్యాధికారం హస్తగతం చేసుకోరాదు; పెట్టుబడిదారీ విధానం, సకల ఉత్పత్తి సాధనాలనూ ఒకేసారిగా సామాజికీకరణం చెందించడానికి పరిస్థితులను సృష్టించేంతవరకూ వేచివుండాలి..

ఇక రెండవది "వామపక్ష" కమ్యూనిస్టులు తదితరులకు ప్రాతినిధ్యం వహించినది. ఆ అభిప్రాయం ప్రకారం, రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవాలి. ఆ వెంటనే సకల ఉత్పత్తి సాధనాలనూ – చిన్న, మధ్యతరహా ఉత్పత్తిదారుల ఉత్పత్తి సాధనాలను స్వాధీనం చేసేసుకోవడం ద్వారానైనా సరే – సమాజికీకరణం చెందించాలి.

ఈ రెండు ధోరణులకు వ్యతిరేకంగా జరిపిన పోరాట క్రమంలో, లెనిన్ సోషలిస్టు నిర్మాణానికి సరియైన పంథాను రూపొందించాడు. 1952లో స్టాలిన్ దానిని యిలా క్రోడీకరించి చెప్పాడు:

"లెనిన్ జవాబును యీ కిందివిధంగా సంక్షిప్తంగా క్రోడీకరించవచ్చు:

(ఎ) అధికారం స్వీకరించడానికి అనువైన పరిస్థితులు వస్తే వాటిని జారవిడువగూడదు, పెట్టుబడిదారీ విధానం లక్షలాదిమంది చిన్న, మధ్యతరగతి వ్యక్తిగత ఉత్పత్తిదారులను నాశనం చేసేవరకు వేచిచూడకుండానే కార్మికవర్గం అధికారం స్వీకరించాలి;

(బి) పారిశ్రామికరంగంలోని ఉత్పత్తి సాధనాలను స్వాధీనం చేసుకుని ప్రజల (పబ్లిక్) ఆస్తిగా మార్చివేయాలి;

(సి) చిన్న, మధ్యతరహా వ్యక్తిగత ఉత్పత్తిదారులకు సంబంధించి, వారిని క్రమక్రమంగా ఉత్పత్తిదారుల సహకార సంఘాలలో, అంటే, పెద్ద పెద్ద వ్యవసాయ సంస్థలలోనూ సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలోనూ ఐక్యం చేయాలి;

ఒకటి, ముందుగా, . . . . . ఉత్పత్తి సాధనాల ఉత్పత్తి సాపేక్షికంగా అధిక రేటుతో విస్తరిస్తుండగా సకల సామాజిక ఉత్పత్తి నిరంతరాయంగా విస్తరించడం అవసరం. ఉత్పత్తి సాధనాల ఉత్పత్తి సాపేక్షికంగా అధిక రేటులో విస్తరించడమనేది, అది తన సొంత కర్మాగారాలకూ, జాతీయ ఆర్థిక వ్యవస్థలోని యితర శాఖలన్నింటికీ యంత్రసామగ్రిని సమకూర్చవలసి వుండడం వలన మాత్రమే కాదు; అలా అది అధిక రేటుతో విస్తరించక పోయినట్లయితే, విస్తృత స్థాయిలో పునరుత్పత్తిని సాగించడం పూర్తిగా అసాధ్యమవుతుంది.

రెండు, సమిష్టి క్షేత్రాలకూ, తత్ఫలితంగా మొత్తంగా సమాజమంతటికీ మేలుకలిగే విధంగా, సమిష్టి వ్యవసాయ క్షేత్రాల ఆస్థిని క్రమక్రమంగా సాగే పరివర్తన ద్వారా ప్రజా ఆస్థిగా స్థాయికి తీసుకుపోవడం; క్రమక్రమంగాసాగే పరివర్తన ద్వారా సరుకుల చెలామణీ వ్యవస్థ స్థానంలో, సామాజ ప్రయోజనాలకోసమై సామాజిక ఉత్పత్తి యొక్క కేంద్ర ప్రభుత్వం లేదా మరేదైనా సామాజిక-ఆర్థిక కేంద్రం మొత్తం ఉత్పాదితాన్ని నియంత్రించగలిగే ఉత్పాదితాల మారకం (product-exchange) వ్యవస్థను ప్రవేశపెట్టడం అవసరం. . . ..

మూడు, సమాజ సభ్యులందరి శారీరక మానసిక శక్తిసామర్థ్యాలు సర్వతోముఖంగా అభివృద్ధి చెందడాన్ని ఖాయపరిచే విధంగా సమాజం సాంస్కృతికంగా పురోగమించడానికి హామీని కల్పించడం అవసరం. సమాజ సభ్యులను సామాజికాభివృద్ధిలో చురుకైన కర్తలుగా పాల్గొనగలిగేటట్టు చేయడానికి తగిన విద్యను పొందగలిగే స్థితిలో వారు వుండేట్టుగానూ, అమలులో వున్న శ్రమ విభజన కారణంగా ఏదో ఒక వృత్తికి జీవితాంతం కట్టివేయబడకుండా వారు తమ వృత్తులను స్వేచ్ఛగా ఎంచుకునే స్థితిలో వుండేటట్టుగానూ ఆ సాంస్కృతిక పురోగతి సాగాలి. . . . .

"కమ్యూనిజానికి పరివర్తనకు అవసరమయ్యే మౌలిక షరతులు యివి."[88]

**రష్యా అనుభవంలోని పొరపాట్లు :** సోషలిస్టు నిర్మాణంలోని రష్యా అనుభవం అంతర్జాతీయ కార్మికవర్గానికి సంబంధించి, ప్రత్యేకించి కార్మికవర్గం రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకున్న దేశాలలోని కార్మికవర్గానికి సంబంధించి కేంద్ర ప్రాముఖ్యతగలిగినది. మావో, రష్యా అనుభవాన్ని విశ్లేషించి, ఆచరణలోనూ, స్టాలిన్ సూత్రీకరణలలోనూ దొర్లిన పొరపాట్లను ఎత్తి చూపాడు.

మావో, దిగువ చెప్పిన వాటిని రష్యా అనుభవంలోని ప్రధానమైన పొరపాట్లుగా పేర్కొన్నాడు:

1) ఉత్పత్తి సంబంధాలకూ ఉత్పత్తి శక్తులకూ మధ్య వైరుధ్యానికి తగినంత ప్రాముఖ్యతను యివ్వక పోవడం. "సోషలిస్టు సమాజపు ఉత్పత్తి సంబంధాలు ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి పూర్తిగా అనుగుణ్యంగా వున్నాయని స్టాలిన్ అన్నారు. ఆయన వైరుధ్యాలను తోసిపుచ్చాడు"[89] అని మావో తెలియజేసాడు. అయితే స్టాలిన్ చనిపోవడానికి ముందు యీ పొరపాటును సరిదిద్దుకున్నాడు. అయినప్పటికీ యీ పొరపాటు దీర్ఘకాలంపాటూ రెండు రకాల యాజమాన్యాలు సహజీవనం సాగించడంలో వ్యక్తమైంది. అందువలన మావో, "ప్రజలందరి యాజమాన్యం, సమిష్టి సంస్థల యాజమాన్యంతో మరీ





వ్యవసాయరంగం ఉత్పత్తి కాగా, పారిశ్రామికరంగం ఉత్పత్తి కేవలం మూడింట ఒకవంతు మాత్రమే వుండేది. పైగా మొదటి సోషలిస్టు దేశం కావడం వలన సామ్రాజ్యవాదం నుండి ఆర్థికంగా స్వతంత్రంగా వుండడమనేది కేంద్ర ప్రాముఖ్యత గలిగిన విషయంగా వుండేది. అందువలన సోషలిస్టు నిర్మాణ మార్గం, సోషలిస్టు పారిశ్రామికీకరణపైన కేంద్రీకరించినదిగా వుండవలసి వచ్చింది. స్టాలిన్ మాటలలో చెప్పాలంటే, "వ్యావసాయక దేశంగా వున్న మన దేశాన్ని, స్వయం శక్తితో తనకు అవసరమైన యంత్రాలను తానే ఉత్పత్తి చేసుకునే శక్తి కలిగిన పారిశ్రామిక దేశంగా మార్చడం, యిదే మన సాధారణ పంథా యొక్క అంతస్సారం, దాని ప్రాతిపదిక."[81]

ఈ విధానం గొప్పగా విజయవంతమైంది, సామ్రాజ్యవాదం నుండి స్వతంత్రంగా బలమైన పారిశ్రామిక పునాదిని నిర్మించింది. అది, రెండవ ప్రపంచ యుద్ధంలో సోషలిస్టు స్థావర ప్రాంతాన్ని పరిరక్షించుకోగలగడానికి దోహద పడింది కూడా. అత్యంత అభివృద్ధి చెందిన సామ్రాజ్యవాద దేశాల కంటే అనేక రెట్లు ఎక్కువ వేగంగా జరిగిన పారిశ్రామికరంగ విస్తరణ యీ విధంగా సోషలిస్టు సామాజిక వ్యవస్థ యొక్క అపారమైన ఆధిక్యతను రుజువు చేసింది.

అయితే, భారీ (heavy) పరిశ్రమలకు ప్రత్యేక ప్రాధాన్యతను యివ్వడం వలన, ప్రణాళికలలో వ్యవసాయరంగం నిర్లక్ష్యానికి గురైంది."82 మొదటి ప్రపంచ యుద్ధానికి ముందటి పారిశ్రామిక ఉత్పత్తితో పోలిస్తే, రెండవ ప్రపంచ యుద్ధం ముందటి పారిశ్రామిక ఉత్పత్తి 908.8%. అయితే అది వ్యవసాయోత్పత్తి విషయంలో 118.6% మాత్రమే. ఇది, పారిశ్రామికరంగంతో పోలిస్తే, వ్యవసాయరంగంలో వృద్ధి కుంటుపడిందని (retareded) సూచిస్తుంది. అలాగే "1925-1958 మధ్యకాలంలో సోవియట్ యూనియన్‌లో ఉత్పత్తి సాధనాల ఉత్పత్తి 103 రెట్లు పెరగగా, వినియోగ వస్తువుల ఉత్పత్తి 15.6 రెట్లు మాత్రమే పెరిగింది."[82] మావో తన 'సోవియట్ అర్థశాస్త్ర విమర్శ'లో భారీ పరిశ్రమకు యిచ్చిన ప్రాధాన్యతను విమర్శించి, వ్యవసాయ పారిశ్రామిక రంగాలనూ, తేలికపాటి, భారీ పరిశ్రమలనూ ఏక కాలంలో పెంపొందింపజేయాలని పిలుపునిచ్చాడు.

**వ్యవసాయరంగ సమిష్టీకరణ :** ఆర్థిక పునరుద్ధరణ కాలంలోనే, చిన్న, మధ్యతరగతి రైతాంగపు సహకార సంస్థలను ప్రారంభించడం ద్వారా వ్యవసాయరంగ సమిష్టీకరణ క్రమం తొలి అడుగు వేసింది. అయితే, కులక్కుల ప్రతిఘటన వలన ఆ క్రమం అంతగా పురోగమించలేదు. పైగా కులక్కులు, సోషలిస్టు నిర్మాణ క్రమాన్ని చురుగ్గా వ్యతిరేకించేటటువంటి, దానికి విద్రోహం చేసేటటువంటి వైఖరిని చేపట్టారు. "వారు, తమ వద్ద మిగులు ఆహార ధాన్యాల నిల్వలను గణనీయంగా వుంచుకుని, వాటిని సోవియట్ ప్రభుత్వానికి అమ్మడానికి ఒక్కుమ్మడిగా నిరాకరించారు. సమిష్టి వ్యవసాయ క్షేత్రాల రైతాంగానికి వ్యతిరేకంగా, పార్టీ కర్తవ్యాలకు వ్యతిరేకంగా ప్రభుత్వాధికారులకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతాలలో బీభత్స చర్యలను పునరుద్ధరించారు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలనూ, ప్రభుత్వ ధాన్యాగారాలనూ దగ్ధం చేసారు."[83] ఈ విద్రోహం కారణంగా, 1927లో నూర్చిన పంటలో నుండి మార్కెట్టుకు చేరిన దాని వాటా, యుద్ధానికి ముందటి దానిలో 37%

మాత్రమే వుండింది. అందువలన, ఆ ఏడాది పార్టీ కులక్కుల ప్రతిఘటనను బద్దలుకొట్టడం కోసమై దాడిని ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. పేద రైతాంగంపై ఆధారపడి, మధ్యతరగతి రైతాంగంతో మైత్రితో పార్టీ ఆహార ధాన్యాల కొనుగోలులోనూ, సమిష్టీకరమ క్రమాన్ని ముందుకు తీసుకుపోవడంలోనూ విజయం సాధించగలిగింది. అయితే, ప్రధానమైన పురోగతి 1929 చివరి నుండి సాగింది.

సి.పి.ఎస్.యు.(బి) చరిత్ర ఆ పురోగమనాన్ని యిలా వర్ణించింది: "1929కి పూర్వం సోవియట్ ప్రభుత్వం కులక్‌లను అదుపులో పెట్టే విధానాన్ని అవలంబించింది. . . . . . ఈ విధానం ఫలితంగా కులక్ వర్గం పెరగకుండా అరికట్టబడింది. ఈ ఆంక్షలకు తట్టుకోలేక కులక్ వర్గంలో కొందరు యీ వ్యాపారం మానుకున్నారు, నాశనమయ్యారు. కానీ యీ విధానం ఒక వర్గంగా వున్న కులక్‌ల ఆర్థిక పునాదులను నాశనం చేయలేదు. వారిని తుడిచిపెట్టేందుకు పూనుకున్నదైనా కాదు. ఈ విధానం కొంత కాలంవరకూ, అంటే, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు బలహీనంగా వుండి ధాన్యపు ఉత్పత్తిలో కులక్‌ల స్థానాన్ని అవి ఆక్రమించుకోలేనన్నాళ్ళూ యీ విధానం అవసరం.

"1929 సంవత్సరాంతంలో సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు అభివృద్ధి చెందుటతో సోవియట్ ప్రభుత్వం యీ విధానాన్ని విడనాడింది. దానికి భిన్నంగా కులక్‌లను తుడిచిపెట్టేసేటటువంటి, ఒక వర్గంగా వారిని నాశనంచేసేటటువంటి కొత్త విధానాన్ని అవలంబించింది. అది భూమిని కౌలుకివ్వడం, శ్రామికులను కూలికి పెట్టుకోవడంకు సంబంధించి కొత్త చట్టాలు చేసింది. ఆ విధంగా అది, కులక్‌లకు భూమిగానీ, కూలి పనివాళ్ళుగానీ లేకుండా చేసింది. కులక్‌ల భూమిని స్వాధీనపరచుకోవడంపై గల నిషేధాన్ని తొలగించింది. సమిష్టి వ్యవసాయ క్షేత్రాల బాగుకోసం, కులక్‌ల ఆస్తులను, యంత్రాలను, పశువులు తదితర వ్యవసాయ సంబంధ సాధనాలను స్వాధీనం చేసుకోవడానికి రైతులకు అనుమతి నిచ్చింది. కులక్‌ల ఆస్తి దోచుకోబడింది. 1918లో పారిశ్రామిక రంగంలో పెట్టుబడిదారుల ఆస్తిని దోచుకున్నట్లే ఇప్పుడు కులక్‌ల ఆస్తి దోచుకోబడింది అయితే ఒక బేధముంది. కులక్‌ల ఉత్పత్తి సాధనాలు ప్రభుత్వానికి గాక, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో ఐక్యమైయున్న రైతుల చేతులలోకి వచ్చాయి.

"ఇది తీవ్రమైన విప్లవం.

"ఈ విప్లవం ఒక్క దెబ్బతో సోషలిస్టు నిర్మాణానికి సంబంధించిన మూడు ప్రధాన సమస్యలను పరిష్కరించింది:

(ఎ) పెట్టుబడిదారీ పునరుద్ధరణకు ప్రధానమైన అండగా వున్న కులక్ వర్గాన్ని అది రద్దు చేసింది. మన దేశంలో పెద్ద సంఖ్యగా వున్న దోపిడీదార్ల వర్గం అదే;

(బి) మన దేశంలోని అత్యధిక సంఖ్యాక శ్రామికవర్గమైన రైతువర్గాన్ని అది, పెట్టుబడిదారీ విధానానికి బీజం వేసే వ్యక్తిగత వ్యవసాయ మార్గం నుండి, సహకార, సమిష్టి సోషలిస్టు వ్యవసాయ మార్గానికి మరల్చింది;





(సి) అత్యంత విస్తృతమైనదీ కీలకంగా అవసరమైనదీ అయినప్పటికీ జాతీయ ఆర్థిక విధానంలో చాలా తక్కువగా అభివృద్ధి చెందిన శాఖ అయినటువంటి వ్యవసాయరంగంలో, అది సోవియట్ ప్రభుత్వానికి సోషలిస్టు పునాదిని సమకూర్చింది."[84]

ఈ విధానాన్ని అమలుపరచడం కోసమై ఒక్కొక్క అడుగు వేస్తూ పురోగమించే యీ ప్రణాళిక చేపట్టబడింది. వివిధ ప్రాంతాలలోని పరిస్థితులనుబట్టి భిన్న స్థాయిలలో (degrees) సమిష్టీకరణ నిర్దేశించబడింది, ఆ సమిష్టీకరణ ఏ సంవత్సరానికి పూర్తికావాలో నిర్ణయించబడింది. ట్రాక్టర్లు, కోత యంత్రాలు తదితర వ్యవసాయ యంత్రాల ఉత్పత్తి పలు రెట్లు పెంచబడింది. మొదటి సంవత్సరంలోనే, సమిష్టి క్షేత్రాలకుప్రభుత్వం యిచ్చిన రుణం రెట్టింపు అయ్యింది. సమిష్టీకరణ క్రమం, కొన్ని పొరపాట్లు జరిగినప్పటికీ త్వరితగతిని విజయం దిశగా పురోగమించింది.

**సోషలిజం విజయం, కమ్యూనిజంలోకి పరివర్తనకు ప్రాథమిక షరతులు :** సమిష్టీకరణ ఉద్యమం విజయవంతం కావడంతో పార్టీ, సోషలిజం విజయం సాధించిందని ప్రకటించింది. 1933 జనవరిలో స్టాలిన్ "జాతీయ ఆర్థిక వ్యవస్థలోని సకల రంగాలలోనూ సోషలిజం సాధించిన విజయం ఒక మనిషిని మరో మనిషి దోచుకోవడాన్ని నిర్మూలించింది,"[85] అని ప్రకటించాడు. 1934 జనవరిలో జరిగిన 17వ పార్టీ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదిక, "సోషలిస్టు రూపంలోని సామాజిక ఆర్థిక నిర్మాణం – అఖండమైన ఆధిపత్యాన్ని వహిస్తున్నది, మొత్తం జాతీయ ఆర్థిక వ్యవస్థలోని ఏకైక ఆధిపత్యశక్తి (commanding force) అదే."[86] తరువాతి కాలంలో, 1936 రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టేటప్పుడూ, తరువాతి కాలపు రాజకీయ నివేదికలలోనూ వైషమ్యపూరితమైన వర్గాలు లేవనే విషయాన్ని పదే పదే నొక్కి చెప్పబడింది.

'సోవియట్ రష్యాలో సోషలిస్టు ఆర్థిక సమస్యలు'లో స్టాలిన్, మార్క్స్, ఎంగెల్స్‌లు చెప్పిన పట్టణానికీ గ్రామానికీ మధ్యా, మానసిక శారీరక శ్రమల మధ్యా పరస్పర విరుద్ధత (anti-thesis) నిర్మూలించబడిందనీ, వాటి ప్రయోజనాల మధ్య వైషమ్యం అదృశ్యమై పోయిందనీ నొక్కి చెప్పాడు.

ఇక నిర్మూలించడానికి మిగిలిందల్లా, వ్యవసాయ పారిశ్రామిక రంగాల మధ్య వుండిన ముఖ్య వ్యత్యాసం మాత్రమే, అంటే, "మన పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి సాధనాలపైనా దాని ఉత్పాదితంపైనా ప్రజా యాజమాన్యం వుండగా, వ్యవసాయరంగంలో ప్రజా యాజమాన్యంగాక, బృందపు, సమిష్టి క్షేత్రపు యాజమాన్యం వుండడమన్న వాస్తవం"[87] రద్దుచేయబడాలి; శారీరక మానసిక శ్రమల మధ్య వున్న ముఖ్యమైన వ్యత్యాసాన్ని రద్దుచేయడం అవసరం, అంటే, "కార్మికుల సాంస్కృతిక, సాంకేతిక స్థాయిని సాంకేతిక నిపుణుల స్థాయికి"[87] పెంచాలి.

అదే రచనలో ఆయన, కమ్యూనిజం దిశగా పురోగమించడానికి మౌలిక షరతులను గురించి ముఖ్యమైన సూత్రీకరణ చేసాడు:

"కమ్యూనిజంలోకి ప్రకటనాత్మకమైన పరివర్తనకు గాక, నిజమైన పరివర్తనకు మార్గాన్ని సుగమం చేయాలంటే, కనీసం మూడు ప్రాథమికమైన షరతులు పూర్తికావాలి:

సోషలిజం సాధించడం కోసమై సకల సానుకూల శక్తులనూ సమీకరించడమనీ ఆయన రుజువు చేసాడు. ఆయన యిలా చెప్పాడు, "ఒక మౌలిక విధానంపైన – సోషలిజం ఆశయానికి దోహదం చేయడం కోసమై అంతర్గతంగానూ బహిర్గతంగానూ వున్న సకల సానుకూల అంశాలనూ సమీకరించడమనే మౌలిక విధానంపైన కేంద్రీకరించడం కోసమే యీ పది సమస్యలూ లేవనెత్తబడ్డాయి."[99] "ఈ పది సంబంధాలన్నీ వైరుధ్యాలే. ప్రపంచం వైరుధ్యాలతోనే కూడి వుంది. వైరుధ్యాలే లేకుంటే ప్రపంచమే లేకుండా పోతుంది. ఆ వైరుధ్యాలతో సక్రమంగా వ్యవహరించడమనేదే మన కర్తవ్యం."[100]

ఆ మరుసటి ఏడాది మావో తన యీ కృషిని కొనసాగించి, 'ప్రజల మధ్య వైరుధ్యాలతో సక్రమంగా వ్యవహరించే తీరు' అనే వ్యాసాన్ని రాసాడు. అందులో ఆయన, సోషలిస్టు నిర్మాణ క్రమానికి సంబంధించిన గతితార్కిక అవగాహన అభివృద్ధిని కొనసాగించాడు. ప్రధానంగా ఆయన వర్గ పోరాటాన్ని సోషలిస్టు నిర్మాణ క్రమపు హృదయ స్థానంలో వుంచాడు. "వర్గ పోరాటం ఏవిధంగానూ ముగిసిపోలేదు. . . . . సోషలిజమా లేక పెట్టుబడిదారీ విధానమా ఏది విజయం సాధిస్తుందనే సమస్య నిజానికి యింకా పరిష్కారం కాలేదు."[101] ఇది, దేశ వ్యాప్త దిద్దుబాటు ఉద్యమానికీ, మితవాద వ్యతిరేక పోరాటానికీ నాంది అయింది.

**గొప్ప ముందంజ, ప్రజా కమ్యూన్ల అవతరణ :** దిద్దుబాటు ఉద్యమం పురోగమించేకొద్దీ, పార్టీలోని మితవాదులు డిఫెన్స్‌లో పడ్డారు. 1956 ఎనిమిదవ కాంగ్రెస్‌లో ఆధిక్యత వహించిన ఉత్పత్తి శక్తుల సిద్ధాంతాన్ని 1958లో సరిదిద్దడానికి యిదిదారితీసింది. ఆ సిద్ధాంతపు ప్రధాన సమర్థకుడైన లీ షావ్-చీ 1958 మేలో, ఎనిమిదవ పార్టీ కాంగ్రెస్ రెండవ సెషన్‌లో యిలా అంగీకరించక తప్పలేదు:

"పరివర్తనాదశ అంతటా, అంటే సోషలిస్టు సమాజాన్ని నిర్మించే క్రమం ముగియడానికి ముందు వరకూ, మన దేశంలోని ప్రధాన వైరుధ్యం కార్మికవర్గం బూర్జువావర్గాల వైరుధ్యంగానే, సోషలిస్టు మార్గం, పెట్టుబడిదారీ మార్గాల మధ్య వైరుధ్యంగానే వుంటుందని, దిద్దుబాటు ఉద్యమం, మితవాద వ్యతిరేక పోరాటాల అనుభవం మరొకసారి వెల్లడి చేసింది. . . . .

"1958 వసంతంలో సోషలిస్టు నిర్మాణంలోని ప్రతి రంగంలోనూ గొప్ప ముందంజ ప్రారంభమైంది. పారిశ్రామికరంగం, వ్యవసాయరంగం, తదితర రంగాలు గొప్ప, మరింత వేగవంతమైన వృద్ధిని సాధిస్తున్నాయి."[102]

గొప్ప ముందంజ, వేగవంతమైన వృద్ధితోపాటూ, అంతకు ముందటి ప్రణాళికల ప్రాధాన్యతలలోనూ, సాధారణ పంథాలోనూ పెద్ద మార్పును తెచ్చింది. "రెండు కాళ్ళమీద నడవడం" అన్న పారిశ్రామిక విధానాన్ని అది ప్రవేశపెట్టింది. ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా అది, పెద్ద పెద్ద పారిశ్రామిక ప్రాజెక్టులపైన అధికంగా ఆధారపడే సోవియట్ నమూనాను మార్చడానికీ, వ్యవసాయం, భారీపరిశ్రమ, తేలికపాటి పరిశ్రమలు ఏకకాలంలో అభివృద్ధి చెందడాన్ని ప్రోత్సహించి వాటి మధ్య గతితార్కిక సంతులనాన్ని తేవడానికీ ప్రయత్నించింది. అది, పట్టణ గ్రామసీమల మధ్య అంతరాన్నీ, కార్మిక,



ఎక్కువకాలంపాటూ సహజీవనం సాగించడమనేది, ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి యింకా యింకా తక్కువ అనుగుణమైనదిగా మారుతుంది. . . . . ఉత్పత్తి సంబంధాలకూ ఉత్పత్తి శక్తులకూ మధ్య వైరుధ్యం నిర్విరామంగా విస్తరిస్తుంది,"[90] అని చెప్పాడు. ముఖ్యంగా స్టాలిన్ యీ సమస్యను గుర్తించినప్పటికీ, "సమిష్టి యాజమాన్యం నుండి ప్రజా యాజమాన్యానికి పరివర్తన చెందించే మార్గాన్ని కనిపెట్టలేక పోయాడు"[91] అని కూడా మావో అభిప్రాయపడ్డాడు.

2) సోషలిస్టు నిర్మాణంలో ప్రజా పంథాకు ప్రాముఖ్యతను యివ్వకపోవడం. అంతకు ముందటి కాలంలో ప్రజా పంథా అమలుచేయబడింది కానీ, "ఆ తరువాత యీ మార్గంలో వారు [స్టాలిన్, పార్టీ] కొన్ని ఫలితాలను సాధించడంతో, యిక వారు ప్రజలపైన తక్కువగా ఆధారపడ్డారు"[92] అని మావో పేర్కొన్నాడు. "స్టాలిన్ సాంకేతిక పరిజ్ఞానంపైనా, సాంకేతిక నైపుణ్యం గలిగిన కాడర్లపైనా మాత్రమే నొక్కి చెప్పాడు. ఆయనకు సాంకేతిక పరిజ్ఞానం తప్ప మరేదీ వద్దు, కాడర్లు తప్ప మరెవరూ వద్దు; రాజకీయాలు వద్దు, ప్రజలూ వద్దు."93

3) వర్గపోరాటాన్ని నిర్లక్ష్యం చేయడం. "సోషలిస్టు ఆర్థిక వ్యవస్థను గురించి చర్చిస్తూ స్టాలిన్, విప్లవానంతరం సాగే సంస్కరణను పైస్థాయి నుండి, కింది స్థాయిలకు పురోగమించే శాంతియుత సంస్కరణగా అభివర్ణించాడు. కింది నుండి పైకి సాగే వర్గపోరాటాన్ని ఆయన చేపట్టలేదు. ఉత్తర కొరియాలోనూ, తూర్పు ఐరోపాలోనూ భూస్వాములకు, మితవాదులకు వ్యతిరేకంగా పోరాటం నడపకుండా, కేవలం పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాటాన్ని నడుపుతూ, భూ సంస్కరణలను పైనుండి కిందికి తీసుకెడుతూ శాంతియుతంగా అమలు చేసాడు. మనం పైనుండి కిందికెడతాం, అయితే, మనం దానికి కింది నుండి పైకి సాగే వర్గ పోరాటాన్ని జోడిస్తాం."[89]

4) భారీ పరిశ్రమకూ, తేలికపాటి పరిశ్రమా వ్యవసాయరంగాలకూ మధ్య అసంతులిత సంబంధం. భారీ పరిశ్రమలోని ప్రధాన వైరుధ్యాన్ని గుర్తించలేక పోవడం.

5) "రైతుల పట్ల అపనమ్మకం."[91]

స్టాలిన్ నుండి, రష్యా అనుభవం నుండి యీ గుణపాఠాలను తీసుకోవడంతోపాటూ, మావో చైనా అనుభవం నుండి కూడా నేర్చుకున్నాడు. ఆ విధంగా ఆయన సోషలిస్టు నిర్మాణానికి సంబంధించిన మార్క్సిస్టు సిద్ధాంతాన్ని గొప్పగా పురోగమింపజేసాడు.

## *చైనా అనుభవం*

దేశవ్యాప్తంగా విప్లవం విజయవంతం కాక ముందునుండీ నూతన ప్రజాస్వామిక ఆర్థిక కార్యక్రమాన్ని అమలు చేయడం ప్రారంభమైంది. 1947 డిసెంబర్లో, 'ప్రస్తుత పరిస్థితి మన కర్తవ్యాలు' అన్న నివేదికలో మావో ఆ దశకు (పీరియడ్) సంబంధించిన ఆర్థికపరమైన కర్తవ్యాలను పేర్కొన్నాడు. "భూస్వామ్య వర్గంనుండి భూమిని స్వాధీనం చేసుకుని, రైతాంగానికి అప్పగించాలి. చాంగ్ కై-షేక్, టి.వి.సూంగ్, హెచ్‌ం-హెచ్‌ం-కుంగ్, చెన్ లి-ఫు ల నాయకత్వంలోని గుత్త పెట్టుబడిని స్వాధీనం చేసుకుని నూతన ప్రజాస్వామిక ప్రభుత్వానికి అప్పగించాలి. జాతీయ బూర్జువా వర్గపు పరిశ్రమలనూ, వాణిజ్యాన్నీ పరిరక్షించాలి.

ఇవీ నూతన ప్రజాస్వామిక విప్లవంలోని మూడు ప్రధానమైన ఆర్థిక విధానాలు."[94] విప్లవ ఆధిపత్యం కింద వుండిన విశాల ఉత్తర చైనా ప్రాంతమంతటా యీ విధానాలను అమలుపరచడం వెంటనే ప్రారంభమై, 1950 మధ్యకల్లా వ్యవసాయ సంస్కరణ కార్యక్రమం అక్కడ పూర్తయింది. అటుపిమ్మట దేశంలోని మిగతా భాగంలో వ్యవసాయక సంస్కరణల కార్యక్రమం పూర్తయింది.

**సాధారణ పంథా, మెట్టు మెట్టుగా సమిష్టీకరణ :** 1951లో పార్టీ, సోషలిస్టు నిర్మాణానికి సాధారణ పంథాగా ప్రసిద్ధి చెందిన పంథాను ఆమోదించింది: "పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిజానికి పరివర్తనా కాలానికై చైనా కమ్యూనిస్టు పార్టీ సాధారణ పంథా ఏమిటంటే, చైనా పారిశ్రామికీకరణతో పాటుగా, వ్యవసాయం, చేతివృత్తులు, పెట్టుబడిదారీ పరిశ్రమా వాణిజ్యాలలో సోషలిస్టు రూపాంతరీకరణ మౌలికంగా సాధించడమే. ఈ పరివర్తనాకాలం సుమారు 18 సంవత్సరాలు వుంటుంది. అంటే, పునరావాసానికి మూడు సంవత్సరాలు, అదనంగా మూడు పంచవర్ష ప్రణాళికల కాలం అన్నమాట."[95]

ఈ సాధారణ పంథా కనుగుణంగా వ్యవసాయరంగ సోషలిస్టు పరివర్తన కోసమై ఒక్కొక్క అడుగువేస్తూ సాగే, ప్రణాళిక రూపొందించబడింది. "మొదట అడుగు, స్వచ్ఛందంగా పాల్గొనడం, పరస్పర ప్రయోజనం అనే సూత్రాల కనుగుణ్యంగా, వ్యవసాయ ఉత్పత్తిదారుల పరస్పర సహాయక దళాలను సంఘటితం చేయమని రైతులకు పిలుపునివ్వడం, వీటిలో సోషలిజం తాలూకు కొన్ని బీజాలు మాత్రమే వుంటాయి, కొన్ని లేదా డజనుదాకా కుటుంబాలు వీటిలో వుంటాయి. రెండవ అడుగు, అదేవిధంగా, స్వచ్ఛందంగా పాల్గొనడం పరస్పర ప్రయోజనం సూత్రాలకు అనుగుణ్యంగా, యీ పరస్పర సహాయ దళాల ప్రాతిపదికపై చిన్నపాటి వ్యవసాయ ఉత్పత్తిదారుల సహకార సంస్థలను సంఘటితం చేయమని రైతులకు పిలుపునివ్వడం, యీ సహకార సంఘాలు స్వభావంలో అర్ధ-సోషలిస్టువి, వాటాల కింద భూమిని జమ చేయడం ద్వారా, ఏకీకృత మేనేజ్‌మెంట్ ద్వారా యివి గుర్తింపబడతాయి. ఇక మూడవ అడుగు, అవే సూత్రాలకు అనుగుణ్యంగా, ఆ చిన్నపాటి అర్ధ-సోషలిస్టు సహకార సంఘాల ప్రాతిపదికపై మరింతగా సమ్మిళితమై, పెద్ద పెద్ద సంపూర్ణ సోషలిస్టు వ్యవసాయ ఉత్పత్తిదారుల సహకార సంస్థలను నిర్మించమని రైతులకు పిలుపునివ్వడం."[96] పరస్పర సహాయక దళాల మొదటి అడుగు దేశ వ్యాప్తంగా విప్లవం విజయం సాధించకముందే, విప్లవ స్థావర ప్రాంతాలలో ప్రారంభమైంది. ప్రాథమిక సహకార సంస్థల దిశగా రెండవ అడుగు 1953-55 మధ్య వేయబడింది. ఇక అభివృద్ధి చెందిన సహకార సంస్థలుగా పరివర్తన చెందడమనే మూడవ అడుగు 1956లో వేయబడింది. అదే సమయంలో, 1956 వ సంవత్సరం మొదటి నెలలో దీనికి సంబంధించిన ఒక ఉద్యమం, మొత్తంగా చైనా పారిశ్రామిక, వాణిజ్య రంగాలను త్వరితగతిని – నిర్ణీత కాలం కంటే చాలా ముందుగా – మొత్తం చైనా ప్రజలందరి యాజమాన్యానికి పరివర్తన చెందించింది.

**సోషలిస్టు నిర్మాణానికి సంబంధించి మావో అభివృద్ధి పరచిన గతితార్కిక పద్ధతి :** సాధారణ పంథా మౌలికంగా సోవియట్ నమూనా సోషలిస్టు నిర్మాణంపై ఆధారపడినది. పారిశ్రామికరంగానికి, ప్రత్యేకించి భారీపరిశ్రమకు అధిక ప్రాధాన్యతను యివ్వడమనేది





1953-57 మొదటి పంచవర్ష ప్రణాళిక యొక్క కేంద్ర నిర్దేశనగా వుండింది. పైగా, సోవియట్ విధానాలనన్నింటినీ ఎలాంటి విమర్శా లేకుండా అనుసరించడమనే ధోరణి వుండేది. సి.పి.ఎస్.యు.లో ఆధునిక రివిజనిజం తలెత్తడంతో, సి.పి.సి.లోని రివిజనిస్టు ధోరణులు బలపడ్డాయి. 1956లో పార్టీలోపల 'దూకుడుగా ముందుకు పోవడాన్ని వ్యతిరేకించండి' అనే కాంపెయిన్ ప్రారంభమైంది. సమాజికీకరణ క్రమాన్ని నిలిపివేయాలనేదే దీనర్థం. అదే సమయంలో పార్టీలో ఉత్పత్తి శక్తుల సిద్ధాంతం బలపడింది. దాని ప్రధాన ప్రతినిధి పార్టీ ప్రధాన కార్యదర్శయిన లీ షావ్-చీ యే. ఈ ధోరణి ప్రతినిధులు కూడా కృశ్చేవైట్లను సమర్థించారు, వర్గ పోరాటాన్ని తిరస్కరించి, ఆధునిక ఉత్పత్తి శక్తులను, ప్రధానంగా భారీపరిశ్రమను నిర్మించడం పైన కేంద్రీకరించారు.

రివిజనిస్టు ప్రమాదాన్ని గుర్తించి మావో వెంటనే, ఆనాడు పార్టీ పైన ఆధిపత్యం వహిస్తుండిన యీ ధోరణులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించాడు. 1956 ఏప్రిల్‌లో ఆయన చేసిన 'పది ప్రధాన సంబంధాలను గురించి' అన్న ప్రసంగం, యీ పోరాటంలోని మొదటి అడుగు. ఈ ప్రసంగంలో ఆయన, మొట్టమొదటిసారిగా సోవియట్ తరహా సోషలిస్టు నిర్మాణంపైన సుస్పష్టమైన విమర్శను చేసాడు. భారీ పరిశ్రమకూ, తేలికపాటి పరిశ్రమా వ్యవసాయరంగాలకూ మధ్య సంబంధాన్ని గురించి ప్రస్తావిస్తూ మావో, "సోవియట్ యూనియన్ కంటే, పలు తూర్పు యూరప్ దేశాలకంటే మనం మెరుగ్గా కృషిచేసాం. . . . . వైకల్యపూరితంగా భారీ పరిశ్రమకు ప్రాధాన్యత యిచ్చి వారు వ్యవసాయరంగం, తేలికపాటి పరిశ్రమలను నిర్లక్ష్యం చేయడం. మార్కెట్లో వస్తువుల కొరతకూ, కరెన్సీ అస్థిరతకూ దారితీస్తుంది."[97] అలాగే ఆయన, 'రైతాంగాన్ని గట్టిగా పిండేయడం' అనే సోవియట్ విధానాన్ని విమర్శించాడు. "సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాల అనుభవం నుండి నేర్చుకునే" క్రమంలో "ప్రతిదానినీ కాపీచేసేటటువంటి, యాంత్రికంగా అమలులోకి తెచ్చేటటువంటి"[98] సి.పి.సి.లోని పిడివాదులపైన కూడా ఆయన దాడి చేసాడు. కృశ్చేవ్ ఉదాహరణను అనుసరించి స్టాలిన్‌ను విచక్షణా రహితంగా విమర్శించే వారిని కూడా ఆయన విమర్శించాడు. స్టాలిన్‌ను ఆయన, 70% శాతం విజయాలు సాధించిన గొప్ప మార్క్సిస్టుగా కీర్తించాడు. ఈ విధంగా సోవియట్ రివిజనిస్టులకు వ్యతిరేకంగా, సోవియట్ సోషలిస్టు నిర్మాణంలోని పొరపాట్లకు వ్యతిరేకంగా మావో విస్తృతంగా విమర్శను సాగించాడు. తద్వారా ఆయన సి.పి.సి.లో ఆనాడు ఆధిపత్యం వహిస్తుండిన రివిజనిస్టు ఉత్పత్తి శక్తుల పంథాకు వ్యతిరేకంగా పోరాటానికి నాయకత్వం వహించాడు.

ఆ ప్రసంగంలో, సోషలిస్టు నిర్మాణ క్రమం, సోషలిస్టు ప్రణాళికా రచనలకు సంబంధించిన మార్క్సిస్టు అవగాహనను పెద్ద ఎత్తున పురోగమింపజేసాడు. మార్క్సిస్టు సిద్ధాంతానికి ఆ ప్రసంగంలో ఆయన చేసిన అతి పెద్ద దోహదం అదే. సోషలిస్టు నిర్మాణంలోని సమస్యలను పది ప్రధాన సంబంధాలుగా వివరించడం ద్వారా, మావో, గతితర్కాన్ని, వైరుధ్యాలను సోషలిస్టు సమాజ నిర్మాణ క్రమంలో కేంద్ర స్థానానికి తీసుకువచ్చాడు. సోషలిస్టు నిర్మాణమంటే కేవలం ఉత్పత్తి, పంపిణీల లక్ష్యాలను యాంత్రికంగా పరిపూర్తి చేయడమేకాదనీ; ఆ క్రమంలోని ప్రధాన వైరుధ్యాలను గుర్తించి

సరిపోదు, సంఘటితపడజాలదు. రాజకీయ, భావజాలరంగాలలో క్షుణ్ణమైన సోషలిస్టు విప్లవం జరిగి తీరాలి. . . . . . . పెట్టుబడిదారీ పునరుద్ధరణను నివారించాలంటే, సోషలిస్టు నిర్మాణాన్ని పురోగమింపజేయాలంటే, కమ్యూనిజంలోకి పరివర్తనకు పరిస్థితులను సృష్టించాలంటే, సోషలిస్టు చారిత్రక దశలో కార్మికవర్గ నియంతృత్వాన్ని కొనసాగించడం, సోషలిస్టు విప్లవాన్ని చివరి వరకూ కొనసాగించడం అవసరం'';

"సోషలిస్టు విప్లవంలోనూ, సోషలిస్టు నిర్మాణంలోనూ కూడా ప్రజా పంథాకు అంటి పెట్టుకోవడం అవసరం, ధైర్యంగా ప్రజాబాహుళ్యాన్ని జాగృతం చేసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలను చేపట్టడం అవసరం'';

"సోషలిస్టు విప్లవంలోనైనా గానీ లేక సోషలిస్టు నిర్మాణంలోనైనా గానీ . . . . . . కార్మికవర్గమూ దాని అగ్రగామి దళమూ తప్పనిసరిగా . . . . . సోషలిస్టు మార్గాన్ని దృఢంగా చేపట్టేటటువంటి నిజంగా ఆధారపడతగిన శక్తులపైన ఆధారపడాలి, సోషలిజం శత్రువులకు వ్యతిరేకంగా సాగించే ఉమ్మడి పోరాటంలో తన పక్షానికి తెచ్చుకోగలిగిన మిత్రులందరినీ తన పక్షానికి తెచ్చుకోవాలి, జనాభాలో 95 శాతంగా వుండే ప్రజారాశులతో ఐక్యం కావాలి'';

"నగరాలలోనూ గ్రామసీమలలోనూ విస్తృతమైన సోషలిస్టు ఎడ్యుకేషన్ ఉద్యమాలను పదే పదే నిర్వహించాలి. ప్రజలను ఎడ్యుకేట్ చేయడం కోసం నిరంతరాయంగా సాగే యీ ఉద్యమాలలో విప్లవకర శక్తులను సంఘటితం చేయడంలో మనం నైపుణ్యాం కలిగివుండాలి, . . . . . సోషలిస్టు వ్యతిరేక, పెట్టుబడిదారీ, భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా సునిశితమైనటువంటి, దెబ్బకు దెబ్బ తీసేటటువంటి పోరాటాన్ని సాగించడం అవసరం.''[108]

## *సాంస్కృతిక విప్లవ రూపం*

ఈ 'సిద్ధాంతాలు, విధానాలు' సాంస్కృతిక విప్లవపు గొప్ప పోరాటాలకు సైద్ధాంతిక ప్రాతిపదిక అయ్యాయి. సోవియట్ యూనియన్‌లోని, చైనాలోని సోషలిస్టు నిర్మాణ అనుభవాల గురించి మావో మరింతగా విశ్లేషణ జరిపాడు. పార్టీలోనే వుండే పెట్టుబడిదారీ మార్గీయులే, పెట్టుబడిదారీ పునరుద్ధరణకు అత్యంత ప్రమాదకరమైన వనరు అని ఆ విశ్లేషణలో స్పష్టమైంది. సైద్ధాంతిక పోరాటం, పార్టీలోపలికే పరిమితమైతే, ప్రజాబాహుళ్యం వద్దకు తీసుకుపోకపోయినట్లయితే పరిష్కారం కాదని కూడా స్పష్టమైంది. విప్లవానికి మిత్రులెవరు, శత్రువులెవరు అనే సమస్యలు స్పష్టమే; రూపమూ, పద్ధతీ అనేదే వుండిన సమస్యల్లా.

1969లో జరిగిన పార్టీ తొమ్మిదవ కాంగ్రెస్ యీ సమస్యను దిగువ విధంగా వర్ణించింది: "చైర్మన్ మావో 1967 ఫిబ్రవరిలో చెప్పినట్లు: "గతంలో మనం గ్రామసీమలలో, ఫాక్టరీలలో, సాంస్కృతిక రంగంలో పోరాటాలు చేసాం, మనం సోషలిస్టు ఎడ్యుకేషన్‌ను నిర్వహించాం. అయితే అవన్నీ సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యాయి. ఎందుకంటే, మనం, మనలోని చీకటి కోణాన్ని బహిరంగంగానూ, సమగ్రంగానూ, కింది నుండి



కర్షకుల మధ్య అంతరాన్నీ, కార్మిక కర్షకులకూ మేధావులు మేనేజర్లకూ మధ్య అంతరాన్నీ తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. నగరాలను, గ్రామసీమలను పరివర్తన చెందించడం కోసమై అది, కేవలం ఆర్థిక విప్లవాన్నేగాక, సాంకేతిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక విప్లవాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

1958లో కమ్యూన్ల నిర్మాణం ప్రారంభమైంది. "వరదల నివారణ, జలవనరుల పరిరక్షణ, అటవీ విస్తరణ, చేపల పెంపకం, రవాణా వంటి పెద్ద తరహా ప్రాజెక్టులను చేపట్టడం కోసమై యిరుగు పొరుగున వుండే సహకార సంస్థలు విలీనం కావడం ద్వారా అవి ఏర్పడ్డాయి. వీటికి తోడు పలు కమ్యూన్లు, ట్రాక్టర్లు, రసాయనిక ఎరువులు, తదితర ఉత్పత్తి సాధనాలను ఉత్పత్తి చేయడం కోసమై సొంత ఫాక్టరీలను కూడా ఏర్పాటు చేసుకున్నాయి.''[103] ప్రజా కమ్యూన్లను ఏర్పరచే ఉద్యమం అతి త్వరితగతిని అభివృద్ధి చెందింది. సి.పి.సి. కేంద్ర కమిటీ 1958 డిసెంబర్ నాటి సుప్రసిద్ధమైన తన వూహాన్ తీర్మానంలో "1958 వేసవిలో మొదలుకొని కొద్ది నెలల కాలంలోనే, దేశంలోని 7,40,000 వ్యవసాయ ఉత్పత్తిదారుల సహకార సంస్థలూ, రైతాంగ జన బాహుళ్యపు వుత్సాహపూరితమైన డిమాండు మేరకు, 26,000 ప్రజా కమ్యూన్లుగా వాటిని అవి పునర్వ్యవస్థీకరించుకున్నాయి. 12 కోట్ల కుటుంబాలు లేదా చైనాలోని వివిధ జాతులకు చెందిన మొత్తం రైతు కుటుంబాలలో 99 శాతం ప్రజా కమ్యూన్లలో చేరాయి.''[104] దాని రాజకీయ ప్రాముఖ్యతను క్రోడీకరిస్తూ సి.పి.సి. యింకా యిలా పేర్కొంది:

"పీపుల్స్ కమ్యూన్, మన దేశంలోని సోషలిస్టు సామాజిక నిర్మాణపు మౌలిక యూనిట్. అది పరిశ్రమ, వ్యవసాయం, వ్యాపారం, విద్య, మిలిటరీ వ్యవహారాలను కలుపుతుంది (combining). అదే సమయంలో అది సోషలిస్టు రాజకీయ అధికారపు మౌలిక నిర్మాణంగా వుంటుంది. ప్రజా కమ్యూన్లు సోషలిస్టు నిర్మాణపు ఉరవడిని త్వరితం చేస్తాయనీ, మన దేశంలో దిగువ పేర్కొన్న రెండు పరివర్తనలనూ సాధించడానికి అవి అత్యుత్తమ రూపం అవుతాయనీ – మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతంవలనా, మన దేశంలోని ప్రజా కమ్యూన్ల తొలి అనుభవం వలనా నేడు మనం ముందుగానే చెప్పగలం.

"ఒకటి, గ్రామీణ ప్రాంతంలోని సమిష్టి యాజమాన్యం నుండి ప్రజలందరి యాజమాన్యానికి జరిగే పరివర్తన;

"రెండు, సోషలిస్టు సమాజం నుండి కమ్యూనిస్టు సమాజానికి జరిగే పరివర్తన. భవిష్యత్ కమ్యూనిస్టు సమాజంలో ప్రజా కమ్యూన్ మన సామాజిక నిర్మాణపు మౌలిక యూనిట్‌గా వుంటుందని కూడా ముందుగానే చెప్పగలుగుతాం.''[104]

ఈ విధంగా కమ్యూను ఉద్యమం, వ్యవసాయరంగ సామాజికీకరణాన్ని మౌలికంగా పరిపూర్తి చేసినటువంటి బ్రహ్మాండమైన పురోగతికి ప్రాతినిధ్యం వహిస్తుంది. అయితే కమ్యూన్, యీ పరివర్తనా క్రమాన్ని మరింత ముందుకు పూర్తి ప్రజా యాజమాన్యానికి, కమ్యూనిజానికి తీసుకుపోతుందని ఆశిస్తూ వేసిన అంచనాలు ఆ మేరకు పరిపూర్తి కాలేకపోయాయి. పట్టణ ప్రాంత కమ్యూన్లను ఏర్పాటు చేయడం కోసం జరిగిన ప్రయత్నాలు

సంఘటితపడలేకపోయాయి.

కమ్యూన్ ఉద్యమంలోని తొట్ట తొలి దశలో, గొప్ప ముందంజ కాలంలో కొన్ని 'అతివాద' తప్పులు జరిగాయి. 1959లో మావో చెంగ్ చౌ ప్రసంగంలో యీ విధంగా పేర్కొన్నాడు: "1958 ఆకురాలు కాలంలో కమ్యూన్లను నెలకొల్పిన తర్వాత కొంతకాలంపాటు "కమ్యూనిస్టు పవనం" వీచింది. అందులో ప్రధానంగా మూడు అంశాలున్నాయి: మొదటిది, పేద, సంపన్న బ్రిగేడ్లను ఒకే స్థాయికి సరిసమానం చేయడం; రెండవది, కమ్యూన్ల పెట్టుబడి సంచయనం బాగా ఎక్కువగా వుండడం, ప్రతిఫలం చెల్లించకుండానే శ్రమ చేయాలనే కమ్యూను డిమాండు బాగా అతికి పోవడం; మూడవది, అన్ని రకాల 'ఆస్థి'ని 'కమ్యూనుపరం చేయడం' "[105] ఈ తప్పులు త్వరగానే సరిదిద్దబడ్డాయి. ఉత్పత్తి బ్రిగేడ్ (ఒకప్పటి అభివృద్ధి చెందిన సహకార సంస్థ) మౌలిక యూనిట్‌గా చేయబడింది. 1962లో అది మరింత దిగువ స్థాయికి ఉత్పత్తి టీము స్థాయికి మార్చబడింది. మరింత ఎక్కువ సామాజికీకరణ క్రమంగానూ, కమ్యూనిజం దిశగా పరివర్తనగానూ యాజమాన్యం స్థాయినీ జమాఖర్చుల లెక్కింపు స్థాయినీ పెంచాలన్నదే ఎప్పుడూ పర్‌స్పెక్టివ్‌గా వుండినప్పటికీ, అది విజయవంతం కాలేదు. 1976 వరకూ కూడా మౌలికమైన గణన యూనిట్ అత్యంత దిగువస్థాయిలోనే - ఉత్పత్తి టీము స్థాయిలోనే కొనసాగింది.

**పెట్టుబడిదారీ మార్గీయులకు వ్యతిరేకంగా పోరాటం :** ఈ 'అతివాద' తప్పులు త్వరగానే సరిదిద్దబడినప్పటికీ, పార్టీ ఉన్నత స్థాయిలలో లీ షావ్-చీ నాయకత్వంలోని పెట్టుబడిదారీ మార్గీయుల పట్టు బలంగానే కొనసాగింది. రెండు పంథాల మధ్య పోరాటం ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కూడా సాగింది. 1959 జూలైలో, ఆనాటి రక్షణ మంత్రి పెంగ్ తె-హువాయ్, గొప్ప ముందంజ పైన ప్రత్యక్షంగా దాడిని ప్రారంభించాడు. "గొప్ప ముందంజ పెటీబూర్జువా ఉన్మాదం"గా అతడు వర్ణిస్తూ "ఒక్క అంగలో కమ్యూనిజంలోకి ప్రవేశించాలి"[106] అన్న తాపత్రయం అంటూ విమర్శించాడు. మావో యీ దాడులను తిప్పి కొట్టి, గొప్ప ముందంజ రాజకీయాలను సమర్థించాడు. పెంగ్ ఓడించబడినప్పటికీ, యితర పెట్టుబడిదారీ మార్గీయులు తమ దాడులను పరోక్ష పద్ధతులలో కొనసాగించారు.

పెంగ్‌ను దొడ్డిదోవన సమర్థించడం, మావోను పత్రికాముఖంగా విమర్శించడం ద్వారా జరిగిన దాడి ఒక పద్ధతి. పెంగ్ ఎలా నిజాయితీపరుడైన కామ్రేడో, అతడు ఎలా బలిచేయబడ్డాడో చూపించడం కోసం వుద్దేశించిన వ్యాసాల ద్వారా, నాటకాలు సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా కూడా యీ దాడి సాగింది.

అత్యున్నత స్థాయిలో తీసుకున్న కీలకమైన విధానాల అమలును నిలిపివేయడం లేదా దారిమరల్చడం (divert) మరొక పద్ధతి. 1962లో జరిగిన కేంద్రకమిటీ పదవ ప్లీనరీ సమావేశం సాంస్కృతిక విప్లవం జరపాలని తీసుకున్న నిర్ణయానికి చేసిన విద్రోహం పొడవడం యిందుకు ప్రధానమైన ఉదాహరణ. పెట్టుబడిదారీ మార్గీయులు యీ నిర్ణయం పట్ల లాంఛనప్రాయంగా ఆమోదం తెలిపినప్పటికీ, వారు తమకు పార్టీ నిర్మాణంలో వున్న పట్టును వుపయోగించి ప్రజా సమీకరణ జరగకుండా చేసారు. వారు "సాంస్కృతిక విప్లవాన్ని వర్గ పోరాటం దిశగా గాక అకడమిక్, సైద్ధాంతిక చర్చ దిశగా కేంద్రీకరించాలని





ప్రయత్నించారు."[108]

మావో, యీ కాలమంతటా (1959-60) వివిధ స్థాయిలలో పోరాటాన్ని సాగించాడు. రష్యా అనుభవం పై ఆధారపడి ఆయన, అసలు పెట్టుబడిదారీ విధానమే పునరుద్ధరింపబడే ప్రమాదం వాస్తవంగా వున్నదని గుర్తించాడు. అందువలన ఆయన, ప్రధానంగా కృశ్చేవైటు రివిజనిస్టు రాజకీయ అర్థశాస్త్రాలపై చేసిన గొప్ప (major) అధ్యయనం ప్రాతిపదికపైన చైనా కార్మికవర్గపు, అంతర్జాతీయ కార్మికవర్గపు ఎడ్యుకేషన్ కోసమై యీ అనుభవం నుండి సైద్ధాంతిక గుణపాఠాలను తీసాడు. 'సోవియట్ అర్థశాస్త్రంపై విమర్శ', 'కృశ్చేవ్ నకిలీ కమ్యూనిజం, ప్రపంచానికి అది అందించే చారిత్రక గుణపాఠాలు' ద్వారా ఆయన పార్టీ శ్రేణుల రివిజనిజానికి వ్యతిరేకంగానూ పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగానూ పోరాడడం కోసం సైద్ధాంతిక పునాదులను పెంపొందింపజేయడానికి ప్రయత్నించాడు.

అయితే, సోషలిజాన్ని పరిరక్షించి అభివృద్ధి పరచడం కోసమూ, పెట్టుబడిదారీ పునరుద్ధరణను నివారించడం కోసమూ ఆయన ప్రధానంగా ప్రజారాశులను సమీకరించడం కోసమం ప్రయత్నించాడు. ఇంతకు ముందు చెప్పుకున్న సోషలిస్టు ఎడ్యుకేషన్‌కు తోడు, ఆయన సోషలిస్టు నిర్మాణానికి నమూనా అనుభవాలుగా తాచాయ్, తాచింగ్ అనుభవాలతో సోషలిస్టు పోటీకి (Socialist-emulation) నినాదాలనిచ్చాడు. కానీ, ప్రజాబాహుళ్యాన్ని సమీకరించడం కోసం చేసిన ప్రయత్నాలన్నింటినీ పార్టీ బ్యూరాక్రసీ దారి మరల్చింది. చివరికి గొప్ప కృషితో మావో, మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం ద్వారా ప్రజాబాహుళ్యంలోని శక్తులు కట్టలు తెంచుకు విడుదలయ్యేట్టు చేసాడు. అది, సోషలిస్టు నిరఆణానికి సంబంధించి మావో అభివృద్ధిపరచిన మార్క్సిస్టు సూత్రాలు ఆచరణాత్మకమైన తారస్థాయి. (culmination)

## 4. మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం

### *సోవియట్ యూనియన్‌లోని పెట్టుబడిదారీ పునరుద్ధరణ యొక్క చారిత్రక గుణపాఠాలు*

సోషలిస్టు నిర్మాణ క్రమంలో కృశ్చేవైట్లు, పెట్టుబడిదారీ మార్గీయులూ సృష్టించిన అడ్డంకులకూ, చేసిన విద్రోహాలకూ మార్క్సిజం యిచ్చిన జవాబే మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం. కృశ్చేవ్ కుహనా కమ్యూనిజం నుండి చారిత్రక గుణపాఠాలను తీసే క్రమంలో మావో నాయకత్వంలోని సి.పి.సి., పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరణను నివారించడం అన్న సమస్యకు సంబంధించిన కొన్ని మావో 'సిద్ధాంతాలు, విధానాల'ను నొక్కి చెప్పింది. సి.పి.సి. నొక్కి చెప్పిన యితర అంశాలలో దిగువ అంశాలు వున్నాయి;

"మార్క్సిస్టు-లెనినిస్టు విరుద్ధాంశాల ఐక్యతా నియమాన్ని సోషలిస్టు సమాజ అధ్యయనానికి అన్వయించాలి";

"ఆర్థికరంగంలో (ఉత్పత్తి సాధనాల యాజమాన్యంలో) సోషలిస్టు విప్లవం దానికదే

అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని కుట్ర చేసాడు. అయితే, ఆ ప్రయత్నం, పార్టీలోని విప్లవకారుల జాగరూకత వలన విఫలమైంది. ఆ తరువాత సాంస్కృతిక విప్లవపు చివరి కాలంలో టెంగ్ సియావో-పింగ్ వంటి పచ్చి రివిజనిస్టులకు పార్టీలోనూ ప్రభుత్వంలోనూ ఉన్నతస్థానాలలో తిరిగి పునరావాసం కల్పించబడింది. ఈ ప్రతీఘాతుకులే, మావో మరణించిన వెంటనే పార్టీని చేజిక్కించుకుని, దానిని పెట్టుబడిదారీ మార్గాన నడిపించాలని కుట్రకు పాల్పడ్డారు. ఈ ప్రతీఘాతుకులే సాంస్కృతిక విప్లవానికి వెన్నుపోటు పొడిచి, ఆ పిమ్మట అది ముగిసిపోయిందని లాంఛనంగా ప్రకటించారు.

అయితే, యీ కుట్ర, పెట్టుబడిదారీ పునరుద్ధరణ, సాంస్కృతిక విప్లవానికి వున్న విలువను నిరాకరించజాలవు. పైగా, ఒక విధంగా చెప్పాలంటే, ఆ పెట్టుబడిదారీ పునరుద్ధరణ, సోషలిస్టు సమాజ స్వభావం గురించిన మావో థీసిసునూ, కార్మికవర్గ నియంతృత్వం కింద విప్లవాన్ని కొనసాగించవలసిన ఆవశ్యకతనూ ధృవీకరిస్తుంది. సాంస్కృతిక విప్లవం, పెట్టుబడిదారీ పునరుద్ధరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం నుండి అభివృద్ధి చెందినటువంటి శాస్త్రీయమైన సాధనం. దాని శాస్త్రీయ విలువ చైనా విప్లవపు ఆచరణ అనే ప్రయోగశాలలో రుజువైంది. పెట్టుబడిదారీ పునరుద్ధరణకి వ్యతిరేకంగా ప్రజాబాహుళ్యాన్ని సమీకరించే ఆయుధంగా దాని సమర్థత కూడా రుజువైంది. అయితే, మావోయే చెప్పినట్లూ, ఆ ఆయుధమూ అంతిమ విజయానికి హామీని యివ్వజాలదు. అందువలన, పెట్టుబడిదారీ మార్గీయులు తాత్కాలిక విజయాన్ని సాధించారన్న వాస్తవం, సోషలిస్టు నిర్మాణంలోనూ, సోషలిజాన్ని పరిరక్షించుకోవడంలోనూ యీ ఆయుధం అవసరాన్ని గానీ, దాని సామర్థ్యాన్ని గానీ(effectivity) ఏ విధంగానూ తగ్గించజాలదు.

మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం, మార్క్సిజం-లెనినిజం-మావోయిజం అంతర్జాతీయ కార్మికవర్గపు ఆయుధాగారానికి సమకూర్చిన అత్యంత ముఖ్యమైన చేర్పులలో ఒకటి. సోషలిజాన్ని సంఘటిత పరచుకోవడం కోసమూ, ఆధునిక రివిజనిజంతో పోరాడడడం కోసమూ, పెట్టుబడిదారీ పునరుద్ధరణను నివారించడం కోసమూ కార్మికవర్గం, కార్మికవర్గ నియంతృత్వం కింద విప్లవాన్ని కొనసాగించడమన్న మావో సిద్ధాంతం, ఆయన మార్క్సిజానికి చేసిన గొప్ప చేర్పు. సాంస్కృతిక విప్లవం ఆ సిద్ధాంతాన్ని ఆచరణలో అమలు చేయడానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. కమ్యూనిస్టు పార్టీలోనే వుండిన బూర్జువావర్గపు కుట్రల మూలంగా అన్ని సోషలిస్టు స్థావరాలను పోగొట్టుకున్న నేటి ప్రపంచంలో, అంతర్జాతీయ కార్మికవర్గానికి సంబంధించి దానికున్న ప్రాముఖ్యత అపారమైనది. అందువలన, మార్క్సిస్టు ఎవరు అనడానికిక లెనిన్ యిచ్చిన నిర్వచనాన్ని సవరించవలసిన సమయం నేడు ఆసన్నమైంది.

"వర్గ పోరాటాన్నీ, కార్మికవర్గ నియంతృత్వాన్నీ మాత్రమే గుర్తించేవాళ్ళు యింకా మార్క్సిస్టులు కారు. . . . . వర్గ పోరాటం, కార్మికవర్గ నియంతృత్వాలను గుర్తించడాన్ని, ప్రపంచ విప్లవాన్ని పరిపూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా కమ్యూనిస్టు సమాజాన్ని నిర్మించడమన్న లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకుని ఉపరితలంలో నిరంతరం విప్లవాన్ని సాగించడాన్ని గుర్తించేవరకూ విస్తరించేవారు మాత్రమే మార్క్సిస్టులు."[115]





ఎండగట్టే విధంగా విశాల ప్రజాబాహుళ్యాన్ని జాగృతం చేయడం కోసం ఒక రూపాన్ని, పద్ధతిని కనుగొనలేదు.'

"ఇప్పుడు మనం ఆ రూపాన్ని కనుగొన్నాం – అదే మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం. వందల లక్షల ప్రజాబాహుళ్యం, తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చేట్టుగా, పెద్ద పెద్ద పోస్టర్లను రాసేట్టుగా, గొప్ప చర్యలు నిర్వహించేట్టుగా వారిని జాగృతులను చేయాలి. అలా చేయడం ద్వారా మాత్రమే పార్టీలోకి చొరబడిన ప్రతీఘాతుకులను, శత్రు ఏజెంట్లను, అధికారంలోని పెట్టుబడిదారీ మార్గీయులను బట్టబయలు చేయగలుగుతాం, పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరించాలని వారు చేసే కుట్రలను ధ్వంసం చేయగలుగుతాం."[109]

## విప్లవ లక్ష్యాలు

ఈ విధంగా మొట్టమొదటినుండీ మావో, పార్టీలోని పెట్టుబడిదారీ మార్గీయుల ప్రధాన కార్యాలయానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఎక్కుపెట్టాడు. యావో వెన్-యువాన్ పార్టీలో ఆధిపత్యంలో వున్న వారిపట్ల విమర్శనాత్మకంగా వున్న ఒక వ్యాసాన్ని రాసాడు. పెకింగ్‌లోని అధికారులు దాని ప్రచురణకు అనుమతించలేదు. మావో ఆ వ్యాసాన్ని షాంఘై నుండి ప్రచురింపజేసాడు. ఆ వ్యాసం ప్రచురణతో 'మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవానికి సంకేతం' యివ్వబడింది. ఉద్యమం పెంపొందుతుండగా, మావో 1966 మే 16 కేంద్రకమిటీ సర్క్యులర్ ద్వారా స్పష్టమైన నిర్దేశకత్వాన్ని అందించాడు. ఆ నిర్దేశకత్వం స్పష్టంగానే పార్టీలోని బూర్జువావర్గానికి వ్యతిరేకమైనది. అది యిలా పేర్కొంది:

"కేంద్ర, రాష్ట, మునిసిపాలిటీ, స్వయం ప్రతిపత్తి ప్రాంతాల స్థాయిలలోని కేంద్రకమిటీలోను, పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ, యితర శాఖలలోనూ బూర్జువావర్గ ప్రతినిధులు కొందరు వున్నారు.

"పార్టీలోకీ, ప్రభుత్వంలోకీ, సైన్యంలోకీ, వివిధ సాంస్కృతిక బృందాలలోకీ చొచ్చుకొచ్చిన ఆ బూర్జువావర్గ ప్రతినిధులు విప్లవ ప్రతీఘాతుక రివిజనిస్టుల గుంపు. పరిస్థితులు పరిపక్వమవ్వడంతోనే వాళ్ళు, రాజ్యాధికారాన్ని చేజిక్కించుకుని కార్మికవర్గ నియంతృత్వాన్ని బూర్జువా నియంతృత్వంగా మార్చేస్తారు. వారిలో కొందరిని మనం గుర్తించాం. మరికొందరిని గుర్తించలేదు. కొందరిని మనం యింకా విశ్వసించి, మన వారసులుగా వారికి శిక్షణనిస్తున్నాం. ఉదాహరణకు కృశ్చేవ్‌లాంటి వ్యక్తులు మన సరసనే హాయిగా (nestling) వున్నారు. ఈ విషయం పట్ల అన్ని స్థాయిలలోని పార్టీలూ తప్పక పూర్తిగా శ్రద్ధ వహించాలి."[110]

ఎనిమిదవ ప్లీనపు 'మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం గురించి సి.పి.సి. కేంద్రకమిటీ నిర్ణయం' దీనిని తిరిగి మళ్ళీ చెప్పింది:

"పార్టీలోపల అధికారంలో వుండి పెట్టుబడిదారీ మార్గాన్ని చేపట్టిన వారే ప్రస్తుత ఉద్యమానికి ప్రధాన లక్ష్యం."[111]

”

## విప్లవంలో ప్రజా పంథా

మావో యొక్క ప్రజాపంథా యొక్క అభివృద్ధీ, దానిని ఆచరణాత్మకంగా అమలు చేయడమూ అనేది, సాంస్కృతిక విప్లవానికి సంబంధించిన మరొక ముఖ్య అంశం. సాంస్కృతిక విప్లవం సోషలిజం యొక్క శత్రువులను నిర్మూలించడం కోసం మాత్రమే వుద్దేశించినది కాదు. అది, కార్మికవర్గం "ప్రతి విషయంలోనూ నాయకత్వం వహించ" గలిగేట్టుగా చేయడం కోసమూ, "రాజకీయాలను ఆధిపత్య స్థానంలో వుంచడం" కోసమూ కూడా వుద్దేశించినది. ఈ లక్ష్యాల సాధనకు గానూ బూర్జువావర్గానికి వ్యతిరేకంగా సర్వతోముఖమైన దాడిని, ప్రజాబాహుళ్యం చురుగ్గా పాల్గొనే రీతిలో ప్రారంభించాలి.

పదకొండవ ప్లీనం తీర్మానం యిలా సూచించింది: "ప్రజలు తమను తాము విముక్తి చేసుకుంటారనేదే సాంస్కృతిక విప్లవంలోని ఒకే ఒక్క పద్ధతి, ప్రజల తరపున పనులు (things) చేసే ఏ పద్ధతినైనా గానీ వుపయోగించరాదు.

"ప్రజలలో విశ్వాసముంచాలి, వారిపై ఆధారపడాలి, వారి చొరవను గౌరవించాలి. భయాన్ని త్యజించాలి. క్రమరాహిత్యం గురించి (disorder) భయపడకూడదు . . . . . ఈ మహత్తర విప్లవంలో ప్రజలు తమను తాము ఎడ్యుకేట్ చేసుకోనివ్వాలి, తప్పు ఒప్పుల విచక్షణ చేసి చూడడాన్నీ, పనులను సరైన పద్ధతిలో చేయడం, తప్పుడు పద్ధతిలో చేయడాల మధ్య విచక్షణ చేసి చూడడాన్నీ వారు నేర్చుకోనివ్వాలి."[112]

ప్రజాబాహుళ్యం విప్లవంలో పూర్తి స్థాయిలో ప్రవేశించే క్రమంలో, వారు ఒక నూతన నిర్మాణ రూపాన్ని – విప్లవ కమిటీని సృష్టించారు. అది, 'ఒకే దానిలో మూడు' సమ్మేళనంపై ఆధారపడినది. అంటే, ఎన్నుకోబడి, తిరిగి వెనుకకు పిలవగలిగిన, ప్రత్యక్షంగా ప్రజలకు బాధ్యత వహించే యీ విప్లవ కమిటీ సభ్యులు పార్టీ, ప్రజా విముక్తి సైన్యం, ప్రజాసంఘాల నుండి వచ్చినవారై వుంటారు. ఫాక్టరీ లేదా కమ్యూన్ స్థాయి నుండి రాష్ట్ర, లేదా ప్రాంతీయ ప్రభుత్వ అంగాల వరకూ సకల స్థాయిలలోనూ అవి పుట్టుకొచ్చాయి. ప్రజాబాహుళ్యం దేశాన్ని నడపడంలో ప్రత్యక్షంగా పాల్గొగలిగే అనుసంధానాన్ని ఏర్పాటు చేయడమనేది దాని విధి.

"ఈ మహత్తర సాంస్కృతిక విప్లవం, కార్మికవర్గ నియంతృత్వపు గొప్ప ప్రజాస్వామిక పద్ధతులను వుపయోగించి కింది నుండి ప్రజాబాహుళ్యాన్ని సమీకరించింది. అదే సమయంలో అది కార్మికవర్గ విప్లవకారుల త్రిముఖ మైత్రిని- విప్లవ ప్రజాబాహుళ్యం, పి.ఎల్.ఏ., విప్లవ కాడర్ల మైత్రిని ఆచరణలో పెడుతుంది."[113]

ఈ 'ఒకే దానిలో మూడు' అధికార అంగం కార్మికవర్గ రాజ్యాధికారం ప్రజాబాహుళ్యంలో లోతుగా వేళ్ళూనుకోవడానికి దోహదపడింది. దేశాన్ని నడపడంలోనూ, వివిధ స్థాయిలలోని రాజకీయాధికార అంగాల పైన విప్లవకర పర్యవేక్షణను జరపడంలోనూ విప్లవ ప్రజాబాహుళ్యం ప్రత్యక్షంగా పాల్గొవడమనేది, అన్ని స్థాయిలలోని నాయకత్వం బృందాలు ప్రజాపంథాకు అంటిపెట్టుకునేట్టు చేయడంలో చాలా ముఖ్యమైన పాత్రను నిర్వహించింది. అందువలన యిలా కార్మికవర్గ నియంతృత్వాన్ని పటిష్టం చేయడమనేది, ప్రపంచంలో యింతవరకూ





ఎన్నడూ సాధించబడనటువంటి కార్మికవర్గ ప్రజాస్వామ్యాన్ని అత్యంత విస్తృతంగానూ, లోతుగానూ అమలు పరచడం కూడా.

## సాంస్కృతిక విప్లవపు చారిత్రక సామంజసత్వం

సాంస్కృతిక విప్లవపు తొలి వెల్లువలో పార్టీలోని బూర్జువావర్గ ప్రధాన కార్యాలయం సమర్ధవంతంగా ధ్వంసం చేయబడింది. లీ షావ్-చీ, టెంగ్ సియావో-పింగ్ వంటి ప్రధాన పెట్టుబడిదారీ మార్గీయులు, వారి మద్దతుదారులు పార్టీ పదవుల నుండి తొలగించబడ్డారు. ప్రజల ముందు వాళ్ళు ఆత్మవిమర్శ చేసుకోక తప్పలేదు. అది ఒక గొప్ప విజయం. అది చైనా ప్రజాబాహుళ్యాన్ని ఉత్తేజితం చేయడం మాత్రమేకాదు, ప్రపంచ వ్యాప్తంగా వున్న కమ్యూనిస్టు విప్లవకారులందరిలో విప్లవోత్తేజ వెల్లువను సృష్టించింది. కృశ్చేవ్ ఆధునిక రివిజనిజం వలన దెబ్బతిన్న తరువాత, మావోయిజం, మార్క్సిజం యొక్క జీవశక్తినీ, అంతర్జాతీయ కార్మికవర్గం ఎదుర్కొంటుండిన నూతన సవాళ్ళకు సమాధానాలను అందించగల శక్తినీ రుజువు పరచింది. పెట్టుబడిదారీ పునరుద్ధరణ అనే శత్రువుకు మార్క్సిజం వద్ద విరుగుడు వున్నదని మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం రుజువు చేసింది. మార్క్సిజం సాధించిన యీ పురోగతి, ప్రపంచ వ్యాప్తంగా అనేక విప్లవ గ్రూపులూ, పార్టీలూ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం ప్రాతిపదికపైన సంఘటితం కావడానికీ, అవి వాటి నాయకత్వాన విప్లవకర పోరాటాలు ప్రారంభించడానికీ దారితీసింది.

అయితే మావో యిలా హెచ్చరించాడు, "నేటి మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం మొదటిది మాత్రమే; భవిష్యత్తులో యిలాంటి విప్లవాలు మరిన్ని జరగడం అనివార్యం. విప్లవంలో గెలుపెవరిదనేది సుదీర్ఘ చారిత్రక కాలంలో మాత్రమే తేలగలదు. పరిస్థితులతో సరిగ్గా వ్యవహరించక పోయినట్లయితే, భవిష్యత్తులో ఎప్పుడైనా గానీ పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరణ సాధ్యమే."[114]

1969లో జరిగిన పార్టీ తొమ్మిదవ కాంగ్రెస్‌లో ఆయన యిలా గుర్తుచేసాడు, "మనమొక గొప్ప విజయాన్ని సాధించాం. అయితే ఓడిపోయిన వర్గం యింకా పోరాడుతుంది. ఆ వర్గానికి చెందినవారు యింకా చాలాచోట్ల వున్నారు. ఆ వర్గం యింకా ఆధిపత్యంలో వుంది. అందువలన, మనం అంతిమ విజయం గురించి మాట్లాడజాలం. కనీసం యింకా కొన్ని దశాబ్దాలపాటూ దాన్ని గురించి మాట్లాడజాలం. మనం మన జాగురుకతను విడవనే కూడదు. లెనినిస్టు దృక్కోణం నుండి చూస్తే ఒక సోషలిస్టు దేశపు అంతిమ విజయానికి కావలసింది స్వదేశంలోని కార్మికవర్గం, విశాల జనరాశుల ప్రయత్నాలు మాత్రమే కాదు, ప్రపంచ విప్లవ విజయం, ప్రపంచవ్యాప్తంగా ఒక మనిషిని మరొక మనిషి దోచుకునే వ్యవస్థ రద్దుకావడం–మానవజాతి విముక్తిదీనిపైనే ఆధారపడివుంది – కూడా అవసరం. అందువలన, మనదేశంలోని విప్లవం యొక్క అంతిమ విజయం గురించి తేలికగా మాట్లాడడం తప్పు; అది లెనినిజానికి విరుద్ధమైనది, వాస్తవాలకు అనుగుణమైనది కాదు."[114]

మావో చెప్పిన యీ మాటలు కొద్దికాలంలోనే నిజమని రుజువైంది. మొదట, 1971లో ఆనాటి ఉపాధ్యక్షుడైన లిన్ పియావో మావోని హతమార్చి, సైనిక తిరుగుబాటు జరిపి

కూడా ఒక నూతన స్థాయికి తీసుకుపోయాడు. పార్టీ నిర్మాణానికి సంబంధించి కూడా ఆయన ముఖ్యమైన చేర్పులు చేసాడు.

## 2. బూర్జువా ప్రజాస్వామిక విప్లవం, కార్మికవర్గ సోషలిస్టు విప్లవం

మార్క్సిస్టు వర్గపోరాట సిద్ధాంతం, బూర్జువా విప్లవం, కార్మికవర్గ విప్లవాలను వేరుచేసి చూస్తుంది. ఒక్కో విప్లవంలోనూ చేపట్టే కర్తవ్యాలు భిన్నమైనవి కావడం వలన అవి భిన్నమైనవిగా వుంటాయి.

ఆర్థిక రంగంలో, భూస్వామ్య విధానాన్ని లేదా భూస్వామ్యపు అవశేషాలను నిర్మూలించి పెట్టుబడిదారీ విధానం స్వేచ్ఛగా అభివృద్ధి చెందే పరిస్థితులను కల్పించడం; రాజకీయ రంగంలో, అన్ని రకాల నిరంకుశాధికారాన్నీ, రాచరికాన్నీ రద్దుగావించి, పౌరులందరికీ సమానంగా బూర్జువా హక్కులు వుండే పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం – యిదీ బూర్జువా విప్లవపు కర్తవ్యం. బూర్జువా విప్లవపు రాజకీయ కర్తవ్యాన్ని దృష్టిలో వుంచుకుని తరచుగా దానిని బూర్జువా ప్రజాస్వామిక విప్లవమనీ లేదా వట్టిగా బూర్జువా విప్లవమనీ అంటుంటారు.

ఉత్పత్తి సాధనాలపైన పెట్టుబడిదారీ యాజమాన్యాన్ని రద్దుచేసి, ప్రజా సోషలిస్టు యాజమాన్యాన్ని నెలకొల్పడం, ఆర్థిక రంగంలోని సోషలిస్టు విప్లవపు కర్తవ్యం. కాగా, కార్మిక ప్రజాస్వామ్యమైన కార్మికవర్గ నియంతృత్వాన్ని నెలకొల్పడం, రాజకీయ రంగంలోని దాని కర్తవ్యం.

సోషలిస్టు విప్లవానికి పురోగమించడమన్న, కార్మికవర్గ విప్లవకారుల కర్తవ్యం, బూర్జువా ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేయడమన్న కర్తవ్యం నుండి వేరుచేయబడజాలనిదని మార్క్స్ బోధించాడు. ఎందువలనంటే, ప్రజాస్వామ్యం కోసమూ, భూస్వామ్యానికీ, నిరంకుశాధికారానికీ వ్యతిరేకంగానూ పోరాటం సాగించే షరతుపైన మినహా, మరేవిధంగానూ సోషలిస్టు విప్లవం విజయవంతం కాజాలదు. అందువల్లనే 'కమ్యూనిస్టు మానిఫెస్టో' కమ్యూనిస్టులు (జర్మనీలో) "బూర్జువావర్గం విప్లవకరమైన రీతిలో ప్రవర్తించినప్పుడల్లా దానితో కలిసి నిరంకుశ రాచరికానికీ, భూస్వామ్య ప్రభువర్గానికీ, పెటీ బూర్జువావర్గానికీ వ్యతిరేకంగా పోరాడుతారు."[121] అయితే, బూర్జువావర్గానికి యిచ్చే యీ మద్దతు, పెట్టుబడిదారీ విధానం సుదీర్ఘకాలంపాటూ కొనసాగడాన్ని అనుమతించడం కోసం వుద్దేశించినది కాదు. అందువలన బూర్జువావర్గంతో కలసి పోరాటం సాగిస్తూనే "బూర్జువావర్గానికీ కార్మికవర్గానికీ మధ్యగల శత్రుత్వంతో కూడిన వైషమ్యాన్ని కార్మికులు సాధ్యమైనంత సుస్పష్టంగా గుర్తించేటట్లు చేయడం కోసం కమ్యూనిస్టులు క్షణమైనా విరామం లేకుండా కృషి చేస్తారు. అధికారంలోకి రావడంతోనే బూర్జువావర్గం ఆవశ్యకంగా తీసుకురాక తప్పని సామాజిక, రాజకీయ పరిస్తితులను . . .. . కార్మికులు బూర్జువావర్గంపైన ఆయుధంగా వుపయోగించుకోగలిగేందుకూ . . . . ప్రతీఘాతుక వర్గాలు పతనమైన వెనువెంటనే బూర్జువావర్గానికే వ్యతిరేకంగా పోరాటాన్ని





పదమూడవ అధ్యాయం

# కార్మికవర్గపు వర్గపోరాట ఎత్తుగడలు

## 1. మౌలిక సూత్రాలు

### *మార్క్స్ రూపొందించిన సైద్ధాంతిక పునాది*

మార్క్స్ వర్గపోరాట ఎత్తుగడల ప్రాతిపదికను లెనిన్ యిలా వివరించాడు: "ఒక నిర్దిష్ట సమాజంలోని సకల వర్గాల మధ్యనా వుండే పరస్పర సంబంధాలన్నింటి మొత్తాన్నీ వస్తుగతంగా పరిగణనలోకి తీసుకోవడమూ, తదనుగుణంగా ఆ సమాజపు వస్తుగత అభివృద్ధి దశనూ, ఆ సమాజానికి యితర సమాజాలతో వుండే పరస్పర సంబంధాలనూ పరిశీలించడం మాత్రమే, పురోగామివర్గం అనుసరించే సరైన ఎత్తుగడలకు ప్రాతిపదిక కాగలుగుతుంది. అదే సమయంలో అన్ని వర్గాలనూ అన్ని దేశాలనూ స్థిరత్వంలో వున్నవిగా గాక చలనశీలమైనవిగా, అంటే, చలనరాహిత్య స్థితిలో వున్నవిగా గాక చలనంలో వున్నవిగా చూడాలి(ఆ చలనపు నియమాలు ఆయా వర్గాల ఆర్థికపరమైన అస్తిత్వ పరిస్థితుల నుండి ఉత్పన్నమౌతాయి). ఇక ఆ చలనాన్ని గతం దృష్టినుండి మాత్రమేగాక, భవిష్యత్తు దృష్టినుండి కూడా చూడాలి; పైగా, మెలమెల్లగా జరిగే మార్పులను మాత్రమే చూడగలిగే క్షుద్ర 'పరిణామవాదుల' భావనకు అనుగుణంగా గాక, గతితార్కికంగా చూడాలి."[116]

ఎత్తుగడలు తప్పనిసరిగా ఉద్యమంలోని ఆటుపోట్ల పైన ఆధారపడి వుండాలి. అందువలన, "మానవ చరిత్రలో వస్తుగతంగా అనివార్యమైన యీ గతితర్కాన్ని కార్మికవర్గపు ఎత్తుగడలుప్రతి అభివృద్ధి దశలోనూ ప్రతి క్షణమూ తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి; ఒకవంక, రాజకీయ నిస్తబ్ద కాలాలను లేదా 'శాంతియుత' అభివృద్ధిగా పిలవబడే మందకొడిగాసాగే కాలాలను పురోగామి వర్గపు వర్గచైతన్యాన్నీ, బలాన్నీ, పోరాట సామర్థ్యాన్నీ అభివృద్ధి పరచుకోవడానికి వుపయోగించుకోవాలి; మరోవంక, అలా వుపయోగించుకోవడం కోసం చేసే యీ కృషి అంతా యీ వర్గపు ఉద్యమం యొక్క "అంతిమ లక్ష్యం" దిశగానూ, 'ఇరవై యేళ్ళు ఒక్క రోజులోనే నిక్షిప్తమై వుండే' మహత్తర కాలంలో [అంటే విప్లవ సంక్షోభ కాలాలు] నిర్వర్తించవలసిన బృహత్తర కర్తవ్యాలకు ఆచరణాత్మక పరిష్కారాలను సాధించగల శక్తి సామర్థ్యాలను యీ వర్గానికి సమకూర్చే దిశగానూ సాగాలి."[116]

చివరిగా, "రాజకీయ పోరాట ఎత్తుగడలకు సంబంధించిన మార్క్సిస్టు మౌలిక సూత్రాన్ని "కమ్యూనిస్టు ప్రణాళిక" యిలా పేర్కొంది: 'కమ్యూనిస్టులు కార్మికవర్గపు తక్షణ లక్ష్యాల సాధనకోసమూ, అప్పటి (momentary) ప్రయోజనాలకోసమూ పోరాడుతారు.

అయితే, వాళ్ళు, వర్తమాన ఉద్యమంలో ఆ ఉద్యమపు భవిష్యత్తుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఆ భవిష్యత్తు పట్ల శ్రద్ధ వహిస్తారు.' "[116]

## లెనినిస్టు ఎత్తుగడల సూత్రాలు

రెండవ ఇంటర్నేషనల్ ఆధిపత్యం వహించిన కాలంలో "ఎత్తుగడల గురించిన శకలాలవంటి, విడి విడి భావాలు వుండేవే తప్ప, అలాంటి ఎత్తుగడలు [సవివరమైన], వ్యూహం [సమగ్రమైన] మాత్రం వుండేవికావు. . . . .

"ఆ తరువాతి కాలం, కార్మికవర్గం ప్రత్యక్ష కార్యాచరణకు దిగిన కాలం, కార్మికవర్గ విప్లవ కాలం. ఆ కాలంలో బూర్జువావర్గాన్ని కూలదోయడమన్న సమస్య తక్షణ కార్యాచరణకు సంబంధించిన సమస్యగా మారింది. కార్మికవర్గ రిజర్వుల సమస్య (వ్యూహం) ఒక తీవ్రమైన సమస్యగా మారింది; పార్లమెంటరీ పార్లమెంటేతర పోరాట నిర్మాణ రూపాలన్నీ (ఎత్తుగడలు) సుస్పష్టంగా వెల్లడయ్యాయి. కార్మికవర్గ పోరాటానికి ఒక సమగ్రమైన వ్యూహాన్నీ, సవివరమైన ఎత్తుగడలనూ రూపొందించుకోగల కాలం యిదే. లెనిన్, వ్యూహం, ఎత్తుగడల గురించిన మార్క్స్, ఎంగెల్స్‌ల అత్యంత ప్రతిభా సమన్వితమైన భావాలను వెలుగులోకి తెచ్చింది సరిగ్గా యీ కాలంలోనే. రెండవ ఇంటర్నేషనల్ అవకాశవాదులు వాటిని అంతవరకూ తొక్కిపట్టారు. అయితే లెనిన్, మార్క్స్, ఎంగెల్స్‌ల నిర్దిష్ట ఎత్తుగడలను పునరుద్ధరించడంతోనే సరిపెట్టుకోలేదు. ఆయన వాటిని మరింతగా అభివృద్ధిపరచాడు. వాటికి నూతన భావాలనూ ప్రతిపాదనలనూ జోడించాడు, వాటన్నింటినీ కలిపి కార్మికవర్గపు వర్గపోరాట నాయకత్వానికి మార్గదర్శక సూత్రాలుగా, నిబంధనల వ్యవస్థగా రూపొందించాడు. 'ఏమి చేయాలి?', 'రెండు ఎత్తుగడలు' , 'సామ్రాజ్యవాదం', 'రాజ్యం-విప్లవం', 'కార్మికవర్గ విప్లవం, ద్రోహి కాట్స్కీ' వంటి లెనిన్ రచనలు, మార్క్సిస్టు సాధారణ కోశాగారానికీ, దాని విప్లవ ఆయుధాగారానికీ అమూల్యమైన చేర్పులు. లెనినిస్టు వ్యూహం, ఎత్తుగడలు కార్మికవర్గ విప్లవ పోరాట నాయకత్వ విజ్ఞానశాస్త్రం."[117]

లెనిన్ బోధనలను స్టాలిన్ క్రమపద్ధతిలో నిర్వచించాడు, సూత్రీకరించాడు. ఆయన యిలా వివరించాడు: "వ్యూహం: విప్లవం యొక్క ఒక నిర్దిష్ట దశలో కార్మికవర్గపు ప్రధాన దాడి ఏ దిశగా వుండాలి అనేదానిని నిర్ణయించడమూ, తదనుగుణంగా విప్లవ శక్తుల (ప్రధానమైన రిజర్వులు, ద్వితీయ రిజర్వులు) మోహరింపు పథకాన్ని వివరించడమూ, ఆ నిర్దిష్ట విప్లవ దశ అంతటా ఆ పథకం అమలుకై పోరాడడమే వ్యూహం."[117]

"ఎత్తుగడలు: ఉద్యమం యొక్క ఆటుపోట్లతోనూ విప్లవం యొక్క వృద్ధి క్షయాలతోనూ కూడిన సాపేక్షిక స్వల్ప కాలంలో కార్మికవర్గం అనుసరించవలసిన పంథాను నిర్ణయించడమూ, పాత పోరాట నిర్మాణ రూపాల స్థానంలోకి కొత్తవాటిని తీసుకు రావడం ద్వారానూ పాత కొత్త రూపాలను జోడించడం ద్వారానూ ఆ పంథా అమలుకై పోరాడడమే ఎత్తుగడలు."

"కార్మికవర్గం యొక్క పోరాట నిర్మాణ రూపాలను – వాటిలో వచ్చే మార్పులతోసహా వాటి మేళవింపులతోసహా చర్చించేవే ఎత్తుగడలు. విప్లవం యొక్క ఆటుపోట్లపైనా వృద్ధి





క్షయాలపైనా ఆధారపడి, విప్లవపు ఒక నిర్దిష్ట దశలో ఎత్తుగడలు అనేకసార్లు మారవచ్చు."[118]

లెనిన్, ప్రత్యేకించి కొమింటర్న్ కోసం రచించిన ' "వామపక్ష" కమ్యూనిజం'లో రష్యా విప్లవంలోని కార్మికవర్గపు అనుభవాలను క్రోడీకరించాడు, కార్మికవర్గం కోసం అంతర్జాతీయ ప్రాధాన్యత గలిగిన గుణపాఠాలను తీసాడు. దానిలోని ఎత్తుగడల సూత్రాలను స్టాలిన్ దిగువ విధంగా క్రోడీకరించాడు:

"ఎ) ఒక్కొక్క దేశానికీ వుండే జాతీయతా సంబంధమైన ప్రత్యేక, నిర్దిష్ట లక్షణాలను, కొమింటర్న్ సంబంధిత దేశంలోని కార్మికోద్యమం కోసం సూచనలను రూపొందించేటప్పుడు తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని తీరాలన్న సూత్రం;

బి) ప్రతి దేశంలోని కమ్యూనిస్టు పార్టీ, కార్మికవర్గానికి ఒక ప్రజా మిత్రుణ్ణి సంపాదించుకునే అతి చిన్న అవకాశాన్ని సైతం తప్పనిసరిగా వుపయోగించుకుని తీరాలి- అది తాత్కాలికమైన, ఊగిసలాడే, అస్థిరమైన, నమ్మదగని మిత్రుడే అయినాసరే, అన్న సూత్రం;

సి) విశాల ప్రజాబాహుళ్యాన్ని రాజకీయంగా ఎడ్యుకేట్ చేయడానికి ప్రచార, ఆందోళనలు మాత్రమే సరిపోదు, ప్రజాబాహుళ్యం స్వయంగా ఆర్జించే రాజకీయానుభవం అవసరమన్న సత్యం పట్ల తప్పనిసరిగా శ్రద్ధ వహించి తీరాలన్న సూత్రం."[119]

## మూడు మంత్రదండాలు

మావో, చైనా విప్లవంలోని నిర్దిష్ట వర్గపోరాటాలకు మార్క్సిస్టు-లెనినిస్టు సూత్రాలను శాస్త్రీయంగా అన్వయించాడు, వాటిని అభివృద్ధిపరచాడు. ఆయన విప్లవపు పోరాట, నిర్మాణ రూపాల అభివృద్ధికి గతితర్కాన్ని అన్వయించి, వలస, అర్ధవలస దేశాలలోని విప్లవ క్రమంలో వాటి మధ్య వుండే గతితార్కిక సంబంధాలను గురించిన సిద్ధాంతాన్ని పురోగమింపచేసాడు. అత్యంత సరళమైన విశిష్టమైన రీతిలో ఆయన దానిని తన నూతన ప్రజాస్వామిక విప్లవంలోని మూడు మంత్ర దండాలు అనే సిద్ధాంతంతో క్రోడీకరించాడు. ఐక్యసంఘటన, సాయుధ పోరాటం, పార్టీ నిర్మాణం అనేవే ఆ మూడు మంత్ర దండాలు.

ఆయన వాటి మధ్య సంబంధాన్ని దిగువ విధంగా వివరించాడు: ". . . . . ఐక్యసంఘటన, సాయుధ పోరాటం యీ రెండూ శత్రువుని ఓడించడానికి రెండు ముఖ్యమైన ఆయుధాలు. ఐక్యసంఘటన అంటే, సాయుధ పోరాటాన్ని నిర్వహించడానికి ఏర్పడ్డ ఐక్యసంఘటన. ఐక్యసంఘటన, సాయుధ పోరాటం అనే రెండు ఆయుధాలను వుపయోగించి శత్రు స్థావరాలను ఢీకొని చెల్లాచెదరు చేసే వీరయోధుడే పార్టీ. ఈ మూడూ యిలా ఒకదానితో ఒకటి సంబంధం కలిగి వుంటాయి."[120]

మావో, యీ మూడు మంత్రదండాల్లో ఒక్కొక్కదాన్నీ నియంత్రించే ఎత్తుగడల పరమైన, నిర్మాణపరమైన సూత్రాలను కూడా అభివృద్ధి చేసాడు. ఆయన, సాయుధ పోరాట వ్యూహం, ఎత్తుగడలను నియంత్రించే నియమాలను రూపొందించి, మార్క్సిస్టు యుద్ధ విజ్ఞానశాస్త్రాన్ని గుణాత్మకంగా అభివృద్ధిపరచాడు. ఐక్యసంఘటనను నియంత్రించే నియమాలను క్రోడీకరించి, ఐక్యసంఘటనకు సంబంధించిన మార్క్సిస్టు అవగాహనను

## కార్మిక-కర్షక మైత్రి

ఎంగెల్స్, కార్మికవర్గం తనకు మిత్రులను సమకూర్చుకోవలసి వుందని చెప్పాడు. ఆయన పెటీ బూర్జువా చేతివృత్తులవారు, దుకాణదారులు నమ్మదగని మిత్రులని పేర్కొన్నాడు, అయినప్పటికీ, వారిలో "అత్యుత్తమమైన శక్తులు వున్నాయి, ఆ శక్తులు తమంతట తాముగానే కార్మికులలో కలుస్తారు."[127]

చిన్న రైతుల వర్గ ప్రయోజనాలూ, వారి విముక్తీ కార్మికవర్గంతోనే ముడిపడి వున్నందువలన వారు కార్మికవర్గానికి నమ్మదగిన మిత్రులని ఎంగెల్స్ చెప్పాడు. వ్యవసాయ కార్మికులు కార్మికవర్గానికి "పెద్ద సంఖ్యలో వుండేటటువంటి, సహజమైనటువంటి మిత్రులు." "ఈ వర్గాన్ని సంఘటితం చేసి ఉద్యమంలోకి తీసుకురావడం"[127] అత్యంత తక్షణ కర్తవ్యం అని కూడా ఆయన పేర్కొన్నాడు.

ఈ కార్మిక-కర్షక ఐక్యత అన్న బావన, అంతకు ముందే, 1856లో మార్క్స్ ఎంగెల్స్‌కు రాసిన లేఖలోనే ఆవిర్భవించింది. ఎంగెల్స్ 1895లో తాను రాసిన 'మార్క్స్ ఫ్రాన్స్‌లో వర్గ పోరాటాలకు పరిచయం'లో యీ విషయాన్ని తిరిగి నొక్కి చెప్పాడు. అందులో ఆయన, జర్మనీ, ఫ్రాన్స్‌లలో సోషలిస్టులు రైతాంగాన్ని తమ పక్షానికి తెచ్చుకోనట్లయితే, నిలిచేటటువంటి విజయానని దేనినీ వారు సాధించజాలరని పేర్కొన్నాడు.

అయితే లెనిన్, కార్మిక-కర్షక మైత్రి అనే యీ అవగాహనను పూర్తిగా అభివృద్ధి చేసాడు. దానిని ఆయన రష్యా విప్లవ క్రమంలో అద్భుత ప్రతిభతో అమలులో పెట్టాడు. రైతాంగం, దాని భౌతిక పరిస్థితుల రీత్యా విప్లవంలో కార్మికవర్గానికి ప్రాథమికమైన మిత్రుడు కాగులుగుతుందని ఆయన స్పష్టంగా పేర్కొన్నాడు. ఆ లెనినిస్టు అవగాహనను స్టాలిన్ యిలా క్రోడీకరించాడు:

"సమస్య యిలా వుంటుంది: రైతాంగంలో, దాని అస్థిత్వ పరిస్థితుల వల్లనే నిక్షిప్తమై వుండే విప్లవ సామర్థ్యాలు యిప్పటికే హరించుకు పోయాయా, లేక లేదా?; లేనట్లయితే ఆ సామర్థ్యాలను విప్లవం కోసం వినియోగించుకోవడానికీ, పశ్చిమ దేశాలలోని విప్లవాలలో, బూర్జువా విప్లవంలో బూర్జువావర్గానికి రిజర్వుగా వున్న, యిప్పటికీ వుంటున్న రైతాంగాన్ని, అందులోని దోపిడీకి గురయ్యే మెజారిటీని కార్మికవర్గానికి మిత్రునిగా పరివర్తన చెందించడానికి ఎలాంటి ఆశగానీ, ఎలాంటి ప్రాతిపదికగానీ వున్నదా?

"లెనినిజం యీ ప్రశ్నకు వున్నది అని సమాధానమిస్తుంది, అంటే, రైతాంగంలోని మెజారిటీ శ్రేణులలో విప్లవ సామర్థ్యాలు వున్నాయనీ, కార్మికవర్గ నియంతృత్వ ప్రయోజనాలకోసం వాటిని వినియోగించుకోవచ్చుననీ అది గుర్తిసుంది. . . . .

"అందువలన రైతాంగంలోని పీడిత ప్రజాబాహుళ్యం దాస్యానికి, దోపిడీకీ వ్యతిరేకంగా చేసే పోరాటంలో పీడన నుండి పేదరికం నుండీ విముక్తి కోసం వారు చేసే పోరాటంలో వారికి మద్దతునివ్వాలనేదే దీని ఆచరణాత్మక నిర్ధారణ. . . . కార్మికవర్గ విముక్తి ఉద్యమానికి ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ దోహదపడేటటువంటి, కార్మికవర్గ విప్లవానికి





ప్రారంభించేందుకూ యీ కృషి అవసరం."[121]

సామ్రాజ్యవాద పరిస్థితుల విశ్లేషణపై ఆధారపడి లెనిన్ కార్మికవర్గ విప్లవ సిద్ధాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసాడు. కార్మికవర్గ విప్లవ సిద్దాంతాన్ని గురించిన లెనిన్ ప్రధాన నిర్ధారణలను స్టాలిన్ యిలా క్రోడీకరించాడు:

". . . . . మొదటి నిర్ధారణ: పెట్టుబడిదారీ దేశాలలో విప్లవ సంక్షోభం తీవ్రమై 'స్వదేశాల' లోనే అంతర్గతంగా, కార్మికరంగంలో తిరుగుబాటు శక్తులు వృద్ధి చెందుట."

". . . . . రెండవ నిర్ధారణ: వలస దేశాలలో విప్లవ సంక్షోభం తీవ్రమై సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా బహిర్గతంగా, వలసల రంగంలో తిరుగుబాటు శక్తులు వృద్ధి చెందుట.

". . . . . మూడవ నిర్ధారణ: సామ్రాజ్యవాద పరిస్థితులలో యుద్ధాలు నివారించబడజాలవు. యూరప్‌లోని కార్మికవర్గ విప్లవానికీ, తూర్పున వలసల విప్లవానికీ మధ్య సంఘటన అంటే సామ్రాజ్యవాద ప్రపంచ సంఘటనకు వ్యతిరేకమైన విప్లవ ఐక్యసంఘటన ఏర్పడడం అనివార్యం.

"ప్రపంచ సామ్రాజ్యవాద సంఘటన అనే గొలుసులోని అత్యంత బలహీనమైన లింకును బద్దలుకొట్టడం యొక్క ఫలితమే కార్మికవర్గ విప్లవం. కాబట్టి సామ్రాజ్యవాద గొలుసు ఎక్కడ బలహీనంగా వుంటుందో అక్కడే పెట్టుబడిదారీ సంఘటనకు గండి కొట్టబడుతుంది."[122]

ఈ విధంగా లెనిన్, సామ్రాజ్యవాద దేశాలలోని కార్మికవర్గ విప్లవాలకూ, మన దేశంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక రాజకీయ విముక్తి విప్లవ పోరాటాలకూ మధ్య వున్న అనుసంధానాన్నీ, మౌలిక ఐక్యతనూ వెలుగులోకి తెచ్చాడు.

మావో, లెనిన్ కార్మికవర్గ విప్లవ సిద్ధాంతంపై ఆధారపడి దానిని తన నూతన ప్రజాస్వామిక సిద్ధాంతం ద్వారా మరింతగా సుస్పష్టంగావించాడు. మొదటి ప్రపంచ యుద్ధం బద్దలుకావడాన్నీ, అక్టోబరు విప్లవాన్నీ ప్రస్తావిస్తూ ఆయన యిలా వివరించాడు:

"ఈ శకంలో, వలస, అర్ధవలస దేశాలలోని ఏ విప్లవోద్యమమైనా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గురిపెట్టబడినప్పుడు అంటే అంతర్జాతీయ బూర్జువా వ్రగానికి లేదా అంతర్జాతీయ పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా నిర్వహింపబడుతున్నప్పుడు, అది యిక నెంతమాత్రమూ పాత తరహా ప్రపంచ బూర్జువా ప్రజాస్వామిక విప్లవానికి చెందదు; కొత్త తరహా కిందికే వస్తుంది. అది యిక నెంతమాత్రమూ పాత బూర్జువా లేదా పెట్టుబడిదారీ ప్రపంచ విప్లవంలో భాగం కానేరదు; నూతన ప్రపంచ విప్లవంలో అంటే కార్మికవర్గ సోషలిస్టు ప్రపంచ విప్లవంలో భాగమే అవుతుంది."[123]

రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలపు పరిస్థితుల ప్రాతిపదికపై, తరువాతి కాలంలో మావో, సామ్రాజ్యవాద గొలుసులోని బలహీనమైన లింకువద్ద విప్లవం బద్దలౌతుందన్న లెనినిస్టు థీసిసును మరింతగా అభివృద్ధిపరచాడు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమపు సాధారణ పంథా గురించి సి.పి.ఎస్.యు.కి సి.పి.సి. రాసిన సుప్రసిద్ధమైన 1963 జూన్

14 సి.పి.సి. లేఖ యీ విధంగా నొక్కి చెప్పింది,

"ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా విశాల ప్రాంతాలలో వర్తమాన ప్రపంచంలోని వివిధ రకాల వైరుధ్యాలు కేంద్రీకృతమై వున్నాయి; యివి సామ్రాజ్యవాద పాలన కింద వున్న అన్ని ప్రాంతాలలోకి అత్యంత బలహీనమైనవి, సామ్రాజ్యవాదాన్ని ప్రత్యక్షంగా దెబ్బ తీస్తున్న ప్రపంచ విప్లవపు పెను తుఫాను కేంద్రాలు."[124]

ఈ విధంగా మావో వలస దేశాలలోని సామ్రాజ్యవాద వ్యతిరేక విప్లవాలు ప్రపంచ సోషలిస్టు విప్లవంలో విడదీయరాని భాగమని మాత్రమేగాక, అవి యీ విప్లవంలో నిర్ణయాత్మకమైన దెబ్బలు తీస్తాయని తెలియజేసాడు.

## 3. విప్లవంలోని పై మూడు దశలకు ఎత్తుగడలు

మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావోలు పేర్కొన్న వ్యూహము, ఎత్తుగడల మౌలిక సూత్రాలు, ప్రపంచ సోషలిస్టు విప్లవం పురోగమించే క్రమంలో రూపొందాయి. 19వ శతాబ్దం మధ్యవరకూ సాగిన బూర్జువా డెమోక్రటిక్ విప్లవాలు మొదలుకొని, ఆ తరువాత జరిగిన పారిస్ కమ్యూన్, రష్యా, చైనా విప్లవాల వరకూ, వ్యూహమూ, ఎత్తుగడలు, పార్టీ, ఐక్యసంఘటన, పోరాట రూపాలు, జాతుల సమస్యపై వైఖరి, యుద్ధంపట్ల వైఖరి వగైరాలకు సంబంధించిన మార్క్సిస్టు అవగాహన గణనీయమైన మార్పుకు లోనయింది. ప్రపంచ విప్లవం వేసిన ప్రతి ముందంజతోనూ, ఒక ప్రత్యేక విప్లవపు నిర్దిష్ట పరిస్థితులకు మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా అన్వయించడం ద్వారానూ ఆ అవగాహన మరింత సుసంపన్నమయింది. మరింత నిర్దిష్టంగా, పైన పేర్కొన్న బూర్జువా విప్లవం, సోషలిస్టు విప్లవం, నూతన ప్రజాస్వామిక విప్లవం అనే మూడు దశలూ, ఆయా విప్లవాలు జరిగిన దేశాలలో నిర్దిష్టమైన వ్యూహమూ ఎత్తుగడల పుట్టుకకు దారితీసాయి.

పెట్టుబడిదారీ విదానం అభివృద్ధి చెందుతుండిన పరిస్థితులలో జీవించిన మార్క్స్, ఎంగెల్స్‌లు యూరప్‌లో జరుగుతున్న ప్రజాస్వామిక విప్లవాలను చూసారు. కార్మికవర్గం నూతనమైన, వృద్ధి చెందుతున్న శక్తనీ, విప్లవ నాయకత్వాన్ని చేపట్టటానికి అది యింకా చాలా బలహీనంగా వున్నదనీ వారు గుర్తించారు. బూర్జువా వర్గంలోని విప్లవకర విభాగంతో పాటూ ముందుకుసాగి భూస్వామ్య ప్రతీఘాతుకత్వాన్ని కూలదోయడం, అటుపిమ్మట కార్మికవర్గ రాజ్య స్థాపనకోసమై బూర్జువావర్గానికి వ్యతిరేకంగా పోరాటాన్ని సాగించడం ఆనాటి కార్మికవర్గ ఎత్తుగడలు.

మార్క్స్, ఎంగెల్స్‌లు ఆ కాలంలోని వివిధ వర్గాల పట్లా, వర్గ సంస్థల పట్లా వారి వైఖరిని స్పష్టంగానే వెల్లడి చేసారు. కమ్యూనిస్టు ప్రణాళికలో ఆ విధంగానే వారు, భూస్వామ్య ప్రతీఘాతుకులతో, మితవాద బూర్జువావర్గంతో పోరాటానికి సిద్ధపడే బూర్జువావర్గ సెక్షన్లకు మద్దతును యివ్వడానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేసారు. అలాగే, వారు 1950లో రూపొందించిన "కమ్యూనిస్టు లీగు కేంద్రకమిటీ ప్రకటన"లో తమకు మిత్రులైన పెటీ బూర్జువా డెమోక్రాట్ల పట్ల వైఖరిని స్పష్టంగా వెల్లడిచేసారు.





"విప్లవకర కార్మిక పార్టీకీ పెటీ బూర్జువా ప్రజాస్వామికవాదులకూ మధ్య వుండే సంబంధం యిది: అది కూలదోయాలని ప్రయత్నించే విభాగానికి వ్యతిరేకంగా దానితో పాటూ కలసి ముందుకు సాగుతుంది, అది తన స్వీయ ప్రయోజనాలకోసమూ తన స్థితిని సంఘటిత పరచుకోవడం కోసమూ చేసే ప్రతి ప్రయత్నాన్నీ వ్యతిరేకిస్తుంది. . . .

"ప్రజాస్వామిక పెటీ బూర్జువావర్గం విప్లవాన్ని సాధ్యమైనంత త్వరగా, మహా అయితే పైన పేర్కొన్న డిమాండ్లను సాధించుకోగానే ముగించాలని ఆశిస్తుంది. కాగా, ఎక్కువగానో లేదా తక్కువగానో ఆస్థి కలిగిన వర్గాలన్నింటినీ వాటి ఆధిపత్య స్థానం నుండి గెంటేసేవరకూ, కార్మికవర్గం రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకునే వరకూ, ఒక దేశంలో మాత్రమేకాదు ప్రపంచంలోని అన్ని ప్రధాన దేశాలలోనూ కార్మిక సంఘటన ఆ దేశాల కార్మికుల మధ్య పోటీ అంతరించిపోయేంతగా పురోగమించేంతవరకూ, కనీసం నిర్ణయాత్మకమైన ఉత్పత్తి సాధనాలు కార్మికవర్గం చేతుల్లో కేంద్రీకరింపబడే వరకూ విప్లవాన్ని శాశ్వతంగా (permanent) సాగించడమనేది మన ప్రయోజనమూ, మన కర్తవ్యమూ. మనకు సంబంధించినంతవరకూ సమస్య, వ్యక్తిగత ఆస్థిలో మార్పులు చేర్పులు చేయడం కాదు దానిని నిర్మూలించడం, వర్గ వైరుధ్యాలను మృదువుగా మార్చడం కాదు వర్గాలను అంతం చేయడం, అస్థిత్వంలో వున్న సమాజాన్ని మెరుగుపరచడం కాదు నూతన సమాజాన్ని నెలకొల్పడం."[125]

ఈ విధంగా బూర్జువావర్గంలోని విప్లవకర సెక్షన్‌తోపాటూ పురోగమించడం, అటుపిమ్మట కార్మికవర్గ రాజ్యాధికారం కోసం బూర్జువావర్గానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించడం అనే వైఖరి.

అదే సమయంలో, బూర్జువావర్గపు బలహీనతలనూ, అది నమ్మదగినది కాదనే విషయానని మార్క్స్ గమనించాడు. ఆయన, "1848 విప్లవం వైఫల్యానికి కారణం, స్వేచ్ఛకోసం పోరాటం తలెత్తే అవకాశం కనబడడంతోనే బూర్జువావర్గం బానిసత్వంతో మైత్రిని కోరుకోవడమే,"[126] అని పేర్కొన్నాడు. కార్మికవర్గం బలాన్ని పెంపొందింపజేసుకోవడం ప్రారంభం కావడంతోనే బూర్జువావర్గంలో భూస్వామ్య ప్రతీఘాతుకులను కూలదోయాలన్న వాంఛ కంటే ఎక్కువగా కార్మికవర్గ విప్లవం పట్ల భయం పెరగనారంభించింది. అందువలన 1870లో ఎంగెల్స్, జర్మనీలోని బూర్జువావర్గం రాచరికమూ, బడా భూస్వామ్య ప్రభువర్గమూ, జంకర్లు, చివరికి మతగురువులు వంటి ప్రతీఘాతుకులతో మైత్రి నెరపడం ప్రారంభించిందని ఎత్తిచూపాడు. "కార్మికవర్గం ఎంత ఎక్కువగా అభివృద్ది చెందితే, అది ఎంత ఎక్కువగా తానొక వర్గంగా అనుభూతి చెందితే అది ఎంత ఎక్కువగా ఒక వర్గంగా కార్యాచరణకు దిగితే అంత ఎక్కువగా బూర్జువావర్గం పిరికిగుండె కలదిగా మారిపోతుంది."[127] ఈ విధంగా, బూర్జువావర్గపు విప్లవ సామర్థ్యం త్వరితగతిన తగ్గిపోసాగింది, దానితోపాటే ఎలాంటి, విప్లవ పరిస్థితికైనా గానీ అది నిలకడగా నాయకత్వాన్ని అందించగల అవకాశం కూడా తగ్గిపోసాగింది. పైగా, కార్మికవర్గం, యిక బూర్జువావర్గానికి వట్టి మద్దతుదారుని పాత్రను మాత్రమే దరించ జాలకుండింది కూడా.

ప్రాబల్యం వహించిన సి.పి.సి., ఐక్యసంఘటనలోని వర్గాల గురించిన వైఖరి విషయంలో పలు పొరపాట్లు చేసింది. 1935లో, పార్టీ పైన మావో నాయకత్వం తిరిగి ఏర్పడిన తరువాతనే ఐక్యసంఘటన గురించిన సరియైన వైఖరి చేపట్టబడింది. ఆ కాలంలో, జపాన్ దురాక్రమణ అన్న ప్రత్యేక పరిస్థితి వలన, జపాన్‌తో పోరాడడం కోసమై కొన్ని దళారీ, భూస్వామ్య సెక్షన్లతోసహా జపాన్ వ్యతిరేక ఐక్యసంఘటనకు పిలుపు యివ్వబడింది.

ఈ జపాన్ వ్యతిరేక ఐక్యసంఘటనా కాలంలోనే, 1939లో మావో వివిధ రకాల ఐక్యసంఘటనల అనుభవాన్ని సమగ్రంగా క్రోడీకరించి, ఐక్యసంఘటనను నియంత్రించే నియమాలను సూత్రీకరించాడు:

"గత పద్దెనిమిదేళ్ళలోనూ, బూర్జువాజీ తదితర వర్గాలతో చైనా కార్మికవర్గం యొక్క ఐక్యసంఘటన మూడురకాలయిన పరిస్థితుల్లో మూడు విభిన్న దశలగుండా అభివృద్ధి చెందింది. ఆ మూడు దశలు: 1924 నుండి 1927 వరకూ ప్రథమ మహా విప్లవదశ, 1927 నుండి 1937 వరకూ గల వ్యవసాయక విప్లవ యుద్ధం, ప్రస్తుత జపాన్ వ్యతిరేక యుద్ధదశ. ఈ మూడు దశల యొక్క చరిత్ర యీ కింది నియమాలను రుజువు చేసింది:

(1) చైనాలో అత్యధికమైన అణచివేత విదేశీ అణచివేతయే కాబట్టి, సామ్రాజ్యవాదానికీ ఫ్యూడల్ యుద్ధప్రభువులకూ వ్యతిరేకంగా సాగే పోరాటంలో, చైనా జాతీయ బూర్జువాజీ కూడా కొన్ని సమయాలలో కొంతమేరకి పాల్గొనగలుగుతుంది. కనుక అటువంటి సమయాలలో, కార్మికవర్గం జాతీయ బూర్జువాజీతో ఐక్యసంఘటనను ఏర్పరచి సాధ్యమైనంతవరకు దానిని కొనసాగించాలి. (2) చైనా జాతీయ బూర్జువాజీ, దాని ఆర్థిక రాజకీయ బోలుతనం కారణంగా కొన్ని చారిత్రక పరిస్థితుల్లో వూగిసలాటలో పడవచ్చు, ప్లేటు ఫిరాయించనూవచ్చు. కనుక చైనా విప్లవకర ఐక్యసంఘటన యొక్క కూర్పు ఆదినుండి అంతం వరకూ ఒకేవిధంగా వుండజాలదు; అది మారుతూ వుంటుంది. ఒకానొక సమయంలో అందులో వుండకపోవచ్చు. (3) దళారీ స్వభావంగల చైనా బడా బూర్జువావర్గం సామ్రాజ్యవాదానికి ప్రత్యక్షంగా సేవజేస్తూ దాని రక్షణలో వుంటుంది. కనుక దళారీ స్వభావంగల చైనా బడా బూర్జువాజీ ఎప్పుడూ విప్లవంలో టార్గెట్‌గానే వుంటుంది. అయితే, దళారీలైన చైనా బడా బూర్జువావర్గంలోని విభిన్న ముఠాలకు వెనుకదన్నుగా వున్నవి వేర్వేరు సామ్రాజ్యవాద దేశాలు కనుక వివిధ సామ్రాజ్యవాద దేశాలమధ్య వైరుధ్యం తీవ్రతరంగా పదునెక్కి విప్లవం యొక్క దాడి మొన ఏదో ఒక సామ్రాజ్యవాద శక్తిపై మాత్రమే ప్రధానంగా గురిపెట్టబడినప్పుడు, తదితర సామ్రాజ్యవాద శక్తులపై ఆధారపడిన బడా బూర్జువా ముఠాలు, కొంతమేరకి కొన్ని సమయాలలో, ఆ ప్రత్యేక సామ్రాజ్యవాద శక్తికి వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొనవచ్చు. అటువంటి సమయాలలో, చైనా కార్మికవర్గం, శత్రువును బలహీనపరిచి తన రిజర్వు శక్తులను పెంపొందించుకునే దృష్టితో ఆయా బడా బూర్జువాజీ ముఠాలతో తదనుకూలమైన ఐక్యసంఘటనను కట్టి, విప్లవానికి లాభకరంగా వుండే పరిస్థితుల్లో, సాధ్యమైనంతవరకూ దానిని కొనసాగించవచ్చును. (4) దళారీ స్వభావంగల బడా బూర్జువాజీ, కార్మికవర్గంతో కలసి ఉమ్మడి శత్రువుపై పోరాడేందుకు ఐక్యసంఘటనలో చేరినాకూడా అది ఖచ్చితంగా అభివృద్ధి నిరోధకంగానే మిగిలిపోయి; కార్మికవర్గమూ దాని పార్టీ యొక్క సైద్ధాంతిక,





ఏదో ఒక విధంగా వుపయోగపడేటటువంటి, రైతాంగాన్ని కార్మికవర్గపు రిజర్వుగా, మిత్రునిగా పరివర్తన చెందించడానికి తోడ్పడేటటువంటి రైతాంగ ఉద్యమానికి లేదా పోరాటానికి మద్దతునివ్వాలనేదే యిక్కడ మన దృష్టిలో వున్న విషయం."[128]

## కార్మికవర్గ నాయకత్వం

"పశ్చిమ దేశాలలోని (బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రియా) బూర్జువా విప్లవం . . . . ఒక భిన్నమైన మార్గంలో సాగింది. అక్కడ కార్మికవర్గం బలహీనమైనదిగా వుండడం వలనా, అది ఒక స్వతంత్ర రాజకీయ శక్తిగా కాలేకపోవడం వలనా విప్లవ ఆధిపత్యం (hegemony) కార్మికవర్గానిది గాక, ఉదారవాద బూర్జువా వర్గానిదైంది. అక్కడ రైతాంగం, భూస్వామ్య పాలననుండి విముక్తి చెందింది కార్మికవర్గం చేతులమీదుగా కాదు, బూర్జువావర్గం చేతులమీదుగా. . . . అక్కడ రైతాంగం బూర్జువావర్గానికి రిజర్వుగా పనిచేసింది."[129]

అయితే వర్గ పోరాటం పురోగమించే క్రమంలో కార్మికవర్గం చాలా దేశాలలో ఒక స్వతంత్ర రాజకీయ శక్తిగా ఆవిర్భవించింది. అదే సమయంలో ఉదారవాద బూర్జువావర్గం తన విప్లవ తత్వాన్ని కోల్పోయింది. ఈ పరిస్థితులలో ప్రజాస్వామిక విప్లవంపైన కార్మికవర్గ నాయకత్వం అన్న సమస్య ముందుకు వచ్చింది. అయితే రెండవ ఇంటర్నేషనల్ అవకాశవాద, రివిజనిస్టు నాయకులు యీ వాస్తవికతను అంగీకరించ నిరాకరించారు. వారు, బూర్జువా ప్రజాస్వామిక విప్లవంపైన బూర్జువావర్గ నాయకత్వాన్ని ఒక పిడివాద సూత్రంగా అవకాశవాదంతో ఆమోదించారు.

అయితే, 1905 రష్యా బూర్జువా ప్రజాస్వామిక విప్లవ కాలంలో రచించిన 'ప్రజాస్వామిక విప్లవంలో సోషల్ డెమోక్రసీ యొక్క రెండు ఎత్తుగడలు' అన్న సుప్రసిద్ధ గ్రంథంలో లెనిన్ యిలా పేర్కొన్నాడు: "కార్మికవర్గం బూర్జువావర్గానికి సహాయక పాత్రను- రాచరికానికి వ్యతిరేకంగా సాగించే దాడిలో అత్యంత శక్తివంతమైన శక్తే అయినప్పటికీ రాజకీయంగా నిర్వీర్యమైన సహాయక పాత్రను నిర్వహిస్తుందా లేక అది ప్రజావిప్లవానికి నాయకుని పాత్రను నిర్వహిస్తుందా అనే దానిపైన విప్లవ ఫలితం ఆధారపడి వుంటుంది."[130]

1907 అయిదవ పార్టీ కాంగ్రెస్‌కు రూపొందించిన ముసాయిదా తీర్మానాలలో ఆయన యిలా నొక్కి చెప్పాడు; "కార్మికవర్గం మాత్రమే ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేయగలుగుతుంది. ఏమంటే, ఒక్క కార్మికవర్గం మాత్రమే ఆధునిక సమాజంలో వున్న పరిపూర్ణమైన విప్లవకర వర్గం, అది రైతాంగానికి నాయకత్వం వహించి, వారు భూస్వామ్య యాజమాన్యానికీ, భూస్వామ్య రాజ్యానికీ వ్యతిరేకంగా సాగించే పోరాటానికి రాజకీయ చైతన్యాన్ని అందిస్తుంది."[131]

ఈ విధంగా లెనిన్, బూర్జువా ప్రజాస్వామిక విప్లవంపైన కార్మిక-కర్షక మైత్రితో కూడినటువంటి కార్మికవర్గ ఆధిపత్యం, విప్లవ విజయానికి మౌలికమైన షరతని నిర్ద్వంద్వంగా పేర్కొన్నాడు.

ఆయన, ప్రజాస్వామిక, కార్మికవర్గ విప్లవ కాలంలో కార్మికవర్గానికి యితర ప్రధాన

వర్గాలన్నింటితో వుండే సంబంధాలను కూడా వెల్లడి చేసాడు. ఈ సంఘటనలను స్టాలిన్ ప్రాథమిక నినాదాల రూపంలో క్రోడీకరించాడు. అందువలన బూర్జువా ప్రజాస్వామిక విప్లవ దశలోని ప్రాథమిక నినాదం,

"బూర్జువా ప్రజాస్వామిక విప్లవ విజయం కోసమై జారుకూ, భూస్వాములకూ వ్యతిరేకంగా, బూర్జువావర్గాన్ని తటస్థం చేస్తూ మొత్తంగా రైతాంగంతో కలవాలి."[132]

ఈ విధంగా, యీ దశలో, మొత్తంగా రైతాంగం, ధనిక రైతులతో సహా, భూస్వామ్య వ్యతిరేక యుద్ధంలో మిత్రులుగా పరిగణించబడింది. ఒకప్పటి విప్లవ నాయకుడైన బూర్జువావర్గం నాయకత్వం కిందవున్న పీడిత ప్రజానీకంలోని యితర సెక్షన్లపైన – ప్రధానంగా రైతాంగంపైన నాయకత్వాన్ని సంపాదించడం ద్వారా బూర్జువావర్గాన్ని తటస్థం చేయాలి.

అయితే, కార్మికవర్గపు తదుపరి విప్లవ దశలో వర్గశక్తుల పొందిక మారింది. గ్రామీణ బూర్జువా అయిన ధనికరైతు సోషలిజానికి శత్రువు అయ్యాడు. ఈ యుద్ధంలో మధ్యతరగతి రైతాంగపు ఊగిసలాటను కూడా తటస్థం చేయాలి. అందువలన వివిధ వర్గాలకు కార్మికవర్గంతోనూ, విప్లవంతోనూ వుండే సంబంధాలను వ్యక్తం చేసే నినాదం,

"కార్మికవర్గ అధికారం కోసమై, పట్టణ గ్రామీణ ప్రాంతంలోని పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా, మధ్యతరగతి రైతాంగాన్ని తటస్థం చేస్తూ పేద రైతాంగంతో కలవాలి."[132]

ఈ విధంగా, పేద రైతాంగం, వారి భౌతిక పరిస్థితుల వలన తమ ప్రయోజనాలు కార్మికవర్గ విప్లవంతో ముడిపడి వున్నాయని సులువుగా గుర్తించగలరు కాబట్టి, వారు సోషలిజం కోసం యుద్ధంలో కార్మికవర్గానికి దృఢమైన మిత్రులయ్యారు.

## జాతుల, వలసల సమస్యపై లెనిన్ థీసిసు

పందొమ్మిదవ శతాబ్దం తొలి భాగంలో వలసల అర్ధవలసలలో జాతీయ విముక్తి పోరాటాలు పెల్లుబికాయి. ఈ నేపథ్యంలో, ప్రత్యేకించి ఆ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడడంతో, సామ్రాజ్యవాద వ్యతిరేక కార్మికవర్గ ఎత్తుగడల సమస్య ప్రాధాన్యతను సంతరించుకుంది. 1920లో జరిగిన కొమింటర్న్ రెండవ కాంగ్రెస్‌కు ముందుగా లెనిన్ సమర్పించిన జాతుల, వలసల సమస్యపై థీసిసులో ఆయన యీ సమస్యకు సంబంధించి సైద్ధాంతిక పునాదులను వేసాడు. ఆ దేశాల ప్రత్యేక లక్షణాలను దృష్టిలో వుంచుకుని లెనిన్, జాతీయ విముక్తి కోసం జరిగే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో జాతీయ బూర్జువా వర్గంతో మైత్రిని ప్రతిపాదించాడు. ఆయన థీసిసు యిలా పేర్కొంది, "కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ వలస, వెనుకబడిన దేశాలలోని బూర్జువా ప్రజాస్వామికంతో తాత్కాలిక మైత్రిని ఏర్పరచుకోవాలి, అయితే దానితో విలీనమైపోరాదు, ఏ పరిస్థితులలోనైనాగానీ కార్మికవర్గ ఉద్యమం – అత్యంత ప్రాథమిక రూపంలోనే వుండినప్పటికీ కూడా – తన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలి."[133]

1922లో జరిగిన కొమింటర్న్ నాలుగవ కాంగ్రెస్ యిచ్చిన సామ్రాజ్యవాద వ్యతిరేక





ఐక్యసంఘటన పిలుపుకు కూడా పై అవగాహనే ప్రాతిపదిక. అది యిలా పేర్కొంది, "వలసలతో కూడిన తూర్పున నొక్కి చెప్పాల్సిన ప్రస్తుత నినాదం, సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన. ప్రపంచ సామ్రాజ్యవాదంతో పోరాటం సుదీర్ఘంగా, దీర్ఘకాలికమైనదిగా సాగే అవకాశం కనబడుతున్నది. అది, సకల విప్లవ శక్తుల సమీకరణను డిమాండు చేస్తున్నది. అందువలన యీ నినాదం సముచితమైనది."[134] అయితే అది, "వలస అర్ధవలస దేశాలలోని కార్మిక ఉద్యమం మొట్టమొదటగా, సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘట మొత్తంలో ఒక స్వతంత్ర విప్లవ శక్తిగా తన కొక స్థానాన్ని సంపాదించుకోవాలి. ఒక స్వతంత్ర శక్తిగా దాని ప్రాముఖ్యతకు గుర్తింపు లభించినప్పుడు మాత్రమే, దాని రాజకీయ స్వాతంత్ర్యానికి హామీ వుండినప్పుడు మాత్రమే బూర్జువా ప్రజాస్వామ్యంతో తాత్కాలిక ఒప్పందాలు ఆమోదయోగ్యం అవసరం."[134]

ఈ విధంగా లెనిన్, వలసలు అర్ధవలసలలో సామ్రాజ్యవాదం నుండి జాతీయ విముక్తి సాధనకు ఐక్యసంఘటన నిర్మాణానికి పునాది వేసాడు. ఈ అవగాహనే, 1923లో చైనా కమ్యూనిస్టు పార్టీ కొమింటాంగ్‌తో ఏర్పరచిన ఐక్యసంఘటనకు ప్రాతిపదిక.

## ఐక్యసంఘటనపైన లెనినిస్టు థీసిసును మావో సుసంపన్నంచేసి, అభివృద్ధిపరచాడు

మావో, లెనినిస్టు థీసిసును చైనా నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించాడు. 1926లో ఆయన చైనా సమాజంలోని వర్గాల గురించిన అద్భుతమైన వర్గ విశ్లేషణ చేసాడు. అది, చాలా వలస, అర్ధవలస దేశాలలో ఎదుర్కొంటుండిన పరిస్థితికి నమూనా విశ్లేషణగా నిలిచింది. అది, రైతాంగంలోని వివిధ సెక్షన్లనూ, అవి ఒక్కొక్కటీ విప్లవం పట్ల చేపట్టే వైఖరినీ సరిగ్గా వేరుచేసి చూపింది. అది బూర్జువావర్గంలోని దళారీ, దళారీయేతర విభాగాలను వేరుచేసి చూపి, వాటిలో ప్రతిఒక్క దానిపట్లా కార్మికవర్గపు వైఖరిని కూడా స్పష్టం చేసింది. అది, విప్లవంలో శత్రువులు, నమ్మదగిన ఊగిసలాడే మిత్రులు అనే సమస్యను పరిష్కరించింది. అది యిలా పేర్కొంది,

"మొత్తంమీద, సామ్రాజ్యవాదంతో కుమ్మక్కయేవారంతా – యుద్ధ ప్రభువులూ, పెద్ద ఉద్యోగులూ (bureaucrats), దళారీవర్గం, బడా భూస్వామ్యవర్గం వారికి అనుయాయులుగా వుండే అభివృద్ధి నిరోధక మేధావివర్గం – వీరంతా మన శత్రువులని తేలింది. మన విప్లవంలో నాయకత్వశక్తి పారిశ్రామిక కార్మికవర్గం, యావత్తు అర్ధశ్రామికవర్గం, పెటీ బూర్జువాజీ మన సన్నిహిత మిత్రులు. ఇక వూగిసలాడే జాతీయ బూర్జువా వర్గంలోని మితవాద వర్గం మనకు శత్రువుగానూ, అందులోని వామపక్షం మనకు మిత్రుడుగానూ తయారుకావచ్చు. కానీ, ఎప్పుడైనా మన శ్రేణుల్లో వారు గందరగోళం సృష్టించడానికి అవకాశం యివ్వకుండా మనం ఎల్లప్పుడూ జాగ్రత్తగా వుండాలి."[135]

అయితే యీ సరయిన విశ్లేషణను ఆనాటి సి.పి.సి. నాయకత్వం ఆమోదించలేదు. కొమింటర్న్, స్టాలిన్‌ల అంచనాలలోని పొరపాట్ల వలన కూడా, వివిధ 'అతివాద' ధోరణులు

కూడా వాటి మట్టుకు అవి మార్పుకు గురవుతాయి. ఒక ప్రత్యేక పోరాట సాధనాన్ని వుపయోగించాలా వద్దా అనే ప్రశ్నకు, నిర్దిష్ట అభివృద్ధి దశకు చెందిన నిర్దిష్ట పరిస్థితిని వివరంగా పరిశీలించకుడానే సమాధానం చెప్పడమంటే, మార్క్సిస్టు వైఖరిని పూర్తిగా వదిలి పెట్టేయడమే.

"సిద్ధాంత పరమైన ఈ రెండు ప్రధాన నిబంధనలకు (percepts) అనుగుణంగానే మనం నడచుకోవాలి."[138]

మార్క్స్, ఎంగెల్స్‌లు సామాజిక పరిస్థితులను హింసాత్మకంగా కూలదోయడానికి అత్యంత ప్రాధాన్యతను యిచ్చారు. 'కమ్యూనిస్టు ప్రణాళిక' ముగింపు పేరాలో చెప్పినట్లూ, "కమ్యూనిస్టులకు తమ అభిప్రాయాలనూ లక్ష్యాలనూ దాచుకోవడమంటే అసహ్యం. వర్తమాన సామాజిక పరిస్థితులను సమస్తాన్నీ బలప్రయోగం ద్వారా కూలదోయడం ద్వారానే తమ లక్ష్యాలు సిద్ధించగలవని వాళ్ళు బహిరంగంగానే ప్రకటిస్తారు. కమ్యూనిస్టు విప్లవాన్నిచూసి పాలకవర్గాలను గజగజ వణకనివ్వండి. కార్మికవర్గం పోగొట్టుకునేదేమీ లేదు, సంకెళ్ళు తప్ప. ఒక ప్రపంచాన్నే వాళ్ళు గెలుచుకోవలసి వుంది."[139]

అందువలన, పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిజానికి పరివర్తన శాంతియుత పరివర్తనగా వుండజాలదని, అంటే బెర్న్‌స్టన్, కాట్స్కీ, కృశ్చేవ్‌ల వంటి రివిజనిస్టులు చెప్పిన పార్లమెంటరీ మార్గం కాజాలదని, మార్క్సిజం వ్యవస్థాపకులను స్పష్టంగానే తెలుసును. రివిజనిస్టులకు జవాబుచెప్పే క్రమంలో లెనిన్ "అంతర్యుద్ధం లేకుండా చరిత్రలోని గొప్ప విప్లవాలలో ఏ ఒక్కటీ జరగలేదు, అంతర్యుద్ధం లేకుండానే పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిజానికి పరివర్తన జరుగుతుందని ఏ ఒక్క నిజమైన మార్క్సిస్టూ భావించి వుండలేదు."[140] లెనిన్ యిక్కడ ప్రస్తావించిన గొప్ప విప్లవాలలో ఒక దోపిడీవర్గం మరొక దోపిడీ వర్గాన్ని కూలదోసిన బూర్జువా ప్రజాస్వామిక విప్లవాలు కూడా వున్నాయి. అందువలన, యీ సూత్రం, మొత్తంగా దోపిడీనే రద్దు చేయడం లక్ష్యంగాసాగే విప్లవానికి మరింత ఎక్కువగా వర్తిస్తుంది.

కార్మికవర్గ విప్లవం గురించి స్టాలిన్ కింది విధంగా పేర్కొన్నాడు:

"అలాంటి విప్లవం, బూర్జువావర్గ పాలనకోసమై ఏర్పడిన బూర్జువా ప్రజాస్వామ్యపు చట్రంలోవలెనే శాంతియుతందా సాధించబడగలదని భావించడమంటే, అలాంటి మనిషి మతిపోగొట్టుకునైనా వుండాలి, సాధారణ మానవ అవగాహనను కోల్పోయైనా వుండాలి, లేదా బహిరంగంగానే కార్మికవర్గ విప్లవాన్ని త్యజించి వుండాలి."[141]

మావో కూడా తుపాకీగొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందని నొక్కి చెప్పాడు. ఆయన యిలా చెప్పాడు, "సామ్రాజ్యవాద యుగంలో వర్గపోరాటం యొక్క అనుభవం, కార్మికవర్గం – సాయుధ బూర్జువా, భూస్వామ్య వర్గాలను తుపాకుల ద్వారానే ఓడించగల్గుతాయని రుజువు పరిచింది. ఈ దృష్టితో చూసినపుడు తుపాకి ద్వారా మాత్రమే ప్రపంచాన్ని మార్చగలుగుతాం. మనం యుద్ధాన్ని నిషేధించాలని కోరుతాం. మనకు యుద్ధం యొక్క అవసరంలేదు. కానీ యుద్ధాన్ని యుద్ధం ద్వారానే తొలగించగలుగుతాం.





రాజకీయ, నిర్మాణ అభివృద్ధిని కృతనిశ్చయంతో వ్యతిరేకిస్తుంది; వాటిపై ఆంక్షలను విధిస్తుంది; మోసం చేయడం, ప్రలోభపెట్టడం, 'మాయం చేయడం', వధించడం వంటి విచ్ఛిన్న విధానాలను అవలంభిస్తుంది; అంతేగాక యీ విధానాలను తాను శత్రువుకు లొంగిపోవడానికీ ఐక్యసంఘటనను చీల్చివేయడానికీ సన్నాహంగా వాడుకుంటుంది. (5) కార్మికవర్గానికి రైతాంగం దృఢమైన మిత్రుడు; (6) పట్టణ పెటీ బూర్జువాజీ కూడా నమ్మదగిన మిత్రుడు."[136]

ఈ విధంగా యీ నియమాలు, ఐక్యసంఘటన యొక్క సైద్ధాంతిక, ఆచరణాత్మక పునాదిని అత్యంత కచ్చితమైన రీతిలో వెల్లడి చేసాయి. మావో ఆనాడు వాటిని చైనా ఐక్యసంఘటనకు సంబంధించినవిగా వివరించినప్పటికీ, వలసలు, అర్ధవలసలలోని సకల విప్లవాలకూ సంబంధించి వాటికి సార్వత్రికమైన ప్రాముఖ్యత వుంది. జపాన్ వ్యతిరేక యుద్ధంలోనూ, చాంగ్ కై-షేక్ వ్యతిరేక అంతర్యుద్ధంలోనూ విజయం సాధించి, ప్రజా రిపబ్లిక్ ఏర్పడిన తరువాత, 1956లో మావో 'సామ్రాజ్యవాదం, భూస్వాముల పీడనకు గురవుతున్న' దేశాలకు వర్తించే సి.పి.సి. అనుభవాలను క్రోడీకరిస్తూ, ఆ నియమాల సారాంశాన్ని మరోసారి విశదీకరించాడు. లాటిన్ అమెరికా కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన యిలా అన్నాడు,

"రైతులు కార్మికవర్గానికి ప్రధానమైన మిత్రులు. . . . . .

"దళారీ బూర్జువావర్గం ఎప్పుడైనా సామ్రాజ్యవాదపు కావలికుక్క. అది విప్లవంలో పడగొట్టవలసిన లక్ష్యం (టార్గెట్). దళారీ బూర్జువావర్గంలోని వేరు వేరు ముఠాలు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌వంటి సామ్రాజ్యవాద దేశాల గుత్త పెట్టుబడిదారులకు చెంది వుంటాయి. వివిధ దళారీ గ్రూపులకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో సామ్రాజ్యవాద దేశాల మధ్య వుండే వైరుధ్యాన్ని వాడుకోవడం, అంటే మొదట వాటిలో ఒకదానితో సర్దుకుంటూ తక్షణ ముఖ్య శత్రువుపై దెబ్బతీయడం అవసరం. ఉదాహరణకు, గతంలో చైనాలోని దళారీ బూర్జువావర్గంలో బ్రిటీషు అనుకూల, అమెరికా అనుకూల, జపాన్ అనుకూల గ్రూపులు వుండేవి. జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా యుద్ధంలో మేము ఒకవైపు బ్రిటన్ అమెరికాలకు ఇంకొక వైపు జపాన్‌కు మధ్య వుండే వైరుధ్యాన్ని వాడుకున్నాం. మొదట జపాన్ దురాక్రమణదారుల్నీ వారిపై ఆధారపడిన దళారీ గ్రూపును దెబ్బతీసాం. ఆ తరువాత అమెరికా బ్రిటీషు దురాక్రమణదారుల్ని దెబ్బతీయడానికి అమెరికా అనుకూల బ్రిటీష్ అనుకూల దళారీ గ్రూపులను దించివేయడానికి ఇటు తిరిగాం. భూస్వామ్య వర్గంలో కూడా వివిధ ముఠాలు వుంటాయి. అత్యంత అభివృద్ధి నిరోధకులైన భూస్వాములు సంఖ్యరీత్యా కొద్దిమందే వుంటారు. మనం దెబ్బ తీసేటపుడు, దేశభక్తి కలిగి సామ్రాజ్యవాదంపై పోరాడడానికి సుముఖంగా వుండే భూస్వాములను కూడా పైవారితో కలిపి ఒకే గాటన కట్టగూడదు. అంతేగాక, బడా భూస్వాములకు, చిన్న భూస్వాములకు మధ్య కూడా తేడా చూడాలి. ఒకేసారి అనేకమంది శత్రువులపై దెబ్బతీయటానికి పూనుకోరాదు. ఒకసారి కొద్దిమందిపైనే దెబ్బతీయాలి. బడా భూస్వాములతో వ్యవహరించేటపుడు కూడా అత్యంత అభివృద్ధి నిరోధకులైన కొద్దిమంది మీదనే మన దెబ్బపడాలి. ప్రతి ఒక్కడినీ దెబ్బ తీయాలనడం చాలా విప్లవకరంగానే కనిపించవచ్చుగానీ, వాస్తవంలో అది చాలా హాని

చేస్తుంది.

"జాతీయ బూర్జువాజీ మనకొక ప్రత్యర్థి. 'శత్రువులు ఎప్పుడూ కట్టుకడతారు' అని ఒక చైనా సామెత. చైనా విప్లవంలోని ఒక అనుభవం ఏమంటే, జాతీయ బూర్జువావర్గంతో వ్యవహరించడంలో చాలా జాగ్రత్త వుండాలి. . . . .

"సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాటం జరిపే చారిత్రక దశ మొత్తం అంతటిలోనూ, మనం తప్పనిసరిగా జాతీయ బూర్జువావర్గాన్ని మనవైపు తిప్పుకుని అది సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షం వహించేటట్లు దానితో సమైక్యం కావాలి. సామ్రాజ్యవాదాన్ని భూస్వామ్య విధానాన్ని వ్యతిరేకించే కర్తవ్యం ప్రధానంగా పూర్తి అయిపోయిన తరువాత కూడా, కొంతకాలంపాటు మనం తప్పనిసరిగా జాతీయ బూర్జువావర్గంతో స్నేహం కొనసాగించాలి. సామ్రాజ్యవాద దురాక్రమణను ఎదుర్కోవడంలోనూ, ఉత్పత్తిని విస్తృతపర్చడంలోనూ మార్కెట్టును నిలకడగా వుంచడంలోనూ, బూర్జువా మేధావులను మనవైపు తిప్పుకుని వారిని మలచుకొనటంలోనూ కూడా అది మనకు లాభదాయకంగా వుపయోగపడుతుంది.

". . . . . జాతీయ బూర్జువావర్గంపట్ల 'ఐక్యత-పోరాటం' రెండూ వుండే విధానాన్ని అవలంభించాలి. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉమ్మడి పోరాటంలో వారితో కలవండి. వారి అభివృద్ధి నిరోధక, కార్మికవర్గ వ్యతిరేక, కమ్యూనిస్టు వ్యతిరేక మాటలకు, చేతలకు వ్యతిరేకంగా తగిన విధంగా పోరాడుతూనే, వారి సామ్రాజ్యవాద వ్యతిరేక మాటలను, చేతలను అన్నింటినీ, సమర్థించండి. 'ఏకపక్షంగా వ్యవహరించడం తప్పు.' ఐక్యత లేకుండా అంతా పోరాటమే అయితే అది 'అతివాద' పెడధోరణి తప్పు. కాగా, పోరాటం లేకుండా సమైక్యత, మితవాద పెడధోరణి తప్పు అవుతుంది. . . . .

"సామ్రాజ్యవాదం, భూస్వామ్య విధానాలచే అణగద్రొక్కబడుతున్న దేశాలలో కార్మికవర్గ రాజకీయ పార్టీ తప్పనిసరిగా జాతీయ పతాకను ఎత్తిపట్టి, సామ్రాజ్యవాద బడి తొత్తులను మినహాయించి మిగిలిన కలుపుకోగల శక్తులన్నింటితో సమైక్యం కావడానికి అనువైన జాతీయ సమైక్యత కార్యక్రమాన్ని ముందుకు తీసుకురావాలి. కమ్యూనిస్టు పార్టీ ఎంతటి దేశభక్తిగల పార్టీయో, అది ఎంత శాంతి కాముకమైనదో, జాతీయ సమైక్యతను అది ఎంతగా కోరుకుంటుందో యావత్తు జాతిని అర్థం చేసుకోనివ్వండి. సామ్రాజ్యవాదాన్ని దాని బడితొత్తులను, బడా భూస్వాముల వర్గాన్నీ, బడా బూర్జువావర్గాన్నీ కూడా ఏకాకులను చేయటానికి అది ఎంతగానో తోడ్పడుతుంది."[137]

ఇదీ, వలస, అర్ధవలస దేశాలలోని ఐక్యసంఘటనకు సంబంధించి మావో అభివృద్ధి చేసిన మార్క్సిస్టు పునాది, అవగాహన.

## 4. పోరాట రూపాలు

పోరాట రూపాలు, కార్మికవర్గపు వర్గపోరాట ఎత్తుగడలలో ఒక ముఖ్యమైన భాగం. అవి వేరు వేరు దేశాలలోని వేరు వేరు పరిస్థితులను బట్టీ, ఉద్యమంలోని ఆటుపోట్లు,





స్వీయాత్మక శక్తుల బలం వగైరాలను బట్టీ మారుతుంటాయి. పోరాట రూపాలు శాంతియుతమైనవిగా లేదా హింసాత్మకమైనవిగా, రక్తపాతంతో కూడినవిగా లేక రక్తపాతరహితమైనవిగా, చట్టబద్ధమైనవిగా లేక చట్టవిరుద్ధమైనవిగా, పార్లమెంటరీపరమైనవిగా లేక పార్లమెంటేతరమైనవిగా, మొదలైనవిగా వుండవచ్చును. అది చారిత్రక పరిస్థితుల పైన ఆధారపడి వుంటుంది.

పోరాట రూపాలకు సంబంధించిన సమస్యపై మార్క్సిస్టు వైఖరి, లెనిన్ వర్ణించినట్లు యిలా వుంటుంది:

"పోరాట రూపాలు అనే సమస్యపై పరిశీలన సాగించేటప్పుడు, ఏ మార్క్సిస్టయినాగానీ ఏ ప్రాథమికమైన డిమాండ్లను చేయాలి? ఒకటి, మార్క్సిజం ఉద్యమాన్ని ఏ ఒక్క ప్రత్యేక పోరాట రూపంతోనూ ముడిపెట్టదు. ఈ విషయంలో అది సోషలిజానికి సంబంధించిన సకల ఆదిమ రూపాలతోనూ విభేదిస్తుంది. అత్యంత వైవిధ్య భరితమైన పోరాట రూపాలన్నింటినీ అది అంగీకరిస్తుంది; అది వాటిని 'కనిపెట్ట'దు, ఉద్యమ క్రమంలో వాటంతట అవే తలెత్తే విప్లవకర వర్గాల పోరాట రూపాలను సాధారణీకరించడం, సంఘటితపరచడం చైతన్యయుతంగా వ్యక్తీకరించడం మాత్రమే చేస్తుంది. అనిర్దిష్టమైన ఫార్ములాలన్నింటికీ సూత్రాలను వల్లెవేసే చిట్కాలన్నింటికీ మార్క్సిజం బద్ధ విరోధి. అది, సాగుతున్న ప్రజా పోరాటం పట్ల శ్రద్ధాత్మకమైన వైఖరిని అవలంభించాలని డిమాండు చేస్తుంది; ఉద్యమం అభివృద్ధి చెందేకొద్దీ, ప్రజాబాహుళ్యపు వర్గచైతన్యం పెంపొందేకొద్దీ, ఆర్థిక, రాజకీయ సంక్షోభాలు తీవ్రమయ్యేకొద్దీ ఆ పోరాటం నుండి కొత్త కొత్తవీ, మరింత ఎక్కువ వైవిధ్యభరితమైనవీ అయిన రక్షణ పద్ధతులూ దాడి పద్ధతులూ నిరంతరాయంగా పుట్టుకొస్తాయి. అందువలన మార్క్సిజం ఏ పోరాట రూపాన్నయినాగానీ పూర్తిగా తిరస్కరించదు. ఒక నిర్దిష్ట కాలంలో పోరాటంలో పాల్గొనేవారికి తెలియనటువంటి నూతన పోరాట రూపాలు, ఆ నిర్దిష్ట సామాజిక పరిస్థితి మారడంతో అనివార్యంగా ఉత్పన్నమౌతాయని గుర్తిస్తుండడం వలన, అది, ఒక నిర్దిష్ట సమయంలో సాధ్యమైనటువంటి అస్థిత్వంలో వున్నటువంటి పోరాట రూపాలకు మాత్రమే తనను ఏపరిస్థితులలోనూ పరిమితం చేసుకోదు. ఒక విధంగా చెప్పాలంటే యీ విషయంలో మార్క్సిజం ప్రజాబాహుళ్యపు ఆచరణ నుండి నేర్చుకుంటుంది, అంతేగానీ 'పద్ధతులను రూపొందించే వారు' (systemisers) తమ అధ్యయన మందిరాల్లో ఏకాంతంగా కనిపెట్టిన పోరాట రూపాలను ప్రజాబాహుళ్యానికి బోధిస్తానని చెప్పుకోదు. . . . .

"రెండు, పోరాట రూపాలు అనే సమస్యను మార్క్సిజం, పూర్తిగా చారిత్రకంగా పరిశీలించాలని డిమాండు చేస్తుంది. ఈ సమస్యను నిర్దిష్ట చారిత్రక పరిస్థితి నుండి వేరుచేసి చర్చించడమంటే, గతితార్కిక భౌతికవాదంలో అ ఆ ఇ ఈ లను సైతం అర్థం చేసుకోవడంలో విఫలం కావడమని అర్థం. ఆర్థిక పరిణామపు భిన్న దశలలో, రాజకీయపరమైన, జాతీయ-సాంస్కృతికపరమైన, జీవనపరమైన, యింకా యితరత్రా పరిస్థితులలోని తేడాలపై ఆధారపడి భిన్న పోరాట రూపాలు ముందుకొచ్చి ప్రధాన పోరాట రూపాలుగా మారుతాయి; దీనితో ముడిపడి అప్రధాన (secondary), అనుబంధ (auxiliary) పోరాట రూపాలు

సూత్రం. దీనినుండి మిగతా అంశాలు పుట్టుకొస్తాయి. . . . . ”[146]

1945లో సి.పి.సి. ‘మా పార్టీ చరిత్రలోని కొన్ని సమస్యలపైన తీర్మానం’లో మావో మిలిటరీ పంథాను యిలా క్రోడీకరించింది:

“కామ్రేడ్ మావో మిలిటరీ పంథా, రెండు ప్రాథమిక అంశాల నుండి మొదలవుతుంది. ఒకటి, మన సైన్యం ఒకే ఒక రకమైనదిగా వుంది, వుండగలుగుతుంది; అది, కార్మికవర్గపు భావజాలపరమైన నాయకత్వానికి తప్పనిసరిగా విధేయంగా వుండి ప్రజాపోరాటానికీ విప్లవ స్థావర ప్రాంతాల నిర్మాణానికీ దోహదం చేసేదిగా వుంది, వుండగలుగుతుంది. రెండు, మన యుద్ధం ఒకే ఒక రకమైనదిగా వుంది, వుండగలుగుతుంది; యీ యుద్ధం, శత్రువు బలంగానూ మనం బలహీనంగానూ, శత్రువు పెద్దగానూ మనం చిన్నగానూ వుండే యుద్ధం కాబట్టి మనం యీ యుద్ధంలో నిలవగలగడం కోసమూ, విజయం సాధించడం కోసమూ, విస్తరించడం కోసమూ శత్రువు బలహీనతలను పూర్తిగా వుపయోగించుకుంటాం, ప్రజాబాహుళ్యపు బలంపైన పూర్తిగా ఆధారపడతాం. ఎర్ర సైన్యం హృదయపూర్వకంగా పార్టీ పంథా, కార్యక్రమం, విధానలకోసం, అంటే, మొత్తంగా ప్రజలందరి బహుముఖమైన ప్రయోజనాల కోసం పోరాడాలి, దీనికి విరుద్ధమైన యుద్ధ ప్రభు తత్వం దిశగా సాగే ధోరణులకు వ్యతిరేకంగా పోరాడాలి, అని మొదటి అంశం నుండి స్పష్టమౌతున్నది. అందువలన, ఎర్ర సైన్యం శుద్ధ మిలిటరీ దృక్పథాన్ని వ్యతిరేకించాలి; సైన్యం రాజకీయాలకు విధేయంగా వుండనటువంటి, రాజకీయాలను శాసించడం సైతం చేసేటటువంటి సంచార తిరుగుబాటుదార్ల భావజాలాన్ని వ్యతిరేకించాలి. ఎర్ర సైన్యం ఒకే సమయంలో, పోరాటం సాగించడం, ప్రజలలో పనిచేయడం, నిధులను పోగుచేయడం (ప్రస్తుతం దీనర్థం ఉత్పత్తి) అనే త్రిముఖమైన కర్తవ్యాన్ని నెరవేర్చాలి. ఎర్ర సైన్యం ప్రజలలో పనిచేయడమంటే, అది పార్టీకీ ప్రజారాజకీయ అధికారానికీ ప్రచారకునిగానూ, ఆర్గనైజరుగానూ కావడమని అర్థం. అది, స్థానిక ప్రజలకు భూ పంపకంలోనూ (ప్రస్తుతం కౌలు, వడ్డీరేట్ల తగ్గింపు), సాయుధ బలగాలనూ రాజకీయ అధికార అంగాలనూ, పార్టీ నిర్మాణాలనూ ఏర్పాటు చేసుకోవడంలోనూ సహాయపడడమని అర్థం. అందువలన, ఎర్ర సైన్యం ప్రభుత్వంతోనూ ప్రజలతోనూ నెరపే సంబంధాలలో అది, ప్రజా రాజకీయా అధికార అంగాలనూ ప్రజాసంఘాలనూ తప్పక గౌరవించడమూ, వాటి ప్రతిష్టను యినుమడింపజేయడమూ, మూడు ప్రధాన క్రమశిక్షణా నిబంధనలనూ శ్రద్ధవహించవలసిన ఎనిమిది అంశాలనూ కచ్చితంగా పాటించడమూ అవసరం. ఇక సైన్యంలోపల, అధికారులకూ సైనికులకూ మధ్య సరైన సంబంధాలను ఏర్పాటు చేయడమూ, సముచితమైన ప్రజాస్వామిక జీవితమూ, రాజకీయ చైతన్యంపై ఆధారపడిన అధికారయుత సైనిక క్రమశిక్షణా రెండూ వుండడమూ అవసరం. శత్రు సేనలలో చేసే కృషికి సంబంధించి, శత్రు సేనలను రద్దు చేయడానికీ (disintegration), ఖైదీలను మన పక్షానికి తెచ్చుకోవడానికీ ఒక సరైన విధానం వుండడం అవసరం. ఇక రెండవ అంశం నుండి స్పష్టమయ్యేది యిది: వ్యవసాయక విప్లవ యుద్ధ దశలో (పీరియడ్) గెరిల్లా యుద్ధతంత్రం, గెరిల్లా స్వభావాన్ని కలిగిన మొబైల్ యుద్ధతంత్రం ప్రధానమైన యుద్ధతంత్ర రూపాలుగా వుంటాయని ఎర్ర సైన్యం గుర్తించాలి; ప్రధాన బలగాలు





తుపాకి చేతపట్టుకోవటం ద్వారానే తుపాకి అవసరాన్ని తొలగించ గలుగుతాం.”[142]

## సాయుధ పోరాట రూపాలు

“సాయుధ బలం ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకోవటం, యుద్ధం ద్వారా యీ సమస్యను పరిష్కరించడం అనేది విప్లవం యొక్క కేంద్ర కర్తవ్యం. అత్యున్నత రూపం మార్క్సిస్టు-లెనినిస్టు విప్లవ సూత్రీకరణ చైనా తదితర అన్ని దేశాల విషయంలోనూ కూడా సరయినదే.

సూత్రం, సూత్రంగా వున్నప్పటికి కార్మికవర్గ పార్టీ, ఆయా పరిస్థితుల కనుగుణ్యమయిన రూపంలో దీనిని అమలు పరుస్తుంది. పెట్టుబడిదారీ దేశాలు, అంతరంగికంగా, ఆ దేశాల్లో ఫాసిజం స్థాపించబడని పరిస్థితుల్లోను, యుద్ధంలేని పరిస్థితుల్లోనూ బూర్జువా ప్రజాస్వామికాన్ని (భూస్వామ్య విధానం కాదు) అనుసరిస్తాయి. విదేశీ వ్యవహారాలకు సంబంధించి యీ దేశాలు అణచివేతకు గురయ్యే దేశాలు కావు. పైగా యివే అణచివేసే దేశాలు. ఈ లక్షణాలనుబట్టి పెట్టుబడిదారీ దేశాల్లోని కార్మికవర్గ పార్టీ దీర్ఘకాలం చట్టబద్ద పోరాటాల ద్వారా, కార్మికులను చైతన్యవంతులను చేసి బలాన్ని కూడగట్టుకొనే కర్తవ్యాన్ని నిర్వహించవలసి వుంటుంది. ఆ దేశాల్లో దీర్ఘకాల చట్టబద్ద పోరాటం. పార్లమెంటరీ రంగాన్ని వుపయోగించుకోవటం, ఆర్థిక, రాజకీయ పోరాటాలు, కార్మిక సంఘాల స్థాపన, కార్మికులను చైతన్యవంతులను జేయుట, మొదలగు పోరాట రూపాలను వినియోగించుకోవలసి వుంటుంది. ఈ కాలంలో నిర్మాణ రూపం చట్టబద్దంగాను, పోరాట రూపం రక్తరహితమైనదిగానూ (నాన్ మిలిటరీ) వుంటుంది. . . . . . అక్కడి కమ్యూనిస్టు పార్టీలు సాగించాలని కోరుకునే ఒకే యుద్ధం, అంతర్యుద్ధం. వారు సన్నాహాలు జరిపేది అందుకోసమే. పెట్టుబడిదారీవర్గం పూర్తిగా నిస్సహాయ స్థితిలో వున్నప్పుడు మాత్రమే, మెజారిటీ కార్మికవర్గం సాయుధ పోరాటానికి సన్నద్ధమైనపుడే గ్రామీణ జనాభా కార్మికవర్గానికి తోడ్పడడానికి సిద్ధంగా వున్నపుడు మాత్రమే, యీ సాయుధ తిరుగుబాటుకు సమయమాసన్నమైనపుడు, మొదట పట్టణాలను స్వాధీనపరచుకొని, తర్వాత గ్రామసీమలను స్వాధీనపరుచుకోవలసి వుంటుంది. అంతేగానీ యిందుకు తలక్రిందుల కార్యక్రమంతో ప్రారంభించకూడదు. పెట్టుబడిదారీ దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలు యీ కార్యక్రమాన్నే అమలుపరుస్తున్నాయి. రష్యా అక్టోబరు విప్లవం యీ పంథా సరైందని రుజువు పరిచింది.

చైనా పరిస్థితి యిందుకు భిన్నమయింది; అది స్వతంత్ర దేశం కాదు. ప్రజాస్వామిక దేశమూ కాదు. అది అర్ధవలస, అర్ధభూస్వామ్య దేశం. అంతరంగికంగా ప్రజాస్వామ్యం లేదు. భూస్వామ్య నిరంకుశత్వం పరిపాలించుతూ వుంది. విదేశీ వ్యవహారాల్లో దానికి జాతీయ స్వాతంత్ర్యం లేదు. ఇతర దేశాలచేత అణచబడి వుంది. దీనర్థం మనకు పార్లమెంటు వేదికలేదు. కార్మికసమ్మెలు ఆర్గనైజు చేయుటకు చట్టబద్ద హక్కులు లేవు. ఇక్కడ సాయుధ తిరుగుబాటు, అంతర్యుద్ధం ప్రారంభించే దానికి ముందు, దీర్ఘకాల చట్టబద్ద కార్యక్రమానికి అవకాశంలేదు. మొదట పెద్ద పట్టణాలు స్వాధీనపరచుకొని తర్వాత గ్రామీణ ప్రాంతాన్ని స్వాధీనపరచుకొనే విధానం యిక్కడ పనికిరాదు. ఇందుకు విరుద్ధంగా

జరుగవలసి వుంటుంది. . . . . .

చైనాలో యుద్ధం ప్రధాన పోరాట రూపం. సైన్యం ప్రధాన నిర్మాణ రూపం. ప్రజాసంస్థల నిర్మాణం, ప్రజా పోరాటాలు లాంటి యితర పోరాట రూపాలు కూడా చాలా ముఖ్యమైనవి; అయితే వాటి లక్ష్యం యుద్ధానికి తోడ్పడేదిగా వుండాలి. యుద్ధం ప్రారంభం కావడానికి ముందు మొత్తం నిర్మాణ, పోరాట కార్యకలాపాలన్ని యుద్ధానికి తోడ్పడేవిగా వుండాలి. 1919 మే 4, ఉద్యమం నుండి, 1925 మే 30 ఉద్యమం మధ్యకాలంలో యిదే జరిగింది; యుద్ధం ప్రారంభమైన తర్వాత, మొత్తం నిర్మాణ, పోరాట కార్యకలాపాలు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని యుద్ధంతో సమన్వయించబడాలి. . . . . "[143]

మావో యొక్క పై పరిశీలన, శతాబ్దానికి పైగా కార్మికవర్గం సాగించిన వర్గపోరాటాల అనుభవాల క్రోడీకరణ. బూర్జువా విప్లవం విజయవంతమైన పెట్టుబడిదారీ దేశాలలో విప్లవం సార్వత్రిక తిరుగుబాటు రూపం తీసుకుంటుందని చారిత్రక అనుభవాలు రుజువు చేసాయి.

కార్మికవర్గం కీలకపాత్రను నిర్వహించిన 19వ శతాబ్దపు బూర్జువా విప్లవాలను విశ్లేషిస్తూ మార్క్స్, సార్వత్రిక సాయుధ తిరిగుబాటును నియంత్రించే సూత్రాలను గురించి చాలా వివరంగానే రాసాడు. లెనిన్ మార్క్స్ చెప్పిన ఆ సూత్రాలను దిగువ విధంగా క్రోడీకరించాడు:

"సార్వత్రిక సాయుధ తిరుగుబాటు ఒక ప్రత్యేక రాజకీయ పోరాట రూపం. దానిని నియంత్రించే ప్రత్యేక నియమాలను శ్రద్ధగా లోతైన యోచన చేయాలి. 'సార్వత్రిక తిరుగుబాటు ఒక కళ. అది యుద్ధంతో సరితూగే కళ,' అని కారల్ మార్క్స్ రాసినప్పుడు ఆయన యీ సత్యాన్ని అత్యంత సుస్పష్టమైన రీతిలో వ్యక్తం చేసాడు."

"ఈ కళకు సంబంధించిన ప్రధాన నియమాలను మార్క్స్ యిలా పేర్కొన్నాడు:

1) సార్వత్రిక తిరుగుబాటుతో ఎన్నడూ చెలగాటమాడరాదు. దానిని గనుక ఒకసారి ప్రారంభించినట్లయితే తుదకంటా సాగించవలసిందేనని గట్టిగా గుర్తించాలి.

2) నిర్ణయాత్మకమైన స్థానంలో, నిర్ణయాత్మకమైన సమయంలో గొప్ప ఆధిక్యతతో బలగాలను కేంద్రీకరించాలి. లేనట్లయితే, ఉత్తమమైన సన్నద్ధతనూ, నిర్మాణాన్నీ కలిగి పైచేయిగా వుండే శత్రువు తిరుగుబాటుదార్లను (insurgents) నాశనం చేస్తాడు.

3) ఒకసారి సార్వత్రిక తిరుగుబాటు ప్రారంభమయ్యిందీ అంటే యిక దృఢసంకల్పంతో చర్య సాగించాలి. అన్ని విధాలుగానూ తప్పనిసరిగా దాడి (అఫెన్సివ్) సాగించాలి. 'రక్షణ స్థితిలో పడడమంటే ఏ సాయుధ తిరుగుబాటుకైనా గానీ మృత్యువే.'

4) శత్రువు మీద హఠాత్తుగా దాడిచేసి చకితుణ్ణి చేయాలి. శత్రువు బలగాలు చెల్లాచెదురుగావున్న సమయాన్ని ఎంచుకుని తిరుగుబాటుకు పూనుకోవాలి.

5) ప్రతిరోజూ (పట్టణం విషయంలోనైతే గంట గంటకూ అని చెప్పవచ్చు) విజయాలు సాధించడం కోసం కృషి చేయాలి- అవి ఎంత చిన్నవేగానీ. ఏది ఏమైనాగానీ 'నైతిక స్థైర్యం పెంపొందుతుండడాన్ని' నిలబెట్టుకోవాలి.





"సార్వత్రిక సాయుధ తిరుగుబాటుకు సంబంధించి సకల విప్లవాల గుణపాఠాలనూ మార్క్స్, 'నేటివరకూ ఎరిగినంతలో విప్లవ ఎత్తుగడలలో అత్యంత గొప్ప నిష్ణాతుడైన డాంటన్: సాహసం, సాహసం, మళ్ళీ సాహసం' అన్న మాటలతో క్రోడీకరించాడు." [144]

లెనిన్ అక్టోబరు విప్లవం ఆసన్నమవుతుండగా, సార్వత్రిక తిరుగుబాటుకు సన్నాహాలు చేస్తూ, సార్వత్రిక తిరుగుబాటు విజయానికి అవసరమైన షరతులను తెలిపాడు. ఆయన యిలా చెప్పాడు:

"సార్వత్రిక తిరుగుబాటు విజయవంతం కావాలంటే, అది కుట్రపైన గానీ, ఒక పార్టీపైన గానీ ఆధారపడకూడదు, అగ్రగామి వర్గంపైన ఆధారపడాలి. ఇది మొదటి అంశం. సార్వత్రిక తిరుగుబాటు ప్రజావిప్లవ వెల్లువపైన ఆధారపడాలి. ఇది రెండవ అంశం. వృద్ధి చెందుతున్న విప్లవ చరిత్రలో, ప్రజలలోని పురోగామి శ్రేణుల కార్యకలాపాలు అత్యున్నత స్థాయిలో వుండినటువంటి, శత్రుశ్రేణులలోనూ విప్లవపు బలహీనమైన, అర్ధమనస్క, స్థిరనిశ్చయంలేని మిత్రులలోనూ ఊగిసలాటలు అత్యంత బలంగా వుండినటువంటి కీలక పరిస్థితిపై సార్వత్రిక తిరుగుబాటు ఆధారపడాలి. ఇది మూడవ అంశం. . . . ."[145]

## *మావో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ సిద్ధాంతం*

మావో యుద్ధ అధ్యయనానికి, ప్రత్యేకించి చైనా విప్లవ యుద్ధ అధ్యయనానికి గతితార్కిక భౌతికవాద సూత్రాలను, ప్రత్యేకించి వైరుధ్యాలను అన్వయించాడు. ఆ విధంగా ఆయన విప్లవ యుద్ధపు లక్షణాలను క్రోడీకరించాడు, యుద్ధ వ్యూహం, ఎత్తుగడలను నియంత్రించే సూత్రానికి సంబంధించిన సమస్యలను నిర్ణయించాడు. ఆ సూత్రాలకు అన్ని వలస, అర్ధవలస దేశాల విప్లవాలలోనూ గొప్ప ప్రాముఖ్యత వున్నది.

మావో యిలా క్రోడీకరించాడు: ". . . . . చైనా విప్లవ యుద్ధం యొక్క నాలుగు ముఖ్యలక్షణాలు: రాజకీయంగా, ఆర్థికంగా అసమానాభివృద్ధి చెందిన, ఇదివరకే ఒక విప్లవ అనుభవం కలిగిన, విశాలమైన అర్ధవలస దేశం; సంఖ్యలోనూ, ఆయుధాల రీత్యానూ బలమయిన శత్రువు; చిన్నదయిన బలహీనమయిన ఎఱ్ఱ సైన్యం; ఇది వ్యవసాయక విప్లవం. ఈ లక్షణాలు చైనా విప్లవ యుద్ధం యొక్క గమనాన్ని నిర్ణయించుతాయి. వీటిని బట్టి దాని వ్యూహం, ఎత్తుగడలకు సంబంధించిన సూత్రాలు ఉత్పన్నమవుతున్నాయి. ఒకటవ, నాల్గవ లక్షణాలను బట్టి చైనా ఎఱ్ఱ సైన్యం పెరగడానికి, శత్రువును ఓడించడానికి అవకాశం ఏర్పడుతూంది. రెండవ, మూడవ లక్షణాలను బట్టి చైనా ఎఱ్ఱ సైన్యం చాల త్వరగా అభివృద్ధి చెందలేదని, స్వల్పకాలంలో విజయాన్ని సాధించలేదని స్పష్టమవుతూంది. మరొక విధంగా చెప్పాలంటే, యీ యుద్ధం దీర్ఘకాలం కొనసాగవలసి వుంటుంది. దీనిని తప్పుడు పద్ధతుల్లో నడిపితే ఓడిపోయే ప్రమాదం కూడా వుంది.

ఇవి రెండూ చైనా విప్లవ యుద్ధం యొక్క రెండు [పరస్పర విరుద్ధ] అంశాలు. అవి ఒకే సమయంలో ఒకదాని సరసన మరొకటి వున్నాయి, అంటే, అనుకూల అంశాలు, అననుకూల అంశాలు రెండూ వున్నాయి. ఇది చైనా విప్లవ యుద్ధం యొక్క ప్రాథమిక

ప్రాంతం రక్షణ కోసమై జరిగే సోషలిస్టు యుద్ధమేగానీ – విప్లవకరమైనవిగా, న్యాయమైనవిగా వర్గీకరించాడు; అలాగే పీడిత జాతుల – జాతీయ విముక్తి యుద్ధాలు అన్నీ విప్లవకరమైనవిగా న్యాయమైనవిగా వర్గీకరించాడు. ఇక్కడ కూడా మార్గదర్శక సూత్రం ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని పురోగమింపజేయాల్సిన అవసరమే.

## *సామ్రాజ్యవాద యుద్ధకాలంలో ఎత్తుగడలు*

పై అవగాహనను అనుసరించి, మొదటి ప్రపంచ యుద్ధకాలంలో లెనిన్ మార్క్సిస్టు ఎత్తుగడలను కింది విధంగా వివరించాడు:

“. . . . . ఈ యుద్ధం నిస్సందేహంగా చాలా తీవ్రాతితీవ్రమైన సంక్షోభాన్ని సృష్టించింది; ప్రజల కష్టాలను వర్ణనాతీతంగా పెంచింది. యుద్ధం యొక్క అభివృద్ధి నిరోధక స్వభావమూ, అన్ని దేశాల బూర్జువావర్గాలు తమ దురాక్రమణ లక్ష్యాలను ‘జాతీయ’ భావజాలం వెనుక కప్పిపుచ్చడానికి నిస్సిగ్గుగా చెబుతున్న అబద్ధాలూ, ప్రజలలో వస్తుగత విప్లవ పరిస్థితులు పునాదిగా కలిగిన విప్లవ ఆవేశాలను (moods) అనివార్యంగా సృష్టిస్తున్నాయి. ఈ ఆవేశాలను చైతన్యయుతంగా గ్రహించడంలో ప్రజలకు సహాయం చెయ్యడమూ, వాటిని ప్రగాఢపరచి వాటికి రూపాన్ని యివ్వడమూ మన కర్తవ్యం. ‘సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చండి’ అనే నినాదం మాత్రమే యీ కర్తవ్యాన్ని సరిగ్గా వ్యక్తీకరిస్తుంది. యుద్ధం సమయంలో నిలకడగా సాగించే అన్ని వర్గపోరాటాలూ, సీరియస్‌గా ‘ప్రజాబాహుళ్యం చర్యకు దిగే’ ఎత్తుగడలూ అనివార్యంగా అటే దారితీస్తాయి. సామ్రాజ్యవాద యుద్ధానికి సంబంధించినటువంటి శక్తివంతమైన విప్లవోద్యమం గొప్ప శక్తుల మధ్య జరిగే మొదటి సామ్రాజ్యవాద యుద్ధకాలంలో ప్రజ్వలిస్తుందా లేక ఆ తరువాతనా, అని ముందుగానే చెప్పడం అసాధ్యం. ఏది ఎలావున్నా, ఆ దిశగా [యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చే దిశగా] ఒక క్రమ పద్ధతిలో దృఢనిశ్చయంతో పని చేయడం మనం తప్పక నెరవేర్చవలసిన బాధ్యత. . . . .

“ఒక విప్లవకర వర్గం, ప్రతీఘాతుక యుద్ధంలో తన ప్రభుత్వం ఓడిపోవాలని కోరుకోకుండానూ వుండజాలదు, సైనికంగా అది తినే ఎదురుదెబ్బలు దానిని కూలదోయడానికి దోహదం చేస్తాయని గుర్తించకుండానూ వుండజాలదు.”[152] అందువలన “యుద్ధం సాగిస్తున్న దేశాలన్నింటిలోని సోషలిస్టులూ తమ ‘సొంత’ ప్రభుత్వాలు ఓటమికి గురికావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేయాలి. . . . . ఆ రకమైన ప్రకటన వర్గచైతన్యం కలిగిన ప్రతి కార్మికుని అంతరాళాలలో నిఆలోచనలకు అనుగుణంగానూ, సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చడం కోసం మనం చేపట్టే కార్యకలాపాలకు అనుగుణంగానూ వుంటుంది.”[152]

“ప్రజాబాహుళ్యంలోని శాంతిని కోరుకునే స్వభావం తరచుగా అసమ్మతి, ఆగ్రహం, మొదలుకావడంగానూ, యుద్ధం యొక్క ప్రతీఘాతుక స్వభావాన్ని గుర్తించడంగానూ వ్యక్తమౌతుంటుంది. ఆ స్వభావాన్ని వినియోగించుకోవడం సోషల్ డెమోక్రాట్లందరి విధి. శాంతి కావాలన్న ఆ భావన (సెంటిమెంట్) ప్రేరణతో సాగే ఏ ఉద్యమంలోనైనాగానీ ఏ





ప్రాంతీయ బలగాలతోనూ, రెగ్యులర్ సైన్యం గెరిల్లా యూనిట్లతోనూ ప్రజా మిలీషియాతోనూ, సాయుధ ప్రజాబాహుళ్యం నిరాయుధులైన ప్రజాబాహుళ్యంతోనూ విలీనమై (integrate) వుండే ప్రజాయుద్ధం మాత్రమే, మనకన్నా అనేక రెట్లు బలసంపన్నుడైన శత్రువుపైన విజయాన్ని సాధించిపెట్ట గలుగుతుందనీ గుర్తించాలి. అందువలన ఎర్ర సైన్యం, వ్యూహానికి సంబంధించి వెంటనే తేలిపోయేటటువంటి యుద్ధాన్ని వ్యతిరేకించాలి, ఎత్తుగడలకు సంబంధించి దీర్ఘకాలంపాటూ పోరాడడాన్ని వ్యతిరేకించాలి; వ్యూహానికి సంబంధించి దీర్ఘకాలిక యుద్ధతంత్రానికీ, ఎత్తుగడలకు సంబంధించి వెంటనే తేలిపోయే వాటికీ అది దృఢంగా అంటిపెట్టుకోవాలి; కాంపెయిన్లలో ,యుద్ధాలలో (బాటిల్స్) అది చాలామందిని ఓడించడానికి కొద్దిమందిని నియోగించడాన్ని వ్యతిరేకించాలి, కొద్దిమందిని ఓడించడం కోసం చాలామందిని నియోగించడానికి దృఢంగా అంటిపెట్టుకోవాలి. అందువలన ఎర్ర సైన్యం దిగువ పేర్కొన్న వ్యూహాత్మకమైన, ఎత్తుగడలపరమైన సూత్రాలను అనుసరించాలి:

“ప్రజలను జాగృతం చేయడం కోసం మన బలగాలను విభజించాలి, శత్రువును దెబ్బతీయడం కోసం వాటిని కేంద్రీకరించాలి.

“శత్రువు పురోగమించేటప్పుడు మనం తిరోగమిస్తాం; శత్రువు విశ్రమించినప్పుడు మనం వేధిస్తాం; శత్రువు అలసిపోయినపుడు మనం దాడి చేస్తాం; శత్రువు తిరోగమించేటపుడు మనం వెంటబడి తరుముతాం.

“సుస్థిరమైన స్థావర ప్రాంతాలను విస్తరింపజేయడం కోసం అలలు అలలుగా పురోగమించే విధానాన్ని అవలంభించాలి; శక్తివంతుడైన శత్రువుచే వెంటాడబడుతున్నపుడు గుండ్రంగా తిరిగే విధానాన్ని అవలంభించాలి.

“శత్రువును లోతట్టులోకి ఎరచూపి ఆకర్షించాలి.

“మొబైల్ యుద్ధతంత్రం ద్వారా శత్రు బలగాలను ఒకదాని తరువాత మరొకటిగా ధ్వంసం చేయడానికిగానూ అధికంగా బలగాలను కేంద్రీకరించాలి, శత్రువుకు బలహీనమైన స్థానాలను ఎంచుకోవాలి, శత్రువును మొత్తంగా లేదా ప్రధానమైన భాగాన్ని ఖాయంగా తుడిచిపెట్టేయగలమని అనుకున్నప్పుడే పోరాటానికి దిగాలి.”[147]

ఈ సూత్రాలు, మావో మార్క్సిస్టు విజ్ఞానశాస్త్రానికీ, యుద్ధానికీ చేసిన విలువైన చేర్పులను ప్రతిబింబిస్తాయి. అవి వలస, అర్ధవలస దేశాలలోని విప్లవ యుద్ధానికి ప్రాతిపదికగానూ, మార్గదర్శకంగానూ మారాయి.

# 5. యుద్ధకాల ఎత్తుగడలు

## *న్యాయమైన యుద్ధాలు - అన్యాయమైన యుద్ధాలు*

“యుద్ధాలకు సంబంధించి ప్రధానమైన గతితార్కిక సూత్రం [ఇది,] . . . . . ‘యుద్ధం అంటే వేరే పద్ధతుల్లో (అంటే హింసాత్మక పద్ధతుల్లో) రాజకీయాలను కొనసాగించడం

తప్ప వేరేమీ కాదు.' యుద్ధ చరిత్ర విషయంలో అతి గొప్ప రచయితలలో ఒకడైన క్లాజ్ విట్జ్- అతడి ఆలోచన హెగెల్ నుండి ప్రేరణను పొందింది- సూత్రీకరణ యిది. ప్రతి యుద్ధాన్నీ నిర్దిష్టకాలంలో సంబంధిత శక్తుల – ఆ దేశాలలోని వివిధ వర్గాల – రాజకీయాల కొనసాగింపుగానే పరిగణించిన మార్క్స్, ఎంగెల్స్‌ల వైఖరి కూడా ఎల్లప్పుడూ యిదే."[148]

"మార్క్సిజం దృష్టి నుండి అంటే ఆధునిక శాస్త్రీయ సోషలిజం దృష్టినుండి చూస్తే, యుద్ధాన్ని ఎలా అంచనా వేయాలి దానిపట్ల ఏ వైఖరి చేపట్టాలి అనే అంశంపైన సోషలిస్టులు సాగించే ఏ చర్చలోనైనా గానీ ప్రధానమైన అంశం యిది: యుద్ధం ఎందుకోసం జరుగుతోంది, ఏ వర్గాలు యుద్ధాన్ని సాగిస్తున్నాయి, దానికి నాయకత్వం వహిస్తున్నాయి. మార్క్సిస్టులమైన మనం అన్ని యుద్ధాలనూ ఎలాంటి విచక్షణా లేకుండా వ్యతిరేకించే వారికోవకు చెందం. మనం యిలా అంటాం: మా లక్ష్యం సోషలిస్టు సామాజిక వ్యవస్థను సాధించడం; అది, మానవాళి వర్గాలుగా చీలిపోయి వుండడాన్ని అంతం చేయడం ద్వారా, ఒక మనిషిని ఒరో మనిషీ ఒక జాతిని మరో జాతీ చేసే దోపిడీనంతటినీ అంతం చేయడం ద్వారా యుద్ధం జరగడానికి వున్న సంభావ్యతనే అనివార్యంగా అంతం చేస్తుంది. అయితే, సోషలిస్టు సామాజిక వ్వస్థను గెలుచుకోవడం కోసం సాగించే యుద్ధంలో మనం, ప్రతి ప్రత్యేక దేశంలోనూ అంతర్గతంగా సాగే వర్గపోరాటం, ఆ వర్గపోరాటం చేతనే ప్రభావితమైన భిన్న దేశాల మధ్య సాగే యుద్ధాన్ని ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుంటుంది. అందువలన మనం విప్లవ యుద్ధాల సంభావ్యతను, అంటే, వర్గపోరాటం నుండి తలెత్తే యుద్ధాల, విప్లవకర వర్గాలు సాగించే యుద్ధాల, ప్రత్యక్ష, తక్షణ విప్లవ ప్రాధాన్యత కలిగిన యుద్ధాల సంభావ్యతను నిరాకరించం."[149]

"మహత్తర ఫ్రెంచి విప్లవం మానవ చరిత్రలోనే ఒక నూతన యుగాన్ని ప్రారంభించింది. నాటి నుండి పారిస్ కమ్యూన్‌వరకూ, అంటే 1789 నుండి 1871 వరకు మధ్యకాలంలో జరిగిన యుద్ధాలలో ఒక రకం యుద్ధాలు – బూర్జువా ప్రజాస్వామిక స్వభావం కలిగినటువంటివి, జాతీయ విముక్తి కోసం జరిగినటువంటివి. మరొక విధంగా చెప్పాలంటే, నిరంకుశాధికారాన్నీ, భూస్వామ్యాన్నీ కూలదోయడమూ, వాటి సంస్థల పునాదులను కుళ్ళగించి వేయడమూ, విదేశీ పీడనను కూలదోయడమూ అలాంటి యుద్ధాల ప్రధాన సారం, అదే వాటి చారిత్రక ప్రాధాన్యత. అందువలన అవి ప్రగతిశీల యుద్ధాలు. భూస్వామ్య విధానం, నిరంకుశాధికారం, పరజాతుల పీడనల పునాదులను కూలదోయడానికి లేదా బలహీనపరచడానికి దోహదపడిన అలాంటి యుద్ధాలలో, నిజాయితీపరులైన అందరు విప్లవకర ప్రజాస్వామికవాదులు, సోషలిస్టులు ఎల్లప్పుడూ ఆ దేశపు (అంటే బూర్జువావర్గపు) విజయాన్ని కాంక్షించారు. . . . .

"ఈ లక్ష్యాలను, అంటే మధ్యయుగాల సామాజిక వ్యవస్థకూ అర్ధబానిసత్వానికీ వ్యతిరేకంగా విప్లవాన్ని సదా దృష్టిలో వుంచుకునే సోషలిస్టులు, ఆ కాలపు యుద్ధాల గురించి మాట్లాడేటప్పుడు 'ఆత్మరక్షణ' యుద్ధాల సమంజసత్వాన్ని (legitimacy) గురించి నొక్కి చెప్పారు. ఈ ప్రత్యేకమైన అర్ధంలోనే సోషలిస్టులు ఎల్లప్పుడూ 'ఆత్మరక్షణ' యుద్ధాన్ని





'న్యాయమైన' యుద్ధంగా అర్ధం చేసుకున్నారు. . . . . . ఈ అర్ధంలో మాత్రమే సోషలిస్టులు ఎల్లప్పుడూ 'మాతృదేశ రక్షణ కోసం' యుద్ధాలను, లేదా 'ఆత్మరక్షణ' యుద్ధాలను సమంజసమైనవిగా, ప్రగతిశీలమైనవిగా, న్యాయమైనవిగా పరిగణించారు."[150]

అందువలన, వలసలు వాటి సామ్రాజ్యవాద యజమానులకు వ్యతిరేకంగా యుద్ధం సాగిస్తే, అది న్యాయమైన, ప్రగతిశీలమైన యుద్ధం అవుతుంది. 1915లో ఆయన యిలా అన్నాడు: ఉదాహరణకు, రేపు మొరాకో ఫ్రాన్స్‌పైన లేదా భారతదేశం బ్రిటన్‌పైన లేదా పెర్షియా లేక చైనా రష్యామీద, మొదలైనవి. యుద్ధాన్ని ప్రకటించినట్లయితే, ఎవరు ముందు దాడి చేసారు అనేదానితో సంబంధం లేకుండా అవి 'న్యాయమైన' 'ఆత్మరక్షణ' యుద్ధాలే అవుతాయి; ఏ సోషలిస్టయినాగానీ పీడిత, పరాధీన, అసమాన రాజ్యాలు పీడక, బానిస-యాజమాన్య, పరరాజ్య భక్షక 'గొప్ప' శక్తుల పైన విజయం సాధించాలనే కాంక్షిస్తాడు.

"అయితే, 100 మంది బానిసలను కలిగివున్న ఒక బానిస యజమాని, 200 మంది బానిసలను కలిగిన మరొక బానిస యజమానితో మరింత 'న్యాయమైన' బానిసల పునర్విభజన కోసం యుద్ధం సాగించడాన్ని ఊహించండి. ఇలాంటి సందర్భంలో 'ఆత్మరక్షణ' యుద్ధం, లేదా 'మాతృభూమి రక్షణ కోసం' యుద్ధం అనే పదాలను వుపయోగించడమనేది స్పష్టంగానే చారిత్రక అవాస్తవమౌతుంది, ఆచరణలో అది, మహా తెలివిమంతులైన బానిస యజమానులు సామాన్య ప్రజానీకాన్నీ, పెటీ బూర్జువావర్గాన్నీ అజ్ఞానులనూ వంచించడమే అవుతుంది."[150]

ఈ విధంగా సామ్రాజ్యవాద శక్తులు సాగించే యుద్ధాలు, బానిస యజమానులు "న్యాయమైన" బానిసల పునర్విభజన కోసమని చేసే యుద్ధాలతో పోల్చబడ్డాయి, కావున అవి చారిత్రకంగా ప్రతీఘాతుకమైనవి, అన్యాయమైనవి. అందువలన సోషలిస్టులు సామ్రాజ్యవాదులు సాగించే యుద్ధాలనూ, సామ్రాజ్యవాద బూర్జువావర్గం యిచ్చే 'మాతృభూమి రక్షణ' నినాదాన్నీ వ్యతిరేకిస్తారు. అయితే, 1916లో లెనిన్, యిలా అన్నాడు, " 'మాతృభూమి రక్షణ'ను 'ఆత్మరక్షణ యుద్ధాల'ను మేం ఎంతమాత్రమూ సాధారణంగా వ్యతిరేకించం. . . . . .సామ్రాజ్యవాద యుగపు విలక్షణత అయిన, 1914-16 సామ్రాజ్యవాద యుద్ధం తదితర సామ్రాజ్యవాద యుద్ధాలోని మాతృభూమి రక్షణకూ, ఆత్మరక్షణ పరిస్థితికీ మేం వ్యతిరేకం. అయితే, సామ్రాజ్యవాద యుగంలో 'న్యాయమైన' 'ఆత్మరక్షణాత్మకమైన' విప్లవకర యుద్ధాలు కూడా వుండవచ్చు; అవి: 1) జాతీయ విప్లవ యుదం 2) విప్లవ అంతర్యుద్ధం 3) సోషలిస్టు విప్లవ యుద్ధం, అలాంటి యితర యుద్ధాలు."[151]

ఈ విధంగా లెనిన్ న్యాయమైన, అన్యాయమైన యుద్ధాల గురించిన మార్క్స్ సిద్ధాంతాన్ని అభివృద్ధిపరచాడు. మార్క్స్, బూర్జువా విప్లవ యుగంలో, ఆనాటి విప్లవకర బూర్జువావర్గం భూస్వామ్య ప్రతీఘాతుకత్వానికి వ్యతిరేకంగా సాగించిన యుద్ధాలను ప్రగతిశీలమైనవిగా, విప్లవకరమైనవిగా, న్యాయమైనవిగా భావించి సమర్ధించాడు. అందువలన భూస్వామ్య ప్రతీఘాతుకత్వానికి వ్యతిరేకంగా సాగించే యుద్ధాలను సమర్ధించి, బూర్జువా విప్లవాన్ని ముందుకు తీసుకుపోవడం, తద్వారా సోషలిజానికి మార్గాన్ని సుగమం చేయడం అనేది ఆనాటి మార్గదర్శక సూత్రం. లెనిన్ కూడా ఆ విధంగానే కార్మికవర్గం చేసే యుద్ధాలన్నింటినీ – ఒక దేశంలోపలే జరిగే అంతర్యుద్ధమైనాగానీ లేదా సోషలిస్టు స్థావర

చేయకపోవడమంటే కార్మికవర్గ అంతర్జాతీయతా విధిని త్యజించడమే అవుతుంది. అదే సమయంలో, పీడిత ప్రజలు, జాతులు దృఢసంకల్పంతో స్వయంగా సాగించే విప్లవ పోరాటాల ద్వారా మాత్రమే విముక్తిని సాధించుకోగలుగుతారు తప్ప, వారికి బదులుగా మరెవరో ఆ పని చేయరని మేం భావిస్తాం.

"సోషలిస్టు దేశాలు, ప్రజల జాతీయ విముక్తి పోరాటాలకు, విప్లవకర అంతర్యుద్ధాలకు మద్దతుగా అణ్వస్త్రాలను వుపయోగించరాదనీ, అలాంటి అవసరమే లేదనీ మేం ఎప్పుడూ చెబుతూవచ్చాం.

"ఒక సోషలిస్టు దేశం చేతులలోని అణ్వాయుధాలు ఎప్పుడూ, సామ్రాజ్యవాదపు అణ్వాయుధాల బెదిరింపును ప్రతిఘటించటానికి వుపయోగపడే రక్షణ ఆయుధాలుగా మాత్రమే వుంటాయని మేం ఎప్పుడూ చెబుతూ వచ్చాం. ఒక సోషలిస్టు దేశం అణ్వాయుధాలను ప్రయోగించే మొదటి దేశం ఎంతమాత్రమూ కారాదు, ఎటువంటి పరిస్థితులలోనూ అది వాటితో చెలగాటమాడరాదు, లేదా అణ్వాయుధ బ్లాక్‌మెయిలింగ్‌కు లేదా జూదానికి పాల్పడరాదు."[157]

ఈ విధంగా మావో, మార్క్స్, లెనిన్‌లు రూపొందించిన సూత్రాలపై ఆధారపడి, రెండవ ప్రపంచ యుద్ధం తరువాతి పరిస్థితులను అర్థం చేసుకోవడానికీ, ఆచరణకు దిగడానికీ అవసరమైన సూత్రాలను అభివృద్ధిపరచాడు.





ప్రదర్శనలోనైనాగానీ వారు మహా వుత్సాహంగా పాల్గోవాలి. అయితే వాళ్ళు, నేటి ప్రభుత్వాల మధ్యా, పాలకవర్గాల మధ్యా దురాక్రమణలు లేని, జాతుల పీడనలేని, కొల్లగొట్టడంలేని, నూతన యుద్ధాలను కడుపున మోయని శాంతి సాధ్యమన్న భావనను అంగీకరించడం ద్వారా ప్రజలను మోసగించారు. . . . . . శాశ్వతమైన, ప్రజాస్వామ్యయుతమైన శాంతిని వాంఛించే వారెవరైనాగానీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, బూర్జువావర్గానికి వ్యతిరేకంగా అంతర్యుద్ధానికి దిగుతారు."[152]

ఇవీ మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విప్లవకర మార్క్సిస్టులు అనుసరించిన ఎత్తుగడలు. అయితే వాటిని రెండవ ఇంటర్నేషనల్ రివిజనిస్టు పార్టీల నాయకత్వాలన్నీ తిరస్కరించాయి. బోల్షివిక్కులు మాత్రమే యీ ఎత్తుగడలను అమలుపరచి, మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవంలో విజయం సాధించారు.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో స్టాలిన్, మూడవ ఇంటర్నేషనల్‌లు, ఆ యుద్ధ కాలంలో కార్మికవర్గం అనుసరించవలసిన ఎత్తుగడలను రూపొందించడానికి, ఆ మార్క్సిస్టు-లెనినిస్టు సూత్రాలనే ప్రాతిపదికగా తీసుకున్నారు. అందువలన, 1935లో యుద్ధప్రమాదం పెరుగుతుండగా, జరిగిన కొమింటర్న్ ఏడవ కాంగ్రెస్ ఒక కొత్త ప్రపంచయుద్ధ ప్రమాదం గురించి చేసిన తీర్మానం యిలా పేర్కొంది:

"కమ్యూనిస్టులు, పెట్టుబడిదారీ విధానం యింకా అస్తిత్వంలో వుండగానే యుద్ధాన్ని నిర్మూలించగలమన్న భ్రమలకు వ్యతిరేకంగా పోరాడుతూ కూడా యుద్ధాన్ని నివారించడం కోసం సకల విధాలా ప్రయత్నిస్తున్నారు, ప్రయత్నిస్తారు. యుద్ధాన్ని నివారించడం కోసం కార్మికవర్గం శాయశక్తులా కృషిచేసినప్పటికీ, ఒక కొత్త సామ్రాజ్యవాద యుద్ధమే గనుక బద్దలయినట్లయితే, శాంతికోసం పోరాటంలో సంఘటితమైన యుద్ధ వ్యతిరేకులను కమ్యూనిస్టులు ఫాసిస్టు యుద్ధ ప్రేరేపకులకు వ్యతిరేకంగా, బూర్జువావర్గానికి వ్యతిరేకంగా పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోయడం కోసం అంతర్యుద్ధంలోకి నడపడం కోసం ప్రయత్నిస్తారు. . ...

"నేడు, ప్రపంచంలో ఆరవవంతు భాగంగా వున్న సోవియట్ యూనియన్ సోషలిజాన్నీ, సకల మానవ శాంతినీ పరిరక్షిస్తున్నది. ఈ చారిత్రక పరిస్థితులలో శాంతి కోసం పోరాటాన్ని, సామ్రాజ్యవాద యుద్ధవ్యతిరేక పోరాటాన్ని సాగించడమన్న కార్మికవర్గ విధానాన్ని అమలుపరచే క్రమంలో – ఘర్షణలు ప్రారంభం కావడానికి ముందూ, తరువాతా కూడా – సోవియట్ యూనియన్ రక్షణను అత్యంత ప్రధానమైనదిగా పరిగణించాలని, సకల దేశాల కార్మికులు, పీడిత ప్రజల కీలక ప్రయోజనాలు డిమాండు చేస్తున్నాయి.

"విప్లవ ప్రతీఘాతుకమైన యుద్ధం ప్రారంభం కావడమే గనుక, సోషలిజం పరిరక్షణ కోసమై సోవియట్ యూనియన్ కార్మికుల కర్షకుల సైన్యాన్ని నడపక తప్పని పరిస్థితిని కల్పించినట్లయితే, పీడిత ప్రజలంతా ఎలాంటి త్యాగాలకైనా సిద్ధపడి సామ్రాజ్యవాదులపైన ఎర్ర సేనలు విజయం సాధించడం కోసం తమ శాయశక్తులా కృషిచేయాలని కమ్యూనిస్టులు పిలుపునిస్తారు."[153]

1939లో యుద్ధం బద్దలైనప్పుడు కార్మికవర్గం చేపట్టిన ఎత్తుగడలకు ప్రాతిపదిక

యిదే. 1941 జూన్‌లో సోవియట్ యూనియన్‌పైన దాడి జరిగి, అది యుద్ధంలోకి యీడ్వబడడానికి ముందు వరకూ వుండిన కాలంలో, యుద్ధం ప్రతీఘాతుకమైన, అన్యాయమైన, సామ్రాజ్యవాద యుద్ధం. యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలనేది ఆ కాలంలోని కార్మికవర్గ ఎత్తుగడలు. అయితే దాడి తరువాత, ఎర్ర సైన్యం యుద్ధంలోకి దిగిన తరువాత, ప్రపంచ కార్మికవర్గం దృష్టినుండి, పీడిత ప్రజలందరి దృష్టినుండి యుద్ధ స్వభావం మారిపోయింది. ఇక వారి మాతృదేశం, సోషలిజం మాతృభూమి దాడికి గురైై దాని రక్షణ అత్యున్నత కర్తవ్యంగా మారింది. ఆ విధంగా ఆ యుద్ధం న్యాయమైన యుద్ధంగా మారింది. ప్రగతిశీలమైన యుద్ధంగా మారింది, సామ్రాజ్యవాద దాడుల నుండి సోషలిస్టు శక్తులను కాపాడుకుని, అభివృద్ధిపరచుకునే ఆత్మరక్షణ యుద్ధంగా మారింది.

## *ప్రపంచ యుద్ధం - శాంతి గురించిన పంథాకు మావో చేసిన అభివృద్ధి*

రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన వెంటనే, 1946లో, మావో మూడవ ప్రపంచం సంభవించడానికి వున్న అవకాశం గురించి యీ అవగాహనను యిచ్చాడు: "అమెరికా ప్రజలూ, అమెరికా నుండి ముప్పునెదుర్కొంటున్న దేశాల ప్రజలందరూ ఐక్యమై, అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగానూ, అమెరికా ప్రతీఘాతుకులూ వారి కావలికుక్కలూ ఆయా దేశాలలో సాగిస్తున్న దాడులకు వ్యతిరేకంగానూ పోరాడాలని నేను భావిస్తున్నాను. ఈ పోరాటంలో సాధించే విజయం మాత్రమే మూడవ ప్రపంచ యుద్ధాన్ని నివారించగలుగుతుంది; లేని పక్షంలో అది అనివార్యం."[154] సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజాపోరాటాలూ విప్లవమూ మాత్రమే మూడవ ప్రపంచ యుద్ధాన్ని నివారించగలుగుతాయన్న యీ అవగాహన యొక్క సారాంశం యీ అంశంపైన మార్క్సిస్టు అవగాహనకు ప్రాతిపదికగా కొనసాగుతున్నది.

అందువలన, కృశ్చేవ్ శాంతిపట్ల తన రివిజనిస్టు అవగాహనతో బహిరంగంగా ముందుకు వచ్చినప్పుడు, మావో నాయకత్వాన సి.పి.సి. ఆ సమస్యపైన దిగువ అవగాహనను అందించింది:

"రెండవ ప్రపంచ యుద్ధం నుండి ప్రతిచోటా ప్రజలు శాంతిని ప్రగాఢంగా వాంఛిస్తున్నారు. ప్రపంచ శాంతిని కాపాడుకోవాలంటే సామ్రాజ్యవాదపు దురాక్రమణ విధానాలకూ, యుద్ధానికీ వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలని రోజురోజుకీ మరింత ఎక్కువ మంది ప్రజలు గుర్తిస్తున్నారు.

"ప్రజలలో వున్న శాంతి కావాలన్న భావనలను (sentiments) పదిలపరచి, ప్రపంచ శాంతి కోసం పోరాటంలో అగ్రశ్రేణిలో నిలవడం ప్రపంచ వ్యాప్తంగా వున్న మార్క్సిస్టు-లెనినిస్టులందరి విధి. సామ్రాజ్యవాదుల దురాక్రమణ విధానాలకూ యుద్ధానికీ వ్యతిరేకంగా పోరాడడమూ, వారి వంచనను బట్టబయలు చేయడమూ, వారి యుద్ధ పథకాలను వమ్ము చేయడమూ వారి విధి. ప్రజలను ఎడ్యుకేట్ చేయడం, వారికి రాజకీయ చైతన్యాన్ని కలుగజేయడమూ, ప్రపంచ శాంతికోసం పోరాటానికి సరైన నిర్దేశకత్వాన్ని అందించడమూ వారి విధి."[155]

"యుద్ధమూ-శాంతి అనే సమస్యపై సి.పి.ఎస్.యు. నాయకులతో మాకున్న విభేదాలు





రెండు పంథాల మధ్య వున్న విబేధాలు – సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలా వద్దా, విప్లవ పోరాటాలకు మద్దతును యివ్వాలా వద్దా, సామ్రాజ్యవాద యుద్ధ పథకాలకు వ్యతిరేకంగా ప్రపంచ ప్రజలను సమీకరించాలా వద్దా, మార్క్సిజం-లెనినిజానికి కట్టుబడి వుండాలా వద్దా అనే రెండు పంథాల మధ్య వున్న విభేదాలు

"నిజమైన విప్లవ పార్టీలన్నింటి వలెనే చైనా కమ్యూనిస్టు పార్టీ కూడా ఎల్లప్పుడూ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో, ప్రపంచ శాంతికోసం పోరాటంలో అగ్రభాగాన నిలుస్తుంది. ప్రపంచ శాంతిని కాపాడాలంటే అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ప్రజలను జాగృతం చేసి, సంఘటితం చేయడం అవసరమనీ, సోషలిస్టు శిబిరం బలం వృద్ధిపైనా, సకల దేశాలలోని కార్మికవర్గం, శ్రామికప్రజల విప్లవ పోరాటాలపైనా, పీడిత జాతుల విముక్తి పోరాటాలపైనా, శాంతిని వాంఛించే సకల జాతుల, దేశాల పోరాటాలపైనా, అమెరికా సామ్రాజ్యవాదానికీ, దాని తొత్తులకూ వ్యతిరేకమైన విశాల ఐక్యసంఘటనపైనా విశ్వాసముంచాలనీ మేం భావిస్తాం.

". . . . . ఈ పంథాతో ప్రజల రాజకీయ చైతన్యాన్ని నిరంతరాయంగా పెంపొందింపజేయడమూ, ప్రపంచ శాంతి కోసం పోరాటాన్ని సరియైన దిశగా విస్తరింపజేయడమూ సాధ్యం. . . . .

ఈ పంథాతో, సోషలిస్టు శిబిరం కేంద్రంగా ప్రపంచ శాంతిని వాంఛించే శక్తులను నిరంతరాయంగా బలవత్తరం చేయడం, యుద్ధాన్నికోరే సామ్రాజ్యవాద శక్తులను దెబ్బ తీయడం, బలహీనపరచడం సాధ్యం.

"ఈ పంథాతో, అందుబాటులో వున్న అంశాలన్నింటినీ - అమెరికా సామ్రాజ్యవాదానికి యితర సామ్రాజ్యవాద శక్తులతో వున్న వైరుధ్యాలతో సహా – సద్వినియోగం చేసుకుని అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఏకాకిని చేయడం సాధ్యమైతుంది.

"ఈ పంథాతో, అమెరికా అనుసరిస్తున్న అణ్వాయుధాల బ్లాక్‌మెయిలింగ్‌ను భగ్నం చేసి, అది ఒక కొత్త ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించడం కోసం పన్నుతున్న పథకాలను ఓడించడం సాధ్యమౌతుంది.

"ఇది, సకల దేశాల ప్రజలూ విప్లవంలో విజయాన్నీ, ప్రపంచ శాంతినీ కూడా గెలుచుకునే పంథా. ప్రపంచ శాంతి పరిరక్షణకు యిది కచ్చితమైన, సమర్థవంతమైన మార్గం."[156]

జాతీయ విముక్తి యుద్ధాలకూ, విప్లవ అంతర్యుద్ధాలకూ మద్దతునివ్వడమనేది, ప్రపంచ యుద్ధాన్ని ప్రేరేపిస్తుందంటూ కృశ్చేవ్ సాగించిన ప్రచారాన్ని ఖండిస్తూ సి.పి.సి., మావోలు విప్లవ పోరాటాల పట్లా, అణ్వాయుధాల సమస్య పట్లా సోషలిస్టు స్థావర ప్రాంతపు సరియైన వైఖరిని రూపొందించారు.

"జాతీయ విముక్తి యుద్ధాలు, విప్లవ అంతర్యుద్ధాలతో సహా ప్రజా విప్లవ పోరాటాలకు సోషలిస్టు దేశాలు మద్దతునివ్వాలని చైనా కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ భావిస్తోంది. అలా

"ఈ నూతన దశ (పీరియడ్) బహిరంగ వర్గ సంఘర్షణల కాలం, కార్మికవర్గ విప్లవ ఆచరణ కాలం, కార్మికవర్గ విప్లవ కాలం, కార్మికవర్గం సామ్రాజ్యవాదాన్ని కూలదోసి అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకోసమై ప్రత్యక్షంగా బలాలను సమీకరించుకునే కాలం. ఈ దశలో (పీరియడ్‌లో) కార్మికవర్గం నూతన కర్తవ్యాలను ఎదుర్కొంది: మొత్తం పార్టీ పనినంతటినీ నూతనమైన విప్లవకరమైన పద్ధతులలో పునర్వ్యవస్థీకరించవలసిన కర్తవ్యాలు; అధికారం కోసం విప్లవ పోరాటం సాగించడమన్న చైతన్యాన్ని కలుగజేయడంకోసమై కార్మికవర్గాన్ని ఎడ్యుకేట్ చేయడానికి సంబంధించిన కర్తవ్యాలు; రిజర్వులను సన్నద్ధం చేసుకుని రంగంలోకి దించడానికి సంబంధించిన కర్తవ్యాలు; యిరుగు పొరుగు దేశాలలోని కార్మికులతో మైత్రిని నెలకొల్పడానికి సంబంధించిన కర్తవ్యాలు; వలసలు, పరాధీన దేశాలలోని విముక్తి ఉద్యమాలతో బలమైన సంబంధాలు ఏర్పరచుకోవడానికి సంబంధించిన కర్తవ్యాలు, వగైరా, వగైరా. పార్లమెంటరిజం యొక్క శాంతియుత పరిస్థితులలో పెరిగిన పాత సోషల్ డెమోక్రటిక్ పార్టీలు యీ నూతన కర్తవ్యాలను నెరవేర్చగలవని భావించినట్లయితే నిరాశామయమైన నిస్పృహకూ, అనివార్యమైన ఓటమికి గురికాక తప్పదు. కార్మికవర్గం, పాత పార్టీల నాయకత్వం కిందనే వుండి అలాంటి కర్తవ్యాలను నెరవేర్చడానికి పూనుకోవడమంటే అది పూర్తిగా నిరాయుధం కావడమే. . . . .

"అందువల్లనే ఒక కొత్త పార్టీ, మిలిటెంటు పార్టీ, విప్లవపార్టీ, అధికారం కోసం జరిగే పోరాటంలో కార్మికవర్గానికి నాయకత్వం వహించడానికి తగు ధైర్యాన్ని కలిగినటువంటి, ఒక విప్లవ పరిస్థితిలోని సంక్లిష్ట పరిస్థితులలో దారితప్పి పోకుండా వుండడానికి సరిపడినంతటి అనుభవాన్ని కలిగినటువంటి, తన లక్ష్యానికి చేరే దారిలో దాగివున్న బండలను అన్నింటినీ తప్పించుకుంటూ నడవడానికి సరిపడినంతటి పరిస్థితుల కనుగుణంగా మారగల తత్వాన్ని (flexible) కలిగినటువంటి పార్టీ అవసరం.

"అలాంటి పార్టీ లేకుండా సామ్రాజ్యవాదాన్ని కూలదోయడం గురించీ, కార్మికవర్గ నియంతృత్వాన్ని సాధించడం గురించీ ఆలోచించడం సైతం వ్యర్థమే.

"అటువంటి కొత్త పార్టీయే లెనినిస్టు పార్టీ."[162]

స్టాలిన్ ఆ కొత్త రకం పార్టీ యొక్క నిర్దిష్ట లక్షణాలను కూడా వివరించాడు:

" 1) పార్టీ, కార్మికవర్గపు పురోగామి దళంగా" [వుంటుంది.] అంటే, "పార్టీ కార్మికవర్గపు రాజకీయ నేత." అది "కార్మికవర్గపు సైన్యాధికారుల వర్గం (జనరల్ స్టాఫ్)", అది "కార్మికవర్గంలోని అవిభాజ్యమైన భాగం" కూడా.

" 2) పార్టీ, కార్మికవర్గపు సంఘటిత విభాగంగా" [వుంటుంది.] అంటే "పార్టీ, పార్టీ నిర్మాణాలన్నింటి కూడిక మొత్తం మాత్రమే కాదు." అది "అదే సమయంలో ఆ నిర్మాణాలన్నింటితోనూ కూడిన ఏకైక వ్యవస్థ; ఎగువ, దిగువ నాయకత్వ సంస్థలతోనూ, మైనారిటీ మెజారిటీకి కట్టుబడి వుండడంతోనూ, పార్టీ సభ్యులందరూ ఆచరణకు సంబంధించిన నిర్ణయాలన్నింటినీ తప్పక అమలుపరచవలసి వుండటంతోనూ ఆ నిర్మాణాలన్నీ ఒకే మొత్తంగా పద్ధతి ప్రకారం ఐక్యం కావడం."





## పద్నాలుగవ అధ్యాయం

# పార్టీ

విప్లవానికి నాయకత్వాన్ని అందించే శక్తి గలిగిన కార్మికవర్గ పార్టీ అనే భావన మార్క్స్, ఎంగెల్స్‌ల కాలంలోనే రూపుదిద్దుకున్నది. పారిస్ కమ్యూన్, రష్యా, చైనా తదితర విప్లవాల క్రమంలో ఆ భావన నిరంతరాయంగా అభివృద్ధి చెందుతూ వచ్చింది. ఆ భావన, లెనిన్ కాలంలోనూ మావో కాలంలోనూ గుణాత్మకమైన గంతులు వేసి పురోగమించింది. మార్క్స్, లెనిన్, మావోలు, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని అవకాశవాద ధోరణులతో (అతివాద, మితవాద ధోరణులు రెంటితోనూ) సాగించిన పోరాటంలోనే కమ్యూనిస్టు పార్టీ అనే భావనను ప్రధానంగా అభివృద్ధిపరచారు, సుసంపన్నం చేసారు.

### *కార్మికవర్గ పార్టీ పై మార్క్స్, ఎంగెల్స్‌లు*

కార్మికవర్గం, ఒక రాజకీయ శక్తిగా బలహీనంగా వుండినటువంటి తొలి కాలంలో మార్క్స్, ఎంగెల్స్‌లు, చెల్లాచెదురుగా వుండిన వివిధ కార్మికవర్గ శక్తులను ఐక్యం చేయడంపైనా, యితర వర్గాల పార్టీల నుండి స్వతంత్రంగా ఒక స్వతంత్ర కార్మికవర్గ పార్టీని ఏర్పాటు చేయడంపైనా ప్రధానంగా కేంద్రీకరించారు. కమ్యూనిస్టు ప్రణాళిక యిలా ప్రకటించింది,

"కమ్యూనిస్టులు, యితర కార్మికవర్గ పార్టీలకు వ్యతిరేకంగా విడిగా ఒక పార్టీని ఏర్పాటు చేయరు."

"మొత్తంగా కార్మికవర్గ ప్రయోజనాలకంటే భిన్నమైనటువంటి వేరే ప్రయోజనాలు వారికి లేవు."[158]

మార్క్స్ స్థాపించిన మొదటి ఇంటర్నేషనల్ నిబంధనలు యిలా పేర్కొన్నాయి,

"కార్మికవర్గం, ఆస్తిపరవర్గాలు ఏర్పాటుచేసిన పాత పార్టీలన్నింటికీ వ్యతిరేకమైన విలక్షణమైన రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకోవడం ద్వారా మాత్రమే, ఒక వర్గంగా పనిచేయగలుగుతుంది."[159]

ఈ విధంగా మార్క్సిజం వ్యవస్థాపకులు, 'కార్మికవర్గాన్ని ఒక వర్గంగా సంఘటితం చేయడమూ', కార్మికవర్గంలో మార్క్సిజాన్ని వ్యాప్తి చెందించడమూ, 'మొత్తంగా కార్మికవర్గ ప్రయోజనాలకంటే భిన్నమైనటువంటి వేరే ప్రయోజనాలు లేని' పార్టీని ఏర్పాటు చేయడమూ అనే కర్తవ్యాన్ని చేపట్టారు.

అందువలన, యీ అంశాలకు అనుగుణంగానే మొదటి ఇంటర్నేషనల్ తాత్కాలిక నిబంధనలు లేదా నిబంధనావళి, "నిర్మాణానికి పిలుపునిచ్చిన ఉపోద్ఘాతం"తో మొదలైంది. అది యిలా సాగింది:

" 'కార్మికవర్గాల విముక్తిని కార్మికవర్గాలే స్వయంగా గెలుచుకోవలసిందే; కార్మికవర్గాల విముక్తి కోసం పోరాటం అంటే, వర్గపరమైన ప్రత్యేక హక్కులకోసమూ గుత్తాధిపత్యాల కోసమూ పోరాటం కాదు, సమాన హక్కుల కోసమూ బాధ్యతల కోసమూ, మొత్తంగా వర్గపాలన రద్దుకోసమూ పోరాటం;

" 'శ్రమచేసే మనిషి, శ్రమ సాధనాలపైన అంటే జీవనాధారాలపైన గుత్తాధిపత్యం వహించే వారికి ఆర్థికంగా లోబడి వుండడమనేదే, సకల రూపాలలోని దాస్యానికీ, సామాజిక దౌర్భాగ్యానికీ, మానసికమైన పతనానికీ, రాజకీయ పరాధీనతకూ అడుగున వుంటుంది;

" 'అందువలన ప్రతి రాజకీయ ఉద్యమమూ, కార్మికవర్గాల ఆర్థిక విముక్తి అనే గొప్ప లక్ష్యానికి లోబడి వుండాలి, దానికి ఒక సాధనంగా వుండాలి;

" 'ఆ గొప్ప లక్ష్యం దిశగా చేపట్టిన ప్రయత్నాలన్నీ యింతవరకూ, ప్రతి దేశంలోనూ బహుళంగా విభజితమై వున్న శ్రామికుల మధ్య సౌహార్ద్రత యింకా ఏర్పడవలసే వుండడం వలనా, వివిధ దేశాల కార్మికవర్గాల మధ్య సౌహార్ద్రతాయుతమైన ఐక్యతా బంధనం లేకుండడం వలనా విఫలమయ్యాయి;

" 'యూరప్‌లోని అత్యంత పారిశ్రామికవంతమైన దేశాలలో కార్మికవర్గాలు నేడు తిరిగి పుంజుకోవడం కొత్త ఆశను రేకెత్తిస్తున్నది. అదే సమయంలో అది, పాత తప్పులు పునరావృతం కావడానికి వ్యతిరేకంగా తీవ్రమైన హెచ్చరికను చేస్తున్నది, యింకా విడి విడిగా వున్న ఉద్యమాలు తక్షణమే సమైక్యం కావాలని పిలుపునిస్తున్నది.' "160

ఈ విధంగా, 'యింకా విడి విడిగా వున్న ఉద్యమాల' మధ్య 'సౌహార్ద్రతను ఏర్పరచవలసిన అవసరం', అందువలన వాటిని జాతీయ స్థాయిలోనూ అంతర్జాతీయ స్థాయిలోనూ ఐక్యం చేయవలసిన అవసరం, ఆ కాలంలో మార్క్స్, ఎంగెల్స్‌ల ముందుండిన ప్రధానమైన నిర్మాణ సమస్యలు.

అయితే, మొట్టమొదటినుండీ కూడా వారు, కార్మికవర్గపు అగ్రగామి దళంగా, పురోగామి విభాగంగా కమ్యూనిస్టులు అన్న భావనలను ప్రాథమిక రూపంలో ప్రతిపాదించారు. కమ్యూనిస్టు ప్రణాళిక యిలా పేర్కొంది,

"అందువలన కమ్యూనిస్టులు, ఒకవంక ఆచరణ రీత్యా ప్రతీ దేశంలోని కార్మికవర్గ పార్టీలలోకెల్లా అత్యంత పురోగామి విభాగంగానూ అత్యంత దృఢసంకల్పం గలిగిన విభాగంగానూ, యితర విభాగాలనన్నింటినీ ముందుకునెట్టే విభాగంగానూ వుంటారు; మరొకవంక సిద్ధాంత రీత్యా వారు, కార్మికవర్గ ఉద్యమం సాగే మార్గాన్నీ దాని పరిస్థితులనూ దాని అంతమమైన సాధారణ ఫలితాలనూ స్పష్టంగా అర్థం చేసుకుంటారు. కాబట్టి, ఆ విషయంలో కార్మిక జనబాహుళ్యంలోని అత్యధిక సంఖ్యాకులకంటే ఆధిక్యతను కలిగి





వుంటారు."[158]

మొదటి ఇంటర్నేషనల్ ప్రారంభోపన్యాసాన్నీ, దాని తాత్కాలిక నిబంధనలనూ - మొదటి కార్యక్రమం, నిబంధనావళినీ మార్క్సే రూపొందించాడు.

1860 లలో ఇంటర్నేషనల్‌లో బలపడిన వివిధ తప్పుడు ధోరణులకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం సాగించవలసి వచ్చింది. పశ్చిమ యూరప్‌లోని పలు దేశాలలో ఇంటర్నేషనల్ విభాగాలు ఏర్పడ్డాయి. మార్క్సే స్వయంగా చెప్పినట్లూ, "సోషలిస్టు లేదా అర్థసోషలిస్టు శాఖల (sects) స్థానే కార్మికవర్గ నిజ పోరాట సంస్థను ప్రవేశపెట్టడం కోసమని ఇంటర్నేషనల్ స్థాపించబడింది. . . . . ఈ శాఖలు నిజమైన కార్మికవర్గ ఉద్యమానికి వ్యతిరేకంగా ఇంటర్నేషనల్‌లో బలపడాలని ప్రయత్నించాయి. ఇంటర్నేషనల్ చరిత్ర, యీ శాఖలకూ, అపరిణత ప్రయోగాలకూ వ్యతిరేకంగా జనరల్ కౌన్సిల్ నిరంతరం పోరాటం సాగించిన చరిత్రే."[161]

మార్క్స్, ఎంగెల్స్‌లు నిరంతరాయంగానూ, తీవ్రంగానూ పోరాడవలసి వచ్చిన ప్రధాన ధోరణులు యివి: ప్రూడాన్ అనుయాయులుగా చెప్పుకున్న బుఖారిన్ తదితరుల నాయకత్వంలోని అరాచకవాదులు; కుట్ర పద్ధతుల పైన ఎక్కువగా ఆధారపడిన బ్లాంకీయిస్టు ధోరణి - యీ ధోరణికి ఫ్రెంచి కార్మికవర్గ నాయకుడు లూయీ బ్లాంకీ నాయకత్వం వహించాడు. ఈ ధోరణులన్నీ 1871 పారిస్ కమ్యూన్లో చురుగ్గా పాల్గొన్నాయి. అయితే వీటిలో చాలా భాగం క్షీణించిపోయాయి లేదా కమ్యూన్ వైఫల్యానికి కారణాల గురించి మార్క్స్ అద్భుత ప్రతిభతో చేసిన విశ్లేషణను అంగీకరించి మార్క్సిజం పక్షానికి చేరారు.

## *కొత్త తరహా పార్టీ*

మార్క్స్, ఎంగెల్స్‌ల కృషి ఫలితంగా ఆ శతాబ్దం ముగిసేసరికల్లా చాలా పెట్టుబడిదారీ దేశాలలో మార్క్సిస్టు భావజాలాన్ని ప్రాతిపదికగా అంగీకరించిన కార్మికవర్గ పార్టీలు ఏర్పడ్డాయి. అయితే పారిస్ కమ్యూన్ తదుపరి వచ్చిన సాపేక్షికంగా శాంతియుతమైన కాలంలో వృద్ధి చెందిన యీ పార్టీలలో, ప్రత్యేకించి రెండవ ఇంటర్నేషనల్ లోపల అవకాశవాదుల ప్రాబల్యం పెరిగిన కాలంలో, వివిధ తప్పుడు ధోరణులు పెంపొందాయి. ఆ పార్టీలు మౌలికంగా పార్లమెంటరీ పోరాటం దిశగానే దృష్టి నిలిపాయి. స్టాలిన్ వర్ణించినట్లుగా అవి, "కార్మికవర్గ విప్లవ పోరాటానికి పనికి వచ్చేవి కావు, అధికారం చేపట్టేందుకోసం కార్మికవర్గాన్ని నడిపించే మిలిటెంటు కార్మికవర్గ పార్టీలు కావు. అవి పార్లమెంటరీ ఎన్నికలకూ, పార్లమెంటరీ పోరాటాలకూ అనువైన ఎన్నికల యంత్రాలు . . . . . పార్టీ ఆనాడు నిజానికి పార్లమెంటరీ గ్రూపుకు తోకగానూ (appendage), అనుబంధ సంస్థగానూ వుండేది. . . . . అలాంటి పరిస్థితులలో, అలాంటి పార్టీ నేతృత్వంలో కార్మికవర్గాన్ని విప్లవానికి సన్నద్ధం చేయడమన్న ప్రశ్నే తలెత్తజాలదు."[162]

అయితే, సామ్రాజ్యవాదం ఆవిర్భావంతోనూ, దానితోపాటే వచ్చిన తీవ్ర విప్లవ పోరాటాలతోనూ పరిస్థితులు అతి తీవ్రంగా మారిపోయాయి,

నిరంకుశత్వం (బ్యూరాక్రసీ)గా కనిపించి, మొత్తంగాకేంద్రీకరణపట్లా మొత్తంగా నాయకత్వంపట్లా మొత్తంగా ఖచ్చితమైన క్రమశిక్షణపట్లా వ్యతిరేకతను పెంపొందించవచ్చు. నిరంకుశత్వానికి(బ్యూరాక్రసీ) వ్యతిరేక ధృవం అరాచకత్వమే.

సంస్థలోని లాంఛన ప్రాయమైన ప్రజాస్వామ్యం నిరంకుశ ధోరణులను గాని అరాచకపు ధోరణులను గాని తొలగించజాలదు. ఎందుకంటే, సరిగ్గా ఆ లాంఛన ప్రాయమైన ప్రజాస్వామ్యమే ఆ ధోరణులు పెరిగిన సారవంతమైన నేల. అందువల్ల, సంస్థలో కేంద్రీకరణను అంటే, బలమైన నాయకత్వాన్ని తయారుచేయడమనే లక్ష్యాన్ని లాంఛన ప్రాయమైన ప్రజాస్వామ్యం పునాదిపై ఆధారపడి సాధించ బూనుకుంటే అది జయప్రదం కానేరదు. పార్టీలో నాయకత్వ సంస్థలకూ సభ్యులకూ మధ్యా, పార్టీకీ పార్టీ వెలుపల వుండే శ్రామికవర్గ ప్రజారాశులకూ మధ్యా సజీవమైన అనుబంధాలను (అసోసియేషన్స్) పరస్పర సంబంధాలను పెంపొందించడమూ చక్కగా కొనసాగించడమూ అనేవి ఆ లక్ష్య సాధనకు అవసరమయ్యే ముందు షరతులు.”[167]

ఈ విధంగా మూడవ ఇంటర్నేషనల్ లాంఛన ప్రాయమైన ప్రజాస్వామ్యానికి గాక, కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని సక్రమంగా అమలు చేయడానికి ప్రాతిపదికగా నిజమైన ప్రజాస్వామ్యానికి గొప్ప ప్రాధాన్యతను యిచ్చింది. అయితే ఆచరణలో పలు కమ్యూనిస్టు పార్టీలలో తరచుగా తీవ్రమైన పెడధోరణులు వుండేవి.

సి.పి.సి.లోని అలాంటి పెడధోరణులకు వ్యతిరేకంగా పోరాడే క్రమంలో మావో, కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని గతితార్కికంగా వివరించాడు. అది, నిర్మాణ సూత్రాలకు సంబంధించిన మార్క్సిస్టు సిద్ధాంతానికి గణనీయమైన చేర్పు. 1962లో చేసిన ఒక సంభాషణలో మావో యిలా అన్నాడు:

“1957లో నేను యిలా అన్నాను: ‘మనకు ధ్యేయంలో ఐక్యత-వ్యక్తికి మనస్థిమితం యీ రెండు వుండే, జవజీవాలతో తొణికిసలాడుతూ శక్తివంతంగా వుండే రాజకీయ వాతావరణాన్ని మనం సృష్టించాలి.’ మనం పార్టీ లోపల, వెలుపల కూడా యిటువంటి రాజకీయ వాతావరణాన్ని సృష్టించాలి. ఈ రాజకీయ వాతావరణం లేకపోతే, ప్రజల ఉత్సాహాన్ని జాగృతం చేయడం అసాధ్యమవుతుంది. ప్రజాస్వామ్యం లేకపోతే మనకు యిబ్బందులనధిగమించడం సాధ్యంకాదు. అయితే కేంద్రీకృతం (సెంట్రలిజం) లేకపోతే, అలా చేయడం మరీ అసాధ్యమవుతుందన్నదీ నిజమే. అయితే, ప్రజాస్వామ్యం లేకపోతే, కేంద్రీకృతమూ వుండదు.

“ప్రజాస్వామ్యం లేకుండా, సరైన కేంద్రీకృతమూ వుండజాలదు, ఏమంటే ప్రజలకు భిన్న భిన్న అభిప్రాయాలు వుండి, వారికి అవగాహనా ఐక్యత లేనపుడు, కేంద్రీకృతాన్ని నెలకొల్పజాలం. కేంద్రీకృతం చేయడం అంటే ఏమిటి? మొదటిది,సరైన భావాల కేంద్రీకరణ తప్పనిసరిగా వుండాలి. సరైన భావాల కేంద్రీకరణ ప్రాతిపదికమీద, అవగాహన, విధానం, పథకం, కమాండు, కార్యాచరణలకు సమబమధించిన ఐక్యతను సాధించడం జరుగుతుంది. ఇది కేంద్రీకృతం ద్వారా వచ్చిన ఐక్యత. అయితే, తత్సంబంధమైన వారందరికి, అప్పటికి



“ 3) పార్టీ కార్మికవర్గపు అత్యున్నత రూపంలోని వర్గ నిర్మాణంగా [వుంటుంది.] . . . . . అలా అని ట్రేడ్ యూనియన్లు, సహకార సంస్థలు వగైరా పార్టీయేతర నిర్మాణాలు అధికారికంగా పార్టీ నాయకత్వానికి లోబడి వుండాలని అర్థం కాదు. ఈ నిర్మాణాలకు చెందిన పార్టీ సభ్యులు - వాటిలో వారు నిస్సందేహంగా పలుకుబడి కలిగివుంటారు - యీ పార్టీయేతర సంస్థలు వాటి పనికి సంబంధించి పార్టీకి సాధ్యమైనంత సన్నిహితం కావడం కోసమూ, అవి స్వచ్ఛందంగా పార్టీ రాజకీయ నాయకత్వాన్ని అంగీకరించేట్లు చేయడం కోసమూ ఒప్పించడం కోసం వాటిని తాము చేయగలిగినదంతా చేయాలని మాత్రమే దీని అర్థం.”

“ 4) పార్టీ, కార్మికవర్గ నియంతృత్వ సాధనంగా [వుంటుంది.] . . . . . . కార్మికవర్గానికి పార్టీ, నియంతృత్వాన్ని సాధించడం కోసం మాత్రమే అవసరంకాదు; నియంతృత్వాన్ని నెరపడంకోసమూ, సోషలిజం యొక్క సంపూర్ణ విజయంకోసమై దానిని సంఘటిత పరచి విస్తరింపచేయడం కోసమూ కూడా పార్టీ మరింత ఎక్కువగా అవసరం. . . . . . అయితే వర్గాలు అదృశ్యమై కార్మికవర్గ నియంతృత్వం అంతరించిపోయినప్పుడు పార్టీ కూడా అంతరించిపోతుందని దీని అర్థం.”

“ 5) పార్టీ, [కార్మికవర్గపు] అభీష్టానికి సంబంధించిన ఐక్యతకూ (unity of will), ముఠాల (ఫాక్షన్ల) అస్థిత్వంతో పొసగని ఐక్యతకూ నిలయంగా” [వుంటుంది].

“ 6) అవకాశవాద శక్తులను ఏరివేయడం ద్వారా పార్టీ తనను తాను ప్రక్షాళనం చేసుకోవడం ద్వారానే బలపడుతుంది.”[163]

అలాంటి కొత్తరకం పార్టీ వృత్తి విప్లవకారులనే దృఢమైన పునాది (core)పై ఆధారపడాలని లెనిన్ నొక్కి చెప్పాడు. అయన యిలా అన్నాడు:

“నేనీ విషయాలను నొక్కి చెబుతాను: (1) నాయకత్వ కొనసాగింపు గలిగిన నాయకుల నిలకడైన నిర్మాణం లేనిదే ఏ విప్లవోద్యమమైనాగానీ మనజాలదు; (2) యాదృచ్ఛికంగా ప్రజాబాహుళ్యం ఎంత విస్తృతంగా పోరాటంలోకి వచ్చి ఉద్యమానికి ప్రాతిపదికగా రూపొందుతుందో అందులో పాల్గొంటుందో, అంత ఎక్కువగా అలాంటి నిర్మాణం అవసరమౌతుంది, ఆ నిర్మాణం అంత ఎక్కువ దృఢమైనదిగా వుండాల్సి వుంటుంది. . . . . . (2) ఆ నిర్మాణం ప్రధానంగా, వృత్తి రీత్యా విప్లవ కార్యకలాపాలలో నిమగ్నులైన వారితో కూడినదిగానే వుండాలి; (4) నిరంకుశాధికార రాజ్యంలో అలాంటి నిర్మాణపు సభ్యత్వాన్ని మనం ఎంతగా రాజకీయ పోలీసులతో తలపడడమనే కళలో శిక్షణను పొంది వృత్తి విప్లవకారులకే పరిమితం చేస్తే, ఆ నిర్మాణాన్ని పసిగట్టడం అంతగా కష్టతరమౌతుంది; (5) ఉద్యమంలో చేరగలిగినటువంటి, అందులో చురుగ్గా పనిచేయగలిగినటువంటి కార్మికవర్గం తదితర సామాజిక వర్గాలకు చెందిన వారు ఎక్కువ సంఖ్యలో [ఆ నిర్మాణంలో] వుండాలి.”[164]

పైన స్టాలిన్ వివరించిన యీ కొత్త రకం పార్టీ అనే భావనను లెనిన్ అభివృద్ధి పరచాడు. దానిని ఆయన రెండవ ఇంటర్నేషనల్ అవకాశవాదానికి వ్యతిరేకంగానూ,

బెర్న్‌స్టన్, ప్రూమర్ జాయర్స్, మాక్ డొనాల్డ్ తదితర సోషల్ డెమోక్రసీ, లేబర్ ఉద్యమాల నాయకమ్మన్యులు ముందుకు తెచ్చిన శాంతియుత పరిణామ సిద్ధాంతాలకు వ్యతిరేకంగానూ పోరాడే క్రమంలో అభివృద్ధి పరచాడు. సోషల్ డెమోక్రసీ, లేబర్ ఉద్యమాల నాయకమ్మన్యులు చట్టబద్ధమైన పార్టీల ఏర్పాటును మాత్రమే ప్రబోధించారు; దోపిడీ పాలకవర్గాలను కూలదోసి రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి తగినటువంటి, రహస్యమైనటువంటి విప్లవకర మిలిటెంటు పార్టీల ఏర్పాటు అవసరాన్ని వ్యతిరేకించారు.

లెనిన్ 'ఎక్కడి నుండి ప్రారంభించాలి?' (1901), 'ఏం చేయాలి?' (1902) అనే రచనలలో పార్టీని నిర్మించడానికి వివరమైన పథకాన్ని రూపొందించాడు. కార్మికవర్గాన్ని బూర్జువావర్గానికి తోకగా చేయాలని యత్నించిన ఆర్థికవాదుల అవకాశవాద తత్వశాస్త్రపు మూలాలను వెల్లడి చేసాడు.

ఆర్థికవాదులు సాగించిన చర్చ తరువాత మెన్షివిజమనే కొత్త అవకాశవాద ధోరణి తలెత్తింది. 1903 రెండవ పార్టీ కాంగ్రెస్ నాటినుండి లెనిన్ ఎప్పటికప్పుడు దానికి వ్యతిరేకంగా తీవ్ర పోరాటం సాగించాడు. పార్టీ నిబంధనలను రూపొందించడంపైన ఆ కాంగ్రెస్‌లో ఒక ముఖ్యమైన పోరాటం జరిగింది. మార్తోవ్, ఆగ్జెల్‌రాడ్, ట్రాట్స్కీ తదితరులు వదులైన, అసంఘటితమైన పార్టీకి అనుకూలురు. పార్టీ కార్యక్రమాన్ని ఆమోదించి, ద్రవ్యపరమైన చెల్లింపులను అన్నింటినీ చేసేటటువంటి వారెవరికైనాగానీ, వారు ఏదైనా ఒక పార్టీ యూనిట్లో సభ్యులు కావడానికి అంగీకరించకపోయినప్పటికీ అంటే, నిబంధనావళికి కట్టుబడి పార్టీ అప్పగించిన బాధ్యతలను నెరవేర్చడానికి అంగీకరించకపోయినప్పటికీ వారికి పార్టీ సభ్యత్వం యివ్వాలని వారు వాదించారు. లెనిన్, 1904లో రచించిన 'ఒక అడుగు ముందుకి రెండు అడుగులు వెనక్కి' అనే సుప్రసిద్ధ గ్రంథంలో మెన్షివిక్కుల పార్టీ నిర్మాణ సూత్రాలను క్షుణ్ణంగా విమర్శించాడు, విప్లవకర కార్మికవర్గ పార్టీ నిర్మాణానికి సైద్ధాంతిక ప్రాతిపదికను వేసాడు. ఆ రచనలో వివరించిన నిర్మాణ సూత్రాలే తరువాతి కాలంలో బోల్షివిక్ పార్టీకి, కొత్త రకం పార్టీలకు నిర్మాణపరమైన ప్రాతిపదిక అయ్యాయి.

## *కేంద్రీకృత ప్రజాస్వామ్యం*

కమ్యూనిస్టు పార్టీ నిర్మాణపు వ్యవస్థ (organisational structure) కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలపైనే నిర్మితమౌతుంది. ఈ అవగాహన యొక్క సైద్ధాంతిక ప్రాతిపదికను లెనిన్ యిలా వివరించాడు:

"క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యత అనే విషయంపైనా కార్మికవర్గ పార్టీలో యీ భావనను ఎలా అర్థం చేసుకోవాలనే విషయంపైనా సిద్ధాంతపరమైన మన అభిప్రాయాలను మనం యిప్పటికే అనేకసార్లు వివరించాం. దానిని మనం కార్యాచరణలోని ఐక్యత, చర్చించడానికీ విమర్శించడానికీ స్వేచ్ఛ అనే వాటిమధ్య ఐక్యతగా నిర్వచించాం. పురోగామివర్గపు ప్రజాస్వామిక పార్టీకి అలాంటి క్రమశిక్షణ మాత్రమే సముచితమైనది. కార్మికవర్గపు బలం దాని నిర్మాణంలోనే వుంది. ప్రజాబాహుళ్యం సంఘటితం కానట్లయితే కార్మికవర్గమంటే ఏమీ కాదు. సంఘటితమైనట్లయితే - అది సర్వస్వమూను. నిర్మాణం





అంటే కార్యాచరణలో ఐక్యత, ఆచరణాత్మక కార్యకలాపాలలో ఐక్యత. . . . . అందువలన కార్మికవర్గం దానికి చర్చించడానికి విమర్శించడానికి స్వేచ్ఛ లేనటువంటి కార్యాచరణలోని ఐక్యతను గుర్తించదు."[165]

అందువలనే లెనిన్, 1920లో మూడవ ఇంటర్నేషనల్‌లో ప్రవేశానికి షరతులను రూపొందించేటప్పుడు, "కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌కు చెందిన పార్టీలు కేంద్రీకృత ప్రజాస్వామికాన్ని ప్రాతిపదికగా చేసుకోవాలి"[166] అనే నిబంధనను చేర్చాడు.

మూడవ ఇంటర్నేషనల్ 1921లో తన మూడవ కాంగ్రెస్ యొక్క కమ్యూనిస్టు పార్టీ నిర్మాణము, నిర్మాణ స్వభావము అనే థీసిసులో కేంద్రీకృత ప్రజాస్వామికాన్ని దిగువ విధంగా వివరించింది: "కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో కేంద్రీకృత ప్రజాస్వామికం, కేంద్రీకృతమూ కార్మిక వర్గ ప్రజాస్వామికమూ రెండింటి యొక్క నిజమైన సమ్మిశ్రణంగా (సింథసిస్‌గా), సంలీనంగా (ఫ్యూజన్) వుండాలి. మొత్తంగా పార్టీ నిర్మాణం సాగించే నిరంతర వుమ్మడి కార్యాచరణ, నిరంతర వుమ్మడి పోరాటాల ప్రాతిపదికపైన మాత్రమే యీ సంలీనాన్ని సాధించడం వీలవుతుంది. కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో కేంద్రీకరణ అంటే, కేవలం లాంఛనమైన యాంత్రికమైన కేంద్రీకరణ అని కాదు, కమ్యూనిస్టుకార్యకలాపాల కేంద్రీకరణ అని అర్థం. అంటే, యుద్ధానికి సిద్ధంగా వుంటూ అదే సమయంలో పరిస్థితుల కనుగుణంగా తనను తాను మలచుకోగల సామర్థ్యాన్ని(అడాప్టబిలిటీ) కూడా కలిగిన బలమైన నాయకత్వం ఏర్పడటం అని అర్థం. . . .

బూర్జువా వర్గపు రాజ్యాంగయంత్రంలో నిరంకుశత్వానికీ (బ్యూరాక్రసీ)'ప్రజలకు' మధ్య ఎటువంటి ద్వంద్వ స్వభావంగల విభజన (డ్యూయలిజం) వుంటుందో సరిగ్గా అటువంటి స్వభావమే గలిగిన సర్వవ్యాప్తమైన ద్వంద్వ విభజనే, విప్లవకరం కాని పాత శ్రామికోద్యమంలో పెంపొందింది. బూర్జువా వాతావరణానికి చెందిన యీ దుష్ప్రభావం మూలంగా నెరవేర్చవలసిన పనులలో (ఫంక్షన్స్) ఒక విభజన పెంపొందింది. ఉమ్మడి ప్రయత్నానికీ కృషికీ చెందిన సజీవమైన అనుబంధం స్థానంలో నిస్సారమూ లాంఛన ప్రాయమూ అయిన ప్రజాస్వామికం చోటుచేసుకుంది. మొత్తం సంస్థలో చురుకైన కార్యకర్తలూ స్తబ్దంగా వుండే (పాసివ్) జనమూ అనే చీలిక వచ్చింది. ఈ ద్వంద్వ స్వభావం వైపు లాంఛనప్రాయ స్వభావం వైపు మొగ్గుచూపే ధోరణి, విప్లవకర కార్మికోద్యమానికి సైతం అనివార్యంగా ఒక మేరకు, ఈ బూర్జువా వాతావరణం నుండి సంక్రమిస్తుంది.

. . . . క్రమబద్ధమైన అవిరళమైన రాజకీయ నిర్మాణ కృషి ద్వారానూ, నిరంతరాయంగా సంస్కరించుకుని మెరుగుపరుచుకోవడం ద్వారానూ కమ్యూనిస్టు పార్టీ మౌలికంగానే యీ విభజనను అధిగమించాలి. . . .

కేంద్రీకరణ కేవలం కాగితం మీద మాత్రమే వుంటే సరిపోదు. అది వాస్తవంగా అమలు జరగాలి. ఈ అధికారమనేదితమ వుమ్మడి కార్యకలాపాలనూ పోరాటాన్నీ నిర్వహించే మౌలికమైన సమర్థవంతమైన సాధనం, అని జనం అందరూ అనుకున్నప్పుడు మాత్రమే దీనిని సాధించడం వీలవుతుంది. అలాకాక పోతే, జనానికి యిది , పార్టీ లోపలి

దానితోనే సంతృప్తి పడతారు. వెంటనే దానిని నిర్దిష్టమైన మార్గదర్శకత్వంతో అనుసరించవలసిన ప్రాముఖ్యతను గుర్తించరు, లేదా సరిగా చేయరు. అందుచేత వారి పిలుపు పెదవులపైన, కాగితంపైన, లేక సమావేశ స్థలంలోన మిగిలిపోతుంది. వారి నాయకత్వం పెత్తందారీగా తయారవుతుంది. . . . .యీ తప్పులను మనం సరిదిద్దాలి. మన అధ్యయనంలోను, పనిని తనిఖీ చేయటంలోను, కేడర్ల చరిత్రను పరీక్షించటంలోను, భవిష్యత్తులో మన పని మొత్తంలోను నాయకత్వాన్ని ప్రజాబాహుళ్యంతో జోడించే పద్ధతిని, సామాన్యత్వాన్ని నిర్దిష్టత్వంతో జోడించే పద్ధతిని వుపయోగించటం నేర్చుకోవాలి.''

''నాయకత్వానికి సరైన భావాలు ఏర్పడటానికి ప్రజల నుండి భావాలను తీసుకుని వాటిని సమీక్షించాలి. తర్వాత ప్రజలవద్దకు తీసుకెళ్ళి వాటిని వారు తమవిగా భావించి స్వీకరించే వరకు పట్టుదలతో వివరిస్తూ ప్రచారం చేయాలి. వాటిని ఆచరించాలి. ఇదే నాయకత్వానికి ప్రాథమిక పద్ధతి.''[170]

ఇదీ, మావో ప్రజాపంథా యొక్క క్లుప్త సారాంశం.

## రెండు పంథాల మధ్య పోరాటం

ఇది పార్టీకి సంబంధించిన మరొక అంశం. దీనికి సంబంధించిన మార్క్సిస్టు అవగాహననూ, సిద్ధాంతాన్నీ మావో గొప్పగా అభివృద్ధి పరచాడు.

ఈ అంశానికి సంబంధించిన మావో అవగాహన, సారాంశంలో లెనినిస్టు యొక్క పార్టీలోని అభీష్టానికి సంబంధించిన ఐక్యత అన్న అవగాహన నుండి రూపొందినది. ఆ లెనినిస్టు అవగాహనను స్టాలిన్ యీ కింది విధంగా వివరించాడు:

''. . . . . .పార్టీలో అభీష్టానికి సంబంధించిన ఐక్యత లేకుండానే, పార్టీ సభ్యులందరిమధ్య కార్యాచరణకు సంబంధించి పరిపూర్ణమైన ఐక్యత లేకుండానే, పార్టీలో ఉక్కు క్రమశిక్షణ ఊహింపశక్యం కానిది. అలా అని అది పార్టీలోపల అభిప్రాయాలకు సంబంధించిన సంఘర్షణను నిషేధిస్తుందని అర్థం కాదు. . . . . అయితే అభిప్రాయాలకు సంబంధించిన సంఘర్షణ ముగిసిన (closed) తరువాత, విమర్శ పూర్తయిన తరువాత, ఒక నిర్ణయాన్ని తీసుకున్న తరువాత యిక పార్టీ సభ్యులందరి మధ్య అభీష్టానికి సంబంధించిన ఐక్యత, కార్యాచరణకు సంబంధించిన ఐక్యత ఆవశ్యకమైన షరతులు అవుతాయి. అవే లేకుంటే పార్టీ ఐక్యతగానీ లేదా పార్టీలోని ఉక్కు క్రమశిక్షణగానీ ఊహింపశక్యం కాదు. . . . . .

''ముఠాల అస్థిత్వం పార్టీ ఐక్యతతోగానీ లేక ఉక్కు క్రమశిక్షణతోగానీ పొసగేది కాదని దీనినిబట్టి విదితమౌతుంది.''[172]

కార్మికవర్గ పార్టీలో ముఠాల అస్థిత్వం పొసగేదికాదని మావో పూర్తిగా అంగీకరించాడు. అయితే ఆయన ఆ సమస్యను మరోవిధంగా వివరించాడు. 1937లో మావో యిలా రాసాడు:

''వర్గాలు వున్నంతకాలమూ,కమ్యూనిస్టు పార్టీలో సరైన భావాలకూ, తప్పుడు భావాలకూ





సమస్యల గురించి స్పష్టత లేకపోతే, వారి అభిప్రాయాలు యింకా అవ్యక్తంగానే వుండిపోతే, లేదా వారి కోపం బయటకు వ్యక్తం కాకపోయి వుంటే, మీరు కేంద్రీకృతం ద్వారా ఐక్యతను ఎలా సాధించగలరు? ప్రజాస్వామ్యం లేకుండా, అనుభవాలను నిర్దిష్టంగా సమీక్షించుకోవడం సాధ్యంకాదు. ప్రజాస్వామ్యం లేకపోతే, ప్రజల నుండి వచ్చే అభిప్రాయాలు లేకపోతే, సరైన పంథాలను, సూత్రాలను, విధానాలను, లేదా పద్ధతులను రూపొందించడం అసాధ్యమవుతుంది. పంథాలు, సూత్రాలు, విధానాలు, పద్ధతులకు సంబంధించినంత వరకు, మన నాయకత్వ సంస్థలు కేవలం ఒక ప్రాసెసింగ్ కర్మాగారం పాత్రను మాత్రమే నిర్వహిస్తాయి. . . . ..

''మన కేంద్రీకృతం, ప్రజాస్వామ్యం పునాదిపై నిర్మితమైనది. శ్రామికవర్గ కేంద్రీకృతం, విశాల ప్రజాస్వామిక పునాది గల కేంద్రీకృతం. అన్ని స్థాయిలలోని పార్టీ కమిటీలు, కేంద్రీకృత నాయకత్వాన్ని అమలు చేసే సంస్థలుగా పనిచేస్తాయి. కానీ, పార్టీ కమిటీ నాయకత్వం అంటే సమిష్టి నాయకత్వం అనే కానీ, కేవలం ప్రథమ కార్యదర్శి ఒక్కడే తీసుకునే ఏకపక్ష నిర్ణయం అని కాదు. పార్టీ కమిటీ లోపల, ఒక్క కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని మట్టుకే ఆచరించాలి. ప్రథమ కార్యదర్శి, యితర కార్యదర్శులు, కమిటీ సభ్యుల మధ్య సంబంధం, మైనారిటి మెజారిటీకి లోబడి వుండే సంబంధం. ఒక ఉదాహరణగా కేంద్రకమిటీలోని, స్టాండింగ్ కమిటీని గానీ, పొలిటికల్ బ్యూరోను గానీ తీసుకోండి. తరుచుగా ఏం జరుగుతుందంటే, నేను ఏదైనా విషయాన్ని ప్రస్తావించినపుడు, యితరులు దానితో ఏకీభవించకపోతే, అది సరియైనదా లేక తప్పుడిదా అన్నదానితో నిమిత్తం లేకుండానే, నేను తప్పనిసరిగా వారి అభిప్రాయాలకు తలవొగ్గాలి, ఏమంటే, మెజారిటీ వారిదే కాబట్టి.''[168]

ఈ విధంగా మావో, ప్రజాస్వామ్యం, కేంద్రీకృతాల మధ్య గతితార్కిక సంబంధంలో 'ముందు ప్రజాస్వామ్యం, తరువాత కేంద్రీకృతం' అనేది సరైన పద్ధతని తెలియజేసాడు. పార్టీ లోపలా బయటా కూడా కేంద్రీకృత ప్రజాస్వామికానికి వున్న కీలకమైన ప్రాముఖ్యతను తెలియజేసాడు. కార్మికవర్గ నియంతృత్వాన్ని సంఘటితం చేసుకోవడానికీ, అందువలన సోషలిజాన్ని నెలకొల్పి, పెట్టుబడిదారీ పునరుద్ధరణను నివారించడానికి సరియైన కేంద్రీకృత ప్రజాస్వామికం ఎలా ఆవశ్యకమో ఆయన వెల్లడి చేసాడు.

## ప్రజాపంథా

పార్టీ ప్రజాబాహుళ్యంతో సన్నిహిత సంబంధాలను కలిగి వుండాల్సిన పరమ ఆవశ్యకతను మార్క్సిజం ఎప్పుడూ నొక్కి చెబుతుంది. మార్క్స్, ఎంగెల్స్‌లు దీనిని నొక్కి చెప్పారు, లెనినిస్టు పార్టీ ముఖ్య లక్షణాలలో అది ఒకటి. అందువలన 'సి.పి.ఎస్.యు.(బి) చరిత్ర' ప్రజాబాహుళ్యంతో సన్నిహిత సంబంధాలను కలిగి వుండాల్సిన అవసరానికి సంబంధించిన చారిత్రక గుణపాఠాన్ని తీస్తూ యిలా నిర్ధారించింది:

''చివరిగా, మన పార్టీ చరిత్ర యిలా బోధిస్తుంది: ప్రజా బాహుళ్యంతో పార్టీకి విస్తృతంగా సంబంధాలు లేనట్లయితే, ఆ సంబంధాలనది నిరంతరమూ బలవత్తరం

చేసుకోనట్లయితే, ప్రజాబాహుళ్యపు వాణిని వినడం ఎలాగో దానికి తెలియక పోయినట్లయితే, ప్రజాబాహుళ్యపు తక్షణ అవసరాలను అర్థం చేసుకోవడం ఎలాగో తెలియక పోయినట్లయితే, ప్రజాబాహుళ్యానికి బోధించడంతోపాటూ అది ప్రజాబాహుళ్యం నుండి నేర్చుకోవడానికి సంసిద్ధం కాకపోయినట్లయితే, ఆ కార్మికవర్గ పార్టీ లక్షలాదిమందితో కూడిన కార్మికవర్గానికీ, శ్రామికప్రజలందరికీ నాయకత్వం వహించగలిగిన నిజమైన ప్రజాపార్టీ కాజాలదు.

"లెనిన్ చెప్పినట్లూ పార్టీ, 'విశాల పీడిత ప్రజాబాహుళ్యంతో- ప్రధానంగా కార్మికవర్గంతోనే అయినా కార్మికవర్గేతర పీడిత ప్రజాబాహుళ్యంతో సైతమూ- అనుబంధమేర్పరచుకోవడమూ, సన్నిహిత సంబంధాలలో వుండడమూ, కనీసం కొంతవరకైనా గానీ వారితో మమేకం కావడమూ' (లెనిన్, సెలెక్టెడ్ వర్క్స్, ఇంగ్లీషు ఎడిషన్, సంపుటి 2, పేజీ. 574) చేయగలిగినట్లయితే అజేయమైనది అవుతుంది.

"ఒక పార్టీగనుక, పార్టీ అనే యిరుకు గూటికే పరిమితమై పోయినట్లయితే, ప్రజాబాహుళ్యం నుండి వేరుపడి పోయినట్లయితే, తనకు బ్యూరాక్రసీ అనే తుప్పు పట్టడాన్ని అనుమతించినట్లయితే అది నశించి పోతుంది.

"కామ్రేడ్ స్టాలిన్ యిలా అన్నాడు, 'బోల్షివిక్కులు విశాల ప్రజారాశులతో అనుబంధాన్ని కలిగి వున్నంతకాలమూ వారు అజేయులుగా వుంటారు.' 'దీనిని మనం ఒక నియమంగానే భావించాలి.' 'తద్విరుద్ధంగా బోల్షివిక్కులు ప్రజాబాహుళ్యంతో వేరుపడిపోయి, వారితో తమకున్న అనుబంధాన్ని కోల్పోయిన వెనువెంటనే, వారికి బ్యూరాక్రాటిక్ తుప్పు వారికి పట్టిపోయిన వెనువెంటనే వారు తమ బలాన్నంతటినీ కోల్పోయి గుండు సున్న అవుతారు. . . . .

" 'బోల్షివిక్కులు మనకు గ్రీకు పౌరాణిక నాయకుడైన ఆంటియస్‌ను గుర్తుకు తెస్తున్నారని నాకు అనిపిస్తుంది. ఆంటియస్ వలెనే వారు తమను కని, పాలిచ్చి పెంచిన తల్లితో, ప్రజాబాహుళ్యంతో అనుబంధాన్ని కలిగి వున్నందువల్లనే బలంగా వున్నారు. వారు తమ తల్లితో, ప్రజలతో యీ అనుబంధాన్ని కలిగి వున్నంతకాలమూ అజేయులుగా నిలిచి పోవడానికి పూర్తిగా అవకాశముంది.

" 'బోల్షివిక్కు నాయకత్వం అజేయమైనది కావడంలోని కిటుకు యిదే' (జె.స్టాలిన్, డిఫెక్ట్స్ ఆఫ్ ద పార్టీ వర్క్)."[169]

మావో యీ మౌలిక దృక్కోణం నుండి ప్రారంభించి, ప్రజాపంథా అనే భావనను గుణాత్మకంగా నూతనమైన స్థాయికి అభివృద్ధిపరచాడు. తాత్విక స్థాయిలో ఆయన, ప్రజాపంథా ఎలా మార్క్సిస్టు జ్ఞానసిద్ధాంతంలోని ఒక ముఖ్యమైన అంశమో వెల్లడి చేసాడు. ఇక రాజకీయ, నిర్మాణ స్థాయిలలో ఎలా అది సరైన రాజకీయ పంథాయో, పార్టీ అంతర్గత సంబంధాలలో ఎలా అది ముఖ్యమైన నిర్మాణ పంథాయో వెల్లడి చేసాడు.

"మన పార్టీ కార్యాచరణ అంతటిలోను "ప్రజలనుండి ప్రజలవద్దకు" అనే సూత్రంపై ఆధారపడి మాత్రమే సరైన నాయకత్వం అభివృద్ధి చెందుతుంది. దీని అర్థం: (విడి విడిగా క్రమం లేకుండా) ప్రజలలో వుండే భావాలను తీసుకోవాలి. వాటిని సమీక్షించాలి. (అధ్యయనం





ద్వారా వాటిని సమన్వయయపరచి క్రమమైన భావాలుగా మలచాలి). తిరిగి ప్రజలవద్దకు తీసుకువెళ్ళాలి. ప్రజలు వాటిని తమవిగా భావించి స్వీకరించే వరకు వాటి కోసం నిలబడి కార్యాచరణకు వుపక్రమించేట్లు చేసేంత వరకు ఆ భావాలను ప్రజలలో ప్రచారం చేస్తూ వివరించాలి. ఈ భావాలు సరైనవో కావో ఆచరణలో పరీక్షించాలి. తర్వాత మరలా ప్రజలనుండి భావాలను గ్రహించి సమీక్షించి, తిరిగి ప్రజల వద్దకు తీసుకెళ్ళి వారు ఆ భావాలను హృదయపూర్వకంగా ఆమోదించేట్లు చేయాలి. ఈ విధంగా మరలా మరలా ఎడతెరిపి లేకుండా చేయటం వలన ప్రతిసారీ భావాలు మరింత సరైనవిగా, మరింత శక్తివంతంగా, మరింత సంపన్నంగా తయారవుతాయి. ఇదే మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతం."[170]

1945 నాటి సి.పి.సి. తన 'మన పార్టీ చరిత్రలోని కొన్ని సమస్యలపై తీర్మానం'లో యిలా వివరించింది:

"కామ్రేడ్ మావో సే-టుంగ్ చెప్పినట్లూ 'ప్రజల నుండి ప్రజల వద్దకు' అనేదే సరియైన పంథా. పంథా నిజంగానే ప్రజల నుండి వచ్చినదై వుండడానికి, ప్రత్యేకించి అది నిజంగానే ప్రజలను చేరేదిగా వుండడానికి హామీ వుండాలంటే, పార్టీకీ పార్టీకి వెలుపల వుండే ప్రజాబాహుళ్యానికీ (వర్గానికీ ప్రజాబాహుళ్యానికీ) మధ్య సన్నిహిత సంబంధాలు వుండడంతోపాటూ, పార్టీ నాయకత్వ సంస్థలకూ పార్టీలోని ప్రజాబాహుళ్యానికీ (కాడర్లకూ శ్రేణులకూ) మధ్య కూడా సన్నిహిత సంబంధాలు వుండాలి; మరో విధంగా చెప్పాలంటే సరైన నిర్మాణ పంథా వుండాలి. అందువలనే పార్టీ చరిత్రలోని ప్రతి దశ(పీరియడ్)లోనూ కామ్రేడ్ మావో సే-టుంగ్ ప్రజాబాహుళ్యపు ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే రాజకీయ పంథాను రూపొందించాడు, అలాగే ఆ రాజకీయ పంథాకు దోహదపడేటటువంటి, పార్టీలోపలా వెలుపలా ప్రజాబాహుళ్యంతో సంబంధాలను కొనసాగించేటటువంటి నిర్మాణ పంథాను రూపొందించాడు."[171]

"ఒక ఆర్గనైజేషన్లోగానీ, పోరాటంలోగానీ నాయకత్వ గ్రూపుకు ప్రజాబాహుళ్యానికి మధ్య సరైన సంబంధముండాలనే సూత్రీకరణ, 'ప్రజల నుండి ప్రజల వద్దకు' అనే పద్ధతి ద్వారానే నాయకత్వానికి సరైన భావాలు ఏర్పడతాయనే సూత్రీకరణ, నాయకత్వం యొక్క భావాలు ఆచరణలోకి తీసుకెళ్ళినపుడు సార్వత్రిక పిలుపును నిర్దిష్ట మార్గదర్శకత్వంతో జోడించాలనే సూత్రీకరణలను; యీ సమస్యలపైన మన కేడర్లకు గల తప్పు అభిప్రాయాలను సరిదిద్దేందుకు యిప్పటి దిద్దుబాటు ఉద్యమ సందర్భంలో ప్రతిచోట ప్రచారం చేయాలి. నాయకత్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికై చురుకైన కార్యకర్తలను సమీకరించాల్సిన ప్రాముఖ్యతను, ఈ నాయకత్వ కేంద్రాన్ని ప్రజాబాహుళ్యంతో అతి సన్నిహితంగా జోడించాల్సిన ప్రాముఖ్యతను చాలమంది కామ్రేడ్లు గుర్తించరు, లేదా సరిగా చేయరు. అందుచేత వారి నాయకత్వం పెత్తందారీగా తయారై ప్రజాబాహుళ్యానికి దూరమవుతుంది. ప్రజాపోరాటాల అనుభవాలను క్రోడీకరించుకోవలసిన [సమ్మింగ్ అప్] ప్రాముఖ్యతను చాలమంది కామ్రేడ్లు గుర్తించరు, లేదా సరిగా చేయరు. పైగా తాము తెలివైన వారమని విర్రవీగుతూ స్వీయ మానసిక ధోరణిని ప్రదర్శిస్తారు. తద్వారా వారి భావాలు ఒట్టివై ఆచరణకు పనికిరానివి అవుతాయి. చాలమంది కామ్రేడ్లు ఒక లక్ష్యాన్ని నెరవేర్చటానికై సార్వత్రిక పిలుపునిచ్చి

# పదిహేనవ అధ్యాయం

# జాతుల సమస్య

### *తొలినాటి జాతీయ ఉద్యమాల పట్ల మార్క్సిస్టు అవగాహన*

తొలి జాతీయ ఉద్యమాలు పశ్చిమ యూరప్‌లో తలెత్తాయి. బూర్జువావర్గం పాత అస్థిరమైన రాచరికాలకు వ్యతిరేకంగా పోరాడే క్రమంలో ఆధునిక స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసింది. చాలా సందర్భాలలో అవి ఒకే జాతి రాజ్యాలు: అంటే ప్రతి దేశంలోనూ ఒకే భాషను మాట్లాడే ఒకే జాతి నివసించేది. లెనిన్ యీ ఉద్యమాల భౌతిక ప్రాతిపదికను యిలా వివరించాడు:

"ఫ్యూడలిజంపై పెట్టుబడిదారీ విధానం అంతిమ విజయాన్ని సాధించిన కాలం, ప్రపంచవ్యాప్తంగా జాతీయ ఉద్యమాలతో ముడిపడి వుండింది. సరుకుల ఉత్పత్తి పరిపూర్ణమైన విజయానికి గానూ బూర్జువావర్గం దేశీయ మార్కెట్‌ను చేజిక్కించుకోవడమూ, భాష అభివృద్ధికీ సాహిత్యంలో అది సుసంఘటితం కావడానికీ వున్న అడ్డంకులన్నీ తొలగిపోగా ఒకే భాషను మాట్లాడే ప్రజలతో కూడిన ఐక్య రాజకీయ సరిహద్దులను కలిగి వుండడమూ తప్పనిసరి. ఇదీ జాతీయ ఉద్యమాల ఆర్థిక పునాది. మానవుల మధ్య సంబంధ బాంధవ్యాలకు భాష అత్యంత ప్రధానమైన సాధనం. ఆధునిక పెట్టుబడిదారీ విధానంతో వచ్చే నిజంగానే స్వేచ్ఛాయుతమైన, విస్తృతమైన వాణిజ్య టర్నోవరుకు భాషాపరమైన ఐక్యత, అడ్డంకులులేని అభివృద్ధి అనేవి అత్యంత ప్రధానమైన షరతులు. విడివిడిగా వుండే వర్గాలన్నీ స్వేచ్ఛాయుతంగా విశాలమైన జనాభాగా ఏర్పడడానికి కూడా యివి ముఖ్యమైన షరతులు. చివరిగా, మార్కెట్‌కూ ప్రతి ఒక్క యజమానికీ చిన్న యజమానికీ మధ్యా, అమ్మకందారుకూ కొనుగోలుదారుకూ మధ్యా సన్నిహిత సంబంధానికి అవి షరతులు.

ఆధునిక పెట్టుబడిదారీ విధానం యొక్క యీ అవసరాలు *జాతీయ రాజ్యాల* క్రింద అత్యుత్తమంగా నెరవేరుతాయి. అందువలన *జాతీయరాజ్యాల* ఏర్పాటు ప్రతి జాతీయ ఉద్యమం యొక్క ధోరణిగా వుంటుంది."[178]

మొత్తం పశ్చిమ యూరప్‌లో స్వాతంత్ర్య పోరాటానికి దారితీసేటంతటి పెద్ద సంఖ్యలో జాతీయ మైనారిటీ వున్నది, ఒక్క బ్రిటీషు దీవులలోనే. ఇంగ్లీషువారు ఐర్లాండుపై సాధించిన విజయాన్ని సంఘటితం చేసుకోవడంలో విఫలమయ్యారు. పద్దెనిమిదవ శతాబ్దంలో ఐరిష్ జాతీయోద్యమం తలెత్తింది. మార్క్స్, ఎంగెల్స్‌లు ఆ కాలంలో, తూర్పు యూరప్‌లో యింకా జాతీయ ఉద్యమాలు తలెత్తనటువంటి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు వెల్లువెత్తడం యింకా వాస్తవం కానటువంటి కాలంలో జీవించారు. అందువలన వారు





మధ్య వైరుధ్యాలు, పార్టీ లోపల వర్గ వైరుధ్యాల తాలూకు ప్రతిబింబాలే. మొదట్లో కొన్ని సమస్యల విషయంలో, అటువంటి వైరుధ్యాలు వైషమ్యాలుగా వ్యక్తమవక పోవచ్చు. కానీ వర్గ పోరాటం అభివృద్ధి చెందే కొద్దీ అవి పెరిగి, వైషమ్యాలుగా అవవచ్చు. లెనిన్, స్టాలిన్‌ల సరైన ఆలోచనా ధోరణికీ ట్రాట్స్కీ, బుఖారిన్ వగైరాల తప్పుడు ఆలోచనా ధోరణికీ మధ్య వైరుధ్యాలు, మొదట్లో వైషమ్య రూపంలో వ్యక్తమవలేదనీ, కానీ అటు తర్వాత అవి వైషమ్యాలుగా అభివృద్ధి చెందాయనీ, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ చరిత్ర మనకు తెలియచెప్తోంది. చైనా కమ్యూనిస్టు పార్టీలో కూడా అలాంటి సందర్భాలు వున్నాయి. మన పార్టీ కామ్రేడ్లు అనేకుల సరైన ఆలోచనా ధోరణికీ, చెన్.-టుషి చాంగ్‌కువో-టావో, తదితరుల తప్పుడు ఆలోచనా ధోరణులకూ మధ్య వైరుధ్యం, మొదట్లో వైషమ్య రూపంలో వ్యక్తమవలేదు. కానీ, అటు తర్వాత అవి వైషమ్యాలుగా అభివృద్ధి చెందాయి. ప్రస్తుతం మన పార్టీలో సరైన, తప్పుడు ఆలోచనా ధోరణులకు మధ్య వైరుధ్యం వైషమ్య రూపంలో వ్యక్తమవడం లేదు. తప్పులు చేసిన కామ్రేడ్స్ వాటిని సరిదిద్దుకోగలిగితే, అది వైషమ్యంగా పరిణమించదు. అందుచేత పార్టీ తప్పనిసరిగా ఒకవైపున తప్పుడు ఆలోచనా ధోరణికి వ్యతిరేకంగా తీవ్ర పోరాటాన్ని సల్పాలి, మరోవైపున, తప్పులు చేసిన కామ్రేడ్స్‌కు కనువిప్పు కల్గడానికి ఎంతైనా అవకాశం యివ్వాలి. పరిస్థితి యిలా వుండగా, మితిమీరిన పోరాటం అనుచితమన్నది స్పష్టమే. కానీ, తప్పులు చేసిన వారు వాటిని కొనసాగిస్తూ, వాటిని తీవ్రతరం చేస్తే, యీ వైరుధ్యం వైషమ్యంగా మారే అవకాశం వుంది."

"విరుద్ధాంశాల ఘర్షణ తాలూకు రూపాల్లో, వైషమ్యం ఒక రూపమే కానీ, దాని ఏకైక రూపం కాదు. వైషమ్య సూత్రీకరణను సర్వత్రా గుడ్డిగా అన్వయించరాదు."[173]

ఈ విధంగా, కమ్యూనిస్టు పార్టీ లోపలి తప్పుడు అభిప్రాయాలను గతితార్కిక భౌతికవాదంపై ఆధారపడి సమాజంలో వున్న అన్య వర్గాల ప్రతిఫలనంగా చూడడమనేది మావో వైఖరి. అందువలన సమాజంలో వర్గపోరాటం సాగినంతకాలమూ, అది పార్టీలోపలి భావజాలపరమైన పోరాటంలో ప్రతిఫలిస్తూ వుంటుంది. ఈ వైరుధ్యాల పట్ల ఆయన చేపట్టిన వైఖరి కూడా భిన్నమైనదే. తొలుత అవి, 'తీవ్ర పోరాటం' ద్వారా సరిదిద్దడం కోసం మనం ప్రయత్నించాల్సిన వైషమ్యరహిత వైరుధ్యాలుగా వుంటాయని ఆయన భావించాడు. మనం దిద్దుబాటు జరగడానికి తగినంత అవకాశాన్ని యివ్వాలి, తప్పులు చేసేవారు వాటిని 'కొనసాగిస్తే' లేదా 'తీవ్రతరం చేస్తే' అప్పుడిక ఆ వైరుధ్యం వైషమ్యపూరితమైనదిగా మారిపోవడం సంభవమే.

ఇది, స్టాలిన్ తీసుకున్న దిగువ వైఖరికి దిద్దుబాటు: "అవకాశవాద శక్తులను సైద్ధాంతిక పోరాటం ద్వారా పార్టీలోపలే 'ఓడించడం' అనే సిద్ధాంతం, ఒకే పార్టీ పరిధిలోనే యీ శక్తులను 'జయించగలం' అనే సిద్ధాంతం, పార్టీని పక్షవాతానికి గురిచేసి శాశ్వతంగా దుర్బలపరచే ఒక ప్రమాదకరమైన కుళ్ళు సిద్ధాంతం, . . . . . మన పార్టీ ప్రధానంగా, సకాలంలో తనలోని అవకాశవాద కాలుష్యాన్ని ప్రక్షాళనం గావించుకోగలిగినందువలననే, తన శ్రేణులలోని లిక్విడేటర్లనూ మెన్షివిక్కులనూ వదుల్చుకోగలిగినందువలననే పార్టీలో అంతర్గత ఐక్యతనూ, పార్టీ శ్రేణులలో సాటిలేని పొందికనూ (cohesion) సాధించడంలో

సఫలమైంది."[174] ఈ వైఖరి, వైషమ్యరహితమైన వైరుధ్యానికి సంభావ్యతనే నిరాకరించి, అవకాశవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని మొట్టమొదటినుండీ వైషమ్యపూరితమైన వైరుధ్యంగానే వ్యవహరించింది.

అదే చారిత్రక అనుభవం నుండి గుణపాఠాలను తీసి మావో, పార్టీ అంతర్గత పోరాట పద్ధతులను దిగువ విధంగా వివరించాడు. 1962 వర్కింగ్ కాన్ఫరెన్స్‌లోని సంభాషణలో ఆయన యిలా పేర్కొన్నాడు: "పార్టీలోని నాయకత్వ స్థానాల్లోని సభ్యులందరూ పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పెంపొందింపజేయాలి; జనాన్ని మాట్లాడనివ్వాలి. దానికి పరిమితులేమిటి? క్రమశిక్షణను తప్పక పాటించాలి, మైనారిటీ మెజారిటీకీ, మొత్తం సభ్యత్వం కేంద్రకమిటీకీ లోబడి వుండాలి అనేది ఒక పరిమితి. రహస్యంగా ఎలాంటి ముఠాను కట్టరాదు అనేది మరొక పరిమితి. బహిరంగ ప్రత్యర్థులంటే మనం భయపడం, రహస్య ప్రత్యర్థులంటే మాత్రమే మనం భయపడతాం. అలాంటివాళ్ళు బహిరంగంగా ముఖంమీద మాట్లాడరు, వారు అబద్ధాలు మాత్రమే మాట్లాడతారు, వంచనకు పాల్పడతారు. వాళ్ళు తమ అసలు ఉద్దేశాన్ని వ్యక్తం చేయరు. ఒక వ్యక్తి పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించకుండా, రహస్యముఠా కార్యకలాపాలలో పాల్గొనకుండా వుండినంతకాలమూ అతడిని మాట్లాడనివ్వాలి, తప్పు మాట్లాడినా అతడిని శిక్షించరాదు. తప్పు మాట్లాడిన వారిని విమర్శించాల్సిందే. అయితే వారిని సరయిన వివేచనతో ఒప్పించాలి. అయినప్పటికీ వారు ఒప్పుకోకపోతే ఏం చేయాలి? మెజారిటీ తీసుకున్న తీర్మానాలకు, నిర్ణయాలకు వాళ్ళు కట్టుబడి వుండినంతవరకూ మైనారిటీ తన అభిప్రాయాలను రిజర్వు చేసుకోవచ్చు."[175]

అందువలననే, యీ అవగాహనకు అనుగుణంగానే సాంస్కృతిక విప్లవ కాలంలో , 1966 అక్టోబర్‌లో మావో, లీ షావ్-చీ, డెంగ్ సియావో-పింగ్ వంటి ప్రధాన పెట్టుబడిదారీ మార్గీయులు సైతం తమను తాము సరిదిద్దుకోవడాన్ని అనుమతించాలని సూచించాడు. ఆయన యిలా అన్నాడు, "లీ, డెంగ్‌లు బహిరంగంగానే పనిచేసారు, రహస్యంగా కాదు, వారు పెంగ్ చెన్ లాంటి వాళ్ళు కారు. గతంలో చెన్ టు-షి, చాంగ్ కువో-టావో, వాంగ్ మింగ్, లో లుంగ్-చాంగ్, లి వి-సాన్- అందరూ బహిరంగంగానే పనిచేసారు; అదేమంత తీవ్రమైన విషయమేమీ కాదు. . . . . . అయితే రహస్యంగా పనిచేసే వాళ్ళ ముగింపు మంచిగా వుండదు. తప్పుడు పంథాను అనుసరించే వారిని సంస్కరించాలి. అయితే చెన్, వాగ్, లీ లు సంస్కరింపబడలేదు.

"ఎలాంటి ముఠాలు లేదా ఫాక్షన్లనయినాగానీ ఖచ్చితంగా నిషేధించాల్సిందే. ముఖ్యమైన విషయమేమంటే, వారు సంస్కరణకు గురికావాలి, వారి భావాలు అనుగుణమైనవి కావాలి, వాళ్ళు మనతో ఐక్యం కావాలి. అప్పుడిక విషయాలు సజావుగానే వుంటాయి. లీ, టెంగ్‌లు విప్లవం చేయడాన్నీ, వారు తమను తాము సంస్కరించుకోవడాన్నీ మనం అనుమతించాలి. . . . . లీ షావ్-చీని మనం క్రమశిక్షణా రహితంగా ఖండించరాదు. వాళ్ళు తప్పులు చేసివుంటే, వాళ్ళు మారగలుగుతారు, వాళ్ళు మారలేరా? వాళ్ళను కూడదీసుకుని పనిలో ధైర్యంగా ప్రవేశింపనియ్యాలి."[176]

ఈ విధంగా మావో అవగాహన, సమాజంలో వర్గసంఘర్షణ వుండినంతకాలమూ



పార్టీలో వర్గపోరాటం, అంటే రెండు పంథాల మధ్య పోరాటం వుంటుందనే స్పష్టమైన ప్రాతిపదికపైన ఆధారపడినది. అందువలన, యీ పోరాటం కేంద్రీకృత ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణంగా బహిరంగంగా జరగవలసినదే. ఇది స్టాలిన్ అవగాహనకు భిన్నమైనది. పైన పేర్కొన్న సంభాషణలో మావో ఆ విషయమై యిలా వ్యాఖ్యానించాడు, "1936లో స్టాలిన్ వర్గపోరాటం అంతరించి పోవడం గురించి మాట్లాడాడు. కానీ 1939లో ఆయన మరొకసారి విప్లవ ప్రతీఘాతుకుల ఏరివేత చేపట్టాడు. అది కూడా వర్గపోరాటం కాదా?[177] అందువలన మావో, రెండు పంథాల మధ్య పోరాటం గురించిన తన అవగాహన ద్వారా, దానిని అమలు చేయడం ద్వారా పార్టీ అంతర్గత పోరాటంలో వర్గాలు, వర్గపోరాటం అనే విషయం పట్ల సరైన గతితార్కిక వైఖరిని రూపొందించడానికి ప్రయత్నించాడు.

## జాతీయ విముక్తి పోరాటం

జాతుల సమస్యపైన లెనినిస్టు అవగాహన ప్రకారం, వలసలు అర్ధవలసలలో జాతీయతావాదాన్ని సృష్టించేది సామ్రాజ్యవాదమనేది సుస్పష్టం."వలస, అర్ధవలస దేశాలలో పెట్టుబడిదారీ విధానం వృద్ధి చెందుతున్న శకం వుండదు, అంటే వృద్ధి చెందుతున్న స్థానిక బూర్జువావర్గం ప్రాబల్యం వహించే శకం వుండదు. విదేశీ గుత్తాధిపతులూ, వారిపై ఆధారపడిన బడా బూర్జువావర్గమూ, అంటే దళారీ స్వభావం కలిగిన బూర్జువావర్గమూ ఆధిపత్యం వహిస్తాయి.

"ఈ పరిస్థితులలో జాతి అనేది ప్రధానంగా, వృద్ధి చెందుతున్న బూర్జువావర్గం భూస్వామ్య బంధనాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించడం యొక్క పలితంగా వుండదు. అది ముఖ్యంగా, పీడితవర్గాలు ప్రధానంగా శ్రామిక ప్రజాబాహుళ్యం సాగించే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం యొక్క ఫలితంగా వుంటుంది. ఈ పోరాటంలో విజయం సాధించడానికిగానూ ఆ పోరాటంపైన కార్మికవర్గ ఆధిపత్యాన్ని నెలకొల్పడం చారిత్రకంగా ఆవశ్యకం.

"అందువలన వలసలలోని జాతీయతావాదం, జాతీయ విముక్తి 'పరిణత పెట్టుబడిదారీ విధానం' ఏర్పడడానికి గాక, సోషలిజానికి దారితీస్తాయి. కావున అది, పాత బూర్జువా ప్రజాస్వామిక విప్లవంలో భాగంకాదు. అది నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగం. దాని అంతస్సారం వ్యవసాయక విప్లవం."[187]

లెనిన్ తదనంతరకాలంలో యీ జాతీయ విముక్తి పోరాటాలూ, కొత్తతరహా ప్రజాస్వామిక విప్లవాలూ ప్రధాన ధోరణిగా మారాయి. ఈ ధోరణిపై దృష్టిని సారిస్తూ మావో యిలా అన్నాడు, "ఒక బలహీనమైన జాతి బలమైన జాతిని ఓడించగలదు, ఒక చిన్న జాతి పెద్ద జాతిని ఓడించగలదు. పోరాటానికి దిగడానికి సాహసించినట్లయితేనే, ఆయుధాలు పట్టడానికి సాహసించినట్లయితేనే, తమ దేశ భవితవ్యాన్ని తమ చేతులలోకి తీసుకునేట్లయితేనే ఒక చిన్న దేశంలోని ప్రజలు ఒక పెద్ద దేశపు పీడనను తప్పక ఓడించగలుగుతారు. ఇది ఒక చారిత్రక నియమం."[188]

అర్ధవలసలలో ఏర్పడిన బహుజాతుల రాజ్యాలలోపలి జాతులలో జాతీయ విముక్తి పోరాటాలు వూపిరి పోసుకోవడం, వెల్లువెత్తడం అనేది యీ ధోరణికి సంబంధించిన మరొక అంశం. "లెనిన్ తరువాత, ప్రత్యేకించి రెండవ ప్రపంచ యుద్ధకాలం నుండి, వలస అర్ధవలస దేశాలలో రెండు ముఖ్యమైన పరిణామాలు సంభవించాయి. ఒకటి, జాతీయ విముక్తి వర్తమానానికి సంబంధించిన విషయంగా మారింది. రెండు, చాలా వలస దేశాలు స్వతంత్ర ప్రజాస్వామిక దేశాలుగా కావడానికి బదులుగా, రాజకీయంగా స్వతంత్ర రాజ్యాల ముసుగులో ఆర్థికంగానూ, ఫైనాన్స్‌పరంగానూ, సైనికంగానూ పూర్తిగా సామ్రాజ్యవాదులపై ఆధారపడి వుండే రాజ్యాలుగా మారాయి. జాతీయ ఉద్యమం నేటి విషయంగా మారిందని మనం అంటున్నామంటే దానర్థం, వెనుకబడిన, పలు జాతులతో కూడిన, వలస అర్ధవలస దేశాలలో జాతి ఏర్పడడం జరిగిందని అర్థం. ఈ వలసలు



113

జాతుల సమస్యపై మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అభివృద్ధి చేయడం కోసమని ఎక్కువ శ్రద్ధపెట్టలేదు. అయితే మార్క్స్, ఐరిష్ ప్రజల జాతీయ పోరాటానికి మద్దతునివ్వవలసిందిగానూ, వారిపైని జాతీయ అణచివేతను వ్యతిరేకించవలసిందిగానూ ఇంగ్లీషు కార్మికవర్గానికి పిలుపునిచ్చాడు. ఆవిధంగా ఆయన ఐరిష్ సమస్యకు సంబంధించి మౌలిక వైఖరిని రూపొందించాడు. ఐర్లాండు విముక్తి ఇంగ్లీషు కార్మికవర్గ విజయానికి షరతన్న వైఖరిని మార్క్స్, ఎంగెల్స్‌లు చేపట్టారు. మార్క్స్, తాను రూపొందించిన మొదటి ఇంటర్నేషనల్ తీర్మానం ఒకదానిలో యిలా అన్నాడు, "ఇతర ప్రజలను దాస్యానికి గురిచేసే ప్రజ తన సంకెళ్ళను తానే తయారు చేసుకుంటుంది."[179]

తూర్పు యూరప్‌లో పెట్టుబడిదారీ విధానం వ్యాప్తి చెందడంతోనూ, ఆస్ట్రో-హంగేరియన్, రష్యా సామ్రాజ్యాలు బలహీనపడడంతోనూ జాతీయ ఉద్యమాలలోని తదుపరి దశలు (ఫేజెస్) వచ్చాయి. ఈకాలంలోనే, 1913లో స్టాలిన్ జాతుల సమస్యపైన మొట్టమొదటిసారిగా క్రమపద్ధతిలో మార్క్సిస్టు విశ్లేషణ చేసాడు. ఆయన జాతిని "ఒకేభాష, ఒకే భూభాగం, ఒకే ఆర్థిక జీవితం, జాతీయ సంస్కృతి యొక్క నిర్దిష్ట లక్షణాల ద్వారా వ్యక్తమయ్యే ఒకే మానసిక సంవిధానం అనే నాలుగు ప్రధాన లక్షణాలను కలిగి చారిత్రకంగా వికసించిన స్థిరమైన ప్రజా సముదాయం"[180]గా నిర్వచించాడు. ఆయన జాతిని "కేవలం ఒక చారిత్రక భావనగా (కేటగిరీ) గాక, నిర్దిష్ట చారిత్రక శకానికి, పెట్టుబడిదారీ విధానం వృద్ధి చెందుతుండిన శకానికి సంబంధించిన చారిత్రక భావన"[181]గా చూసాడు. ఆనాడు పెట్టుబడిదారీ సంబంధాలు వృద్ధి చెందుతుండిన తూర్పు యూరప్‌లోని బహుజాతుల రాజ్యాల పైన స్టాలిన్ తన విశ్లేషణను కేంద్రీకరించాడు. అయితే మార్క్సిజం అప్పటికింకా సామ్రాజ్యవాదాన్ని పూర్తిగా విశ్లేషించనందువలన, ఆయన విశ్లేషణ వలస, అర్ధవలస దేశాలలోని జాతుల సమస్యను తగినంతగా వివరించలేక పోయింది. స్టాలిన్ నిర్వచనం ప్రకారం వలసలు జాతులుగా లెక్కలోకి రావు. వలసలు, అర్ధవలసలకు వాటి పరాధీన స్థితివలన సమగ్రమైన ఆర్థిక వ్యవస్థ అనేది లేకుండింది. 'పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందుతుండిన' అన్న భావన ఆ సమాజాలకు కూడా సమానంగానే వర్తిస్తుంది.

## జాతుల వలసల సమస్యపై లెనినిస్టు అనుసంధానం

స్టాలిన్ వ్యాసం ప్రచురించబడిన రెండేళ్ళ తరువాత మాత్రమే వలసలు, అర్ధవలసలకు వర్తించే సిద్ధాంతాన్ని అభివృద్ధి చేయడం మొదలైంది. లెనిన్ దానిని ప్రారంభించాడు. సామ్రాజ్యవాదానికి సంబంధించిన సిద్ధాంతం అభివృద్ధితో అది సంభవించింది. స్టాలిన్ యిలా చెప్పాడు:

"లెనినిజం యీ గొప్ప అసంబద్ధతను బట్టబయలు చేసింది, తెల్లవారికీ నల్లవారికీ మధ్యనా, ఆసియన్లకూ యూరోపియన్లకూ మధ్యనా, 'నాగరికులకూ' సామ్రాజ్యవాదపు 'అనాగరిక' బానిసలకూ మధ్యనా వున్న గోడను కూలదోసింది. ఆ విధంగా అది జాతుల సమస్యను వలసల సమస్యతో అనుసంధానించింది. అందువలన ఒక ప్రత్యేకమైనటువంటి, రాజ్య అంతర్గతమైనటువంటి సమస్యగా వుండిన జాతుల సమస్య ఒక సాధారణమైనటువంటి,

అంతర్జాతీయ సమస్యగానూ, పరాధీన దేశాలలోని వలసలలోని పీడిత ప్రజలు సామ్రాజ్యవాద పీడననుండి విముక్తి చెందడానికి సంబంధించిన ప్రపంచ సమస్యగానూ మారిపోయింది."[182]

భిన్న దేశాలలోని విభిన్న పరిస్థితులలో జాతుల స్వయం నిర్ణయాధికారానికి సంబంధించిన పరిస్థితినీ, కార్మికవర్గ కర్తవ్యాలనూ లెనిన్ వివరించాడు. ఆయన ప్రపంచంలోని దేశాలను "మూడు ప్రధాన రకాలు"గా విభజించాడు:

"ఒకటి, పశ్చిమ యూరప్‌లోని అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలు, అమెరికా సంయుక్త రాష్ట్రాలు. ఈ దేశాలలో బూర్జువా, ప్రగతిశీల జాతీయ ఉద్యమాలు చాలాకాలం క్రితమే ముగిసిపోయాయి. ఈ 'గొప్ప' జాతులలో ప్రతి ఒక్కటీ వలసలలోనూ, తన సొంత దేశంలోనూ యితర జాతులను అణచివేస్తున్నాయి. ఈ పాలక జాతులలోని కార్మికవర్గ కర్తవ్యాలు, ఐర్లండుకు సంబంధించి పందొమ్మిదవ శతాబ్దపు ఇంగ్లండు కార్మికవర్గ కర్తవ్యాలలాగానే వుంటాయి.

"రెండు, తూర్పు యూరప్: ఆస్ట్రియా, బాల్కన్ దేశాలు ప్రత్యేకించి రష్యా. ఇక్కడ బూర్జువా ప్రజాస్వామిక జాతీయ ఉద్యమాలు అభివృద్ధి చెందిందీ జాతీయ పోరాటాలు తీవ్రతరమైందీ ఇరవయ్యో శతాబ్దంలోనే. ఈ దేశాలలోని కార్మికవర్గం జాతుల స్వయం నిర్ణయాధికార హక్కు కోసమై ఉద్యమించకపోయినట్లయితే, దాని కర్తవ్యాలు - ఆ దేశాలలోని బూర్జువా ప్రజాస్వామిక సంస్కరణల పరిపూర్తికి సంబంధంచినవి, యితర దేశాలలోని సోషలిస్టు విప్లవానికి సహాయమందించడానికి సంబంధించినవి - పరిపూర్తి కావు. పీడక జాతులలోని కార్మికుల వర్గపోరాటాన్ని పీడిత జాతులలోని కార్మికుల వర్గపోరాటంతో విలీనం చేయడమనేదే, యీ విషయానికి సంబంధించిన అత్యంత కష్టభరితమైన, అదే సమయంలో అత్యంత ముఖ్యమైన కర్తవ్యం.

"మూడు, చైనా, పర్షియా, టర్కీ వంటి అర్ధవలస దేశాలు, అన్ని వలస దేశాలు. వీటి మొత్తం జనాభా వంద కోట్లు. ఈ దేశాలలో బూర్జువా ప్రజాతంత్ర ఉద్యమాలు యిప్పుడిప్పుడే ప్రారంభమైతున్నాయి లేదా పూర్తికావడానికి చాలా దూరంలో వున్నాయి. సోషలిస్టులు, వలసలకు నష్టపరిహారం లేకుండా బేషరతుగా, తక్షణమే విముక్తిని డిమాండు చేయాలి - రాజకీయ రూపంలో యీ డిమాండు స్వయం నిర్ణయాధికార హక్కును గుర్తించడంకంటే ఏమాత్రం తక్కువదీకాదు, ఎక్కువదీకాదు. అంతేకాదు, ఆ దేశాలలో జాతీయ విముక్తికోసం సాగే బూర్జువా ప్రజాస్వామిక ఉద్యమంలోని ఎక్కువ విప్లవకర శక్తులకు సోషలిస్టులు దృఢసంకల్పంతో కూడిన మద్దతునివ్వాలి, తమను అణచివేస్తున్న సామ్రాజ్యవాద దేశాలకు వ్యతిరేకంగా వారు జరిపే తిరుగుబాటుకు- అవసరమైతే వారి విప్లవ యుద్ధానికి -సహాయాన్నందించాలి."[183]

ఈ విధంగా జాతులకు స్వయం నిర్ణయాధికార హక్కును నిర్ద్వంద్వంగా కోరడమూ, జాతీయ విముక్తి పోరాటానికి పూర్తి మద్దతును యివ్వడమూ అనేదే విప్లవకారుల వైఖరి అని యీ థీసిసు క్రోడీకరించింది. కార్మికవర్గం అంతర్జాతీయతావాదనీ, జాతులు విలీనం కావడాన్ని అది వాంఛిస్తుందనీ అన్న విమర్శను దృష్టిలో వుంచుకుని లెనిన్ పై విప్లవకర





వైఖరి యొక్క భౌతిక ప్రాతిపదికనూ, కార్మికవర్గ దృక్పథాన్నీ యిలా వివరించాడు:

"జాతుల సమస్యకు సంబంధించి అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారీ విధానానికి తెలిసిన చారిత్రక ధోరణులు రెండు. మొదటిది: జాతీయ జీవనం జాగృతం కావడం, జాతీయ ఉద్యమాలు, జాతి పీడన అంతటికీ వ్యతిరేకంగా పోరాటం, జాతిరాజ్యాల ఏర్పాటు. రెండవది: సకల రూపాలలోనూ అంతర్జాతీయ పరస్పర సంబంధబాంధవ్యాలు అభివృద్ధిచెంది త్వరత్వరగా పెంపొందడం, జాతుల మధ్య అడ్డుగోడలు కూలిపోవడం, పెట్టుబడి, సాధారణ ఆర్థిక జీవితం, రాజకీయాలు, విజ్ఞానశాస్త్రం, వగైరాలలో అంతర్జాతీయ ఐక్యత ఏర్పడడం.

"ఈ రెండు ధోరణులూ పెట్టుబడిదారీ విధానపు సార్వత్రిక నియమం. వీటిలో మొదటిది పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి మొదట్లో ప్రాబల్యం వహిస్తుంది. ఇక రెండవది పరిణతి చెందిన పెట్టుబడిదారీ విధానపు, అంటే సోషలిజంగా పరివర్తన చెందే దిశగా సాగుతున్న పెట్టుబడిదారీ విధానపు లక్షణం. మార్క్సిస్టుల జాతీయ కార్యక్రమం యీ రెండు ధోరణులను పరిగణనలోకి తీసుకుని, ఒకటి, జాతుల మధ్య భాషల మధ్య సమానత్వాన్నీ యీ అంశానికి సంబంధించి ఎలాంటి విశేష హక్కులూ అనుమతించిజాలకుండడాన్నీ (జాతుల స్వయం నిర్ణయాధికార హక్కును కూడా. . . .) ప్రబోధిస్తుంది; రెండు, అంతర్జాతీయతా సూత్రాన్నీ, కార్మికవర్గానికి బూర్జువా జాతీయవాదం - అది ఎంత చక్కని రూపంలోదైనాగానీ - సోకడానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని సాగించడాన్నీ ప్రబోధిస్తుంది."[184]

లెనిన్ యిలా పేర్కొన్నాడు, "సోషలిజం లక్ష్యం, మానవజాతి చిన్నరాజ్యాలుగా విభజితమై వుండడాన్నీ, జాతీయమైన ఏకాకితనాన్నీ రద్దు చేయడం మాత్రమే కాదు; జాతులను ఒకదానికొకటి సన్నిహితంగా తీసుకురావడం మాత్రమేకాదు, వాటిని విలీనం చేయడం కూడాను."[185] అయితే యీ జాతుల విలీనాన్ని సాధించడం జాతులను బలవంతంగా విలీనం చేయడం ద్వారా జరిగేది కాదు; అవి పూర్తి స్వాతంత్ర్యాన్ని పొంది స్వచ్ఛందమైన యూనియన్‌గా విలీనం కావడం ద్వారా మాత్రమే అది సాధించబడగలుగుతుంది. అందువలన "ఏ విధంగా అయితే మానవాళి, పీడితవర్గపు నియంతృత్వమనే పరివర్తనాదశ (పీరియడ్) గుండా సాగడం ద్వారానే వర్గాల రద్దును సాధించగలుగుతుందో, అలాగే మానవాళి, పీడిత జాతులన్నీ సంపూర్ణంగా విముక్తిచెందేటటువంటి, అంటే విడిపోవడానికి వాటికి స్వాతంత్ర్యం వుండేటటువంటి, పరివర్తనా దశ గుండా సాగడం ద్వారా మాత్రమే జాతుల అనివార్యమైన విలీనాన్ని సాధించగలుగుతుంది."[185]

ఇది కార్మికవర్గ రాజ్యానికి మరింత ఎక్కువగా వర్తిస్తుంది. అందువల్లనే లెనిన్, 1917 అక్టోబర్‌లో పార్టీ కార్యక్రమాన్ని సవరించేటప్పుడు యిలా నొక్కి చెప్పాడు, "మనకు కావలసింది స్వేచ్ఛాయుతమైన ఏకీకరణ; అందువల్లనే మనం విడిపోయే హక్కును గుర్తించి తీరాలి. విడిపోవడానికి స్వేచ్ఛ లేకపోయినట్లయితే ఏకీకరణ స్వేచ్ఛాయుతమైనది కాజాలదు."[186]

18. మార్క్స్-ఎంగెల్స్, *సెలెక్టెడ్ వర్క్స్*, పేజీ. 429, (ఎంగెల్స్, స్పీచ్ ఎట్ ద గ్రేవ్ సైడ్ ఆఫ్ కారల్ మార్క్స్ నుండి).

19. ఫాస్టర్, *హిస్టరీ ఆఫ్ త్రీ ఇంటర్నేషనల్స్*, పేజీ. 191-92.

20. లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం*, పేజీ. 78.

21. అదే పుస్తకం.

22. *హిస్టరీ ఆఫ్ ద సి.పి.ఎస్.యు. (బి)*, పేజీ. 95.

23. ఫాస్టర్, *హిస్టరీ ఆఫ్ త్రీ ఇంటర్నేషనల్స్*, పేజీ. 223.

24. లెనిన్, *మెటీరియలిజం అండ్ ఎంపిరియో క్రిటిసిజం*, పేజీ. 9.

25. లెనిన్, *ఆన్ జస్ట్ అండ్ అన్‌జస్ట్ వార్స్*, పేజీ. 15, (టాస్క్స్ ఆఫ్ రివల్యూషనరీ సోషల్-డెమోక్రసీ ఇన్ ద యూరోపియన్ వారం).

26. లెనిన్, *సెలెక్టెడ్ వర్క్స్* (రెండు సంపుటాలుగా), సంపుటి.I, భాగం 2, పేజీ. 441, (ఇంపీరియలిజం, ద హైయస్ట్ స్టేజ్ ఆఫ్ కాపిటలిజం నుండి).

27. లెనిన్, *ద స్టేట్ అండ్ రివల్యూషన్*, పేజీ. 8.

28. హిస్టరీ ఆఫ్ సి.పి.ఎస్.యు.(బి), పేజీ. 232.

29. స్టాలిన్, *ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం*, పేజీ. 1, (లెనినిజం పునాదులు నుండి).

30. హిస్టరీ ఆఫ్ సి.పి.యస్.యు.(బి), పేజీ. 292.

31. అదే పుస్తకం, పేజీ. 310.

32. స్టాలిన్, *ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం*, పేజీ. 808, (ఆన్ ద డ్రాఫ్ట్ కాన్స్టిట్యూషన్ ఆఫ్ ద యు.ఎస్.ఎస్.ఆర్. నుండి).

33. స్టాలిన్, *సెలెక్టెడ్ వర్క్స్*, సంపుటి II, పేజీ. 33, (రిపోర్టు టు ద ఎయిత్ కాంగ్రెస్ ఆఫ్ ద సి.పి.యస్.యు.(బి) నుండి).

34. డిగ్రేస్ జేన్, సంపాదకత్వం. *ద కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ డాక్యుమెంట్స్*, సంపుటి III, పేజీ. 347.

35. సి.సి., సి.పి.ఐ.(యం.యల్) [పీపుల్స్‌వార్], *పొలిటికల్ రిజల్యూషన్*, మే 1984, పేజీ. 14-15.

36. డిగ్రేస్ జేన్, సంపాదకత్వం., *ద కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ డాక్యుమెంట్స్*, సంపుటి III, పేజీ. 347.

37. సి.సి., సి.పి.ఐ.(యం.యల్) [పీపుల్స్‌వార్], *పొలిటికల్ రిజల్యూషన్*, మే 1984, పేజీ. 20.

38. డిగ్రేస్ జేన్, సంపాదకత్వం. *ద కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ డాక్యుమెంట్స్*, సంపుటి III, పేజీ. 471.





అర్ధవలసలుగా మారినందువలన, కొత్తగా ఆవిర్భవించిన జాతులు పాలక బడా బూర్జువా జాతీయ దురహంకారుల ఆధిపత్యానికి గురికావడం మాత్రమేగాక, సామ్రాజ్యవాద దోపిడీ పీడనలకు కూడా గురౌతున్నాయి. అందువలన బహుళ జాతులతో కూడిన అర్ధవలస దేశంలోని కొత్తగా ఆవిర్భవించిన పీడిత జాతులు రెండు రకాల పీడనకింద నలిగి పోతున్నాయి. కావున, యీ దేశాలలో సామ్రాజ్యవాదం నుండి దేశాన్ని విముక్తం చేయడమన్న కర్తవ్యంతోపాటుగా, పీడిత జాతుల స్వయం నిర్ణయాధికారం కోసం పోరాడడమనేది కూడా ముందుకు వస్తుంది."[187]

ఈ దేశాలలోని కార్మికవర్గం మార్క్సిస్టు సూత్రాలకు అనుగుణంగా జాతుల సమస్యను ఎలాఅర్థం చేసుకుంటుంది, ఆ అవగాహనను అది ఎలా అమలు చేస్తుంది అనే అంశానికి, ఆ దేశాలలోని విప్లవ విజయానికి సంబంధించి మాత్రమేగాక, ప్రపంచ సోషలిస్టు విప్లవ పురోగతికి సంబంధించి కూడా కీలకమైన ప్రాముఖ్యత వున్నది.

# ముగింపు

## మార్క్సిజం–లెనినిజం–మావోయిజం ఒక పిడివాదం కాదు, ఆచరణకు మార్గదర్శి

“మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతాన్ని పిడివాద సూత్రాల సంకలనంగానూ, మత గ్రంథంగానూ, విశ్వాసానికి సంకేతంగానూ భావించరాదు; మార్క్సిస్టులు తమను తాము పండితులుగానూ, పిడివాదులుగానూ భావించుకోరాదు.

“మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతంపై పట్టు సంపాదించడమంటే, దాని సూత్రాలు నిర్ధారణలన్నింటినీ కంఠతా పట్టేసి, వాటిలోని ప్రతి అక్షరాన్నీ పట్టుకుని వేలాడడమని అర్థం కాదు. మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతంపై పట్టు సంపాదించాలంటే ముందుగా మనం దానిలోని అక్షరాలనూ (letter) దాని సారాంశాన్నీ వేరుగా చూడడాన్ని నేర్చుకోవాలి.

“మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతంపై పట్టు సంపాదించడమంటే, ఆ సిద్ధాంతపు సారాంశాన్ని జీర్ణించుకుని, కార్మికవర్గం యొక్క వర్గపోరాటపు భిన్న పరిస్థితులలో విప్లవోద్యమం ఎదుర్కొనే ఆచరణాత్మక సమస్యలను పరిష్కరించడానికి దానిని వుపయోగించడాన్ని నేర్చుకోవడమని అర్థం.

“మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతంపై పట్టు సంపాదించడమంటే ఆ సిద్ధాంతాన్ని, విప్లవోద్యమంలోని నూతన అనుభవాలతోనూ, నూతన ప్రతిపాదనలతోనూ నిర్ధారణలతోనూ సుసంపన్నం చేయడమని అర్థం; దానిని అభివృద్ధి చేయగలగడమనీ, నూతన చారిత్రక పరిస్థితిలో కాలంచెల్లిన ప్రతిపాదనల, నిర్ధారణల స్థానే నూతనమైనవాటిని - ఆ సిద్ధాంతపు సారాంశానికి అనుగుణంగా - తటపటాయించకుండా ప్రవేశపెట్టి పురోగమింపచేయడమనీ అర్థం.

“మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతం పిడివాదం కాదు ఆచరణకు మార్గదర్శి.”





# వివరణలు

## మొదటి భాగం : మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానపు చారిత్రకాభివృద్ధి


1. ఫాస్టర్ విలియం జెడ్., *హిస్టరీ ఆఫ్ ద త్రీ ఇంటర్నేషనల్స్,* పేజీ. 15, (సోవియట్ లిటరేచర్, 4, పేజీ. 151, మాస్కో, 1953లో జి.ఒబుష్కిన్ ఉల్లేఖన; హిస్టరీ ఆఫ్ సి.పి.ఎస్.యు. (బి), పేజీ. 355లో కూడా యిలాంటి సూత్రీకరణ వుంది).
2. స్టాలిన్, *ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం,* పేజీ. 3, (లెనినిజం పునాదులు నుండి).
3. *పీపుల్స్‌వార్,* జూలై-డిసెంబర్ 1993, పేజీ. 17.
4. ఎంగెల్స్, యాంటీ డూరింగ్, పేజీ. 34.
5. మార్క్స్-ఎంగెల్స్, *సెలెక్టెడ్ వర్క్స్,* పేజీ. 436 (ఎంగెల్స్, ఆన్ ద హిస్టరీ ఆఫ్ కమ్యూనిస్ట్ లీగ్ నుండి).
6. అదే పుస్తకం, పేజీ. 182, (మార్క్స్, ప్రిఫేస్ టు ద క్రిటిక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ).
7. ఎంగెల్స్, అదే పుస్తకం, పేజీ. 585, (ఫోర్‌వర్డ్ టు లుడ్విగ్ ఫ్యూయర్ బా నుండి).
8. అదే పుస్తకం.
9. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, *ఆన్ హిస్టారికల్ మెటీరియలిజం,* పేజీ. 13, (మార్క్స్, థీసిస్ ఆన్ ఫ్యూయర్ బా నుండి).
10. లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం,* పేజీ.11.
11. మార్క్స్, *ఎంగెల్స్, సెలెక్టెడ్ వర్క్స్,* పేజీ. 32-33 (ఎంగెల్స్, కమ్యూనిస్టు ప్రణాళిక 1890 జర్మన్ ప్రచురణకు ముందుమాట నుండి).
12. ఫాస్టర్ ఉల్లేఖన, *హిస్టరీ ఆఫ్ త్రీ ఇంటర్నేషనల్స్* లోని పేజీ. 45.
13. మార్క్స్, *వేజెస్, ప్రైస్ అండ్ ప్రాఫిట్,* పేజీ. 78.
14. లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం,* పేజీ.77, (హిస్టారికల్ డెస్టినీ ఆఫ్ ద డాక్ట్రిన్ ఆఫ్ కారల్ మార్క్స్ నుండి).
15. ఫాస్టర్, *హిస్టరీ ఆఫ్ త్రీ ఇంటర్నేషనల్స్, పేజీ.* 137-38.
16. లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం,* పేజీ. 77-78.
17. మార్క్స్-ఎంగెల్స్, *సెలెక్టెడ్ కరస్పాండెన్స్,* పేజీ. 337.

55. ఎంగెల్స్, యాంటీ డూరింగ్, పేజీ. 25.

56. లెనిన్, మార్క్స్, ఎంగెల్స్ మార్క్సిజం, పేజీ. 72.

57. ఎంగెల్స్, యాంటీ డూరింగ్, పేజీ. 29.

58. మార్క్స్, ఎంగెల్స్, సెలెక్టెడ్ వర్క్స్, పేజీ. 669 (వెయ్‌డిమేయర్ కు మార్క్స్ లేఖ నుండి).

59. ఎంగెల్స్, యాంటీ డూరింగ్, పేజీ. 38.

60. మార్క్స్, ఎంగెల్స్, కలెక్టెడ్ వర్క్స్, సంపుటి VI, పేజీ. 351-52 (ఎంగెల్స్, కమ్యూనిజం సూత్రాలు నుండి).

61. మార్క్స్, ఎంగెల్స్, సెలెక్టెడ్ వర్క్స్, పేజీ. 678 (సి. ష్మిట్‌కు ఎంగెల్స్ లేఖ నుండి).

62. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, ఆన్ ద డిక్టేటర్‌షిప్ ఆఫ్ ద ప్రొలిటేరియట్, పేజీ. 196 (లెనిన్, మిలిటరీ ప్రోగ్రాం ఆఫ్ ద ప్రొలిటేరియన్ రివల్యూషన్).

63. స్టాలిన్, ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం, పేజీ. 36-37 (లెనినిజం పునాదుల నుండి).

64. అదే పుస్తకం, పేజీ. 29.

65. మార్క్స్, ఎంగెల్స్, సెలెక్టెడ్ వర్క్స్, పేజీ. 52 (కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక నుండి).

66. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, ఆన్ ద డిక్టేటర్‌షిప్ ఆఫ్ ద ప్రొలిటేరియట్, పేజీ. 122 (మార్క్స్, గోథా కార్యక్రమంపై విమర్శ నుండి).

67. లెనిన్, ద స్టేట్ అండ్ రివల్యూషన్, పేజీ. 35.

68. అదే పుస్తకం, పేజీ. 11.

69. లెనిన్, మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం, పేజీ. 508-09 (ద స్టేట్ నుండి).

70. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, ఆన్ ద డిక్టేటర్‌షిప్ ఆఫ్ ద ప్రొలిటేరియట్, పేజీ. 430 (లెనిన్, ద డిక్టేటర్‌షిప్ నుండి).

71. స్టాలిన్, ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం, పేజీ. 38-39 (లెనినిజం పునాదుల నుండి).

72. అదే పుస్తకం, పేజీ. 44-45.

73. మార్క్స్, ఎంగెల్స్, సెలెక్టెడ్ వర్క్స్, పేజీ. 32 (కమ్యూనిస్టు ప్రణాళిక 1872 ప్రచురణకు ముందుమాట నుండి).

74. స్టాలిన్ ఉల్లేఖన, ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం, పేజీ. 47.

75. స్టాలిన్, ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం, పేజీ. 51 (లెనినిజం పునాదుల నుండి).

76. మావో, సెలెక్టెడ్ వర్క్స్ సంపుటి II, పేజీ. 350-51 (నూతన ప్రజాస్వామికం నుండి).





39. అదే పుస్తకం, పేజీ. 477.

40. అదే పుస్తకం, పేజీ. 480.

41. **హొ కాన్-చి, *హిస్టరీ ఆఫ్ ద మోడర్న్ చైనీస్ రివల్యూషన్,*** పేజీ. 53.

42. **మావో**, *సెలెక్టెడ్ వర్క్స్*, సంపుటి VIII, పేజీ. 339, (స్పీచ్ ఎట్ ద టెన్త్ ప్లీనం ఆఫ్ ద ఎయిత్ సెంట్రల్ కమిటీ నుండి).

43. **మావో, *సెలెక్టెడ్ వర్క్స్,*** సంపుటి IV, (ఆన్ ద పీపుల్స్ డెమోక్రటిక్ డిక్టేటర్ షిప్ నుండి).

44. **రావు యం.బి.**, సంపాదకత్వం, *డాక్యుమెంట్స్ ఆఫ్ ద హిస్టరీ ఆఫ్ ద కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా*, సంపుటి VII, పేజీ. 611.

45. **ఎయిత్ నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ద సి.పి.సి. (డాక్యుమెంట్స్)**, పేజీ. 88.

46. అదే పుస్తకం, పేజీ. 119-121.

47. **మావో, *సెలెక్టెడ్ వర్క్స్,*** సంపుటి V, పేజీ. 409, (ప్రజల మధ్య వైరుధ్యాలతో సక్రమంగా వ్యవహరించే తీరు నుండి).

48. **మావో, *సెలెక్టెడ్ వర్క్స్,*** సంపుటి IX, పేజీ. 282, (ఎనిమిదవ కేంద్ర కమిటీ పదకొండవ ప్లీనరీ సమావేశపు ముగింపు ఉత్సవంలో వుపన్యాసం నుండి).

49. అదే పుస్తకం, పేజీ. 424, (సాంస్కృతిక విప్లవానికి సంబంధించిన సూచనలు నుండి).

50. **డెబ్రె రెజి, *రివల్యూషన్ ఇన్ ద రివల్యూషన్?*** పేజీ. 96.

51. అదే పుస్తకం, పేజీ. 418.

52. అదే పుస్తకం, పేజీ. 322, (టాక్ ఎట్ ఎ మీటింగ్ ఆఫ్ ద సెంట్రల్ కల్చరల్ రివల్యూషన్ గ్రూప్).

## రెండవ భాగం : మార్క్సిజం-లెనినిజం-మావోయిజంలోని మూడు భాగాలు

1. **మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, *ఆన్ డైలెక్టికల్ మెటీరియలిజం,*** పేజీ. 32 (మార్క్స్, థీసిస్ ఆన్ ఫ్యూయర్ బా నుండి).

2. **లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం,*** పేజీ. 9, (కారల్ మార్క్స్ నుండి).

3. అదే పుస్తకం, పేజీ. 11.

4. **మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, *ఆన్ డైలెక్టికల్ మెటీరియలిజం,*** పేజీ. 122 (ఎంగెల్స్, డైలెక్టిక్స్ ఆఫ్ నేచర్ నుండి).

5. **మార్క్స్, *కాపిటల్,*** సంపుటి I, పేజీ. 20.

6. **మార్క్స్, *ఎంగెల్స్, సెలెక్టెడ్ వర్క్స్,*** పేజీ. 181-82, (మార్క్స్, ప్రిఫేస్ టు ద

ఎ కంట్రిబ్యూషన్ టు ద క్రిటిక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ నుండి).

7. అదే పుస్తకం, పేజీ. 682, (జె.బ్లోక్ కు ఎంగెల్స్ లేఖ నుండి).
8. లెనిన్, మెటీరియలిజం అండ్ ఎంప్రియో క్రిటిసిజం, పేజీ. 129.
9. అదే పుస్తకం, పేజీ. 279.
10. అదే పుస్తకం, పేజీ. 256-57.
11. అదే పుస్తకం, పేజీ. 260.
12. అదే పుస్తకం, పేజీ. 185.
13. అదే పుస్తకం, పేజీ. 262.
14. అదే పుస్తకం, పేజీ. 261.
15. అదే పుస్తకం, పేజీ. 146.
16. అదే పుస్తకం, పేజీ. 130.
17. అదే పుస్తకం, పేజీ. 339.
18. అదే పుస్తకం, పేజీ. 336.
19. అదే పుస్తకం, పేజీ. 340.
20. అదే పుస్తకం, పేజీ. 358.
21. అదే పుస్తకం, పేజీ. 125.
22. అదే పుస్తకం, పేజీ. 280.
23. గెస్ట్ డేవిడ్, *లెక్చర్స్ ఆన్ మార్క్సిస్ట్ ఫిలాసఫీ,* పేజీ. 44.
24. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, *ఆన్ డైలెక్టికల్ మెటీరియలిజం,* పేజీ. 380 (లెనిన్, ఫిలసాఫికల్ నోట్‌బుక్స్ నుండి).
25. లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం,* పేజీ. 64.
26. లెనిన్, *మెటీరియలిజం అండ్ ఎంప్రియో క్రిటిసిజం,* పేజీ. 326.
27. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి I, పేజీ. 345-46, (వైరుధ్యాలు నుండి).
28. అదే పుస్తకం, పేజీ. 344.
29. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి V, పేజీ. 383-85, (ప్రజల మధ్య వైరుధ్యాలతో సక్రమంగా వ్యవహరించే తీరు నుండి).
30. థామ్సన్ జార్జ్, *ఫ్రం మార్క్స్ టు మావో సే-టుంగ్,* పేజీ. 150.
31. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి I, పేజీ. 308.
32. మావో, *సెలెక్టెడ్ వర్క్స్* సంపుటి I, పేజీ. 333, 335-36 (వైరుధ్యాలు నుండి).

118

33. థామ్సన్ జార్జ్, *ఫ్రం మార్క్స్ టు మావో సే-టుంగ్,* పేజీ. 160-61.
34. *మావోయిస్టు ఎకనామిక్స్ అండ్ ద రివల్యూషనరీ రోడ్ టు కమ్యూనిజం,* పేజీ. 1
35. లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం,* పేజీ. 18 (కారల్ మార్క్స్ నుండి)
36. అదే పుస్తకం, పేజీ. 70-71 (మార్క్సిజం, మూడు మూలాధారాలు మూడు భాగాలు నుండి)
37. ఎంగెల్స్, *యాంటీ డూరింగ్,* పేజీ. 334-35
38. మార్క్స్, *కాపిటల్,* సంపుటి I, పేజీ. 262-63
39. స్టాలిన్, *కలెక్టెడ్ వర్క్స్* సంపుటి X, పేజీ. 98-99 (మొదటి అమెరికన్ లేబర్ డెలిగేషన్‌కు యిచ్చిన ఇంటర్వ్యూ నుండి).
40. లెనిన్, రెండు సంపుటాలుగా *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి I, భాగం 2, పేజీ. 525 (సామ్రాజ్యవాదం: పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ నుండి).
41. అదే పుస్తకం, పేజీ. 523-24.
42. అదే పుస్తకం, పేజీ. 566.
43. అదే పుస్తకం, పేజీ. 564.
44. అదే పుస్తకం, పేజీ. 436.
45. అదే పుస్తకం, పేజీ. 441.
46. *ద గ్రేట్ డిబేట్,* పేజీ. 148.
47. మావో, *సెలెక్టెడ్ వర్క్స్* సంపుటి VIII, పేజీ. 377 (సోవియట్ 'రాజకీయ అర్థశాస్త్రం' పాఠ్యగ్రంథంపై అధ్యయనం నోట్సు).
48. స్టాలిన్, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి II, పేజీ. 117 (సోవియట్ యూనియన్ సామ్యవాద ఆర్థిక సమస్యలు).
49. మావోయిస్టు ఎకనామిక్స్ అండ్ ద రివల్యూషనరీ రోడ్ టు ద కమ్యూనిజం, పేజీ. 121.
50. స్టాలిన్, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి II, పేజీ. 292 (సోవియట్ యూనియన్ సామ్యవాద ఆర్థిక సమస్యలు నుండి).
51. అదే పుస్తకం, పేజీ. 301.
52. *మావోయిస్టు ఎకనామిక్స్ అండ్ ద రివల్యూషనరీ రోడ్ టు ద కమ్యూనిజం,* పేజీ. 143, 145.
53. అదే పుస్తకం, పేజీ. 267-68.
54. లెనిన్, *మార్క్స్, ఎంగెల్స్ మార్క్సిజం,* పేజీ. 72 (మార్క్సిజం, మూడు మూలాధారాలు మూడు భాగాలు నుండి).

138. లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం,* పేజీ. 185-87 (గెరిల్లా యుద్ధ తంత్రం నుండి).

139. మార్క్స్, ఎంగెల్స్, *సెలెక్టెడ్ వర్క్స్,* పేజీ. 63 (కమ్యూనిస్టు ప్రణాళిక నుండి).

140. లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం,* పేజీ. 445 (ప్రోఫెటిక్ వర్డ్స్ నుండి).

141. స్టాలిన్, *ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం,* పేజీ. 171 (లెనినిజానికి సంబంధించిన సమస్యలు నుండి).

142. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి II, పేజీ. 225 (యుద్ధము, వ్యూహానికి సంబంధించిన సమస్యలు నుండి).

143. అదే పుస్తకం, పేజీ. 219-21.

144. లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం,* పేజీ. 440 (ఒక పరిశీలకుని సలహా నుండి).

145. అదే పుస్తకం, పేజీ. 432 (మార్క్సిజం, సార్వత్రిక తిరుగుబాటు నుండి).

146. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి I, పేజీ. 199-200 (చైనా విప్లవ యుద్ధంలో వ్యూహానికి సంబంధించిన సమస్యలు నుండి).

147. లెనిన్, స్టాలిన్, మావో, *ఆన్ స్ట్రాటజీ అండ్ ట్యాక్టిక్స్ ఆఫ్ ద ప్రొలిటేరియన్ మూవ్‌మెంట్,* పేజీ. 230-32.

148. లెనిన్, *ఆన్ జస్ట్ అండ్ అన్‌జస్ట్ వార్స్,* పేజీ. 25 (రెండవ ఇంటర్నేషనల్ పతనం నుండి).

149. అదే పుస్తకం, పేజీ. 84 (యుద్ధం, విప్లవం నుండి).

150. లెనిన్, *సోషలిజం, యుద్ధం,* పేజీ. 10-11.

151. లెనిన్, *ఆన్ జస్ట్ అండ్ అన్‌జస్ట్ వార్స్,* పేజీ. 52 (జినోవీవ్ కు లేఖ నుండి).

152. లెనిన్, *సోషలిజం అండ్ వార్,* పేజీ. 25-26.

153. డిగ్రేస్ జేన్, సంపాదకత్వం, *ద కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ డాక్యుమెంట్స్,* సంపుటి III, పేజీ.. 377-78.

154. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి IV, పేజీ. 100 (అమెరికన్ పాత్రికేయురాలు అన్నా లూయీస్ట్రాంగ్‌కు యిచ్చిన ఇంటర్వ్యూ నుండి).

155. *ద గ్రేట్ డిబేట్,* పేజీ. 173.

156. అదే పుస్తకం, పేజీ. 198-99.

157. అదే పుస్తకం, పేజీ. 191.

158. మార్క్స్, ఎంగెల్స్, *సెలెక్టెడ్ వర్క్స్,* పేజీ. 46 (కమ్యూనిస్టు ప్రణాళిక నుండి).

159. కార్న్‌ఫోర్త్ మారిస్ ఉల్లేఖన, *రీడర్స్ గైడ్ టు ద మార్క్సిస్ట్ క్లాసిక్స్,* పేజీ. 68.



77. మావో, *సెలెక్టెడ్ వర్క్స్* సంపుటి IV, పేజీ. 417-18 (ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వం నుండి).

78. అదే పుస్తకం, పేజీ. 372-73 (సి.పి.సి. ఏడవ కేంద్రకమిటీ రెండవ ప్లీనరీ సమావేశానికి సమర్పించిన నివేదిక నుండి).

79. స్టాలిన్, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి II, పేజీ. 296-97 (సోవియట్ యూనియన్‌లో సామ్యవాద ఆర్థిక సమస్యలు నుండి).

80. *సి.పి.ఎస్.యు.(బి) చరిత్ర,* పేజీ. 273.

81. అదే పుస్తకం, పేజీ. 276.

82. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి VIII, పేజీ. 380-81 (సోవియట్ 'రాజకీయ అర్థశాస్త్రం' పాఠ్యగ్రంథంపై అధ్యయన నోట్సు నుండి).

83. *హిస్టరీ ఆఫ్ ద సి.పి.ఎస్.యు.(బి),* పేజీ. 292.

84. అదే పుస్తకం, పేజీ. 304-05.

85. అదే పుస్తకం, పేజీ. 319.

86. స్టాలిన్, *ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం,* పేజీ. 697 (సి.పి.ఎస్.యు.(బి) కేంద్ర కమిటీ పని గురించి పదిహేడవ పార్టీ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదిక నుండి).

87. స్టాలిన్, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి II, పేజీ. 307-08 (సోవియట్ యూనియన్‌లో సామ్యవాద ఆర్థిక సమస్యలు నుండి).

88. అదే పుస్తకం, పేజీ. 338-40.

89. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి VIII, పేజీ. 95 (సి.పి.సి. ఎనిమిదవ పార్టీ కాంగ్రెస్ రెండవ సెషన్‌లో ప్రసంగాలు నుండి).

90. అదే పుస్తకం, పేజీ. 361-62 (సోవియట్ 'రాజకీయ అర్థశాస్త్రం' పాఠ్యగ్రంథంపై అధ్యయన నోట్సు నుండి).

91. అదే పుస్తకం, పేజీ. 432 ('సోవియట్ యూనియన్‌లో సామ్యవాద ఆర్థిక సమస్యలు'కు సంబంధించి నుండి).

92. అదే పుస్తకం, పేజీ. 416 (సోవియట్ 'రాజకీయ అర్థశాస్త్రం' పాఠ్యగ్రంథంపై అధ్యయన నోట్సు నుండి).

93. అదే పుస్తకం, పేజీ. 427 ('సోవియట్ రష్యాలో సామ్యవాద ఆర్థిక సమస్యలు' కు సంబంధించి నుండి).

94. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి IV, పేజీ. 167 (ప్రస్తుత పరిస్థితి మన కర్తవ్యాలు నుండి).

95. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి V, పేజీ. 235 (చైనా గ్రామీణ ప్రాంతంలో సోషలిస్టు వెల్లువకు ముందుమాట నుండి).

96. అదే పుస్తకం, పేజీ. 191 (వ్యవసాయరంగ సహకార రూపాంతరీకరణ గురించి నుండి).

97. అదే పుస్తకం, పేజీ. 285 (పది ప్రధాన సంబంధాలు నుండి).

98. అదే పుస్తకం, పేజీ. 303.

99. అదే పుస్తకం, పేజీ. 284.

100. అదే పుస్తకం, పేజీ. 306.

101. అదే పుస్తకం, పేజీ. 409 (ప్రజల మధ్య వైరుధ్యాలతో సక్రమంగా వ్యవహరించే తీరు నుండి).

102. సెల్డన్ మార్క్, సంపాదకత్వం, *ద పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా - ఎ డాక్యుమెంటరీ హిస్టరీ ఆఫ్ రివల్యూషనరీ ఛేంజ్,* పేజీ. 389 (సి.పి.సి. కేంద్రకమిటీ పని గురించిన నివేదిక నుండి).

103. థామ్సన్ జార్జి, *కాపిటలిజం అండ్ ఆఫ్టర్,* పేజీ. 117.

104. సెల్డన్ మార్క్, సంపాదకత్వం, *ద పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా - ఎ డాక్యుమెంటరీ హిస్టరీ ఆఫ్ రివల్యూషనరీ ఛేంజ్,* పేజీ. 405, 407.

105. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి VIII, పేజీ. 177 (చెంగ్-చో ప్రసంగం నుండి).

106. సెల్డన్ మార్క్, సంపాదకత్వం, *ద పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా - ఎ డాక్యుమెంటరీ హిస్టరీ ఆఫ్ రివల్యూషనరీ ఛేంజ్,* పేజీ. 479 (పెంగ్ తె-హువాయ్, లెటర్ ఆఫ్ ఒపీనియన్, జూలై 14, 1959 నుండి).

107. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి IX, పేజీ. 243 (నరకలోక రాకుమారుడు నశించాలి, చిన్న దెయ్యాన్ని విముక్తి చేయాలి కి వివరణ నుండి).

108. *ద గ్రేట్ డిబేట్,* పేజీ. 366-368.

109. థామ్సన్ జార్జి, *ఫ్రం మార్క్స్ టు మావో సే-టుంగ్,* పేజీ. 156-57.

110. అదే పుస్తకం, పేజీ. 155-56.

111. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి IX, పేజీ. 282, 283, 286 (ఎనిమిదవ కేంద్ర కమిటీ పదకొండవ ప్లీనరీ సమావేశపు ముగింపు ఉత్సవంలో వుపన్యాసం నుండి).

112. అదే పుస్తకం, పేజీ. 285.

113. అదే పుస్తకం, పేజీ. 421 (సాంస్కృతిక విప్లవానికి సంబంధించిన సూచనలు నుండి).

114. అదే పుస్తకం, పేజీ. 418, 428.

115. సి.సి. తీర్మానం, *ఆధునిక రివిజనిస్టు డెంగ్ ముఠాకు వ్యతిరేకంగా పోరాడండి,* పేజీ. 12.

116. లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం,* పేజీ. 38-40 (కారల్ మార్క్స్ నుండి).





117. స్టాలిన్, *ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం,* పేజీ. 79-80 (లెనినిజం పునాదులు నుండి).

118. అదే పుస్తకం, పేజీ. 82, 84.

119. స్టాలిన్, *ఆన్ అపోజిషన్,* పేజీ. 735 (నోట్స్ ఆన్ కాన్టెంపరరీ థీమ్స్ నుండి).

120. మావో, సెలెక్టెడ్ వర్క్స్, సంపుటి II, పేజీ. 295 (కమ్యూనిస్టు పత్రికకు పరిచయం నుండి).

121. మార్క్స్, ఎంగెల్స్, *సెలెక్టెడ్ వర్క్స్,* పేజీ. 62 (కమ్యూనిస్టు ప్రణాళిక నుండి).

122. స్టాలిన్, *ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం,* పేజీ. 24-25, 27 (లెనినిజం పునాదుల నుండి).

123. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి II, పేజీ. 343-344 (నూతన ప్రజాస్వామికం నుండి).

124. *ద గ్రేట్ డిబేట్,* పేజీ. 9.

125. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, *ఆన్ హిస్టారికల్ మెటీరియలిజం,* పేజీ. 112-13 (మార్క్స్, ఎంగెల్స్ అడ్రస్ ఆఫ్ ద సెంట్రల్ కమిటీ టు ద కమ్యూనిస్టు లీగ్ నుండి).

126. లెనిన్, *మార్క్స్-ఎంగెల్స్ మార్క్సిజం,* పేజీ. 41 (కారల్ మార్క్స్ నుండి).

127. మార్క్స్, ఎంగెల్స్, *సెలెక్టెడ్ వర్క్స్,* పేజీ. 239-41 (ఎంగెల్స్, జర్మనీలో రైతు యుద్ధానికి ముందుమాట నుండి).

128. స్టాలిన్, ప్రాబ్లమ్స్ *ఆఫ్ లెనినిజం,* పేజీ. 54 (లెనినిజం పునాదులు నుండి).

129. అదే పుస్తకం, పేజీ. 55-56.

130. లెనిన్, రెండు సంపుటాలుగా *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి I, భాగం 2, పేజీ. 13 (ప్రజాస్వామిక విప్లవంలో సోషల్ డెమోక్రసీ యొక్క రెండు ఎత్తుగడలు నుండి).

131. థామ్సన్ జార్జి ఉల్లేఖిన, *ఫ్రం మార్క్స్ టు మావో సే-టుంగ్,* పేజీ. 40.

132. స్టాలిన్, *ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం,* పేజీ. 237, 239 (రైతు సమస్యపై పార్టీ యొక్క మూడు ప్రాథమిక నినాదాలు నుండి).

133. లెనిన్, *ఆన్ నేషనల్ అండ్ కలోనియల్ క్వశ్చన్,* పేజీ. 27.

134. డిగ్రేస్ జేన్, *ద కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ డాక్యుమెంట్స్,* సంపుటి I, పేజీ. 390.

135. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి I, పేజీ. 19 (చైనా సమాజంలోని వర్గాల విశ్లేషణ నుండి).

136. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి II, పేజీ. 388-89 (కమ్యూనిస్టు పత్రికకు పరిచయం నుండి).

137. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి V, పేజీ. 325, 327-29 (మా పార్టీ చరిత్రలోని కొన్ని అనుభవాలు నుండి).

160. ఫోస్టర్ విలియం జడ్. ఉల్లేఖన, *హిస్టరీ ఆఫ్ ద త్రీ ఇంటర్నేషనల్స్,* సంపుటి I, పేజీ. 42-43.

161. అదే పుస్తకం, పేజీ. 45.

162. స్టాలిన్, *ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం,* పేజీ. 97-99 (లెనినిజం పునాదులు నుండి).

163. అదే పుస్తకం, పేజీ. 99-111.

164. లెనిన్, *ఆన్ ద ప్రొలిటేరియన్ పార్టీ ఆఫ్ ఎ న్యూ టైప్,* పేజీ. 35-36 (ఏం చేయాలి? నుండి).

165. థామ్సన్ జార్జి ఉల్లేఖన, *ఫ్రం మార్క్స్ టు మావో సే-టుంగ్,* పేజీ. 94.

166. డిగ్రేస్ జేన్, సంపాదకత్వం, *ద కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ డాక్యుమెంట్స్,* సంపుటి I, పేజీ. 171.

167. *జనశక్తి బుక్‌లెట్,* పేజీ. 57-59.

168. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి VIII, పేజీ. 317-22 (సి.పి.సి. కేంద్ర కమిటీ ఏర్పాటుచేసిన విస్తృత వర్కింగ్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగం నుండి).

169. *సి.పి.ఎస్.యు.(బి) చరిత్ర,* పేజీ. 362-63.

170. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి III, పేజీ. 119-20 (నాయకత్వ పద్ధతులకు సంబంధించిన కొన్ని సమస్యలు నుండి).

171. లెనిన్, స్టాలిన్, మావో, *ఆన్ స్ట్రాటజీ అండ్ టాక్టిక్స్ ఆఫ్ ద ప్రొలిటేరియన్ మూవ్‌మెంట్,* పేజీ. 234.

172. స్టాలిన్, ప్రాబ్లమ్స్ *ఆఫ్ లెనినిజం,* పేజీ. 109-10 (లెనినిజం పునాదులు నుండి).

173. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి I, పేజీ. 344-45 (వైరుధ్యాలు నుండి).

174. స్టాలిన్, *ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం,* పేజీ. 112-13 (లెనినిజం పునాదుల నుండి).

175. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి VIII, పేజీ. 332-33 (సి.పి.సి. కేంద్ర కమిటీ ఏర్పాటు చేసిన విస్తృత వర్కింగ్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగం నుండి).

176. మావో, *సెలెక్టెడ్ వర్క్స్,* సంపుటి IX, పేజీ. 301 (నివేదిక సమావేశంలో ప్రసంగం నుండి).

177. అదే పుస్తకం, పేజీ. 303.

178. లెనిన్, *ద రైట్ ఆఫ్ నేషన్స్ టు సెల్ఫ్ డిటర్మినేషన్,* పేజీ. 8-9.

179. కార్న్‌ఫోర్త్ మారిస్ ఉల్లేఖన, *రీడర్స్ గైడ్ టు మార్క్సిస్ట్ క్లాసిక్స్,* పేజీ. 137.

180. స్టాలిన్, *ద నేషనల్ క్వశ్చన్ అండ్ లెనినిజం,* పేజీ. 5.

181. స్టాలిన్, *మార్క్సిజం అండ్ ద నేషనల్ క్వశ్చన్,* పేజీ. 18.

182. స్టాలిన్, *ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం,* పేజీ. 68 (లెనినిజం పునాదులు నుండి).

183. లెనిన్, *ఆన్ ద నేషనల్ అండ్ కలోనియల్ క్వశ్చన్స్,* మూడు వ్యాసాలు, పేజీ. 11-13.

184. లెనిన్, *క్రిటికల్ రిమార్క్స్ ఆన్ ద నేషనల్ క్వశ్చన్,* పేజీ. 16.

185. లెనిన్, *ఆన్ ద నేషనల్ అండ్ కలోనియల్ క్వశ్చన్స్,* మూడు వ్యాసాలు, పేజీ. 6.

186. థామ్సన్ జార్జి ఉల్లేఖన, *ఫ్రం మార్క్స్ టు మావో సే-టుంగ్,* పేజీ. 59.

187. *పీపుల్స్ వార్,* సంచిక 5,జూన్ 1982, పేజీ. 35-36.

188. మావో, *ప్రపంచ ప్రజలారా ఐక్యం కండి, అమెరికా దురాక్రమణదారులను వారి కావలి కుక్కలను ఓడించండి,* మే 20, 1970. థామ్సన్ జార్జి ఉల్లేఖన, *ఫ్రం మార్క్స్ టు మావో సే-టుంగ్,* పేజీ. 62.

122